(41)

(42)

భారత ప్రభుత్వము

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

(C)



सत्यमेव जयते

క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973

(1974 లోని 2వ చట్టము)

[1 జూన్, 1991న ఉన్నట్లుగా]

The Code of Criminal Procedure, 1973

(Act 2 of 1974)

[As on 1st June, 1991]

భారత ప్రభుత్వము తరపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమిషనరుగారిచే ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయము, హైదరాబాదువందు ముద్రించి ప్రచురించబడినది.

1991

మూల్యము : Rs. 114-00

G-436

అవతారిక

ఈ ముద్రణలో 1 జూన్, 1991వ ఉన్నట్లుగా ది కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్, 1973 (1974 లో 2వ చట్టము) యొక్క ప్రాధికృత తెలుగు పాఠము కలదు. ఈ పాఠమును 26 ఆగస్టు, 1991 తేదీగల భారత రాజపత్రము, అసాధారణ భాగము XVI ఖండభాగము 1, సంఖ్య 6, సంపుటము 6లో 473 నుండి 793 వరకుగల పుటలలో ప్రచురించడమైనది.

ఈ తెలుగు పాఠమును, రాష్ట్రపతి ప్రాధికారము ననుసరించి ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రచురించడమైనది. అట్లు ప్రచురించినమీదట, ఈ అనువాదము ఆ చట్టమునకు ప్రాధికృత తెలుగు పాఠమైనది.

వి.యస్. రమాదేవి,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

న్యూఢిల్లీ,
తేది: 31 ఆగస్టు, 1991.

PREFACE

This edition of The Code of Criminal Procedure, 1973 (Act 2 of 1974) as on 1st June, 1991 contains the authoritative Text of that Act in Telugu which was published in the Gazette of India, Extraordinary Part XVI, Section 1, No. 6, Vol. 6, dated 26th August, 1991 on pages from 473 to 793.

This Telugu text was published under the authority of the President under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973, and on such publication it became the authoritative text of that Act in Telugu.

V.S. RAMA DEVI,
Secretary to Govt. of India.

New Delhi,
Dated: 31st August, 1991.

క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973.

పరిచ్ఛేదక్రమము.

పుట

పరిచ్ఛేదము

అధ్యాయము 1.

ప్రారంభిక.

1. సంగ్రహానామము, విస్తరణ మరియు ప్రారంభము. .. 1
2. నిర్వచనములు. .. 1
3. నిర్దేశముల అన్వయము. .. 4
4. భారత శిక్షా స్మృతి మరియు ఇతర శాసనముల క్రింది అపరాధముల విచారణ. .. 5
5. వ్యావృత్తి. .. 5

అధ్యాయము 2

క్రిమినలు న్యాయస్థానముల, కార్యాలయముల ఏర్పాటు

6. క్రిమినలు న్యాయస్థానముల తరగతులు. .. 5
7. ప్రాదేశిక డివిజన్లు. .. 5
8. మహానగర ప్రాంతములు. .. 6
9. సెషను న్యాయస్థానము. .. 6
10. సహాయక సెషన్సు న్యాయాధీశుల అధీనస్థత. .. 7
11. న్యాయిక మేజిస్ట్రేట్ల న్యాయస్థానములు. .. 8
12. ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు మరియు అదనపు ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు మొదల్నైన వారు. .. 8
13. ప్రత్యేక న్యాయిక మేజిస్ట్రేట్లు. .. 8
14. న్యాయిక మేజిస్ట్రేట్ల స్థానిక అధికారితా పరిధి. .. 9
15. న్యాయిక మేజిస్ట్రేట్ల అధీనస్థత. .. 9
16. మహానగర మేజిస్ట్రేట్ల న్యాయస్థానములు. .. 10
17. ముఖ్య మహానగర మేజిస్ట్రేటు మరియు అదనపు ముఖ్య మహానగర మేజిస్ట్రేటు. .. 10
18. ప్రత్యేక మహానగర మేజిస్ట్రేట్లు. .. 10
19. మహానగర మేజిస్ట్రేట్ల అధీనస్థత. .. 10
20. కార్యపాలక మేజిస్ట్రేట్లు. .. 11
21. ప్రత్యేక కార్యపాలక మేజిస్ట్రేట్లు. .. 11
22. కార్యపాలక మేజిస్ట్రేట్లయొక్క స్థానిక అధికారితా పరిధి. .. 11
23. కార్యపాలక మేజిస్ట్రేట్ల అధీనస్థత. .. 11
24. పబ్లికు ప్రాసిక్యూటరు. .. 12
25. సహాయక పబ్లికు ప్రాసిక్యూటరు. .. 13

అధ్యాయము 3

న్యాయస్థానముల అధికారము

26. అపరాధములను విచారణ చేయదగు న్యాయస్థానములు. .. 13
27. బాలకాపరాధుల విషయములో అధికారిత. .. 14
28. ఉన్నత న్యాయస్థానములు మరియు సెషను న్యాయాధీశులు ఈయదగు దండనోత్తరువులు. .. 14

1499-(

పరిచ్ఛేదము		పుట
29.	మేజిస్ట్రేట్లు ఈయదగు దండనోత్తరువులు.	.. 14
30.	జుర్మానా చెల్లింపబడనప్పుడు కారావాస దండన.	.. 14
31.	ఒకే విచారణయందు వేరువేరు అపరాధములకు దోషస్థాపన చేయబడు సందర్భములలో దండన.	.. 15
32.	అధికారములను ఒసగు పద్ధతి.	.. 15
33.	నియమింపబడిన అధికారుల అధికారములు.	.. 15
34.	అధికారముల ఉపసంహరణము.	.. 16
35.	న్యాయాధీశుల మరియు మేజిస్ట్రేట్ల అధికారములను వారి ఉత్తరాధికారులు వినియోగింపదగియుండుట.	.. 16

అధ్యాయము 4

ఎ.—ఉన్నత పోలీసు అధికారుల అధికారములు

36.	ఉన్నత పోలీసు అధికారుల అధికారములు.	.. 16

బి.—మేజిస్ట్రేట్లకు, పోలీసుకు తోడ్పడుట

37.	ప్రజలు మేజిస్ట్రేట్లకు, పోలీసుకు ఎప్పుడు సహాయపడవలెను.	.. 16
38.	పోలీసు అధికారికానట్టి ఇతర వ్యక్తికి వారంటును అమలుపరచుటలో తోడ్పడుట.	. 16
39.	ప్రజలు కొన్ని అపరాధముల సమాచారమును తెలుపవలసియుండుట.	.. 17
40.	గ్రామ వ్యవహారములకు సంబంధించి నియుక్తులైన అధికారులు కొన్ని విషయములు నివేదించవలసియుండుట.	.. 18

అధ్యాయము 5

వ్యక్తులను అరెస్టు చేయుట

41.	వారంటులేకుండ పోలీసువారు ఎప్పుడు అరెస్టు చేయవచ్చును.	.. 19
42.	పేరును, నివాసమును తెలుప నిరాకరించినపుడు అరెస్టుచేయుట.	.. 20
43.	ప్రయివేటు వ్యక్తి అరెస్టుచేయుట, అట్టి అరెస్టు జరిగినపుడు ప్రక్రియ.	.. 20
44.	మేజిస్ట్రేటు అరెస్టుచేయుట.	.. 21
45.	సాయుధబలముల సభ్యులకు అరెస్టు నుండి పరిరక్షణ	.. 21
46.	ఎట్టి అరెస్టు చేయవలెను.	.. 21
47.	అరెస్టు చేయబడవలసిన వ్యక్తి ప్రవేశించిన స్థలమును సోదాచేయుట.	.. 22
48.	ఇతర అధికారిత క్షేత్రములలో అపరాధులను వెంటాడుట.	.. 22
49.	అవసరములేని అవరోధము కల్పించరాదు.	.. 22
50.	అరెస్టు చేయబడిన వ్యక్తికి ఆ అరెస్టుకుగల కారణములను మరియు జామీను వాక్కును గూర్చి తెలియజేయవలసియుండుట.	.. 22
51.	అరెస్టు చేయబడిన వ్యక్తిని సోదాచేయుట.	.. 23
52.	హానికర ఆయుధములను అభిగ్రహణముచేయు అధికారము.	.. 23
53.	పోలీసు అధికారి కోరినపుడు వైద్యవృత్తిదారు నిందితుణ్ణి పరీక్షించుట.	.. 23
54.	అరెస్టు చేయబడిన వ్యక్తి కోరికపై అతనిని వైద్యవృత్తిదారు పరీక్షించుట.	.. 23
55.	వారంటు లేకుండ అరెస్టుచేయుటకై పోలీసు అధికారి తనకు బదులుగా తన అధీనస్థుణ్ణి పంపినపుడు ప్రక్రియ.	.. 24
56.	అరెస్టు చేయబడిన వ్యక్తిని మేజిస్ట్రేటు సమక్షమునకుగాని పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి సమక్షమునకుగాని తీసికొనిపోవలసియుండుట.	.. 24

పరిచ్ఛేదము		పుట
57.	అరెస్టు చేయబడిన వ్యక్తిని ఇరువది నాలుగు గంటలకు మించి నిరోధము నందుంచరాదు.	.. 24
58.	పోలీసువారు పట్టుబడినవారిని గూర్చి రిపోర్టుచేయుట.	.. 24
59.	పట్టుకొనబడిన వ్యక్తిని విడిచిపెట్టుట.	.. 24
60.	తప్పించుకొనినప్పుడు వెంటాడి తిరిగి పట్టుకొను అధికారము.	.. 24

అధ్యాయము 6

తప్పనిసరిగా హాజరగునట్లు చేయుటకు ఆదేశికలు

ఎ. సమను

61.	సమను ప్రరూపము.	.. 25
62.	సమనును తామీలుచేయ పద్ధతి.	.. 25
63.	నిగమముగా ఏర్పడిన నికాయములపైనను, నౌసైటీలపైనను సమనుల తామీలు.	.. 25
64.	సమను చేయబడిన వ్యక్తుల జాడ తెలియనపుడు తామీలు.	.. 25
65.	పై నిబంధనల ప్రకారము సమనును తామీలు చేయజాలనప్పుడు ప్రక్రియ.	.. 26
66.	ప్రభుత్వ సేవకునికి తామీలుచేయుట.	.. 26
67.	స్థానిక హద్దుల వెలుపల సమనును తామీలుచేయుట.	.. 26
68.	అట్టి సందర్భములలోను, తామీలుచేయు అధికారి హాజరులో లేనప్పుడును తామీలు జరిగినట్లు రుజువు.	.. 26
69.	సమనును సాక్షికి తపాలాద్వారా తామీలుచేయుట.	.. 26

బి. అరెస్టు వారంటు.

70.	అరెస్టు వారంటుయొక్క ప్రరూపము మరియు కాలావధి.	.. 26
71.	హామీ తీసికొనవలెనని ఆదేశించు అధికారము.	.. 27
72.	వారంటును అమలుపరచుటకై ఎవరికి పంపవలెను:	.. 27
73.	వారంటును ఏ వ్యక్తికైనను అమలుపరచుటకై పంపవచ్చును.	.. 27
74.	అమలుపరచుటకై పోలీసు అధికారికి పంపిన వారంటు.	.. 28
75.	వారంటు సారాంశమును తెలియజేయుట.	.. 28
76.	అరెస్టు చేయబడిన వ్యక్తిని జాప్యములేకుండ న్యాయస్థాన సమక్షమునకు తీసికొనిపోవలసియుండుట.	.. 28
77.	వారంటు ఎచట అమలుపరచవచ్చును.	.. 28
78.	అధికారితాపరిధి వెలుపల అమలుపరచుటకై పంపబడిన వారంటు.	.. 28
79.	అధికారితాపరిధికి వెలుపల అమలుపరచుటకై పోలీసు అధికారికి పంపబడిన వారంటు.	.. 28
80.	వారంటు ఎవరి అరెస్టుకై జారీచేయబడినదో ఆ వ్యక్తిని అరెస్టు చేసిన మీదట ప్రక్రియ.	.. 29
81.	అరెస్టు చేయబడినట్టి వ్యక్తి ఎవరి సమక్షమునకు తేబడినాడో ఆ మేజిస్ట్రేటు అనుసరించవలసిన ప్రక్రియ.	.. 29

సి. అధిప్రఖ్యానము మరియు జప్తు

82.	పరారైన వ్యక్తికొరకు అధిప్రఖ్యానముచేయుట.	.. 29
83.	పరారైన వ్యక్తియొక్క ఆస్తిని జప్తుచేయుట.	.. 30
84.	జప్తు విషయములో క్లెయిము మరియు ఆక్షేపణలు.	.. 31

పరిచ్ఛేదము		పుట
85.	జప్తుచేయబడిన ఆస్తిని విడుదలచేయుట, విక్రయించుట, తిరిగి ఇచ్చివేయుట.	32
86.	జప్తుచేయబడిన ఆస్తిని తిరిగి పొందుటకైన దరఖాస్తును తోసిపుచ్చుచేయబడిన ఉత్తరువుపై అపీలు.	.. 32

డి. ఆదేశికలను గూర్చి ఇతర నియమములు

87.	సమనుకు బదులుగాగాని అదనముగాగాని వారంటును జారీచేయుట.	.. 32
88.	హాజరగుటకు బాండు తీసికొను అధికారము.	.. 33
89.	హాజరగుదునని ఇచ్చిన బాండును ఉల్లంఘించిన మీదట అరెస్టు.	.. 33
90.	ఈ అధ్యాయపు నిబంధనలు సాధారణముగా సమనులకును, అరెస్టు వారంటులకును వర్తించదగియుండుట.	.. 33

అధ్యాయము 7

వస్తువులను తప్పనిసరిగా దాఖలుచేయించుటకు ఆదేశికలు.

ఎ. దాఖలు చేయుమని సమను.

91.	దస్తావేజును లేక ఇతర వస్తువును దాఖలు చేయుమని సమను.	.. 33
92.	జాబులు మరియు టెలిగ్రాములను గూర్చిన ప్రక్రియ.	.. 34

బి. సోదా – వారంటు.

93.	సోదా–వారంటును ఎప్పుడు జారిచేయవచ్చును.	.. 34
94.	దొంగిలింపబడిన ఆస్తి, కూటరచిత దస్తావేజులు మొదలగునవి ఉన్నవని అనుమానింపబడు స్థలమును సోదాచేయుట.	.. 35
95.	కొన్ని ప్రమరణలను సమపహరించినటు ప్రఖ్యానించుటకును, వాటి కొరకు సోదా వారంటు జారీచేయుటకును అధికారము.	.. 36
96.	సమపహరణ ప్రఖ్యానమును తోసిపుచ్చుటకై ఉన్నత న్యాయస్థానమునకు దరఖాస్తు.	.. 36
97.	అక్రమముగా పరిరోధింపబడిన వ్యక్తులకొరకు సోదా.	.. 37
98.	అపహృత స్త్రీలను తప్పనిసరిగా తిరిగి అప్పగించునటుచేయు అధికారము.	.. 37

సి. సోదాలకు సంబంధించిన సాధారణ నిబంధనలు.

99.	సోదా–వారంటు ద్వారా ఆదేశించుట మొదలగునవి.	.. 37
100.	మూసియున్న స్థలము విషయమున బాధ్యతగల వ్యక్తులు అందు సోదా జరుగుటను అనుమతించవలసియుండుట.	. 37
101.	అధికారితాపరిధికి వెలుపల సోదాలో దొరికిన వస్తువుల వ్యయనము.	.. 38

డి. వివిధ విషయములు.

102.	కొన్ని ఆస్తులను అభిగ్రహించుటకు పోలీసు అధికారికిగల అధికారము.	.. 38
103.	సోదాను తన సమక్షములో చేయవలెనని మేజిస్ట్రేటు ఆదేశించవచ్చును.	.. 39
104.	దాఖలుచేయబడిన దస్తావేజు మొదల్నైన వాటిని పరిబద్ధముచేయుటకు అధికారము.	.. 39
105.	ఆదేశికలను గురించిన పారస్పరికమైన ఏర్పాటు.	.. 39

పరిచ్ఛేదము పుట

అధ్యాయము 8.

శాంతియుతముగాను, సత్ప్రవర్తనతోను మెలగుటకు హామీ.

106. దోషస్థాపన జరిగిన మీదట శాంతియుతముగా మెలగుటకు హామీ. .. 40
107. ఇతర సందర్భములలో శాంతియుతముగా మెలగుటకు హామీ. .. 41
108. దేశ ద్రోహాత్మక విషయములను వ్యాపింపజేయు వ్యక్తుల నుండి సత్ప్రవర్తనతో మెలగుటకు హామీ. .. 41
109. అనుమానింపబడిన వ్యక్తుల నుండి సత్ప్రవర్తనతో మెలగుటకై హామీ. .. 42
110. పరిపాటిగా అపరాధములుచేయు వారి నుండి సత్ప్రవర్తనకై హామీ. .. 42
111. చేయవలసిన ఉత్తరువు. .. 43
112. న్యాయస్థానములో హాజరైయున్న వ్యక్తి విషయమున ప్రక్రియ. .. 43
113. అట్టి హాజరులో లేని వ్యక్తి విషయమున సమను లేక వారంటు. .. 43
114. సమను లేక వారంటుతో ఉత్తరువుయొక్క ప్రతి పంపబడవలసియుండుట. .. 43
115. స్వయముగా హాజరుకావలసిన అక్కరలేకుండా చేయుటకు అధికారము. .. 44
116. సమాచారముయొక్క నిజా నిజములను గూర్చిన పరిశీలనము. .. 45
117. హామీనిమ్ముటకు ఉత్తరువు. .. 45
118. ప్రతికూల సమాచారము ఏ వ్యక్తిని గురించి అందజేయబడినదో అతనిని ఉద్బోధనచేయుట. .. 45
119. కోరబడిన హామీ కాలావధియొక్క ప్రారంభము. .. 45
120. బాండులోని విషయములు. .. 45
121. జామీనుదార్లను తోసివేయు అధికారము. .. 46
122. హామీ ఈయనివో కారావాసము. .. 47
123. హామీ ఈయనందుకై కారావాసములో ఉంచబడిన వ్యక్తులను విడుదలచేయు అధికారము. .. 49
124. బాండు కాలావధిలో మిగిలియున్న కాలావధి విషయమున హామీ ఇమ్ముట. .. 49

అధ్యాయము 9.

భార్యలు, బిడ్డలు మరియు తల్లిదండ్రుల భరణపోషణముకొరకు ఉత్తరువు.

125. భార్యలు, బిడ్డలు మరియు తల్లిదండ్రుల భరణపోషణముకొరకు ఉత్తరువు. .. 49
126. ప్రక్రియ. .. 50
127. బత్తెములో మార్పు. .. 51
128. భరణ-పోషణముకొరకు ఇచ్చిన ఉత్తరువును అమలుపరచుట. .. 52

అధ్యాయము 10.

పబ్లికు శాంతిభద్రతలను, పబ్లికు ప్రశాంతిని కాపాడుట.

ఏ. శాసనవిరుద్ధ సమావేశములు.

129. సివిలు బలమును ప్రయోగించి సమావేశమును చెదరగొట్టుట. .. 52
130. సమావేశమును చెదరగొట్టుటకు సాయుధ బలములను ప్రయోగించుట. .. 53
131. సమావేశమును చెదరగొట్టుటకు కొందరు సాయుధ బలముల అధికారుల అధికారము. .. 53
132. పై పరిచ్ఛేదముల క్రింద చేయబడిన కార్యముల కొరకు అభియోగము తేబడకుండ రక్షణ. .. 53

పరిచ్ఛేదము పుట

బీ. పబ్లికు న్యూసెన్సులు.

133. న్యూసెన్సు తొలగింపుకై షరతుపూర్వక ఉత్తరువు. .. 54
134. ఉత్తరువును తామీలుచేయుట లేక అధిసూచించుట. .. 56
135. ఉత్తరువుకు గురియైన వ్యక్తి దానిని పాటింపవలసియుండుట లేక సంజాయిషీ ఈయవలసియుండుట. .. 56
136. అతడు అట్లు చేయకుండినచో పరిణామములు. .. 56
137. సార్వజనిక హక్కులేదనిసియెడల ప్రక్రియ. .. 56
138. అతడు సంజాయిషీ ఇచ్చుటకు హాజరైన సందర్భములో ప్రక్రియ. .. 56
139. స్థానిక దర్యాప్తును జరుపవలెననియు, నిపుణుని పరీక్షించవలెననియు ఆదేశించుటకై మేజిస్ట్రేటుకుగల అధికారము. .. 57
140. వ్రాతమూలకమైన అనుదేశములు మొదలైనవి అందజేయుటకు మేజిస్ట్రేటుకుగల అధికారము. .. 57
141. ఉత్తరువు భాయముచేయబడిన మీదట ప్రక్రియ మరియు దానిని పాటించనిచో పరిణామములు. .. 57
142. పరిశీలనము జరుపబడులోపు వ్యాదేశము. .. 57
143. పబ్లికు న్యూసెన్సును తిరిగి చేయుటను లేక కొనసాగించుటను మేజిస్ట్రేటు నిషేధించవచ్చును. .. 58

సి. న్యూసెన్సు, లేక ఆశంకిత అపాయమును గురించిన అర్జంటు కేసులు.

144. న్యూసెన్సును, లేక ఆశంకిత అపాయమును గురించిన అర్జంటు కేసులలో ఉత్తరువులను జారీచేయు అధికారము. .. 58

డి. స్థిరాస్తిని గూర్చిన వివాదములు.

145. భూమికిగాని, నీటికిగాని సంబంధించిన వివాదము శాంతికి భంగము కలిగించగలదైనయెడల ప్రక్రియ. .. 59
146. వివాద విషయ వస్తువును జప్తుచేయుటకును, రిసీవరును నియమించుటకును అధికారము. .. 61
147. భూమిని లేక నీటిని ఉపయోగించు హక్కుకు సంబంధించిన వివాదము. .. 61
148. స్థానిక పరిశీలన. .. 62

అధ్యాయము 11.

పోలీసుల నివారక చర్య.

149. సంజ్ఞేయ అపరాధములను పోలీసులు నివారించవలసియుండుట. .. 63
150. సంజ్ఞేయ అపరాధములను చేయుటకుగల పన్నుగడను గూర్చిన సమాచారము. .. 63
151. సంజ్ఞేయ అపరాధములు చేయుటకను నివారించుటకు అరెస్టు. .. 63
152. పబ్లికు ఆస్తికి హానిని నివారించుట. .. 63
153. తూచే, కొలిచే సాధనాల తనిఖీ. .. 63

అధ్యాయము 12.

పోలీసుకు సమాచారము అందజేయుట మరియు దర్యాప్తుచేయుటకు వారి అధికారములు.

154. సంజ్ఞేయ కేసులలో సమాచారము. .. 63
155. అసంజ్ఞేయ కేసులను గురించిన సమాచారము మరియు అట్టి కేసుల దర్యాప్తు. .. 64

పరిచ్ఛేదము		పుట
156.	సంజ్ఞేయ కేసును దర్యాప్తుచేయుటకు పోలీసు అధికారికిగల అధికారము.	.. 64
157.	దర్యాప్తుకు ప్రక్రియ.	.. 65
158.	రిపోర్టును సమర్పించు విధము.	.. 65
159.	దర్యాప్తును లేక ప్రారంభిక పరిశీలనను జరుపుటకు అధికారము.	.. 65
160.	సాక్ష్యులను హాజరు కావలసినదని కోరుటకు పోలీసు అధికారికిగల అధికారము.	.. 66
161.	పోలీసు వారిచే సాక్ష్యుల పరీక్ష.	.. 66
162.	పోలీసుకు తెల్పబడిన కథనములపై సంతకము చేయరాదు, కథనములను సాక్ష్యములో ఉపయోగించుట.	.. 66
163.	ప్రేరేపణ ఏదియు ఈయజూపరాదు.	.. 67
164.	నేరపు ఒప్పుకోళ్లను మరియు కథనములను వ్యాసియుంచుట.	.. 67
165.	పోలీసు అధికారిచే సోదా.	.. 68
166.	ఒక పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి, మరొక స్టేషను బాధ్యతగల అధికారిని సోదా వారంటు జారీచేయుమని ఎప్పుడు కోరవచ్చును.	.. 69
166-ఏ	భారతదేశము వెలుపలగల దేశములో లేక స్థలములో దర్యాప్తుచేయుటకై సమర్థ ప్రాధికారికి అభ్యర్థనలేఖ.	.. 69
166-బీ	భారతదేశములో దర్యాప్తు జరుపుటకై ఏదేని న్యాయస్థానమునకు లేక ఎవరేని ప్రాధికారికి భారతదేశము వెలుపలగల ఏదేని దేశము లేక స్థలమునుండి అభ్యర్థన లేఖ.	.. 70
167.	ఇరువది నాలుగు గంటలలో దర్యాప్తు పూర్తి కాజాలనప్పుడు ప్రక్రియ.	.. 70
168.	దర్యాప్తును గురించి అధీనస్థ పోలీసు అధికారి రిపోర్టు.	.. 72
169.	తగిన సాక్ష్యము లేనప్పుడు నిందితుని విడుదల.	.. 73
170.	చాలినంత సాక్ష్యము ఉన్నప్పుడు, కేసులను మేజిస్ట్రేటుకు పంపవలసియుండుట.	.. 73
171.	ఫిర్యాదీని, సాక్ష్యులను పోలీసు అధికారి వెంటరావలెనని కోరరాదు, వారిని అవరోధమునకు గురిచేయరాదు.	.. 73
172.	దర్యాప్తు చర్యల డైరీ.	.. 74
173.	దర్యాప్తు పూర్తియైన మీదట పోలీసు అధికారి రిపోర్టు.	.. 74
174.	ఆత్మహత్య మొదలైన వాటిని గురించి పోలీసువారు పరిశీలనచేసి రిపోర్టును పంపవలసియుండుట.	.. 75
175.	వ్యక్తులను సమనుచేయు అధికారము.	.. 76
176.	మరణ కారణమును గూర్చి మేజిస్ట్రేటుచే పరిశీలన.	.. 77

అధ్యాయము 13.

పరిశీలనలలోను, విచారణలలోను క్రిమినలు న్యాయస్థానముల అధికారిత.

177.	పరిశీలనయు, విచారణయు జరుపవలసిన మామూలు స్థలము.	.. 77
178.	పరిశీలన లేక విచారణ స్థలము.	.. 77
179.	కార్యము చేయబడినచోట, లేక పరిణామము కలిగినచోట అపరాధ విచారణ జరుపవలెను.	.. 78
180.	ఒక కార్యమునకు ఇతర అపరాధముతోగల సంబంధము వలన అది అపరాధమైన యెడల విచారణ స్థలము.	.. 78
181.	కొన్ని అపరాధముల విషయములో విచారణ స్థలము.	.. 78
182.	జాబులు మొదలైన వాటి ద్వారా జరుపబడిన అపరాధములు.	.. 79
183.	ప్రయాణము లేక జలమార్గ ప్రయాణములో చేయబడిన అపరాధము.	.. 79
184.	కలిపి విచారణ చేయదగు అపరాధముల విచారణ స్థలము.	.. 79
185.	కేసులను వేరువేరు సెషన్సు డివిజన్లలో విచారణ జరుపుటకై ఉత్తరువు నిచ్చుటకు అధికారము.	.. 79

పరిచ్ఛేదము		పుట
186.	సందేహము ఉన్న సందర్భములో, పరిశీలనగాని, విచారణగాని ఏ జిల్లాలో జరుపబడవలెనో, ఉన్నత న్యాయస్థానము నిర్ణయించవలసియుండుట.	.. 80 .. 80
187.	స్థానిక అధికారితాపరిధి వెలుపల చేయబడిన అపరాధమునకు సమను, లేక వారంటును జారీచేయు అధికారము.	.. 80
188.	భారతదేశము వెలుపల చేయబడిన అపరాధము.	.. 80
189.	భారతదేశము వెలుపల చేయబడిన అపరాధములకు సంబంధించిన సాక్ష్యమును తీసికొనుట.	.. 81

అధ్యాయము 14.

వర్యలను ప్రారంభించుటకై నెరవేరవలసిన షరతులు.

190.	మేజిస్ట్రేటుచే అపరాధముల సంజ్ఞానము.	.. 81
191.	నిందితుని దరఖాస్తుపై బదిలీ.	.. 81
192.	కేసులను మేజిస్ట్రేట్లకు అప్పగించుట.	.. 81
193.	సెషను న్యాయస్థానములచే అపరాధముల సంజ్ఞానము.	.. 82
194.	అదనపు మరియు సహాయక సెషన్సు న్యాయాధీశులు తమకు అప్పగింపబడిన కేసుల విచారణను జరుపవలసియుండుట.	.. 82
195.	పబ్లికు సేవకుల శాసనసమ్మత ప్రాధికారమునకు ధిక్కారమును గురించి, పబ్లికు న్యాయపాలనకు వ్యతిరేకమగు అపరాధములను గురించి మరియు సాక్ష్యములో ఈయబడిన దస్తావేజులకు సంబంధించిన అపరాధములను గురించి అభియోగము.	.. 82
196.	రాజ్య వ్యతిరేక అపరాధముల గురించియు అట్టి అపరాధమును చేయుటకై పన్నబడు అపరాధికమైన కుట్రను గురించియు అభియోగము.	.. 83
197.	న్యాయాధీశులపై, పబ్లికు సేవకులపై అభియోగము.	.. 84
198.	వివాహ ప్రతికూలమైన అపరాధములను గురించి అభియోగము.	.. 85
198-ఏ	భారత శిక్షాస్మృతిలోని 498-ఏ పరిచ్ఛేదము క్రింద అపరాధముల గురించి అభియోగము.	.. 86
199.	పరువు నష్టమునకై అభియోగము.	.. 86

అధ్యాయము 15.

మేజిస్ట్రేట్లకు ఫిర్యాదులు.

200.	ఫిర్యాదిని పరీక్షించుట.	.. 87
201.	కేసును సంజ్ఞానముచేయుటకు సమర్థతలేని మేజిస్ట్రేటు అనుసరించవలసిన ప్రక్రియ.	.. 88
202.	ఆదేశికను జారీచేయుటను వాయిదావేయుట.	.. 88
203.	ఫిర్యాదును కొట్టివేయుట.	.. 89

పరిచ్ఛేదము పుట

అధ్యాయము 16.

మేజిస్ట్రేట్ల సమక్షమున చర్యల ప్రారంభము.

204. అదేశికను జారీచేయుట. .. 89
205. మేజిస్ట్రేటు నిందితుడు స్వయముగ హాజరుకావలసిన అక్కరలేకుండ చేయవచ్చును. .. 89
206. స్వల్ప అపరాధపు కేసులలో ప్రత్యేకమైన సమనులు. .. 90
207. పోలీసు రిపోర్టుయొక్కయు ఇతర దస్తావేజులయొక్కయు నకళ్లను నిందితునికి అందజేయుట. .. 90
208. సెషను న్యాయస్థానముచే విచారణ చేయబడదగిన ఇతర కేసులలో కథనముల యొక్కయు దస్తావేజుల యొక్కయు నకళ్లను నిందితునికి అందజేయుట. .. 91
209. అపరాధము కేవలము సెషను న్యాయస్థానముచే మాత్రమే విచారణ చేయబడ దగినదైనప్పుడు ఆ కేసును దానికి అప్పగించుట. .. 91
210. ఫిర్యాదుద్వారా కేసు జరుగుచుండి అదే అపరాధము విషయములో పోలీసు దర్యాప్తు జరుగుచున్నప్పుడు అనుసరించవలసిన ప్రక్రియ. .. 92

అధ్యాయము 17.

ఆరోపణము.

ఏ – ఆరోపణల ప్రరూపము.

211. ఆరోపణలోని విషయములు. .. 92
212. సమయమును, స్థలమును, వ్యక్తిని గూర్చిన వివరములు. .. 93
213. అపరాధమును చేసిన రీతిని ఎప్పుడు తెలుపవలసియుండును. .. 94
214. ఆరోపణలోని పదములకు అపరాధమునకై శిక్షవిధించు శాసనములో వాటికి గల అర్థమే ఉండును. .. 94
215. తప్పుల ప్రభావము. .. 94
216. న్యాయస్థానము ఆరోపణను మార్చవచ్చును. .. 95
217. ఆరోపణ మార్చబడినప్పుడు సాక్ష్యులను తిరిగి పిలిపించుట. .. 96

బీ – ఆరోపణల సంయోజన.

218. విభిన్న అపరాధములకు వేర్వేరు ఆరోపణలు. .. 96
219. ఒక సంవత్సర కాలములోపల చేసిన ఒకే రకపు మూడు అపరాధములను కలిపి ఆరోపణ చేయవచ్చును. .. 96
220. అనేక అపరాధముల విచారణ. .. 97
221. చేయబడిన అపరాధమెట్టిదో సందేహాస్పదమైనయెడల. .. 99
222. ఋజువుపరచబడిన అపరాధము ఆరోపిత అపరాధములో ఇమిడియున్నపుడు. .. 100
223. ఏ వ్యక్తులపై సంయుక్తముగ ఆరోపణ చేయవచ్చును. .. 100
224. అనేక ఆరోపణలలో ఒక దానిపై దోషస్థాపన చేయబడిన మీదట మిగిలిన ఆరోపణల ఉపసంహరణ. .. 101

అధ్యాయము 18.

సెషనున్యాయస్థాన సమక్షమున విచారణ.

225. విచారణను పబ్లికు ప్రాసిక్యూటరు నడుపవలసియుండుట. .. 102
226. ప్రాసిక్యూషను కేసును ప్రారంభించుట. .. 102
227. ఉన్మోచనము. .. 102
228. ఆరోపణను రూపొందించుట. .. 102
229. దోషమును ఒప్పుకొనిన మీదట దోషస్థాపన. .. 102
230. ప్రాసిక్యూషను సాక్ష్యమునకు తేదీ. .. 102
231. ప్రాసిక్యూషను సాక్ష్యము. .. 103
232. దోషముక్తి. .. 103
223. ప్రతివాదమును ప్రారంభించుట. .. 103
234. వాదములు. .. 103
235. దోషముక్తి లేక దోషస్థాపన గురించిన తీర్పు. .. 103
236. పూర్వ దోషస్థాపన. .. 103
237. 199 (2)వ పరిచ్ఛేదము క్రింద తేబడిన కేసులలో ప్రక్రియ. .. 104

అధ్యాయము 19.

మేజిస్ట్రట్లచే వారంటు కేసుల విచారణ.

ఏ – పోలీసు రిపోర్టుపై తేబడిన కేసులు.

238. 207వ పరిచ్ఛేదమును పాటించుట. .. 105
239. నిందితుణ్ణి ఎప్పుడు ఉన్మోచితుని చేయవలెను. .. 105
240. ఆరోపణను రూపొందించుట. .. 105
241. దోషమును ఒప్పుకొనిన మీదట దోషస్థాపన ప్రాసిక్యూషను సాక్ష్యము. .. 105
242. ప్రాసిక్యూషను సాక్ష్యము. .. 105
243. ప్రతివాదపు సాక్ష్యము. .. 106

బీ – పోలీసు రిపోర్టుపై కాక అన్యథా తేబడు కేసులు.

244. ప్రాసిక్యూషను సాక్ష్యము. .. 106
245. నిందితుణ్ణి ఎప్పుడు ఉన్మోచిక్తుని చేయవలెను. .. 106
246. నిందితుణ్ణి ఉన్మోచితుని చేయనియెడల ప్రక్రియ. .. 107
247. ప్రతివాదపు సాక్ష్యము. .. 107

సీ – విచారణను ముగించుట.

248. దోషముక్తి లేక దోషస్థాపన. .. 107
249. ఫిర్యాది గైరు హాజరీ. .. 108
250. యుక్తమైన కారణములేకుండ అపరాధము మోపినందుకు నష్టపరిహారము. .. 108

పరిచ్ఛేదము పుట

అధ్యాయము 20.

మేజిస్ట్రేట్ చేసే సమన్సు కేసుల విచారణ.

251. మోపబడిన అపరాధపు సారాంశము తెలియజెప్పవలసియుండుట. .. 109
252. దోషమును ఒప్పుకొనిన మీదట దోషస్థాపన. .. 109
253. అల్ప కేసులలో నిందితుడు హాజరుకాకుండ దోషమును ఒప్పుకొనిన మీదట దోషస్థాపన. .. 109
254. దోషస్థాపన చేయబడనప్పుడు ప్రక్రియ. .. 110
255. దోషముక్తి లేక దోషస్థాపన. .. 110
256. ఫిర్యాది హాజరు కాకుండుట లేక మరణించుట. .. 110
257. ఫిర్యాదు ఉపసంహరణ. .. 110
258. కొన్ని కేసులలో చర్యలను ఆపుచేయు అధికారము. .. 111
259. సమన్సు-కేసులను వారంటు-కేసులుగ మార్చుటకు న్యాయస్థానపు అధికారము. .. 111

అధ్యాయము 21.

సంక్షిప్త విచారణలు.

260. సంక్షిప్తముగ విచారణ జరుపు అధికారము. .. 111
261. రెండవ తరగతి మేజిస్ట్రేటుచే సంక్షిప్త విచారణ. .. 112
262. సంక్షిప్త విచారణలకొరకు ప్రక్రియ. .. 112
263. సంక్షిప్త విచారణలలో రికార్డు. .. 112
264. సంక్షిప్తముగ విచారణ జరుపబడిన కేసులలో తీర్పు. .. 113
265. రికార్డుకు తీర్పుకు భాష. .. 113

అధ్యాయము 22.

కారాగారములలో పరిరోధింపబడిన లేక నిరోధింపబడిన వ్యక్తుల హాజరీ.

266. నిర్వచనములు. .. 113
267. ఖైదీల హాజరీని కోరుటకు అధికారము. .. 113
268. కొందరు వ్యక్తులకు 267వ పరిచ్ఛేదము వర్తించకుండ మినహాయించుటకు రాజ్యప్రభుత్వమునకు అధికారము. .. 114
269. కారాగార బాధ్యతగల అధికారి కొన్ని పరిస్థితులలో ఉత్తరువును అమలుపరచరాదు. .. 114
270. ఖైదీలను న్యాయస్థానమునకు అభిరక్షలో తీసికొని రావలసియుండుట. .. 115
271. కారాగారములోని సాక్షిని పరీక్షించుటకై కమీషనును జారీచేయు అధికారము. .. 115

అధ్యాయము 23.

పరిశీలనలలోను, విచారణలలోను సాక్ష్యము.

ఏ - సాక్ష్యమును తీసికొని వ్రాసియుంచవలసిన పద్ధతి.

272. న్యాయస్థానముల భాష. .. 115
273. నిందితుని ఎదుట సాక్ష్యమును తీసికొనవలసియుండుట. .. 115
274. సమన్సు-కేసులలోను, పరిశీలనలలోను రికార్డు. .. 115
275. వారంటు కేసులలో రికార్డు. .. 116
276. సెషను న్యాయస్థాన సమక్షమున జరుగు విచారణలో రికార్డు. .. 116

పరిచ్ఛేదము		పుట
277.	సాక్ష్యమును వ్రాసియుంచవలసిన భాష.	.. 116
278.	అట్టి సాక్ష్యము పూర్తియ్యెనప్పుడు దాని విషయమున ప్రక్రియ.	.. 117
279.	నిందితునికి లేక అతని ప్లీడరుకు సాక్ష్యమును తెలియజెప్పుట.	.. 117
280.	సాక్షి వ్రేళ్ళిని గూర్చిన వ్యాఖ్య.	.. 117
281.	నిందితుని పరీక్ష యొక్క రికార్డు.	.. 117
282.	దుబాసి సత్యసంధతతో భాషాంతరీకరణము చేయవలసియుండుట.	.. 118
283.	ఉన్నత న్యాయస్థానములో రికార్డు.	.. 118

బీ – సాక్ష్యుల పరీక్షకొరకు కమీషనులు.

284.	ఎప్పుడు సాక్షియొక్క హాజరీ అక్కరలేదనవచ్చును, ఎప్పుడు కమీషను జారీ చేయవచ్చును.	.. 118
285.	ఎవరికి కమీషను జారీచేయవలసియుండును.	.. 118
286.	కమీషనులను అమలుపరచుట.	.. 119
287.	పక్షకారులు సాక్ష్యులను పరీక్షించవచ్చును.	.. 119
288.	కమీషనును వాపసుచేయుట.	.. 119
289.	చర్యను వాయిదావేయుట.	.. 119
290.	విదేశీ కమీషనులను అమలుపరచుట.	.. 120
291.	వ్రేద్యుని వాజ్మూలము.	.. 120
292.	టంకశాల అధికారుల సాక్ష్యము.	.. 120
293.	కొంతమంది ప్రభుత్వ వ్రేజ్ఞానిక నిపుణుల రిపోర్టులు.	.. 121
294.	కొన్ని దస్తావేజులను యథా రీతిగా రుజువుచేయుట ఆవశ్యకము కాకుండుట.	.. 121
295.	పబ్లీకు సేవకుల నడవడిని రుజువుపరచుటకు అఫిడవిట్.	.. 122
296.	లాంఛనప్రాయ స్వభావపు సాక్ష్యము అఫిడవిట్‌వ్రే ఈయబడుట.	.. 122
297.	ఏ ప్రాధికారుల సమక్షమున ప్రమాణమువ్రే అఫిడవిట్లను ఈయవచ్చును.	.. 122
298.	పూర్వ దోషస్థాపనను లేక దోషముక్తిని ఎట్లు రుజువుపరచవలెను.	.. 122
299.	నిందితుడు హాజరుకాకున్నను సాక్ష్యమును వ్రాసియుంచుట.	.. 123

అధ్యాయము 24.

పరిశీలనలను, విచారణలను గూర్చిన సాధారణ నిబంధనలు.

300.	ఒకసారి దోషస్థాపితుడ్నెన, లేక దోషముక్తుడ్నెన వ్యక్తివ్రే అదే అపరాధమునక్రే విచారణ జరుపరాదు.	.. 123
301.	పబ్లీకు ప్రాసిక్యూటరు హాజరగుట.	.. 125
302.	అభియోగమును నడుపుటకు అనుమతి.	.. 125
303.	చర్యలుతేబడిన వ్యక్తికి ప్రతివాదన వాక్కు.	.. 125
304.	కొన్ని కేసులలో నిందితులకు రాజ్య ఖర్చులవ్రే న్యాయవాద సహాయము.	.. 125
305.	కార్పొరేషనుగాని, రిజిస్టరయిన సంఘముగాని ఒక నిందితుడుగానున్నప్పుడు ప్రక్రియ.	.. 126
306.	సహాపరాధికి క్షమాదానము.	.. 126
307.	క్షమాదానమును ఈయజూపుమని ఆదేశించు అధికారము.	.. 127
308.	క్షమాదానపు షరతులను పాటించని వ్యక్తివ్రే విచారణ.	.. 128
309.	చర్యలను మొదలు పెట్టకపోవుటకు లేక వాయిదావేయుటకు అధికారము.	.. 128
310.	స్థానిక తనిఖీ.	.. 129
311.	ముఖ్య సాక్ష్యులను సమనుచేయుటకు లేక హాజరైన వ్యక్తిని పరీక్షించుటకు అధికారము.	.. 129

పరిచ్ఛేదము		పుట
312.	ఫిర్యాదీల మరియు సాక్ష్యులయొక్క ఖర్చులు.	.. 129
313.	నిందితుణ్ణి పరీక్షించుటకు అధికారము.	.. 130
314.	వాగ్దాప వాదములు మరియు వాదముల జ్ఞాపన.	.. 130
315.	సాక్ష్యమిచ్చుటకు నిందిత వ్యక్తికి అర్హత ఉండుట.	.. 130
316.	వెల్లడింపుమని ప్రేరేపించుటకై ఎట్టి ఒత్తిడికి గురిచేయరాదు.	.. 131
317.	కొన్ని కేసులలో నిందితుడు హాజరుకాకున్నను పరిశీలనలను, విచారణను జరుపుటకు నిబంధన.	.. 131
318.	వర్యలు నిందితునికి అర్థముకానియెడల ప్రక్రియ.	.. 131
319.	అపరాధము చేసినవారని తోచు ఇతర వ్యక్తులపై చర్యతీసికొనుటకు అధికారము.	.. 132
320.	అపరాధములను రాజీచేసికొనుట.	.. 132
321.	అభియోగమును ఉపసంహరించుకొనుట.	.. 138
322.	మేజిస్ట్రేటు పరిష్కారము చేయజాలని కేసులలో ప్రక్రియ.	.. 139
323.	పరిశీలన లేక విచారణ ప్రారంభమైన తరువాత కేసు విచారణకు అప్పగించబడవలసినట్టిదని మేజిస్ట్రేటు నిశ్చయించినప్పుడు ప్రక్రియ.	.. 139
324.	నాణెములకు, స్టాంపు శాసనమునకు లేక ఆస్తికి సంబంధించిన అపరాధములకై పూర్వము దోషస్థాపితులైన వ్యక్తుల విచారణ.	.. 139
325.	మేజిస్ట్రేటు సరిపోవునంత కఠిన దండనోత్తరువును ఈయజాలనప్పుడు ప్రక్రియ.	.. 140
326.	ఒక మేజిస్ట్రేటుచే కొంత వరకు మరొక మేజిస్ట్రేటుచే కొంత వరకు వ్యాసియించబడిన సాక్ష్యముపై దోషస్థాపన లేక విచారణకై అప్పగించుట.	.. 140
327.	న్యాయస్థానము బహిరంగముగా ఉండుట.	.. 141

అధ్యాయము 25.

మతిస్థిమితములేని నిందిత వ్యక్తులను గూర్చిన నిబంధనలు.

328.	నిందితుడు ఉన్మత్తుడైన సందర్భములో ప్రక్రియ.	.. 141
329.	మతిస్థిమితములేని వ్యక్తి న్యాయస్థాన సమక్షమున విచారణ చేయబడు సందర్భములో ప్రక్రియ.	.. 142
330.	దర్యాప్తు లేక విచారణ జరుగుచుండగా ఉన్మత్తుని విడుదలచేయుట.	.. 142
331.	పరిశీలన లేక విచారణను తిరిగి మొదలుపెట్టుట.	.. 142
332.	నిందితుడు మేజిస్ట్రేటు లేక న్యాయస్థాన సమక్షమున హాజరైన మీదట ప్రక్రియ.	.. 142
333.	నిందితుడు మతిస్థిమితము గలవాడుగ కాన్పించినప్పుడు.	.. 143
334.	మతిస్థిమితములేదను ఆధారముపై దోషముక్త తీర్పు.	.. 143
335.	అట్టి ఆధారముపై దోషముక్తుడైన వ్యక్తిని సురక్షిత అభిరక్షలో నిరోధించ వలసియుండుట.	.. 143
336.	బాధ్యతగల అధికారిని కృత్యముల నిర్వహణకై అధికృతునిచేయుటకు రాజ్యప్రభుత్వ అధికారము.	.. 144
337.	ఉన్మత్తుడైన ఖైదీ తన ప్రతివాదమును చేసికొనగలుగునని రిపోర్టుచేయబడిన యెడల ప్రక్రియ.	.. 144
338.	నిరోధింపబడిన ఉన్మత్తుడు విడుదల చేయబడదగియున్నాడని ప్రఖ్యానింపబడిన యెడల ప్రక్రియ.	.. 144
339.	ఉన్మత్తుని సంరక్షణను అతని బంధువుకు లేక స్నేహితునికి అప్పగించుట.	.. 144

అధ్యాయము 26.

న్యాయపాలనకు భంగముకలిగించు అపరాధములను గూర్చిన నిబంధనలు.

340.	195వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన కేసులలో ప్రక్రియ.	.. 145
341.	అపీలు.	.. 146

పరిచ్ఛేదము		పుట
342.	ఖర్చులను ఇప్పించుటకు అధికారము.	.. 146
343.	సంజ్ఞానముచేయు మేజిస్ట్రేటుయొక్క ప్రక్రియ.	.. 146
344.	తప్పుడు సాక్ష్యమునిచ్చినందుకు విచారణకొరకై సంక్షిప్త ప్రక్రియ.	.. 146
345.	ధిక్కారమును గూర్చిన కొన్ని కేసులలో ప్రక్రియ.	.. 147
346.	కేసు విషయమున 345వ పరిచ్ఛేదము క్రింద చర్య తీసికొనరాదని న్యాయస్థానము భావించునెడల ప్రక్రియ.	.. 147
347.	రిజిస్ట్రారును లేక సబ్‌రిజిస్ట్రారును ఎప్పుడు సివిలు న్యాయస్థానముగ భావించవలెను.	.. 148
348.	క్షమాపణ కోరిన మీదట అపరాధిని ఉన్మోచితుని చేయుట.	.. 148
349.	జామీనిమ్మనుటకుగాని, దస్తావేజును దాఖలుచేయుటకుగాని నిరాకరించిన వ్యక్తిని కారావాసమునందుంచుట లేక విచారణకై పంపుట.	.. 148
350.	సమనును పాటించి హాజరుకావలసిన సాక్షి హాజరు కానందుకు శిక్షించుటకై సంక్షిప్త ప్రక్రియ.	.. 148
351.	344, 345, 349 మరియు 350 పరిచ్ఛేదముల క్రింద దోషస్థాపనలపై అపీళ్లు.	.. 149
352.	కొంతమంది న్యాయాధీశులు మరియు మేజిస్ట్రేట్లు వారి సమక్షమున చేయబడిన కొన్ని అపరాధములను గురించి విచారణ జరుపరాదు.	.. 149

అధ్యాయము 27.

తీర్పు.

353.	తీర్పు.	.. 149
354.	తీర్పులోని భాష మరియు విషయములు.	.. 150
355.	మహానగర మేజిస్ట్రేటుయొక్క తీర్పు.	.. 151
356.	పూర్వమే దోషస్థాపితుడైన అపరాధి తన చిరునామాను తెలియజేయుచూ ఉండవలసినదని ఉత్తరువు.	.. 152
357.	నష్టపరిహారమును చెల్లించుటకు ఉత్తరువు.	.. 153
358.	నిరాధారముగ అరెస్టు చేయబడిన వ్యక్తులకు నష్టపరిహారము.	.. 154
359.	అసంజ్ఞేయ కేసులలో ఖర్చుల చెల్లింపుకు ఉత్తరువు.	.. 154
360.	పరివీక్షణ క్రింద మంచి నడవడితో మెలగునను భరోసాపై లేక మందలించి విడుదలచేయుటకు ఉత్తరువు.	.. 154
361.	కొన్ని కేసులలో ప్రత్యేక కారణములను వ్రాసియుంచవలసియుండుట.	.. 156
362.	న్యాయస్థానము తీర్పును మార్పుచేయరాదు.	.. 156
363.	నిందితునికి, ఇతర వ్యక్తులకు తీర్పు నకలును ఈయవలసియుండుట.	.. 156
364.	తీర్పును ఎప్పుడు అనువదించవలెను.	.. 157
365.	సెషను న్యాయస్థానము నిశ్చయముయొక్క, దండనోత్తరువుయొక్క నకలును డిల్లా మేజిస్ట్రేటుకు పంపవలసియుండుట.	.. 157

అధ్యాయము 28.

మరణదండనోత్తరువులను ఖాయపరచుటకై సమర్పించుట.

366.	సెషను న్యాయస్థానము మరణదండనోత్తరువును ఖాయపరచుటకై సమర్పించవలసియుండుట.	.. 157
367.	పరిశీలన ఇంకను జరుపవలెనని లేక అదనపు సాక్ష్యమును తీసికొనవలెనని ఆదేశించుటకు అధికారము.	.. 157
368.	దండనోత్తరువును ఖాయపరచుటకు లేక దోషస్థాపనను రద్దుచేయుటకు ఉన్నత న్యాయస్థానమునకు అధికారము.	.. 158
369.	ఖాయసరమ ఉత్తరువుపై లేక నూతన దండనోత్తరువుపై ఇరువురు న్యాయాధీశులు సంతకము చేయవలసియుండుట.	.. 158
370.	భిన్నాభిప్రాయములున్న సందర్భములో ప్రక్రియ.	.. 158

పరిచ్ఛేదము పుట

371. ఖాయపరచబడుటకై ఉన్నత న్యాయస్థానమునకు సమర్పించిన కేసులలో ప్రక్రియ. .. 158

అధ్యాయము 29.

అపీళ్లు.

372. నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, అపీలు లేకుండుట. .. 158
373. శాంతియుతముగ లేక సత్ప్రవర్తనతో మెలగుటకై హామీకోరు ఉత్తరువులపై లేక జామీనుదారును నిరాకరించు లేక త్రోసివేయు ఉత్తరువులపై అపీలు. .. 159
374. దోషస్థాపనలపై అపీళ్లు. .. 159
375. నిందితుడు దోషమును ఒప్పుకొనినపుడు కొన్ని కేసులలో అపీలు లేకుండుట. .. 159
376. స్వల్ప కేసులలో అపీలు లేకుండుట. .. 159
377. దండనోత్తరువుపై రాజ్యప్రభుత్వము అపీలుచేయుట. .. 160
378. దోషముక్తిచేసిన సందర్భములో అపీలు. .. 160
379. ఉన్నత న్యాయస్థానముచే దోషస్థాపన జరిగిన కొన్ని కేసులలో అపీలు. .. 161
380. కొన్ని కేసులలో అపీలుచేయుటకు ప్రత్యేకమైన వాక్కు. .. 161
381. సెషను న్యాయస్థానమునకు చేయబడిన అపీలు ఎట్లు ఆకర్షింపబడును. .. 161
382. అపీలు అర్జీ. .. 162
383. అపీలుదారు జైలులో ఉన్నప్పుడు ప్రక్రియ. .. 162
384. అపీలును సంక్షిప్తముగ కొట్టివేయుట. .. 162
385. సంక్షిప్తముగ కొట్టివేయబడని అపీళ్లను ఆకర్షించుటకైన ప్రక్రియ. .. 163
386. అపీలు న్యాయస్థానపు అధికారములు. .. 163
387. అధీనస్థ అపీలు న్యాయస్థానముయొక్క తీర్పులు. .. 164
388. అపీలులో ఉన్నత న్యాయస్థానపు ఉత్తరువును క్రింది న్యాయస్థానమునకు ధ్రువీకరించి పంపవలసియుండుట. .. 164
389. అపీలు నడుమనుండగా దండనోత్తరువు నిలుపుదల, జామీనుపై అపీలుదారును విడుదలచేయుట. .. 165
390. దోషముక్తిపై అపీలుచేయబడినప్పుడు నిందితుని అరెస్టు. .. 165
391. అపీలు న్యాయస్థానము అదనపు సాక్ష్యము తీసికొనవచ్చును, లేక తీసకొన బడవలెనని ఆదేశించవచ్చును. .. 165
392. అపీలు న్యాయస్థానపు న్యాయాధీశులు సమాన పక్షములుగ చీలినయెడల ప్రక్రియ. .. 166
393. అపీలుపై తీర్పులు మరియు ఉత్తరువులు అంతిమమైనవైయుండుట. .. 166
394. అపీళ్లు సమసిపోవుట. .. 166

అధ్యాయము 30.

నిర్దేశము మరియు పునరీక్షణ.

395. ఉన్నత న్యాయస్థానమునకు నిర్దేశము. .. 167
396. ఉన్నత న్యాయస్థాన నిర్ణయము ప్రకారము కేసును పరిష్కరించుట. .. 167
397. పునరీక్షణాధికారములను వినియోగించుటకై రికార్డులను తెప్పించుట. .. 167
398. పరిశీలనచేయుటకై ఉత్తరువుచేయు అధికారము. .. 168
399. సెషన్సు న్యాయాధీశుని పునరీక్షణాధికారములు. .. 168
400. అదనపు సెషన్సు న్యాయాధీశుని అధికారము. .. 169
401. ఉన్నత న్యాయస్థానపు పునరీక్షణాధికారములు. .. 169

పరిచ్ఛేదము		పుట
402.	పునరీక్షణ కేసులను ఉపసంహరించుటకు, లేక బదిలీచేయుటకు ఉన్నత న్యాయస్థానమునకుగల అధికారము.	.. 169
403.	పక్షకారులను ఆకర్షించుటలో న్యాయస్థానపు ఐచ్ఛికత.	.. 170
404.	మహానగర మేజిస్ట్రేటు తన నిర్ణయమునకుగల ఆధారములను గురించిచేయు కథనమును ఉన్నత న్యాయస్థానము పర్యాలోచించవలసియుండుట.	.. 170
405.	ఉన్నత న్యాయస్థానపు ఉత్తరువును, క్రింది న్యాయస్థానమునకు ధ్రువీకరించి పంపవలసియుండుట.	.. 170

అధ్యాయము 31.

క్రిమినలు కేసుల బదిలీ.

406.	కేసులను అపీళ్లను బదిలీచేయుటకు సర్వోన్నత న్యాయస్థానమునకు గల అధికారము.	.. 170
407.	కేసులను, అపీళ్లను బదిలీచేయుటకు ఉన్నత న్యాయస్థానమునకు గల అధికారము.	.. 171
408.	కేసులను, అపీళ్లను బదిలీచేయుటకు సెషన్సు న్యాయాధీశుని అధికారము.	.. 172
409.	కేసులను, అపీళ్లను సెషన్సు న్యాయాధీశులు ఉపసంహరించుట.	.. 173
410.	కేసులను న్యాయిక మేజిస్ట్రేట్లు ఉపసంహరించుట.	.. 173
411.	కార్యపాలక మేజిస్ట్రేట్లు కేసులను పంపుట లేక ఉపసంహరించుట.	.. 173
412.	కారణములను వ్రాసియుంచవలసియుండుట.	.. 173

అధ్యాయము 32.

దండనోత్తరువును అమలుపరచుట, నిలుపుదలచేయుట, పరిహరించుట మరియు లఘూకరించుట.

ఏ. మరణ దండనోత్తరువులు.

413.	368వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తరువును అమలుపరచుట.	.. 174
414.	ఉన్నత న్యాయస్థానముచే ఈయబడిన మరణదండనోత్తరువును అమలుపరచుట.	.. 174
415.	సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు చేసికొనిన సందర్భములో మరణ దండనోత్తరువును అమలుపరచుటను వాయిదావేయుట.	.. 174
416.	గర్భిణీ స్త్రీపైగల మరణదండనోత్తరువును వాయిదావేయుట.	.. 174

బీ. కారావాసము.

417.	కారావాస స్థలమును నిర్దిష్టముచేయు అధికారము.	.. 175
418.	కారావాస దండనోత్తరువును అమలుపరచుట.	.. 175
419.	అమలుపరచుటకై వారంటును ఎవరికి పంపవలెను.	.. 176
420.	వారంటును ఎవరివద్ద ఉంచవలెను.	.. 176

సీ. జుర్మానా వసూలు.

421.	జుర్మానా వసూలుకొరకు వారంటు.	.. 176
422.	అట్టి వారంటు ప్రభావము.	.. 176
423.	ఈ స్మృతి విస్తరించునట్టి రాజ్యక్షేత్రములోని న్యాయస్థానముచే జుర్మానా వసూలుకై జారీచేయబడిన వారంటు.	.. 177
424.	కారావాస దండనోత్తరువు అమలును నిలిపి ఉంచుట.	.. 177

పరిచ్ఛేదము పుట

డి. అమలుపరచుటను గూర్చిన సాధారణ నిబంధనలు.

425. వారంటును ఎవరు జారీచేయవచ్చును. .. 177
426. తప్పించుకొని పోయిన ఖైదీపై దండనోత్తరువు ఎప్పుడు అమలులోనికి వచ్చును. .. 177
427. మరొక అపరాధమునకై అదివరకే దండనోత్తరువీయబడిన అపరాధికి దండనోత్తరువు. .. 178
428. నిందితుడు నిరోధములో గడిపిన కాలావధిని కారావాస దండనోత్తరువునకు ముజరాగా లెక్కకట్టవలసియుండుట. .. 178
429. వ్యావృత్తి. .. 178
430. దండనోత్తరువు అమలుజరుపబడిన మీదట వారంటును వాపసుచేయుట. .. 179
431. చెల్లించవలసినదని ఉత్తరువు చేయబడిన డబ్బు జుర్మానావలె వసూలు చేయబడవలసి యుండుట. .. 179

ఈ. దండనోత్తరువులను నిలుపుదలచేయుట, పరిహరించుట మరియు లఘూకరించుట.

432. దండనోత్తరువులను నిలుపుదలచేయు లేక పరిహరించు అధికారము. .. 179
433. దండనోత్తరువును లఘూకరించు అధికారము. .. 180
433-ఏ కొన్ని కేసులలో పరిహరింపుచేయు లేక లఘూకరించు అధికారములపై నిర్బంధన. .. 181
434. మరణ దండనోత్తరువుల విషయములో కేంద్ర ప్రభుత్వమునకు ఉభయ సామాన్య అధికారములు. .. 181
435. కొన్ని కేసులలో రాజ్యప్రభుత్వము కేంద్రప్రభుత్వముతో సంప్రదించిన తరువాత వ్యవహరించవలసియుండుట. .. 181

అధ్యాయము 33.

జామీను మరియు బాండులను గురించిన నిబంధనలు.

436. ఏ కేసులలో జామీను తీసుకొనవలెను. .. 181
437. జామీనుకు అయోగ్యమైన అపరాధము విషయములో జామీను ఎప్పుడు తీసికొన వచ్చును. .. 182
438. అరెస్టు చేయబడుదునని ఆశంకించు వ్యక్తికి జామీను మంజూరు చేయుటకు ఆదేశము. .. 184
439. జామీను గురించి ఉన్నత న్యాయస్థానము లేక సెషను న్యాయస్థానముయొక్క ప్రత్యేక అధికారములు. .. 184
440. బాండు మొత్తము దాని తగ్గింపు. .. 185
441. నిందితుని మరియు జామీనుదార్ల బారిడు. .. 185
442. అభిరక్ష నుండి విడిచిపెట్టుట. .. 186
443. మొదట తీసికొనిన జామీను సరిపోవనప్పుడు, సరిపోవునట్టి జామీనును తీసికొనుటకు ఉత్తరువుచేయు అధికారము. .. 186
444. జామీనుదార్ల ఉన్మోచన. .. 186
445. ముచ్చిలకకు బదులు డిపాజిటుచేయుట. .. 186
446. బాండు సమపహరణమునకు గురియైనపుడు ప్రక్రియ. .. 186
446-ఏ బాండును, జామీను బాండును రద్దుచేయుట. .. 187
447. జామీనుదారు దివాలాతీసిన లేక మరణించిన సందర్భములో లేక బాండు సమపహరణకు గురియైనపుడు ప్రక్రియ. .. 188
448. మైనరు నుండి బాండు కోరబడుట. .. 188

పరిచ్ఛేదము పుట

449. 446వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువులపై అపీలు. .. 188
450. కొన్ని ముచ్చిలకలపై రావలసిన మొత్తమును వసూలు చేయవలెనని ఆదేశించు అధికారము. .. 188

అధ్యాయము 34.

ఆస్తి వ్యయనము.

451. కొన్ని కేసులలో విచారణ జరుగుచుండగా ఆస్తియొక్క అభిరక్ష మరియు వ్యయనమునకై ఉత్తరువు. .. 188
452. విచారణ ముగియగనే ఆస్తి వ్యయనమునకై ఉత్తరువు. .. 189
453. నిందితునివద్ద దొరికిన డబ్బును నిర్దోషియైన కొనుగోలుదారుకు చెల్లించుట. .. 189
454. 452వ పరిచ్ఛేదము లేక 453వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువులపై అపీలు. .. 190
455. నిందాత్మకమైన వాటిని, ఇతర వాటిని నాశముచేయుట. .. 190
456. స్థిరాస్తియొక్క స్వాధీనమును తిరిగి ఇప్పించు అధికారము. .. 190
457. ఆస్తిని అభిగ్రహించిన మీదట పోలీసువారి ప్రక్రియ. .. 191
458. ఆరు మాసములలోగా క్లెయిముదారు ఎవరును హాజరుకానియెడల ప్రక్రియ. .. 191
459. చెడిపోవు ఆస్తిని విక్రయించు అధికారము. .. 191

అధ్యాయము 35.

క్రమరహిత చర్యలు.

460. చర్యలకు దోషము ఆపాదింపని క్రమరాహిత్యములు. .. 191
461. చర్యలకు దోషము ఆపాదించు క్రమరాహిత్యములు. .. 192
462. సరియైనదికాని స్థానములో జరిపిన చర్యలు. .. 193
463. 164వ పరిచ్ఛేదము లేక 281వ పరిచ్ఛేదముయొక్క నిబంధనలను పాటించకుండుట. .. 193
464. ఆరోపణను రూపొందించకుండుట లేక ఆరోపణ లోపించుట లేక ఆరోపణలో పొరపాటు జరుగుటవలని ప్రభావము. .. 193
465. పొరపాటు, లోపము క్రమరాహిత్య కారణముగ నిశ్చయము లేక దండనోత్తరువు ఎప్పుడు విపర్యస్తము చేయబడవచ్చును. .. 194
466. లోపము, లేక పొరపాటువలన జప్తు శాసన విరుద్ధమైనది కాకుండుట. .. 194

అధ్యాయము 36.

కొన్ని అపరాధములను సంజ్ఞానము చేయుటకు కాలపరిమితి.

467. నిర్వచనములు. .. 194
468. కాలపరిమితి అవధి గడచిన పిమ్మట సంజ్ఞానము చేయుటకు అడ్డంకి. .. 194
469. కాలపరిమితి అవధి ఎప్పటి నుండి ప్రారంభమగును. .. 195
470. కొన్ని కేసులలో కాలమును మినహాయించుట. .. 195
471. న్యాయస్థానము మూసివేయబడిన తేదీని మినహాయించుట. .. 196
472. కొనసాగుచుండు అపరాధము. .. 196
473. కొన్ని కేసులలో కాలపరిమితి అవధి పొడిగింపు. .. 196

అధ్యాయము 37.

వివిధములు.

474. ఉన్నత న్యాయస్థానముల సమక్షమున విచారణలు. .. 196
475. స్థానిక న్యాయస్థానముచే విచారింపబడవలసియున్న వ్యక్తులను కమాండింగు అధికారులకు అప్పగింపుట. .. 196
476. ప్రరూపములు. .. 197
477. నియమములను చేయుటకు ఉన్నత న్యాయస్థానపు అధికారము. .. 197
478. కొన్ని కేసులలో న్యాయిక మరియు కార్యపాలక మేజిస్ట్రేట్లకు కేటాయించబడిన కృత్యములను మార్చు అధికారము. .. 197
479. న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు వ్యక్తికముగా హితము కలిగియున్న కేసు. .. 198
480. న్యాయవాద వృత్తిచేయుచున్న ప్లీడరు కొన్ని న్యాయస్థానములలో మేజిస్ట్రేటుగ వ్యవహరించరాదు. .. 198
481. విక్రయముతో ప్రమేయముగల పబ్లికు సేవకుడు ఆ ఆస్తిని కొనరాదు లేక వేలం పాడరాదు. .. 198
482. ఉన్నత న్యాయస్థానపు స్వతస్సిద్ధాధికారముల వ్యావృత్తి. .. 198
483. న్యాయిక మేజిస్ట్రేట్ల న్యాయస్థానములపై నిరంతర అధీక్షణను నెరపుటకై ఉన్నత న్యాయస్థాన కర్తవ్యము. .. 198
484. రద్దు మరియు వ్యావృత్తులు. .. 198

మొదటి అనుసూచి – అపరాధముల వర్గీకరణము.

రెండవ అనుసూచి – ప్రరూపములు.

క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973.

(1974 లోని 2వ చట్టము)

(25 జనవరి, 1974)

క్రిమినలు ప్రక్రియకు సంబంధించిన శాసనమును ఏకీకరించుటకును, సవరించుటకును అయిన చట్టము.

భారత గణ రాజ్యము యొక్క ఇరువది నాలుగవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

అధ్యాయము 1.

ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 అని పేర్కొన వచ్చును.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును:

అయితే, ఈ స్మృతిలోని 8, 10, 11 అధ్యాయములకు సంబంధించినవి మినహా ఇతర నిబంధనలు-

(ఏ) నాగాలాండు రాజ్యమునకు,

(బీ) జనజాతి ప్రాంతములకు,

వర్తించవు; కాని సంబంధిత రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా, ఆ అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి అనుపూరక, అనుషంగిక, లేక పరిణామికమైన మార్పులతో, అట్టి నిబంధనలన్నిను, వాటిలో వేటినైనను, నాగాలాండు రాజ్యమునకు అంతటికినీ లేక అందలి ఏదేని భాగమునకుగాని, సందర్భానుసారముగా అట్టి జనజాతి ప్రాంతములకు అన్నింటికినీ లేక అందలి ఏదేని భాగమునకుగాని వర్తింపజేయవచ్చును.

విశదీకరణము.- ఈపరిచ్ఛేదములో "జనజాతి ప్రాంతములు" అనగా 1972, జనవరి 21వ తేదీకి అవ్యవహిత పూర్వము, షిల్లాంగు నగరపాలిక యొక్క స్థానిక హద్దులలోనివి మినహా సంవిధానములోని ఆరవ అనుసూచి యొక్క 20వ పేరాలో నిర్దేశింపబడినట్లు అస్సాములోని జనజాతి ప్రాంతములలో చేర్చబడిన ఇతర రాజ్య క్షేత్రములు అని అర్థము.

(3) ఇది 1974, ఏప్రిల్ మొదటి దినమున అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ స్మృతిలో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఏ) "జామీనుయోగ్య అపరాధము" అనగా మొదటి అనుసూచిలో జామీనుకు యోగ్యమైనదిగ మూపబడిన లేక తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము ద్వారా జామీను యోగ్య మొనర్పబడిన అపరాధము అని అర్థము; "జామీనుకు అయోగ్యమైన అపరాధము" అనగా ఏదేని ఇతర అపరాధము అని అర్థము;

(బీ) "ఆరోపణ అను పదపరిధియందు, ఆరోపణలో ఒకటి కంటె ఎక్కువ శీర్షికలున్నప్పుడు, ఆ ఆరోపణలోని ఏ శీర్షికయైనను చేరియుండును;

1499-4

(సీ) "సంజ్ఞేయ అపరాధము" మరియు "సంజ్ఞేయ కేసు" అనగా ఏ అపరాధమునకై లేక ఏ కేసులో, మొదటి అనుసూచి ననుసరించిగాని, తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రిందగాని, పోలీసు అధికారి వారంటు లేకుండ అరెస్టు చేయవచ్చునో ఆ అపరాధము మరియు ఆ కేసు అని అర్థము;

(డీ) "ఫిర్యాదు" అనగా ఒక అపరాధమును ఎవరో ఒక వ్యక్తి, అతడు తెలిసిన వాడైనను, తెలియనివాడైనను, చేసినాడని మేజిస్ట్రేటుకు, ఈ స్మృతి క్రింద చర్య తీసికొనవలెనను ఉద్దేశముతో వాగ్రూపముగాని, వ్రాతమూలకముగాని చెప్పుకొనుట అని అర్థము; కాని ఇందు పోలీసు రిపోర్టు చేరియుండదు.

వివరణము:- దర్యాప్తు జరుగగా ఒక అసంజ్ఞేయ అపరాధము జరిగినట్లు బయల్పడినదని ఏదేని కేసులో ఒక పోలీసు అధికారి ఇచ్చిన రిపోర్టును ఫిర్యాదుగా భావించవలెను; అట్టి రిపోర్టు ఇచ్చిన పోలీసు అధికారిని ఫిర్యాదిగా భావించవలెను.

(ఈ) "ఉన్నత న్యాయస్థానము" అనగా,-

(i) ఏదేని రాజ్యము విషయములో, ఆ రాజ్యము యొక్క ఉన్నత న్యాయ స్థానము అని అర్థము;

(ii) ఏదేని రాజ్యము యొక్క ఉన్నత న్యాయస్థానపు అధికారిత ఏ సంఘరాజ్యక్షేత్రమునకు శాసనము ద్వారా విస్తరింపజేయబడినదో ఆ సంఘరాజ్యక్షేత్రము విషయములో, ఆ ఉన్నత న్యాయస్థానము అని అర్థము;

(iii) ఏదేని ఇతర సంఘరాజ్యక్షేత్రము విషయములో, భారతదేశపు సర్వోన్నత న్యాయస్థానము తప్ప, ఆ రాజ్యక్షేత్రపు అత్యున్నత క్రిమినలు అపీలు న్యాయస్థానము అని అర్థము;

(ఎఫ్) "భారతదేశము" అనగా ఈ స్మృతి విస్తరించునట్టి రాజ్యక్షేత్రములు అని అర్థము;

(జీ) "పరిశీలన" అనగా ఒక మేజిస్ట్రేటుగాని, న్యాయస్థానముగాని ఈ స్మృతి క్రింద జరిపెడు విచారణ కానట్టి ప్రతియొక పరిశీలన అని అర్థము;

(హెచ్) "దర్యాప్తు" అను పదపరిధియందు సాక్ష్యమును సేకరించుటకై ఒక పోలీసు అధికారిగాని, అందుకై మేజిస్ట్రేటుచే ప్రాధికారమీయబడిన (ఒక మేజిస్ట్రేటు గానట్టి) ఎవరేని వ్యక్తి గాని ఈ స్మృతి క్రింద జరిపెడు అన్ని చర్యలు చేరియుండును;

(ఐ) "న్యాయిక చర్య" అను పదబంధ పరిధియందు, ఏ చర్యను జరిపించుటలో శాసన ప్రకారము ప్రమాణము చేయించి సాక్ష్యము తీసికొనబడునో లేక తీసికొన వచ్చునో అట్టి ఏదేని చర్య చేరియుండును;

(జే) ఒక న్యాయస్థానము లేదా మేజిస్ట్రేటు విషయములో "స్థానిక అధికారితా పరిధి" అనగా ఏ స్థానిక ప్రాంతములో ఆ న్యాయస్థానము, లేదా మేజిస్ట్రేటు ఈ స్మృతి క్రింద తన అధికారములను, అన్నింటినిగాని వాటిలో వేటినైననుగాని వినియోగింప వచ్చునో ఆ స్థానిక ప్రాంతము అని అర్థము; అట్టి స్థానిక ప్రాంతము రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్లు రాజ్యమంతయు గాని, అందలి ఏదేని భాగముగాని అయియుండవచ్చును;

(కే) "మహానగర ప్రాంతము" అనగా 8వ పరిచ్ఛేదము క్రింద ఒక మహానగర ప్రాంతమని ప్రఖ్యానించిన లేదా ప్రఖ్యానించినట్లు భావింపబడు ప్రాంతము అని అర్థము;

(ఎల్) "అసంజ్ఞేయ అపరాధము" మరియు "అసంజ్ఞేయ కేసు" అనగా ఏ అపరాధమునకై మరియు ఏ కేసులో పోలీసు అధికారికి వారంటు లేకుండ అరెస్టు చేయుటకు ప్రాధికారము ఉండదో ఆ అపరాధము మరియు ఆ కేసు అని అర్థము;

(ఎమ్) "అధిసూచన" అనగా రాజపత్రములో ప్రచురించిన అధిసూచన అని అర్థము;

(ఎన్) "అపరాధము" అనగా తత్సమయమున అమలునందుండు ఏదేని శాసనము ద్వారా శిక్షార్హమొనర్పబడిన ఏదేని కార్యము, లేక కార్యలోపము అని అర్థము; ఈ పదపరిధియందు పశువుల అక్రమ ప్రవేశ చట్టము, 1871 యొక్క 20వ పరిచ్ఛేదము క్రింద ఫిర్యాదు చేయదగునట్టి ఏదేని కార్యము చేరియుండును; 1871 లోని 1వ చట్టము.

(ఓ) "పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి" అను పదబంధ పరిధియందు, పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి ఆ స్టేషనులో లేనప్పుడు, లేక అస్వస్థత వలనగాని ఇతర కారణము వలనగాని తన కర్తవ్యములను నిర్వర్తింపజాలకున్నప్పుడు, హోదాలో అట్టి అధికారి తరువాతి వాడును, కానిస్టేబులు కంటే పైహోదా కలిగియున్నవాడును స్టేషనులో హాజరునందున్న పోలీసు అధికారి, లేక రాజ్యప్రభుత్వము అట్లు ఆదేశించినప్పుడు, అట్లు హాజరునందున్న ఎవరేని ఇతర పోలీసు అధికారి చేరియుండును;

(పీ) "స్థలము" అను పదపరిధియందు ఇల్లు, భవనము, డేరా, వాహనము మరియు జలయానము చేరియుండును;

(క్యూ) ఏదేని న్యాయస్థానములోని చర్యకు దేనికైనను సంబంధించి ఉపయోగింపబడినపుడు "ప్లీడరు" అనగా అట్టి న్యాయస్థానములో న్యాయవాద వృత్తిని చేయుటకై, తత్సమయమున అమలునందుండు ఏదేని శాసనముద్వారా లేక శాసనమును బట్టి ప్రాధికారమీయబడిన వ్యక్తి అని అర్థము; ఇందు, అట్టి చర్యలో వ్యవహరించుటకై న్యాయస్థానము యొక్క అనుమతితో నియమింపబడిన ఎవరేని ఇతర వ్యక్తి చేరియుండును;

(ఆర్) "పోలీసు రిపోర్టు" అనగా 173వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము(2) క్రింద పోలీసు అధికారి మేజిస్ట్రేటుకు పంపిన రిపోర్టు అని అర్థము;

(ఎస్) "పోలీసు స్టేషను" అనగా రాజ్యప్రభుత్వము సాధారణముగాని ప్రత్యేకముగాని పోలీసు స్టేషను అని ప్రఖ్యానించిన ఏదేని చౌకీ, లేక స్థలము అని అర్థము; ఇందు, ఈ విషయమై రాజ్యప్రభుత్వము నిర్దిష్టపరచు ఏదేని స్థానిక ప్రాంతము చేరియుండును;

(టీ) "విహిత" అనగా ఈ స్మృతి క్రింద చేసిన నియమముల ద్వారా విహిత పరచిన అని అర్థము;

(యూ) "పబ్లికు ప్రాసిక్యూటరు" అనగా 24వ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన ఎవరేని వ్యక్తి అని అర్థము; ఇందు, పబ్లికు ప్రాసిక్యూటరు ఆదేశముల ననుసరించి వ్యవహరించుచుండు ఎవరేని వ్యక్తి చేరియుండును;

(వీ) "సబ్-డివిజను" అనగా ఒక జిల్లా యొక్క సబ్-డివిజను అని అర్థము;

(డబ్ల్యూ) "సమన్సు కేసు" అనగా ఒక అపరాధమునకు సంబంధించినదై, వారంటు కేసు కానట్టి కేసు అని అర్థము;

(ఎక్స్) "వారంటు కేసు" అనగా మరణదండనము, యావజ్జీవ కారావాసము, లేక రెండు సంవత్సరముల కాలావధికి మించిన కారావాసముతో శిక్షార్హమగు అపరాధమునకు సంబంధించిన కేసు అని అర్థము;

(వై) ఇందు ఉపయోగింపబడి, నిర్వచింపబడనట్టివై భారత శిక్షా స్మృతిలో నిర్వచింపబడిన పదములు, పదబంధములన్నియు వాటికి ఆ స్మృతిలో ఈయబడిన 1860 లోని 45వ చట్టము.

నిర్దేశముల అన్వయము.

3. (1) ఈ స్మృతిలో,-

(ఏ) విశేషణ పదములేవియు లేకుండ ఒక మేజిస్ట్రేటును గూర్చిన ఏదేని నిర్దేశమును, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(i) ఒక మహానగర ప్రాంతమునకు వెలుపలి ప్రాంతము విషయమున, ఒక న్యాయిక మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను;

(ii) ఒక మహానగర ప్రాంతము విషయమున, ఒక మహానగర మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను;

(బీ) రెండవ తరగతి మేజిస్ట్రేటును గూర్చిన ఏదేని నిర్దేశమును ఒక మహానగర ప్రాంతమునకు వెలుపలి ప్రాంతము విషయమున రెండవ తరగతి న్యాయిక మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగాను, మహానగర ప్రాంతము విషయమున మహానగర మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగాను అన్వయించవలెను;

(సీ) మొదటి తరగతి మేజిస్ట్రేటును గూర్చిన ఏదేని నిర్దేశమును,-

(i) ఒక మహానగర ప్రాంతము విషయమున, ఆ ప్రాంతములో అధికారితను వినియోగించుమన్న ఒక మహానగర మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను,

(ii) ఏదేని ఇతర ప్రాంతము విషయమున, ఆ ప్రాంతములో అధికారితను వినియోగించుమన్న మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను;

(డీ) ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటును గూర్చిన ఏదేని నిర్దేశమును, ఒక మహానగర ప్రాంతము విషయమున, ఆ ప్రాంతములో అధికారితను వినియోగించుచున్న ముఖ్య మహానగర మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను.

(2) ఈ స్మృతిలో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప, ఒక న్యాయిక మేజిస్ట్రేటు యొక్క న్యాయస్థానమును గూర్చిన ఏదేని నిర్దేశమును ఒక మహానగర ప్రాంతము విషయమున, ఆ ప్రాంతపు మహానగర మేజిస్ట్రేటు న్యాయస్థానమును గూర్చిన నిర్దేశముగ అన్వయించవలెను.

(3) సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప, ఈ స్మృతి ప్రారంభమగుటకు పూర్వము చేయబడిన ఏదేని అనుశాసనములో,-

(ఏ) మొదటి తరగతి మేజిస్ట్రేటును గూర్చిన ఏదేని నిర్దేశమును మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను;

(బీ) రెండవ తరగతి, లేక మూడవ తరగతి మేజిస్ట్రేటును గూర్చిన ఏదేని నిర్దేశమును రెండవ తరగతి న్యాయిక మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను;

(సీ) ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటును, లేక ముఖ్య ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటును గూర్చిన ఏదేని నిర్దేశమును క్రమముగా మహానగర మేజిస్ట్రేటును లేక ముఖ్య మహానగర మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగా అన్వయించవలెను;

(డీ) మహానగర ప్రాంతములో చేర్చబడిన ఏదేని ప్రాంతమును గూర్చిన ఏదేని నిర్దేశమును, అట్టి మహానగర ప్రాంతమును గూర్చిన నిర్దేశముగను, అట్టి ప్రాంతము విషయమున మొదటి తరగతి, లేక రెండవ తరగతి మేజిస్ట్రేటును గూర్చిన ఏదేని నిర్దేశమును అట్టి ప్రాంతములో అధికారితను వినియోగించుచున్న మహానగర మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశముగను అన్వయించవలెను.

(4) ఈ స్మృతి మినహా ఏదేని ఇతర శాసనము క్రింద ఒక మేజిస్ట్రేటు నిర్వహించదగిన కృత్యములు-

(ఏ) సాక్ష్యమును ఆకళించుకొను లేక పరిశీలించు విషయములకుగాని, ఏ వ్యక్తినైనను ఏదేని శిక్షకు లేక శాస్తికి గురిచేయునట్టి లేదా దర్యాప్తు, పరిశీలన, లేక విచారణ జరుగుచుండగా అతనిని అభిరక్షలో నిరోధమునకు గురిచేయునట్టి, లేదా అతనిని ఏదేని న్యాయస్థానమునకు విచారణ కొరకు పంపించునట్టి ఏదేని నిర్ణయమును రూపొందించుటతో కూడియుండిన విషయములకుగాని సంబంధించినవైనయెడల అవి, ఈ స్మృతి నిబంధనలకు లోబడి, ఒక న్యాయిక మేజిస్ట్రేటుచే నిర్వహింపదగియుండును; లేక

(బీ) ఖైదీలను ఒసగుట, ఖైదీలను నిలిపివేయుట లేక రద్దుచేయుట, అభియోగము తెచ్చుటకు అనుమతి ఇచ్చుట లేక అభియోగమును ఉపసంహరించుటవంటి పరిపాలక లేక కార్యపాలక స్వభావముగల విషయములకు సంబంధించినవైనచో అవి, ఈ స్మృతి నిబంధనలకు లోబడి, ఒక కార్యపాలక మేజిస్ట్రేటుచే నిర్వహింపదగియుండును.

భారత శిక్షా స్మృతి మరియు ఇతర శాసనముల క్రింది అపరాధముల విచారణ.

4. (1) భారత శిక్షా స్మృతి (1860 లోని 45వ చట్టము) క్రింది అపరాధములన్నిటిని ఇందు ఇటుపిమ్మటగల నిబంధనల ప్రకారము దర్యాప్తు, పరిశీలన, విచారణ జరుపవలెను. మరియు వాటి విషయమున ఇతర చర్యలు తీసికొనవలెను.

(2) అవే నిబంధనల ప్రకారము, ఏదేని ఇతర శాసనము క్రింది అపరాధములన్నిటిని,- అట్టి అపరాధములను ఏ రీతిగా లేక ఏ చోట దర్యాప్తు, పరిశీలన, విచారణ జరుపవలసినది లేక వాటి విషయమున ఇతర చర్యలు తీసికొనవలసినది క్రమబద్ధము చేయునట్టి తత్సమయమున అమలునందుండు ఏదేని అనుశాసనమునకు లోబడి,- దర్యాప్తు, పరిశీలన, విచారణ జరుపవలెను మరియు ఇతర చర్యలు తీసికొనవలెను.

వ్యావృత్తి.

5. తద్విరుద్ధమగు నిర్దిష్ట నిబంధన లేనప్పుడు, ఈ స్మృతిలో నున్నదేదియు, తత్సమయమున అమలునందుండు ఏదేని ప్రత్యేక లేక స్థానిక శాసనమునకు గాని, తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము ద్వారా ఒసగబడిన ఏదేని ప్రత్యేక అధికారితకు, లేదా అధికారమునకు లేక విహితపరచిన ఏదేని ప్రత్యేక ప్రక్రియా పద్ధతికిగాని భంగము కలిగించదు.

అధ్యాయము 2

క్రిమినలు న్యాయస్థానముల, కార్యాలయముల ఏర్పాటు.

క్రిమినలు న్యాయస్థానముల తరగతులు.

6. ఉన్నత న్యాయస్థానములకును, ఈ స్మృతి క్రింద కాక ఏదేని శాసనము క్రింద ఏర్పాటు చేయబడిన న్యాయస్థానములకును, అదనముగా, ఈ క్రింది తరగతుల క్రిమినలు న్యాయస్థానములు ప్రతి రాజ్యములో ఉండవలెను, అవేవనగా:-

(i) సెషను న్యాయస్థానములు;

(ii) మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటులు, మరియు ఏదేని మహానగర ప్రాంతములో మహానగర మేజిస్ట్రేటులు;

(iii) రెండవ తరగతి న్యాయిక మేజిస్ట్రేటులు; మరియు

(iv) కార్యపాలక మేజిస్ట్రేటులు.

ప్రాదేశిక డివిజనులు.

7. (1) ప్రతి రాజ్యము ఒక సెషను డివిజనుగ ఉండవలెను, లేదా సెషను డివిజన్లతో కూడియుండవలెను; ప్రతియొక సెషను డివిజను, ఈ స్మృతి ప్రయోజనముల కొరకు ఒక జిల్లాయై యుండవలెను, లేక జిల్లాలతోకూడియుండవలెను:

అయితే, ప్రతియొక మహానగర ప్రాంతము సదరు ప్రయోజనముల కొరకు విడిగా ఒక సెషన్సు డివిజను మరియు జిల్లాగ ఉండవలెను.

(2) రాజ్యప్రభుత్వము, ఉన్నత న్యాయస్థానముతో సంప్రదించి, అట్టి డివిజన్లు, జిల్లాల హద్దులను లేక వాటి సంఖ్యను మార్చవచ్చును.

(3) రాజ్యప్రభుత్వము, ఉన్నత న్యాయస్థానముతో సంప్రదించి, ఏదేని జిల్లాను సబ్-డివిజన్లుగా విభజించవచ్చును; అట్టి సబ్-డివిజన్ల హద్దులను, లేక వాటి సంఖ్యను మార్చవచ్చును.

(4) ఈ స్మృతి ప్రారంభమైనపుడు ఒక రాజ్యమునందున్న సెషన్సు డివిజన్లు, జిల్లాలు మరియు సబ్-డివిజన్లను ఈ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటైనవిగా భావించవలెను.

మహానగర ప్రాంతములు.

8. (1) రాజ్యప్రభుత్వము అధిసూచన ద్వారా, ఆ అధిసూచనలో నిర్దిష్టపరచు తేదీ నుండి, రాజ్యములో పది లక్షలకు మించిన జనసంఖ్యగల నగరము, లేక పట్టణముతో కూడియున్న ఏదేని ప్రాంతమును, ఈ స్మృతి నిమిత్తము ఒక మహా నగర ప్రాంతముగా ప్రఖ్యానించవచ్చును.

(2) ఈ స్మృతి ప్రారంభమైనప్పటి నుండి, గ్రెసిడెన్సీ పట్టణములైన బొంబాయి, కలకత్తా మరియు మదరాసులలో ప్రతియొక దానిని, మరియు అహమ్మదాబాదు నగరమును ఒక్కొక్క మహానగర ప్రాంతముగా ఉపపరిచ్ఛేదము (1) క్రింద ప్రఖ్యానించినట్లు భావించవలెను.

(3) రాజ్యప్రభుత్వము, అధిసూచన ద్వారా, మహానగర ప్రాంతపు హద్దులను విస్తరింపజేయవచ్చును, తగ్గించవచ్చును, లేక మార్చవచ్చును; కాని ఆ ప్రాంతపు జనసంఖ్య పది లక్షలకంటె తగ్గినట్లుగా అట్టి తగ్గింపును గాని మార్పునుగాని చేయరాదు.

(4) ఒక ప్రాంతము మహానగర ప్రాంతముగా ప్రఖ్యానింపబడిన పిమ్మట లేక ప్రఖ్యానించినట్లు భావింపబడిన పిమ్మట, అట్టి ప్రాంతపు జనసంఖ్య పది లక్షలకు తక్కువగునెడల, ఆ ప్రాంతము, రాజ్యప్రభుత్వము అధిసూచన ద్వారా ఈ విషయమై నిర్దిష్టపరచు తేదీన మరియు ఆ తేదీనుండి, మహానగర ప్రాంతముగ ఉండదు. కాని అట్టి మహానగర ప్రాంతముగ ఉండకుండపోయినప్పటికిని అట్లు ఉండకుండ పోవుటకు అవ్యవహిత పూర్వము ఆ ప్రాంతములో ఏదేని న్యాయస్థానము యొక్క, లేక మేజిస్ట్రేటు యొక్క సమక్షమున జరుగుచున్న ఏదేని పరిశీలనను, విచారణను లేక అపీలును ఆ ప్రాంతము అట్లు మహానగర ప్రాంతముగనే ఉండియుండిన ఎట్లో అట్లే ఈ స్మృతి క్రింద కొనసాగించవలెను.

(5) రాజ్యప్రభుత్వము ఏదేని మహానగర ప్రాంతపు హద్దులను ఉపపరిచ్ఛేదము (3) క్రింద తగ్గించునెడల లేక మార్చునెడల, అట్టి తగ్గింపునకు, లేక మార్పునకు అవ్యవహిత పూర్వము ఏదేని న్యాయస్థానము యొక్క, లేక ఎవరేని మేజిస్ట్రేటు యొక్క సమక్షమున జరుగుచున్న ఏదేని పరిశీలన, విచారణ, లేక అపీలుకు అట్టి తగ్గింపు, లేక మార్పు భంగము కలిగించదు; అట్టి ప్రతియొక పరిశీలనను, విచారణను లేక అపీలును అట్టి తగ్గింపు, లేక మార్పు జరుగకుండిన ఎట్లో అట్లే ఈ స్మృతి క్రింద కొనసాగించవలెను.

వివరణము.- ఈ పరిచ్ఛేదములో "జనసంఖ్య" అను పదమునకు కట్ట కడపటిదియు, అందుకు సంబంధించిన అంకెలు ప్రచురింపబడినదియు అగు జనగణనలో అభినిశ్చితమైన జనసంఖ్య అని అర్థము.

సెషను న్యాయ స్థానము.

9. (1) రాజ్యప్రభుత్వము ప్రతియొక సెషన్సు డివిజనుకు ఒక సెషను న్యాయస్థానమును స్థాపించవలెను.

(2) ప్రతియొక సెషను న్యాయస్థానమునకు, ఉన్నత న్యాయస్థానము నియమించు ఒక న్యాయధీశుడు అధ్యక్షత వహించవలెను.

(3) ఏదేని సెషను న్యాయస్థానములో అధికారితను వినియోగించుటకు అదనపు సెషన్సు న్యాయాధీశులను మరియు సహాయక సెషన్సు న్యాయాధీశులను కూడ ఉన్నత న్యాయస్థానము నియమించవచ్చును.

(4) ఒక సెషన్సు డివిజను యొక్క సెషన్సు న్యాయాధీశుణ్ణి మరియొక డివిజను యొక్క అదనపు సెషన్సు న్యాయాధీశుడిగా కూడ ఉన్నత న్యాయస్థానము నియమించవచ్చును, అట్టి సందర్భములో కేసులను పరిష్కరించుటకై, అతడు ఇతర డివిజనులో ఉన్నత న్యాయస్థానము ఆదేశించునట్టి స్థలములో లేక స్థలములలో ఉపవిష్టము కావచ్చును.

(5) సెషన్సు న్యాయాధీశ పదవి ఖాళీగా ఉన్నపుడు, అట్టి సెషను న్యాయ స్థానములో చేయబడిన లేక చేయబడు, లేక జరుగుచున్న ఏదేని అర్జంటు దరఖాస్తును ఎవరేని అదనపు లేక సహాయక సెషన్సు న్యాయాధీశుడు గాని, అదనపు లేక సహాయక సెషన్సు న్యాయాధీశుడు లేనిచో, ఆ సెషన్సు డివిజనులోని ఒక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుగాని పరిష్కారము చేయునట్లు ఉన్నత న్యాయస్థానము ఏర్పాటు చేయవచ్చును, అట్టి ఏదేని దరఖాస్తు విషయమున చర్య తీసికొనుటకు అట్టి ప్రతియొక న్యాయాధీశునకు లేక మేజిస్ట్రేటుకు అధికారిత ఉండును.

(6) సెషను న్యాయస్థానము మామూలుగా తన ఉపవేశనములను ఉన్నత న్యాయస్థానము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచు స్థలమున లేక స్థలములలో జరుప వలెను; కాని, ఏదేని ప్రత్యేక కేసులో తన ఉపవేశనములను ఆ సెషన్సు డివిజనులోని ఏదేని ఇతర స్థలమున జరుపుట పక్షకారులకును, సాక్ష్యులకును సౌకర్యముగ నుండ గలదని ఆ సెషను న్యాయస్థానము అభిప్రాయపడుచో, అది, ఆ కేసుయొక్క పరిష్కారము కొరకుగాని, అందలి ఎవరేని సాక్షి లేక సాక్ష్యులను పరీక్షించుటకు గాని ప్రాసిక్యూషను వారియొక్కయు, నిందితుని యొక్కయు సమ్మతితో అట్టి స్థలమున ఉపవేశనమును జరుపవచ్చును.

<u>విశదీకరణము</u>.– సంఘము యొక్క లేక ఏదేని రాజ్యము యొక్క వ్యవహారము లకు సంబంధించిన ఏదేని సేవ, లేక పదవిలో ఒక వ్యక్తి యొక్క మొట్టమొదటి నియామకము, పదస్థాపన లేక ప్రమోషను ఏదేని శాసనము క్రింద ప్రభుత్వముచే చేయబడవలసిన యెడల, ప్రభుత్వముచే చేయబడు అట్టి మొట్టమొదటి నియామకము, పదస్థాపన, లేక ప్రమోషను ఈ స్మృతి నిమిత్తము "నియామకము" అను పదపరిధిలో చేరియుండదు.

సహాయక సెషన్సు న్యాయాధీశుల అధీనస్థత.

10. (1) సహాయక సెషన్సు న్యాయాధీశులందరు, వారు ఏ సెషను న్యాయ స్థానములో అధికారితను వినియోగించుచుందురో ఆ సెషన్సు న్యాయాధీశునికి అధీనస్థులై యుందురు.

(2) సెషన్సు న్యాయాధీశుడు, అట్టి సహాయక సెషన్సు న్యాయాధీశులకు కార్యకలాపమును కేటాయించుటను గూర్చి ఈ స్మృతికి అనుగుణముగా నుండునట్లు అయా సమయములందు నియమములను చేయవచ్చును.

(3) సెషన్సు న్యాయాధీశుడు తాను హాజరులో లేని, లేక వ్యవహరించుటకు అశక్తుడగు సందర్భములో, ఏదేని అర్జంటు దరఖాస్తును ఎవరేని అదనపు లేదా సహాయక సెషన్సు న్యాయాధీశుడుగాని, అదనపు లేదా సహాయక సెషన్సు న్యాయాధీశుడు ఎవరునూ లేనిచో, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుగాని పరిష్కారము చేయునట్లు ఏర్పాటు చేయవచ్చును; అట్టి ఏదేని దరఖాస్తు విషయమున చర్య తీసుకొనుటకు అట్టి ప్రతియొక న్యాయాధీశునికి లేక మేజిస్ట్రేటుకు అధికారిత ఉన్నట్లు భావించవలెను.

న్యాయిక మేజిస్ట్రేట్ల న్యాయస్థానములు.

11. (1) (మహానగర ప్రాంతము కానట్టి) ప్రతి జిల్లాలోను రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థానముతో సంప్రదించి అధిసూచన ద్వారా నిర్దిష్ట పరచునట్టి మొదటి తరగతి మరియు రెండవ తరగతి న్యాయిక మేజిస్ట్రేట్ల న్యాయస్థానములను అట్లు నిర్దిష్టపరచునట్టి స్థలములలో స్థాపించవలెను:

అయితే, రాజ్యప్రభుత్వము, ఉన్నత న్యాయస్థానముతో సంప్రదించి, ఏదేని ప్రత్యేక కేసునుగాని, ప్రత్యేక రకపు కేసులను గాని విచారణ చేయుటకై ఏదేని స్థానిక ప్రాంతము కొరకు మొదటి తరగతి లేక రెండవ తరగతి న్యాయిక మేజిస్ట్రేట్ల ప్రత్యేక న్యాయస్థానములను ఒకటి గాని అంతకంటె ఎక్కువగాని స్థాపించవచ్చును, ఏదేని అట్టి ప్రత్యేక న్యాయస్థానమును స్థాపించినయెడల, ప్రత్యేకముగా ఏ కేసును లేక ఏ రకపు కేసులను విచారణ చేయుటకు అట్టి ప్రత్యేక న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము స్థాపించబడినదో ఆ కేసును, లేక ఆ రకపు కేసులను విచారణ చేయుటకు ఆ స్థానిక ప్రాంతములోని ఇతర మేజిస్ట్రేటు న్యాయస్థానమునకు దేనికిని అధికారిత ఉండదు.

(2) అట్టి న్యాయస్థానములకు అధ్యక్షత వహించు అధికారులను ఉన్నత న్యాయస్థానము నియమించవలెను.

(3) ఉన్నత న్యాయస్థానము, తనకు ఉపయుక్తమని, లేక ఆవశ్యకమని తోచినపుడెల్లను సివిలు న్యాయస్థానములో న్యాయాధీశుడుగా పనిచేయుచున్నట్టి రాజ్య న్యాయిక సేవా వర్గములోని ఏ సభ్యునికైనను మొదటి తరగతి లేక రెండవ తరగతి న్యాయిక మేజిస్ట్రేటుకు గల అధికారములను ఒసగవచ్చును.

ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు మరియు అదనపు ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు మొదలైన వారు.

12. (1) ఉన్నత న్యాయస్థానము, (మహానగర ప్రాంతము కానట్టి) ప్రతి యొక జిల్లాలో, ఒక మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటును ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుగా నియమించవలెను.

(2) ఉన్నత న్యాయస్థానము, ఎవరేని మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటును అదనపు ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుగా నియమించవచ్చును; ఈ స్మృతి క్రింద, లేక తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రింద ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు గల అధికారములన్నింటిని, లేదా వాటిలో వేటినైనను ఉన్నత న్యాయ స్థానము ఆదేశించునట్లు అట్టి మేజిస్ట్రేటు కలిగియుండును.

(3) (ఏ) ఉన్నత న్యాయస్థానము, ఏదేని సబ్-డివిజనులో మొదటి తరగతికి చెందిన న్యాయిక మేజిస్ట్రేటు కెవరికైనను సబ్-డివిజనలు న్యాయిక మేజిస్ట్రేటు హోదాను ఈయవచ్చును మరియు అవసరమునుబట్టి, ఈ ఫరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన బాధ్యతలను అతనికి లేకుండ చేయవచ్చును.

(బీ) ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు యొక్క సాధారణ నియంత్రణకు లోబడి, ప్రతియొక సబ్-డివిజనలు న్యాయిక మేజిస్ట్రేటు, ఈ విషయమై ఉన్నత న్యాయ స్థానము సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా నిర్దిష్టపరచునట్లు, ఆ సబ్-డివిజనులో (అదనపు ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు మినహా) న్యాయిక మేజిస్ట్రేట్ల పనిపై పర్యవేక్షణ మరియు నియంత్రణ అధికారములు కలిగియుండి అట్టి అధికారములను వినియోగించవలెను.

ప్రత్యేక న్యాయిక మేజిస్ట్రేటులు.

13. (1) ఉన్నత న్యాయస్థానము, మహానగర ప్రాంతము కానట్టి ఏ స్థానిక ప్రాంతములోనైనను ప్రత్యేక కేసుల విషయమునగాని, ప్రత్యేక రకపు కేసుల విషయమున గాని, కేంద్ర లేక రాజ్య ప్రభుత్వము కోరినచో, ఈ స్మృతి ద్వారా, లేక ఈ స్మృతి క్రింద మొదటి తరగతి లేక రెండవ తరగతి న్యాయిక మేజిస్ట్రేటుకు ఒసగబడిన, లేక ఒసగదగిన అధికారములన్నింటిని, లేదా వాటిలో వేటినైనను ప్రభుత్వము క్రింద ఏదేని పదవియందున్న లేక ఉండిన ఏ వ్యక్తికైనను ఒసగవచ్చును:

అయితే, ఉన్నత న్యాయస్థానము నియమావళి ద్వారా శాసనిక వ్యవహారములకు సంబంధించి నిర్దిష్టపరమనటి్ట అర్హతను లేక అనుభవమును కలిగియున్ననే తప్ప, ఏ వ్యక్తినైనను అటి్ట అధికారమేదియు ఒసగరాదు.

(2) అటి్ట మేజిస్ట్రేటు్ల, ప్రత్యేక న్యాయిక మేజిస్ట్రేటు్ల అని పేర్కొన బడుదురు; వారి నియామక కాలావధి ఉన్నత న్యాయస్థానము సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఆదేశించునటు్ల తడవకు ఒక సంవత్సరమునకు మించకుండ ఉండవలెను.

(3) ఉన్నత న్యాయస్థానము, ప్రత్యేక న్యాయిక మేజిస్ట్రేటుకు అతని స్థానిక అధికారితా పరిధికి వెలుపల గల ఏదేని మహానగర ప్రాంతమునకు సంబంధించి మహానగర మేజిస్ట్రేటు యొక్క అధికారములను వినియోగించుటకు అధికారమీయవచ్చును.

న్యాయిక మేజిస్ట్రేట్ల స్థానిక అధికారితా పరిధి.

14. (1) 11వ పరిచ్ఛేదము, లేక 13వ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన మేజిస్ట్రేటు్ల ఈ స్మృతి క్రింద వారికి ఒసగబడిన అధికారముల నన్నింటినిగాని, వాటిలో వేటినైననుగాని, ఏ ప్రాంతములలో వినియోగించవచ్చునో ఆ ప్రాంతముల స్థానిక హద్దులను, ఉన్నత న్యాయస్థానము యొక్క నియంత్రణకు లోబడి, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు ఆయా సమయములందు నిశ్చయించవచ్చును:

అయితే, ప్రత్యేక న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము, అది ఏ స్థానిక ప్రాంతము కొరకు స్థాపించబడినదో ఆ స్థానిక ప్రాంతములో ఏ స్థలమునందైనను దాని ఉపవేశనమును జరుపవచ్చును.

(2) అటి్ట నిశ్చయము ద్వారా వేరు నిబంధన చేయబడిననే తప్ప, అటి్ట ప్రతియొక మేజిస్ట్రేటు యొక్క అధికారిత మరియు అధికారములు ఆ జిల్లా అంతటికి విస్తరించియుండును.

(3) 11వ పరిచ్ఛేదము, లేక 13వ పరిచ్ఛేదము, లేక 18వ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన మేజిస్ట్రేటు ఏ జిల్లా, లేక సందర్భానుసారముగ ఏ మహానగర ప్రాంతమునందు సాధారణముగ న్యాయస్థానమును నిర్వహించుచుండునో ఆ జిల్లా లేక మహానగర ప్రాంతమునకు వెలుపలగల ప్రాంతమునకు అతని యొక్క స్థానిక అధికారితా పరిధి విస్తరించునెడల, సెషను న్యాయస్థానమును గూర్చి, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటును గూర్చి, లేక ముఖ్య మహానగర మేజిస్ట్రేటును గూర్చి ఈ స్మృతిలో చేయబడు ఏదేని నిర్దేశమును, అటి్ట మేజిస్ట్రేటుకు సంబంధించి అతని యొక్క స్థానిక అధికారితా పరిధిలోగల ప్రాంతమునందంతటను, సందర్భమునుబటి్ట అర్థము వేరుగా ఉన్ననే తప్ప, సదరు జిల్లాకు, లేక మహానగర ప్రాంతమునకు సంబంధించి అధికారితను వినియోగించుచున్నటి్ట సెషను న్యాయస్థానమును గూర్చి, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటును గూర్చి, లేక సందర్భానుసారముగ ముఖ్య మహానగర మేజిస్ట్రేటును గూర్చి చేయబడిన నిర్దేశముగ అన్వయించవలెను.

న్యాయిక మేజిస్ట్రేట్ల అధీనస్థత.

15. (1) ప్రతియొక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు, సెషన్సు న్యాయాధీశునికి అధీనస్థుడై యుండును; ప్రతియొక ఇతర న్యాయిక మేజిస్ట్రేటు, సెషన్సు న్యాయాధీశుని సాధారణ నియంత్రణకు లోబడి, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు అధీనస్థుడై యుండును.

(2) ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు తనకు అధీనస్థులైన న్యాయిక మేజిస్ట్రేట్లకు కార్యకలాపమును కేటాయించుటను గూర్చి ఈ స్మృతికి అనుగుణముగా ఉండునటు్ల ఆయా సమయములందు నియమములనుగాని, ప్రత్యేకమైన ఉత్తరువులనుగాని చేయవచ్చును.

మహానగర మేజిస్ట్రేట్ల న్యాయస్థానములు.

16. (1) ప్రతి మహానగర ప్రాంతములోను, రాజ్యప్రభుత్వము ఉన్నత న్యాయ స్థానముతో సంప్రదించి అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునన్ని మహానగర మేజిస్ట్రేట్ల న్యాయస్థానములు న్యాయస్థానములను అట్లు నిర్దిష్టపరచునటి స్థలములలో స్థాపించవలెను.

(2) అట్టి న్యాయస్థానములకు అధ్యక్షత వహించు అధికారులను ఉన్నత న్యాయస్థానము నియమించవలెను.

(3) ప్రతి మహానగర మేజిస్ట్రేటు యొక్క అధికారిత మరియు అధికారములు మహానగర ప్రాంతమంతటికి విస్తరించియుండును.

ముఖ్య మహానగర మేజిస్ట్రేటు మరియు అదనపు ముఖ్య మహానగర మేజిస్ట్రేటు.

17. (1) ఉన్నత న్యాయస్థానము, తన స్థానిక అధికారితా పరిధిలోగల ప్రతి యొక మహానగర ప్రాంతమునకు సంబంధించి ఒక మహానగర మేజిస్ట్రేటును అట్టి మహానగర ప్రాంతపు ముఖ్య మహానగర మేజిస్ట్రేటుగా నియమించవలెను.

(2) ఉన్నత న్యాయస్థానము, ఎవరేని మహానగర మేజిస్ట్రేటును అదనపు ముఖ్య మహానగర మేజిస్ట్రేటుగా నియమించవచ్చును; ఈ స్మృతి క్రింద, లేక తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రింద ముఖ్య మహానగర మేజిస్ట్రేటుకు గల అధికారము లన్నింటిని లేదా వాటిలో వేటినైనను ఉన్నత న్యాయ స్థానము ఆదేశించునట్లు, అట్టి మేజిస్ట్రేటు కలిగియుండును.

ప్రత్యేక మహానగర మేజిస్ట్రేట్లు.

18. (1) ఉన్నత న్యాయస్థానము, తన స్థానిక అధికారితా పరిధిలోగల ఏ మహానగర ప్రాంతములోనైనను ప్రత్యేక కేసుల విషయమునగాని ప్రత్యేక రకపు కేసుల విషయమున గాని, కేంద్ర లేక రాజ్యప్రభుత్వము కోరినచో, ఈ స్మృతి ద్వారా, లేక ఈ స్మృతి క్రింద ఒక మహానగర మేజిస్ట్రేటుకు ఒసగబడిన, లేక ఒసగదగిన అధికారములన్నింటిని, లేదా వాటిలో వేటినైనను ప్రభుత్వము క్రింద ఏదేని పదవి యందున్న లేక ఉండిన ఏ వ్యక్తికైనను ఒసగవచ్చును:

అయితే, ఉన్నత న్యాయస్థానము నియమావళి ద్వారా శాసనిక వ్యవహారము లకు సంబంధించి నిర్దిష్టపరచునటి అర్హతను లేక అనుభవమును కలిగియున్ననే తప్ప, ఏ వ్యక్తికైనను అట్టి అధికారమేదియు ఒసగరాదు.

(2) అట్టి మేజిస్ట్రేట్లు ప్రత్యేక మహానగర మేజిస్ట్రేట్లు అని పేర్కొన బడుదురు; వారి నియామక కాలావధి ఉన్నత న్యాయస్థానము సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఆదేశించునట్లు తడవకు ఒక సంవత్సరమునకు మించకుండ ఉండవలెను.

(3) ఉన్నత న్యాయస్థానము, లేక సందర్భానుసారముగ రాజ్యప్రభుత్వము ఎవరేని ప్రత్యేక మహానగర మేజిస్ట్రేటుకు, మహానగర ప్రాంతము వెలుపలగల ఏ స్థానిక ప్రాంతములోనైనను మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు యొక్క అధికారము లను వినియోగించుటకు అధికారమీయవచ్చును.

మహానగర మేజిస్ట్రేట్ల అధీనస్థత.

19. (1) ముఖ్య మహానగరమేజిస్ట్రేటు మరియు ప్రతియొక్క అదనపు ముఖ్య మహానగర మేజిస్ట్రేటు సెషన్స్ న్యాయాధీశునికి అధీనస్థులై ఉందురు. ప్రతియొక ఇతర మహానగర మేజిస్ట్రేటు, సెషన్స్ న్యాయాధీశుని సాధారణ నియంత్రణకు లోబడి, ముఖ్య మహానగర మేజిస్ట్రేటుకు అధీనస్థుడై ఉండును.

(2) ముఖ్య మహానగర మేజిస్ట్రేటుకు అదనపు ముఖ్య మహానగర మేజిస్ట్రేట్లు అధీనస్థులై ఉండవలసినచో, అధీనస్థత ఎంతమేరకు ఉండవలెనో, ఉన్నత న్యాయస్థానము ఈ స్మృతి నిమిత్తము నిశ్చయించవచ్చును.

(3) మహానగర మేజిస్ట్రేట్లకు కార్యకలాపమును కేటాయించుటను గూర్చియు అదనపు ముఖ్య మహానగర మేజిస్ట్రేటుకు కార్యకలాపమును కేటాయించుటను

గూర్చియు ముఖ్య మహానగర మేజిస్ట్రేటు ఈ స్మృతికి అనుగుణముగ ఉండునట్లు ఆయా సమయములందు నియమములను గాని ప్రత్యేక ఉత్తరువులను గాని చేయవచ్చును.

కార్యపాలక మేజిస్ట్రేట్లు.

20. (1) రాజ్యప్రభుత్వము, ప్రతిజిల్లాలోను, ప్రతి మహానగర ప్రాంతము లోను తాను సబబని తలచునంత మందిని కార్యపాలక మేజిస్ట్రేట్లుగా నియమించవచ్చును. వారిలో ఒకరిని జిల్లా మేజిస్ట్రేటుగా నియమించవలెను.

(2) రాజ్యప్రభుత్వము, ఏ కార్యపాలక మేజిస్ట్రేటునైనను అదనపు జిల్లా మేజిస్ట్రేటుగా నియమించవచ్చును. అట్టి మేజిస్ట్రేటు, ఈ స్మృతి క్రింద లేక తత్సమయమున అమలులో నుండు ఏదేని ఇతర శాసనము క్రింద జిల్లా మేజిస్ట్రేటుకు గల అధికారములలో వేటిని కలిగియుండవలెనని రాజ్యప్రభుత్వము ఆదేశించునో అట్టి అధికారములను కలిగియుండును.

(3) జిల్లా మేజిస్ట్రేటు పదవి ఖాళీయైన పరిణామముగ, ఎవరేని అధికారి ఆ జిల్లా యొక్క కార్యపాలక పరిపాలనమునకు తాత్కాలికముగ ఉత్తరాధికారియగునపుడెల్లను, రాజ్యప్రభుత్వము ఉత్తరువులు ఇమ్మని వరకు అట్టి అధికారి, ఈ స్మృతి ద్వారా జిల్లా మేజిస్ట్రేటుకు ఒసగబడిన అధికారములన్నింటిని వినియోగించవలెను, విధింపబడిన కర్తవ్యములన్నింటిని నిర్వర్తించవలెను.

(4) రాజ్యప్రభుత్వము కార్యపాలక మేజిస్ట్రేటుకు ఒక సబ్-డివిజను బాధ్యతను అప్పగించవచ్చును మరియు అవసరమునుబట్టి అట్టి బాధ్యత అతనికి లేకుండా చేయవచ్చును; అట్లు ఒక సబ్-డివిజను బాధ్యత అప్పగించబడిన మేజిస్ట్రేటును సబ్-డివిజనలు మేజిస్ట్రేటు అని పేర్కొనవలెను.

(5) మహానగర ప్రాంతము విషయమున, కార్యపాలక మేజిస్ట్రేటుకు గల అధికారములన్నింటిని, లేదా వాటిలో వేటినైనను తత్సమయమున అమలునందుండు ఏదేని శాసనము క్రింద పోలీసు కమీషనరుకు ఒసగుటకు రాజ్యప్రభుత్వమును ఈ పరిచ్ఛేదము లోని దేదియు నివారించదు.

ప్రత్యేక కార్యపాలక మేజిస్ట్రేట్లు.

21. రాజ్యప్రభుత్వము, తాను సబబని తలచునట్టి కాలావధిపాటు ప్రత్యేక ప్రాంతములకు గాని ప్రత్యేక కృత్యములను నిర్వర్తించుటకు గాని ప్రత్యేక కార్యపాలక మేజిస్ట్రేట్లు అనబడు కార్యపాలక మేజిస్ట్రేట్లను నియమించవచ్చును, మరియు ఈ స్మృతి క్రింద కార్యపాలక మేజిస్ట్రేట్లకు ఒసగదగు అధికారములలో తాను సబబని భావించునట్టి వాటిని అట్టి ప్రత్యేక కార్యపాలక మేజిస్ట్రేట్లకు ఒసగవచ్చును.

కార్యపాలక మేజిస్ట్రేట్ల యొక్క స్థానిక అధికారిత పరిధి.

22. (1) కార్యపాలక మేజిస్ట్రేట్లు ఈ స్మృతి క్రింద వారికి ఒసగబడిన అధికారములన్నింటినిగాని, వాటిలో వేటినైననుగాని ఏ ప్రాంతములలో వినియోగించవచ్చునో ఆ ప్రాంతముల స్థానిక హద్దులను, రాజ్యప్రభుత్వపు నియంత్రణకు లోబడి, జిల్లా మేజిస్ట్రేటు ఆయా సమయములందు నిశ్చయించవచ్చును.

(2) అట్టి నిశ్చయము ద్వారా వేరు నిబంధన చేయబడిననే తప్ప, అట్టి ప్రతియొక మేజిస్ట్రేటు యొక్క అధికారిత మరియు అధికారములు ఆ జిల్లా అంతటికి విస్తరించి యుండును.

కార్యపాలక మేజిస్ట్రేట్ల అధీనస్థత.

23. (1) అదనపు జిల్లా మేజిస్ట్రేట్లు మినహా ఇతర కార్యపాలక మేజిస్ట్రేట్లందరును జిల్లా మేజిస్ట్రేటుకు అధీనస్థులై యుందురు; మరియు ఒక సబ్-డివిజనులో అధికారములు వినియోగించుచున్న (సబ్-డివిజనలు మేజిస్ట్రేటు మినహా) ప్రతి కార్యపాలక మేజిస్ట్రేటు, జిల్లా మేజిస్ట్రేటు యొక్క సాధారణ నియంత్రణకు లోబడి, సబ్-డివిజనలు మేజిస్ట్రేటుకు కూడా అధీనస్థుడై యుండును.

(2) జిల్లా మేజిస్ట్రేటు, తనకు అధీనస్థుడైన కార్యపాలక మేజిస్ట్రేట్లకు కార్యకలాపమును కేటాయింపుటను గూర్చియు, అదనపు జిల్లా మేజిస్ట్రేటుకు కార్యకలాపమున్ను కేటాయింపుటను గూర్చియు ఈ స్మృతికి అనుగుణముగా ఉండునట్లు ఆయా సమయములందు నియమములనుగాని, ప్రత్యేక ఉత్తరువులనుగాని చేయవచ్చును.

పబ్లిక్ ప్రాసిక్యూటర్లు.

24. (1) కేంద్ర ప్రభుత్వము, లేక రాజ్యప్రభుత్వము, ప్రతి ఉన్నత న్యాయస్థానము కొరకు, ఆ ఉన్నత న్యాయస్థానముతో సంప్రదించిన పిమ్మట కేంద్ర ప్రభుత్వము, లేక సందర్భానుసారముగ రాజ్యప్రభుత్వము పక్షమున ఆ న్యాయస్థానములో ఏదేని అభియోగము, అపీలు, లేక ఇతర చర్యను నడుపుటకుగాను ఒక పబ్లిక్ ప్రాసిక్యూటరును నియమించవలెను మరియు ఒకరు లేక అంతకెక్కువ మంది అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను కూడ నియమించవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము ఏదేని జిల్లాలో, లేక స్థానిక ప్రాంతములో ఏదేని కేసును లేక ఏదేని రకపు కేసులను నడుపుటకై ఒకరు, లేక అంతకెక్కువ మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించవచ్చును.

(3) రాజ్యప్రభుత్వము ప్రతి జిల్లాకు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటరును నియమించవలెను, ఆ జిల్లాకు ఒకరు, లేక అంతకెక్కువ మంది అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను కూడా నియమించవచ్చును:

అయితే, ఒక జిల్లాకు నియమింపబడిన పబ్లిక్ ప్రాసిక్యూటరు, లేక అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు మరొక జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటరుగ, లేక సందర్భాను సారముగ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరుగ కూడ నియమింపబడవచ్చును.

(4) జిల్లా మేజిస్ట్రేటు, సెషన్స్ న్యాయాధీశునితో సంప్రదించి, ఆ జిల్లాకు తన అభిప్రాయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగ లేక అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగ నియమింపబడుటకు అర్హులగు వ్యక్తుల పేర్ల జాబితాను తయారు చేయవలెను.

(5) ఏ వ్యక్తినైనను, అతని పేరు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద జిల్లా మేజిస్ట్రేటు తయారు చేసిన పేర్ల జాబితాలో ఉన్ననే తప్ప, జిల్లాకు పబ్లిక్ ప్రాసిక్యూటరుగ గాని, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరుగ గాని రాజ్యప్రభుత్వము నియమించరాదు.

(6) ఉపపరిచ్ఛేదము (5)లో ఏమియున్నప్పటికిని, ఒక రాజ్యములో ప్రాసిక్యూషన్ అధికారుల నియమిత కేడరు ఉన్నయెడల రాజ్యప్రభుత్వము అట్టి కేడరుకు చెందిన వ్యక్తులనుండి మాత్రమే పబ్లిక్ ప్రాసిక్యూటరును లేక అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరును నియమించవలెను:

అయితే, రాజ్యప్రభుత్వము అట్టి నియామకమునకు తగిన వ్యక్తి ఎవరును ఆ కేడరు నుండి లభించడని అభిప్రాయపడినయెడల, ఆ ప్రభుత్వము ఉప-పరిచ్ఛేదము (4) క్రింద జిల్లా మేజిస్ట్రేటు తయారు చేసిన పేర్ల జాబితా నుండి ఒక వ్యక్తిని పబ్లిక్ ప్రాసిక్యూటరుగ లేక సందర్భానుసారముగ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరుగ నియమించ వచ్చును.

(7) ఒక వ్యక్తి ఏడు సంవత్సరములకు తక్కువ కాకుండ అడ్వకేటుగ న్యాయవాద వృత్తిలో ఉన్నచో మాత్రమే అతడు ఉపపరిచ్ఛేదము (1), లేక ఉప పరిచ్ఛేదము (2), లేక ఉపపరిచ్ఛేదము (3), లేక ఉపపరిచ్ఛేదము (6) క్రింద పబ్లిక్ ప్రాసిక్యూటరుగ లేక అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరుగ నియమింపబడుటకు అర్హుడగును.

(8) కేంద్ర ప్రభుత్వము, లేక రాజ్యప్రభుత్వము పది సంవత్సరములకు తక్కువ కాకుండ అడ్వకేటుగ న్యాయవాద వృత్తిలో ఉన్న వ్యక్తిని ఏదేని కేసు, లేక ఏదేని రకపు కేసుల కొరకై ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరుగ నియమించవచ్చును.

(9) ఉపపరిచ్ఛేదము (7) మరియు ఉపపరిచ్ఛేదము (8) నిమిత్తము, ఒక వ్యక్తి ప్లీడరుగ న్యాయవాద వృత్తిలో ఉన్న, లేక (ఈ స్మృతి ప్రారంభమునకు పూర్వ మైనను, తరువాతనైనను), పబ్లికు ప్రాసిక్యూటరుగ, లేక అదనపు పబ్లికు ప్రాసి క్యూటరుగ, లేక సహాయక పబ్లికు ప్రాసిక్యూటరుగ, లేక ఏ పేరుతో పిలువబడినను, ఇతర ప్రాసిక్యూషన్ అధికారిగ సేవ చేసియుండిన కాలావధిని అట్టి వ్యక్తి అడ్వకేటుగ న్యాయవాద వృత్తిలో ఉండిన కాలావధిగ భావించవలెను.

సహాయక పబ్లికు ప్రాసిక్యూటర్లు.

25. (1) రాజ్యప్రభుత్వము, ప్రతి జిల్లాలోను, మేజిస్ట్రేట్ల న్యాయ స్థానములలో అభియోగములను నడుపుటకు ఒకరు, లేక అంత కెక్కువ మంది ప్రాసిక్యూటర్లను సహాయక పబ్లికు ప్రాసిక్యూటర్లను నియమించవలెను.

(1-ఏ) కేంద్ర ప్రభుత్వము, మేజిస్ట్రేట్ల న్యాయస్థానములలో ఏదేని కేసును లేక ఏదేని రకపు కేసులను నడుపుటకు ఒకరు, లేక అంతకెక్కువ మంది సహాయక పబ్లికు ప్రాసిక్యూటర్లను నియమించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (3) లోని నిబంధనలు వేరు విధముగ ఉన్ననే తప్ప, ఏ పోలీసు అధికారియు సహాయక పబ్లికు ప్రాసిక్యూటరుగ నియమింపబడుటకు అర్హుడు కాడు.

(3) ఏదేని ప్రత్యేక కేసు నిమిత్తము సహాయక పబ్లికు ప్రాసిక్యూటరు ఎవరును లభించనియెడల, జిల్లా మేజిస్ట్రేటు, ఇతర వ్యక్తి నెవరినైనను ఆ కేసు బాధ్యత వహించు సహాయక పబ్లికు ప్రాసిక్యూటరుగ నియమించవచ్చును:

అయితే, ఒక పోలీసు అధికారిని-

(ఏ) ఏ అపరాధమును గూర్చి నిందితునిపై అభియోగము నడుపబడు చున్నదో ఆ అపరాధమును దర్యాప్తు చేయుటలో అతడు ఏదైన పాత్ర వహించినచో; లేక

(బీ) అతడు ఇన్స్పెక్టరు కంటె తక్కువ హోదాలో ఉన్నచో, అట్లు నియమించరాదు.

అధ్యాయము 3

న్యాయస్థానముల అధికారము

అపరాధములను విచారణ చేయదగు న్యాయస్థానములు.

26. ఈ స్మృతి యొక్క ఇతర నిబంధనలకు లోబడి,-

(ఏ) భారత శిక్షా స్మృతి (1860 లోని 45వ చట్టము) క్రింది ఏ అపరాధమునైనను-

(i) ఉన్నత న్యాయస్థానము, లేక

(ii) సెషను న్యాయస్థానము, లేక

(iii) ఏ న్యాయస్థానము అట్టి అపరాధమును విచారణ చేయదగినదని మొదటి అనుసూచిలో మూపబడినదో అట్టి ఏదేని న్యాయస్థానము-

విచారణ చేయవచ్చును.

(బీ) ఏదేని ఇతర శాసనము క్రింది ఏ అపరాధమునైనను, అట్టి శాసనములో ఈ విషయమై ఏదేని న్యాయస్థానము పేర్కొనబడినప్పుడు, అట్టి న్యాయస్థానము విచారణ చేయవలెను. న్యాయస్థానమేదియు అట్లు పేర్కొనబడనప్పుడు-

(i) ఉన్నత న్యాయస్థానము, లేక

(ii) ఏ న్యాయస్థానము అట్టి అపరాధమును విచారణ చేయదగినదని మొదటి అనుసూచిలో మాపబడినదో అట్టి ఏదేని న్యాయస్థానము,

విచారణ చేయవచ్చును.

బాలకాపరాధుల విషయములో అధికారిత.

1960 లోని 60వ చట్టము.

27. మరణదండన లేక యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగినది కానట్టిదై, న్యాయస్థాన సమక్షమున హాజరైన, లేక తత్సమక్షమునకు తేబడిన తేదీన పదునారు సంవత్సరముల లోపు వయసుగల ఎవరేని వ్యక్తి చేసినట్టిదైన ఏదేని అపరాధమును, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము గాని, బాలల చట్టము, 1960 క్రింద లేక బాలకాపరాధుల చికిత్స, శిక్షణ, పునరావాసముల కొరకు నిబంధనలు చేయునట్టి తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రింద ప్రత్యేక అధికారమీయ బడిన ఏదేని న్యాయస్థానము గాని విచారణ చేయవచ్చును.

ఉన్నత న్యాయస్థానములు మరియు సెషన్సు న్యాయాధీశులు ఈయదగు దండనోత్తరువులు.

28. (1) ఉన్నత న్యాయస్థానము, శాసనసమ్మతమైన దండనోత్తరువును దేనినైనను ఈయవచ్చును.

(2) సెషన్సు న్యాయాధీశుడు, లేక అదనపు సెషన్సు న్యాయాధీశుడు శాసన సమ్మతమైన దండనోత్తరువును దేనినైనను ఈయవచ్చును; కాని అట్టి న్యాయాధీశుడు ఇచ్చు మరణ దండనోత్తరువు ఉన్నత న్యాయస్థానము ఖాయపరచుటకు లోనై యుండును.

(3) సహాయకసెషన్సు న్యాయాధీశుడు మరణదండనోత్తరువును, లేక యావజ్జీవ కారావాస దండనోత్తరువును, లేక పదిసంవత్సరములకు మించిన కాలావధిక కారావాసదండ నోత్తరువును తప్ప, శాసన సమ్మతమైన దండనోత్తరువును దేనినైనను ఈయవచ్చును.

మేజిస్ట్రేటులు ఈయదగు దండనోత్తరువులు.

29. (1) ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము, మరణ దండ నోత్తరువును, లేక యావజ్జీవ కారావాస దండనోత్తరువును, లేక ఏడు సంవత్సరము లకు మించిన కాలావధిక కారావాస దండనోత్తరువును తప్ప, శాసన సమ్మతమైన దండనోత్తరువును దేనినైనను ఈయవచ్చును.

(2) మొదటి తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానము, మూడు సంవత్సరములకు మించని కాలావధిక కారావాసమునకు లేక అయిదు వేల రూపాయలకు మించని జుర్మానాకు, లేక ఈ రెండింటికి దండనోత్తరువును ఈయవచ్చును.

(3) రెండవ తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానము, ఒక సంవత్సరమునకు మించని కాలావధిక కారావాసమునకు, లేక వేయి రూపాయలకు మించని జుర్మానాకు లేక ఈ రెండింటికి దండనోత్తరువును ఈయవచ్చును.

(4) ముఖ్య మహానగర మేజిస్ట్రేటు న్యాయస్థానము ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానపు అధికారములను, మహానగర మేజిస్ట్రేటు న్యాయస్థానము మొదటి తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానపు అధికారములను కలిగియుండును.

జుర్మానా చెల్లింప బడనప్పుడు కారావాస దండన.

30. (1) మేజిస్ట్రేటు న్యాయస్థానము, జుర్మానా చెల్లింపబడనప్పుడు, శాసన సమ్మతమైన కాలావధిక కారావాస దండనను విధించవచ్చును:

అయితే, ఆ కాలావధి-

(ఏ) 29వ పరిచ్ఛేదము క్రింద ఆ మేజిస్ట్రేటుకు గల అధికారములకు మించినదై యుండరాదు;

(బీ) ప్రధాన దండనలో ఒక భాగముగ కారావాస శిక్ష విధింపబడిన యెడల, జుర్మానా చెల్లింపబడనందుకు విధించు కారావాసముగ కాక అన్యధా ఆ అపరాధమునకు ఎంత కాలావధిక కారావాస శిక్ష విధించుటకు ఆ మేజిస్ట్రేటుకు సమర్థత ఉన్నదో అందు నాల్గవ భాగమునకు మించరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద విధింపబడు కారావాసము, 29వ పరిచ్ఛేదము క్రింద మేజిస్ట్రేటు ప్రధాన కారావాస దండనగా విధించదగు గరిష్ఠ కాలావధిక కారావాసమునకు అదనముగా ఉండవచ్చును.

ఒకే విచారణ యందు వేరువేరు అపరాధములకు దోషస్థాపన చేయబడు సందర్భములలో దండన.

31. (1) ఒక వ్యక్తి ఒకే విచారణ యందు రెండు, లేక అంతకెక్కువ అపరాధములకు దోష స్థాపితుడైనపుడు న్యాయస్థానము, భారత శిక్షా స్మృతి (1860 లోని 45వ చట్టము) యొక్క 71వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, అట్టి అపరాధములకై విహితము చేయబడియున్నవై, అట్టి న్యాయస్థానము విధించుటకు సమర్థత కలిగియున్నవైన వేరు వేరు శిక్షలను అతనికి విధించ వచ్చును; అట్టి శిక్షలు కారావాసముతో కూడినవైనప్పుడు, వాటిని ఏక కాలములో అనుభవించవలెనని న్యాయస్థానము ఆదేశించిననే తప్ప, అవి న్యాయస్థానము ఆదేశించు క్రమములో ఒకటి ముగిసిన తరువాత మరొకటి ప్రారంభము కావలెను.

(2) క్రమానుగత దండనల విషయములో, వేరు వేరు అపరాధములకు విధించిన మొత్తము శిక్ష ఒకే అపరాధమునకు దోష స్థాపన జరిగిన మీదట ఆ న్యాయ స్థానము విధించుటకు సమర్థత కలిగియున్న శిక్ష కంటే మించియున్నదను కారణ మాత్రముననే ఆ న్యాయస్థానము ఆ అపరాధిని విచారణకై పై న్యాయస్థాన సమక్షమునకు పంపవలసిన అవసరము లేదు:

అయితే–

(ఏ) ఏ సందర్భములోను, అట్టి వ్యక్తికి పదునాలుగు సంవత్సరముల కంటె అధికతర కాలావధిక కారావాస దండనను విధించరాదు:

(బీ) మొత్తము శిక్ష, ఒకే అపరాధమునకు ఎంత శిక్ష విధించుటకు ఆ న్యాయస్థానమునకు సమర్థత గలదో అంతకు రెండింతలకు మించరాదు.

(3) దోష స్థాపితుడైన వ్యక్తి అపీలు చేసికొను నిమిత్తము, ఈ పరిచ్ఛేదము క్రింద అతనికి విధించబడిన మొత్తము క్రమానుగత దండనలను ఒకే దండనగా భావించ వలెను.

అధికారములను ఒసగు పద్ధతి.

32. (1) ఈ స్మృతి క్రింద అధికారములను ఒసగుటలో, ఉన్నత న్యాయ స్థానము, లేక సందర్భానుసారముగ రాజ్యప్రభుత్వము, వ్యక్తులకు ప్రత్యేకముగా వారి పేరుతోగాని, వారి పదవులనుబట్టి గాని, అధికారుల వర్గములకు సాధారణముగ వారి పదవి పేర్లతో గాని, ఉత్తరువు ద్వారా అధికారము ఒసగవచ్చును.

(2) అట్టి ప్రతి ఉత్తరువు, అట్లు అధికారమొసగబడిన వ్యక్తికి అది అంద జేయబడిన లేదీనుండి అమలులోనికి వచ్చును.

నియమింపబడిన అధికారుల అధికారములు.

33. ఎవరేని వ్యక్తి, ప్రభుత్వ సేవలో పదవియందుండి, ఏదేని స్థానిక ప్రాంతమునకంతకును ఈ స్మృతి క్రింద ఏవేని అధికారములు ఉన్నత న్యాయ స్థానముచే గాని, రాజ్యప్రభుత్వముచే గాని ఒసగబడి, అదే ప్రభుత్వము క్రింద అదే స్వభావముగల తత్సమానమైన, లేక అంతకంటె పై పదవియందు అటువంటి స్థానిక ప్రాంతములో నియమింపబడి నపుడెల్లను, ఉన్నత న్యాయస్థానము, లేక సందర్భాను సారముగ రాజ్యప్రభుత్వము అన్యధా ఆదేశించిననే తప్ప, లేక అన్యధా ఆదేశించి యుండిననే తప్ప, అతడు అట్లు నియమితుడైన స్థానిక ప్రాంతములో అవే అధికారము లను వినియోగించవలెను.

అధికారముల ఉపసంహరణము.

34. (1) ఉన్నత న్యాయస్థానము, లేక సందర్భానుసారముగ రాజ్యప్రభుత్వము, ఈ స్మృతి క్రింద తానుగాని, తనకు అధీనస్థుడైన ఎవరేని అధికారిగాని ఎవరేని వ్యక్తికి ఒసగిన అధికారము లన్నింటిని, లేక వాటిలో వేటినైనను ఉపసంహరించుకొనవచ్చును.

(2) ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుగాని, జిల్లా మేజిస్ట్రేటుగాని, తాను ఒసగిన ఏవేని అధికారములను ఉపసంహరించుకొనవచ్చును.

న్యాయాధీశుల మరియు మేజిస్ట్రేట్ల అధికారములను వారి ఉత్తరాధికారులు వినియోగింపదగియుండుట.

35. (1) ఈ స్మృతిలోని ఇతర నిబంధనలకు లోబడి, ఒక న్యాయాధీశుని, లేక మేజిస్ట్రేటు యొక్క అధికారములను, కర్తవ్యములను అతని ఉత్తరాధికారి వినియోగించవచ్చును, లేక నిర్వర్తించవచ్చును.

(2) ఎవరేని అదనపు, లేక సహాయక సెషన్సు న్యాయాధీశుని ఉత్తరాధికారి ఎవరు అను విషయమును గురించి ఏదేని సందేహము కలిగినప్పుడు, ఈ స్మృతి నిమిత్తము గాని, దాని క్రింద ఏవేని చర్యల, లేక ఏదేని ఉత్తరువు నిమిత్తముగాని, ఎవరిని అట్టి అదనపు, లేక సహాయక సెషన్సు న్యాయాధీశుని యొక్క ఉత్తరాధికారి యని భావించవలెనో, సెషన్సు న్యాయాధీశుడు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా నిర్ధారణ చేయవలెను.

(3) ఎవరేని మేజిస్ట్రేటు యొక్క ఉత్తరాధికారి ఎవరు అను విషయమును గురించి ఏదేని సందేహము కలిగినప్పుడు ఈ స్మృతి నిమిత్తముగాని, దాని క్రింద ఏవేని చర్యల, లేక ఏదేని ఉత్తరువు నిమిత్తముగాని ఎవరిని అట్టి మేజిస్ట్రేటు యొక్క ఉత్తరాధికారియని భావించవలెనో, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు, లేక సందర్భాను సారముగ జిల్లా మేజిస్ట్రేటు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా నిర్ధారణ చేయవలెను.

అధ్యాయము 4

ఎ.--ఉన్నత పోలీసు అధికారుల అధికారములు

ఉన్నత పోలీసు అధికారుల అధికారములు.

36. పోలీసు సేవను బాధ్యతగల అధికారి కంటె ఉన్నతమైన హోదా కలిగిన పోలీసు అధికారులు, వారు ఏ స్థానిక ప్రాంతమునకై నియమింపబడినారో ఆ స్థానిక ప్రాంతము నందంతటను, అట్టి అధికారి అతని సేవను వాడుచులో వినియోగింపదగు అధికారములనే వినియోగించవచ్చును.

బి.--మేజిస్ట్రేట్లకు, పోలీసుకు తోడ్పడుట.

ప్రజలు మేజిస్ట్రేట్లకు, పోలీసుకు ఎప్పుడు సహాయపడవలెను.

37. మేజిస్ట్రేటు గాని, పోలీసు అధికారి గాని–

(ఏ) అరెస్టు చేయుటకు తనకు ప్రాధికారముగల ఎవరేని ఇతర వ్యక్తిని పట్టుకొనుటలో లేక ఆ వ్యక్తి తప్పించుకొనుటను నివారించుటలో; లేక

(బీ) శాంతి భంగమును నివారించుటలో, లేక అణచివేయుటలో; లేక

(సీ) ఏదేని రైల్వేకు, కాలువకు, టెలిగ్రాఫుకు, లేక పబ్లిక్కు ఆస్తికి ఏదేని హాని కలిగించు ప్రయత్నమును నివారించుటలో,

తనకు తోడ్పడవలసినదని యుక్తరీతిని కోరినపుడు అట్టి మేజిస్ట్రేటుకు లేక పోలీసు అధికారికి సహాయపడుటకు ప్రతి వ్యక్తియు బద్ధుడైయుండును.

పోలీసు అధికారి కానట్టి ఇతర వ్యక్తికి వారంటును అమలుపరచుటలో తోడ్పడుట.

38. ఒక వారంటును అమలుపరచుమని పోలీసు అధికారికానట్టి ఎవరేని వ్యక్తిని ఆదేశించుచు వారంటు పంపబడినపుడు, ఆ వ్యక్తి దగ్గరలో ఉండి ఆ వారంటును అమలు పరచుచున్నచో, అట్టి వారంటును అమలుపరచుటలో ఇతర వ్యక్తి యెవరినైనను తోడ్పడ వచ్చును.

39. (1) భారత శిక్షా స్మృతి (1860 లోని 45వ చట్టము) లోని ఈ క్రింది పరిచ్ఛేదములలో, అనగా:-- ప్రజలు కొన్ని అపరాధముల సమాచారమును తెలుపవలసి యుండుట.

(i) 121 నుండి 126 వరకు గల పరిచ్ఛేదములు ఈ రెంటిని కలుపుకొని, మరియు 130వ పరిచ్ఛేదము (అనగా సదరు స్మృతి యొక్క అధ్యాయము 6లో నిర్దిష్టపరచినట్టి రాజ్య వ్యతిరేక అపరాధములు);

(ii) 143, 144, 145, 147 మరియు 148 పరిచ్ఛేదములు (అనగా సదరు స్మృతిలోని అధ్యాయము 8లో నిర్దిష్టపరచినట్టి పబ్లికు ప్రశాంతికి భంగకరమగు అపరాధములు);

(iii) 161 నుండి 165-ఏ వరకు గల పరిచ్ఛేదములు ఈ రెంటిని కలుపు కొని, (అనగా శాసనవిరుద్ధ పారితోషికములకు సంబంధించిన అపరాధములు);

(iv) 272 నుండి 278 వరకు గల పరిచ్ఛేదములు ఈ రెంటిని కలుపు కొని, (అనగా ఆహారము మరియు ఓషధులు మొదలైన వాటి కల్తీకి సంబంధించిన అపరాధములు);

(v) 302, 303 మరియు 304 పరిచ్ఛేదములు (అనగా ప్రాణహానికర అపరాధములు);

(vi) 382వ పరిచ్ఛేదము (అనగా దొంగతనము చేయుటకుగాను మరణము, ఘాత, లేక అవరోధము కలిగించుటకు సన్నాహము చేసికొనిన మీదట చేయు దొంగతనపు అపరాధము);

(vii) 392 నుండి 399 వరకు గల పరిచ్ఛేదములు ఈ రెంటిని కలుపుకొని మరియు 402వ పరిచ్ఛేదము (అనగా దోపిడీ మరియు బందిపోటు అపరాధములు);

(viii) 409వ పరిచ్ఛేదము (అనగా పబ్లికు సేవకుడు మొదలైన వారిచే అపరాధిక న్యాసభంగమునకు సంబంధించిన అపరాధము);

(ix) 431 నుండి 439 వరకు గల పరిచ్ఛేదములు ఈ రెంటిని కలుపుకొని (అనగా ఆస్తికి చెరుపు చేయు దుశ్చేష్ట అపరాధములు);

(x) 449 మరియు 450 పరిచ్ఛేదములు (అనగా ఇంట-అక్రమ ప్రవేశ అపరాధము);

(xi) 456 నుండి 460 వరకు గల పరిచ్ఛేదములు ఈ రెంటిని కలుపు కొని, (అనగా ఇంట-అక్రమ ప్రవేశము ప్రచ్ఛన్నముగా చేయు అపరాధములు); మరియు

(xii) 489-ఏ నుండి 489-ఈ వరకు గల పరిచ్ఛేదములు ఈ రెంటిని కలుపుకొని, (అనగా కరెన్సీ నోట్లకును బ్యాంకు నోట్లకును సంబంధించిన అపరాధములు)-

ఈ పరిచ్ఛేదములలో దేని క్రిందనైనను, శిక్షార్హమగు ఏదేని అపరాధము చేయబడినదని లేక అట్టి అపరాధమును చేయు ఉద్దేశము మరెవరేని వ్యక్తికి కలదని తెలిసియున్న ప్రతి వ్యక్తియు, అట్టి సమాచారమును అత్యంత సమీపములో ఉన్న మేజిస్ట్రేటుకు లేక పోలీసు అధికారికి తెలియజేయకుండుటకు తగిన కారణము లేనపుడు, వెంటనే అట్టి

మేజిస్ట్రేటుకు లేక పోలీసు అధికారికి అట్టి సమాచారమును తెలియజేయవలెను; అట్లు తెలియజేయకుండుటకు తగిన కారణము ఉన్నదని రుజువుపరచు భారము అట్లు తెలిసియున్న వ్యక్తిదై ఉండును.

(2) భారత దేశములో చేసియుండినచో అపరాధము అగునట్టిదైయుండి, భారత దేశమునకు బయట ఏ స్థలమునందైనను చేయబడిన ఏదేని కార్యము ఈ పరిచ్ఛేదము నిమిత్తము 'అపరాధము' అను పదపరిధిలో చేరియుండును.

గ్రామ వ్యవహారములకు సంబంధించి నియుక్తులైన అధికారులు కొన్ని విషయములు నివేదించవలసి యుండుట.

40. (1) ఏదేని గ్రామ వ్యవహారములకు సంబంధించి నియుక్తుడైన ప్రతి అధికారియు, గ్రామములో నివసించు ప్రతి వ్యక్తియు ఈ క్రింది వాటిని గురించి తనకు తెలిసిన ఏదేని సమాచారమును వెంటనే అత్యంత సమీపములోనున్న మేజిస్ట్రేటుకు, లేక అత్యంత సమీపములోనున్న పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి – వీరిద్దరిలో ఎవరు ఎక్కువ దగ్గరగా ఉన్నచో వారికి – తెలియజేయవలెను:

(ఏ) అట్టి గ్రామములో, లేక దాని సమీపమున దొంగిలింపబడిన ఆస్తిని స్వీకరించువాడుగా లేక విక్రయించువాడుగా చెడుపేరుగల వ్యక్తి యొక్క స్థిర, లేక తాత్కాలిక నివాసము;

(బీ) థగ్గు, దోపిడీదొంగ, తప్పించుకొనివోయిన ఖైదీ, లేక అధిప్రఖ్యానమునకు గురియైన అపరాధి అని తనకు తెలిసిన లేక సహేతుకముగా తాను అనుమానించిన ఎవరేని వ్యక్తి అట్టి గ్రామములోని ఏదేని స్థలములో ఆశ్రయము పొందియుండుట, లేక అట్టి గ్రామము మీదుగా ప్రయాణించుట;

1860 లోని 45వ చట్టము.

(సీ) జామీనుకు అయోగ్యమైన ఏదేని అపరాధమును, లేక భారత శిక్షా స్మృతి యొక్క 143, 144, 145, 147 లేక 148వ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమగు ఏదేని అపరాధమును అట్టి గ్రామములో, లేక దాని సమీపమున చేయుట, లేక చేయుటకు ఉద్దేశించుట;

(డీ) అట్టి గ్రామములోగాని, దాని సమీపమున గాని సంభవించిన ఏదేని హఠాన్మరణము, అసహజ మరణము, లేక అనుమానాస్పద పరిస్థితుల క్రింద సంభవించిన మరణము, లేక అట్టి మరణము కలిగినదని సహేతుకమైన అనుమానమునకు దారితీయు పరిస్థితులలో అట్టి గ్రామములో గాని, దాని సమీపమునగాని ఏదేని శవమైనను, శవపు భాగమైనను కనుగొనబడుట; లేక ఎవరేని వ్యక్తి విషయమున జామీనుకు అయోగ్యమైన అపరాధము చేయబడినదని సహేతుకమైన అనుమానమునకు దారితీయు పరిస్థితులలో అట్టి గ్రామము నుండి ఆ వ్యక్తి మాయమగుట;

1860 లోని 45వ చట్టము.

(ఈ) భారత దేశములో చేసినచో భారత శిక్షా స్మృతి యొక్క ఈ క్రింది పరిచ్ఛేదములు అనగా 231 నుండి 238 వరకుగల (ఈ రెంటిని కలుపుకొని), 302, 304, 382, 392 నుండి 399 వరకు గల (ఈ రెంటిని కలుపుకొని), 402, 435, 436, 449, 450, 457 నుండి 460 వరకు గల (ఈ రెంటిని కలుపుకొని), 489-ఏ, 489-బీ, 489-సీ మరియు 489-డీ-పరిచ్ఛేదములు-వీటిలో దేని క్రింద నైనను భారత దేశములో చేసినచో శిక్షార్హమగు అపరాధము కాగల ఏ కార్యమునైనను అట్టి గ్రామమునకు సమీపమున, భారత దేశమునకు బయట ఏ స్థలమునందైనను చేయుట, లేక చేయుటకు ఉద్దేశించుట;

(ఎఫ్) శాంతి భద్రతలను కాపాడుటకు గాని, నేరముల నివారణకు గాని, వ్యక్తి, లేక ఆస్తి యొక్క భద్రతకు గాని భంగము కలిగించగల ఏ విషయమును గురించి అతనిని సమాచారము అందజేయవలెనని రాజ్యప్రభుత్వపు పూర్వ మంజూరీతో, సాధారణమైన లేక ప్రత్యేకమైన ఉత్తరువు ద్వారా జిల్లా మేజిస్ట్రేటు ఆదేశించెనో ఆ విషయము.

(2) ఈ పరిచ్ఛేదములో,-

(i) "గ్రామము" అను పదపరిధియందు గ్రామ భూములు చేరియుండును;

(ii) "అధిప్రఖ్యానమునకు గురియైన అపరాధి" అను పదబంధ పరిధియందు, ఈ స్మృతి విస్తరించు రాజ్యక్షేత్రములలో ఏ కార్యము చేయబడినచో భారత శిక్షా స్మృతి యొక్క ఈ క్రింది పరిచ్ఛేదములు అనగా, 302, 304, 382, 392 నుండి 399 వరకు గల (ఈ రెంటిని కలుపుకొని), 402, 435, 436, 449, 450 మరియు 457 నుండి 460 వరకు గల (ఈ రెంటిని కలుపుకొని) పరిచ్ఛేదములు-వీటిలో దేని క్రిందనైనను శిక్షార్హమగు అపరాధమగునో అట్టి ఏదేని కార్యమును గురించి, భారతదేశములో ఈ స్మృతి విస్తరించని ఏదేని రాజ్యక్షేత్రములో గల ఏదేని న్యాయస్థానమునే లేక ప్రాధికారినే అపరాధిగా అధిప్రఖ్యానమునకు గురియైన ఏ వ్యక్తియైనను చేరియుండును; 1860 లోని 45వ చట్టము.

(iii) "గ్రామ వ్యవహారములకు సంబంధించి నియుక్తుడైన అధికారి" అనగా గ్రామ పంచాయతీ సభ్యుడు అని అర్థము; మరియు ఇందు గ్రామణి మరియు గ్రామ పరిపాలనకు సంబంధించిన ఏదేని కృత్యమును నిర్వర్తించుటకు నియమింపబడిన ప్రతి అధికారి, లేక ఇతర వ్యక్తి చేరియుండును.

అధ్యాయము 5

వ్యక్తులను అరెస్టు చేయుట

41. (1) ఏ పోలీసు అధికారియైనను ఈ క్రింద పేర్కొనిన ఎవరేని వ్యక్తిని, మేజిస్ట్రేటు యొక్క ఉత్తరువు లేకుండను వారంటు లేకుండను అరెస్టు చేయవచ్చును:- వారంటులేకుండ పోలీసు వారు ఎప్పుడు అరెస్టు చేయవచ్చును.

(ఏ) ఏదేని సంజ్ఞేయ అపరాధముతో సంబంధము కలిగిన వ్యక్తి, లేక అట్టి సంబంధము కలిగియున్నట్లు ఎవరిపై సహేతుకమైన ఫిర్యాదు చేయబడినదో లేక నమ్మదగిన సమాచారము అందినదో లేక సహేతుకమైన అనుమానము ఉన్నదో అట్టి వ్యక్తి; లేక

(బీ) ఇంటికి కన్నము వేయు ఏదేని ఉపకరణము శాసనసమ్మతమైన కారణము లేకుండ తన స్వాధీనములో కలిగియున్న వ్యక్తి; అట్టి శాసనసమ్మతమైన కారణమున్నదని రుజువుపరచు భారము అట్టి వ్యక్తిపై ఉండును; లేక

(సీ) ఈ స్మృతి క్రింద గాని, రాజ్యప్రభుత్వపు ఉత్తరువు ద్వారా గాని అపరాధిగా అధిప్రఖ్యానమునకు గురియైన వ్యక్తి; లేక

(డీ) దొంగిలింపబడిన ఆస్తియని సహేతుకముగా అనుమానించదగు ఏదేని వస్తువును తన స్వాధీనమునందు కలిగియుండి మరియు అట్టి వస్తువుకు సంబంధించి అపరాధమును చేసినాడని సహేతుకముగ అనుమానించబడిన వ్యక్తి; లేక

(ఈ) పోలీసు అధికారి తన కర్తవ్యమును నిర్వహించుచుండగ అతనిని ఆటంక పరచు వ్యక్తి, లేక శాసనసమ్మతమైన అభిరక్ష నుండి తప్పించుకొని పోయిన లేక తప్పించుకొని పోవుటకు ప్రయత్నించిన వ్యక్తి; లేక

(ఎఫ్) సంఘము యొక్క ఏవేని సాయుధ బలములలో దేని సేవ నైనను విడిచి పారిపోయినాడని సహేతుకముగ అనుమానించబడిన వ్యక్తి; లేక

(జీ) ఏ కార్యము భారత దేశములో చేయబడినచో అపరాధముగా శిక్షార్హమై యుండెడిదో, భారత దేశమునకు బయట ఏ స్థలము నందైనను చేయబడిన అట్టి ఏదేని కార్యముతో ఎవరికి సంబంధమున్నదో, లేక సంబంధము కలిగియున్నట్లు ఎవరిపై సహేతుకమైన ఫిర్యాదు చేయబడినదో, లేక నమ్మదగిన సమాచారము అందినదో లేక సహేతుకమైన అనుమానము ఉన్నదో, మరియు ఎవరిని అట్టి కార్యమునకై, ప్రత్యర్పణకు సంబంధించిన ఏదేని శాసనము క్రింద గాని, అన్యథా గాని, భారత దేశములో పట్టుకొనవలసియుండునో, లేక అభిరక్షలో నిరోధించవలసియుండునో అట్టి వ్యక్తి; లేక

(హెచ్) విడుదల చేయబడిన ఖైదీ అయి యుండి, 356వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (5) క్రింద చేయబడిన ఏదైన నియమమును ఉల్లంఘించిన వ్యక్తి; లేక

(ఐ) ఎవరిని అరెస్టు చేయుటకై, ఎవరేని ఇతర పోలీసు అధికారి నుండి ఏదేని వ్రాతమూలకమైన లేక వాగ్రూపమైన అభ్యర్థన అందినదో అట్టి వ్యక్తి; అయితే, ఏ వ్యక్తిని అరెస్టు చేయవలెనో, ఏ అపరాధము, లేక ఇతర కారణము కొరకు అరెస్టు చేయవలెనో ఆ అభ్యర్థనలో నిర్దేశించియుండవలెను, మరియు ఆ అభ్యర్థననుబట్టి అభ్యర్థించిన అధికారికే వారంటు లేకుండ శాసన సమ్మతముగా ఆ వ్యక్తి అరెస్టు చేయబడవచ్చునని గోచరించవలెను.

(2) పోలీసు సేవకును బాధ్యత గల ఏ అధికారియైనను, 109 లేక 110వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన వాటిలో ఒక వర్గమునకు గాని అంతకెక్కువ వర్గము లకుగాని చెందిన ఏ వ్యక్తినైనను అదే రీతిగా అరెస్టు చేయవచ్చును, లేక అరెస్టు చేయించవచ్చును.

పేరును, నివాసమును తెలుప నిరాకరించినపుడు అరెస్టుచేయుట.

42. (1) పోలీసు అధికారి సమక్షమున ఏదేని అసంజ్ఞేయ అపరాధము చేసిన, లేక చేసినట్లు నేరము మోపబడిన ఎవరేని వ్యక్తి, అట్టి అధికారి అడిగినపుడు తన పేరును, నివాసమును తెలుపుటకు నిరాకరించినపుడు, లేక తప్పుడుదని అట్టి అధికారి విశ్వసించుటకు కారణమున్నట్టి పేరును లేక నివాసమును తెలిపినపుడు, అతని పేరు, లేక నివాసము తెలిసికొనుటకై అట్టి అధికారి అతనిని అరెస్టు చేయవచ్చును.

(2) అట్టి వ్యక్తి యొక్క నిజమైన పేరు, నివాసము తెలిసికొనబడినపుడు, మేజిస్ట్రేటు సమక్షమున హాజరుకావలెనని అతనిని కోరినచో అట్లు హాజరగుటకు జామీనుదార్లతోగాని, జామీనుదారు లేకుండగాని బాండును నిష్పాదించిన మీదట అతనిని విడుదల చేయవలెను:

అయితే, అట్టి వ్యక్తి భారత దేశములో నివసించుచుండువాడు కానిచో, ఆ బాండుకు పూచీగా భారత దేశములో నివాసముగల జామీనుదారుగాని, జామీనుదార్లుగాని ఉండవలెను.

(3) అరెస్టు చేయబడిన సమయము నుండి ఇరువది నాలుగు గంటల లోపల అట్టి వ్యక్తి యొక్క నిజమైన పేరు, నివాసము తెలిసికొనజాలనిచో, లేక అతడు బాండును నిష్పాదించనిచో లేక చాలినంతమంది జామీనుదార్లను ఈయవలెనని కోరగా అట్లు ఈయనిచో, అతనిని వెంటనే అధికారిత కలిగియుండి అత్యంత సమీపమునగల మేజిస్ట్రేటు వద్దకు పంపవలెను.

ప్రయివేటు వ్యక్తి అరెస్టు చేయుట, అట్టి అరెస్టు జరిగినపుడు ప్రక్రియ.

43. (1) ఏ ప్రయివేటువ్యక్తియైనను తన సమక్షమున జామీనుకు అయోగ్యమైన మరియు సంజ్ఞేయమైన అపరాధమును చేయు ఎవరేని వ్యక్తిని, లేక అధిప్రఖ్యానమునకు గురియైన ఎవరేని అపరాధిని అరెస్టు చేయవచ్చును, లేక అరెస్టు చేయించవచ్చును. అట్లు అరెస్టు చేయబడిన ఎవరేని వ్యక్తిని అనావశ్యకమైన జాప్యము

లేకుండ, పోలీసు అధికారికి అప్పగించునట్లు చేయవలెను, లేక అప్పగించునట్లు చేయవలెను, లేక పోలీసు అధికారి హాజరులో లేనిచో, అట్టి వ్యక్తిని అభిరక్షలో అత్యంత సమీపమున గల పోలీసు స్టేషనుకు తీసుకొనిపోవలెను, లేక పంపించవలెను.

(2) అట్టి వ్యక్తి, 41వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల క్రిందికి వచ్చునని విశ్వసించుటకు కారణమున్నచో, పోలీసు అధికారి అతనిని మరల అరెస్టు చేయవలెను.

(3) అతడు అసంజ్ఞేయ అపరాధము చేసినాడని విశ్వసించుటకు కారణము ఉండి, పోలీసు అధికారి అడిగినప్పుడు అతడు తన పేరును, నివాసమును తెలుపుటకు నిరాకరించినచో, లేక తప్పుడుదని అట్టి అధికారి విశ్వసించుటకు కారణమున్నట్టి పేరును, లేక నివాసమును తెలిపినచో, అతనిపై 42వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల క్రింద చర్య తీసికొనవలెను. కాని, అతడు ఏదేని అపరాధమును చేసినాడని విశ్వసించుటకు చాలినంత కారణము లేనిచో, అతనిని వెంటనే విడుదల చేయవలెను.

మేజిస్ట్రేటు అరెస్టుచేయుట.

44. (1) ఎవరేని కార్యపాలక, లేక న్యాయిక మేజిస్ట్రేటు, తన సమక్షమున తన స్థానిక అధికారితా పరిధిలో ఏదేని అపరాధము చేయబడినప్పుడు ఆ అపరాధిని తానే స్వయముగ అరెస్టు చేయవచ్చును. లేక ఆ అపరాధిని అరెస్టు చేయవలసినదిగా ఎవరేని వ్యక్తికి ఉత్తరువు నీయవచ్చును, అటుపై, ఇందులోని జామీనును గూర్చిన నిబంధన లకు లోబడి, ఆ అపరాధిని అభిరక్షలో ఉంచవచ్చును.

(2) ఎవరేని కార్యపాలక, లేక న్యాయిక మేజిస్ట్రేటు, తత్సమయమునను, ఆ పరిస్థితులలోను ఏ వ్యక్తిని అరెస్టు చేయుటకై వారంటు జారీచేయుటకు తాను సమర్థత కలిగియుండునో, అతనిని ఎప్పుడైనను తన స్థానిక అధికారితా పరిధిలో అరెస్టు చేయవచ్చును, లేక తన సమక్షములో అరెస్టు చేయుటకు ఆదేశించవచ్చును.

సాయుధ బలముల సభ్యులకు అరెస్టు నుండి పరిరక్షణ.

45. (1) 41 నుండి 44 వరకు గల (ఈ రెంటిని కలుపుకొని) పరిచ్ఛేదము లలో ఏమి యున్నప్పటికిని, సంఘము యొక్క సాయుధ బలములకు చెందిన ఏ సభ్యుడినైనను అతడు, తన పదవీ కర్తవ్యముల నిర్వహణములో చేసిన లేక చేసినట్లు తాత్పర్యమునిమ్ము ఏ పనికైనను కేంద్ర ప్రభుత్వము యొక్క సమ్మతిని పొందిననే తప్ప అరెస్టు చేయరాదు.

(2) రాజ్య ప్రభుత్వము, అధిసూచన ద్వారా, శాంతి భద్రతలను కాపాడు బాధ్యత అప్పగింపబడి, అధిసూచనలో నిర్దేశింపబడిన తరగతికి, లేక వర్గమునకు చెందిన బలముల సభ్యులకు వారు ఎచట సేవ చేయుచున్నను, ఉప పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు వర్తించవలెనని ఆదేశించవచ్చును. అటుపై ఆ ఉప-పరిచ్ఛేదము యొక్క నిబంధనలు, అందువచ్చు "కేంద్ర ప్రభుత్వము" అను పదబంధమునకు బదులు "రాజ్య ప్రభుత్వము" అను పదబంధము ఉంచబడిన ఎట్లో అట్లే వర్తించును.

ఎట్లు అరెస్టు చేయవలెను.

46. (1) అరెస్టు చేయబడవలసిన వ్యక్తి మాటలతో గాని, క్రియలోగాని అభిరక్షకు లోబడిననే తప్ప, అతనిని అరెస్టు చేయుటకుగాను పోలీసు అధికారి, లేక అరెస్టు చేయు ఇతర వ్యక్తి అతని శరీరమును తాకవలెను, లేక పరిరోధించవలెను.

(2) అట్టి వ్యక్తి తనను అరెస్టు చేయు ప్రయత్నమును బలపూర్వకముగ ప్రతిఘటించినచో, లేక అరెస్టు కాకుండా తప్పించుకొనుటకు ప్రయత్నించినచో అట్టి పోలీసు అధికారి లేక ఇతర వ్యక్తి అరెస్టు చేయుటకు అవశ్యకమైన పద్ధతులన్నింటిని ఉపయోగించవచ్చును.

(3) మరణ దండనతో లేక యావజ్జీవ కారావాసముతో శిక్షింపబడదగిన ఏదేని అపరాధము మోపబడని వ్యక్తి కెవరికైనను మరణము కలిగించుటకు ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు హక్కు నొసగదు.

అరెస్టు చేయబడవలసిన వ్యక్తి ప్రవేశించిన స్థలమును శోధించుట.

47. (1) అరెస్టు వారంటును పురస్కరించుకొని వ్యవహరించుచున్న ఎవరేని వ్యక్తికిగాని, అరెస్టుచేయు ప్రాధికారము గల ఎవరేని పోలీసు అధికారికి గాని, అరెస్టు చేయబడవలసిన వ్యక్తి ఏదేని స్థలములో ప్రవేశించెనాడనీ లేక ఏదేని స్థలములో వున్నాడనే విశ్వసించుటకు కారణమున్నచో, పైన చెప్పబడినట్లు వ్యవహరించుచున్నట్టి వ్యక్తి గాని, అట్టి పోలీసు అధికారిగాని కోరిన మీదట, ఆ స్థలములో నివసించుచున్న, లేక ఆ స్థలము విషయమున బాధ్యత గల ఎవరేని వ్యక్తి అతనిని నిరాటంకముగా అందు ప్రవేశించనీయవలెను, మరియు అందు శోధించుటకు యుక్తమైన అన్ని సదుపాయములను కల్పించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అట్టి స్థలములో ప్రవేశించుటకు వీలు కానిచో, ఏ సందర్భములోనైనను వారంటును పురస్కరించుకొని వ్యవహరించుచున్న వ్యక్తి మరియు వారంటు జారీ చేయబడదగి యుండియు, అరెస్టు చేయబడవలసిన వ్యక్తి తప్పించుకొనుట అవకాశము లేకుండా అట్టి వారంటు లభ్యము కాని ఏ సందర్భములోనైనను పోలీసు అధికారి అట్టి స్థలములో ప్రవేశించి శోధా చేయుటయు, అట్టి స్థలములో ప్రవేశించుటకుగాను తనకు ప్రాధికారము కలదనియు, అందుకుగల ప్రయోజనమును తెలిపి అట్లు ప్రవేశించనీయ వలసినదని తగురీతిగ అడిగిన పిమ్మట కూడ అతనికి అట్లు అందు ప్రవేశించుటకు వీలుకానిచో, అరెస్టు చేయబడవలసిన వ్యక్తికి చెందినదైనను ఎవరేని ఇతర వ్యక్తికి చేందినదైనను ఏదేని ఇంటి, లేక స్థలము యొక్క ఏదేని వెలుపలి, లేదా లోపలి ద్వారమునైనను, కిటికీనైనను పగులగొట్టి తెరచుటయు శాసనసమ్మతమై యుండును:

అయితే, ఏదేని అట్టి స్థలము ఒక గదియైయుండి, దానిలో ఆచారమును బట్టి గోషా పాటించు (అరెస్టు చేయబడవలసిన వ్యక్తి కానట్టి) ఎవరేని స్త్రీ ఉన్నచో, అట్టి వ్యక్తి, లేక పోలీసు అధికారి, అట్టి గదిలో ప్రవేశించుటకు పూర్వము, ఆమెకు ఆ గది నుండి తొలగిపోవు స్వేచ్ఛ ఉన్నదని ఆ స్త్రీకి తెలియజేసి, ఆమె అట్లు తొలగి పోవుటకు యుక్తమైన అన్ని సదుపాయములను కల్పించవలెను; అప్పుడు ఆ గదిని పగులగొట్టి తెరచి అందు ప్రవేశించవచ్చును.

(3) అరెస్టు చేయుటకు ప్రాధికారము పొందిన ఎవరేని పోలీసు అధికారి, లేక ఇతర వ్యక్తి తనను విడిపించుకొనుటకు గాని, అరెస్టు చేయుటకై వచ్చి శాసన సమ్మతముగా అందు ప్రవేశించిన మీదట నిరోధింపబడిన ఎవరేని ఇతర వ్యక్తిని విడిపించుటకుగాని ఏదేని ఇంటి, లేక స్థలము యొక్క ఏదేని వెలుపలి, లేదా లోపలి ద్వారమునైనను, కిటికీనైనను పగులగొట్టి తెరవ వచ్చును.

ఇతర అధికారిత క్షేత్రములలో అపరాధులను వెంటాడుట.

48. పోలీసు అధికారి, అరెస్టు చేయుటకు తాను ప్రాధికారము పొందియున్న వ్యక్తినెవరినైనను వారంటు లేకుండ అరెస్టు చేయు నిమిత్తము అట్టి వ్యక్తిని భారత దేశములో ఏ స్థలములోనైనను వెంటాడవచ్చును.

అవసరములేని అవరోధము కల్పించరాదు.

49. అరెస్టు చేయబడిన వ్యక్తిని, అతడు తప్పించుకొనకుండ చేయుటకు అవసరమగునంత కంటే ఎక్కువ అవరోధమునకు గురిచేయరాదు.

అరెస్టు చేయబడిన వ్యక్తికి ఆ అరెస్టుకుగల కారణములను మరియు జామీను వాక్కును గూర్చి తెలియజేయవలసి యుండుట.

50. (1) ఏ వ్యక్తినైనను వారంటు లేకుండ అరెస్టు చేయు ప్రతి పోలీసు అధికారి, లేక ఇతర వ్యక్తి, ఏ అపరాధమునకై అతడు అరెస్టు చేయబడినాడో ఆ అపరాధమును గూర్చిన పూర్తి వివరములను, లేక అట్టి అరెస్టుకు గల ఇతర కారణములను అతనికి వెంటనే తెలియజేయవలెను.

(2) జామీనుకు అయోగ్యమైన అపరాధము మోపబడిన వ్యక్తి కానట్టి ఇతర వ్యక్తినెవరినైనను పోలీసు అధికారి వారంటు లేకుండ అరెస్టు చేసినయెడల, ఆ అరెస్టు చేయబడిన వ్యక్తికి జామీనుపై విడుదల అగుటకు వాక్కు ఉన్నదనియు జామీనుదారులను అతని తరఫున ఏర్పాటు చేసికొనవచ్చుననియు, అతనికి ఆ పోలీసు అధికారి తెలియజేయవలెను.

అరెస్టు చేయబడిన వ్యక్తిని సోదాచేయుట.

51. (1) జామీను తీసికొనవచ్చునను నిబంధనలేని వారంటు క్రింద పోలీసు అధికారిచే ఒక వ్యక్తి అరెస్టు చేయబడినపుడెల్లను, లేక జామీను తీసికొనవచ్చునని వారంటులో నిబంధన ఉన్నప్పటికిని అరెస్టు చేయబడిన వ్యక్తి జామీను ఈయజాలనపుడెల్లను, మరియు

వారంటు లేకుండగాని, వారంటు క్రింద ప్రయివేటు వ్యక్తిచే గాని ఒక వ్యక్తి అరెస్టు చేయబడి, శాసన రీత్యా అతని నుండి జామీను తీసికొనుటకు వీలులేనప్పుడెల్లను లేక అతడు జామీను ఈయజాలనప్పుడెల్లను,

ఆ అరెస్టు చేసిన అధికారిగాని, ఆ అరెస్టు చేసినది ప్రయివేటు వ్యక్తి అయినప్పుడు, అతడు ఆ అరెస్టు చేసిన వ్యక్తిని అప్పగించిన పోలీసు అధికారిగాని, అట్టి వ్యక్తిని సోదా చేసి అతడు ధరించిన ఆవశ్యక దుస్తులను తప్ప, అతని వద్ద నున్న ఇతర వస్తువులన్నింటిని సురక్షితమైన అభిరక్షలో ఉంచవచ్చును, అరెస్టు చేయబడిన వ్యక్తి నుండి ఏదేని వస్తువును అభిగ్రహణ చేసినయెడల, ఆ పోలీసు అధికారి స్వాధీనపరచుకొనిన వస్తువులను తెలుపునట్టి ఒక రసీదును ఆ వ్యక్తికి ఈయవలెను.

(2) ఒక స్త్రీని సోదా చేయవలసివచ్చినప్పుడెల్లను సభ్యతకు ఏ మాత్రము భంగము కలుగకుండ అట్టి సోదాను మరొక స్త్రీ చేయవలెను.

హానికర ఆయుధములను అభిగ్రహణము చేయు అధికారము.

52. ఈ స్మృతి క్రింద ఏదేని అరెస్టు చేయునట్టి అధికారి, లేక ఇతర వ్యక్తి ఆ అరెస్టు చేయబడిన వ్యక్తి వద్దనున్న ఏవేని హానికర ఆయుధములను అతని నుండి తీసికొనవచ్చును, ఆ అరెస్టు చేయు అధికారి, లేక వ్యక్తి అట్లు తీసికొనిన ఆయుధములన్నిటిని, ఆ అరెస్టు చేసిన వ్యక్తిని ఏ న్యాయస్థాన సమక్షమున లేక ఏ అధికారి సమక్షమున ఈ స్మృతినిబట్టి హాజరుపరచవలెనో ఆ న్యాయస్థానమునకు, లేక ఆ అధికారికి అప్పగించవలెను.

పోలీసు అధికారి కోరినపుడు వైద్యవృత్తిదారు నిందితుణ్ణి పరీక్షించుట.

53. (1) ఒక వ్యక్తి యొక్క శారీరక పరీక్ష జరుపుటవలన అపరాధము చేయబడుటను గూర్చిన సాక్ష్యము లభించునని విశ్వసించుటకు యుక్తమైన ఆధారములున్నట్టి స్వభావము గలదియు, అట్టి ఆధారములు గల పరిస్థితుల క్రింద చేయబడిన దన్న అపరాధమును చేసినాడను ఆరోపణపై ఒక వ్యక్తి అరెస్టు చేయబడినప్పుడు, అట్టి సాక్ష్యమును లభింపజేయు సంగతులను తెలిసికొనుటకై సబ్ ఇన్స్పెక్టరు హోదా కంటే తక్కువకాని హోదాగల పోలీసు అధికారి కోరిన మీదట రిజిస్ట్రీకృత వైద్యవృత్తిదారు, మరియు అతనికి తోడ్పడుటలో సద్భావముతోను అతని ఆదేశము క్రిందను వ్యవహరించు ఎవరేని ఇతర వ్యక్తి అట్టి సాక్ష్యమును లభింపజేయు సంగతులను తెలిసికొనుటకై యుక్తరీతిగా ఆవశ్యకమగునంత మేరకు ఆ అరెస్టు చేయబడిన వ్యక్తి యొక్క శారీరక పరీక్ష చేయుటయు, అందు నిమిత్తమై యుక్తరీతిగా ఆవశ్యకమగునంత బలమును ఉపయోగించుటయు శాసనసమ్మతమై యుండును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద ఎవరేని స్త్రీని శారీరక పరీక్ష చేయవలసినపుడెల్లను, ఆ పరీక్షను రిజిస్ట్రీకృత మహిళా వైద్యవృత్తిదారు లేక ఆమె పర్యవేక్షణ క్రింద మాత్రమే చేయవలెను.

1956 లోని 102వ చట్టము.

విశదీకరణము.- ఈ పరిచ్ఛేదములోను, 54వ పరిచ్ఛేదములోను, "రిజిస్ట్రీకృత వైద్యవృత్తిదారు" అనగా భారతీయ వైద్య పరిషత్తు చట్టము, 1956 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్)లో నిర్వచింపబడినదగు ఏదేని గుర్తింపు పొందిన వైద్య విషయక అర్హతను కలిగియుండి, రాజ్య వైద్య రిజిష్టరులో పేరు నమోదు చేయబడియున్న వైద్యవృత్తిదారు అని అర్థము.

అరెస్టు చేయబడిన వ్యక్తి కోరికపై అతనిని వైద్యవృత్తిదారు పరీక్షించుట.

54. ఎవరేని వ్యక్తి ఒక ఆరోపణపై గాని అన్యథా గాని అరెస్టు చేయబడి మేజిస్ట్రేటు సమక్షమున హాజరుపరచబడినపుడు గాని, అభిరక్షలో నిరోధింపబడియున్న కాలావధిలో ఎప్పుడైనను గాని తన శరీరమును పరీక్షించుట వలన, తాను ఏదేని అపరాధము చేసినాడనుట నిజముకాదని రుజువగునని, లేక మరెవరేని ఇతర వ్యక్తి

తనకు శారీరక హాని కలిగించిన ఏదేని అపరాధము చేసినట్లు రుజువగునని అతడు చెప్పినపుడు, అట్లు పరీక్ష చేయించవలెనని అరెస్టు చేయబడిన వ్యక్తి కోరినచో, వేసరించుటకు, లేక జాప్యము చేయుటకు, లేక న్యాయ లక్ష్యములను వమ్ము చేయుటకు అట్లు కోరబడినదని ఆ మేజిస్ట్రేటు భావించిననే తప్ప, ఎవరైనా రిజిస్ట్రీకృత వైద్యవృత్తిదారు, అట్టి వ్యక్తియొక్క శరీరమును పరీక్షించవలెనని ఆ మేజిస్ట్రేటు ఆదేశించవలెను.

వారంటు లేకుండ అరెస్టు చేయుటకై పోలీసు అధికారి తనకు బదులుగా తన అధీనస్థుడిని పంపినపుడు ప్రక్రియ.

55. (1) వారంటు లేకుండనే శాసనసమ్మతముగా అరెస్టు చేయదగు ఎవరేని వ్యక్తిని, ఒక పోలీసు స్టేషను బాధ్యతగల ఏ అధికారియైనను అధ్యాయము 12 క్రింద ఏదేని దర్యాప్తు చేయుచున్నట్టి ఏ పోలీసు అధికారియైనను (తన సమక్షములో కాకుండ అన్యథా) వారంటు లేకుండ అరెస్టు చేయవలసినదిగా తనకు అధీనస్థుడైన ఎవరేని అధికారిని ఆదేశించినపుడు, అతడు, ఫలానా వ్యక్తిని ఫలానా అపరాధము, లేక ఇతర కారణము కొరకు అరెస్టు చేయవలసినదని వ్రాతమూలకమైన ఉత్తరువును అరెస్టు చేయవలసినదిగా ఆదేశింపబడిన అధికారికి అందజేయవలెను; అట్లు ఆదేశింపబడిన అధికారి, అరెస్టు చేయుటకు పూర్వము, అరెస్టు చేయబడవలసియున్న వ్యక్తికి ఆ ఉత్తరువు యొక్క సారాంశమును తెలియజేయవలెను; అట్టి వ్యక్తి కోరినచో అతనికి ఆ ఉత్తరువును చూపించవలెను.

(2) ఉప పరిచ్ఛేదము (1)లో నున్నదేదియు, ఒక వ్యక్తిని 41వ పరిచ్ఛేదము క్రింద అరెస్టు చేయుటకు పోలీసు అధికారికి గల అధికారమునకు భంగము కలిగించదు.

అరెస్టు చేయబడిన వ్యక్తిని మేజిస్ట్రేటు సమక్షమునకు గాని పోలీసు స్టేషను బాధ్యత గల అధికారి సమక్షమునకు గాని తీసికొనిపోవలసియుండుట.

56. వారంటు లేకుండ అరెస్టు చేయు పోలీసు అధికారి, అరెస్టు చేయబడిన వ్యక్తిని, అనావశ్యకమైన జాప్యము లేకుండను, జామీనును గూర్చి ఇందుగల నిబంధనలకు లోబడియు, ఆ కేసులో అధికారిత కలిగియున్న మేజిస్ట్రేటు సమక్షమునకు గాని ఒక పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి సమక్షమునకు గాని తీసుకొనిపోవలెను, లేక పంపించవలెను.

అరెస్టు చేయబడిన వ్యక్తిని ఇరువది నాలుగు గంటలకు మించి నిరోధము నందుంచరాదు.

57. ఏ పోలీసు అధికారియు, వారంటు లేకుండ అరెస్టు చేయబడిన వ్యక్తిని, ఆ కేసు యొక్క పరిస్థితులనన్నిటిని బట్టి యుక్తమయిన దానికంటె అధిక కాలావధిపాటు అభిరక్షలో నిరోధించరాదు; అట్టి కాలావధి, 167వ పరిచ్ఛేదము క్రింద మేజిస్ట్రేటు యొక్క ప్రత్యేక ఉత్తరువు లేనప్పుడు, అరెస్టు జరిగిన స్థలము నుండి మేజిస్ట్రేటు న్యాయస్థానమునకు ప్రయాణము చేయుటకు కావలసిన సమయము పోను, ఇరువది నాలుగు గంటలకు మించరాదు.

పోలీసు వారు పట్టుబడినవారిని గూర్చి రిపోర్టు చేయుట.

58. పోలీసు స్టేషనుల బాధ్యత గల అధికారులు, తమ తమ స్టేషనుల హద్దుల లోపల వారంటు లేకుండ అరెస్టు చేయబడిన వ్యక్తులందరి కేసులను – అట్టి వ్యక్తులను జామీనుపై విడుదల చేసినను, చేయకున్నను – జిల్లా మేజిస్ట్రేటుకు, లేక అతడు అట్లు ఆదేశించినచో, సబ్-డివిజనలు మేజిస్ట్రేటుకు రిపోర్టు చేయవలెను.

పట్టుకొనబడిన వ్యక్తిని విడిచి పెట్టుట.

59. పోలీసు అధికారి అరెస్టు చేసిన ఏ వ్యక్తినైనను, అతను స్వయముగా ఇచ్చిన బాండుపై గాని, జామీనుపై గాని, మేజిస్ట్రేటు యొక్క ప్రత్యేక ఉత్తరువును బట్టి గాని తప్ప, విడిచిపెట్టరాదు.

తప్పించుకొనినప్పుడు వెంటాడి తిరిగి పట్టుకొను అధికారము.

60. (1) శాసనసమ్మత అభిరక్షయందున్న ఎవరేని వ్యక్తి తప్పించుకొనినచో లేక తప్పింపబడినచో, అతడు ఏ వ్యక్తియొక్క అభిరక్ష నుండి తప్పించుకొనెనో లేక తప్పింపబడెనో ఆ వ్యక్తి వెంటనే అతనిని వెంటాడి భారత దేశములోని ఏ స్థలమునైనను అరెస్టు చేయవచ్చును.

(2) అట్టి ఏదేని అరెస్టును చేయు వ్యక్తి వారంటును పురస్కరించుకొని వ్యవహరించుచుండనప్పటికిని, అతడు అరెస్టుచేయు ప్రాధికారము గల పోలీసు అధికారి కానప్పటికిని, ఉపపరిచ్ఛేదము (1) క్రింది అరెస్టులకు 47వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు వర్తించును.

అధ్యాయము 6

తప్పనిసరిగా హాజరగునట్లు చేయుటకు ఆదేశికలు

ఎ. సమను.

సమను రూపము.

61. న్యాయస్థానము ఈ స్మృతి క్రింద జారీచేయు ప్రతి సమను, వ్రాత మూలకము గాను, రెండు ప్రతులలోను ఉండవలెను; అది, ఆ న్యాయస్థానమునకు అధ్యక్షత వహించు అధికారిచేగాని, ఆయా సమయములందు నియమము ద్వారా ఏ ఇతర అధికారి సంతకము చేయవచ్చునని ఉన్నత న్యాయస్థానము ఆదేశించునో అట్టి ఇతర అధికారిచేగాని సంతకము చేయబడవలెను; దానిపై న్యాయస్థానపు ముద్ర ఉండవలెను.

సమనును తామీలు చేయు పద్ధతి.

62. (1) ప్రతి సమనును, పోలీసు అధికారిగాని, ఈ విషయమై రాజ్య ప్రభుత్వము చేయు నియమములకు లోబడి, సమనును జారీచేయు న్యాయస్థానము యొక్క అధికారిగాని, ఇతర పబ్లికు సేవకుడుగాని తామీలు చేయవలెను.

(2) సమను యొక్క రెండు ప్రతులలో ఒక దానిని ఆచరణీయమైనచో, సమను చేయబడిన వ్యక్తికే అందజేయుట ద్వారాగాని, ఈయజూపుట ద్వారాగాని సమనును తామీలు చేయవలెను.

(3) సమను అట్లు తామీలు చేయబడిన ప్రతి వ్యక్తియు, తామీలు చేయు అధికారి కోరికపై సమనుయొక్క రెండవ ప్రతి వెనుకవైపు, అది తనకు అందినట్లు వ్రాసి సంతకము చేయవలెను.

నిగమముగా ఏర్పడిన నికాయముల పైనను, సొసైటీల పైనను సమనుల తామీలు.

63. ఒక కార్పొరేషనుపై సమను తామీలు చేయుటకు కార్పొరేషను యొక్క కార్యదర్శిపై గాని, స్థానిక మేనేజరుపై గాని, ఇతర ప్రధానాధికారిపై గాని సమను తామీలు చేయవచ్చును, లేక ఆ కార్పొరేషనుకు భారత దేశములో ముఖ్య అధికారిగా ఉన్నవారి చిరునామాకు రిజిస్టరు తపాలాలో జాబు ద్వారా పంపవచ్చును, అట్టి సందర్భములో ఆ జాబు తపాలాలో మామూలుగా ఎప్పుడు చేరియుండెడిదో అప్పుడు అది, తామీలు అయినట్లు భావించవలెను.

విశదీకరణము.- ఈ పరిచ్ఛేదములో "కార్పొరేషను" అనగా నిగమముగా ఏర్పడిన కంపెనీ లేక నిగమముగా ఏర్పడిన ఇతర నికాయము అని అర్థము; ఇందు సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 (1860 లోని 21వ చట్టము) క్రింద రిజిస్టరు చేయబడిన సంఘము చేరియుండును.

సమను చేయబడిన వ్యక్తుల జాడ తెలియనపుడు తామీలు.

64. తగినంత శ్రద్ధ వహించినప్పటికిని సమను చేయబడిన వ్యక్తి జాడ తెలియని యెడల సమనుయొక్క రెండు ప్రతులలో నొకదానిని అతనికి యిచ్చుటకుగాను అతని కుటుంబములో అతనితో కలిసి నివసించుచున్నట్టి ఎవరేని ఒక మగ వయోజన సభ్యునికి అప్పగింపట ద్వారా సమను తామీలు చేయవచ్చును, మరియు అట్లు సమను అప్పగింపబడిన వ్యక్తి, తామీలు చేయు అధికారి కోరికపై ఆ సమను రెండవ ప్రతి యొక్క వెనుక వైపు అది తనకు అందినట్లు వ్రాసి సంతకము చేయవలెను.

విశదీకరణము.- సేవకుడు ఈ పరిచ్ఛేదపు భావములో కుటుంబ సభ్యుడు కాడు.

పై నిబంధనల ప్రకారము సమనును తామీలు చేయ జాలనప్పుడు ప్రక్రియ.

65. తగినంత శ్రద్ధ వహించినప్పటికిని, 62, 63 లేక 64వ పరిచ్ఛేదము లోని నిబంధనల ప్రకారము సమనును తామీలు చేయజాలనిచో, తామీలు చేయు అధికారి, ఆ సమను యొక్క రెండు ప్రతులలో ఒక దానిని, సమను చేయబడిన వ్యక్తి సాధారణముగా నివసించుచుండు, ఇల్లు లేక నివాస స్థానములో స్పష్టముగా కన్పించుచోట అతికించవలెను. అటుపై, న్యాయస్థానము, తాను సబబని తలచు పరిశీలనలు జరిపిన తరువాత, ఆ సమను తగురీతిగా తామీలు అయినదని ప్రఖ్యానించవచ్చును, లేక తాను ఉచితమని తలచురీతిగా సమనును మరల తామీలు చేయవలసినదని ఉత్తరువునీయవచ్చును.

ప్రభుత్వ సేవకునికి తామీలు చేయుట.

66. (1) ప్రభుత్వ సేవలో పనిచేయుచున్న వ్యక్తి సమను చేయబడినయెడల ఆ సమనును జారీచేయు న్యాయస్థానము ఆ వ్యక్తి పనిచేయుచున్న కార్యాలయ ప్రధానాధికారికి మామూలుగా దానిని రెండు ప్రతులలో పంపవలెను, అటుపై అట్టి ప్రధానాధికారి 62వ పరిచ్ఛేదములోని నిబంధనల ప్రకారము ఆ సమనును తామీలు చేయించవలెను; ఆ పరిచ్ఛేదమునుబట్టి అవసరమగు పీటీ వ్రాతతో తన సంతకము చేసి దానిని ఆ న్యాయస్థానమునకు తిరిగి పంపవలెను.

(2) తగు రీతిగా తామీలు చేయబడినదనుటకు అట్టి సంతకము సాక్ష్యమై యుండును.

స్థానిక హద్దుల వెలుపల సమనును తామీలు చేయుట.

67. ఏదేని న్యాయస్థానము తాను జారీ చేసిన ఏదేని సమను తన స్థానిక అధికారితా పరిధి వెలుపల ఏదేని స్థలమునందు తామీలు కావలెనని వాంఛించునపుడు, ఆ న్యాయస్థానము సమను చేయబడిన వ్యక్తి ఎవరి స్థానిక అధికారితా పరిధిలో నివసించుచున్నాడో లేక, ఉన్నాడో ఆ మేజిస్ట్రేటుకు అట్టి సమనును, అచట తామీలు చేయుటకై మామూలుగా రెండు ప్రతులలో పంపవలెను.

అట్టి సందర్భములలోను, తామీలుచేయు అధికారి హాజరులో లేనప్పుడును తామీలు జరిగినట్లు రుజువు.

68. (1) ఏదేని న్యాయస్థానము జారీచేసిన సమను, ఆ న్యాయస్థానము యొక్క స్థానిక అధికారితా పరిధి వెలుపల తామీలు కాబడినపుడును, సమనును తామీలు చేసిన అధికారి ఆ కేసు ఆకర్ణన జరుగునపుడు హాజరులో లేని ఏ సందర్భములోనైనను, ఒక మేజిస్ట్రేటు సమక్షమున చేయబడినట్లు తాత్పర్యమిచ్చుచు ఆ సమను తామీలు అయినదని తెలుపు అఫిడవిట్టును, సమను ఎవరికి అందజేయబడినదో, లేక ఈయజూప బడినదో, లేక ఎవరికి అప్పగింపబడినదో ఆ వ్యక్తిచే (62 లేక 64వ పరిచ్ఛేదము లోని నిబంధనల ప్రకారము) పీటీ వ్రాయబడినట్లు తాత్పర్యమిచ్చు ఆ సమను యొక్క రెండవ ప్రతిని సాక్ష్యముగ స్వీకరించవలెను, తద్విరుద్ధముగ రుజువుపరచబడిననే తప్ప మరియు అంతవరకు, అందలి కథనములు యథార్థమైనవని భావించవలెను.

(2) ఈ పరిచ్ఛేదములో పేర్కొనిన అఫిడవిట్టును సమను యొక్క రెండవ ప్రతికి జతపరచి న్యాయస్థానమునకు తిరిగి పంపవచ్చును.

సమనును సాక్షికి తపాలా ద్వారా తామీలు చేయుట.

69. (1) ఈ అధ్యాయములోని పై పరిచ్ఛేదములలో నేమియున్నప్పటికిని, ఎవరేని సాక్షికి సమను జారీ చేయు న్యాయస్థానము, అట్టి సమను జారీచేయుటయే గాక అదే సమయమున ఆ సమను ప్రతినొక దానిని ఆ సాక్షి సాధారణముగ నివసించుచుండు, లేక ఏ పనినైనను చేయుచుండు లేక లాభము పొందుటకై పనిచేయుచుండు చిరునామాకు రిజిష్టరు తపాలా ద్వారా అతనికి తామీలు చేయవలెనని ఆదేశించవచ్చును.

(2) సాక్షి తనకు ముట్టినదని సంతకము చేసియిచ్చినట్లు తాత్పర్యమిచ్చు తిరుగు రసీదుగాని, సాక్షి ఆ సమనును తీసికొన నిరాకరించినాడని తపాలా ఉద్యోగి వ్రాసి యిచ్చినట్లు తాత్పర్యమిచ్చు పీటీ వ్రాతగాని అందినప్పుడు, ఆ సమనును జారీ చేసిన న్యాయస్థానము, ఆ సమను తగురీతిగా తామీలు అయినదని ప్రఖ్యానించవచ్చును.

బీ. అరెస్టు వారంటు.

అరెస్టు వారంటు యొక్క ప్రరూపము మరియు కాలావధి.

70. (1) ఈ స్మృతి క్రింద ఏదేని న్యాయస్థానము జారీచేయు ప్రతి అరెస్టువారంటు వ్రాతమూలకముగ ఉండవలెను. దానిపై న్యాయస్థానమునకు అధ్యక్షత వహించు అధికారి సంతకము చేయవలెను; మరియు ఆ న్యాయస్థానపు ముద్రఉండవలెను.

(2) అట్టి ప్రతి వారంటు, దానిని జారీచేసిన న్యాయస్థానముచే రద్దు చేయ బడునంతవరకు, లేక అమలుజరుపబడునంత వరకు

అమలులో ఉండును.

హామీ తీసి కొనవలెనని ఆదేశించు అధికారము.

71. (1) ఎవరేని వ్యక్తిని అరెస్టుచేయుట కొరకు వారంటు జారీచేయు ఏదేని న్యాయస్థానము అట్టి వ్యక్తి ఒక నిర్దిష్ట సమయమునను అటు పిమ్మట ఆ న్యాయ స్థానము అన్యథా ఆదేశించు వరకును ఆ న్యాయస్థాన సమక్షమున హాజరగుదునని చాలినంతమంది జామీనుదార్లతో ఒక బాండును నిష్పాదించినచో, ఆ వారంటును అమలు పరచవలసిన అధికారి అట్టి హామీ తీసికొని ఆ వ్యక్తిని అభిరక్షనుండి విడుదల చేయ వలెనని ఆ న్యాయస్థానము ఆ వారంటుపై పీటీ వ్రాసి తన వివేచనానుసారము ఆదేశించ వచ్చును.

(2) అట్టి పీటీ వ్రాత యందు-

(ఏ) జామీనుదార్ల సంఖ్యను,

(బీ) జామీనుదార్లను, ఎవరి అరెస్టుకై వారంటు జారీ చేయబడినదో ఆ వ్యక్తియును, క్రమశ: ఎంతెంత మొత్తమునకు బద్ధులై ఉండవలెనో, ఆ మొత్తమును,

(సీ) న్యాయస్థాన సమక్షమున అతడు హాజరుకావలసియుండు సమయమును,

తెలుపవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద హామీ తీసుకొనబడినప్పుడెల్లను, వారంటు అమలు జరుపవలసినట్టి అధికారి, ఆ బాండును న్యాయస్థానమునకు పంపవలెను.

వారంటు అమలుపరచుటకై ఎవరికి పంపవలెను.

72. (1) అరెస్టు వారంటు, సాధారణముగా ఒక పోలీసు అధికారికి, లేక ఒకరి కంటె ఎక్కువ మంది పోలీసు అధికారులకు అమలుపరచుటకై పంపవలెను, కాని అట్టి వారంటును వెంటనే అమలుపరచుట ఆవశ్యకమైయుండి పోలీసు అధికారి ఎవరును వెంటనే అందుబాటులో లేనిచో అరెస్టు వారంటును జారీచేయు న్యాయస్థానము ఆ వారంటును అమలుపరచుటకై మరెవరేని ఇతర వ్యక్తికి లేక వ్యక్తులకు పంపవచ్చును; అట్టి వ్యక్తి, లేక వ్యక్తులు దానిని అమలుపరచవలెను.

(2) ఏదేని వారంటును ఒకరి కంటె ఎక్కువ మంది అధికారులకు, లేక వ్యక్తు లకు పంపినప్పుడు, దానిని వారందరుగాని, వారిలో ఏ ఒకరు గాని, ఒకరి కంటె ఎక్కువ మందిగాని అమలుపరచవచ్చును.

వారంటును ఏ వ్యక్తికైనను అమలుపరచుటకై పంపవచ్చును.

73. (1) ఎవరేని తప్పించుకొని పోయిన ఖైదీ యొక్క, అధిపత్యానమునకు గురియైన అపరాధి యొక్క, లేక జామీనుకు అయోగ్యమైన అపరాధము మోపబడిన వ్యక్తియై అరెస్టు కాకుండా తప్పించుకొని తారాడుచున్న వ్యక్తి యొక్క అరెస్టు కొరకు ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు గాని, మొదటి తరగతి మేజిస్ట్రేటు గాని తన స్థానిక అధికారితా పరిధిలోని ఏ వ్యక్తికైనను అమలుపరచుటకై వారంటును పంప వచ్చును.

(2) అట్టి వ్యక్తి, ఆ వారంటు తనకు ముట్టినదని వ్రాసి ఈయవలెను. మరియు తన అధీనము నందలి ఏదేని భూమి యందు గాని ఇతర ఆస్తి యందు గాని ఎవరి అరెస్టు కొరకు ఆ వారంటు జారీచేయబడినదో ఆ వ్యక్తి ఉన్నచో లేక ప్రవేశించినచో ఆ వారంటును అమలుపరచవలెను.

(3) ఎవరి అరెస్టుకై వారంటు జారీ చేయబడినదో ఆ వ్యక్తి అరెస్టు చేయబడి నప్పుడు, అతనిని ఆ వారంటుతో సహా, అత్యంత సమీపమున గల పోలీసు అధికారికి అప్పగించవలెను. ఆ పోలీసు అధికారి 71వ పరిచ్ఛేదము క్రింద హామీ తీసికొనబడిననే తప్ప, అతనిని ఆ కేసులో అధికారిత గల మేజిస్ట్రేటు సమక్షమునకు పంపించవలెను.

అమలుపరచుటకై పోలీసు అధికారికి పంపిన వారంటు.

74. అమలుపరచుటకై ఎవరేని పోలీసు అధికారికి పంపిన వారంటును అతడు పీటీ వ్రాసి పంపినచో ఎవరి పేర పీటీ వ్రాయబడినదో లేక తిరిగి పీటీ వ్రాయబడినదో ఆ ఇతర పోలీసు అధికారి కూడ అమలుపరచవచ్చును.

వారంటు సారాంశమును, తెలియజేయుట.

75. ఏదేని అరెస్టు వారంటును అమలు జరుపుచున్న పోలీసు అధికారి గాని, ఇతర వ్యక్తి గాని ఆ వారంటు సారాంశమును అరెస్టు చేయబడవలసిన వ్యక్తికి తెలియజేయవలెను. ఆ వారంటును చూపించవలసినదిగా కోరినచో, అతనికి దానిని చూపించవలెను.

అరెస్టు చేయబడిన వ్యక్తిని జాప్యములేకుండ న్యాయస్థాన సమక్షమునకు తీసికొనిపోవలసియుండుట.

76. ఏదేని అరెస్టు వారంటును అమలు జరుపుచున్న పోలీసు అధికారిగాని ఇతర వ్యక్తిగాని,అరెస్టు చేయబడిన వ్యక్తిని శాసనరీత్యా ఏ న్యాయస్థాన సమక్షమున హాజరుపరచవలెనో ఆ న్యాయస్థాన సమక్షమునకు (హామీని గూర్చి, 71వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలకు లోబడి) అనావశ్యకమైన జాప్యము లేకుండ తీసికొనిపోవలెను:

అయితే, అట్టి జాప్యము, అరెస్టు చేసిన స్థలము నుండి మేజిస్ట్రేటు న్యాయ స్థానమునకు ప్రయాణము చేయుటకు కావలసిన సమయము పోను, ఏ సందర్భము లోను ఇరువది నాలుగు గంటలకు మించరాదు.

వారంటు ఎచట అమలుపరచ వచ్చును.

77. అరెస్టు వారంటును భారత దేశములోని ఏ స్థలమునందైనను అమలు పరచవచ్చును.

అధికారితా పరిధి వెలుపల అమలు పరచుటకై పంపబడిన వారంటు.

78. (1) ఏదేని వారంటును, దానిని జారీ చేయు న్యాయస్థాన స్థానిక అధికారితా పరిధి వెలుపల అమలుపరచవలసి యున్నప్పుడు, అట్టి న్యాయస్థానము ఆ వారంటును తన అధికారితా పరిధిలోని పోలీసు అధికారికి పంపుటకు బదులు, ఎవరి అధికారితా పరిధి యొక్క స్థానిక హద్దులలో దానిని అమలుపరచవలసి యున్నదో, ఆ కార్యపాలక మేజిస్ట్రేటుకు, లేక జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు, లేక పోలీసు కమీషనరుకు, తపాలా ద్వారా గాని అన్యథా గాని పంపవచ్చును; ఆ కార్యపాలక మేజిస్ట్రేటు, లేక జిల్లా సూపరింటెండెంటు లేక కమీషనరు ఆ వారంటు మీద తన పేరును పీటీ వ్రాసి ఆచరణ సాధ్యమైనచో దానిని, ఇందు ఇంతకు పూర్వము గల నిబంధనలలోని రీతిలో అమలు జరిపించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని వారంటును జారీ చేయు న్యాయ స్థానము, అరెస్టు చేయబడవలసిన వ్యక్తికి వ్యతిరేకముగా ఉన్న సమాచార సారాంశ మును, ఆ వ్యక్తికి జామీను మంజూరు చేయవచ్చునా చేయరాదా అని నిర్ణయించుటకు, 81వ పరిచ్ఛేదము క్రింద వ్యవహరించు న్యాయస్థానమునకు వీలు కలిగించుటకు సరిపోవు నట్టి దస్తావేజు లేవేనియున్నచో అట్టి దస్తావేజులను, ఆ వారంటుతో పాటు పంపవలెను.

అధికారితా పరిధికి వెలుపల అమలుపరచుటకై పోలీసు అధికారికి పంపబడిన వారంటు.

79. (1) అమలుపరచుటకై పోలీసు అధికారికి పంపిన వారంటు, దానిని జారీ చేయు న్యాయస్థాన స్థానిక అధికారితా పరిధికి వెలుపల అమలుపరచ వలసినదైనప్పుడు, ఆ పోలీసు అధికారి ఎవరి అధికారితా పరిధి యొక్క స్థానిక హద్దులలో ఆ వారంటును అమలుపరచవలసి యున్నదో ఆ కార్యపాలక మేజిస్ట్రేటు వద్దకు గాని, పోలీసు సేషను బాధ్యత గల అధికారి హోదా కంటే తక్కువ కాని హోదా గల పోలీసు అధికారి వద్దకు గాని దానిపై పీటీ వ్రాయుటకై అతడు ఆ వారంటును మామూలుగా తీసికొనిపోవలెను.

(2) అట్టి మేజిస్ట్రేటు, లేక పోలీసు అధికారి తన పేరును దానిపై పీటీ వ్రాయవలెను, అట్టి పీటీ వ్రాత ఆ వారంటు అమలుపరచుటకై ఎవరికి పంపబడినదో ఆ పోలీసు అధికారికి దానిని అమలుపరచుటకు చాలినంత ప్రాధికారమొసగునదై యుండును; అట్టి అధికారికి ఆ వారంటును అమలుపరచుటలో తనకు సహాయపడ వలసినదిగా కోరినచో, స్థానిక పోలీసు అతనికి సహాయపడవలెను.

(3) ఆ వారంటును ఎవరి స్థానిక అధికారితా పరిధిలో అమలుపరచవలసి యున్నదో ఆ మేజిస్ట్రేటు, లేక పోలీసు అధికారి యొక్క పీటీవ్రాతను పొందుటలో జరుగు జాప్యమువలన అట్లు అమలుపరచుటకు అవరోధము కలిగించుననని విశ్వసించు టకు కారణమున్నపుడెల్లను, ఆ వారంటు అమలుపరచుటకై ఎవరికి పంపబడినదో ఆ పోలీసు అధికారి, దానిని జారీచేసిన న్యాయస్థానము యొక్క స్థానిక అధికారితా పరిధికి వెలుపలి ఏ స్థలమునందైనను అట్టి పీటీవ్రాత లేకుండానే దానిని అమలుపరచవచ్చును.

వారంటు ఎవరి అరెస్టుకై జారీ చేయబడినదో ఆ వ్యక్తిని అరెస్టు చేసిన మీదట ప్రక్రియ.

80. ఏదేని అరెస్టు వారంటు ఏ జిల్లాలో జారీచేయబడినదో ఆ జిల్లాకు వెలుపల అమలుపరచబడినప్పుడు, ఆ వారంటును జారీ చేసిన న్యాయస్థానము, అరెస్టు జరిగిన స్థలము నుండి ముప్పది కిలోమీటర్ల లోపలనైనను, ఎవరి అధికారితా పరిధి యొక్క స్థానిక హద్దులలో అరెస్టు జరిగినదో ఆ కార్యపాలక మేజిస్ట్రేటు కంటే లేక జిల్లా పోలీసు సూపరింటెండెంటు కంటే, లేక పోలీసు కమీషనరు కంటే దగ్గరలోనైనను ఉన్ననే తప్ప, లేక 71వ పరిచ్ఛేదము క్రింద హామీ తీసికొనబడిననే తప్ప, అరెస్టు చేయబడిన వ్యక్తిని అట్టి మేజిస్ట్రేటు యొక్క లేక జిల్లా సూపరింటెండెంటు యొక్క లేక కమీషనరు యొక్క సమక్షమునకు తీసికొనిపోవలెను.

అరెస్టు చేయబడినట్టి వ్యక్తి ఎవరి సమక్షమునకు తేబడినాడో ఆ మేజిస్ట్రేటు అనుసరించవలసిన ప్రక్రియ.

81. (1) అరెస్టు చేయబడిన వ్యక్తి, వారంటును జారీచేసిన న్యాయస్థానము అరెస్టు చేయవలసినదని ఉద్దేశించినట్టి వ్యక్తిగా కన్పించినచో, కార్యపాలక మేజిస్ట్రేటు, లేక జిల్లా పోలీసు సూపరింటెండెంటు, లేక పోలీసు కమీషనరు, ఆ వ్యక్తిని అభిరక్షలో అట్టి న్యాయస్థానమునకు పంపవలెనని ఆదేశించవలెను:

అయితే, అట్టి అపరాధము జామీనుయోగ్యమైనదై యుండి, అట్టి వ్యక్తి అట్టి మేజిస్ట్రేటుకు, జిల్లా సూపరింటెండెంటుకు, లేక కమీషనరుకు తృప్తికరముగా జామీను ఇచ్చుటకు సంసిద్ధుడై ఇష్టపడుచున్నచో, లేక 71వ పరిచ్ఛేదము క్రింద ఆ వారంటుపై వ్రాయబడిన ఆదేశము ప్రకారము హామీ అట్టి వ్యక్తి ఇచ్చుటకు సంసిద్ధుడై ఇష్టపడుచున్నచో ఆ మేజిస్ట్రేటు, జిల్లా సూపరింటెండెంటు, లేక కమీషనరు, అట్టి జామీను, లేక సందర్భానుసారముగ హామీ తీసికొని బాండును వారంటు జారీచేసిన న్యాయస్థానమునకు పంపవలెను:

అంతేకాక, ఆ అపరాధము జామీనుకు అయోగ్యమైనదైనచో, 78వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దేశింపబడిన సమాచారమును, దస్త్రా వేజులను పర్యాలోచించిన మీదట (437వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలకు లోబడి) ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు, లేక ఏ జిల్లాలో అరెస్టు జరిగినదో ఆ జిల్లాయొక్క సెషన్సు న్యాయాధీశుడు అట్టి వ్యక్తిని జామీనుపై విడుదల చేయుట శాసనసమ్మతమై యుండును.

(2) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, 71వ పరిచ్ఛేదము క్రింద హామీని తీసికొనుట నుండి, ఏ పోలీసు అధికారినైనను నివారించునదిగా భావింపబడరాదు.

సి. అధిప్రఖ్యానము మరియు ఉప్తు.

పరాయిన వ్యక్తి కొరకు అధి ప్రఖ్యానము చేయుట.

82. (1) ఏదేని న్యాయస్థానము ఎవరి అరెస్టుకై వారంటు జారీ చేసినదో అట్టి వ్యక్తి అట్టి వారంటు అమలుపరచ వీలులేనట్లు పరారీ అయినాడని, లేక దాగి యున్నాడని విశ్వసించుటకు (సాక్ష్యము తీసికొనిన పిమ్మటనైనను తీసికొనకుండనైనను) ఆ న్యాయస్థానమునకు కారణమున్నచో, అట్టి న్యాయస్థానము ఒక వ్రాతమూలకమైన అధిప్రఖ్యానమును, అట్టి అధిప్రఖ్యానపు తేదీ నుండి ముప్పది దినములకు తక్కువకాని కాలములో ఒక నిర్దిష్ట స్థలమునందు, నిర్దిష్ట సమయమున హాజరు కావలెనని ఆ వ్యక్తిని కోరుచు, ప్రకటించవలెను.

(2) ఆ అధిప్రఖ్యానమును ఈ క్రింది విధముగా ప్రకటించవలెను:-

(i) (ఏ) ఆ అధిప్రఖ్యానమును అట్టి వ్యక్తి సాధారణముగా నివసించు చుండు పట్టణము, లేక గ్రామములో స్పష్టముగా కనిపించు ఏదేని స్థలములో బహిరంగముగా చదువవలెను;

(బీ) అట్టి వ్యక్తి సాధారణముగా నివసించుచుండు ఇల్లు లేక నివాస స్థానములో స్పష్టముగా కనుపించు ఏదేని భాగములో గాని అట్టి పట్టణము, లేక గ్రామములో స్పష్టముగా కనుపించు ఏదేని స్థలములో గాని దానిని అతికించవలెను;

(సీ) న్యాయస్థానపు భవనములో స్పష్టముగా కనుపించు ఏదేని భాగములో దాని ప్రతినొక దానిని అతికించవలెను;

(ii) న్యాయస్థానము, సబబని తలచినచో, అట్టి వ్యక్తి సాధారణముగ నివసించుచుండు ప్రాంతములో ప్రచారముగల ఏదేని ఒక దినపత్రికలో ఆ అధిప్రఖ్యానమును ప్రకటించవలెనని కూడ ఆదేశించవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (i) లో నిర్దిష్టపరచబడిన రీతిగ ఫలానా దినమున తగు రీతిగా అధిప్రఖ్యానము ప్రకటించబడినదని, ఆ అధిప్రఖ్యానమును జారీచేయు న్యాయస్థానము వ్రాతమూలకముగా చేయు కథనము, ఈ పరిచ్ఛేదపు నియమములు పాటింపబడినవనుటకును, అధిప్రఖ్యానము అట్టి దినమున ప్రకటింపబడినదనుటకును నిశ్చాయకమైన సాక్ష్యమై యుండును.

పరాన్న వ్యక్తి యొక్క ఆస్తిని జప్తుచేయుట.

83. (1) 82వ పరిచ్ఛేదము క్రింద అధిప్రఖ్యానమును జారీచేయు న్యాయ స్థానము ఆ అధిప్రఖ్యానము జారీచేయబడిన పిమ్మట ఎప్పుడైనను, కారణములను వ్రాసి యుంచి, అధిప్రఖ్యానమునకు గురియైన వ్యక్తికి చెందిన స్థిరాస్తిని గాని, చరాస్తిని గాని, ఆ రెండింటినిగాని జప్తు చేయుటకై ఉత్తరువు నీయవచ్చును.

అయితే, ఎవరి విషయమున అధిప్రఖ్యానము జారీచేయవలసియున్నదో ఆ వ్యక్తి:

(ఏ) తన యావదాస్తిని, లేక అందలి ఏదేని భాగమును వ్యయనము చేయనున్నాడని, లేక

(బీ) తన యావదాస్తిని, లేక అందలి ఏదేని భాగమును న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధినుండి తొలగింపనున్నాడని,

అఫిడవిట్ వలనగాని అన్యథాగాని, అధిప్రఖ్యానము జారీచేయు సమయమున న్యాయ స్థానము అభిప్రాయపడినచో, ఆ న్యాయస్థానము, ఆ అధిప్రఖ్యానమును జారీచేయు చున్నప్పుడే జప్తు కూడ జరుగవలెనని ఉత్తరువు నీయవచ్చును.

(2) ఏ జిల్లాలో అట్టి ఉత్తరువు ఈయబడినదో ఆ జిల్లాలోపల ఆ వ్యక్తికి చెందియున్న ఏ ఆస్తినైనను జప్తుచేయుటకు అట్టి ఉత్తరువు ప్రాధికారము నొసగ వలెను; అట్టి జిల్లాలు వెలుపల ఆ వ్యక్తికి చెందియున్న ఏదేని ఆస్తి, అది ఏ జిల్లా లోపల ఉన్నదో ఆ జిల్లా మేజిస్ట్రేటు పేటీ వ్రాసినపుడు, జప్తు చేయుటకు అట్టి ఉత్తరువు ప్రాధికారము నొసగవలెను.

(3) జప్తు చేయుటకు ఉత్తరువు ఈయబడిన ఆస్తి ఒక ఋణము, లేక ఇతర చరాస్తియైనచో,

(ఏ) అభిగ్రహణము ద్వారా; లేక

(బీ) రసీవరును నియమింపుట ద్వారా; లేక

(సీ) అధిప్రఖ్యానమునకు గురియైన వ్యక్తికిగాని అతని తరపున మరెవరికి గాని అట్టి ఆస్తిని ఇచ్చివేయుటను నిషేధించుచు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా; లేక

(డీ) న్యాయస్థానము సబబని తలచునట్లు, అట్టి అన్ని పద్ధతుల ద్వారా, లేక వాటిలో ఏవేని రెండు పద్ధతుల ద్వారా

ఈ పరిచ్ఛేదము క్రింద జప్తును చేయవలెను.

(4) జప్తు చేయుటకు ఉత్తరువు ఈయబడిన ఆస్తి స్థిరాస్తియ్యెయుండి, రాజ్యప్రభుత్వమునకు శిస్తు చెల్లించెడి భూమి అగు సందర్భములో, ఆ భూమి ఏ జిల్లాలో ఉన్నదో ఆ జిల్లా కలెక్టరు ద్వారా ఈ పరిచ్ఛేదము క్రింద జప్తు చేయవలెను, తదితర సందర్భములలో–

(ఏ) స్వాధీనపరచుకొనుట ద్వారా; లేక

(బీ) రిసీవరును నియమించుట ద్వారా; లేక

(సీ) అధిప్రఖ్యానమునకు గురియ్యెన వ్యక్తికిగాని అతని తరపున మరెవరేని వ్యక్తికిగాని, ఆస్తియొక్క భాటకము (రెంటు) చెల్లించుటను, లేక ఆ ఆస్తిని ఇచ్చి వేయుటను నిషేధించుము వ్రాతమూలకమ్మెన ఉత్తరువు ద్వారా; లేక

(డీ) న్యాయస్థానము సబబని తలచునట్లు, అట్టి అన్ని పద్ధతులద్వారా, లేక వాటిలో ఏవేని రెండు పద్ధతుల ద్వారా జప్తు చేయవలెను.

(5) జప్తు చేయుటకు ఉత్తరువు ఈయబడిన ఆస్తి జీవధనము రూపమున ఉన్నచో, లేక చెడిపోవు స్వభావము ద్నెనచో న్యాయస్థానము ఉపయుక్తమని తలచినచో, దానిని వెంటనే విక్రయించుటకు ఉత్తరువు ఈయవచ్చును. అట్టి సందర్భములో ఆ విక్రయపు రాబడి న్యాయస్థానపు ఉత్తరువుకులోన్నె యుండును.

(6) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద నియమింపబడు రిసీవరుకు ఏ అధికారములు, కర్తవ్యములు, మరియు దాయిత్వములు ఉండునో, అవే ఈ పరిచ్ఛేదము క్రింద నియమింపబడు రిసీవరుకు ఉండును.

జప్తు విషయములో క్లయిములు మరియు ఆక్షేపణలు.

84. (1) 83వ పరిచ్ఛేదము క్రింద జప్తుజరిగిన ఆరు మాసముల లోపల, జప్తు చేసిన ఏదేని ఆస్తిక్నె ఏదేని క్లయిము గాని, జప్తు విషయమున ఏదేని ఆక్షేపణ గాని, అధిప్రఖ్యానమునకు గురియ్యెన వ్యక్తి కానట్టి ఎవరేని వ్యక్తి తనకు అట్టి ఆస్తిలో ఏదేని హితము ఉన్నదను, మరియు అట్టి హితము 83వ పరిచ్ఛేదము క్రింద జప్తుకులోను కాదగదను ఆధారముమ్నె చేసినపుడు, అట్టి క్లయిము, లేక ఆక్షేపణ పరిశీలించబడి పూర్తిగాగాని కొంతవరకుగాని అనుమతించబడవచ్చును, లేక త్రోసిపుచ్చ బడవచ్చును:

అయితే, ఈ ఉప–పరిచ్ఛేదము అనుమతించు గడువు లోపల చేయబడు ఏదేని క్లయిమును, లేక ఆక్షేపణను, ఆ క్లయిముదారు, లేక ఆక్షేపణదారు మరణించిన సందర్భములో, అతని శాసనిక ప్రతినిధి కొనసాగించవచ్చును.

(2) ఉప–పరిచ్ఛేదము (1) క్రింది క్లయిమును లేక ఆక్షేపణలను జప్తుక్నె ఉత్తరువు జారీ చేసిన న్యాయస్థానములో చేయవచ్చును, లేక ఆ క్లయిముగాని, ఆక్షేపణగాని 83వ పరిచ్ఛేదపు ఉప–పరిచ్ఛేదము (2) క్రింద పీటీ వ్రాసిన ఉత్తరువు ననుసరించి జప్తు అయిన ఆస్తికి సంబంధించినద్నెనచో, ఆ జప్తు ఏ జిల్లాలో చేయ బడినదో ఆ జిల్లా యొక్క ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానములో చేయ వచ్చును.

(3) అట్టి ప్రతి క్లయిమును, లేక ఆక్షేపణను, ఏ న్యాయస్థానములో ఆ క్లయిము, లేక ఆక్షేపణ చేయబడినదో ఆ న్యాయస్థానము పరిశీలించవలెను:

అయితే, అది ఒక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానములో చేయ బడినచో అతడు పరిష్కారమునక్నె దానిని తనకు అధీనస్థుడ్నెన ఎవరేని మేజిస్ట్రేటుకు అప్పగించవచ్చును.

(4) ఉప-పరిచ్ఛేదము (1) క్రింది ఉత్తరువు ద్వారా, పూర్తిగా గాని కొంత వరకుగాని, ఎవరి క్లెయిము, లేక ఆక్షేపణ తోసిపుచ్చబడినదో అట్టి ఏ వ్యక్తియైనను అట్టి ఉత్తరువు తేదీ నుండి ఒక సంవత్సరము లోపల, వివాదగ్రస్తమైన ఆస్తి విషయమున తాము క్లెయిము చేయుచున్న హక్కును నిరూపించుకొనుటకై దావా వేయవచ్చును కాని, అట్టి దావా ఫలితమేదేని ఉండుచో దానికి లోబడి, ఆ ఉత్తరువు నిశ్చాయకమైనదై యుండును.

జప్తు చేయబడిన ఆస్తిని విడుదల చేయుట, విక్రయింపబడుట, తిరిగి ఇప్పించుట.

85. (1) అధిప్రఖ్యానమునకు గురియైన వ్యక్తి, అధిప్రఖ్యానములో నిర్దిష్టపరిచిన గడువులోపల హాజరైనచో, న్యాయస్థానము ఆ ఆస్తిని జప్తు నుండి విడుదల చేయుము ఉత్తరువు ఈయవలెను.

(2) అధిప్రఖ్యానమునకు గురియైన వ్యక్తి, అధిప్రఖ్యానములో నిర్దిష్టపరచిన గడువులోపల హాజరుకానిచో, జప్తు చేయబడిన ఆస్తి, రాజ్యప్రభుత్వపు వశమునందుండవలెను; కాని, జప్తు తేదీనుండి ఆరుమాసములు గడుచువరకు, మరియు 84వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఏదేని క్లెయిము, లేక ఆక్షేపణ ఆ పరిచ్ఛేదము క్రింద పరిష్కారము చేయబడువరకు ఆ ఆస్తిని విక్రయించరాదు, అయితే, ఆ ఆస్తి శీఘ్రముగాను సహజముగాను చెడిపోవునదైనచో, లేక దానిని విక్రయించుట వలన దాని సొంతదారుకు మేలు కలుగునని న్యాయస్థానము భావించినచో, న్యాయస్థానము సబబని తలచునపుడెప్పుడైనను దానిని విక్రయింపజేయవచ్చును.

(3) ఎవరి ఆస్తి ఉప-పరిచ్ఛేదము (2) క్రింద రాజ్యప్రభుత్వ వశమునందున్నదో లేక ఉండియున్నదో ఆ వ్యక్తి, ఆ ఆస్తి ఏ న్యాయస్థానపు ఉత్తరువు ననుసరించి జప్తు చేయబడినదో ఆ న్యాయస్థాన సమక్షమున, లేక అది అధీనస్థమైయున్న న్యాయస్థాన సమక్షమున జప్తు తేదీ నుండి రెండు సంవత్సరముల లోపల, తనంత తానుగా హాజరై, లేక పట్టుకొనబడి ఆ న్యాయస్థాన సమక్షమునకు తేబడి, తాను ఆ వారంటు అమలునుండి తప్పించుకొనుటకు పరారుకాలేదని, లేక దాగియుండలేదని మరియు ఆ అధిప్రఖ్యానమును గూర్చి తనకు తెలియనందున అందు నిర్దిష్టపరచిన గడువులోపల తాను హాజరు కాజాలలేక పోయితినని అట్టి న్యాయస్థానమునకు తృప్తికరముగా రుజువుపరచినచో, అట్టి ఆస్తిని, లేక అది విక్రయింపబడినచో, ఆ విక్రయపు నికర రాబడిని, లేక అందు కొంత భాగము మాత్రమే విక్రయింపబడినచో, ఆ విక్రయపు నికరరాబడిని మరియు మిగిలిన ఆస్తిని జప్తు పరిణామముగ అయిన అన్ని ఖర్చులను దానిలోనుండి తీర్పివేసిన పిమ్మట, అతనికి ఇప్పించుట యవలెను.

జప్తుచేయబడిన ఆస్తిని తిరిగి పొందుటకైన దరఖాస్తును తోసిపుచ్చుట చేయబడిన ఉత్తరువుపై అపీలు.

86. 85వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (3)లో నిర్దేశింపబడిన ఆస్తిని గాని, దాని విక్రయపు రాబడినిగాని తనకు ఈయనందుకు వ్యథితుడైన ఎవరేని వ్యక్తి, మొదట పేర్కొనబడిన న్యాయస్థానపు దండనోత్తరువులపై మామూలుగా ఏ న్యాయస్థానమునకు అపీళ్లు ఉండునో ఆ న్యాయస్థానమునకు అపీలు చేసుకొనవచ్చును.

డి. ఆదేశికలను గూర్చి ఇతర నియమములు.

సమనుకు బదులుగాగాని ఆదనముగాగాని వారంటును జారీచేయుట.

87. ఎవరేని వ్యక్తి యొక్క హాజరుకొరకై సమను జారీచేయుటకు ఈ స్మృతి ననుసరించి న్యాయస్థానమునకు అధికారము ఉండు సందర్భములో-

(ఏ) అట్టి సమను జారీ చేయబడుటకు పూర్వము గాని, లేక జారీ చేయబడిన పిమ్మటగాని, అయితే అతని హాజరీ కొరకు నియతము చేయబడిన సమయమునకు పూర్వము అతడు పరారైనాడని, లేక సమనును పాటించడని విశ్వసించుటకు న్యాయస్థానమునకు కారణము కనబడినచో; లేక

(బీ) అట్టి సమయమున అతడు హాజరు కాకున్నచో, మరియు ఆ సమను అతనిపై సకాలములో తగురీతిగా తామీలు చేయబడినదనియు అతడు అట్టి సమను ననుసరించి హాజరగుటకు అతనికి వీలుండెననియు రుజువుపరచబడి, అట్లు హాజరు కాకుండుటకు తగిన కారణము చూపబడనిచో,

న్యాయస్థానము తన కారణములను వ్రాసియుంచిన పిమ్మట, ఆ వ్యక్తిని అరెస్టు చేయుటకు వారంటును జారీ చేయవచ్చును.

హాజరగుటకు బాండు తీసికొను అధికారము.

88. ఏదేని న్యాయస్థానమునకు అధ్యక్షతవహించు అధికారి, ఏ వ్యక్తి యొక్క హాజరీ, లేక అరెస్టుకొరకు సమనుగాని వారంటుగాని జారీచేయుటకు తనకు అధికారము కలదో ఆ వ్యక్తి అట్టి న్యాయస్థానములో ఉన్నపుడు, ఆ న్యాయస్థానములో గాని, విచారణకై ఆ కేసు బదిలీ చేయబడునట్టి ఇతర న్యాయస్థానములో గాని హాజరగుటకు జామీనుదార్లతో గాని జామీనుదార్లు లేకుండ గాని ఒక బాండును నిష్పాదించవలసినదిగా అతనిని కోరవచ్చును.

హాజరగుదునని ఇచ్చిన బాండును ఉల్లంఘించిన మీదట అరెస్టు.

89. ఈ స్మృతి క్రింద తీసికొనబడిన ఏదేని బాండు ద్వారా న్యాయస్థాన సమక్షమున హాజరగుటకు బద్ధుడైనట్టి ఎవరేని వ్యక్తి అట్లు హాజరు కానప్పుడు అట్టి న్యాయస్థానమునకు అధ్యక్షత వహించిన అధికారి అట్టి వ్యక్తిని అరెస్టుచేసి తన సమక్షమున హాజరుపరచవలెనని ఆదేశించుము ఒక వారంటును జారీచేయవచ్చును.

ఈ అధ్యాయపు నిబంధనలు సాధారణముగా సమనులకును, అరెస్టు వారంటులకును వర్తించ దగియుండుట.

90. సమనులకును, వారంటులకును, వాటిని జారీచేయుట, తామీలు చేయుట, అమలుపరచుటకును సంబంధించి ఈ అధ్యాయములో గల నిబంధనలు, వీలైనంత మేరకు, ఈ స్మృతి క్రింద జారీచేయబడు ప్రతి సమనుకును, ప్రతి అరెస్టు వారంటుకును వర్తించును.

అధ్యాయము 7.

వస్తువులను తప్పనిసరిగా దాఖలు చేయించుటకు ఆదేశికలు.

ఎ. దాఖలు చేయుమని సమను.

దస్తావేజును లేక ఇతర వస్తువును దాఖలు చేయుమని సమను.

91. (1) ఏదేని న్యాయస్థానము, లేక పోలీసు స్టేషను బాధ్యత గల ఎవరేని అధికారి, తనచే లేక తన సమక్షమున ఈ స్మృతి క్రింద జరుపబడుచున్న ఏదేని దర్యాప్తు, పరిశీలన, విచారణ, లేక ఇతర చర్య యొక్క ప్రయోజనములకై ఏదేని దస్తావేజును, లేక ఇతర వస్తువును దాఖలుచేయుట ఆవశ్యకమని, లేక వాంఛనీయమని భావించినపుడెల్లను అట్టి దస్తావేజు లేక వస్తువు ఎవరి స్వాధీనము, లేక అధికారాధీనములో ఉన్నదని విశ్వసింపబడుచున్నదో ఆ వ్యక్తికి జారీచేయబడు సమనులో లేక ఉత్తరువులో తెలుపబడిన సమయమున మరియు స్థలమునందు అతడు హాజరై ఆ దస్తావేజును లేక ఇతర వస్తువును దాఖలు చేయవలెననికోరుచు అతనికి అట్టి న్యాయస్థానము ఒక సమనును లేక అట్టి అధికారి వ్రాతమూలకమైన ఒక ఉత్తరువును జారీచేయవచ్చును.

(2) ఏదేని దస్తావేజును లేక ఇతర వస్తువును దాఖలు చేయవలసినదిగా మాత్రమే ఈ పరిచ్ఛేదము క్రింద కోరబడిన ఎవరేని వ్యక్తి దానిని దాఖలు చేయుటకు స్వయముగా హాజరగుటకు బదులు ఆ దస్తావేజును లేక వస్తువును దాఖలు చేయించినచో, అతడు ఆ అభ్యర్థనను పాటించినట్లు భావింపబడును.

(3) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు–

1872 లోని 1వ చట్టము. 1891 లోని 13వ చట్టము.

(ఏ) భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 123 మరియు 124 పరిచ్ఛేదములకు, లేక బ్యాంకర్ల పుస్తకముల సాక్ష్య చట్టము, 1891నకు భంగము కలిగించునదిగా, లేక

(బీ) తపాలా ప్రాధికారి, లేక తంతి ప్రాధికారి యొక్క అధిరక్షలో ఉన్న ఏదేని జాబు, పోస్టుకార్డు, టెలిగ్రాము, లేక ఇతర దస్తావేజుకు గాని ఏదేని పార్సెలు, లేక వస్తువుకుగాని వర్తించునదిగా,

భావించబడరాదు.

జాబులు మరియు టెలిగ్రాములను గూర్చిన ప్రక్రియ.

92. (1) తపాలా ప్రాధికారి, లేక తంతి ప్రాధికారి యొక్క అధిరక్షలోనున్న ఏదేని దస్తావేజు, పార్సెలు, లేక వస్తువు, జిల్లా మేజిస్ట్రేటు, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు, సెషను న్యాయస్థానము, లేక ఉన్నత న్యాయస్థానము యొక్క అభిప్రాయములో ఈ స్మృతి క్రింద ఏదేని దర్యాప్తు, పరిశీలన, విచారణ, లేక ఇతర చర్య యొక్క ప్రయోజనమునకై కావలసియున్నచో, అట్టి మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము తన ఆదేశానుసారముగా ఎవరేని వ్యక్తికి ఆ దస్తావేజును, పార్సెలును, లేక వస్తువును అందజేయవలసినదిగ ఆ తపాలా ప్రాధికారిని, లేక సందర్భానుసారముగ తంతి ప్రాధికారిని అభ్యర్థించవచ్చును.

(2) అట్టి ఏదేని దస్తావేజు, పార్సెలు, లేక వస్తువు, ఎవరేని ఇతర కార్యపాలక లేక న్యాయిక మేజిస్ట్రేటు యొక్క అభిప్రాయములో, లేక ఎవరేని పోలీసు కమీషనరు, లేక జిల్లా పోలీసు సూపరింటెండెంటు యొక్క అభిప్రాయములో, అట్టి ఏదేని ప్రయోజనమునకై కావలసియున్నచో, అతడు, అట్టి దస్తావేజు, పార్సెలు, లేక వస్తువుకొరకు వెతికించి దానిని ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జిల్లా మేజిస్ట్రేటు, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము ఉత్తరువు నొసగు వరకు ఆపి ఉంచవలసినదిగా ఆ తపాలా ప్రాధికారిని, లేక సందర్భానుసారముగ తంతి ప్రాధికారిని అభ్యర్థించవచ్చును.

బి. సోదా – వారంట్లు.

సోదా-వారంటును ఎప్పుడు జారీ చేయవచ్చును.

93. (1) (ఏ) 91వ పరిచ్ఛేదము క్రింది సమను, లేక ఉత్తరువుగాని, 92వ పరిచ్ఛేదములోని ఉప పరిచ్ఛేదము (1) క్రింది అభ్యర్థన గాని ఏ వ్యక్తికి పంపబడినదో లేక పంపబడవచ్చునో ఆ వ్యక్తి, అట్టి సమను, లేక అభ్యర్థన ద్వారా కోరబడినట్లు ఆ దస్తావేజును లేక వస్తువును దాఖలు చేయడని లేక దాఖలు చేయకపోవచ్చునని విశ్వసించుటకు ఏదేని న్యాయస్థానమునకు కారణమున్నయెడల, లేక

(బీ) అట్టి దస్తావేజు, లేక వస్తువు ఏ వ్యక్తి స్వాధీనములో నున్నదో ఆ న్యాయస్థానమునకు తెలియనియెడల, లేక

(సీ) ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్య యొక్క ప్రయోజనములు ఒక సాధారణ సోదా, లేక తనిఖీ ద్వారా నెరవేరునని న్యాయస్థానము భావించినయెడల,

అది ఒక సోదా వారంటును జారీచేయవచ్చును; అట్టి వారంటు అమలుపరచుటకై ఎవరికి పంపబడినదో ఆ వ్యక్తి తదనుసారముగను, ఇందు ఇటు పిమ్మట గల నిబంధనల ననుసరించియు సోదా చేయవచ్చును లేక తనిఖీ చేయవచ్చును.

(2) న్యాయస్థానము, తాను సబబని తలచినచో, ఆ సోదా, లేక తనిఖీ ఫలానా స్థలమునకు లేక అందలి భాగమునకు మాత్రమే పరిమితమై యుండవలెనని ఆ వారంటు నందు నిర్దేశించవచ్చును; అట్టి వారంటును అమలుజేయు బాధ్యత అప్పగింపబడిన వ్యక్తి అట్లు నిర్దేశించిన స్థలమును, లేక భాగమును మాత్రమే సోదా చేయవలెను, లేక తనిఖీ చేయవలెను.

(3) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, తపాలా ప్రాధికారి, లేక తంతి ప్రాధికారి యొక్క అధిరక్షలోనున్న ఏదేని దస్తావేజు, పార్సెలు, లేక ఇతర వస్తువు కొరకు సోదా చేయుటకై వారంటును జారీచేయుటకు జిల్లా మేజిస్ట్రేటుకు, లేక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు తప్ప ఏ ఇతర మేజిస్ట్రేటుకును ప్రాధికారము నొసగదు.

94. (1) జిల్లా మేజిస్ట్రేటుకు, సబ్-డివిజనలు మేజిస్ట్రేటుకు, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటుకు, సమాచారము అందిన మీదటను, ఆవశ్యకమని అతడు తలచు పరిశీలన జరిపిన పిమ్మటను, ఏదేని స్థలము దొంగిలింపబడిన ఆస్తిని నిక్షిప్తము చేయుటకు లేక విక్రయించుటకుగాని, ఈ పరిచ్ఛేదము వర్తించునట్టి ఏదేని ఆక్షేపణీయ వస్తువును నిక్షిప్తము చేయుటకు, విక్రయించుటకు లేక తయారు చేయుటకు గాని ఉపయోగింపబడుచున్నదని యొనను ఏదేని స్థలములో అట్టి ఏదేని ఆక్షేపణీయ వస్తువు నిక్షిప్తము చేయబడినదని యొనను విశ్వసించుటకు కారణమున్నచో, అతడు కానిస్టేబుల్ కంటే పై హోదాగల ఎవరేని పోలీసు అధికారికి, ఈ క్రిందివి చేయుటకు వారంటు ద్వారా ప్రాధికారము నొసగవచ్చును;

దొంగిలింపబడిన ఆస్తి, కూటరచిత దస్తావేజులు మొదలగునవి ఉన్నవని అనుమానింపబడు స్థలమును సోదాచేయుట.

(ఏ) ఆవశ్యకమైన సహాయముతో అట్టి స్థలమునందు ప్రవేశించుట,

(బీ) ఆ వారంటులో నిర్దేశింపబడిన రీతిగా దానిని సోదా చేయుట,

(సీ) దొంగిలింపబడిన ఆస్తియని, లేక ఈ పరిచ్ఛేదము వర్తించునట్టి ఆక్షేపణీయ వస్తువు అని సహేతుకముగా అనుమానము కలిగించు ఏదేని ఆస్తి, లేక వస్తువు అందు అతనికి కనిపించినచో దానిని స్వాధీనపరచుకొనుట,

(డీ) అట్టి ఆస్తిని, లేక వస్తువును మేజిస్ట్రేటు వద్దకు తీసికొనిపోవుట, లేక అపరాధి మేజిస్ట్రేటు సమక్షమునకు తీసుకొని పోబడు వరకు దానిని ఆ స్థలమునందే కాపలాకాయుట లేక దానిని అన్యథా ఒక సురక్షిత స్థలములో ఉంచుట,

(ఈ) అట్టి ఏదేని ఆస్తి లేక వస్తువు దొంగిలింపబడిన ఆస్తియని, లేక సందర్భానుసారముగ ఈ పరిచ్ఛేదము వర్తించునట్టి ఆక్షేపణీయ వస్తువు అని తెలిసియుండి, లేక అట్లని అనుమానించుటకు తగిన కారణము ఉండి, దానిని నిక్షిప్తము చేయుట, విక్రయించుట లేక తయారు చేయుటతో సంబంధము కలిగియున్నట్లు తోచు వ్యక్తులెవరైనను ఆ స్థలమునందు కనిపించినచో, అట్టి ప్రతి వ్యక్తిని అభిరక్షలోనికి తీసికొని మేజిస్ట్రేటు సమక్షమునకు తీసికొనిపోవుట.

(2) ఈ పరిచ్ఛేదము వర్తించునట్టి ఆక్షేపణీయ వస్తువులు ఏవనగా-

(ఏ) నకిలీ నాణెములు;

(బీ) లోహపు టోకెనుల చట్టము, 1889ని ఉల్లంఘించుచు చేయబడిన, లేక కస్టమ్స్ చట్టము, 1962 యొక్క 11వ పరిచ్ఛేదము క్రింద తత్సమయమున అమలునందుండు ఏదేని అధిసూచనను ఉల్లంఘించుచు భారతదేశములోనికి తేబడిన లోహపు ముక్కలు;

1889 లోని 1వ చట్టము.
1962 లోని 52వ చట్టము.

(సీ) నకిలీ కరెన్సీ నోట్లు; నకిలీ స్టాంపులు;

(డీ) కూటరచితమైన దస్తావేజులు;

(ఈ) తప్పుడు ముద్రలు;

(ఎఫ్) భారత శిక్షాస్మృతి యొక్క 292వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన అశ్లీలకర వస్తువులు;

1860 లోని 45వ చట్టము.

(జీ) (ఏ) నుండి (ఎఫ్) వరకు గల ఖండములలో పేర్కొనబడిన వస్తువులలో దేనినైనను తయారుచేయుటకు ఉపయోగింపబడిన ఉపకరణములు లేక సామగ్రి.

కొన్ని ప్రచురణలను సమపహరించినట్లు ప్రఖ్యానింపుటకును, వాటి కొరకు నోడా వారంట్లు జారీ చేయుటకును అధికారము.

95. (1) ఎచట ముద్రింపబడినప్పటికిని-

(ఏ) ఏదేని వార్తాపత్రికలో, లేక పుస్తకములో, లేక

(బీ) ఏదేని దస్తావేజులో,

దేని ప్రచురణ భారత శిక్షాస్మృతి (1860లోని 45వ చట్టము) యొక్క 124ఏ పరిచ్ఛేదము, లేక 153ఏ పరిచ్ఛేదము, లేక 153బీ పరిచ్ఛేదము, లేక 292వ పరిచ్ఛేదము, లేక 293వ పరిచ్ఛేదము, లేక 295ఏ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమగునో అట్టి ఏదేని విషయము ఉన్నదని రాజ్య ప్రభుత్వమునకు గోచరించినయెడల, రాజ్యప్రభుత్వము తన అభిప్రాయమునకు గల ఆధారములను తెలుపుచు అధిసూచన ద్వారా, అట్టి విషయమును కలిగియున్న వార్తాపత్రిక సంచిక యొక్క ప్రతియొక ప్రతియు, అట్టి పుస్తకము, లేక ఇతర దస్తావేజు యొక్క ప్రతియొక ప్రతియు ప్రభుత్వమునకు చెందునట్లు సమపహరణమునకు గురియైనదని ప్రఖ్యానించవచ్చును; అటుపై ఏ పోలీసు అధికారియైనను దానిని భారతదేశములో ఎచట కనిపించినను అభిగ్రహణము చేయవచ్చును; ఎవరేని మేజిస్ట్రేటు వారంటు ద్వారా అట్టి సంచిక యొక్క ఏదేని ప్రతిగాని అట్టి ఏదేని పుస్తకము, లేక ఇతర దస్తావేజుగాని ఉన్నట్టి, లేక ఉన్నదని సహేతుకముగా అనుమానింపబడునట్టి ఏదేని ఆవరణలో ప్రవేశించి దాని కొరకు సోదా చేయుటకు హోదాలో సబ్-ఇన్స్పెక్టరు కంటె తక్కువ కాని ఎవరేని పోలీసు అధికారికి పాధికారము నొసగవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదములోను, 96వ పరిచ్ఛేదములోను-

1867 లోని 25వ చట్టము.

(ఏ) "వార్తాపత్రిక" మరియు "పుస్తకము" అను పదములు, పెర్సు మరియు పుస్తకముల రిజిస్ట్రీకరణ చట్టము, 1867లో వాటికి ఏ అర్థము కలదో అదే అర్థమును కలిగియుండును;

(బీ) "దస్తావేజు" అను పదపరిధిలో ఏదేని వర్ణచిత్రము, రేఖాచిత్రము లేక ఛాయాచిత్రము లేక ఇతర దృశ్య రూపణము చేరియుండును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తరువు ఏదియు, లేక తీసికొనబడిన చర్య ఏదియు 96వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి తప్ప, ఇతర విధముగా ఏ న్యాయస్థానములోను వివాదాస్పదము కారాదు.

సమపహరణ ప్రఖ్యానమును తోసిపుచ్చుటకు ఉన్నత న్యాయస్థానమునకు దరఖాస్తు.

96. (1) 95వ పరిచ్ఛేదము క్రింద సమపహరణ ప్రఖ్యానమునకు గురియైన ఏదేని వార్తాపత్రికసంచిక, పుస్తకము, లేక ఇతర దస్తావేజులో ఏదేని హితమును కలిగియున్న ఏ వ్యక్తియైనను, అట్టి ప్రఖ్యానము రాజపత్రములో ప్రచురింపబడిన తేదీ నుండి రెండు మాసములలోపల, ప్రఖ్యానమునకు గురియైన ఆ వార్తాపత్రికసంచిక, లేక పుస్తకము, లేక ఇతర దస్తావేజులో 95వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన విషయమేదియు లేదను ఆధారముపై అట్టి ప్రఖ్యానమును తోసిపుచ్చవలెనని ఉన్నత న్యాయస్థానమునకు దరఖాస్తుచేయవచ్చును.

(2) ఆ ఉన్నత న్యాయస్థానము ముగ్గురు లేక అంతకెక్కువ మంది న్యాయాధీశులు ఉన్నదైనయెడల అట్టి ప్రతి దరఖాస్తును ముగ్గురు న్యాయాధీశులతో కూడిన ప్రత్యేక న్యాయపీఠము ఆకర్షించి పరిష్కరించవలెను; ఆ ఉన్నత న్యాయస్థానము ముగ్గురికంటె తక్కువ మంది న్యాయాధీశులు ఉన్నదైనయెడల అట్టి ప్రత్యేక న్యాయపీఠము ఆ ఉన్నత న్యాయస్థానము యొక్క అందరు న్యాయాధీశులతో కూడియుండవలెను.

(3) ఏదేని వార్తాపత్రికకు సంబంధించిన అట్టి ఏదేని దరఖాస్తు ఆకర్ణనలో, దేనిని గూర్చి సమపహరణ ప్రఖ్యానము చేయబడినదో అట్టి వార్తాపత్రికలోని మాటల, చిహ్నముల, లేక దృశ్య రూపణముల స్వభావమును లేక వెఖరిని రుజువుపరచుటకు సహాయపడు సాక్ష్యముగా, అట్టి వార్తాపత్రిక యొక్క ఏదేని ప్రతిని ఒసగవచ్చును.

(4) దేనిని గూర్చి దరఖాస్తు పెట్టుకొనబడినదో ఆ వార్తాపత్రిక సంచిక, లేక పుస్తకము, లేక ఇతర దస్తావేజులో, 95వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఏదేని విషయము ఉన్నదని ఉన్నత న్యాయస్థానమునకు రుఢికానిచో అది ఆ సమపహరణ ప్రఖ్యానమును తోసిపుచ్చవలెను.

(5) ప్రత్యేక న్యాయపీఠముగా ఏర్పడిన న్యాయాధీశుల మధ్య అభిప్రాయభేద మున్నయెడల, నిర్ణయము ఆ న్యాయాధీశులలో అధిక సంఖ్యాకుల అభిప్రాయము ననుసరించియుండవలెను.

అక్రమముగా పరిరోధింప బడిన వ్యక్తుల కొరకు నోదా.

97. ఒక వ్యక్తిని పరిరోధించుట అపరాధమగు పరిస్థితులలో ఎవరేని వ్యక్తి పరిరోధింపబడినాడని, ఎవరేని డిల్లా మేజిస్ట్రేటు, సబ్-డివిజనలు మేజిస్ట్రేటు, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటు విశ్వసించుటకు కారణమున్నచో, అతడు, నోదా వారంటును జారీచేయవచ్చును; అట్టి వారంటు అమలుపరచుటకై ఎవరికి పంపబడినదో ఆ వ్యక్తి, అట్లు పరిరోధింపబడిన వ్యక్తి కొరకు నోదా చేయవచ్చును; ఆ వారంటు ననుసరించి అట్టి నోదాచేయవలెను; ఆ వ్యక్తి కనిపించినచో వెంటనే అతనిని మేజిస్ట్రేటు సమక్షమునకు తీసికొనిపోవలెను. ఆ మేజిస్ట్రేటు ఆ కేసు యొక్క పరిస్థితులనుబట్టి సముచితమగు ఉత్తరువును ఈయవలెను.

అపహృత స్త్రీలను తప్పనిసరిగా తిరిగి అప్పగింప నట్లు చేయు అధికారము.

98. ఎవరేని స్త్రీ, లేక పదునెనిమిది సంవత్సరములు నిండని బాలిక శాసన విరుద్ధమగు ఏదేని ప్రయోజనము కొరకు అపహరించబడినదని, లేక శాసనవిరుద్ధముగా నిరోధింపబడినదని ప్రమాణముపై చేయబడిన ఫిర్యాదు అందినమీదట, డిల్లా మేజిస్ట్రేటు, సబ్-డివిజనలు మేజిస్ట్రేటు, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటు, అట్టి స్త్రీని వెంటనే స్వేచ్ఛగా వెడలిపోనిమ్మని లేక అట్టి బాలికను ఆమె భర్తకు, తల్లికి లేక తండ్రికి, సంరక్షకునకు, లేక శాసనసమ్మతముగా అట్టి బాలికయొక్క బాధ్యతగల ఇతర వ్యక్తికి తిరిగి అప్పగించవలెనని ఉత్తరువు నీయవచ్చును; ఆవశ్యకమగునంత బలమును ప్రయోగించి అట్టి ఉత్తరువును తప్పనిసరిగా పాటించునట్లు చేయవచ్చును.

సి. నోదాలకు సంబంధించిన సాధారణ నిబంధనలు.

నోదా-వారంట్ల ద్వారా ఆదేశించుట మొదలగునవి.

99. 38, 70, 72, 74, 77, 78 మరియు 79 పరిచ్ఛేదముల నిబంధనలు వీల్నెనంత మేరకు 93వ పరిచ్ఛేదము, 94వ పరిచ్ఛేదము, 95వ పరిచ్ఛేదము, లేక 97వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన అన్ని నోదా-వారంట్లకు వర్తించును.

మూసియున్న స్థలము విషయమున బాధ్యతగల వ్యక్తులు అందు నోదా జరుగుటను అనుమతించవలసి యుండుట.

100. (1) ఈ అధ్యాయము క్రింద నోదా, లేక తనిఖీ చేయవలసియున్న ఏదేని స్థలము మూసివేయబడి ఉన్నపుడెల్లను, అట్టి స్థలములో నివసించుచున్న లేక అట్టి స్థలము విషయమున బాధ్యత గల ఏ వ్యక్తియైనను, వారంటును అమలుపరచుచున్న అధికారి, లేక ఇతర వ్యక్తి, ఆ వారంటును చూపి అడిగిన మీదట, నిరాటంకముగా అతనిని అందు ప్రవేశించనీయవలెను అందు నోదా చేయుటకు యుక్తమైన అన్ని సదుపాయములను అతనికి కల్పించవలెను.

(2) అట్టి స్థలములో అట్లు ప్రవేశించుటకు వీలుకానిచో, వారంటును అమలు పరచుచున్న అధికారి, లేక ఇతర వ్యక్తి, 47వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2)లో నిబంధించబడిన రీతిగా చర్య తీసికొనవచ్చును.

(3) అట్టి స్థలములో లేక దాని దగ్గరున్న ఎవరేని వ్యక్తి అతనివద్ద నోదా చేయవలసిన ఏదేని వస్తువును దాచి ఉంచుకొనినాడని సహేతుకముగా అనుమానించబడిన యెడల, అట్టి వ్యక్తిని నోదా చేయవచ్చును; అట్టి వ్యక్తి స్త్రీ యైనచో మరొక స్త్రీ ఆ నోదాను సభ్యతకు భంగము లేకుండ చేయవలెను.

(4) ఈ అధ్యాయము క్రింద నోదా చేయుటకు పూర్వము, ఆ నోదా చేయనున్న అధికారి, లేక ఇతర వ్యక్తి ఆ నోదా చేయవలసిన స్థలము ఏ వాడలో ఉన్నదో ఆ వాడలో నివసించుచున్న ఇద్దరు లేక అంతకు ఎక్కువ మంది నిష్పక్షపాతులును, గౌరవనీయులును అయినట్టి వారిని, లేక సదరు వాడలో నివసించుచున్న వారిలో అట్టి వారు అందుబాటులో లేనిచో, లేక ఆ నోదా విషయములో సాక్షులుగా ఉండుటకు ఇష్టపడనిచో, ఏదేని ఇతర వాడలో నివసించుచున్న అట్టి వారిని, నోదా జరుగునప్పుడు హాజరయి అందుకు సాక్షులుగా ఉండుటకై పిలిపించవలెను, అట్లు చేయవలసినదని వారికి, లేక వారిలో ఎవరికైనను వ్రాతమూలకమైన ఉత్తరువును జారీచేయవచ్చును.

(5) సోదా వారి సమక్షములో జరుగవలెను; అట్టి సోదాలో అభిగ్రహించబడిన అన్ని వస్తువుల యొక్కయు, అవి ఏ ఏ స్థలములలో దొరికినవో ఆయా స్థలముల యొక్కయు జాబితా, అట్టి అధికారి, లేక ఇతర వ్యక్తి తయారు చేయవలెను; అట్టి సాక్షులు దానిపై సంతకము చేయవలెను; కాని ఈ పరిచ్ఛేదము క్రింద జరిగిన సోదాలో సాక్షిగా ఉన్న ఏ వ్యక్తినైనను, న్యాయస్థానముచే ప్రత్యేకముగా సమను చేయబడిననే తప్ప, ఆ సోదా విషయమున సాక్షిగా న్యాయస్థానమునకు హాజరు కావలసినదని కోరరాదు.

(6) సోదాచేయబడిన స్థలము యొక్క భుక్తదారును లేక అతని తరపున ఎవరేని మరియొక వ్యక్తిని సోదా జరుగుచుండగా ప్రతి సందర్భములోను హాజరయి ఉండుటకు అనుమతించవలెను; ఈ పరిచ్ఛేదము క్రింద తయారు చేయబడి సదరు సాక్షులు సంతకము చేసిన జాబితా యొక్క నకలును ఒక దానిని అట్టి భుక్తదారుకు, లేక వ్యక్తికి అందజేయవలెను.

(7) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఎవరేని వ్యక్తిని సోదా చేసినప్పుడు, స్వాధీనపరచుకొనిన అన్ని వస్తువుల యొక్క జాబితా నొకదానిని తయారు చేసి దాని నకలును ఒక దానిని అట్టి వ్యక్తికి అందజేయవలెను.

(8) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని సోదా జరుగునప్పుడు హాజరై సాక్షిగా ఉండవలసినదని వ్రాతమూలకమైన ఉత్తరువును అందజేయుట ద్వారా లేక ఈయజూపుట ద్వారా ఏ వ్యక్తియైనను పిలిపించబడినప్పుడు, ఆ వ్యక్తి, తగిన కారణము లేకుండ అట్లు హాజరై సాక్షిగా ఉండుటకు నిరాకరించినచో, లేక హాజరుకానిచో, అతడు భారత శిక్షా స్మృతి యొక్క 187వ పరిచ్ఛేదము క్రింద అపరాధము చేసినట్లు భావింపబడవలెను.

1860 లోని 45వ చట్టము.

అధికారితా పరిధికి వెలుపల సోదాలో దొరికిన వస్తువుల వ్యయనము.

101. సోదా వారంటును జారీ చేసిన న్యాయస్థానపు అధికారితా పరిధికి వెలుపల ఏ స్థలమునందైనను ఆ సోదా-వారంటును అమలుపరచుటలో, ఏ వస్తువుల కొరకు సోదా జరుపబడినదో ఆ వస్తువులలో ఏవియైనను దొరికినపుడు, అట్టి వస్తువులను, ఇందు ఇటు పిమ్మట గల నిబంధనల క్రింద తయారు చేయబడిన ఆ వస్తువుల జాబితాను, ఆ స్థలముపై అధికారిత కలిగియున్న మేజిస్ట్రేటు ఆ వారంటును జారీచేసిన న్యాయ స్థానము కంటె దగ్గరలో ఉన్ననే తప్ప, అట్టి న్యాయస్థాన సమక్షమునకు వెంటనే తీసికొనిపోవలెను; ఆ స్థలముపై అధికారిత గల మేజిస్ట్రేటు ఆ న్యాయస్థానము కంటే దగ్గరలోనున్న సందర్భములో, ఆ జాబితాను, వస్తువులను వెంటనే అట్టి మేజిస్ట్రేటు వద్దకు తీసికొనిపోవలెను; ఆ మేజిస్ట్రేటు, వాటిని ఆ న్యాయస్థానమునకు గొంపోవుటకు, తద్విరుద్ధముగ చేయుటకు సరియైన కారణము ఉన్ననే తప్ప, ప్రాధికారమునొసగుచు ఉత్తరువునీయవలెను.

డి. వివిధ విషయములు.

కొన్ని ఆస్తులను అభిగ్రహించుటకు పోలీసు అధికారికి గల అధికారము.

102. (1) దొంగిలింపబడినదని చెప్పబడిన లేక అట్లని అనుమానింపబడు లేక ఏదేని అపరాధము చేయబడి యుండవచ్చునని అనుమానము కలుగు పరిస్థితులలో దొరికిన ఏదేని ఆస్తిని ఏ పోలీసు అధికారియైనను అభిగ్రహించవచ్చును.

(2) అట్టి పోలీసు అధికారి, పోలీసు సూపరింటెండెంటు బాధ్యతగల అధికారికి అధీనస్థుడైనచో, అట్టి అభిగ్రహణమును గూర్చి వెంటనే ఆ అధికారికి రిపోర్టు చేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద వ్యవహరించుచున్న ప్రతి పోలీసు అధికారియు, అధికారితగల మేజిస్ట్రేటుకు ఆ అభిగ్రహించబడిన ఆస్తిని గూర్చి తక్షణమే రిపోర్టు చేయవలెను; అభిగ్రహణము చేయబడిన ఆస్తి న్యాయస్థానమునకు సులభముగా తీసికొనిపోవుటకు వీలుకానిదైనయెడల అతడు దాని అభిరక్షను ఏ వ్యక్తికైనను, ఎప్పుడు కోరిన అప్పుడు ఆ వ్యక్తి న్యాయస్థాన సమక్షమున ఆ ఆస్తిని దాఖలుపరచుటకును, దానిని వ్యయనముచేయుటను గూర్చి న్యాయస్థానము ఇచ్చు తదుపరి ఉత్తర్వులను అమలుపరచుటకును ఒప్పుకొనుమ బాండును నిష్పాదించిన మీదట, అప్పగించవచ్చును.

నోదాను తన సమక్షములో చేయవలెనని మేజిస్ట్రేటు ఆదేశించవచ్చును.

103. ఎవరేని మేజిస్ట్రేటు, తాను ఏ స్థలమును నోదాచేయుటకై నోదా – వారంటును జారీచేయుటకు సమర్థత కలిగియుండునో ఆ స్థలమును తన సమక్షములో నోదాచేయవలెనని ఆదేశించవచ్చును.

దాఖలు చేయబడిన దస్తావేజు మొదలైన వాటిని పరిబద్ధము చేయుటకు అధికారము.

104. ఏ న్యాయస్థానమైనను తాను సబబని తలచినచో, ఈ స్మృతి క్రింద తన సమక్షమున దాఖలుచేయబడిన ఏదేని దస్తావేజును, లేక వస్తువును పరిబద్ధము చేయవచ్చును.

ఆదేశికలను గురించిన పారస్పరిక మైన ఏర్పాట్లు.

105. (1) ఈ స్మృతి విస్తరించియుండు (ఈ పరిచ్ఛేదములో ఇటు పిమ్మట సదరు రాజ్యక్షేత్రములు అని నిర్దేశింపబడు) రాజ్యక్షేత్రములలోని ఏదేని న్యాయ స్థానము, తనచే–

(ఏ) నిందితునికి జారీచేయబడిన సమను, లేక

(బీ) నిందితుని అరెస్టుకొరకై జారీచేయబడిన వారంటు, లేక

(సీ) ఒక దస్తావేజును, లేక ఇతర వస్తువును హాజరై దాఖలు చేయ వలసినదనిగాని, దాఖలు చేయవలసినదనిగాని, ఎవరేని వ్యక్తిని కోరుము అతనికి జారీ చేయబడిన సమను, లేక

(డీ) జారీచేయబడిన నోదా–వారంటు.

(i) సదరు రాజ్యక్షేత్రముల వెలుపల భారతదేశములోని ఏదేని రాజ్యము, లేక ప్రాంతములోగల ఏదేని న్యాయస్థానముయొక్క స్థానిక అధికారిత పరిధిలోని ఏ స్థలమునందైనను తామీలుచేయబడవలెనని, లేక అమలు పరచబడవలెనని వాంఛించునెడల, అది, అట్టి సమను, లేక వారెంటు యొక్క రెండు ప్రతులను తామీలుచేయుటకు, లేక అమలుపరచుటకు ఆ న్యాయస్థానమునకు అధ్యక్షతవహించు అధికారికి తపాలాద్వారాగాని అన్యథాగాని పంపవచ్చును; ఖండము (ఏ), లేక ఖండము (సీ)లో నిర్దేశింపబడిన ఏదేని సమను అట్లు తామీలు చేయబడినయెడల అది పంపబడినట్టి న్యాయస్థానమునకు అధ్యక్షతవహించు అధికారి సదరు రాజ్యక్షేత్రములలో ఒక మేజిస్ట్రేటు అయియున్న ఎట్లో అట్లే, 68వ పరిచ్ఛేదపు నిబంధనలు అట్టి సమను విషయమున వర్తించును.

(ii) కేంద్రప్రభుత్వము, భారతదేశము వెలుపలగల ఏ దేశము లేక స్థలముయొక్క ప్రభుత్వము (ఈ పరిచ్ఛేదములో ఇటు పిమ్మట కాంట్రాక్టు చేసుకున్న రాజ్యము అని పేర్కొనబడినది)తో క్రిమినలు విషయములకు సంబంధించి సమను లేక వారంటు తామీలుచేయుటకు లేక అమలుపరచుటకు ఏర్పాటు చేసుకొనినదో అట్టి దేశము లేక స్థలములో తామీలు చేయబడవలెనని వాంఛించునెడల, అది అట్టి సమను లేక వారంటుయొక్క రెండు ప్రతులను, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఈ విషయమున నిర్దిష్టపరమనట్టి ప్రరూపము లోను అట్టి న్యాయస్థానమునకు, న్యాయాధీశునకు లేక మేజి స్ట్రేటుకు సంబోధించి పంపుము అందజేయుటకై అట్లు నిర్దిష్టపరమ నట్టి ప్రాధికారికి పంపవచ్చును.

(2) (I) సదరు రాజ్యక్షేత్రముల వెలుపలగల, భారతదేశములోని ఏదేని రాజ్యము లేక ప్రాంతములోని ఒక న్యాయస్థానముచే,

(II) ఏదేని కాంట్రాక్టు చేసుకున్న రాజ్యములోని న్యాయస్థానముచే, న్యాయాధీశునిచే లేక మేజిస్ట్రేటుచే–

(ఏ) నిందితునికి జారీచేయబడిన సమను, లేక

(బీ) నిందితుని అరెస్టుకొరకై జారీచేయబడిన వారంటు, లేక

(సీ) ఒక దస్తావేజును, లేక ఇతర వస్తువును హాజరై దాఖలు చేయ వలసినదనిగాని, దాఖలు చేయవలసినదనిగాని, ఎవరేని వ్యక్తిని కోరుము అతనికి జారీ చేయబడిన సమను, లేక

(డీ) జారీచేయబడిన సోదా-వారంటు,

తామీలుచేయుటకు, లేక అమలుపరచుటకు, సదరు రాజ్యక్షేత్రములలోని ఏదేని న్యాయస్థానమునకు అందినయెడల, అది తన స్థానిక అధికారిత పరిధిలో తామీలు చేయుటకు, లేక అమలుపరచుటకు సదరు రాజ్యక్షేత్రములలోని ఇతర న్యాయస్థాను నుండి తనకు అందిన సమను లేక వారంటు అయినచో ఎట్లో అట్లే దానిని తామీలు చేయించవలెను, లేక అమలు జరిపించవలెను; మరియు-

(i) అరెస్టు వారంటును అమలుపరచినయెడల, అరెస్టుచేయబడిన వ్యక్తి విషయములో సాధ్యమైనంతమేరకు, 80వ మరియు 81వ పరిచ్ఛేదముల ద్వారా విహితము చేయబడిన ప్రక్రియననుసరించి చర్యతీసుకొనవలెను.

(ii) సోదా-వారంటును అమలుపరచినయెడల, ఆ సోదాలో దొరికిన వస్తువుల విషయములో, సాధ్యమైనంతమేరకు, 101వ పరిచ్ఛేదము ద్వారా విహితము చేయబడిన ప్రక్రియననుసరించి చర్యతీసుకొనవలెను:

అయితే, కాంట్రాక్టు చేసుకొన్న రాజ్యము నుండి అందిన సమనును లేక సోదా వారంటును అమలుపరచిన సందర్భములో, దాఖలుచేయబడిన దస్తావేజులను లేక వస్తువులను లేక సోదాలో దొరకిన వస్తువులను ఆ సమను లేక వారంటు జారీచేయు న్యాయస్థానమునకు, కేంద్ర ప్రభుత్వము ఈ విషయమై అధిసూచన ద్వారా నిర్దిష్ట పరచునట్టి ప్రాధికారి ద్వారా పంపవలెను.

అధ్యాయము 8.

శాంతియుతముగాను, సత్ప్రవర్తనతోను మెలగుటకు హామీ.

దోషస్థాపన జరిగిన మీదట శాంతియుతముగా మెలగుటకు హామీ.

106. (1) సెషను న్యాయస్థానముగాని, మొదటి తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానముగాని, ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దిష్టపరచబడిన అపరాధములలో ఏదేని అపరాధమునకై లేక అట్టి ఏదేని అపరాధ దుష్ప్రేరణకై ఏ వ్యక్తిపైనైనను దోష స్థాపనచేసి, అట్టి వ్యక్తి శాంతియుతముగా మెలగుటకు అతని నుండి హామీ తీసికొనుట అవశ్యకమని అభిప్రాయపడినపుడు, ఆ న్యాయస్థానము, అట్టి వ్యక్తికి దండనోత్తరువు ఇచ్చు సమయమున మూడు సంవత్సరములకు మించకుండా తాను సబబని తలచునట్టి కాలావధిపాటు శాంతియుతముగ మెలగుటకు జామీనుదార్లతోగాని జామీనుదార్లు లేకుండగాని ఒక బాండును నిష్పాదించవలెనని అతనికి ఉత్తరువు నీయవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన అపరాధములు ఏవనగా:-

1860 లోని 45వ చట్టము.

(ఏ) భారత శిక్షా స్మృతియొక్క 153-ఏ పరిచ్ఛేదము, లేక 153-బీ పరిచ్ఛేదము, లేక 154వ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమైన అపరాధము మినహా, ఆ స్మృతిలోని 8వ అధ్యాయము క్రింద శిక్షార్హమగు ఏదేని అపరాధము.

(బీ) దౌర్జన్యము, లేక ఆపరాధిక బలప్రయోగము, లేక దుశ్చేష్టతో కూడియున్న లేక చేరియున్న ఏదేని అపరాధము;

(సీ) అపరాధికముగ జడిపించడము అగు ఏదేని అపరాధము;

(డీ) శాంతికి భంగము కలిగించిన, లేక కలిగించుటకు ఉద్దేశించబడిన, లేక బహుశ: కలిగించగలదని తెలిసిన ఏదేని ఇతర అపరాధము.

(3) అపీలుపైగాని, అన్యథాగాని దోషస్థాపన త్రోసిపుచ్చబడినచో, అట్లు నిష్పాదించిన బాండు ప్రభావశూన్యమైనదగును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువును ఒక అపీలు న్యాయస్థానముగాని పునరీక్షణాధికారములను వినియోగించుచున్నట్టి న్యాయస్థానముగాని కూడ చేయవచ్చును.

ఇతర సందర్భములలో శాంతి యుతముగా మెలగుటకు హామీ.

107. (1) ఎవరేని వ్యక్తి శాంతికి భంగము కలిగించునేమో అని, లేక పబ్లికు ప్రశాంతికి అంతరాయము కలిగించునేమో అని, లేక బహుశ: శాంతికి భంగము కలిగించగల లేదా పబ్లికు ప్రశాంతికి అంతరాయము కలిగించగల ఏదేని దోషయుత కార్యము చేయునేమో అని సమాచారము కార్యపాలక మేజిస్ట్రేటుకు అందియుండి, ఆ విషయమై చర్య తీసుకొనుటకు చాలినంత ఆధారము ఉన్నదని ఆ మేజిస్ట్రేటు అభిప్రాయపడినప్పుడు అతడు, ఒక సంవత్సరమునకు మించకుండ తాను సబబని తలచునట్టి కాలావధిపాటు శాంతియుతముగా మెలగుటకై ఒక బాండును, జామీను దారులతోగాని, జామీనుదారులు లేకుండగాని నిష్పాదించవలెనని అతనికి ఎందుకు ఉత్తరువు నేయరాదో సంజాయిషీ ఈయవలెనని ఇందు ఇటు పిమ్మటగల నిబంధనల ప్రకారము అట్టి వ్యక్తిని కోరవచ్చును.

(2) ఎవరేని కార్యపాలక మేజిస్ట్రేటు యొక్క స్థానిక అధికారితా పరిధిలో శాంతికి భంగము, లేక అంతరాయము కలుగునని ఆశంకింపబడినట్టి స్థలము ఉన్నప్పుడుగాని, అట్టి అధికారితా పరిధి వెలుపల శాంతికి భంగము కలిగించగల లేక పబ్లికు ప్రశాంతికి అంతరాయము కలిగించగల లేక పైన చెప్పబడినట్లు ఏదేని దోషయుత కార్యమును చేయగల వ్యక్తి అట్టి అధికారితా పరిధిలోపల ఉన్నప్పుడుగాని, ఈ పరిచ్ఛేదము క్రింద చర్యలను ఆ కార్యపాలకమేజిస్ట్రేటు సమక్షమున ఱుపవచ్చును.

దేశ ద్రోహాత్మక విషయములను వ్యాపింపజేయు వ్యక్తుల నుండి సత్ప్రవర్తనతో మెలగుటకు హామీ.

108. (1) కార్యపాలక మేజిస్ట్రేటుకు, తన అధికారితా పరిధిలో గాని దానికి వెలుపల గాని ఎవరేని వ్యక్తి,-

(i) వాగ్రూపముగగాని, వ్రాతమూలకముగగాని, ఏదేని ఇతర రీతిగాగాని,-

(ఏ) ఏ విషయము యొక్క ప్రచురణము భారత శిక్షాస్మృతి యొక్క 124-ఏ పరిచ్ఛేదము, లేక 153-ఏ పరిచ్ఛేదము, లేక 153-బీ పరిచ్ఛేదము, లేక 295-ఏ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమగునో అట్టి ఏదేని విషయమును, లేక

(బీ) తన పదవీ కర్తవ్యముల నిర్వహణములో వ్యవహరించుచున్న లేక వ్యవహరించుచున్నట్లు తాత్పర్యమిచ్చునట్లున్న ఒక న్యాయాధీశునకు సంబంధించినదెయ్యిండి, భారత శిక్షాస్మృతి క్రింద అపరాధికముగ జడిపించుట క్రిందికిగాని, పరువునష్టము క్రిందికిగాని వచ్చు ఏదేని విషయమును, ఉద్దేశపూర్వకముగా వ్యాపింపజేయు లేక వ్యాపింప జేయుటకు ప్రయత్నించు, లేక అట్లు వ్యాపింపజేయుటకు దుష్ప్రేరణ చేయుచున్నాడని, 1860 లోని 45వ చట్టము.

(ii) భారత శిక్షాస్మృతి యొక్క 292వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడినట్టి ఏదేని అశ్లీలకర విషయమును రచించు, తయారుచేయు, ప్రచురించు, లేక విక్రయమునకు ఉంచు, దిగుమతిచేయు, ఎగుమతిచేయు, రావాణాచేయు, విక్రయించు, కిరాయికిచ్చు, పంచిపెట్టు, బహిరంగముగా ప్రదర్శించు, లేక ఏ రీతిగానైనను ప్రచారములో పెట్టుచున్నాడని, 1860 లోని 45వ చట్టము.

సమాచారము అందియుండి, ఆ విషయమై చర్యతీసుకొనుటకు చాలినంత ఆధారము గలదని ఆ మేజిస్ట్రేటు అభిప్రాయపడినప్పుడు, ఆ మేజిస్ట్రేటు, ఒక సంవత్సరమునకు మించకుండ, తాను సబబని తలచునట్టి కాలావధిపాటు అతను సత్ప్రవర్తనతో మెలగుటకై, జామీనుదార్లతో గాని జామీనుదార్లు లేకుండగాని ఒక బాండును నిష్పాదించవలెనని అతనికి ఎందుకు ఉత్తరువు నేయరాదో సంజాయిషీ ఈయవలసినదని ఇందు ఇటు పిమ్మటగల నిబంధనల ప్రకారము అట్టి వ్యక్తిని కోరవచ్చును.

(2) పైసున్న, పుస్తకముల రిజిస్ట్రీకరణ చట్టము, 1867 క్రింద రిజిస్టరు చేయబడి, అందలి నియమములకు అనుగుణముగ సంకలనము, ముద్రణ, ప్రచురణ చేయబడిన ఏదేని ప్రచురణయందలి విషయమును గురించి ఆ ప్రచురణ యొక్క సంపాదకునిపై, ప్రాప్తియిటరుపై, ముద్రాపకునిపై లేక ప్రచురణకర్తపై రాజ్య ప్రభుత్వము యొక్క లేక ఈ విషయమై రాజ్యప్రభుత్వముచే అధికారమీయబడిన 1867 లోని 25వ చట్టము.

అధికారి యొక్క ఉత్తరువు ననుసరించిగాని ప్రాధికారము క్రింద గాని తప్ప, ఈ పరిచ్ఛేదము క్రింద ఎట్టి చర్యను తీసికొనరాదు.

అనుమానింపబడిన వ్యక్తుల నుండి సత్ప్రవర్తనతో మెలగుటకై హామీ.

109. తన స్థానిక అధికారితా పరిధిలో ఎవరేని వ్యక్తి దాగియుండి తన ఉనికిని మరుగుపరుచుటకు ముందు జాగ్రత్తలు తీసుకొనుచున్నాడనియు, అతడు ఏదేని ఒక సంజ్ఞేయ అపరాధమును చేయు ఉద్దేశముతో అట్లు చేయుచున్నాడని విశ్వసించుటకు కారణము ఉన్నదనియు, కార్యపాలక మేజిస్ట్రేటుకు సమాచారము అందినపుడు, ఆ మేజిస్ట్రేటు ఒక సంవత్సరమునకు మించకుండ, తాను సబబని తలచునట్టి కాలావధి పాటు అతను సత్ప్రవర్తనతో మెలగుటకై జామీనుదార్లతోగాని జామీనుదార్లు లేకుండ గాని ఒక బాండును నిష్పాదించవలెనని అతనికి ఎందుకు ఉత్తరువునీయరాదో సంజాయిషీ ఈయవలసినదని ఇందు ఇటు పిమ్మటగల నిబంధనల ప్రకారము అట్టి వ్యక్తిని కోరవచ్చును.

పరిపాటిగా అపరాధములు చేయు వారి నుండి సత్ప్ర వర్తనకై హామీ.

110. తన స్థానిక అధికారితా పరిధిలో ఈ క్రింద తెలుపబడిన వ్యక్తి ఎవరైనా ఉన్నాడని కార్యపాలక మేజిస్ట్రేటుకు సమాచారము అందినప్పుడు, ఆ మేజిస్ట్రేటు మూడు సంవత్సరములకు మించకుండ, తాను సబబని తలచునట్టి కాలావధిపాటు సత్ప్రవర్తనతో మెలగుటకై జామీనుదార్లతో ఒక బాండును నిష్పాదించవలెనని అతనికి ఎందుకు ఉత్తరువునీయరాదో సంజాయిషీ ఈయవలసినదని ఇందు ఇటు పిమ్మటగల నిబంధనల ప్రకారము అట్టి వ్యక్తిని కోరవచ్చును. ఆ వ్యక్తి ఎవరనగా:-

(ఏ) పరిపాటిగ దోపిడీదొంగతనముచేయు, ఇంటికి కన్నముపేయు, దొంగ తనముచేయు లేక కూటరచన చేయువ్యక్తి, లేక

(బీ) దొంగిలింపబడిన ఆస్తిని, అది దొంగిలింపబడినదని ఎరిగియుండియు పరిపాటిగా స్వీకరించు వ్యక్తి, లేక

(సీ) దొంగలను రక్షించుటలో, లేక దొంగలకు ఆశ్రయమిచ్చుటలో, లేక దొంగిలింపబడిన ఆస్తిని దాచియుంచుట లేదా వ్యయనము చేయుటలో పరిపాటిగా సహాయపడు వ్యక్తి, లేక

1860 లోని 45వ చట్టము.

(డీ) వ్యపహరణము, అపహరణము, బలాగ్రహణము, దగా, లేక దుశ్చేష్ట అను అపరాధమునుగాని భారత శిక్షాస్మృతి యొక్క 12వ అధ్యాయము క్రింద లేదా ఆ స్మృతిలోని 489-ఏ పరిచ్ఛేదము, 489-బీ పరిచ్ఛేదము, 489-సీ పరిచ్ఛేదము లేక 489-డీ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమగు ఏదేని అపరాధమునుగాని పరిపాటిగా చేయు, లేక చేయుటకు ప్రయత్నించు, లేక దుష్ప్రేరణ చేయు వ్యక్తి, లేక

(ఈ) శాంతిభంగకర అపరాధములను పరిపాటిగాచేయు, లేక చేయుటకు ప్రయత్నించు, లేక దుష్ప్రేరణచేయు వ్యక్తి, లేక

(ఎఫ్) (i) ఈ క్రింది చట్టములు, అనగా:-

1940 లోని 23వ చట్టము. (ఏ) ఓషధులు మరియు సౌందర్య సాధన సామగ్రి చట్టము, 1940;

1973 లోని 46వ చట్టము. (బీ) విదేశీ మారకద్రవ్యపు క్రమబద్ధీకరణ చట్టము, 1973;

1952 లోని 19వ చట్టము (సీ) ఉద్యోగుల భవిష్య నిధి, కుటుంబ పింఛను చట్టము, 1952;

1954 లోని 37వ చట్టము. (డీ) ఆహారకల్తీ నివారణ చట్టము, 1954;

1955 లోని 10వ చట్టము. (ఈ) ఆవశ్యక వస్తువుల చట్టము, 1955;

1955 లోని 22వ చట్టము. (ఎఫ్) *అస్పృశ్యతా (అపరాధముల) చట్టము, 1955;

1962 లోని 52వ చట్టము. (జీ) కస్టమ్స్ చట్టము, 1962;

వీటిలో ఒక చట్టము క్రిందగాని ఒకటి కంటె ఎక్కువ చట్టముల క్రిందగాని ఏదేని అపరాధమును, లేదా :-

(ii) అక్రమ నిలవలు చేయుటను, అక్రమ లాభములు పొందుటను, లేక ఆహార పదార్థమునుగాని, ఓషధులనుగాని కల్తీచేయుటను, లేక అవినీతిని నివారించుటకై నిబంధనచేయు ఏదేని ఇతర శాసనము క్రింద శిక్షార్హమగు ఏదేని అపరాధమును,

పరిపాటిగాచేయు, లేక చేయుటకు ప్రయత్నించు, లేక దుష్ప్రేరణచేయు వ్యక్తి, లేక

(డీ) హామీ ఈయకుండా స్వేచ్ఛగా తిరుగనిచ్చుటవలన సమాజమునకు సంకట కరముగా పరిణమించెడి దుస్సాహసి మరియు అపాయకారియగు వ్యక్తి.

చేయవలసిన ఉత్తరువు.

111. 107వ పరిచ్ఛేదము, 108వ పరిచ్ఛేదము, 109వ పరిచ్ఛేదము, లేక 110వ పరిచ్ఛేదము క్రింద వ్యవహరించుచున్న మేజిస్ట్రేటు ఏ వ్యక్తినైనను అట్టి పరిచ్ఛేదము క్రింద సంజాయిషీ కోరుట ఆవశ్యకమని భావించినచో, ఆ మేజిస్ట్రేటు, తనకు అందిన సమాచార సారాంశమును, బాండును ఎంత మొత్తమునకు నిష్పాదించవలెనో అది ఎంత కాలము అమలులో ఉండవలెనో జామీనుదారు కావలసియున్నచో, వారు ఎంతమంది, ఎట్టివారుగా, ఏ తరగతివారుగా ఉండవలెనో, వివరించుచు వ్రాతమూలకముగా ఒక ఉత్తరువును ఈయవలెను.

న్యాయస్థానములో హాజరైయున్న వ్యక్తి విషయమున ప్రక్రియ.

112. ఏ వ్యక్తి విషయమున అట్టి ఉత్తరువు ఈయబడినదో ఆ వ్యక్తి న్యాయస్థానములో హాజరైయున్నచో, ఆ ఉత్తరువును అతనికి చదివి వినిపించవలెను లేక అతడు కోరినచో అతనికి దాని సారాంశమును విశదీకరించవలెను.

అట్టి హాజరులో లేని వ్యక్తి విషయమున సమను లేక వారంటు.

113. అట్టి వ్యక్తి, న్యాయస్థానమునందు హాజరులో లేనిచో, హాజరు కావలెనని అతనిని కోరుచు మేజిస్ట్రేటు ఒక సమనును జారీ చేయవలెను, లేక అట్టి వ్యక్తి అభిరక్షలో ఉన్నపుడు, అతనిని న్యాయస్థాన సమక్షమునకు తీసుకొనిరావలెనని అతడు ఎవరి అభిరక్షలో ఉన్నాడో ఆ అధికారిని ఆదేశించుచు ఒక వారంటును జారీచేయవలెను :

అయితే, పోలీసు అధికారిచేసిన రిపోర్టుపైగాని, ఇతర సమాచారము అందిన మీదట గాని (అట్టి రిపోర్టు యొక్క, లేక సమాచారము యొక్క సారాంశమును ఆ మేజిస్ట్రేటు వ్రాసియుంచవలెను). శాంతి భంగము కలిగించబడుననియు, అట్టి వ్యక్తిని వెంటనే అరెస్టు చేయకున్నచో అట్టి శాంతిభంగము నివారింపబడ జాలదనియు భయపడుటకు కారణము కలదని, అట్టి మేజిస్ట్రేటుకు తోచినపుడెల్లను, ఆ మేజిస్ట్రేటు ఎప్పుడైనను అతని అరెస్టు కొరకు వారంటు జారీచేయవచ్చును.

సమను లేక వారంటుతో ఉత్తరువు యొక్క ప్రతి పంపబడవలసి యుండుట.

114. 113వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ప్రతి యొక సమను, లేక వారంటుతో, 111వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తరువు యొక్క ప్రతి నొక దానిని జతపరచవలెను, అట్టి సమనును లేక వారంటును తామీలు చేయుచున్న, లేక అమలుపరచుచున్న అధికారి ఆ సమను తామీలు అగుచున్న, లేక ఆ వారంటు క్రింద అరెస్టు అగుచున్న వ్యక్తికి, ఆ ప్రతిని ఈయవలెను.

స్వయముగ హాజరుకావలసిన అక్కరలేకుండా చేయుటకు అధికారము.

115. శాంతియుతముగ సత్ప్రవర్తనతో మెలగుటకు బాండును నిష్పాదించుమని అతనికి ఎందుకు ఉత్తరువు నీయకూడదో సంజాయిషీ ఈయవలసినదని కోరబడిన ఎవరేని వ్యక్తి స్వయముగ హాజరు కావలసిన అక్కరలేకుండ చేయుటకు మేజిస్ట్రేటుకు చాలినంత కారణము కనిపించినచో, అట్టి హాజరుకావలసిన అక్కరలేకుండ మేజిస్ట్రేటు చేయ వచ్చును; ప్లీడరు ద్వారా హాజరగుటకు అతనిని అనుమతించవచ్చును.

సమాచారము యొక్క నిజా నిజములను గూర్చిన పరిశీలనము.

116. (1) 111వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువునున్యాయస్థానములోహాజరు నందున్న వ్యక్తికి 112వ పరిచ్ఛేదము క్రింద చదివి వినిపించినప్పుడు, లేక విశదీకరించి నప్పుడుగాని, 113వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన సమనును అనుసరించియ్యెనను వారంటును అమలుపరచుటలోనెనను, ఎవరేని వ్యక్తి మేజిస్ట్రేటు సమక్షమున హాజరై నప్పుడు లేక సమక్షమునకు తేసికొని రాబడినప్పుడుగాని, ఏ సమాచారమునుబట్టి చర్య తేసికొనబడినదో ఆ సమాచారము ఎంతవరకు నిజమో పరిశీలించుటకును, అవశ్యకమనితోచు అదనపు సాక్ష్యము తేసికొనుటకును మేజిస్ట్రేటు ఉపక్రమించవలెను.

(2) అట్టి పరిశీలనను, సమను కేసులలో ఏ రీతిగా విచారణ జరుపవలెనని, సాక్ష్యమును వ్రాసియుంచవలెనని ఇందు ఇటు పిమ్మట విహితపరచబడినదో ఆచరణ సాధ్యతనుబట్టి దాదాపుగా అదే రీతిలో జరుపవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద పరిశీలన ప్రారంభింపబడి అది పూర్తి యగుటకు పూర్వము, శాంతిభంగమును, లేక పబ్లికు ప్రశాంతికి అంతరాయమును, లేక ఏదేని అపరాధము జరుగుటను నివారించుటకుగాని, పబ్లికు భద్రత కొరకు గాని వెంటనే చర్యలు తీసికొనుట అవశ్యకమని మేజిస్ట్రేటు భావించినచో, అతడు వ్రాసియుంచ వలసిన కారణములనుబట్టి, ఏ వ్యక్తి విషయమున 111వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు ఈయబడినదో ఆ వ్యక్తిని, ఆ పరిశీలన పూర్తియగువరకు శాంతియుతముగా, లేక సత్ప్రవర్తనతో మెలగుటకు జామీనుదార్లతో గాని, జామీనుదార్లు లేకుండ గాని బాండును నిష్పాదించవలసినదని ఆదేశించవచ్చును; అట్టి బాండును నిష్పాదించునంత వరకు, లేక నిష్పాదించనియెడల, ఆ పరిశీలన పూర్తియగు వరకు, అతనిని అభిరక్షలో నిరోధించవచ్చును:

అయితే–

(ఏ) 108వ పరిచ్ఛేదము, 109వ పరిచ్ఛేదము, లేక 110వ పరిచ్ఛేదము క్రింద చర్యకు గురికానట్టి ఏ వ్యక్తినిగాని, సత్ప్రవర్తనతో మెలగుటకై బాండును నిష్పాదించవలెనని ఆదేశించరాదు;

(బీ) ఆ బాండు ఎంత మొత్తమునకు ఈయవలెను, జామీనుదార్లు అవసరమా, వారు ఎంతమంది ఉండవలెను, ధనసంబంధమున వారి దాయిత్వము ఎంత వరకు ఉండవలెను అను విషయములలో దేనిని గూర్చి అయినను, బాండు యొక్క షరతులు, 111వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువులో నిర్దిష్టపరచబడిన వాటికంటె కఠిన మైనవి కారాదు.

(4) ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఎవరేని వ్యక్తి పరిపాటిగా అపరాధములు చేయువాడు, లేక హామీ ఈయకుండ అతనిని స్వేచ్ఛగా తిరుగనిచ్చుట వలన సమాజమునకు సంకటముగా పరిణమించెడు దుస్సాహసి ఘరియు అపాయకారి అని అతని సాధారణ ఖ్యాతిని గూర్చిన సాక్ష్యము ద్వారా గాని, అన్యథా గాని రుజువుపరచవచ్చును.

(5) పరిశీలనలోనున్న విషయములో ఇద్దరు, లేక అంతకెక్కువ మంది వ్యక్తులకు సంబంధము ఉన్నయెడల, మేజిస్ట్రేటు న్యాయమని తలచునట్లు, వారిపై ఒకే పరిశీలనగాని, వేరువేరు పరిశీలనలుగాని జరుపవచ్చును.

(6) ఈ పరిచ్ఛేదము క్రింది పరిశీలనను, అది ప్రారంభమైన తేదీనుండి ఆరు మాసములలో పూర్తిచేయవలెను. అట్టి పరిశీలన, అట్లు పూర్తికానిచో, సదరు కాలావధి ముగియగానే, వ్రాసియుంచవలసిన ప్రత్యేక కారణములనుబట్టి మేజిస్ట్రేటు అన్యథా ఆదేశించిననే తప్ప ఈ అధ్యాయము క్రింది చర్యలు అంతమొందును:

అయితే, ఏ వ్యక్తియైనను, అట్టి పరిశీలన జరుగుచుండగా, నిరోధములో ఉంచబడినయెడల అట్టి నిరోధపు కాలావధి ఆరు మాసములు ముగియగనే అట్టి వ్యక్తిపై గల చర్య, అంతకు ముందే అది అంతమొందింపబడిననే తప్ప, అంతమొందును.

(7) వర్యల కొనసాగింపునకు అనుజ్ఞ ఇచ్చుచు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద ఏదేని ఆదేశము ఈయబడినయెడల, వ్యథితుడైన పక్షకారు తనకు దరఖాస్తు పెట్టుకొనిన మీదట, సెషన్సు న్యాయాధీశుడు, ఆ ఆదేశమునకు ఆధారమైన ప్రత్యేక కారణమేదియు లేదనిగాని, అది అనుచితముగ ఉన్నదనిగాని అభిప్రాయపడినచో, అతడు అట్టి ఆదేశమును రద్దుచేయవచ్చును.

హామీసిచ్చుటకు ఉత్తరువు.

117. అట్టి పరిశీలన జరుపబడిన మీదట ఏ వ్యక్తి విషయమున పరిశీలన జరుపబడినదో ఆ వ్యక్తి, శాంతియుతముగ లేక సందర్భానుసారముగ సత్ప్రవర్తనతో మెలగుటకు, జామీనుదార్లతోగాని జామీనుదార్లు లేకుండగాని, బాండును నిష్పాదించుట ఆవశ్యకమని రుజువయినచో, మేజిస్ట్రేటు, తదనుసారముగ ఉత్తరువును ఈయవలెను:

అయితే-

(ఏ) 111వ పరిచ్ఛేదము క్రింద ఈయబడిన ఉత్తరువులో నిర్దిష్టపరచబడినది కాకుండ వేరు రకపు లేక అట్లు నిర్దిష్టపరచబడిన దానికంటే ఎక్కువ మొత్తమునకు లేదా ఎక్కువ కాలావధికి హామీనీయవలసినదిగా ఏ వ్యక్తికిని ఉత్తరువు నీయరాదు;

(బీ) ప్రతియొక బాండు మొత్తము, ఆ కేసుయొక్క పరిస్థితులను దృష్టియందుంచుకొని నియతము చేయబడవలెను, అది అత్యధికముగ నుండరాదు;

(సీ) ఎవరి విషయమున పరిశీలన జరుపబడినదో ఆ వ్యక్తి మైనరు అయినప్పుడు, ఆ బాండును అతని జామీనుదార్లు మాత్రమే నిష్పాదించవలెను.

ప్రతికూల సమాచారము ఏ వ్యక్తిని గురించి అందజేయబడినదో అతనిని ఉన్మోచితుని చేయుట.

118. 116వ పరిచ్ఛేదము క్రింది పరిశీలన ఎవరి విషయమున జరుపబడినదో ఆ పరిశీలనలో ఆ వ్యక్తి శాంతియుతముగ, లేక సందర్భానుసారముగ సత్ప్రవర్తనతో మెలగుటకై బాండును నిష్పాదించుట ఆవశ్యకమని రుజువుకానిచో, మేజిస్ట్రేటు, అట్లని రికార్డుపై నమోదు చేయవలెను; ఆ వ్యక్తి ఆ పరిశీలన నిమిత్తమై మాత్రమే అభిరక్షలో ఉన్నచో, అతనిని విడుదల చేయవలెను, లేక అట్టి వ్యక్తి అభిరక్షలో లేనిచో అతనిని ఉన్మోచితుని చేయవలెను.

కోరబడిన హామీ కాలావధి యొక్క ప్రారంభము.

119. (1) ఏ వ్యక్తి విషయమున 106వ పరిచ్ఛేదము లేక 117వ పరిచ్ఛేదము క్రింద హామీ కోరుము ఉత్తరువు ఈయబడినదో ఆ వ్యక్తి, అట్టి ఉత్తరువు ఈయబడిన సమయమున కారావాస దండనోత్తరువుకు గురియైయున్నచో, లేక దండనోత్తరువు క్రింద కారావాసము అనుభవించుచున్నచో, ఎంత కాలావధికై హామీ కోరబడినదో ఆ కాలావధి దండనోత్తరువు ముగియగనే ప్రారంభమగును.

(2) ఇతర సందర్భములలో అట్టి కాలావధి, అట్టి ఉత్తరువు తేదీనుండి, తగినంత కారణమునుబట్టి మేజిస్ట్రేటు ఆ తరువాతి తేదీ నియతము చేసిననే తప్ప, ప్రారంభమగును.

బాండులోని విషయములు.

120. అట్టి ఏ వ్యక్తియైన తాను శాంతియుతముగ, లేక సందర్భానుసారముగ సత్ప్రవర్తనతో మెలగుదునని బాండును నిష్పాదించవలెను; సత్ప్రవర్తనతో మెలగుటకు బాండును నిష్పాదించిన సందర్భములో కారావాసముతో శిక్షింపబడదగు ఏదేని అపరాధమును చేయుట, లేక చేయ ప్రయత్నించుట, లేక దుష్ప్రేరణ చేయుట-అది ఎచట చేయబడినను-ఆ బాండును ఉల్లంఘించినట్లగును.

జామీనుదార్లను తోసివేయు అధికారము.

121. (1) మేజిస్ట్రేటు, తెబడిన ఏ జామీనుదారునైనను నిరాకరించవచ్చును, లేక లోగడ తానేగాని తన పూర్వాధికారిగాని ఈ అధ్యాయము క్రింద అంగీకరించిన ఏ జామీనుదారునైనను అతడు ఆ బాండు నిమిత్తము అయోగ్యుడను ఆధారముపై తోసివేయవచ్చును:

అయితే, ఎవరేని అట్టి జామీనుదారును అట్లు నిరాకరించుటకు, లేక త్రోసి వేయుటకు పూర్వము, అతడు, ఆ జామీనుదారు యొక్క యోగ్యతను గూర్చి ప్రమాణము చేయించి, తానే స్వయముగా పరిశీలన జరుపవలెను, లేక తనకు అధీనస్థుడైన ఏ మేజిస్ట్రేటుచేనైనను, అట్టి పరిశీలన జరిపించి దానిపై అతని రిపోర్టును తెప్పించుకొనవలెను.

(2) అట్టి మేజిస్ట్రేటు ఆ పరిశీలన జరుపుటకు పూర్వము ఆ జామీనుదారుకును, అతనిని తెచ్చిన వ్యక్తికిని యుక్తమైన నోటీసును ఈయవలెను, తన సమక్షమున ఈయబడిన సాక్ష్యపు సారాంశమును ఆ పరిశీలనలో వ్రాసియుంచవలెను.

(3) తన సమక్షమునగాని, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద తనకు బదులుగా పరిశీలన జరిపిన తన అధీనస్థ మేజిస్ట్రేటు సమక్షమునగాని ఈయబడిన సాక్ష్యమును, అట్టి మేజిస్ట్రేటు యిచ్చిన రిపోర్టు ఏదేని ఉన్నచో దానిని పర్యాలోచించిన పిమ్మట, ఆ జామీనుదారు బాండు నిమిత్తము అయోగ్యుడని మేజిస్ట్రేటుకు రూఢిఅయినచో, అతడు అట్టి జామీనుదారును నిరాకరించుచు, లేక సందర్భానుసారముగ త్రోసివేయుచు అట్లు చేయుటకు తనకు గల కారణములను తెలుపు ఉత్తరువును ఈయవలెను:

అయితే, మేజిస్ట్రేటు లోగడ అంగీకరింపబడిన ఎవరేని జామీనుదారును త్రోసి వేయుచు ఉత్తరువు ఇచ్చుటకు పూర్వము, తాను సబబని తలచునట్లు, ఎవరి విషయమున ఆ జామీనుదారుకు బాధ్యతగలదో ఆ వ్యక్తికి సమనును పంపి తన సమక్షమున హాజరుకావింప జేయవలెను లేక వారంటును పంపి తన సమక్షమునకు తెప్పించవలెను.

హామీ ఈయనిచో కారావాసము.

122. (1) (ఏ) 106వ పరిచ్ఛేదము లేక 117వ పరిచ్ఛేదము క్రింద హామీ ఈయవలసినదని ఉత్తరువు పొందిన ఎవరేని వ్యక్తి, ఆ హామీ ఏ కాలావధికై ఈయవలసియున్నదో ఆ కాలావధి ప్రారంభమగు తేదీన, లేక ఆ తేదీకి పూర్వము అట్టి హామీ ఈయనిచో, ఇందు దీని తరువాత పేర్కొనబడిన సందర్భములో తప్ప, అతనిని కారాగారమునకు పంపవలెను, లేక అతడు అదివరకే కారాగారములో ఉన్నచో, అట్టి కాలావధి ముగియు వరకుగాని, అట్టి హామీకోరుము ఉత్తరువు ఇచ్చిన న్యాయస్థానమునకు, లేక మేజిస్ట్రేటుకు అట్టి కాలావధిలో హామీని ఇచ్చువరకుగాని, అతనిని కారాగారములో నిరోధించియుంచవలెను.

(బీ) 117వ పరిచ్ఛేదము క్రింద మేజిస్ట్రేటు ఇచ్చిన ఉత్తరువు ననుసరించి, శాంతియుతముగ మెలగుటకై జామీనుదారులు లేకుండ బాండును నిష్పాదించిన ఏ వ్యక్తియైనను, అట్టి బాండును ఉల్లంఘించినాడని అట్టి మేజిస్ట్రేటుకుగాని, అతని ఉత్తరాధికారికిగాని రూఢియగునట్లు రుజువుపరచబడినచో, అట్టి మేజిస్ట్రేటు, లేక అతని ఉత్తరాధికారి అట్టి రుజువుకుగల ఆధారములను వ్రాసియుంచి, అట్టి వ్యక్తిని అరెస్టు చేయవలెననియు, ఆ బాండుయొక్క కాలావధి ముగియు వరకు అతనిని కారాగారములో నిరోధించవలెననియు ఉత్తరువు నీయవచ్చును; శాసనానుసారము సదరు వ్యక్తి ఏదేని ఇతర శిక్షకు లేక సమపహరణమునకు గురియగువాడగుచో దానికి అట్టి ఉత్తరువు భంగము కలిగించదు.

(2) అట్టి వ్యక్తిని ఒక సంవత్సరమునకు మించిన కాలావధికై హామీ ఈయవలసినదని మేజిస్ట్రేటు ఉత్తరువు చేసినప్పుడు, అట్టి వ్యక్తిపైన పేర్కొనబడిన హామీ ఈయనిచో, సెషన్సు న్యాయాధీశుని ఉత్తరువు అగువరకు అతనిని కారాగారములో నిరోధించవలెనని ఆదేశించుచు అట్టి మేజిస్ట్రేటు ఒక వారంటును జారీచేసి, ఆ చర్యలను సౌకర్యమునుబట్టి వీలైనంత సత్వరముగా అట్టి న్యాయస్థాన సమక్షమున [illegible]

(3) అట్టి న్యాయస్థానము, ఆ చర్యలను పరీక్షించి తాను ఆవశ్యకమని తలచు ఏదేని అదనపు సమాచారమును, లేక సాక్ష్యమును ఆ మేజిస్ట్రేటు నుండి కోరిన పిదప, మరియు ఆకర్షింపబడుటకు సంబంధిత వ్యక్తికి యుక్తమైన అవకాశమునిచ్చిన పిమ్మట, ఆ కేసులో తాను సబబని తలచునట్టి ఉత్తరువును ఈయవచ్చును:

అయితే, హామీ ఈయనందుకై ఏ వ్యక్తినైనను కారావాసములో ఉంచు కాలావధి (ఏదేని ఉన్నచో అది) మూడు సంవత్సరములకు మించరాదు.

(4) ఒకే చర్యానుక్రమములో ఇద్దరు, లేక అంతకెక్కువ మంది నుండి హామీ కోరబడియుండి, వారిలో ఏ ఒకరి విషయమునన్నైనను ఆ చర్యలు ఉపపరిచ్ఛేదము (2) క్రింద సెషన్సు న్యాయాధీశునకు నిర్దేశింపబడినచో, హామీ ఈయవలసినదిగా ఉత్తరువు చేయబడినట్టి వ్యక్తులలో ఎవరేని ఇతర వ్యక్తి యొక్క కేసు కూడ ఆ నిర్దేశములో చేర్చబడవలెను; అట్టి సందర్భములో అట్టి ఇతర వ్యక్తియొక్క కేసుకు కూడ ఉపపరిచ్ఛేదములు (2) మరియు (3)లలోని నిబంధనలు వర్తించును; అయితే, అతనిని కారావాసములో ఉంచదగు కాలావధి (ఏదేని ఉన్నచో), ఎంత కాలావధికై హామీ ఈయవలెనని అతనికి ఉత్తరువు ఈయబడినదో ఆ కాలావధిని మించరాదు.

(5) సెషన్సు న్యాయాధీశుడు, ఉప-పరిచ్ఛేదము (2) లేక ఉప-పరిచ్ఛేదము (4) క్రింద తన సమక్షమున ఉంచబడిన ఏవేని చర్యలను, తన వివేచనానుసారము, అదనపు సెషన్సు న్యాయాధీశునకుగాని, సహాయక సెషన్సు న్యాయాధీశునకుగాని బదిలీ చేయవచ్చును; అట్లు బదిలీ చేయబడినమీదట ఆ అదనపు సెషన్సు న్యాయాధీశుడు గాని సహాయక సెషన్సు న్యాయాధీశుడుగాని అట్టి చర్యల విషయమున ఈ పరిచ్ఛేదము క్రింద సెషన్సు న్యాయాధీశునకుగల అధికారములను వినియోగించవచ్చును.

(6) జైలు బాధ్యత గల అధికారికి హామీ ఈయజూపబడినచో, అతడు ఆ విషయమును ఉత్తరువు ఇచ్చినట్టి న్యాయస్థానమునకు, లేక మేజిస్ట్రేటుకు వెంటనే తెలియజేసి అట్టి న్యాయస్థానము, లేక మేజిస్ట్రేటు యొక్క ఉత్తరువులకై వేచియుండ వలెను.

(7) శాంతియుతముగ మెలగుటకై హామీ ఈయనందుకు విధింపబడు కారావాసము సాధారణమైనదై యుండవలెను.

(8) సత్ప్రవర్తనకై హామీ ఈయనందుకు విధింపబడు కారావాసము, చర్యలు 108వ పరిచ్ఛేదము క్రింద తీసికొనబడినవైనయెడల, సాధారణమైనదిగా యుండవలెను; చర్యలు 109వ పరిచ్ఛేదము, లేక 110వ పరిచ్ఛేదము క్రింద తీసికొనబడినవైనయెడల, ప్రతి యొక సందర్భములోను న్యాయస్థానము, లేక మేజిస్ట్రేటు ఆదేశించునట్లు కఠినమైనదిగానైనను, సాధారణమైనదిగానైనను ఉండవలెను.

హామీ ఈయనందుకై కారావాసములో ఉంచబడిన వ్యక్తులను విడుదలచేయు అధికారము.

123. (1) ఈ అధ్యాయమ్ము క్రింద హామీ ఈయనందుకై కారావాసములో ఉంచబడిన ఏ వ్యక్తినైనను విడుదల చేయుట వలన సమాజమునకు గాని ఎవరేని ఇతర వ్యక్తికి గాని సంకటము కలుగదని 117వ పరిచ్ఛేదము క్రింద కార్యపాలక మేజిస్ట్రేటుచే ఈయబడిన ఉత్తరువు సందర్భములో జిల్లా మేజిస్ట్రేటుగాని, ఏదేని ఇతర సందర్భములో ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుగాని అభిప్రాయపడినపుడెల్లను, అతడు అట్టి వ్యక్తిని ఉన్మోచితుని చేయవలెనని ఉత్తరువు నీయవచ్చును.

(2) ఈ అధ్యాయము క్రింద హామీ ఈయనందుకై ఏ వ్యక్తియైనను కారావాసములో ఉంచబడినపుడెల్లను, ఉన్నత న్యాయస్థానముగాని, సెషను న్యాయ స్థానముగాని ఆ ఉత్తరువు ఏదేని ఇతర న్యాయస్థానముచే ఈయబడినదైనయెడల 117వ పరిచ్ఛేదము క్రింద కార్యపాలక మేజిస్ట్రేటుచే ఈయబడిన ఉత్తరువు సందర్భములో జిల్లా మేజిస్ట్రేటు లేక ఏ ఇతర సందర్భములోనైనను ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు గాని ఆ హామీ మొత్తమునైనను, జామీనుదారుల సంఖ్యనైనను, ఎంత కాలావధికై హామీ కోరబడినదో ఆ కాలావధినైనను తగ్గించుము ఉత్తరువు నీయవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఈయబడిన ఉత్తరువు, అట్టి వ్యక్తిని, షరతులేవియు లేకుండగాని, అట్టి వ్యక్తి అంగీకరించు ఏవేని షరతులపైగాని ఉన్కోచితుని చేయవలెనని ఆదేశించవచ్చును.

అయితే, ఏ కాలావధిక్రై హామీని ఈయవలసినదిగా అట్టి వ్యక్తికి ఉత్తరువు ఈయబడినదో ఆ కాలావధి ముగిసినప్పుడు, విధింపబడిన ఏదేని షరతు అమలునందుండుట ఆగిపోవును.

(4) షరతుపూర్వకమైన ఉన్కోచనకు షరతులను రాజ్యప్రభుత్వము విహిత పరచవచ్చును.

(5) 117వ పరిచ్ఛేదము క్రింద కార్యపాలక మేజిస్ట్రేటుచే ఈయబడిన ఉత్తరువు సందర్భములో జిల్లా మేజిస్ట్రేటు, ఏదేని ఇతర సందర్భములో ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు, ఎవరి గురించియైనను ఉన్కోచన ఉత్తరువు ఇచ్చియుండి, ఆ ఉత్తరువు సంబంధమైన ఏదేని షరతు నెరవేర్చబడలేదని అతడుగాని అతని ఉత్తరాధికారిగాని, అభిప్రాయపడుచో అతడు ఆ ఉత్తరువును రద్దు చేయవచ్చును.

(6) షరతుపూర్వకమైన ఉన్కోచన ఉత్తరువు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద రద్దు చేయబడినప్పుడు, అట్టి వ్యక్తిని ఏ పోలీసు అధికారియైనను వారంటు లేకుండ అరెస్టు చేయవచ్చును, అటుపై, 117వ పరిచ్ఛేదము క్రింద కార్యపాలక మేజిస్ట్రేటుచే ఈయబడిన ఉత్తరువు సందర్భములో జిల్లా మేజిస్ట్రేటు సమక్షమున, లేక ఏదేని ఇతర సందర్భములో ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు సమక్షమున అతనిని హాజరు పరచవలెను.

(7) అట్టి వ్యక్తి మొట్టమొదట ఎంత కాలావధిపాటు కారాగారమునకు పంపబడినాడో, లేక కారాగారములో నిరోధింపబడుటకు ఉత్తరువు చేయబడినదో ఆ కాలావధిలో మిగిలియున్న భాగము (అట్టి మిగిలియున్న భాగము ఉన్కోచన యొక్క షరతుల ఉల్లంఘన తేదీకిని, అట్టి షరతులమీద ఉన్కోచన చేయబడనిచో ఏ తేదీన విడుదల చేయబడుటకు అతడు హక్కు కలిగియుండెడివాడో ఆ తేదీకిని మధ్యగల కాలావధికి సమానమగు కాలావధి అని భావింపబడెడు భాగము) విషయమున అతడు మొదటి ఉత్తరువు నిబంధనల ననుసరించి హామీ ఇచ్చిననే తప్ప, 117వ పరిచ్ఛేదము క్రింద కార్యపాలక మేజిస్ట్రేటుచే ఈయబడిన ఉత్తరువు సందర్భములో జిల్లా మేజిస్ట్రేటుగాని, ఏదేని ఇతర సందర్భములో ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుగాని అట్టి వ్యక్తిని అట్లు మిగిలియున్న కాలముపాటు కారావాసము ననుభవించుటక్రై కారాగారమునకు పంపవచ్చును.

(8) ఉప-పరిచ్ఛేదము (7) క్రింద కారాగారమునకు పంపబడిన వ్యక్తిని, మొదటి ఉత్తరువునిచ్చిన న్యాయస్థానమునకు లేక మేజిస్ట్రేటుకు గాని, దానియొక్క లేక అతని యొక్క ఉత్తరాధికారికిగాని, అట్టి ఉత్తరువు యొక్క నిబంధనల ననుసరించి పైన చెప్పబడినట్లు ఆ కాలావధిలో మిగిలియున్న భాగము విషయమున హామీనిచ్చిన మీదట ఎప్పుడైనను, 122వ పరిచ్ఛేదపు నిబంధనలకులోబడి, విడుదల చేయవలెను.

(9) ఉన్నత న్యాయస్థానము, లేక సెషన్సు న్యాయస్థానము తనచే ఈయబడిన ఏదేని ఉత్తరువు ననుసరించి, శాంతియుతముగ లేక సత్ప్రవర్తనముతో మెలగుటక్రై ఈ అధ్యాయము క్రింద నిష్పాదించబడిన ఏదేని బాండును, వ్యాసియుంచినట్టి తగిన కారణములనుబట్టి ఎప్పుడైనను రద్దు చేయవచ్చును; 117వ పరిచ్ఛేదము క్రింద కార్యపాలక మేజిస్ట్రేటుచే ఈయబడిన ఉత్తరువు సందర్భములో జిల్లా మేజిస్ట్రేటు, ఏదేని ఇతర సందర్భములో ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు తన ఉత్తరువు క్రింద, లేక తన జిల్లాలోని ఏదేని ఇతర న్యాయస్థానపు ఉత్తరువు క్రింద అట్టి బాండు నిష్పాదించబడియుండినయెడల అట్లు రద్దు చేయవచ్చును.

(10) ఈ అధ్యాయము క్రింద ఒక బాండును నిష్పాదించవలెనని ఉత్తరు వేయబడినప్పుడు ఎవరేని వ్యక్తి శాంతియుతమైన నడవడితో లేక సత్ప్రవర్తనతో మెలగుటకై జామానతు ఇచ్చిన జామీనుదారెవరైనను: అట్టి బాండును రద్దు చేయ వలసినదని, అట్టి ఉత్తరువును ఇచ్చిన న్యాయస్థానమునకు ఎప్పుడైనను దరఖాస్తు చేయవచ్చును, అట్టి దరఖాస్తు చేయబడినమీదట న్యాయస్థానము, తాను సబబని తలచునట్లు ఎవరి విషయమున అట్టి జామీనుదారుకు బాధ్యతకలదో ఆ వ్యక్తిని తన సమక్షమున హాజరుకావలెనని సమనునుగాని తన సమక్షమునకు తేబడవలెనని వారంటునుగాని జారీచేయవలెను.

బాండు కాలావధిలో మిగిలియున్న కాలావధి విషయమున హామీ ఇచ్చుట.

124. (1) ఎవరు హాజరగుటకు 121వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)నకు గల వినాయింపు క్రింద, లేక 123వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (10) క్రింద ఒక సమను, లేక వారంటు జారీ చేయబడినదో ఆ వ్యక్తి, మేజిస్ట్రేటు సమక్షమున లేక న్యాయస్థాన సమక్షమున హాజరైనప్పుడు, లేక సమక్షమునకు తేసికొనిరాబడినప్పుడు, ఆ మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము అట్టి వ్యక్తిచే నిష్పాదించబడిన బాండును రద్దు చేయవలెను, అట్టి బాండు కాలావధిలో మిగిలియున్న భాగము విషయమున మొదటి హామీవంటి హామీనే ఈయవలెనని అట్టి వ్యక్తికి ఉత్తరువు నీయవలెను.

(2) 120 నుండి 123 వరకు గల (ఈ రెంటిని కలుపుకొని) పరిచ్ఛేదముల నిమిత్తము, అట్టి ప్రతి ఉత్తరువును, 106వ పరిచ్ఛేదము క్రింద లేక, సందర్భాను సారముగ 117వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువయినట్లు భావించవలెను.

అధ్యాయము 9.

భార్యలు, బిడ్డలు మరియు తల్లిదండ్రుల భరణపోషణము కొరకు ఉత్తరువు.

భార్యలు, బిడ్డలు మరియు తల్లిదండ్రుల భరణ-పోషణము కొరకు ఉత్తరువు.

125. (1) ఏ వ్యక్తియైనను, తగినంత ఆర్థిక సోమత కలిగియుండియు-

(ఏ) స్వయం పోషణము చేసికొనలేని తన భార్యను, లేక

(బీ) వివాహమైనను కాకున్నను, స్వయంపోషణము చేసికొనలేని మైనరుగా వున్న తన ఔరస లేక అనౌరస బిడ్డను, లేక

(సీ) (వివాహితయైన కూతురు మినహా), మెజారిటీ ప్రాప్తించిన, ఏదేని శారీరక లేక మానసిక అవలక్షణము లేక గ్లానిని కారణముగ స్వయంపోషణము చేసికొనలేని తన ఔరస, అనౌరస బిడ్డను, లేక

(డీ) స్వయంపోషణము చేసికొనలేని తన తండ్రిని లేక తల్లిని

పోషించుటకు ఉపేక్షించినచో లేక నిరాకరించినచో అట్టి ఉపేక్ష, లేక నిరాకరణము రుజువైనమీదట, మొదటి తరగతి మేజిస్ట్రేటు, తాను సబబని తలచునట్లు, మొత్తము మీద అయిదు వందల రూపాయలకు మించని నెలసరి రేటు చొప్పున, అతని భార్య లేక అట్టి బిడ్డ, తండ్రి, లేక తల్లి యొక్క భరణ పోషణము కొరకు, నెలసరి బత్తెము చెల్లించవలెననియు, ఆ బత్తెమును ఆ మేజిస్ట్రేటు ఆయా సమయములందు ఇచ్చు ఆదేశముల ననుసరించి ఏ వ్యక్తికి చెల్లించవలెనని ఆ వ్యక్తికి చెల్లించ వలెననియు ఉత్తరువు నీయవచ్చును:

అయితే ఖండము (బీ)లో నిర్దేశింపబడిన మైనరు కూతురుకు వివాహమైన యెడల, ఆమె భర్తకు తగినంత ఆర్థిక సోమత లేదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, ఆమెకు మెజారిటీ ప్రాప్తించువరకు అట్టి బత్తెమును చెల్లించవలసినదని ఆమె తండ్రికి మేజిస్ట్రేటు ఉత్తరువు నీయవచ్చును.

వివరణము:- ఈ అధ్యాయము నిమిత్తము-

1875 లోని 9వ చట్టము. (ఏ) "మైనరు" అనగా, భారత మెజారిటీ చట్టము, 1875 (1875లోని 9వ చట్టము)లోని నిబంధనల క్రింద మెజారిటీ ప్రాప్తించినట్లు భావింపబడు వ్యక్తి అని అర్థము;

(బీ) "భార్య" అను పదపరిధిలో భర్తచే విడాకులీయబడి, లేక భర్తనుండి విడాకులు పొందియుండి, పునర్వివాహము చేసికొనని స్త్రీ చేరియుండును.

(2) అట్టి బత్తెము, ఆ ఉత్తరువు తేదీనుండి గాని, ఆ ఉత్తరువు ప్రకారము భరణపోషణమునకై దరఖాస్తు పెట్టుకొనబడిన తేదీనుండి చెల్లించవలసియున్నచో అట్టి తేదీనుండిగాని చెల్లింపబడదగియుండును.

(3) అట్లు ఉత్తరువు ఈయబడిన ఏ వ్యక్తియైనను, తగినంత కారణము లేకుండ అట్టి ఉత్తరువును పాటించనిచో, ఉత్తరువును ఉల్లంఘించినప్పుడెల్లను రావలసిన మొత్తమును జుర్మానాల వసూలుకై నిబంధింపబడిన రీతిలో, వసూలు చేయుటకై, ఎవరేని అట్టి మేజిస్ట్రేటు వారంటును జారీచేయవచ్చును; ఆ వారంటు అమలుపరచబడిన పిమ్మట, ప్రతి మాసమునకు చెల్లించవలసిన పూర్తి బత్తెము కొరకు, లేక అట్టి బత్తెములో చెల్లింపక మిగిలిన ఏదేని భాగముకొరకు అట్టి వ్యక్తికి, ఒక మాసముదాక ఉండ గల కాలావధిపాటు, లేక ఆ లోపు చెల్లింపు చేయబడినచో అట్టి చెల్లింపు చేయబడు వరకు కారావాస దండనను విధించవచ్చును:

అయితే ఈ పరిచ్ఛేదము క్రింద రావలసిన ఏదేని మొత్తము ఏ తేదీన రావలసి యున్నదో ఆ తేదీనుండి ఒక సంవత్సరము లోపల దాని వసూలుకై న్యాయస్థానమునకు దరఖాస్తు పెట్టుకొనబడిననే తప్ప, అట్టి మొత్తమును రాబట్టుటకై వారంటును దేనినీ జారీచేయరాదు.

అంతేకాక, అట్టి వ్యక్తి, తన భార్య తనతో కాపురముచేయు షరతుపై ఆమెను పోషింతుననగా ఆమె అతనితో కాపురము చేయుటకు నిరాకరించినచో, అట్టి నిరాకరణమునకు ఆమె తెలిపిన ఆధారములను పర్యాలోచించినమీదట, అట్లు నిరాకరించుటకు న్యాయమైన ఆధారము కలదని అట్టి మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, అట్టి వ్యక్తి అట్లు పోషింతునని అనినప్పటికిని, అట్టి మేజిస్ట్రేటు ఈ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువును ఈయవచ్చును.

వివరణము:- భర్త మరొక స్త్రీని వివాహము చేసికొనినచో లేక ఉంపుడుకత్తెను ఉంచుకొనినచో, అతని భార్య అతనితో కాపురము చేయుటకై నిరాకరించుటకు న్యాయమైన ఆధారము కలదని భావించవలసియుండును.

(4) ఏ భార్యయైనను వ్యభిచారిణిగా ఉంటున్నచో లేక తగినంత కారణమేదియు లేకుండ, తన భర్తతో కాపురము చేయుటకు నిరాకరించుచో, లేక వారు పరస్పర సమ్మతితో వేరువేరుగా నివసించుచున్నచో, ఈ పరిచ్ఛేదము క్రింద ఆమెకు తన భర్త నుండి బత్తెముపొందుటకు హక్కు ఉండదు.

(5) ఈ పరిచ్ఛేదము క్రింద తన కనుకూలమైన ఉత్తరువు పొందిన భార్య ఎవరైనను వ్యభిచారిణిగా ఉంటున్నదని, లేక భర్తతో కాపురము చేయుటకు తగినంత కారణము లేకుండ ఆమె నిరాకరించుచున్నదని, లేక పరస్పర సమ్మతితో వారు వేరువేరుగా నివసించుచున్నారని, రుజువు పరచబడినమీదట, మేజిస్ట్రేటు ఆ ఉత్తరువును రద్దుచేయవలెను.

ప్రక్రియ. 126. (1) 125వ పరిచ్ఛేదము క్రిందచర్యలను ఏ వ్యక్తిపైనైనను ఏ జిల్లాలో-

(ఏ) అతడు ఉన్నాడో, లేక

(బీ) అతడు నివసించుచున్నాడో, లేక అతని భార్య నివసించుచున్నదో, లేక

(సీ) అతడు తన భార్యతోగాని, సందర్భానుసారముగ, తన అనౌరస బిడ్డ యొక్క తల్లితోగాని కట్టుకడపటిసారి నివసించుచుండెనో—

ఆ జిల్లాలో జరుపవచ్చును.

(2) అట్టి చర్యలలో భరణము చెల్లించవలెనని ఎవరికి ఉత్తరువు నిచ్చుటకు ప్రతిపాదింపబడినదో ఆ వ్యక్తి సమక్షమునగాని, అతడు హాజరు కావలసిన అక్కర లేకుండ చేయబడిన సందర్భములో అతని ప్లీడరు సమక్షమునగాని సాక్ష్యమంతయు తీసికొని సమను కేసుల కొరకు విహితపరచిన రీతిగా వ్రాసియుంచవలెను:

అయితే, భరణము చెల్లింపవలెనని ఎవరికి ఉత్తరువు నిచ్చుటకు ప్రతిపాదింప బడినదో ఆ వ్యక్తి, ఆ ఉత్తరువు తామీలు జరుగకుండ బుద్ధిపూర్వకముగ తప్పించు కొనుచున్నాడని, లేక న్యాయస్థానమున హాజరగుటకు బుద్ధిపూర్వకముగ ఉపేక్షించు చున్నాడని మేజిస్ట్రేటుకు రూఢిఅయినచో ఆ మేజిస్ట్రేటు ఆ కేసును ఏకపక్షీయముగా ఆకర్ణించి నిర్ధారణ చేయుటకు ఉపక్రమించవచ్చును; అట్లు ఈయబడిన ఏదేని ఉత్తరువును అది ఈయబడిన తేదీనుండి మూడు మాసముల లోపల దరఖాస్తు పెట్టుకొనబడి సరియైన కారణము చూపబడినపుడు, ఎదిరి పక్షకారునకు ఖర్చులు చెల్లించవలెనను నిబంధనలతో సహా న్యాయమని, సముచితమని మేజిస్ట్రేటు భావించునట్టి నిబంధనలతో తోసిపుచ్చవచ్చును.

(3) 125వ పరిచ్ఛేదము క్రింది దరఖాస్తుల విషయమున చర్యతీసికొనుటలో, ఖర్చులను గూర్చి న్యాయమగునట్టి ఉత్తరువు నిచ్చుటకు న్యాయస్థానమునకు అధికారము ఉండును.

భత్యములో మార్పు.

127. (1) 125వ పరిచ్ఛేదము క్రింద నెలసరి భత్యమును పొందుచున్న ఎవరేని వ్యక్తియొక్క, లేక ఆ పరిచ్ఛేదము క్రింద తన భార్యకుగాని, బిడ్డకుగాని, తండ్రికిగాని, సందర్భానుసారముగా తల్లికిగాని నెలసరి భత్యమును చెల్లించవలెనని ఉత్తరువు ఈయబడిన ఎవరేని వ్యక్తియొక్క పరిస్థితులు మారినవని రుజువు పరచబడిన మీదట, మేజిస్ట్రేటు తాను సబబని తలచునట్లు ఆ భత్యపు మొత్తమును మార్చవచ్చును:

అయితే, అతడు ఆ భత్యమును పెచ్చించుచో, మొత్తము మీద అయిదు వందల రూపాయల నెలసరి రేటుకు మించరాదు.

(2) సమర్థ సివిలు న్యాయస్థాన నిర్ణయ పరిణామముగా 125వ పరిచ్ఛేదము క్రింద ఈయబడిన ఏదేని ఉత్తరువును రద్దుచేయవలెనని, లేక మార్చవలెనని మేజిస్ట్రేటుకు తోచినయెడల, అతడు తదనుసారముగ ఆ ఉత్తరువును రద్దుచేయ వలెను, లేక సందర్భానుసారముగ దానిని మార్చవలెను.

(3) భర్తచే విడాకులు ఈయబడిన, లేక భర్తనుండి విడాకులు పొందిన ఎవరేని స్త్రీకి అనుకూలముగ 125వ పరిచ్ఛేదము క్రింద ఏదేని ఉత్తరువు ఈయబడినయెడల, మేజిస్ట్రేటు—

(ఏ) అట్టి విడాకుల తేదీ తరువాత ఆ స్త్రీ పునర్వివాహము చేసికొనినదని తనకు రూఢియైనచో, ఆమెకు పునర్వివాహమైన తేదీనుండి అట్టి ఉత్తరువును రద్దు చేయవలెను;

(బీ) ఆ స్త్రీకి ఆమె భర్త విడాకులిచ్చినాడనియు, ఆ పక్షకారులకు వర్తించెడి ఏదేని ఆచారగతమైన లేక వ్యక్తికమైన శాసనమునను సరించి అట్టి విడాకులిచ్చినపుడు

చెల్లింపబడవలసిన పైకమును పూర్తిగా ఆమె, సదరు ఉత్తరువు తేదీకి పూర్వము గాని తరువాత గాని పొందినదనియు, తనకు రూఢియైనచో అట్టి ఉత్తరువును-

(i)అట్టి పైకము అట్టి ఉత్తరువుకు పూర్వమే చెల్లింపబడిన సందర్భములో, అట్టి ఉత్తరువును ఇచ్చిన తేదీనుండియు

(ii) ఏదేని ఇతర సందర్భములో, భర్తచే ఆ స్త్రీకి భరణము ఏ కాలావధి వరకు వాస్తవముగ చెల్లింపబడినదో ఆ కాలావధి ముగిసిన తేదీనుండియు

రద్దుచేయవలెను;

(సీ) ఆ స్త్రీ తన భర్తనుండి విడాకులు పొందియుండినదనియు, ఆమె విడాకులుపొందిన తరువాత భరణపోషణమునకుగల తన హక్కులను స్వచ్ఛందముగ వదలుకొనినదనియు తనకు రూఢియైనచో అట్లు వదలుకొనిన తేదీనుండి ఆ ఉత్తరువును రద్దుచేయవలెను.

(4) 125వ పరిచ్ఛేదము క్రింద నెలసరి బత్తెము పొందుటకు ఉత్తరువు ఈయబడిన వ్యక్తికి సివిలు న్యాయస్థానము ఏదేని భరణము, లేక కట్నము వసూలుకై ఏదేని డిక్రీ ఇచ్చు సమయమున, సదరు ఉత్తరువు ననుసరించి నెలసరి బత్తెముగా అట్టి వ్యక్తికి చెల్లింపబడిన, లేక అట్టి వ్యక్తి వసూలు చేసిన పైకమును లెక్కలోనికి తీసికొనవలెను.

భరణ-పోషణము కొరకు ఇచ్చిన ఉత్తరువును అమలుపరచుట.

128. భరణపోషణ ఉత్తరువు యొక్క నకలును, ఎవరికి అనుకూలముగ ఆ ఉత్తరువు ఈయబడినదో ఆ వ్యక్తికి, లేక అతని సంరక్షకుడెవరేని ఉన్నచో ఆ సంరక్షకునకు, లేక బత్తెము ఎవరికి చెల్లించవలసియున్నదో ఆ వ్యక్తికి మూల్య రహితముగ ఈయవలెను; అట్టి ఉత్తరువును, ఏ మేజిస్ట్రేటు అయినను ఎవరిపై ఆ ఉత్తరువు ఈయబడినదో ఆ వ్యక్తి ఉన్నట్టి ఏ స్థలములోనైనను అట్టి పక్షకారులు ఉత్తరువులోని పక్షకారులే అనియు, చెల్లించవలసిన బత్తెము చెల్లించబడ లేదనియు అట్టి మేజిస్ట్రేటుకు రూఢియైనపుడు, అమలుపరచవచ్చును.

అధ్యాయము 10.

పబ్లికు శాంతిభద్రతలను, పబ్లికు ప్రశాంతిని కాపాడుట.

ఏ. శాసనవిరుద్ధ సమావేశములు.

సివిలు బలమును ప్రయోగించి సమావేశమును చెదరగొట్టుట.

129. (1) ఎవరేని కార్యపాలక మేజిస్ట్రేటు, లేక పోలీసు సేషను బాధ్యతగల అధికారి, లేక అట్టి బాధ్యతగల అధికారి లేనప్పుడు సబ్ ఇన్స్పెక్టరు హోదాకంటె తక్కువ కాని హోదాగల ఎవరేని పోలీసుఅధికారి, ఏదేని శాసనవిరుద్ధ సమావేశమును, లేక ప్రజా శాంతికి భంగము కలిగించగల అయిదుగురు, లేక అంతకన్న ఎక్కువమంది వ్యక్తుల సమావేశమును, చెదిరిపోవలసినదిగా ఆజ్ఞాపించవచ్చును; అటుపై ఆ ప్రకారము చెదిరిపోవుట ఆ సమావేశపు సభ్యుల కర్తవ్యమైయుండును.

(2) అట్టి ఏదేని సమావేశము, అట్లు ఆజ్ఞాపింపబడిన మీదట చెదిరిపోనిచో, లేక అట్లు ఆజ్ఞాపించబడకుండియు, అది చెదిరిపోకూడదని నిశ్చయించుకున్నట్లు వ్యక్తమగు రీతిగా ప్రవర్తించినచో, ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడినట్టి ఎవరేని కార్యపాలక మేజిస్ట్రేటుగాని, పోలీసుఅధికారిగాని అట్టి సమావేశమును బలప్రయోగముతో చెదరగొట్టుటకు ఉపక్రమించవచ్చును; అట్టి సమావేశమును చెదరగొట్టు నిమిత్తమును అట్టి సమావేశమును చెదరగొట్టుటకైనను దానిలో కలిసియున్న వ్యక్తులను శాసనానుసారము శిక్షింపజేయుటకైనను వారిని, ఆవశ్యకమగుచో అరెస్టుచేసి పరిరోధించు

నిమిత్తమును సాయుధబలముల అధికారియై లేక సభ్యుడై అట్లు వ్యవహరించుచున్నట్టి వ్యక్తి కానట్టి ఏ పురుషుని సహాయమున్నెనను కోరవచ్చును.

సమావేశమును చెదరగొట్టుటకు సాయుధ బలములను ప్రయోగించుట.

130. (1) అట్టి ఏదేని సమావేశము అన్యథా చెదరగొట్టుటకు వీలుకానిదై పబ్లికు భద్రత కొరకు దానిని చెదరగొట్టుట ఆవశ్యకమైనచో, అచ్చట హాజరై ఉన్నవారిలో అత్యున్నత హోదా కలిగియున్న కార్యపాలక మేజిస్ట్రేటు ఆ సమావేశమును సాయుధ బలములచే చెదరగొట్టింపవచ్చును.

(2) అట్టి మేజిస్ట్రేటు, సాయుధ బలములకుచెందిన వ్యక్తుల సముదాయమునకు దేనికైనను ఆజ్ఞాపక అధికారిగానున్న వ్యక్తిని అతని ఆజ్ఞాధీనములలో ఉన్న సాయుధ బలముల సహాయముతో ఆ సమావేశమును చెదరగొట్టవలసినదిగాను, ఆ సమావేశములోని వారిలో ఎవరిని అరెస్టుచేసి పరిరోధించవలసినదని మేజిస్ట్రేటు ఆదేశించునో ఆ వ్యక్తులను, లేక ఆ సమావేశమును చెదరగొట్టుటకైనను అందలి వారిని శాసనానుసారముగ శిక్షింపజేయుటకైనను అరెస్టుచేసి పరిరోధించుట ఆవశ్యకమగునట్టి వ్యక్తులను అరెస్టుచేసి పరిరోధించవలసినదిగాను కోరవచ్చును.

(3) సాయుధ బలముల యొక్క అట్టి ప్రతి అధికారి, తాను సబబని తలచు రీతిగా అట్టి అభ్యర్థనను పాటించవలెను; కాని అట్లు చేయుటలో అతడు, ఆ సమావేశమును చెదరగొట్టుటకును అట్టి వ్యక్తులను అరెస్టుచేసి నిరోధించుటకును ఆవశ్యకమగునంత స్వల్పబలమును మాత్రమే ప్రయోగించి, కేవలము అందుకు ఆవశ్యకమగునంత స్వల్పహానిని మాత్రమే శరీరమునకును ఆస్తికిని కలిగించవలెను.

సమావేశమును చెదరగొట్టుటకు కొందరు సాయుధ బలముల అధికారుల అధికారము.

131. అట్టి ఏదేని సమావేశము వలన పబ్లికు భద్రతకు స్పష్టముగా అపాయము ఆసన్నమైయుండి ఎవరేని కార్యపాలక మేజిస్ట్రేటుకు తెలియపరుచుటకు వీలులేనపుడు, సాయుధబలములయొక్క ఎవరేని కమీషన్డ్ ఆఫీసరు లేక గజెటెడ్ ఆఫీసరు, తన ఆజ్ఞాధీనములలో ఉన్న సాయుధ బలముల సహాయముతో అట్టి సమావేశమును చెదరగొట్టవచ్చును, అట్టి సమావేశమును చెదరగొట్టుటకైనను దానిలోని వ్యక్తులను శాసనానుసారము శిక్షింపజేయుటకైనను వారిని అరెస్టుచేసి పరిరోధించవచ్చును; కాని, అతడు ఈ పరిచ్ఛేదము క్రింద వ్యవహరించుచున్నపుడు ఎవరేని కార్యపాలక మేజిస్ట్రేటుకు తెలియపరచుట అతనికి సాధ్యమగుచో అతడు, అట్లు తెలియపరచవలెను; అప్పటినుండి, అతడు అట్టి చర్యను కొనసాగించవలెనా, కొనసాగించ కూడదా అను దానిని గూర్చి ఆ మేజిస్ట్రేటు యొక్క అనుదేశములను పాటించవలెను.

పై పరిచ్ఛేదముల క్రింద చేయబడిన కార్యముల కొరకు అభియోగము తేబడకుండ రక్షణ.

132. (1) 129వ పరిచ్ఛేదము, 130వ పరిచ్ఛేదము, లేక 131వ పరిచ్ఛేదము క్రింద చేయబడినట్లు తాత్పర్యమిచ్చు ఏదేని కార్యమునకై ఏ వ్యక్తిపైనైనను–

(ఏ) అట్టి వ్యక్తి సాయుధ బలముల అధికారిగాని సభ్యుడుగాని అయినయెడల, కేంద్ర ప్రభుత్వపు మంజూరితో తప్ప,

(బీ) ఏదేని ఇతర సందర్భములో, రాజ్యప్రభుత్వపు మంజూరీతో తప్ప,

ఏ క్రిమినలు న్యాయస్థానములోను అభియోగము తేరాదు.

(2) (ఏ) సదరు పరిచ్ఛేదములలో దేనిక్రిందనైనను సద్భావపూర్వకముగ వ్యవహరించు ఏ కార్యపాలక మేజిస్ట్రేటుగాని, పోలీసు అధికారిగాని,

(బీ) 129వ పరిచ్ఛేదము, లేక 130వ పరిచ్ఛేదము క్రింది అభ్యర్థనను పాటించుటకై సద్భావపూర్వకముగ ఏదేని కార్యమును చేయు ఏ వ్యక్తిగాని,

(సీ) 131వ పరిచ్ఛేదము క్రింద సద్భావపూర్వకముగ వ్యవహరించుచున్న సాయుధ బలముల ఏ అధికారిగాని,

(డీ) తాను పాటించవలసిన ఏ ఉత్తరువునైనను పాటించుటకై ఏదేని కార్యమును చేయు సాయుధ బలముల సభ్యుడెవరుగాని,

తద్వారా ఏదేని అపరాధమును చేసినట్లు భావింపబడరాదు.

(3) ఈ పరిచ్ఛేదములోను, ఈ అధ్యాయములోని ప్ర పరిచ్ఛేదములలోను-

(ఏ) "సాయుధ బలములు" అనగా భూ బలములుగా పనిచేయుచున్న సైనిక, నౌకా మరియు వైమానిక బలములు అని అర్థము; మరియు ఆ పదబంధ పరిధియందు అట్లు పనిచేయుచు సంఘమునకు చెందినవైన ఏవేని ఇతర సాయుధ బలములు చేరియుండును;

(బీ) సాయుధ బలములకు సంబంధించి "అధికారి" అనగా సాయుధబలముల అధికారిగా, కమీషన్డ ఆఫీసరుగా లేక గజిటెడ్ ఆఫీసరుగా లేక వేతనము పొందుచున్న ఆఫీసరుగావున్న వ్యక్తి అని అర్థము; ఈ పదపరిధియందు జూనియర్ కమీషన్డ ఆఫీసరు, వారంటు ఆఫీసరు, పెట్టీ ఆఫీసరు, నాన్ కమీషన్డ ఆఫీసరు, మరియు నాన్ గజిటెడ్ ఆఫీసరు చేరియుందురు;

(సీ) సాయుధ బలములకు సంబంధించి "సభ్యుడు" అనగా సాయుధ బలములలో అధికారికానట్టి ఇతర వ్యక్తి అని అర్థము.

బీ. పబ్లికు న్యూసెన్సులు.

న్యూసెన్సు తొలగింపుకై షరతుపూర్వక ఉత్తరువు.

133. (1) పోలీసు అధికారి యొక్క రిపోర్టు గాని, ఇతర సమాచారముగాని అందినమీదట తాను సబబని తలచు సాక్ష్యము (ఏదేని ఉన్నచో) తీసికొని, ఎవరేని జిల్లా మేజిస్ట్రేటు, లేక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు, లేక ఈ విషయమున రాజ్యప్రభుత్వముచే ప్రత్యేకముగా అధికారమీయబడిన ఎవరేని ఇతర కార్యపాలక మేజిస్ట్రేటు-

(ఏ) శాసనవిరుద్ధమైన ఏదేని ఆటంకమున్నైనను, న్యూసెన్సున్నైనను ఏదేని పబ్లికు స్థలము నుండిగాని, ప్రజలచే శాసన సమ్మతముగా ఉపయోగింపబడుచున్న, లేక ఉపయోగింపబడదగు ఏదేని దారి, నది, లేక కాలువ నుండి గాని తొలగించవలెనని; లేక

(బీ) ఏదేని వ్యాపారము, లేక ఉపజీవికను నిర్వహించుటవలనన్నైనను ఏవేని సరుకులు లేక వ్యాపార వస్తువులను నిల్వజేయుటవలనన్నైనను సమాజము యొక్క ఆరోగ్యమునకు లేక శారీరక సౌఖ్యమునకు హాని కలుగుననియు, తత్పరిణామముగా అట్టి వ్యాపారమును లేక ఉపజీవికను నిషేధించవలెనని, లేక క్రమబద్ధపరచవలెనని, లేక అట్టి సరుకులు, లేక వ్యాపారవస్తువులను తొలగించవలెనని, లేక వాటిని నిల్వజేయుటను క్రమబద్ధపరచవలెనని; లేక

(సీ) అగ్ని ప్రమాదము లేక పేలుడు ప్రమాదము కలిగించగల ఏదేని భవనము యొక్క నిర్మాణమును లేక ఏదేని పదార్థము యొక్క వ్యయనమును నివారించవలెనని, లేక ఆపివేయవలెనని; లేక

(డీ) ఏదేని భవనము, డేరా, లేక కట్టడము, లేక ఏదేని చెట్టు పడివోవు స్థితిలో ఉన్నందున, తద్వారా ఆ పరిసరములలో నివసించుచున్న, లేక ఏ పనినైనను చేయుచున్న లేక అటు నుండి పోవుచున్న వ్యక్తులకు హాని కలుగవచ్చుననియు, అందువలన అట్టి భవనమును, డేరాను, లేక కట్టడమును తొలగించుట, మరమ్మతు చేయుటగాని, దానికి ఆలంబము కల్పించుటగాని, అట్టి చెట్టును తొలగించుట గాని దానికి ఆలంబము కల్పించుటగాని అవశ్యకమని; లేక

(ఈ) అట్టి ఏదేని దారి, లేక పబ్లికు స్థలమునకు ప్రక్కనగల ఏదేని చెరువు, బావి, లేక త్రవ్వకము వలన ప్రజలకు కలుగు అపాయమును నివారించు రీతిగా దాని చుట్టు కంచెవేయవలెనని; లేక

(ఎఫ్) ఏదేని అపాయకర జంతువును నాశనము చేయవలెనని, పరిరోధించ వలెనని, లేక అన్యథా మరేదైనను చేయవలెనని

భావించునపుడెల్లను అట్టి మేజిస్ట్రేటు, అట్టి ఆటంకము, లేక న్యూసెన్సు కలిగించు మున్న వ్యక్తినిగాని, అట్టి వ్యాపారము, లేక ఉపజీవికను సాగించుచున్న వ్యక్తినిగాని, అట్టి సరుకులు లేక వ్యాపార వస్తువులను నిల్వచేయుచున్న వ్యక్తినిగాని, అట్టి భవనము, డేరా, కట్టడము, పదార్థము, చెరువు, బావి, లేక త్రవ్వకము యొక్క సొంతదారైన, దాని స్వాధీనమును కలిగియున్న దాని నియంత్రణమును కలిగి యున్న వ్యక్తినిగాని, అట్టి జంతువు లేక చెట్టుకు సొంతదారైన లేక దాని స్వాధీనము కలిగియున్న వ్యక్తినిగాని ఈ క్రింది విధముగా కోరుచు, అనగా-

ఆ ఉత్తరువులో నియతము చేయబడిన గడువు లోపల-

(i) అట్టి ఆటంకమును, లేక న్యూసెన్సును తొలగించవలసినదనీ; లేక

(ii) అట్టి వ్యాపారమును, లేక ఉపజీవికను సాగించుటను మానివేయ వలసినదని, లేక ఆదేశించబడు రీతిగా దానిని త్రరలించవలసినదని లేక క్రమబద్ధపరచవలసినదని, లేక అట్టి సరుకులను, లేక వ్యాపార వస్తువులను తరలించవలసినదని, లేక ఆదేశించబడు రీతిగా వాటిని నిల్వచేయుటను క్రమబద్ధపరచవలసినదనీ; లేక

(iii) అట్టి భవన నిర్మాణము జరుగకుండమూడవలసినదని, లేక నిలిపివేయ వలసినదని, లేక అట్టి పదార్థము యొక్క వ్యయనమును మార్చ వలసినదనీ; లేక

(iv) అట్టి భవనము, డేరా, లేక కట్టడమును తొలగించవలసినదని, లేక మరమ్మతు చేయవలసినదని లేక దానికి ఆలంబము కల్పించవలసినదని, లేక అట్టి చెట్లనుతొలగించివేయవలసినదని లేక వాటికి ఆలంబము కల్పించవలసినదనీ; లేక

(v) అట్టి చెరువు, బావి, లేక త్రవ్వకమునకు చుట్టు కంచె వేయ వలసినదనీ; లేక

(vi) అట్టి అపాయకర జంతువును సదరు ఉత్తరువులో పొందుపరచిన రీతిగా నాశనము చేయవలసినదని, పరిరోధించవలసినదని, లేక మరేమైనను చేయవలసినదనీ;

లేక, అతనికి అట్లు చేయుటకు అభ్యంతరమున్నచో, తన సమక్షమునగాని తనకు అధీనస్థుడైన ఎవరేని ఇతర కార్యపాలక మేజిస్ట్రేటు సమక్షమునగాని ఆ ఉత్తరువు ద్వారా నియతము చేయబడిన సమయములోను, స్థలములోను హాజరై, ఆ ఉత్తరువు నెందుకు ఖరారు చేయకూడదో సంజాయిషీని ఇందు ఇటు పిమ్మట నిబంధించబడు రీతిలో ఈయవలసినదనీ;

షరతుపూర్వక ఉత్తరువు నీయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద మేజిస్ట్రేటు తగురీతిగా ఇచ్చిన ఉత్తరువేదియు ఏ సివిలు న్యాయస్థానములోను వివాదాస్పదము కారాదు.

వివరీకరణము:-"పబ్లికుస్థలము" అను పదబంధపరిధిలో రాజ్యమునకు చెందిన ఆస్తి, శిబిర మైదానములు, పారిశుద్ధ్యము లేక వినోదార్థము వదలిన మైదానములు కూడ చేరియుండును.

ఉత్తరువును తామీలు చేయుట లేక అధిసూచించుట.

134. (1) ఉత్తరువుకు గురియైన వ్యక్తిపై, ఆ ఉత్తరువును, సమనుల తామీలుకొరకు ఇందులో నిబంధించిన రీతిలో ఆచరణ సాధ్యమైనచో తామీలు చేయ వలెను.

(2) అట్టి ఉత్తరువును అట్లు తామీలు చేయుటకు వీలుకానిచో, దానిని, నియమముల ద్వారా రాజ్యప్రభుత్వము ఆదేశించునట్టి రీతిలో అధిప్రఖ్యానమును ప్రచురించుట ద్వారా అధిసూచించవలెను; దాని నకలునొక దానిని అట్టి వ్యక్తికి ఆ సమాచారము నందజేయుటకు మిక్కిలి ఉపయుక్తమైన స్థలము, లేక స్థలములలో అంటించవలెను.

ఉత్తరువుకు గురియైన వ్యక్తి దానిని పాటింపవలసి యుండుట లేక సంజాయిషీ ఈయవలసి యుండుట.

135. ఆ ఉత్తరువుకు గురియైన వ్యక్తి–

(ఏ) తద్ద్వారా ఆదేశింపబడినట్టి కార్యమును ఆ ఉత్తరువులో నిర్దిష్టమైన గడువు లోపలను అట్టి రీతిగాను నిర్వర్తించవలెను; లేక

(బీ) అట్టి ఉత్తరువుననుసరించి హాజరై దానిపై తన సంజాయిషీ ఈయవలెను.

అతడు అట్లు చేయకుండినచో పరిణామములు.

136. అట్టి వ్యక్తి అట్టి కార్యమును నిర్వర్తించనిచో, లేక హాజరై సంజాయిషీ ఈయనిచో, అతడు భారత శిక్షాస్మృతి (1860 లోని 45వ చట్టము) యొక్క 188వ పరిచ్ఛేదములో తద్విషయమై విహితపరచిన శాస్తికి పాత్రుడగును మరియు ఆ ఉత్తరువు ఖరారు చేయబడును.

సార్వజనిక హక్కు లేదనిన యెడల ప్రక్రియ.

137. (1) ఏదేని దారి, నది, కాలువ, లేక స్థలమును ఉపయోగించుటలో ప్రజలకు కలుగు ఆటంకము, న్యూసెన్సు, లేక అపాయమును నివారించు నిమిత్తమై 133వ పరిచ్ఛేదము క్రింద ఏదేని ఉత్తరువు ఈయబడినయెడల, ఆ ఉత్తరువుకు గురియైన వ్యక్తి తన సమక్షమున హాజరైన మీదట, మేజిస్ట్రేటు ఆ దారి, నది, కాలువ, లేక స్థలము విషయమున ఆ వ్యక్తి సార్వజనిక హక్కు లేదనుచున్నాడా అను దానిని గూర్చి అతనిని ప్రశ్నించవలెను. అతడు లేదనినచో, మేజిస్ట్రేటు 138వ పరిచ్ఛేదము క్రింద చర్య తీసికొనుటకు ముందుగా ఆ విషయమును గురించి పరిశీలించ వలెను.

(2) అట్టి పరిశీలనలో సార్వజనిక హక్కు లేదనుటను సమర్థించెడి నమ్మదగిన సాక్ష్యమేదేని ఉన్నదని మేజిస్ట్రేటు నిశ్చయించినచో, అతడు, అట్టి హక్కు ఉన్నదా అను విషయమును సమర్థ న్యాయస్థానము నిర్ణయించునంతవరకు, ఆ చర్యలను నిలిపివేయ వలెను; అట్టి సాక్ష్యమేదియు లేదని అతడు నిశ్చయించినచో, అతడు 138వ పరిచ్ఛేదములో విహితపరచినట్లు చర్యను నడిపించవలెను.

(3) మేజిస్ట్రేటుచే ఉప–పరిచ్ఛేదము (1) క్రింద ప్రశ్నింపబడిన మీదట, అందు నిర్దేశింపబడిన స్వభావముగల సార్వజనికమైన హక్కు లేదనని వ్యక్తికి, లేక అట్లు లేదనినను దానిని సమర్థించెడి నమ్మదగిన సాక్ష్యమును ఈయజాలని వ్యక్తికి ఆ తరువాతి చర్యలలో ఆ హక్కు లేదనుటకు అనుజ్ఞ నొసగరాదు.

అతడు సంజాయిషీ ఇచ్చుటకు హాజరైన సందర్భములో ప్రక్రియ.

138. (1) 133వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువుకు గురియైన వ్యక్తి హాజరై, ఆ ఉత్తరువు విషయమున సంజాయిషీ ఇచ్చినచో, మేజిస్ట్రేటు, సమన్ల కేసులో వలెనే ఆ విషయములో సాక్ష్యమును తీసికొనవలెను.

(2) ఆ ఉత్తరువు మొట్ట మొదట ఈయబడినట్లే గాని తాను ఆవశ్యకమని భావించు మార్పుతోగాని, యుక్తమైనదనియు, సముచితమైనదనియు మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, ఆ ఉత్తరువును మార్పు లేకుండగాని సందర్భానుసారముగ, అట్టి మార్పుతో గాని ఖరారు చేయవలెను.

(3) మేజిస్ట్రేటు అట్లు అభిప్రాయపడనిచో, ఆ విషయములో ఆ తదుపరి చర్యలను వేటిని తీసికొనరాదు.

స్థానిక దర్యాప్తును జరుపవలెననియు, నిపుణుని పరీక్షించవలెననియు ఆదేశించుటకు మేజిస్ట్రేటుకు గల అధికారము.

139. మేజిస్ట్రేటు, 137వ పరిచ్ఛేదము లేక 138వ పరిచ్ఛేదము క్రింది పరిశీలన నిమిత్తమై–

(ఏ) తాను యోగ్యుడనితలచు వ్యక్తిని స్థానిక దర్యాప్తు జరుపుమని ఆదేశించవచ్చును; లేక

(బీ) ఒక నిపుణుని సమనుచేసి పరీక్షించవచ్చును.

వ్రాతమూలకమైన అనుదేశములు మొదలైనవి అందజేయుటకు మేజిస్ట్రేటుకు గల అధికారము.

140. (1) మేజిస్ట్రేటు, 139వ పరిచ్ఛేదము క్రింద స్థానిక దర్యాప్తు చేయవలసినదని ఎవరేని వ్యక్తిని ఆదేశించినయెడల, ఆ మేజిస్ట్రేటు–

(ఏ) అట్టి వ్యక్తికి మార్గదర్శకముగ నుండుటకు ఆవశ్యకమగు వ్రాతమూలకమైన అనుదేశములను అతనికి అందజేయవచ్చును;

(బీ) ఆ స్థానిక దర్యాప్తుకు ఆవశ్యకమగు వ్యయము నంతటినిగాని అందలి ఏదేని భాగమునుగాని ఎవరు చెల్లించవలెనో ప్రఖ్యానించవచ్చును;

(2) అట్టి వ్యక్తి యొక్క నివేదికను ఆ కేసులో సాక్ష్యముగా చూడవచ్చును.

(3) మేజిస్ట్రేటు 139వ పరిచ్ఛేదము క్రింద నిపుణుని సమనుచేసి పరీక్షించిన యెడల, అట్లు సమనుచేసి పరీక్షించుటకైన ఖర్చులను ఎవరు చెల్లించవలెనో ఆదేశించవచ్చును.

ఉత్తరువు ఖాయముచేయబడిన మీదట ప్రక్రియ మరియు దానిని పాటించనివో పరిణామములు. 1860 లోని 45వ చట్టము.

141. (1) ఏదేని ఉత్తరువు 136వ పరిచ్ఛేదము, లేక 138వ పరిచ్ఛేదము క్రింద ఖరారు చేయబడినప్పుడు, మేజిస్ట్రేటు ఆ ఉత్తరువుకు గురియైన వ్యక్తికి దానిని గురించి నోటీసును ఈయవలెను; ఆ ఉత్తరువు ఏ కార్యమును చేయవలసినదని ఆదేశించినదో ఆ కార్యమును ఆ నోటీసులో నియతము చేయబడిన గడువులోపల చేయవలసినదని అతనిని కోరవలెను; ఆ ఉత్తరువును పాటించనివో అతడు, భారత శిక్షాస్మృతియొక్క 188వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద శాస్తికి పాత్రుడగునని కూడ అతనికి తెలియజేయవలెను.

(2) నియతము చేయబడిన గడువులోపల అట్టి కార్యము చేయబడనిచో, మేజిస్ట్రేటు దానిని చేయించి దానిని చేయుటకైన ఖర్చులను ఏదేని భవనమును, సరుకులను, లేక (తన ఉత్తరువు ద్వారా తొలగింపబడిన) ఇతర ఆస్తిని విక్రయించుట ద్వారా, లేక అట్టి మేజిస్ట్రేటు యొక్క స్థానిక అధికారితా పరిధిలోనిదైనను, వెలుపలిదైనను అట్టి వ్యక్తి యొక్క ఏదేని ఇతర చరాస్తిని కరస్థముచేసి విక్రయించుట ద్వారా రాబట్టుకొనవచ్చును; మరియు ఆ ఇతర ఆస్తి అట్టి అధికారితా పరిధికి వెలుపలిదైనచో, జప్తు చేయబడవలసిన ఆస్తి ఎవరి స్థానిక అధికారితా పరిధిలో ఉండునో ఆ మేజిస్ట్రేటుచే ఆ ఉత్తరువుపై పీటీ వ్రాయబడిన మీదట ఆ ఆస్తిని జప్తుచేసి విక్రయించుటకు ఆ ఉత్తరువు ప్రాధికారమొసగవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద సద్భావపూర్వకముగ చేయబడిన ఏ విషయమును గూర్చియైనను దావా ఏదియూ ఉండరాదు.

పరిశీలనము జరుపబడులోపు వ్యాదేశము.

142. (1) 133వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువును ఇచ్చు మేజిస్ట్రేటు, అందలి విషయము నిర్ధారణ చేయబడులోపున, జనులకు ఆసన్నమైన అపాయమునుగాని తీవ్రమైన హానినిగాని నివారించుటకు వెంటనే చర్యలు తీసికొనవలెనని భావించినచో, అతడు, అట్టి అపాయము కలుగకుండజూచుటకు, లేక హానిని నివారించుటకు ఆవశ్యకమగు వ్యాదేశమును, ఆ ఉత్తరువుకు గురియైన వ్యక్తికి జారీచేయవచ్చును.

(2) అట్టి వ్యక్తి తక్షణమే అట్టి వ్యాదేశమును పాటించనిచో, ఆ మేజిస్ట్రేటు అట్టి అపాయము కలుగకుండ జూచుటకు లేక అట్టి హానిని నివారించుటకు తాను సబబని తలచునట్టి పద్ధతులను తానే ఉపయోగించవలెను లేక ఉపయోగింపజేయవలెను.

(3) మేజిస్ట్రేటుచే ఈ పరిచ్ఛేదము క్రింద సద్భావముతో చేయబడిన ఏ విషయమును గూర్చియైనను దావా ఏదియు ఉండరాదు.

పబ్లికు న్యూసెన్సును తిరిగి చేయుటను లేక కొనసాగింపుటను మేజిస్ట్రేటు నిషేధించ వచ్చును. 1860 లోని 45వ చట్టము.

143. జిల్లా మేజిస్ట్రేటు, లేక సబ్-డివిజినలు మేజిస్ట్రేటు, లేక రాజ్య ప్రభుత్వముచే గాని, జిల్లా మేజిస్ట్రేటుచేగాని ఈ విషయమై అధికారము ఈయబడిన ఎవరేని ఇతర కార్యపాలక మేజిస్ట్రేటు, భారత శిక్షాస్మృతిలో గాని, ఏదేని ప్రత్యేక లేక స్థానిక శాసనములోగాని నిర్వచింపబడినట్టి ఏదేని పబ్లికు న్యూసెన్సును తిరిగి చేయ కూడదని, లేక కొనసాగించకూడదని ఏ వ్యక్తికైనను ఉత్తరువు ఈయవచ్చును.

సి. - న్యూసెన్సు, లేక ఆశంకిత అపాయమును గురించిన అర్జంటు కేసులు.

న్యూసెన్సును, లేక ఆశంకిత అపాయమును గురించిన అర్జంటు కేసులలో ఉత్తరువులను జారీచేయు అధికారము.

144. (1) జిల్లా మేజిస్ట్రేటు యొక్క, సబ్-డివిజనలు మేజిస్ట్రేటు యొక్క లేక రాజ్యప్రభుత్వముచే ఈ విషయమై ప్రత్యేకముగా అధికారమీయబడిన ఎవరేని ఇతర కార్యపాలక మేజిస్ట్రేటు యొక్క అభిప్రాయములో ఈ పరిచ్ఛేదము క్రింద చర్య తీసుకొనుటకు దానంత ఆధారము ఉండి, తక్షణ నివారణ, లేక శీఘ్ర ప్రత్యపాయము వాంఛనీయమైన సందర్భములలో, ఆ కేసులో ప్రధానమైన సంగతులను తెలుపుచు 134వ పరిచ్ఛేదపునిబంధనల ప్రకారము తామీలు చేయబడు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఏ వ్యక్తినైనను ఒకానొక కార్యమును చేయవలదని లేక అతని స్వాధీనములోగాని, నిర్వహణ క్రిందగాని ఉన్నట్టి ఒకానొక ఆస్తి విషయమున ఒకానొక ఏర్పాటు చేయవలసినదని ఆదేశించుట వలన, శాసనసమ్మతముగా మెలగుచున్న ఏవరేని వ్యక్తికి ఆటంకమును, చీకాకును లేక హానినిగాని మనుష్య ప్రాణమునకు, ఆరోగ్యమునకు, లేక భద్రతకు అపాయమునుగాని, పబ్లికు ప్రశాంతికి అంతరాయమునుగాని, దొమ్మినిగాని, జగడమునుగాని, నివారించవచ్చునని లేక నివారించుటకు వీలు ఏర్పడునని అట్టి మేజిస్ట్రేటు భావించుచో, ఆ మేజిస్ట్రేటు అట్టి ఆదేశమును ఈయవచ్చును.

(2) అత్యవసర సందర్భములలోను, లేక ఆ ఉత్తరువుకు గురియైన వ్యక్తిపై తగిన గడువులోపల నోటీసును తామీలు చేయుటకు వీలులేనట్టివిగా పరిస్థితులున్న సందర్భములలోను ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువును ఏకపక్షీయముగా ఈయవచ్చును.

(3) ఒకానొక వ్యక్తినిగాని, ఒకానొక స్థలము, లేక ప్రాంతములో నివసించుచున్న వ్యక్తులనుగాని, ఎల్లరు జనులు ఒకానొక స్థలమునకు లేక ప్రాంతమునకు తరచుగా పోవుచున్నప్పుడు, లేక అట్టి స్థలమును, లేదా ప్రాంతమును సందర్శించుచున్నప్పుడు వారందరినిగాని ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువుకు గురిచేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువు ఏదియు, అది ఈయబడినప్పటి నుండి రెండు మాసములకు మించి అమలులో ఉండరాదు.

అయితే, మనుష్య ప్రాణమునకు, ఆరోగ్యమునకు, లేక భద్రతకు కలుగు అపాయమును నివారించుటకుగాని, దొమ్మిని, లేక ఏదేని జగడమును నివారించుటకు గాని అట్లు ఆదేశించుట ఆవశ్యకమని రాజ్యప్రభుత్వము భావించినచో, అధిసూచన ద్వారా, ఈ పరిచ్ఛేదము క్రింద మేజిస్ట్రేటుచే ఈయబడిన ఉత్తరువు కాలావధి, అట్టి ఆదేశము లేకుండినచో ఏ తేదీన ముగిసియుండెడిదో ఆ తేదీ నుండి ఆరు మాసములకు మించకుండ, సదరు అధిసూచనలో నిర్దిష్టపరచబడు అదనపు కాలావధి వరకు ఆ ఉత్తరువు అమలులో ఉండవలెనని రాజ్యప్రభుత్వము ఆదేశించవచ్చును.

(5) ఎవరేని మేజిస్ట్రేటు, తనచేగాని, తనకు అధీనస్థుడైన ఎవరేని మేజిస్ట్రేటుచే గాని, తన పూర్వాధికారిచే గాని ఈ పరిచ్ఛేదము క్రింద ఈయబడిన ఏదేని ఉత్తరువును తనంత తానుగా గాని, వ్యథిత వ్యక్తి దరఖాస్తు పెట్టుకొనిన మీదటగాని రద్దుచేయవచ్చును, లేక మార్చవచ్చును.

(6) రాజ్యప్రభుత్వము, తనచే ఉప-పరిచ్ఛేదము (4) యొక్క వినాయింపు ఖండము క్రింద ఈయబడిన ఏదేని ఉత్తరువును తనంతతానుగా గాని, వ్యధిత వ్యక్తి దరఖాస్తు పెట్టుకొనిన మీదట గాని రద్దుచేయవచ్చును, లేక మార్చవచ్చును.

(7) ఉప-పరిచ్ఛేదము (5), లేక ఉపపరిచ్ఛేదము (6) క్రింద ఏదేని దరఖాస్తు అందిన యెడల, మేజిస్ట్రేటు, లేక సందర్భానుసారముగ రాజ్యప్రభుత్వము తన సమక్షమున ఆ దరఖాస్తుదారు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆ ఉత్తరువు ఎందుకు చేయరాదో సంజాయిషీ యిచ్చుకొనుటకు శీఘ్రముగా అవకాశము ఈయవలెను. ఆ మేజిస్ట్రేటు, లేక సందర్భానుసారముగ రాజ్యప్రభుత్వము ఆ దరఖాస్తును పూర్తిగ గాని, అందు కొంత భాగమును గాని త్రోసివేసినచో ఆ మేజిస్ట్రేటు, లేక ప్రభుత్వము అట్లు చేయుటకు గల కారణములను వ్రాసియుంచవలెను.

డి. స్థిరాస్తిని గూర్చిన వివాదములు.

భూమికిగాని, నీటికిగాని సంబంధించిన వివాదము శాంతికిభంగము కలిగించగలదైన యెడల ప్రక్రియ.

145. (1) పోలీసు అధికారి యొక్క రిపోర్టునుబట్టి గాని, ఇతర సమాచారమునుబట్టి గాని, ఎవరేని కార్యపాలక మేజిస్ట్రేటు తన స్థానిక అధికారితా పరిధిలోని ఏదేని భూమికి, లేక నీటికి, లేక వాటి హద్దులకు సంబంధించిన వివాదమేదైనను శాంతికి భంగముకలిగించగలదిగా ఉన్నట్లు అభిప్రాయపడినపుడెల్లను, అతడు, తాను అట్లు అభిప్రాయపడుటకు గల ఆధారములను వ్రాతమూలకముగా తెలుపుచు, అట్టి వివాదముతో సంబంధముగల పక్షకారులను తన న్యాయస్థానమునకు స్వయముగ గాని, ప్లీడరు ద్వారా గాని ఒక నిర్దిష్ట తేదీన, నిర్దిష్ట సమయమున హాజరు కావలసిన దనియు, ఆ వివాద విషయ వస్తువు వాస్తవముగ ఎవరి స్వాధీనములో ఉన్నదను సంగతిని గూర్చి తమ తమ క్లెయిములను తెలుపు లిఖిత కథనములను దాఖలు చేయవలసినదనియు ఉత్తరువును ఈయవలెను.

(2) ఈ పరిచ్ఛేదము నిమిత్తము "భూమి, లేక నీరు" అను పదబంధపరిధిలో భవనములు, మార్కెట్లు, మత్స్యక్షేత్రములు, పంటలు, లేక ఇతర భూ ఫల సాయములు, మరియు ఏదేని అట్టి ఆస్తి యొక్క భాటకములు (రెంట్లు) లేక లాభములు చేరియుండును.

(3) ఆ ఉత్తరువు యొక్క నకలు నొకదానిని, ఆ మేజిస్ట్రేటు ఏ వ్యక్తి, లేక వ్యక్తులపై తామీలు చేయవలసినదని ఆదేశించునో ఆ వ్యక్తి, లేక వ్యక్తులపై సమనుల తామీలు కొరకు ఈ స్మృతి ద్వారా నిబంధింపబడిన రీతిగా తామీలు చేయవలెను. కనీసము ఒక నకలును వివాద విషయ వస్తువు వద్ద లేక తత్సమీపమున స్పష్టముగా కనుపించు ఏదేనొక స్థలమునందు అంటించుట ద్వారా ప్రకటించవలెను.

(4) మేజిస్ట్రేటు, అటుపై వివాద విషయ వస్తువు యొక్క స్వాధీనమునకై పక్షకారులలో ఎవరికైనను గల హక్కు యొక్క గుణాగుణములతోగాని, వారి క్లెయిములతో గాని ప్రసక్తి లేకుండా, దాఖలు చేసిన కథనములను పరిశీలించి, ఆ పక్షకారుల విన్నపములను ఆకర్ణించి, వారు తెచ్చునట్టి సమస్త సాక్ష్యమును స్వీకరించి, తాను ఆవశ్యకమని తలచునట్టి ఏదేని అదనపు సాక్ష్యము ఉన్నచో దానిని తీసికొని, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద తనచే ఈయబడిన ఉత్తరువు తేదీన ఆ వివాద విషయవస్తువు ఏ పక్షకారుని స్వాధీనమునందైనను ఉండెనా, ఉన్నచో ఏ పక్షకారుని స్వాధీనము నందుండెను అనుదానిని, సాధ్యమైనచో, నిర్ణయించవలెను:

అయితే, పోలీసు అధికారి యొక్క రిపోర్టు, లేక ఇతర సమాచారము మేజిస్ట్రేటుకు అందిన తేదీకి అవ్యవహిత పూర్వము రెండు మాసములలోగాని, ఆ తేదీ తరువాత, ఉపపరిచ్ఛేదము (1) క్రింద తన ఉత్తరువు తేదీకి పూర్వము గాని ఎవరేని పక్షకారు స్వాధీనము నుండి వివాద విషయవస్తువు బలవంతముగాను, అక్రమముగాను

తొలగింపబడెనని మేజిస్ట్రేటుకు తోచినచో అతడు, అట్లు స్వాధీనమును కోల్పోయిన పక్షకారునికి ఉపపరిచ్ఛేదము (1) క్రింద తన ఉత్తరువు తేదీన స్వాధీనము ఉన్నట్లు భావించవచ్చును.

(5) అట్లు హాజరు కావలసినదిగా కోరబడిన ఎవరేని పక్షకారుగాని, పైత బద్దుడ్డెయున్న ఎవరేని ఇతర వ్యక్తిగాని, పైన చెప్పబడిన వివాదమేదియు అపుడు లేదని లేక మునుపును లేకుండెనని నిరూపించుటను ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు నివారించదు; అట్లు నిరూపింపబడిన సందర్భములో, మేజిస్ట్రేటు తన సదరు ఉత్తరువును రద్దుచేసి, దానిపై తదుపరి చర్యలన్నిటిని నిలిపివేయవలెను. కాని, అట్లు రద్దు అగుటకు లోబ్బెయుండి ఉపపరిచ్ఛేదము (1) క్రింద మేజిస్ట్రేటుచే ఈయబడిన ఉత్తరువు అంతిమమైనదై యుండును.

(6) (ఏ) పక్షకారులలో నొకరు, సదరు విషయ వస్తువు యొక్క స్వాధీనమును కలిగియుండెనని, లేక ఉపపరిచ్ఛేదము (4) యొక్క వినాయింపు ఖండము క్రింద అట్టి స్వాధీనమును కలిగియున్నట్లుగా భావింపబడవలెనని మేజిస్ట్రేటు నిర్ణయించినచో అతడు, అట్టి పక్షకారు తగు శాసనానుక్రమములో అందుండి తొలగింపబడు వరకు అట్టి స్వాధీనమును కలిగియుండుటకు హక్కు కలిగియున్నట్లు ప్రఖ్యానించుచును అట్లు తొలగింపబడువరకు అట్టి స్వాధీనమునకు అంతరాయమును నిషేధించుచును, ఉత్తరువును జారీచేయవలెను; అతడు ఉపపరిచ్ఛేదము (4) యొక్క వినాయింపు ఖండము క్రింద చర్య తీసికొనునప్పుడు ఏ పక్షకారుని స్వాధీనము నుండి వివాద విషయవస్తువు బలవంతముగను, అక్రమముగను తొలగింపబడినదో ఆ పక్షకారునకు అట్టి స్వాధీనమును తిరిగి ఇప్పించవచ్చును.

(బీ). ఈ ఉపపరిచ్ఛేదము క్రింద ఈయబడిన ఉత్తరువును ఉపపరిచ్ఛేదము (3)లో తెలుపబడిన రీతిగా తామీలు చేసి ప్రకటించవలెను.

(7) అట్టి ఏదేని చర్యలోని పక్షకారుడెవరైనను మరణించినపుడు, మేజిస్ట్రేటు, మృతుడైన పక్షకారుని శాసనిక ప్రతినిధిని ఆ చర్యలో పక్షకారునిగా చేర్పించి అటుపై ఆ పరిశీలనను కొనసాగించవలెను; మృతుడైన పక్షకారునికి అట్టి చర్యల నిమిత్తమై శాసనిక ప్రతినిధి ఎవరను ప్రశ్న ఏదేని ఉత్పన్నమైనచో, మృతుడైన పక్షకారుని యొక్క ప్రతినిధులమని క్లెయిముచేయు వ్యక్తులందరిని చర్యలో పక్షకారులుగా చేర్చవలెను.

(8) ఈ పరిచ్ఛేదము క్రింద తన సమక్షమున జరుపబడుచున్న ఏదేని చర్యలో వివాద విషయవస్తువుగా ఉన్న ఆస్తి వలని ఏదేని పంట, లేక ఇతర ఫలసాయము శీఘ్రముగాను, సహజముగాను చెడిపోవునదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, అతడు, ఆ ఆస్తి యొక్క సముచిత అభిరక్ష, లేక విక్రయమునకై ఉత్తరువును ఇచ్చి, పరిశీలన పూర్తియైన మీదట, అట్టి ఆస్తియొక్క లేక దాని విక్రయపు రాబడి యొక్క వ్యయనమునకు తాను సబబని తలచినట్టి ఉత్తరువును ఈయవలెను.

(9) ఈ పరిచ్ఛేదము క్రింది చర్యల యొక్క ఏ దశయందైనను ఉభయ పక్షకారులలో ఎవరైనను దరఖాస్తు పెట్టుకొనిన మీదట, తాను సబబని తలచినచో, ఎవరేని సాక్షిని హాజరు కావలసినదని గాని, ఏదేని దస్తావేజును లేక వస్తువును దాఖలు చేయవలసినదని గాని ఆదేశించుచు మేజిస్ట్రేటు అతనికి సమనును జారీచేయవచ్చును.

(10) ఈ పరిచ్ఛేదము లోని దేదియు 107వ పరిచ్ఛేదము క్రింద చర్య తీసికొనుటకై మేజిస్ట్రేటుకు గల అధికారములకు భంగము కలిగించునదిగా భావింపబడరాదు.

వివాద విషయ వస్తువును జప్తుచేయుటకును, రిసీవరును నియమించుటకును అధికారము.

146. (1) 145వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువును ఇచ్చిన పిమ్మట ఎప్పుడైనను, మేజిస్ట్రేటు ఆ కేసు అత్యవసరమైనదిగా భావించినచో, లేక 145వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడినట్టి స్వాధీనము పక్షకారులలో ఎవరికిని లేదని నిర్ణయించినచో, లేకే వారిలో ఎవరికి ఆ వివాద విషయవస్తువు యొక్క స్వాధీనము ఉండెనను దానిని గురించి అభిప్రాయము ఏర్పరచుకొనజాలనిచో, అతడు, సమర్థ న్యాయస్థానముచే అట్టి స్వాధీన హక్కు ఆ పక్షకారులలో ఎవరికి గలదో నిర్ధారణ చేయబడు వరకు, వివాద విషయవస్తువును జప్తు చేయవచ్చును:

అయితే, వివాద విషయవస్తువును గూర్చి శాంతి భంగము కలుగుటకు ఇక ఎట్టి అవకాశము లేదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, ఎప్పుడైనను అతడు ఆ జప్తును ఉపసంహరించవచ్చును.

(2) మేజిస్ట్రేటు వివాద విషయవస్తువును జప్తు చేసినప్పుడు ఏదేని సివిలు న్యాయస్థానముచే అట్టి వివాద విషయవస్తువు విషయమున రిసీవరు ఎవరును నియమింపబడి యుండనిచో, మేజిస్ట్రేటు ఆ ఆస్తిని కాపాడుటకు తాను సముచితమని తలంచు ఏర్పాట్లను చేయవచ్చును, లేక, తాను సబబని తలచినచో, దానికై ఒక రిసీవరును నియమించవచ్చును; అట్టి రిసీవరు ఆ మేజిస్ట్రేటు యొక్క నియంత్రణకు లోబడి, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద నియమింపబడిన రిసీవరుకు గల అధికారములన్నిటిని కలిగియుండును: 1908 లోని 5వ చట్టము.

అయితే, అటు తరువాత ఆ వివాద విషయవస్తువు విషయమున ఏదేని సివిలు న్యాయస్థానముచే రిసీవరు నియమింపబడిన సందర్భములో, ఆ మేజిస్ట్రేటు–

(ఏ) ఆ వివాద విషయవస్తువును, సివిలు న్యాయస్థానముచే నియమింపబడిన రిసీవరుకు స్వాధీనము చేయవలసినదిగా తనచే నియమింపబడిన రిసీవరుకు ఉత్తరువు నీయవలెను, అటు పిమ్మట తనచే నియమింపబడిన రిసీవరును ఉన్మోచితుని చేయవలెను;

(బీ) న్యాయోచితమైనట్టి ఇతర ఆనుషంగిక, లేక పారిణామిక ఉత్తరువులను చేయవచ్చును.

భూమిని లేక నీటిని ఉపయోగించు హక్కుకు సంబంధించిన వివాదము.

147. (1) పోలీసు అధికారి యొక్క రిపోర్టునుబట్టి గాని, ఇతర సమాచారమునుబట్టి గాని ఎవరేని కార్యపాలక మేజిస్ట్రేటు తన స్థానిక అధికారిత పరిధిలోని ఏదేని భూమిని, లేక నీటిని ఉపయోగించుకొను ఏదేని హక్కును గురించి శాంతికి భంగము కలిగించగల వివాదము ఉన్నట్లు అభిప్రాయపడినపుడెల్లను, అట్టి హక్కు అనుభోగహక్కుగా క్లెయిము చేయబడినను, అన్యథా క్లెయిము చేయబడినను, అతడు, తాను అట్లు అభిప్రాయపడుటకు గల ఆధారములను వ్రాతమూలకముగ తెలుపుము, అట్టి వివాదముతో సంబంధము గల పక్షకారులను తన న్యాయస్థానమునకు, స్వయముగ గాని, ప్లీడరు ద్వారా గాని ఒక నిర్దిష్ట తేదీన, నిర్దిష్ట సమయమున హాజరై, తమ తమ క్లెయిములను తెలుపు లిఖిత కథనములను దాఖలు చేయవలసినదని కోరుచూ వ్రాతమూలకమైన ఉత్తరువును ఈయవలెను.

వివరీకరణము:– "భూమి లేక నీరు" అను పదబంధము దానికి 145వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో ఏ అర్థము ఈయబడినదో ఆ అర్థమునే కలిగి యుండును.

(2) అటుపై మేజిస్ట్రేటు, అట్లు దాఖలు చేయబడిన కథనములను పరిశీలించి, పక్షకారుల విన్నపములను ఆకర్ణించి, వారు తెచ్చునట్టి సమస్త సాక్ష్యమును స్వీకరించి, అట్టి సాక్ష్యపు ప్రభావమును గూర్చి పర్యాలోచించి, తాను ఆవశ్యకమని తలచునట్టి ఏదేని అదనపు సాక్ష్యము ఉన్నచో దానిని తీసికొని, సాధ్యమైనచో, అట్టి హక్కు ఉన్నదా అను దానిని నిర్ణయించవలెను; అట్టి పరిశీలన విషయములో, 145వ పరిచ్ఛేదపు నిబంధనలు వీలైనంత వరకు వర్తించును;

(3) అట్టి హక్కు ఉన్నదని మేజిస్ట్రేటుకు తోచినచో, అతడు, సముచిత సందర్భములో ఏదేని అట్టి హక్కు యొక్క వినియోగమునకు గల అటంకమును దేనిన్నైనను తొలగించవలెనను ఉత్తరువుతో సహా, అట్టి హక్కును వినియోగించుటను అడ్డగించరాదని నిషేధాజ్ఞను ఈయవచ్చును:

అయితే, సంవత్సరములో అన్ని సమయములయందును అట్టి హక్కు వినియోగించు కొనదగినదైనయెడల, అట్టి పరిశీలనకు దారి తీసినట్టి పోలీసు అధికారి యొక్క రిపోర్టుగాని, ఏదేని ఇతర సమాచారము గాని ఉపపరిచ్ఛేదము (1) క్రింద అందుటకు అవ్యవహిత పూర్వము మూడు మాసములలో అట్టి హక్కును వినియోగించి యుండిననే తప్ప, లేక ప్రత్యేక ఋతువులలో మాత్రమే గాని, ప్రత్యేక సందర్భములలో మాత్రమేగాని అట్టి హక్కు వినియోగించదగినదైన యెడల అట్టి రిపోర్టు లేక సమాచారము అందుటకు పూర్వము అట్టి కట్టడపటి ఋతువులో గాని అట్టి కట్టడపటి సందర్భములో గాని అట్టి హక్కును వినియోగించి యుండిననే తప్ప, అట్టి ఉత్తరువు ఏదియు ఈయబడరాదు.

(4) 145వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (1) క్రింద ప్రారంభింప బడిన ఏవేని చర్యలలో మేజిస్ట్రేటు ఆ వివాదము భూమిని లేక నీటిని ఉపయోగించుకొను హక్కును గురించినదని నిశ్చయించినచో, అతడు తన కారణములను వ్రాసియుంచి, ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఆ చర్యలు ప్రారంభింపబడియుండిన ఎట్లో అట్లే వాటిని కొనసాగించవచ్చును;

మరియు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ప్రారంభింపబడిన ఏవేని చర్యలలో ఆ వివాదము విషయములో 145వ పరిచ్ఛేదము క్రింద చర్య తీసికొనవలెనని మేజిస్ట్రేటు నిశ్చయించినచో, అతడు తన కారణములను వ్రాసియుంచి 145వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఆ చర్యలు ప్రారంభింపబడియుండిన ఎట్లో అట్లే వాటిని కొనసాగించవచ్చును.

స్థానిక పరిశీలన.

148. (1) 145వ పరిచ్ఛేదము, 146వ పరిచ్ఛేదము, లేక 147వ పరిచ్ఛేదము నిమిత్తమై స్థానికమైన పరిశీలన అవశ్యకమైనపుడైనను, అట్టి పరిశీలన జరుపుటకై జిల్లా మేజిస్ట్రేటు గాని, సబ్-డివిజనలు మేజిస్ట్రేటు గాని, తనకు బదులుగా తన అధీనస్థుడైన ఎవరేని మేజిస్ట్రేటును పంపవచ్చును; మరియు ఆవశ్యకమని తోచునట్టి వ్రాతమూలకమైన మార్గదర్శక అనుదేశములను అతనికి ఈయవచ్చును; ఆ పరిశీలనకు ఆవశ్యకమగు వ్యయము నంతటిని గాని అందు కొంత భాగమునుగాని ఎవరు చెల్లింప వలసియుండునో ప్రఖ్యానించవచ్చును.

(2) అట్లు పంపబడిన వ్యక్తి యొక్క రిపోర్టును ఆ కేసులో సాక్ష్యముగ చూడవచ్చును.

(3) 145వ పరిచ్ఛేదము, 146వ పరిచ్ఛేదము, లేక 147వ పరిచ్ఛేదము క్రింది ఏదేని చర్యలో ఎవరేని పక్షకారుడు ఏవేని ఖర్చులు భరించినచో, అట్టి ఖర్చులను ఎవరు చెల్లించవలెనో, ఆ పక్షకారుడే చెల్లించవలెనో లేక ఆ చర్యలోని ఇతర పక్షకారు డెవరైనను చెల్లించవలెనో, మొత్తమునంతను చెల్లించవలెనో లేక కొంత భాగమును గాని, అనుపాతములో గాని చెల్లించవలెనో నిర్ణయము చేయుము మేజిస్ట్రేటు ఆదేశించ వచ్చును; మరియు అట్టి ఖర్చులలో, సాక్ష్యుల విషయమునను, ప్లీడర్ ఫీజు విషయమునను భరింపబడినట్టివెయుండి న్యాయస్థానము యుక్తమైనవని తలచునట్టి ఏవేని వ్యయములు చేరియుండవచ్చును.

అధ్యాయము 11.

పోలీసుల నివారక చర్య.

సంజ్ఞేయ అపరాధములను పోలీసులు నివారింపవలసి యుండుట.

149. ప్రతి పోలీసు అధికారియు, ఏదేని సంజ్ఞేయ అపరాధము జరుగుటను నివారించుటకు టోక్యము కలుగజేసికొనవచ్చును, మరియు యథాశక్తిగా దానిని నివారింపవలెను.

సంజ్ఞేయ అపరాధములను చేయుటకుగల పన్నుగడను గూర్చిన సమాచారము.

150. ఏదేని సంజ్ఞేయ అపరాధమును చేయుటకు గల పన్నుగడను గూర్చిన సమాచారము అందిన ప్రతి పోలీసు అధికారియు, తాను ఎవరికి అధీనస్థుడో ఆ పోలీసు అధికారికిని, ఏదేని అట్టి అపరాధము జరుగుటను నివారించుటయైనను, అట్టి అపరాధమును సంజ్ఞానము చేయుటయైనను తన కర్తవ్యమై యున్నట్టి ఎవరేని ఇతర అధికారికిని తెలియజేయవలెను.

సంజ్ఞేయ అపరాధములు చేయుటను నివారింపుటకు అరెస్టు.

151. (1) ఏదేని సంజ్ఞేయ అపరాధమును చేయుటకుగల పన్నుగడను గూర్చి తెలిసికొన్న పోలీసు అధికారి, ఆ అపరాధము చేయుటను అన్యథా నివారింప వీలులేదని తనకు తోచినచో, అట్లు పన్నుగడ పన్నుచున్న వ్యక్తిని మేజిస్ట్రేటు యొక్క ఉత్తరువులు లేకుండను, వారంటు లేకుండను అరెస్టు చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద అరెస్టు చేయబడిన ఏ వ్యక్తినైనను, ఈ సంహితలోని ఏవేని ఇతర నిబంధనల క్రిందగాని, తత్సమయమున అమలులో నుండు ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనల క్రింద గాని ఇరువది నాలుగు గంటల కాలము దాటినను ఇంకను నిరోధించుట ఆవశ్యకమైననే లేక అనుమతింపబడిననే తప్ప, అతడు అరెస్టు చేయబడిన సమయము నుండి ఇరువది నాలుగు గంటల కాలమునకు మించి అతనిని అభిరక్షలో నిరోధించరాదు.

పట్నికు ఆస్తికి హానిని నివారింపుట.

152. ఏ పోలీసు అధికారియైనను, పబ్లిక్‌కు చెందిన ఏదేని స్థిర, చర ఆస్తులకు తన కండ్ల ముందు హాని కలిగింపు ప్రయత్నముగాని, భూమి హద్దును చూపు పబ్లికు చిహ్నమునైనను, బోయ్ లేక నౌకాయానములో ఉపయోగింపు ఇతర చిహ్నమునైనను తొలగింపుట లేక దానికి హాని కలిగింపుట గాని జరుగుటను నివారింపుటకై తన ప్రాధికారముతోనే టోక్యము కలుగజేసికొనవచ్చును.

తూచే, కొలిచే సాధనాల తనిఖీ.

153. (1) పోలీసు స్టేషను బాధ్యత గల ఎవరేని అధికారి, అట్టి స్టేషను హద్దులలోని ఏదేని స్థలములో ఉపయోగింపబడుచున్న, లేక ఉంచబడిన ఏవేని తూచెడు, లేక కొలిచెడు సాధనములు గాని, తూకపు ఉపకరణములు గాని తప్పుడువని తాను విశ్వసింపుటకు కారణము ఉన్నపుడెల్లను, అట్టి ఏవేని తూచెడు లేక కొలిచెడు సాధనములనుగాని, తూకపు ఉపకరణములను గాని తనిఖీ చేయుటకు, లేక వాటికై సోదా చేయుటకు, వారంటు లేకుండగనే, అట్టి స్థలములో ప్రవేశించవచ్చును.

(2) అతనికి అట్టి స్థలములో తప్పుడువైన ఏవేని తూచెడు, కొలిచెడు సాధనములు గాని, తూకపు ఉపకరణములు గాని కాన్పించినచో, అతడు వాటిని అభిగ్రహించి, అట్టి అభిగ్రహణను గూర్చిన సమాచారమును అధికారితగల మేజిస్ట్రేటుకు వెంటనే తెలియజేయవలెను.

అధ్యాయము 12.

పోలీసుకు సమాచారము అందజేయుట మరియు దర్యాప్తుచేయుటకు వారి అధికారములు.

సంజ్ఞేయ కేసులలో సమాచారము.

154. (1) పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి సంజ్ఞేయ అపరాధము చేయబడుటను గూర్చిన సమాచారము, వాగ్రూపమున తెలియచేయబడినచో, అట్టి ప్రతి

సమాచారమును ఆ అధికారిగాని, అతని ఆదేశమునుబట్టి గాని వ్రాతబద్ధముచేసి ఆ సమాచారము అందజేసిన వ్యక్తికి వదిలి వినిపించవలెను; వ్రాతమూలకముగ ఈయ బడినను, మైన చెప్పినట్లు వ్రాతబద్ధము చేయబడినను, అట్టి ప్రతి సమాచారమును దానిని అందజేసిన వ్యక్తి సంతకము చేయవలెను, దాని సారాంశమును రాజ్యప్రభుత్వము ఈ విషయమై విహితపరమనట్టి ప్రరూపములో అట్టి అధికారి ఉంచవలసినట్టి పుస్తకము నందు నమోదు చేయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద వ్రాసియుంచిన సమాచారపు నకలును ఆ సమాచారము అందచేసిన వ్యక్తికి వెంటనే మూల్య రహితముగ ఈయవలెను.

(3) పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింప బడిన సమాచారమును వ్రాసియుంచుటకు నిరాకరించినందు వలన వ్యథితుడైన ఏ వ్యక్తియైనను, అట్టి సమాచారపు సారాంశమును వ్రాసి, దానిని తపాలా ద్వారా సంబంధిత పోలీసు సూపరింటెండెంటుకు పంపవచ్చును, ఆ పోలీసు సూపరింటెండెంటు ఏదేని సంజ్ఞేయ అపరాధము చేయబడినదని అట్టి సమాచారము వలన అభిప్రాయపడినచో అతడు ఈ సంహితి నిబంధనల ప్రకారముగా ఆ కేసును తానే దర్యాప్తు చేయవలెను, లేక తనకు అధీనస్థుడైన ఎవరేని పోలీసు అధికారిని దర్యాప్తు చేయవలసినదని ఆదేశించ వలెను, అట్టి అధికారికి పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి ఉండు అధికారము లన్నియు ఆ అపరాధ విషయమున ఉండును.

అసంజ్ఞేయ కేసులను గురించిన సమాచారము మరియు అట్టి కేసుల దర్యాప్తు.

155. (1) ఏదేని పోలీసు స్టేషను యొక్క హద్దులలో ఒక అసంజ్ఞేయ అపరాధము చేయబడినదని ఆ పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి సమాచారము ఈయబడినప్పుడు, అట్టి సమాచార సారాంశమును, రాజ్యప్రభుత్వము ఈ విషయమై విహితపరమనట్టి ప్రరూపములో అట్టి అధికారిచే ఉంచబడవలసిన పుస్తకములో అతడు నమోదు చేయవలెను, లేక చేయించవలెను; ఆ సమాచారమును అందజేసిన వ్యక్తికి మేజిస్ట్రేటు వద్దకు పోవలసినదని తెలుపవలెను.

(2) ఏదేని అసంజ్ఞేయ కేసును, అట్టి కేసును విచారణ చేయుటకు, లేక ఆ కేసును విచారణకై పంపుటకు, అధికారము కలిగియున్న మేజిస్ట్రేటు యొక్క ఉత్తరువు లేకుండ ఏ పోలీసు అధికారియు దర్యాప్తు చేయరాదు.

(3) అట్టి ఉత్తరువు అందిన ఎవరేని పోలీసు అధికారి, ఆ దర్యాప్తు విషయమున పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి ఏదేని సంజ్ఞేయ కేసులో ఏ అధికారములు ఉండునో ఆ అధికారములను (వారంటు లేకుండా అరెస్టు చేయు అధికారమును తప్ప) వినియోగించవచ్చును.

(4) ఏదేని కేసు రెండు, లేక అంతకు మించిన అపరాధములకు సంబం ధించినదైయుండి, వాటిలో కనీసము ఒకటి సంజ్ఞేయమైనదైన యెడల, ఇతర అపరాధములు అసంజ్ఞేయములైనప్పటికిని, ఆ కేసును సంజ్ఞేయ కేసుగా భావించవలెను.

సంజ్ఞేయ కేసును దర్యాప్తు చేయుటకు పోలీసు అధికారికిగల అధికారము.

156. (1) పోలీసు స్టేషను యొక్క హద్దులలోని స్థానిక ప్రాంతమునై అధికారిత కలిగియున్న ఏదేని న్యాయస్థానము, అధ్యాయము-13 నిబంధనల క్రింద ఏ సంజ్ఞేయ కేసు యొక్క పరిశీలనను గాని, విచారణను గాని జరుపుటకు అధికారము కలిగియుండునో అట్టి సంజ్ఞేయ కేసును అట్టి పోలీసు స్టేషను యొక్క బాధ్యత గల అధికారి, మేజిస్ట్రేటు ఉత్తరువు లేకుండనే దర్యాప్తు చేయవచ్చును.

(2) అట్టి ఏదేని కేసులో పోలీసు అధికారి గైకొను చర్య ఏ దశలోనైనను, ఆ కేసు ఈ పరిచ్ఛేదము క్రింద దర్యాప్తు చేయుటకు అట్టి పోలీసు అధికారికి అధికారము లేకుండెడి కేసు అను ఆధారమునై వివాదాస్పదము కారాదు.

(3) పైన చెప్పబడినటట్టి దర్యాప్తును జరుపవలసినదని 190వ పరిచ్ఛేదము క్రింద అధికృతుడైన ఏ మేజిస్ట్రేటైనను ఉత్తరువు నీయవచ్చును.

157. (1) పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి 156వ పరిచ్ఛేదము క్రింద దర్యాప్తుకు ఏ అపరాధమును దర్యాప్తు చేయుటకై అధికారము గలదో అట్టి ఏదేని అపరాధము చేయబడినట్లు, అందిన సమాచారమును బట్టిగాని, అన్యథాగాని అతనికి అనుమానించుటకు కారణము ఉన్నచో, అతడు పోలీసు రిపోర్టుపై అట్టి అపరాధమును సంజ్ఞానము చేయుటకు అధికారమున్న మేజిస్ట్రేటుకు దానిని గూర్చి వెంటనే రిపోర్టును పంపి, ఆ కేసు సంగతులను, పరిస్థితులను దర్యాప్తు చేయుటకును, ఆవశ్యకమైనచో అపరాధి యొక్క జాడ తెలిసికొని అతనిని అరెస్టు చేయుటకగు చర్యలను తీసికొనుటకును అట్టి అపరాధము జరిగిన చోటుకు తానే వెళ్లవలెను, లేక అందుకై ఈ విషయమున సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా రాజ్యప్రభుత్వము విహితపరచినట్టి హోదాకంటె తక్కువకాని హోదాగల, తన అధీనస్థ అధికారినెవరినైనను తనకు బదులుగా పంపవలెను. దర్యాప్తుకు ప్రక్రియ.

అయితే,-

(ఏ) ఏదేని అట్టి అపరాధము చేయుటను గూర్చి ఈయబడిన సమాచారములో పేరుగల వ్యక్తి అపరాధము చేసినట్లు ఉండి, స్వభావముచే అట్టి కేసు తీవ్రమైనదికానిచో, పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి అట్టి చోట దర్యాప్తు జరుపుటకు స్వయముగా తాను వెళ్లనక్కరలేదు, లేక తన అధీనస్థ అధికారిని పంపనక్కరలేదు.

(బీ) దర్యాప్తును జరుపుటకు చాలినంత ఆధారము లేదని పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి తోచినచో, అతడు ఆ కేసును దర్యాప్తు చేయరాదు.

(2) పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి ఉపపరిచ్ఛేదము (1)కి గల వినాయింపు ఖండములు (ఏ) మరియు (బీ)లలో పేర్కొనబడిన ప్రతియొక కేసులోను, తన రిపోర్టులో ఆ ఉపపరిచ్ఛేదపు అపేక్షితములను పూర్తిగా పాటించకుండుటకు తనకు గల కారణములను తెలుపవలెను, సదరు వినాయింపు ఖండము (బీ)లో పేర్కొనబడినట్టి కేసులో, ఆ అధికారి తాను ఆ కేసును దర్యాప్తు జరుపనను లేక జరిపించనను సంగతిని, ఆ సమాచారమును అందజేసినతడెవరైనను ఉన్నచో అతనికి రాజ్యప్రభుత్వముచే విహిత పరచబడిన రీతిలో వెంటనే తెలియజేయవలెను.

158. (1) 157వ పరిచ్ఛేదము క్రింద మేజిస్ట్రేటుకు పంపెడు ప్రతి రిపోర్టును రాజ్యప్రభుత్వము అట్లు ఆదేశించుచో, సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా రాజ్యప్రభుత్వము ఈ విషయమై నియమించు ఉన్నత పోలీసు అధికారి ద్వారా సమర్పించవలెను. రిపోర్టును సమర్పించు విధము.

(2) అట్టి ఉన్నత అధికారి ఆ పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి తాను సబబని తలచు అనుదేశములను ఈయవచ్చును. ఆ రిపోర్టుపై అట్టి అనుదేశములను వ్రాసి, జాప్యము లేకుండ మేజిస్ట్రేటుకు దానిని పంపవలెను.

159. అట్టి మేజిస్ట్రేటు అట్టి రిపోర్టు అందిన మీదట దర్యాప్తు చేయవలసినదని ఆదేశించవచ్చును, లేక తాను సబబని తలచినచో, ఈ స్మృతి నిబంధనల ప్రకారము ఆ కేసులో ప్రారంభిక పరిశీలన జరుపుటకు, లేక ఆ కేసును అన్యథా పరిష్కారము చేయుటకు తక్షణమే చర్య తీసుకొనవచ్చును, లేక తనకు బదులుగా అట్లు చేయుమని తన అధీనస్థ మేజిస్ట్రేటు నెవరినైనను ఆదేశించవచ్చును. దర్యాప్తును లేక ప్రారంభిక పరిశీలనను జరుపుటకు అధికారము.

సాక్ష్యులను హాజరు కావలసినదని కోరుటకు పోలీసు అధికారికిగల అధికారము.

160. (1) ఈ అధ్యాయము క్రింద దర్యాప్తు చేయుచున్న ఎవరేని పోలీసు అధికారి తన స్వీయను యొక్క, లేక చేరువలోని స్వీయను యొక్క హద్దులలో ఉన్న ఎవరేని వ్యక్తికి ఆ కేసు సంగతులు, పరిస్థితులు తెలిసియున్నవని ఆ పోలీసు అధికారికి అందిన సమాచారమునుబట్టిగాని అన్యథాగాని తోచినచో, ఆ పోలీసు అధికారి, తన సమక్షమున హాజరు కావలసినదని అట్టి వ్యక్తిని వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా కోరవచ్చును, ఆ వ్యక్తి కోరబడినట్లు హాజరు కావలెను:

అయితే, పదునైదు సంవత్సరములు నిండని ఏ పురుషునిగాని, ఏ స్త్రీని గాని, అట్టి పురుషుడు లేక స్త్రీ నివసించుచున్న స్థలము కానట్టి ఏ ఇతర స్థలములో నైనను హాజరు కావలెనని కోరరాదు.

(2) తన నివాసము కానట్టి ఏదేని ఇతర స్థలములో ఉపపరిచ్ఛేదము (1) క్రింద హాజరగు ప్రతి వ్యక్తికగు యుక్తమైన ఖర్చులను పోలీసు అధికారి చెల్లించ వలెనని రాజ్యప్రభుత్వము ఈ విషయమై చేయు నియమములు ద్వారా నిబంధించ వచ్చును.

పోలీసు వారిచే సాక్ష్యుల పరీక్ష.

161. (1) ఈ అధ్యాయము క్రింద దర్యాప్తు చేయుచున్న ఎవరేని పోలీసు అధికారిగాని, ఈ విషయమై రాజ్యప్రభుత్వము సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా విహితపరచునట్టి పోదాకంటె తక్కువకాని పోదాయుండి అట్టి అధికారి యొక్క కోరికపై వ్యవహరించుచున్న ఎవరేని ఇతర పోలీసు అధికారిగాని, ఆ కేసు యొక్క సంగతులు మరియు పరిస్థితులు తెలిసియున్న వాడని తోచిన ఎవరేని వ్యక్తిని ముఖత: పరీక్షించవచ్చును.

(2) ఏ ప్రశ్నలకు జవాబులు అట్టి వ్యక్తిని అపరాధిక ఆరోపణకు లేక శాస్తికి లేక సమపహరణమునకు గురిచేయునట్టి వెలిగరలవై యుండునో ఆ ప్రశ్నలకు తప్ప, అట్టి అధికారి ఆ కేసుకు సంబంధించి అతనిని అడిగెడు ప్రశ్నలన్నింటికి అట్టి వ్యక్తి తప్పనిసరిగా యథార్థమైన జవాబుల నీయవలసియుండును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని పరీక్ష చేయుచున్నప్పుడు తనకు తెలుప బడిన ఏదేని కథనమును ఆ పోలీసు అధికారి వ్రాతబద్ధము చేయవచ్చును. అతడు అట్లు చేయుచో, ఎవరి కథనములను అతడు వ్రాతబద్ధము చేయుచున్నాడో, వారిలో ఒక్కొక్కరి కథనమును వేర్వేరుగను, యథార్థముగను వ్రాసి ఉంచవలెను.

పోలీసుకు తెల్పబడిన కథనములపై సంతకము చేయరాదు, కథనములను సాక్ష్యములో ఉపయోగించుట.

162. (1) ఈ అధ్యాయము క్రింద దర్యాప్తు జరుగుచున్నప్పుడు ఎవరేని వ్యక్తి ఒక పోలీసు అధికారికి తెల్పిన కథనము వ్రాతబద్ధము చేయబడినచో, దానిని తెల్పిన వ్యక్తి దానిపై సంతకము చేయరాదు. అది పోలీసు డైరీలో ఉన్నను ఇతరత్ర ఉన్నను ఏదేని అట్టి కథనమును, లేక దాని యొక్క ఏదేని రికార్డును లేక అట్టి కథనము నందలి లేక రికార్డు నందలి ఏదేని భాగమును అట్టి కథనము తెలుపబడిన సమయమున దర్యాప్తులోనున్న ఏదేని అపరాధమును గూర్చిన ఏదేని పరిశీలన లేక విచారణలో ఏ ప్రయోజనము కొరకైనను, ఇందు ఇటు పిమ్మట నిబంధింపబడినట్లు తప్ప ఉపయోగించరాదు:

1872 లోని 1వ చట్టము.

అయితే, ఎవరి కథనము పైన చెప్పబడినట్లు వ్రాతబద్ధము చేయబడినదో అతడు అట్టి పరిశీలన, లేక విచారణలో ప్రాసిక్యూషను సాక్షిగా పిలువబడినపుడు, అతని కథనములోని ఏ భాగమైనను, తగు రీతిగా రుజువుపరచబడినచో, ఆ భాగము భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 145వ పరిచ్ఛేదము ద్వారా నిబంధింపబడిన రీతిగా అట్టి సాక్ష్యమును ఖండించుటకు నిందితునిచేత, న్యాయస్థానము యొక్క అనుజ్ఞతో ప్రాసిక్యూషను చేత ఉపయోగింపబడవచ్చును; అట్టి కథనము యొక్క ఏదేని భాగము అట్లు ఉపయోగింపబడినప్పుడు, అందలి ఏ భాగమునైనను, అట్టి సాక్షిని పున:పరీక్ష చేయుటలో కూడ ఉపయోగించవచ్చును, కాని, అతని అడ్డు పరీక్షలో ప్రస్తావించబడిన ఏదేని విషయమును విశదపరచుటకు మాత్రమే అట్లు ఉపయోగించవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 32వ పరిచ్ఛేదము నందలి ఖండము (1) యొక్క నిబంధనల లోనికి వచ్చు ఏదేని కథనమునకు వర్తించునదిగా గాని ఆ చట్టము యొక్క 27వ పరిచ్ఛేదపు నిబంధనలకు భంగము కలిగించునదిగా గాని భావింపబడరాదు. 1872 లోని 1వ చట్టము.

వివరణము:- ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన కథనములో ఏదేని సంగతిని లేక పరిస్థితిని తెలుపకుండుట సందర్భమునుబట్టి ముఖ్యమైనదనియు, అన్యథా సంబద్ధమైనదనియు గోచరించినచో, అట్లు తెలుపకుండుట ఖండనముగా పరిగణింపబడవచ్చును; ఆ ప్రత్యేక సందర్భములో దేనినైనను తెలుపకుండుట ఖండనము అగునా కాదా అనునది సంగతిని గురించిన ప్రశ్న అగును.

163. (1) ఏ పోలీసు అధికారిగాని, ప్రాధికారము గల ఇతర వ్యక్తి గాని, భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 24వ పరిచ్ఛేదములో పేర్కొనబడినట్టి ఏదేని ప్రేరేపణ, బెదిరింపు, లేక వాగ్దానమును ఈయజూపరాదు లేక చేయరాదు. లేక ఈయజూపింప చేయరాదు. లేక చేయింపరాదు. ప్రేరేపణ ఏదియు ఈయజూపరాదు. 1872 లోని 1వ చట్టము.

(2) కాని, ఏ పోలీసు అధికారియైనను ఇతర వ్యక్తియైనను, ఈ అధ్యాయము క్రింద ఏదేని దర్యాప్తు జరుగునపుడు ఎవరేని వ్యక్తి బుద్ధిపూర్వకముగా తెలుపదలచిన ఏదేని కథనమును తెలుపకుండునట్లు, ఏదేని పెచ్చరిక ద్వారాగాని, అన్యథాగాని అతనిని నివారించరాదు:

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదములోనున్నదేదియు, 164వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (4)లోని నిబంధనలకు భంగము కలిగించదు.

164. (1) ఎవరేని మహానగర మేజిస్ట్రేటు గాని, న్యాయిక మేజిస్ట్రేటు గాని, ఆ కేసులో అధికారితను అతడు కలిగియున్నను లేకున్నను, ఈ అధ్యాయము క్రింద, లేక తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రింద ఏదేని దర్యాప్తు చేయుటలోనైనను, అటు తరువాత పరిశీలన, లేక విచారణ ప్రారంభమునకు పూర్వము ఎప్పుడైనను తనకు తెలుపబడిన ఏదేని నేరపు ఒప్పుకోలును, లేక కథనమును వ్రాసియుంచవచ్చును: నేరపు ఒప్పుకోళ్లను మరియు కథనములను వ్రాసియుంచుట.

అయితే, తత్సమయమున అమలునందుండు ఏదేని శాసనము క్రింద మేజిస్ట్రేటు యొక్క ఏదేని అధికారము ఒసగబడిన ఏ పోలీసు అధికారియు నేరపు ఒప్పుకోలు దేనిని గాని వ్రాసియుంచరాదు.

(2) అట్టి ఏదేని నేరపు ఒప్పుకోలును వ్రాసియుంచుటకు పూర్వము నేరమును ఒప్పుకొను అగత్యము అతనికి లేదనియు, అతడు అట్లు ఒప్పుకొనినచో, ఆ ఒప్పుకోలు అతనికి వ్యతిరేకమగు సాక్ష్యముగ ఉపయోగింపబడవచ్చుననియు మేజిస్ట్రేటు ఆ ఒప్పుకోలు చేయు వ్యక్తికి విశదీకరించవలెను; మరియు అట్లు ఒప్పుకోలు చేయు వ్యక్తిని ప్రశ్నించిన మీదట, ఒప్పుకోలు స్వచ్ఛందముగా చేయబడుచున్నదని విశ్వసించుటకు మేజిస్ట్రేటుకు కారణము ఉన్ననే తప్ప, ఆ ఒప్పుకోలును అతడు వ్రాసియుంచరాదు.

(3) ఆ ఒప్పుకోలు వ్రాసియుంచబడుటకు పూర్వము ఎప్పుడైనను, మేజిస్ట్రేటు సమక్షమున హాజరయియున్న వ్యక్తి, తాను ఒప్పుకోలు చేయుటకు ఇష్టపడుట లేదని తెలిపినచో, మేజిస్ట్రేటు, అట్టి వ్యక్తిని పోలీసు అభిరక్షలో నిరోధించుటకు ప్రాధికారమొసగరాదు.

(4) అట్టి ఏదేని నేరపు ఒప్పుకోలును, 281వ పరిచ్ఛేదములో నిందితుని పరీక్షను వ్రాసియుంచుట కొరకై నిబంధింపబడిన రీతిగా వ్రాసియుంచవలెను; ఆ ఒప్పుకోలు చేయు వ్యక్తి దానిపై సంతకము చేయవలెను; ఆ మేజిస్ట్రేటు అట్టి రికార్డు దిగువన ఈ క్రింది విధముగా ఒక జ్ఞాపనను వ్రాయవలెను:-

"నేరపు ఒప్పుకోలు చేయు అగత్యము అతనికి లేదనియు, అతడు అట్లు ఒప్పుకొనినచో, అతడు చేయు ఏదేని నేరపు ఒప్పుకోలు అతనికి వ్యతిరేకమగు సాక్ష్యముగ ఉపయోగింపబడవచ్చునని. ..... (పేరు)కు విశదీకరించినాను; ఈ నేరపు ఒప్పుకోలు స్వచ్ఛందముగా చేయబడినదని నేను విశ్వసించుచున్నాను. ఇది నా సమక్షమునను నేను వినుచుండగను తీసికొనబడినది; దీనిని చేసిన వ్యక్తికి చదివి వినిపించబడి యథార్థముగా నున్నదిగా అతనిచే అంగీకరింపబడినది; ఇందు అతని కథనము యొక్క సంపూర్ణమైనట్టియు, యథార్థమైనట్టియు వృత్తాంతముగలదు.

(సంతకము) ఏ.బీ.
మేజిస్ట్రేటు."

(5) (నేరపు ఒప్పుకోలు మినహా) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఏదేని కథనము, సాక్ష్యమును వ్రాసియుంచుటకు ఇందు ఇటు పిమ్మట నిబంధింపబడి, ఆ కేసు యొక్క పరిస్థితులకు అత్యంత ఉపయుక్తమైన రీతియని మేజిస్ట్రేటు అభిప్రాయపడిన విధముగా వ్రాసియుంచబడవలెను; అట్లు ఎవరి కథనము వ్రాసియుంచ బడుచున్నదో ఆ వ్యక్తిచే ప్రమాణముచేయించుటకు మేజిస్ట్రేటుకు అధికారము ఉండును.

(6) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని నేరపు ఒప్పుకోలును, లేక కథనమును వ్రాసియుంచు మేజిస్ట్రేటు, దానిని ఆ కేసు పరిశీలన, లేక విచారణ జరుపవలసిన మేజిస్ట్రేటుకు పంపవలెను.

పోలీసు అధికారిచే సోదా.

165. (1) పోలీసు స్టేషను బాధ్యత గల అధికారికి, లేక ఏదేని దర్యాప్తు చేయుచున్న పోలీసు అధికారికి దర్యాప్తు చేయుటకు అతనికి ప్రాధికారముగల ఏదేని అపరాధము యొక్క దర్యాప్తు నిమిత్తమై అవశ్యకమైన ఏదేని వస్తువు అతని బాధ్యత క్రింద ఉన్న లేక అతను చెందియున్న పోలీసు స్టేషను యొక్క హద్దులలో ఏ స్థలము నందైనను దొరకవచ్చుననియు, అతని అభిప్రాయములో సోదా జరుపనిదే అట్టి వస్తువు అనుచితమైన జాప్యము లేకుండ పొంద వీలులేదనియు విశ్వసించుటకు యుక్తమైన ఆధారములున్నప్పుడెల్లను, అట్టి అధికారి తన విశ్వాసమునకు గల ఆధారములను వ్రాసియుంచి, దేనికొరకై సోదా జరుపబడవలెనో ఆ వస్తువును సాధ్యమైనంత మేరకు, ఆ వ్రాతలో నిర్దిష్టపరచి, అట్టి స్టేషను యొక్క హద్దులలో ఏ స్థలమునందైనను అట్టి వస్తువు కొరకు సోదా చేయవచ్చును, లేక సోదా చేయించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చర్య తీసికొను పోలీసు అధికారి, ఆచరణ సాధ్యమైనచో, ఆ సోదాను స్వయముగ జరుపవలెను.

(3) అతడు ఆ సోదాను స్వయముగ జరుపజాలనిచో, మరియు ఆ సోదాను జరుపుటకు సమర్థుడైన ఏ వ్యక్తిగాని ఆ సమయమున హాజరులో లేనిచో, అతడు, అట్లు చేయుటకు తన కారణములను వ్రాసియుంచి, ఆ సోదాను జరుపవలసినదని తన అధీనస్థ అధికారి నెవరినైనను కోరవచ్చును; ఏ స్థలములో సోదా జరుపవలెనో, సాధ్య మైనంత మేరకు ఏ వస్తువు కొరకు సోదా జరుపవలెనో, నిర్దిష్టపరచుము అతడు వ్రాతమూలకముగ ఉత్తరువును అట్టి అధీనస్థ అధికారికి అందజేయవలెను. అటుపై అట్టి అధీనస్థ అధికారి, ఆ వస్తువు కొరకు అట్టి స్థలములో సోదా జరుపవచ్చును.

(4) నోదా-వారంటులను గూర్చి ఈ స్మృతిలో గల నిబంధనలు, మరియు నోదాలను గూర్చి 100వ పరిచ్ఛేదములోగల సాధారణ నిబంధనలు, వీలైనంతమేరకు ఈ పరిచ్ఛేదము క్రింద జరుపబడు ఏ నోదాక్రైనను వర్తింపను.

(5) ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (3) క్రింద చేయబడిన ఏదేని రికార్డు యొక్క నకళ్లను ఆ అపరాధమును సంజ్ఞానము చేయుటకు అధికారము గలిగి అత్యంత సమీపమున గల మేజిస్ట్రేటుకు వెంటనే పంపవలెను; నోదా చేయబడిన స్థలము యొక్క సొంతదారు లేక ఆక్రమణదారు దరఖాస్తు పెట్టుకొనిన మీదట, అట్టి మేజిస్ట్రేటు అట్టి నకలు నొక దానిని అతనికి మూల్యరహితముగా ఈయవలెను.

ఒక పోలీసు స్థానము బాధ్యత గల అధికారి, మరొక స్థానము బాధ్యత గల అధికారిని నోదా వారంటు జారీ చేయుమని ఎప్పుడు కోరవచ్చును.

166. (1) ఒక పోలీసు స్థానము బాధ్యతగల అధికారి, లేక సబ్-ఇన్స్పెక్టరు కంటె తక్కువ కాని హోదాగల పోలీసు అధికారి, ఏదేని దర్యాప్తు చేయుచున్నపుడు తాను తన స్థానము హద్దులలో ఏ స్థలమునందైనను ఏ కేసులో ఏ నోదాను జరిపించ వచ్చునో ఆ కేసులో అట్టి నోదాను జరిపించవలసినదని, అదే జిల్లాలోని, లేక వేరొక జిల్లాలోని మరొక పోలీసు స్థానము బాధ్యత గల అధికారిని కోరవచ్చును.

(2) అట్లు కోరబడినమీదట, అట్టి అధికారి 165వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి చర్య తీసికొనవలెను; వస్తువు ఏదేని దొరికినయెడల ఎవరి కోరికపై ఆ నోదా జరుపబడినదో ఆ అధికారికి దానిని పంపవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద నోదా జరిపించవలసినదని మరొక పోలీసు స్థానము బాధ్యతగల అధికారిని కోరుట వలన కలుగు జాప్యము వలన అపరాధము జరిగినదని మాపు సాక్ష్యము మరుగుపరచబడవచ్చునని లేక నాశనము చేయబడవచ్చునని విశ్వసించుటకు కారణమున్నప్పుడెల్లను, ఒక పోలీసు స్థానము బాధ్యతగల అధికారి, లేక ఈ అధ్యాయము క్రింద ఏదేని దర్యాప్తు చేయుచున్న పోలీసు అధికారి, మరొక పోలీసు స్థానము యొక్క హద్దులలో గల ఏదేని స్థలమును అట్టి స్థలము తన పోలీసు స్థానము హద్దులలోనే యుండిన ఎట్లో అట్లే, 165వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి నోదా చేయుట లేక నోదా జరిపించుట శాసనసమ్మతమైయుండును.

(4) ఉపపరిచ్ఛేదము (3) క్రింద నోదా జరుపుచున్న ఎవరేని అధికారి, అట్టి స్థలము ఏ పోలీసు స్థానము యొక్క హద్దులలో కలదో ఆ స్థానము బాధ్యతగల అధికారికి, వెంటనే ఆ నోదాను గురించి నోటీసు పంపవలెను; 100వ పరిచ్ఛేదము క్రింద తయారు చేయబడిన జాబితా ఏదేని వున్నచో, దాని నకలు నొకదానిని కూడ అట్టి నోటీసుతో బాటు పంపవలెను; 165వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (1) మరియు (3)లలో నిర్దేశించినట్లు వ్రాసియుంచిన రికార్డుల నకళ్లను, ఆ అపరాధమును సంజ్ఞానము చేయుటకు అధికారము గలిగి, అత్యంత సమీపమునగల మేజిస్ట్రేటుకు కూడ పంపవలెను.

(5) నోదా జరుపబడిన స్థలము యొక్క సొంతదారు లేక ఆక్రమణదారు, దరఖాస్తు పెట్టుకొనిన మీదట, ఉప-పరిచ్ఛేదము (4) క్రింద మేజిస్ట్రేటుకు పంపబడిన ఏదేని రికార్డు యొక్క నకలును అతనికి మూల్యరహితముగ ఈయవలెను.

భారతదేశము వెలుపలగల దేశములో లేక స్థలములో దర్యాప్తు చేయుటకై సమర్థాధికారికి అభ్యర్థనలేఖ.

166-ఏ. (1) ఈ స్మృతిలో ఏమి ఉన్నప్పటికినీ, ఒక అపరాధమును గురించి దర్యాప్తు జరుగుచున్నపుడు - భారతదేశము వెలుపలగల ఏదేని దేశములో లేక స్థలములో సాక్ష్యము లభించవచ్చునని, దర్యాప్తు అధికారి లేక దర్యాప్తు అధికారి హోదా కంటె ఉన్నత హోదాగల ఎవరేని అధికారి దరఖాస్తు చేసినచో, ఏదేని క్రిమినల్ న్యాయస్థానము ఒక అభ్యర్థన లేఖను, ఆ దేశము లేక స్థలములో అట్టి అభ్యర్థనను గురించి చర్యతీసుకొనుటకు సమర్థతగల న్యాయస్థానమునకు గాని ప్రాధికారికి గాని

వ్రాసి, ఆ కేసుయొక్క సంగతులు, పరిస్థితులు తెలిసియున్నవని అనుమానించబడిన ఎవరేని వ్యక్తిని వాగ్రూపమున పరీక్షించవలసినదనియు, అట్టి పరీక్ష జరుపుటలో అతడు తెలిపిన కథనమును వ్రాసియుంచవలసినదనియు ఆ కేసుకు సంబంధించి అతని స్వాధీనములోగల ఏదేని దస్తావేజును లేక వస్తువును దాఖలుచేయవలసినదని అట్టి వ్యక్తినిగాని ఎవరేని ఇతర వ్యక్తినిగాని కోరవలసినదనియు అట్లు తీసికొనిన లేక సేకరించిన మొత్తము సాక్ష్యమునుగాని దాని యొక్క అధిప్రమాణీకృత నకళ్లనుగాని అట్లు సేకరించిన వస్తువునుగాని అట్టి లేఖ జారీచేసిన న్యాయస్థానమునకు పంపవలసిన దనియు అట్టి న్యాయస్థానమును లేక ప్రాధికారిని కోరవచ్చును.

(2) ఆ అభ్యర్థనలేఖను, కేంద్ర ప్రభుత్వము ఈ విషయమున నిర్దిష్టపరచు నట్టి రీతిలో పంపవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద వ్రాసియుంచిన ప్రతి కథనమునుగాని అందిన దస్తావేజును లేక వస్తువునుగాని ఈ అధ్యాయము క్రింద దర్యాప్తు జరుపులో సేకరించిన సాక్ష్యముగా భావించవలెను.

భారతదేశములో దర్యాప్తు జరుపుటకై ఏదేని న్యాయస్థానమునకు లేక ఎవరేని ప్రాధికారికి భారతదేశము వెలుపలగల ఏదేని దేశము లేక స్థలము నుండి అభ్యర్థన లేఖ.

166-బీ. (1) భారతదేశమునకు వెలుపలగల దేశము లేక స్థలమునందు దర్యాప్తులోనున్న ఏదేని అపరాధమునకు సంబంధించి ఎవరేని వ్యక్తిని పరీక్షించుటకు గాని ఏదేని దస్తావేజును లేక వస్తువును దాఖలుచేయుటకుగాని అభ్యర్థనలేఖ వ్రాయుటకు ఆ దేశములో లేక స్థలములో సమర్థతగల ఆ దేశములోని లేక స్థలము లోని ఏదేని న్యాయస్థానము నుండి గాని ఎవరేని ప్రాధికారి నుండి గాని అభ్యర్థనలేఖ అందిన మీదట, కేంద్ర ప్రభుత్వము సబబని తలచినచో, అది,-

(i) ఆ లేఖను ముఖ్య మహానగర మేజిస్ట్రేటుకు లేక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకుగాని లేక ఈ విషయములో అతడు నియమించునట్టి మహానగర మేజిస్ట్రేటుకు లేక న్యాయిక మేజిస్ట్రేటుకుగాని పంపవచ్చును. అందుమీదట, ఆ మేజిస్ట్రేటు ఆ వ్యక్తిని తన సమక్షమునకు సమనుచేసి అతని కథనమును వ్రాసియుంచ వలెను లేక ఆ దస్తావేజునుగాని వస్తువునుగాని దాఖలు చేయించవలెను; లేక

(ii) ఆ లేఖను దర్యాప్తుకై ఎవరేని పోలీసు అధికారికి పంపవచ్చును. అందుమీదట ఆ పోలీసు అధికారి, ఆ అపరాధము భారతదేశములో జరిగిన ఎట్లో అదే రీతిలో, ఆ అపరాధమును గురించి దర్యాప్తు చేయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద తీసికొనిన లేక సేకరించిన మొత్తము సాక్ష్యమునుగాని దానియొక్క అధిప్రమాణీకృత నకళ్లనుగాని, అట్లు సేకరించిన వస్తువునుగాని, అభ్యర్థనలేఖను వ్రాసిన న్యాయస్థానమునకు లేక ప్రాధికారికి కేంద్ర ప్రభుత్వము సబబని భావించునట్టి రీతిలో పంపుటకై, ఆ మేజిస్ట్రేటు, లేక సందర్భాను సారముగ పోలీసు అధికారి కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను.

ఇరువది నాలుగు గంటలలో దర్యాప్తు హాజరి కాజాల నప్పుడు ప్రక్రియ.

167. (1) ఎవరేని వ్యక్తి అరెస్టు చేయబడి అభిరక్షలో నిరోధింపబడినపు డెల్లను, 57వ పరిచ్ఛేదము ద్వారా నియతము చేయబడిన ఇరువది నాలుగు గంటల కాలావధిలో ఆ దర్యాప్తు హాజరి కాజాలదని తోచుచుండి, ఆ నిందారోపణను లేక సమాచారమును విశ్వసించుటకు గట్టి ఆధారములున్నపుడెల్లను, పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి, లేక ఆ దర్యాప్తు చేయుచున్న పోలీసు అధికారి, అతని హోదా సబ్-ఇన్స్పెక్టరు కంటె తక్కువ కానిదైనచో, ఇందు ఇటు పిమ్మట ఉంచవలసినదిగా విహితపరచబడు డైరీలోని ఆ కేసుకు సంబంధించిన నమోదుల నకలును అత్యంత

సమీపమునగల న్యాయిక మేజిస్ట్రేటుకు వెంటనే పంపవలెను మరియు అప్పుడే ఆ నిందితుణ్ణి అట్టి మేజిస్ట్రేటు వద్దకు పంపవలెను.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద ఏ మేజిస్ట్రేటు వద్దకు నిందితుడు పంపబడినాడో, ఆ మేజిస్ట్రేటు ఆ కేసును విచారణ జరుపుటకు తనకు అధికారిత ఉన్నను లేకున్నను, ఆ నిందితుణ్ణి మొత్తము మీద పదునైదు దినములకు మించని కాలావధి వరకు, తాను సబబని తలచునట్టి అభిరక్షలో నిరోధించి ఉంచుటకు అయా సమయములందు ప్రాధికార మొసగవచ్చును; ఆ కేసును విచారణ జరుపుటకు గాని విచారణకై పంపుటకుగాని తనకు అధికారిత లేనిచో మరియు నిరోధములో ఇంకనూ ఉంచుట అనావశ్యకమని భావించినచో, అతడు ఆ నిందితుణ్ణి అట్టి అధికారిత గల మేజిస్ట్రేటు వద్దకు పంపుటకు ఉత్తరువు నీయవచ్చును;

అయితే–

(ఏ) నిందితుణ్ణి పోలీసు అభిరక్షలో కాక ఇతరత్రా పదునైదు దినముల కాలావధికి మించి నిరోధములో ఉంచుటకు తగిన ఆధారములున్నవని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో అట్లు చేయుటకు ప్రాధికార మొసగవచ్చును, కాని నిందితుణ్ణి ఏ మేజిస్ట్రేటు అయినను–

(i) మరణదండన, యావజ్జీవ కారావాసము, లేక పది సంవత్సరములకు తక్కువ కాని కాలావధికి కారావాసముతో శిక్షింపదగు అపరాధ సంబంధమైన దర్యాప్తు విషయమున మొత్తము తొంబది దినములకు మించి యుండు కాలావధి వరకు;

(ii) ఏదేని ఇతర అపరాధ సంబంధమైన దర్యాప్తు విషయమున, మొత్తము ఆరువది దినములకు మించియుండు కాలావధి వరకు–

ఈ పేరా క్రింద అభిరక్షలో నిరోధించుటకు ప్రాధికారమొసగరాదు, మరియు సదరు తొంబది దినముల కాలావధి, లేక సందర్భానుసారముగ ఆరువది దినముల కాలావధి ముగిసిన మీదట, నిందితుడు జామీను ఇచ్చుకొనుటకు సిద్ధముగ నుండి అట్లు ఇచ్చుకొనినచో అతనిని జామీనుపై విడుదల చేయవలెను. మరియు ఈ ఉపపరిచ్ఛేదము క్రింద జామీనుపై విడుదల చేయబడిన ప్రతి వ్యక్తియు, 33వ అధ్యాయపు నిబంధనల క్రింద అట్లు విడుదల చేయబడినట్లు ఆ అధ్యాయము నిమిత్తమై భావింపబడును;

(బీ) ఏ మేజిస్ట్రేటుగాని, తన సమక్షమున నిందితుడు హాజరు పరచబడిననే తప్ప, ఈ పరిచ్ఛేదము క్రింద ఏ అభిరక్షలోను అతనిని నిరోధించుటకు ప్రాధికార మొసగరాదు;

(సీ) ఉన్నత న్యాయస్థానముచే ఈ విషయమున ప్రత్యేకముగా అధికార మొసగబడని రెండవ తరగతి మేజిస్ట్రేటు ఎవరు గాని, పోలీసు అభిరక్షలో నిరోధించుటకు ప్రాధికారమొసగరాదు.

వివరీకరణము I:– నిందితుడు జామీను ఇచ్చుకొననంత వరకు, పేరా (ఏ)లో నిర్దిష్టపరచబడిన కాలావధి ముగిసినప్పటికిని, అతడు అభిరక్షలో నిరోధింపబడవలసి యుండునని, సందేహ నివారణార్థమై ఇందు మూలముగా ప్రఖ్యానింపబడినది.

వివరీకరణము II:– పేరా (బీ) క్రింద కోరబడినట్లు ఎవరేని నిందితుడు మేజిస్ట్రేటు సమక్షమున హాజరుపరచబడెనా అను ప్రశ్న ఉత్పన్నమైనచో, నిందితుని హాజరుపరచిన విషయమును, నిరోధించుటకు ప్రాధికారమొసగు ఉత్తరువుపై మేజిస్ట్రేటు చేసిన సంతకముతో రుజువుపరచవచ్చును.

(2-ఏ) ఉపపరిచ్ఛేదము (1), లేక ఉపపరిచ్ఛేదము (2)లో ఏమి ఉన్నప్పటికిని, న్యాయిక మేజిస్ట్రేటు అందుబాటులో లేనియెడల, పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి లేక దర్యాప్తు చేయుమన్న పోలీసు అధికారి, అతని హోదా సబ్-ఇన్స్పెక్టరు హోదా కంటే తక్కువ కానిచో, ఇందు ఇటు పిమ్మట ఉంచవలసినదిగా విహితపరచబడు డైరీలోని ఆ కేసుకు సంబంధించిన నమోదు నకలును, న్యాయిక మేజిస్ట్రేటు యొక్క, లేక మహానగర మేజిస్ట్రేటు యొక్క అధికారములు ఒసగబడిన అత్యంత సమీపమునగల కార్యపాలక మేజిస్ట్రేటుకు పంపవచ్చును; అదే సమయమున నిందితుణ్ణి అట్టి కార్యపాలక మేజిస్ట్రేటు వద్దకు పంపవలెను: అటు మీదట అట్టి కార్యపాలక మేజిస్ట్రేటు, వ్యాసియుంచవలసిన కారణములనుబట్టి, మొత్తముపై ఏడు దినములకు మించకుండు కాలావధి వరకు తాను సబబని తలచునట్టి అభిరక్షలో నిందితుణ్ణి నిరోధించుటకై ప్రాధికారమొసగవచ్చును; అట్లు ప్రాధికారమొసగబడిన నిరోధపు కాలావధి ముగిసిన మీదట, ఇంకనూ నిరోధించుటకై ఉత్తరువు నిమ్మటకు సమర్థతగల మేజిస్ట్రేటుచే అట్టి ఉత్తరువు ఈయబడిననే తప్ప, నిందితుణ్ణి జామీనుపై విడుదల చేయవలెను; అట్లు ఇంకనూ నిరోధించుటకై ఉత్తరువు చేయబడిన యెడల, ఉపపరిచ్ఛేదము (2)లో గల వినాయింపు ఖండము యొక్క పేరా (ఏ)లో నిర్దిష్టపరచిన కాలావధిని సంగణన చేయుటలో కార్యపాలక మేజిస్ట్రేటుచే ఈ ఉపపరిచ్ఛేదము క్రింద ఈయబడిన ఉత్తరువు క్రింద నిందితుడు అభిరక్షలో నిరోధింపబడిన కాలావధిని లెక్కలోనికి తీసుకొనవలెను:

అయితే, పైన చెప్పబడిన కాలావధి ముగియుటకు పూర్వమే, కార్యపాలక మేజిస్ట్రేటు, పోలీసు స్టేషను బాధ్యతగల అధికారిచే గాని, సందర్భానుసారముగ, దర్యాప్తు జరుపుచున్న పోలీసు అధికారిచేగాని తనకు పంపబడిన కేసు రికార్డులను, కేసుకు సంబంధించిన డైరీలోని నమోదుల నకలుతో సహా అత్యంత సమీపమునగల న్యాయిక మేజిస్ట్రేటుకు పంపవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద పోలీసు అభిరక్షలో నిరోధించుటకు ప్రాధికార మొసగు మేజిస్ట్రేటు అట్లు చేయుటకు గల తన కారణములను వ్యాసియుంచవలెను.

(4) ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు మినహా, అట్టి ఉత్తరువు నిమ్మనట్టి ఇతర మేజిస్ట్రేటు ఎవరైనను, దానిని ఇమ్మటకు గల తన కారణములతో సహా, ఆ ఉత్తరువు నకలు నొకదానిని ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు పంపవలెను.

(5) మేజిస్ట్రేటుచే సమను కేసుగా విచారణ జరుపబడదగిన ఏదేని కేసులో, నిందితుణ్ణి అరెస్టు చేసిన తేదీ నుండి ఆరు మాసముల కాలావధి లోపల దర్యాప్తు పూర్తి కానిచో, దర్యాప్తుచేయు అధికారి ప్రత్యేక కారణములనుబట్టియు, న్యాయము చేకూర్చుటకును ఆ దర్యాప్తును ఆరు మాసముల కాలావధికి మించి కొనసాగింపుట అవశ్యకమని మేజిస్ట్రేటును తృప్తిపరచిననే తప్ప, మేజిస్ట్రేటు, ఆ అపరాధమును గూర్చి దర్యాప్తును అంతటితో ఆపివేయుచు ఉత్తరువు నీయవలెను.

(6) అపరాధమును గూర్చి దర్యాప్తును అంతటితో ఆపివేయుచు ఉపపరిచ్ఛేదము (5) క్రింద ఉత్తరువు ఈయబడినయెడల, సెషన్సు న్యాయాధీశుడు తనకు దరఖాస్తు పెట్టుకొనబడిన మీదటగాని అన్యథాగాని, ఆ అపరాధమును గూర్చి ఇంకను దర్యాప్తు చేయవలసియుండునని అభిప్రాయపడినచో, అతడు ఉపపరిచ్ఛేదము (5) క్రింద ఈయబడిన ఉత్తరువును రద్దుచేసి, జామీను మరియు ఇతర విషయములను గూర్చి తాను నిర్దిష్టపరమనట్టి ఆదేశములకు లోబడి, ఆ అపరాధమును గూర్చి ఇంకనూ దర్యాప్తు చేయవలసినదని ఆదేశించవచ్చును.

దర్యాప్తును గురించి అధీనస్థ పోలీసు అధికారి రిపోర్టు.

168. ఎవరేని అధీనస్థ పోలీసు అధికారి ఈ అధ్యాయము క్రింద ఏదేని దర్యాప్తు చేసినప్పుడు అతడు అట్టి దర్యాప్తు ఫలితమును పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి రిపోర్టు చేయవలెను.

తగిన సాక్ష్యము లేనప్పుడు నిందితుని విడుదల.

169. ఈ అధ్యాయము క్రింద దర్యాప్తు చేసిన మీదట, నిందితుణ్ణి మేజిస్ట్రేటు వద్దకు పంపుటను సమర్థించుటకు అతనిపై చాలినంత సాక్ష్యముగాని, అతనిని అనుమానించుటకు యుక్తమైన ఆధారముగాని లేదని పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి తోచినచో, అట్టి అధికారి, అట్టి వ్యక్తి అభిరక్షలో ఉన్నచో, ఆ అపరాధమును పోలీసు రిపోర్టుపై సంజ్ఞానము చేయుటకును, నిందితుణ్ణి విచారించుటకు లేక విచారణకై పంపుటకును అధికారముగల మేజిస్ట్రేటు సమక్షమున ఎప్పుడు కోరిన అప్పుడు హాజరగుదునని అతడు అట్టి అధికారి ఆదేశించునట్లు జామీనుదార్లతోగాని, జామీనుదారు లేకుండగాని, ఒక బాండును నిష్పాదించిన మీదట అతనిని విడుదల చేయవలెను.

చాలినంత సాక్ష్యము ఉన్నప్పుడు, కేసులను మేజిస్ట్రేటుకు పంపవల్సి యుండుట.

170. (1) ఈ అధ్యాయము క్రింద దర్యాప్తు చేసిన మీదట, పైన చెప్పబడిన విషయమున చాలినంత సాక్ష్యము ఉన్నదని, లేక యుక్తమైన ఆధారము ఉన్నదని పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి తోచినచో, అట్టి అధికారి ఆ అపరాధమును పోలీసు రిపోర్టుపై సంజ్ఞానము చేయుటకును నిందితుణ్ణి విచారించుటకు లేక విచారణకై పంపుటకును అధికారము గల మేజిస్ట్రేటు వద్దకు అట్టి నిందితుణ్ణి అభిరక్షలో పంపవలెను; లేక ఆ అపరాధము జామీను యోగ్యమైనదైయుండి నిందితుడు హామీ ఈయగలిగినచో అట్టి మేజిస్ట్రేటు సమక్షమున నియత దినమున హాజరగుటకును, అన్యథా ఆదేశించబడు వరకు, అట్టి మేజిస్ట్రేటు సమక్షమున అనుదినము హాజరగుటకును అతని నుండి హామీ తీసికొనవలెను.

(2) పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి, ఈ పరిచ్ఛేదము క్రింద ఎవరేని నిందితుణ్ణి మేజిస్ట్రేటు వద్దకు పంపినప్పుడు, లేక అట్టి మేజిస్ట్రేటు సమక్షమున హాజరగుటకు ఆ నిందితుని నుండి హామీ తీసికొనినప్పుడు, ఆ అధికారి, అట్టి మేజిస్ట్రేటుకు అతని సమక్షమున దాఖలు చేయవలసియుండు ఏదేని ఆయుధమును లేక ఇతర వస్తువును పంపవలెను; ఫిర్యాది (ఎవరేని ఉన్నచో) అతనిని మరియు ఆ కేసు యొక్క సంగతులు, పరిస్థితులు తెలిసియున్నవారని అట్టి అధికారికి తోచునట్టి వ్యక్తులలో నుండి ఆ అధికారి ఆవశ్యకమని తలచునంత మందిని, తద్వారా ఆదేశించినట్లు ఆ మేజిస్ట్రేటు సమక్షమున హాజరై నిందితుడిపైగల ఆరోపణ విషయమున, అభియోగమును తెల్చుటకు లేక సందర్భానుసారముగ సాక్ష్యమును ఇచ్చుటకు ఒక బాండును నిష్పాదించవలసినదని కోరవలెను.

(3) ఆ బాండులో ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము పేర్కొనబడినచో, అట్టి న్యాయస్థానమునందు అట్టి మేజిస్ట్రేటు ఆ కేసును పరిశీలనకై లేక విచారణకై ఏ న్యాయస్థానమునకు నిర్దేశించునో ఆ న్యాయస్థానము చేరియున్నట్లు భావించవలెను; అయితే అందుకు అట్టి నిర్దేశమును గూర్చి అట్టి ఫిర్యాదికి, లేక వ్యక్తులకు యుక్తమైన నోటీసు ఈయబడియుండవలెను.

(4) ఏ అధికారి సమక్షమున ఆ బాండు నిష్పాదించబడినదో ఆ అధికారి, దానిని నిష్పాదించిన వ్యక్తులలో ఒకరికి దాని నకలును ఇచ్చి, తరువాత అసలు ప్రతిని తన రిపోర్టుతో మేజిస్ట్రేటుకు పంపవలెను.

ఫిర్యాదీని, సాక్ష్యులను పోలీసు అధికారి వెంటరావలెనని కోరరాదు, వారిని అవరోధమునకు గురిచేయరాదు.

171. ఎవరేని ఫిర్యాది, లేక సాక్షి న్యాయస్థానమునకు వెళ్లినప్పుడు అతనిని ఎవరేని పోలీసు అధికారి వెంట వెళ్లవలెనని కోరరాదు, లేక అనావశ్యక అవరోధమునకుగాని అసౌకర్యమునకుగాని గురిచేయరాదు, లేక అతడు హాజరగుటకు అతని బాండు తప్ప ఏదేని ఇతర హామీ ఈయవలెనని అతనిని కోరరాదు:

అయితే, ఎవరేని ఫిర్యాది, లేక సాక్షి 170వ పరిచ్ఛేదములో ఆదేశించబడినట్లు హాజరగుటకు, లేక బాండును నిష్పాదించుటకు నిరాకరించినచో, పోలీసు స్టేషను

బాధ్యతగల అధికారి, అతనిని అభిరక్షలో మేజిస్ట్రేటు వద్దకు పంపవచ్చును, ఆ మేజిస్ట్రేటు అతడు అట్టి బాండును నిష్పాదించునంత వరకు లేక ఆ కేసు యొక్క ఆకర్ణనము పూర్తియగువరకు అతనిని అభిరక్షలో నిరోధించవచ్చును.

దర్యాప్తు చర్యల డైరీ.

172. (1). ఈ అధ్యాయము క్రింద దర్యాప్తు చేయు ప్రతి పోలీసు అధికారియు, సమాచారము తనకు అందిన సమయమును, తాను దర్యాప్తు ప్రారంభించిన సమయమును, ముగించిన సమయమును, దర్శించిన స్థలము, లేక స్థలములను తన దర్యాప్తులో తెలియవచ్చిన పరిస్థితులను వివరించుచు ఏ రోజుకారోజు డైరీలో తన దర్యాప్తు చర్యలను నమోదు చేయవలెను.

(2) ఏదేని క్రిమినల్ న్యాయస్థానము, అట్టి న్యాయస్థానములో పరిశీలన లేక విచారణలోనున్న కేసుకు సంబంధించిన పోలీసు డైరీలను తెప్పించవచ్చును, అట్టి డైరీలను, ఆ కేసులో సాక్ష్యముగ కాకుండ, అట్టి పరిశీలన లేక విచారణలో తోడ్పాటుకు ఉపయోగించవచ్చును.

(3) నిందితునికి గాని, అతని ఏజెంట్లకు గాని అట్టి డైరీలను తెప్పించుకొనుటకు హక్కు ఉండదు, న్యాయస్థానము వాటిని సంప్రదించినంత మాత్రమున వాటిని చూచుటకు నిందితునికి గాని అతని ఏజెంట్లకు గాని హక్కు ఉండదు, కాని, వాటిని వ్వాసిన పోలీసు అధికారి ఏదేని జ్ఞప్తికి తెచ్చుకొనుటకై వాటిని ఉపయోగించుచో, లేక అట్టి పోలీసు అధికారి చెప్పినదానిని ఖండించు నిమిత్తమై న్యాయస్థానము వాటిని ఉపయోగించుచో, భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 161వ పరిచ్ఛేదము, లేక సందర్భానుసారముగ, 145వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు వర్తించును.

1872 లోని 1వ చట్టము.

దర్యాప్తు పూర్తియైన మీదట పోలీసు అధికారి రిపోర్టు.

173. (1) ఈ అధ్యాయము క్రింది ప్రతి దర్యాప్తును, అనావశ్యకమైన జాప్యము లేకుండ పూర్తిచేయవలెను–

(2) (i) అది పూర్తి చేయబడిన వెనువెంటనే పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి, పోలీసు రిపోర్టుపై ఆ అపరాధమును సంజ్ఞానము చేయుటకు అధికారము గల మేజిస్ట్రేటుకు, రాజ్య ప్రభుత్వముచే విహితపరచబడిన ప్రరూపములో ఒక రిపోర్టును పంపవలెను, ఆ రిపోర్టులో ఈ క్రింది విషయములను తెలుపవలెను–

(ఏ) పక్షకారుల పేర్లు;

(బీ) సమాచారపు స్వభావము;

(సీ) ఆ కేసు యొక్క పరిస్థితులు తెలిసినవారని తోచుచున్నట్టి వ్యక్తుల పేర్లు;

(డీ) అపరాధము ఏదైనా చేయబడినట్లు తోచుచున్నచో, ఎవరు చేసినట్లు తోచుచున్నది;

(ఈ) నిందితుడు అరెస్టు చేయబడినదీ, లేనిదీ;

(ఎఫ్) అతడు అతని బాండుపై విడుదల చేయబడినాడా, చేయబడినచో; జామీనుదారులతోనా, లేక జామీనుదారులు లేకుండానా,

(జీ) అతడు 170వ పరిచ్ఛేదము క్రింద అభిరక్షలో పంపబడినాడా;

(ii) ఆ అధికారి తాను తీసికొనిన చర్యను గూర్చి, ఆ అపరాధము చేయబడినట్లు సమాచారమును మొదట అందజేసిన వ్యక్తి ఎవరేని ఉన్నచో, ఆ వ్యక్తికి రాజ్యప్రభుత్వము విహితము చేయు రీతిగా తెలియజేయవలెను.

(3) 158వ పరిచ్ఛేదము క్రింద ఎవరేని ఉన్నత పోలీసు అధికారి నియమింప బడినయెడల, ఆ రిపోర్టు, ఏ కేసులో రాజ్యప్రభుత్వము సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఏ అధికారి ద్వారా సమర్పింపబడవలెనని ఆదేశించునో, ఆ కేసులో ఆ అధికారి ద్వారా అట్లు సమర్పింపబడవలెను; మేజిస్ట్రేటు ఉత్తరువులు వమ్ము లోపుగా, అతడు పోలీసు సేవషను బాధ్యతగల అధికారిని దర్యాప్తు ఇంకనూ చేయవలసినదిగా ఆదేశించవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద పంపబడిన రిపోర్టునుబట్టి నిందితుడు అతని బాండుపై విడుదల చేయబడినాడని గోచరించినపుడెల్లను, మేజిస్ట్రేటు తాను సబబని తలచునట్లు అట్టి బాండును ఉన్మోచన చేయుటకుగాని, అన్యథాగాని ఉత్తరువును ఈయవలెను.

(5) అట్టి రిపోర్టు 170వ పరిచ్ఛేదము వర్తించునట్టి కేసుకు సంబంధించిన దైనయెడల, పోలీసు అధికారి ఆ రిపోర్టుతోబాటు ఈ క్రింది వాటిని మేజిస్ట్రేటుకు పంపవలెను–

(ఏ) ఏ దస్తావేజులపై లేక వాటి సంబద్ధ ఉదాహృతులపై ప్రాసిక్యూషను ఆధారపడదలచినదో ఆ దస్తావేజులలో నుండి, దర్యాప్తు జరుగుచుండగా అదివరకే మేజిస్ట్రేటుకు పంపబడినవి కాక ఇతర దస్తావేజులు, లేక వాటి సంబద్ధ ఉదాహృతులు;

(బీ) 161వ పరిచ్ఛేదము క్రింద వ్రాసియుంచబడినట్టివై, ప్రాసిక్యూషను తమ సాక్ష్యులుగా పరీక్షించదలచిన వ్యక్తులందరి కథనములు.

(6) అట్టి ఏదేని కథనములోని భాగమేదైనను ఆ చర్యల యొక్క విషయ వస్తువుకు సంబద్ధమైనది కాదనిగాని, న్యాయము చేకూర్చుటకుగాను నిందితునికి దానిని వెల్లడి చేయుట ఆవశ్యకము కాదనియు, ప్రజాహితము దృష్ట్యా అనుచితమైన దనియుగాని పోలీసు అధికారి అభిప్రాయపడినచో, అతడు, ఆ కథనములోన్ని అట్టి భాగమును సూచించి, నిందితునికి ఇచ్చెడు నకళ్ల నుండి అట్టి భాగమును తొలగించ వలెనని ఆ మేజిస్ట్రేటును కోరుము అట్లు కోరుటకు తన కారణములను తెలిపెడు ఒక వివరణను జతపరచవలెను.

(7) కేసును దర్యాప్తు చేయు పోలీసు అధికారి, వీలునుబట్టి ఉపపరిచ్ఛేదము (5)లో నిర్దేశింపబడిన అన్ని, లేక ఏవేని దస్తావేజుల నకళ్లను నిందితునకు ఈయ వచ్చును.

(8) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఏదేని అపరాధము విషయమున, ఉపపరిచ్ఛేదము (2) క్రింది రిపోర్టు మేజిస్ట్రేటుకు పంపబడిన పిమ్మట దర్యాప్తు ఇంకనూ జరుపుటను నివారించునదిగా భావింపబడరాదు; అట్టి దర్యాప్తులో పోలీసు సేవషను బాధ్యతగల అధికారి, వాగ్రూపముగనైనను, దస్తావేజీ రూపముగనైనను అదనపు సాక్ష్యమును పొందినయెడల, అతడు, విహితప్రరూపములో అట్టి సాక్ష్యమును గూర్చి అదనపు రిపోర్టును, లేక రిపోర్టులను మేజిస్ట్రేటుకు పంపవలెను, మరియు (2) నుండి (6) వరకు గల ఉపపరిచ్ఛేదముల నిబంధనలు అట్టి రిపోర్టు, లేక రిపోర్టుల విషయమున వీలైనంతమేరకు అవి ఉపపరిచ్ఛేదము (2) క్రింద పంపబడిన రిపోర్టు విషయమున ఎట్లు వర్తించునో అట్లే వర్తించును.

ఆత్మహత్య మొదలైన వాటిని గురించి పోలీసు వారు పరిశీలనచేసి రిపోర్టును పంపవలసి యుండుట.

174. (1) ఒక పోలీసు సేవషను బాధ్యతగల అధికారికి గాని, ఆ విషయమై రాజ్యప్రభుత్వముచే ప్రత్యేకముగా అధికారమీయబడిన ఎవరేని ఇతర పోలీసు అధికారికి గాని, ఎవరేని వ్యక్తి ఆత్మహత్య చేసికొనినాడని, లేక మరొక వ్యక్తిచేనైనను, జంతువుచే నైనను, యంత్రముచేనైనను, ప్రమాదము వలననైనను చంపబడినాడని లేక మరొక వ్యక్తి అపరాధము చేసినట్లు యుక్తమైన అనుమానమును కలిగించెడు పరిస్థితులలో

మరణించినాడని సమాచారము అందినప్పుడు అతడు, మరణ విచారణ జరుపుటకు అధికారము గలిగి అత్యంత సమీపమునగల కార్యపాలక మేజిస్ట్రేటుకు అట్టి సమాచారమును వెంటనే తెలియజేయవలెను, రాజ్యప్రభుత్వముచే విహితపరచబడిన ఏదేని నియమము ద్వారాన్నైనను జిల్లా, లేక సబ్-డివిజనలు మేజిస్ట్రేటు యొక్క ఏదేని సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారాన్నైనను, వేరు విధముగా ఆదేశించబడిననే తప్ప, అట్టి మృత వ్యక్తి యొక్క శవము ఉన్న స్థలమునకు పోయి ఇరుగు పొరుగున నివసించెడి ఇద్దరు లేక అంతకెక్కువ మంది గౌరవనీయులైనట్టి వారి సమక్షములో పరీక్షచేసి, ఆ శవముపై కన్పించిన గాయములను, ఎముకలు విరుగుటను, చర్మము కములుటను, హానిసూచక ఇతర చిహ్నములను వివరించుచు ఏ రీతిగా, మరియు ఆయుధము, లేక సాధనము (ఏదైన ఉన్నచో) దేనిచే అట్టి చిహ్నములు కలిగింపబడినట్లు తోచుచున్నవో తెలుపుచు, మరణమునకు కారణము ఏదిగా కాన్పించుచున్నదో తెల్పు రిపోర్టును తయారు చేయవలెను.

(2) ఆ రిపోర్టుపై అట్టి పోలీసు అధికారియు, ఇతర వ్యక్తులు లేక వారిలో ఆ రిపోర్టుతో ఏకీభవించు వారును సంతకము చేయవలెను; ఆ రిపోర్టును జిల్లా మేజిస్ట్రేటుకు లేక సబ్-డివిజనలు మేజిస్ట్రేటుకు వెంటనే పంపవలెను.

(3) (i) ఒక స్త్రీ తనకి వివాహము జరిగిన ఏడు సంవత్సరముల లోపల ఆత్మహత్య చేసికొనిన కేసు అయినపుడు; లేక

(ii) ఒక స్త్రీ తన వివాహము జరిగిన ఏడు సంవత్సరముల లోపల మరణించుటకు సంబంధించిన కేసు అయియుండి అట్టి స్త్రీ విషయములో మరొక వ్యక్తి అపరాధము చేసినట్లు యుక్తమైన అనుమానము కలిగించెడు ఏవేని పరిస్థితులు ఉన్నపుడు; లేక

(iii) ఒక స్త్రీ తన వివాహము జరిగిన ఏడు సంవత్సరముల లోపల మరణించుటకు సంబంధించిన కేసు అయియుండి ఆ స్త్రీ యొక్క బంధువు ఎవరైనను ఈ విషయమై విజ్ఞప్తి చేసినపుడు; లేక

(iv) మరణ కారణమును గూర్చి ఏదేని సందేహము ఉన్నపుడు; లేక

(v) ఏదేని ఇతర కారణమునుబట్టి శవపరీక్ష జరిపించుట ఉపయుక్తమని పోలీసు అధికారి భావించినపుడు-

అతడు, ఈ విషయమై రాజ్యప్రభుత్వము విహితపరచునట్టి నియమములకు లోబడి, శవపరీక్ష జరిపించుటకై అప్పటి వాతావరణ పరిస్థితిని, పంపవలసిన దూరమునుబట్టి శవము దారిలోనే కుళ్ళిపోయి శవ పరీక్ష నిరుపయోగమగు ప్రమాదములేనిచో, ఆ శవమును అత్యంత సమీపమునగల సివిలు సర్జను వద్దకుగాని రాజ్యప్రభుత్వముచే ఈ విషయమై నియమింపబడిన అర్హత గలిగిన ఇతర వైద్యుని వద్దకుగాని పంపవలెను.

(4) మరణ విచారణలు జరుపుటకు ఈ క్రింది మేజిస్ట్రేట్లకు అధికారము ఉండును; వారెవరనగా-ఎవరేని జిల్లా మేజిస్ట్రేటు, లేక సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు, రాజ్యప్రభుత్వముచే గాని, జిల్లా మేజిస్ట్రేటుచే గాని ఈ విషయమై ప్రత్యేకముగా అధికారమీయబడిన ఎవరేని ఇతర కార్యపాలక మేజిస్ట్రేటు.

వ్యక్తులను సమనుచేయు అధికారము.

175. (1) 174వ పరిచ్ఛేదము క్రింద చర్యను తీసుకొను పోలీసు అధికారి, సదరు దర్యాప్తు నిమిత్తమై పైన చెప్పబడినట్లు ఇద్దరు, లేక అంతకెక్కువ మంది

వ్యక్తులను మరియు ఆ కేసు యొక్క సంగతులు తెలిసినవాడని తోచు ఎవరేని ఇతర వ్యక్తిని, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా సమను చేయవచ్చును, అట్లు సమను చేయబడిన ప్రతి వ్యక్తియు, హాజరై, జవాబులు వలన తనను నేరారోపణకుగాని, శాస్తికిగాని, సమపహరణకుగాని బహుశ: గురిచేయు వైఖరిగల ప్రశ్నలకు తప్ప ఇతర ప్రశ్నలన్నింటికిని యథార్థముగా జవాబులను ఈయవలసియుండును.

(2) సంగతులనుబట్టి, 170వ పరిచ్ఛేదము వర్తించునట్టి ఏదేని సంజ్ఞేయ అపరాధము చేయబడినట్లు తెలియరానిచో ఆ పోలీసు అధికారి మేజిస్ట్రేటు న్యాయ స్థానమున అట్టి వ్యక్తులు హాజరు కావలసినదని కోరరాదు.

మరణ కారణమును గూర్చి మేజిస్ట్రేటుచే పరిశీలన.

176. (1) ఏ వ్యక్తియైనను పోలీసు అభిరక్షలో నుండగా మరణించినప్పుడు లేక 174వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3)లోని ఖండము (i) లేక ఖండము (ii)లో నిర్దేశించినటువంటి కేసు అయినపుడు మరణ విచారణ జరుపుటకు అధికారము గలిగి అత్యంత సమీపమునగల మేజిస్ట్రేటు, అట్టి మరణ కారణములను గూర్చి, పోలీసు అధికారిచే జరుపబడిన దర్యాప్తుకు బదులుగా గాని దానికి అదనముగాగాని పరిశీలన జరుపవలెను; మరియు 174వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనబడినట్టి ఏదేని ఇతర కేసులో అట్లు మరణ విచారణ జరుపుటకు అధికారమున్న ఏ మేజిస్ట్రేటు అయినను అట్లు పరిశీలన జరుపవచ్చును; అతడు అట్లు పరిశీలన జరుపుచో అపరాధమును గూర్చి పరిశీలన జరుపుటలో ఎట్టి అధికారములు ఉండునో అట్టి అధికారములన్నియు అట్టి పరిశీలన జరుపుటలో అతనికి ఉండును.

(2) అట్టి పరిశీలన జరుపు మేజిస్ట్రేటు ఆ కేసు యొక్క పరిస్థితులనుబట్టి దానికి సంబంధించి తాను తీసుకొను సాక్ష్యమును, ఇందు ఇటు పిమ్మట విహితపరచ బడిన ఏ రీతిగానైనను వ్రాసిఉంచవలెను.

(3) ఎవరేని వ్యక్తి యొక్క మరణ కారణములను కనుగొనుటకై, అదివరకే పాతిపెట్టబడిన అతని శవమును పరీక్షించుట ఉపయుక్తమని అట్టి మేజిస్ట్రేటు భావించి నపుడెల్లను, అట్టి మేజిస్ట్రేటు ఆ శవమును త్రవ్వి తీయించి పరీక్ష చేయించవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద పరిశీలన జరుపబడవలసియున్నయెడల మేజిస్ట్రేటు, ఆచరణ సాధ్యమైనపుడెల్లను, మృతుని బంధువులలో ఎవరి పేర్లు, చిరునామాలు తెలిసియున్నవో వారికి తెలియజేసి వారిని పరిశీలన సమయమున హాజరై యుండుటకు అనుమతించవలెను.

వివరీకరణము:- ఈ పరిచ్ఛేదములో "బంధువు" అను పదమునకు తల్లి దండ్రులు, సంతానము, తోబుట్టువులు మరియు భార్య లేక భర్త అని అర్థము.

అధ్యాయము 13.

పరిశీలనలలోను, విచారణలలోను క్రిమినలు న్యాయస్థానముల అధికారిత.

పరిశీలనయు, విచారణయు జరుపవలసిన మామూలు స్థలము.

177. ప్రతి అపరాధ పరిశీలనయు, విచారణయును, ఆ అపరాధము ఏ న్యాయస్థాన స్థానిక అధికారిత్ పరిధిలో చేయబడినదో ఆ న్యాయస్థానముచే మామూలుగా జరుపబడవలెను.

పరిశీలన లేక విచారణ స్థలము.

178. (ఏ) అనేక స్థానిక ప్రాంతములలో ఏ ప్రాంతమునందు అపరాధము చేయబడినదో అనిశ్చితముగా నున్నప్పుడు, లేక

(బీ) అపరాధము కొంతవరకు ఒక స్థానిక ప్రాంతములోను కొంతవరకు మరొక స్థానిక ప్రాంతములోను చేయబడినయెడల, లేక

(సీ) అపరాధము కొనసాగుచున్నదో, ఒకటి కంటె ఎక్కువ స్థానిక ప్రాంతములలో చేయబడుచున్నయెడల, లేక

(డీ) అది వేరువేరు స్థానిక ప్రాంతములలో చేయబడిన అనేక కార్యములతో కూడియున్నదైనయెడల,

అట్టి స్థానిక ప్రాంతములలో ఏ ప్రాంతమునైనను అధికారిత కలిగియున్న న్యాయస్థానముచే ఆ అపరాధ పరిశీలన గాని విచారణగాని జరుపబడవచ్చును.

కార్యము చేయ బడినచోట, లేక పరిణామము కలిగినచోట అపరాధ విచారణ జరుపవలెను.

179. చేయబడిన దేనినిబట్టియైనను మరియు తత్పరిణామమునుబట్టియైనను ఒక కార్యము అపరాధమైనప్పుడు, ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో అది చేయబడినదో, లేక అట్టి పరిణామము కలిగినదో ఆ న్యాయస్థానముచే ఆ అపరాధ పరిశీలనగాని విచారణగాని జరుపబడవచ్చును.

ఒక కార్యము నకు ఇతర అపరాధముతో గల సంబంధము వలన అది అపరాధమైన యెడల విచారణ స్థలము.

180. ఏదేని కార్యము, స్వత: అపరాధమైనట్టి లేక కర్త అపరాధము చేయుటకు సమర్థత కలవాడైనచో అపరాధమగునట్టి ఏదేని మరొక కార్యముతో సంబంధము కలిగియున్న కారణమున అపరాధమగునప్పుడు, ఆ అపరాధము యొక్క పరిశీలన లేక విచారణ, ఆ రెండు కార్యములలో ఏ కార్యమైనను ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో చేయబడెనో ఆ న్యాయస్థానముచే జరుపబడవచ్చును.

కొన్ని అపరాధముల విషయములో విచారణ స్థలము.

181. (1) థగ్గు అయియుండుట, లేక థగ్గుచే చేయబడిన హత్య, బందిపోటు, హత్యతో కూడిన బందిపోటు, బందిపోటు దొంగల ముఠాకు చెంది యుండుట, లేక అభిరక్షలో నుండి పారిపోవుట-వీటిలో ఏ అపరాధము యొక్క పరిశీలన యైనను, విచారణయైనను, ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో ఆ అపరాధము చేయబడినదో, లేక నిందితుడు దొరికినాడో ఆ న్యాయస్థానముచే జరుపబడవచ్చును.

(2) ఒక వ్యక్తిని వ్యపహరించుట, లేక అపహరించుటను గూర్చిన ఏదేని అపరాధము యొక్క పరిశీలనగాని, విచారణగాని ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో ఆ వ్యక్తి వ్యపహరింపబడెనో లేక అపహరింపబడెనో, లేక తీసికొనిపోబడెనో, లేక దాచబడెనో, లేక నిరోధింపబడెనో ఆ న్యాయస్థానముచే జరుపబడవచ్చును.

(3) దొంగతనము, బలాద్గ్రహణము లేక దోపిడి అను అపరాధమును గూర్చిన పరిశీలన లేక విచారణ, ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో – ఆ అపరాధము చేయబడినదో, లేక ఆ అపరాధమునకు ఆస్పదమైన దొంగిలింపబడిన ఆస్తి ఆ అపరాధమును చేసిన ఎవరేని వ్యక్తి యొక్క, లేక అట్టి ఆస్తి దొంగిలింపబడినదని తెలిసియుండియు లేదా అట్లు విశ్వసించుటకు కారణముండియు ఆ ఆస్తిని స్వీకరించి నట్టి, ఉంచుకొనినట్టి ఎవరేనీ వ్యక్తి యొక్క స్వాధీనమునందుండెనో– ఆ న్యాయ స్థానముచే జరుపబడవచ్చును.

(4) ఆపరాధిక దుర్వినియోగము లేక ఆపరాధిక న్యాసభంగము అను అపరాధమును గూర్చిన పరిశీలనగాని, విచారణగాని ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో ఆ అపరాధము చేయబడెనో, లేక ఆ అపరాధమునకు ఆస్పదమైన ఆస్తిలోని ఏదేని భాగము నిందితునిచే స్వీకరింపబడెనో, లేక ఉంచుకొనబడెనో లేదా అతడు వాపసు చేయవలెననియైనను, లెక్క చెప్పవలెననియైనను కోరబడెనో ఆ న్యాయ స్థానముచే జరుపబడవచ్చును.

(5) దొంగిలింపబడిన ఆస్తిని స్వాధీనమునందుంచుకొనుటకు సంబంధించిన ఏదేని అపరాధమును గూర్చిన పరిశీలనగాని, విచారణగాని, ఏ న్యాయస్థానపు స్థానిక

అధికారితా పరిధిలో ఆ అపరాధము చేయబడెనో, లేక ఆ దొంగిలింపబడిన ఆస్తి దొంగిలింపబడినదనే తెలిసియుండియు లేక అట్లు విశ్వసించుటకు కారణముండియు స్వీకరించిన, లేక ఉంచుకొనిన వ్యక్తియొక్క స్వాధీనమునందుండెనో ఆ న్యాయ స్థానముచే జరుపబడవచ్చును.

జాబులు మొదలైన వాటిద్వారా జరుపబడిన అపరాధములు.

182. దగాకు సంబంధించిన ఏదేని అపరాధమును గూర్చిన పరిశీలనగాని, విచారణగాని, జాబులు, లేక దూరసంచార సందేశముల ద్వారా ఆ మోసము జరుప బడినచో, ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో అట్టి జాబులు లేక సందేశములు పంపబడెనో, లేదా స్వీకరింపబడెనో ఆ న్యాయస్థానముచే జరుపబడ వచ్చును; దగాచేసి నిజాయితీ లేకుండా ఆస్తిని అందజేయించుట అను అపరాధమును గూర్చిన పరిశీలనగాని, విచారణగాని ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో ఆ ఆస్తి, మోసగింపబడిన వ్యక్తిచే అందజేయబడెనో, లేక నిందితునిచే స్వీకరింపబడెనో ఆ న్యాయస్థానముచే జరుపబడవచ్చును.

1860 లోని 45వ చట్టము.

(2) భారత శిక్షా స్మృతి యొక్క 494వ పరిచ్ఛేదము, లేక 495వ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమైన ఏదేని అపరాధమును గూర్చిన పరిశీలనగాని, విచారణగాని ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో ఆ అపరాధము చేయబడెనో, లేక అపరాధి తన మొదటి వివాహపు భార్యతో లేక భర్తతో వివరిసారిగా నివసించెనో లేక అపరాధము చేయబడిన తరువాత మొదటి వివాహపు భార్య స్థిరనివాసమేర్పరుచుకొనెనో, ఆ న్యాయ స్థానముచే జరుపబడవచ్చును.

ప్రయాణము లేక జలమార్గ ప్రయాణములో చేయబడిన అపరాధము.

183. ఏదేని అపరాధము, ఏ వ్యక్తిచే లేక ఏ వ్యక్తి విషయమున లేక ఏ వస్తువు విషయమున చేయబడినదో ఆ వ్యక్తి లేక ఆ వస్తువు ప్రయాణము, లేక జలమార్గ ప్రయాణము చేయుచున్నపుడు చేయబడినచో, ఆ అపరాధమును గూర్చిన పరిశీలనగాని, విచారణగానీ ఏ న్యాయస్థానపు స్థానిక అధికారితా పరిధిలో నుండి, లేక అధికారితలోనికి ఆ వ్యక్తి లేక వస్తువు ఆ ప్రయాణములో లేక జలమార్గ ప్రయాణములో వెళ్లినో ఆ న్యాయస్థానముచే జరుపబడవచ్చును.

కలిపి విచారణ చేయదగు అపరాధముల విచారణ స్థలము.

184. (ఏ) ఎవరేని వ్యక్తిచే చేయబడిన అపరాధములు, 219, 220 లేక 221వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలననుసరించి ఆ వ్యక్తిపై ఒకే విచారణలో అట్టి ప్రతి అపరాధమునకు ఆరోపణమోపి విచారింపదగినవైనయెడల, లేక

(బీ) అనేక మంది వ్యక్తులచే చేయబడిన అపరాధము లేక అపరాధములు 223వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల ననుసరించి ఆ వ్యక్తులందరిని కలిపి వారిపై ఆరోపణచేసి విచారణ జరుపదగినవైనయెడల,

ఆ అపరాధములలో ఏ అపరాధమును గురించియైనను పరిశీలనగాని, విచారణ గాని జరుపుటకు సమర్థతగల ఏ న్యాయస్థానముచేనైనను ఆ అపరాధములను గురించిన పరిశీలనగాని లేక విచారణగాని జరుపబడవచ్చును.

కేసులను వేరు వేరు సెషన్సు డివిజన్లలో విచారణ జరుపుటకై ఉత్తరువు నిమ్మటకు అధికారము.

185. ఈ అధ్యాయములోని పై నిబంధనలలో ఏమి యున్నప్పటికిని, ఏదేని జిల్లాలో విచారణకై పంపబడిన ఏవేని కేసులు, లేక ఏదేని తరగతి కేసులు ఏదేని సెషన్సు డివిజన్లో విచారణ జరుపబడవచ్చునని రాజ్యప్రభుత్వము ఆదేశించవచ్చును:

అయితే, అట్టి ఆదేశము, సంవిధానము క్రిందగాని, ఈ స్మృతి క్రిందగాని, తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రిందగాని ఉన్నత న్యాయ స్థానముచే లేక సర్వోన్నత న్యాయస్థానముచే అంతకు పూర్వము జారీచేయబడిన ఏదేని ఆదేశమునకు విరుద్ధముగ నుండరాదు.

సందేహము ఉన్న సందర్భములో, పరిశీలనగాని, విచారణగాని ఏ జిల్లాలో జరుపబడవలెనో, ఉన్నత న్యాయ స్థానము నిర్ణయించవలసి యుండుట.

186. ఒకే అపరాధము రెండు, లేక అంతకెక్కువ న్యాయస్థానములచే సంజ్ఞానము చేయబడియుండి, ఆ అపరాధమును గురించిన పరిశీలనగాని, విచారణగాని ఆ న్యాయస్థానములలో ఏ న్యాయస్థానముచే జరుపబడవలెనను ప్రశ్న ఉత్పన్నమైన యెడల ఆ ప్రశ్న-

(ఏ) ఆ న్యాయస్థానములు ఒకే ఉన్నత న్యాయస్థానమునకు అధీనస్థ న్యాయస్థానములైనచో, అట్టి ఉన్నత న్యాయస్థానముచే,

(బీ) ఆ న్యాయస్థానములు ఒకే ఉన్నత న్యాయస్థానమునకు అధీనస్థ న్యాయస్థానములు కానిచో, ఏ ఉన్నత న్యాయస్థానపు అపీలు క్రిమినలు అధికారిత యొక్క స్థానిక హద్దులలో ఆ చర్యలు మొట్టమొదట ప్రారంభింపబడెనో ఆ ఉన్నత న్యాయస్థానముచే

నిర్ణయింపబడవలెను; అటుపై ఆ అపరాధమును గురించిన ఇతర చర్యలన్నిటిని విరమించుకొనవలెను.

స్థానిక అధికారితా పరిధి వెలుపల చేయబడిన అపరాధమునకు సమను, లేక వారంటును జారీచేయు అధికారము:

187. (1) తన స్థానిక అధికారితా పరిధిలోనున్న ఎవరేని వ్యక్తి అట్టి అధికారితా పరిధి వెలుపల, (భారతదేశములోనైనను, వెలుపలనైనను) ఏదేని అపరాధమును చేసినాడని విశ్వసించుటకు కారణమున్నదని ఎవరేని మొదటి తరగతి మేజిస్ట్రేటుకు తోచినచో, మరియు అట్టి అపరాధము 177 నుండి 185 వరకు (ఈ రెంటిని కలుపుకొని) గల పరిచ్ఛేదముల నిబంధనల క్రింద, లేక తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రింద అట్టి అధికారితా పరిధిలో పరిశీలన గాని విచారణగాని జరుపుటకు వీలులేనిదైనపుడు, తత్సమయమున అమలునందుండు ఏదేని శాసనము క్రింద భారతదేశములో విచారణ జరుపదగినదైనచో, అట్టి మేజిస్ట్రేటు, ఆ అపరాధము తన స్థానిక అధికారితా పరిధిలో చేయబడియుండిన ఎట్లో అట్లే దానిని గూర్చి పరిశీలన జరుపవచ్చును, ఇందు ఇంతకు పూర్వము నిబంధింపబడిన రీతిగా అట్టి వ్యక్తిని తన సమక్షమున తప్పని సరిగా హాజరగునట్లు చేయవచ్చును; మరియు అట్టి వ్యక్తిని అట్టి అపరాధ పరిశీలనగాని, విచారణగాని జరుపుటకు అధికారిత కలిగియున్న మేజిస్ట్రేటు వద్దకు పంపవచ్చును, లేక అట్టి అపరాధము మరణ దండనతో లేక యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగినది కానిదైయుండి, అట్టి వ్యక్తి ఈ పరిచ్ఛేదము క్రింద వ్యవహరించుచున్న మేజిస్ట్రేటుకు తృప్తికరముగ జామీను ఇచ్చుటకు సంసిద్ధుడైన ఇష్టపడుచున్నచో, అట్టి అధికారితగల మేజిస్ట్రేటు సమక్షమున అతడు హాజరగుటకు జామీనుదారులతోగాని, జామీనుదారులు లేకుండగాని, అతని నుండి బాండును తీసికొనవచ్చును.

(2) అట్టి అధికారితగల మేజిస్ట్రేటుకన్న ఒకరి కంటె ఎక్కువ మంది ఉండి, ఈ పరిచ్ఛేదము క్రింద వ్యవహరించుచున్న మేజిస్ట్రేటు అట్టి వ్యక్తిని అందులో ఎవరి వద్దకు పంపవలెనో, లేక ఎవరి సమక్షమున హాజరగుటకు అతని నుండి బాండును తీసికొనవలెనో రూఢిగా తెల్పుకొనజాలనప్పుడు, ఆ కేసును ఉన్నత న్యాయస్థానము యొక్క ఉత్తరువులకై రిపోర్టుచేయవలెను.

భారతదేశము వెలుపల చేయబడిన అపరాధము.

188. ఏదేని అపరాధము భారతదేశము వెలుపల-

(ఏ) ఒక భారత పౌరునిచే బాహ్య సముద్రముపై గాని, మరొకచోటగాని, లేక

(బీ) అట్టి పౌరుడుకానట్టి వ్యక్తిచే, భారతదేశములో రిజిస్టరు చేయబడిన ఏదేని ఓడ లేక విమానముపై

చేయబడినప్పుడు అట్టి అపరాధము భారతదేశములో అతడు దొరికిన ఏదేని స్థలమునందు చేయబడియుండిన ఎట్లో అట్లే దాని విషయమున అతనిపై చర్య తీసికొనవచ్చును:

అయితే, ఈ అధ్యాయములోని పై పరిచ్ఛేదములో దేనిలోనైనను ఏమి యున్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వ మంజూరీతో తప్ప, భారత దేశములో అట్టి అపరాధమును గూర్చి పరిశీలనగాని, విచారణగాని జరుపబడరాదు.

భారతదేశము వెలుపల చేయబడిన అపరాధములకు సంబంధించిన సాక్ష్యమును తీసికొనుట.

189. భారతదేశము వెలుపలి ఏదేని రాజ్యక్షేత్రమునందు చేయబడినట్లు చెప్పబడు ఏదేని అపరాధమును గూర్చి పరిశీలనగాని, విచారణగాని 188వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద జరుపబడుచున్నప్పుడు, ఆ రాజ్యక్షేత్రము నందలి, లేక ఆ రాజ్య క్షేత్రము యొక్క ఒక న్యాయిక అధికారి సమక్షముననైనను, ఆ రాజ్యక్షేత్రము నందలి లేక ఆ రాజ్యక్షేత్రము యొక్క భారతదేశ రాజదౌత్యప్రతినిధి లేక కాన్సులరు ప్రతినిధి సమక్షముననైనను ఈయబడిన వాజ్ఞ్మూలముల లేక దాఖలు చేయబడిన ఎగ్జిబిట్ల యొక్క నకళ్లను, అట్టి పరిశీలననుగాని, విచారణనుగాని జరుపుచున్న న్యాయస్థానము అట్టి వాజ్ఞ్మూలము లేక ఎగ్జిబిట్లతో సంబంధముగల విషయములను గూర్చి ఏ కేసులో సాక్ష్యము తీసికొనుటకు కమీషనును జారీచేయవచ్చునో ఆ కేసులో దేనియండైనను ఆ న్యాయస్థానము సాక్ష్యముగా తీసికొనవలెనని కేంద్రప్రభుత్వము, తాను సబబని తలచినచో, ఆదేశించవచ్చును.

అధ్యాయము 14.

చర్యలను ప్రారంభించుటకై నెరవేరవలసిన షరతులు.

మేజిస్ట్రేటుచే అపరాధముల సంజ్ఞానము.

190. (1) ఈ అధ్యాయము యొక్క నిబంధనలకులోబడి, ఎవరేని మొదటి తరగతి మేజిస్ట్రేటు, మరియు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఈ విషయమై ప్రత్యేకముగా అధికార మీయబడిన ఎవరేని రెండవ తరగతి మేజిస్ట్రేటు-

(ఏ) ఏదేని అపరాధమగు సంగతులను గూర్చి ఫిర్యాదు అందిన మీదట;

(బీ) అట్టి సంగతులను గూర్చిన పోలీసు రిపోర్టుపై;

(సీ) ఏదేని అపరాధము చేయబడినదని; పోలీసు అధికారి కానట్టి ఎవరేని ఇతర వ్యక్తి నుండి అందిన సమాచారమునుబట్టి తనకే తెలియవచ్చిన దానినిబట్టిగాని

అట్టి అపరాధమును సంజ్ఞానము చేయవచ్చును.

(2) ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు ఏ అపరాధములను గూర్చి పరిశీలనను లేక విచారణను జరుపుటకు తనకు సమర్థతకలదో ఆ అపరాధములను ఉపపరిచ్ఛేదము (1) క్రింద సంజ్ఞానము చేయుటకు ఎవరేని రెండవ తరగతి మేజిస్ట్రేటుకు అధికారమీయవచ్చును.

నిందితుని దరఖాస్తుపై బదిలీ.

191. ఎవరేని మేజిస్ట్రేటు, 190వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) లోని ఖండము (సీ) క్రింద ఏదేని అపరాధమును సంజ్ఞానము చేసినప్పుడు, ఏదేని సాక్ష్యము తీసికొనుటకు పూర్వము, నిందితునికి వేరొక మేజిస్ట్రేటుచే ఆ కేసును పరిశీలనగాని విచారణగాని చేయించుకొనుటకు హక్కుగలదని అతనికి తెలియజేయవలెను, మరియు ఆ నిందితుడైనను, ఒకరికంటె ఎక్కువ మంది నిందితులున్నచో వారిలో ఏ నిందితుడైనను, సంజ్ఞానము చేసిన మేజిస్ట్రేటు సమక్షమున తదుపరి చర్యలు జరుపరాదని ఆక్షేపణ తెలిపినచో, ఈ విషయమై ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు నిర్దిష్ట పరమనట్టి ఇతర మేజిస్ట్రేటుకు ఆ కేసును బదిలీచేయవలెను.

కేసులను మేజిస్ట్రేట్లకు అప్పగించుట.

192. (1) ఎవరేని ముఖ్య న్యాయికమేజిస్ట్రేటు, ఏదేని అపరాధమును సంజ్ఞానము చేసిన పిమ్మట, ఆ కేసును పరిశీలనకై లేక విచారణకై తనకు అధీనస్థుడైన సమర్థతగల ఎవరేని మేజిస్ట్రేటుకు అప్పగించవచ్చును.

(2) ముఖ్య న్యాయికమేజిస్ట్రేటుచే ఈ విషయమై అధికారమీయబడిన ఎవరేని మొదటి తరగతి మేజిస్ట్రేటు, ఏదేని అపరాధమును సంజ్ఞానము చేసిన పిమ్మట, ఆ కేసును పరిశీలనకై లేక విచారణకై, ముఖ్య న్యాయికమేజిస్ట్రేటుచే సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా నిర్దిష్టపరచబడినటి్ల సమర్థతగల ఇతర మేజిస్ట్రేటుకు అప్పగించవచ్చును; అటుపై, అటి్ల మేజిస్ట్రేటు ఆ పరిశీలనను లేక విచారణను జరుపవచ్చును.

సెషను న్యాయస్థానములచే అపరాధముల సంజ్ఞానము.

193. ఈ సంహితలో గాని, తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనములో గాని, నిబంధనలు వేరు విధముగ అభివ్యక్తము చేయబడిననే తప్ప, సెషను న్యాయస్థానమేదియు, మేజిస్ట్రేటుచే కేసు ఈ సంహిత క్రింద తనకు పంపబడిననే తప్ప, ఎటి్ల అపరాధమునైనను ఆరంభిక అధికారితగల న్యాయస్థానముగా సంజ్ఞానము చేయరాదు.

అదనపు మరియు సహాయ సెషన్స్ న్యాయాధీశులు తమకు అప్పగింపబడిన కేసుల విచారణను జరుపవలసియుండుట.

194. అదనపు సెషన్స్ న్యాయాధీశుడైనను, సహాయక సెషన్స్ న్యాయాధీశుడైనను తనకు విచారణకై, ఆ డివిజన్ యొక్క సెషన్స్ న్యాయాధీశుడు సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా అప్పగింపనటి్ల, లేక ఉన్నతన్యాయస్థానము విచారణ జరుపవలెనని ప్రత్యేక ఉత్తరువు ద్వారా తనను ఆదేశింపనటి్ల కేసుల విచారణను జరుపవలెను.

పబ్లికు సేవకుల శాసన సమ్మత ప్రాధికారమునకు ధిక్కారమును గురించి, పబ్లికు న్యాయపాలనకు వ్యతిరేకమగు అపరాధములను గురించి మరియు సాక్ష్యములో ఈయబడిన దస్తావేజులకు సంబంధించిన అపరాధములను గురించి అభియోగము. (1860 లోని 45వ చటి్టము)

195. (1) ఏ న్యాయస్థానమైనను-

(ఏ)(i) భారత శిక్షాసంహితి యొక్క 172 నుండి 188 వరకు (ఈ రెంటిని కలుపుకొని) గల పరిచ్ఛేదముల క్రింద శిక్షార్హమైన ఏదేని అపరాధమును, లేక

(ii) అటి్ల అపరాధము చేయుటకు ఏదేని దుష్ప్రేరణను, లేక ప్రయత్నమును, లేక

(iii) అటి్ల అపరాధమును చేయుటకై ఏదేని ఆపరాధికమైన కుట్రను,

సంబంధిత పబ్లికు సేవకుని యొక్క, లేక అతడు పరిపాలనరీత్యా అధీనస్థుడైయున్న ఇతర పబ్లికు సేవకుని యొక్క వ్యాతమూలకమైన ఫిర్యాదుపై తప్ప, సంజ్ఞానము చేయరాదు;

(బీ)(i) భారత శిక్షాసంహితి యొక్క ఈ క్రింది పరిచ్ఛేదములు, అనగా 193 నుండి 196 వరకు (ఈ రెంటిని కలుపుకొని) 199, 200, 205 నుండి 211 వరకు (ఈ రెంటిని కలుపుకొని) మరియు 228 ఈ పరిచ్ఛేదములలో దేని క్రిందనైనను శిక్షార్హమైన ఏదేని అపరాధము ఏదేని న్యాయస్థానములోని ఏ చర్యలోగాని, ఆ చర్యకు సంబంధించిగాని చేయబడినదని చెప్పబడినప్పుడు, అటి్ల అపరాధమును, లేక

(ii) సదరు సంహితలోని 463వ పరిచ్ఛేదములో వివరింపబడిన లేక 471వ పరిచ్ఛేదము, 475వ పరిచ్ఛేదము లేక 476వ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమైన ఏదేని అపరాధము ఏదేని న్యాయస్థానములోని చర్యలో దాఖలు చేయబడిన, లేక సాక్ష్యముగా ఈయబడిన ఏదేని దస్తావేజు విషయమున చేయబడినదని చెప్పబడినప్పుడు, అటి్ల అపరాధమును, లేక

(iii) ఉపఖండము (i), లేక ఉప ఖండము (ii) లో నిర్దిష్టపరచబడిన ఏదేని అపరాధమును చేయుటకై చేసిన ఏదేని ఆపరాధిక కుట్రను, లేక అటి్ల అపరాధమును చేయుటకై చేసిన ప్రయత్నమును, లేక అటి్ల అపరాధమును చేయుటకై చేసిన దుష్ప్రేరణమును,

అట్టి న్యాయస్థానము యొక్క, లేక అట్టి న్యాయస్థానము అధీనస్థమైయున్నట్టి ఇతర న్యాయస్థానము యొక్క వ్రాతమూలకమైన ఫిర్యాదుపై తప్ప, సంజ్ఞానము చేయరాదు;

(2) పట్టికకు సేవకునిచే ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ) క్రింద ఫిర్యాదు చేయబడినయెడల, అతడు పరిపాలన రీత్యా అధీనస్థుడైయున్న ఎవరేని ప్రాధికారి ఆ ఫిర్యాదు యొక్క ఉపసంహారణకు ఉత్తరువునిచ్చి అట్టి ఉత్తరువు నకలు నొకదానిని న్యాయస్థానమునకు పంపవచ్చును; ఆ న్యాయస్థానమునకు అది అందిన మీదట, ఆ ఫిర్యాదుపై తదుపరి చర్యను దేనినీ తీసికొనరాదు:

అయితే, ప్రథమ న్యాయస్థాన విచారణ పూర్తిచేయబడినచో అట్టి ఉపసంహారణమునకు ఉత్తరువేదియు ఈయబడరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ)లో "న్యాయస్థానము" అను పదమునకు, సివిలు, రెవెన్యూ, లేక క్రిమినలు న్యాయస్థానము అని అర్థము; ఈ పదపరిధియందు ఏదేని కేంద్ర, ప్రొవిన్షియల్, లేక రాజ్యచట్టము ద్వారా లేక క్రింద ఏర్పాటు చేయబడియుండి, ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఆ చట్టముచే న్యాయస్థానముగా ప్రఖ్యానింపబడిన ట్రిబ్యునలు చేరియుండును.

(4) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ) నిమిత్తము ఒక న్యాయస్థానమును, అపీలు చేయదగు దాని డిక్రీలపైగాని, దండనోత్తరువులపైగాని మామూలుగా ఏ న్యాయస్థానమునకు అపీలు చేసికొననగునో ఆ న్యాయస్థానమునకు అధీనస్థమైనదిగాను, లేక దేని డిక్రీలపై మామూలుగా అపీలేదియు ఉండదో, ఆ సివిలు న్యాయస్థానము విషయములో, సాధారణ ఆరంభిక సివిలు అధికారిత కలిగి యున్నట్టి ఏ ప్రధాన న్యాయస్థానము యొక్క స్థానిక అధికారితాపరిధిలో అట్టి సివిలు న్యాయస్థానము ఉన్నదో ఆ ప్రధాన న్యాయస్థానమునకు అది అధీనస్థమైనదిగాను భావించవలెను:

అయితే,-

(ఏ) అపీళ్లు ఒకటి కంటె ఎక్కువ న్యాయస్థానములకు చేసికొననగునెడల, అట్టి న్యాయస్థానములలో తక్కువ అధికారితగల అపీలు న్యాయస్థానమునకు అది అధీనస్థమైనదిగా భావించవలెను;

(బీ) అపీళ్లు సివిలు మరియు రెవిన్యూ న్యాయస్థానమునకు కూడ చేసికొననగునెడల, ఏ కేసు, లేక చర్య సంబంధమున అపరాధము చేయబడినట్లు చెప్పబడినదో ఆ కేసు, లేక చర్య యొక్క స్వభావమునుబట్టి అట్టి న్యాయస్థానము సివిలు, లేక రెవెన్యూ న్యాయస్థానమునకు అధీనస్థమైనదిగా భావించవలెను.

196. (1) ఏ న్యాయస్థానమైనను-

రాజ్య వ్యతిరేక అపరాధముల గురించియు అట్టి అపరాధమును చేయుటకై పన్నబడు అపరాధిక మైన కుట్రను గురించియు అభియోగము. 1860 లోని 45వ చట్టము.

(ఏ) భారత శిక్షాస్మృతి యొక్క 6వ అధ్యాయము క్రిందగాని, 295-ఏ, లేక 505వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (1) క్రింద గాని శిక్షార్హమైన ఏదేని అపరాధమును, లేక

(బీ) అట్టి అపరాధమును చేయుటకై ఏదేని అపరాధికమైన కుట్రను, లేక

(సీ) భారత శిక్షాస్మృతి యొక్క 108-ఏ పరిచ్ఛేదములో వివరింపబడినట్టి ఏదేని దుష్ప్రేరణను,

కేంద్రప్రభుత్వము యొక్క లేక రాజ్యప్రభుత్వము యొక్క పూర్వ మంజూరీతో తప్ప సంజ్ఞానము చేయరాదు.

(1-ఏ) ఏ న్యాయస్థానమైనను-

(ఏ) భారత శిక్షాస్మృతి యొక్క 153-బీ పరిచ్ఛేదము క్రింద గాని, 505వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (2) లేక ఉపపరిచ్ఛేదము (3) క్రింద గాని శిక్షార్హమైన ఏదేని అపరాధమును; లేక

(బీ) అట్టి అపరాధమును చేయుటకై ఏదేని ఆపరాధికమైన కుట్రను,

కేంద్రప్రభుత్వము యొక్క లేక రాజ్యప్రభుత్వము యొక్క, లేక జిల్లామేజిస్ట్రేటు యొక్క పూర్వ మంజూరీతో తప్ప సంజ్ఞానము చేయరాదు.

(2) చర్యలను ప్రారంభించుటకు రాజ్యప్రభుత్వముగాని జిల్లామేజిస్ట్రేటుగాని వ్రాతమూలకముగ సమ్మతించిననే తప్ప, మరణము, యావజ్జీవకారావాసము, లేక రెండు సంవత్సరములకైనను అంతకు మించిన కాలావధికైనను కఠినకారావాస శిక్షతో శిక్షింపదగిన అపరాధమును చేయుటకైన ఆపరాధికమైన కుట్ర మినహా, భారత శిక్షాస్మృతి యొక్క 120-బీ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమైన ఏదేని ఆపరాధికమైన కుట్ర అను అపరాధమును, ఏ న్యాయస్థానముగాని సంజ్ఞానము చేయరాదు;

అయితే, ఆ ఆపరాధికమైన కుట్రకు 195వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించునవైనయెడల, అట్టి సమ్మతి ఏదియు ఆవశ్యకము కాదు.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద లేక ఉపపరిచ్ఛేదము (1-ఏ) క్రింద మంజూరీ ఇచ్చుటకు పూర్వము కేంద్రప్రభుత్వముగాని, రాజ్యప్రభుత్వముగాని మరియు ఉపపరిచ్ఛేదము (1-ఏ) క్రింద మంజూరీ ఇచ్చుటకు పూర్వము జిల్లామేజిస్ట్రేటుగాని, ఉపపరిచ్ఛేదము (2) క్రింద సమ్మతిని ఇచ్చుటకు పూర్వము రాజ్యప్రభుత్వముగాని, జిల్లామేజిస్ట్రేటుగాని, ఇన్స్పెక్టరు కంటె తక్కువకాని హోదాగల ఎవరేని పోలీసు అధికారిచే ప్రారంభిక దర్యాప్తు చేయబడుటకు ఉత్తరువు నీయవచ్చును; అట్టి సందర్భములో, అట్టి పోలీసు అధికారి 155వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (3) నందు నిర్దేశింపబడిన అధికారములను కలిగియుండును.

న్యాయాధీశులపై, పబ్లికు సేవకులపై అభియోగము..

197. (1) ఒక న్యాయాధీశుడుగ గాని, మేజిస్ట్రేటుగ గాని, ప్రభుత్వముచే లేక ప్రభుత్వపు మంజూరీతో తప్ప తనను పదవినుండి తొలగించుటకు వీలుకాని పబ్లికు సేవకుడుగ గాని ఉన్న, లేక ఉండినవాడైన ఎవరేని వ్యక్తిపై అతడు తన పదవీ కర్తవ్య నిర్వహణలో వ్యవహరించునపుడు, లేక అట్లు తాత్పర్యమగునట్లు వ్యవహరించునపుడు చేసినట్లు చెప్పబడిన ఏదేని అపరాధము మోపబడినపుడు ఏ న్యాయస్థానమైనను, అట్టి అపరాధమును-

(ఏ) సంఘ వ్యవహారములకు సంబంధించి నియుక్తుడైయున్న, లేక సందర్భానుసారముగ చేసినట్లు చెప్పబడిన అపరాధమును చేసిన సమయమున అట్లు నియుక్తుడైయుండిన వ్యక్తి విషయమున కేంద్రప్రభుత్వము యొక్క,

(బీ) రాజ్య వ్యవహారములకు సంబంధించి నియుక్తుడైయున్న, లేక, సందర్భానుసారముగ, చేసినట్లు చెప్పబడిన అపరాధమును చేసిన సమయమున అట్లు నియుక్తుడైయుండిన వ్యక్తి విషయమున రాజ్యప్రభుత్వము యొక్క-

పూర్వ మంజూరీతో తప్ప, సంజ్ఞానము చేయరాదు.

(2) సంఘ సాయుధబలముల యొక్క ఎవరేని సభ్యుడు తన పదవీ కర్తవ్య నిర్వహణములో వ్యవహరించునపుడు, లేక అట్లు తాత్పర్యమగునట్లు వ్యవహరించునపుడు అతడు చేసినట్లు చెప్పబడిన ఏదేని అపరాధమును ఏ న్యాయస్థానమైనను కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వమంజూరీతో తప్ప, సంజ్ఞానము చేయరాదు.

(3) రాజ్యప్రభుత్వము అధిసూచన ద్వారా అందు నిర్దిష్టపరచబడిన తరగతికి లేక వర్ణమునకు చెందియుండి, పట్టికుశాంతి భద్రతల నిర్వహణ భారము అప్పగింప బడిన సాయుధబలముల సభ్యుడు ఎవరి సేవ చేయుచుండినను వారికి ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలు వర్తించవలెనని ఆదేశించవచ్చును; అట్లు పిమ్మట ఆ ఉపపరిచ్ఛేదపు నిబంధనలు అందులో గల "కేంద్రప్రభుత్వము" అను పదబంధమునకు బదులు "రాజ్యప్రభుత్వము" అను పదబంధము ఉంచబడియుండిన ఎట్లో అట్లే వర్తించును.

(4) అట్టి న్యాయాధీశునిచ్చెగాని, మేజిస్ట్రేటుచ్చెగాని, పట్టికు సేవకునిచ్చెగాని ఏ వ్యక్తిచే, ఏ రీతిగా, ఏ అపరాధము లేక అపరాధములకై అభియోగము నడుపబడ వలసియుండునో, కేంద్రప్రభుత్వము లేక సందర్భానుసారముగ రాజ్యప్రభుత్వము నిర్ధారణ చేయవచ్చును మరియు ఏ న్యాయస్థాన సమక్షమున విచారణ జరుపబడవలెనో నిర్దిష్టపరచవచ్చును.

వివాహ ప్రతికూలమైన అపరాధములను గురించి అభియోగము. 1860 లోని 45వ చట్టము.

198. (1) ఏ న్యాయస్థానమైనను, భారతశిక్షాస్మృతి యొక్క 20వ అధ్యాయము క్రింద శిక్షార్హమైన ఏదేని అపరాధము వలన వ్యథితుడైన ఎవరేని వ్యక్తిచే ఫిర్యాదు చేయబడిన మీదట తప్ప ఆ అపరాధమును సంజ్ఞానము చేయరాదు:

అయితే,-

(ఏ) అట్టి వ్యక్తి పదునెనిమిది సంవత్సరములలోపు వయసుగల వాడైన యెడల, లేక బుద్ధిహీనుడైనయెడల, లేక ఉన్మత్తుడైనయెడల, లేక అనారోగ్యము వలన నైనను అంగవైకల్యము వలననైనను ఫిర్యాదు చేయలేని వాడైనయెడల లేక స్థానిక ఆచారములను, పద్ధతులనుబట్టి బహిరంగముగ కనిపించుటకు బలవంతపెట్టరాని స్త్రీయైన యెడల, న్యాయస్థానము యొక్క అనుజ్ఞతో ఎవరేని ఇతర వ్యక్తి, అతని లేక ఆమె తరఫున ఫిర్యాదు చేయవచ్చును;

(బీ) అట్టి వ్యక్తి భర్త అయియుండి అతడు సంఘము యొక్క సాయుధ బలములో దేనియందైనను సేవచేయుచున్న వాడైనయెడల, అతని పరిస్థితులనుబట్టి స్వయముగా ఫిర్యాదు చేయుటకుగాను అతడు గైరుహాజరీ సెలవు పొందజాలడని అతని కమాండింగు ఆఫీసరు ధ్రువపరచినచో; ఉపపరిచ్ఛేదము (4) యొక్క నిబంధనల ననుసరించి ఆ భర్తచే ప్రాధికారమీయబడిన ఎవరేని ఇతర వ్యక్తి అతని తరఫున ఫిర్యాదు చేయవచ్చును.

1860 లోని 45వ చట్టము.

(సీ) భారత శిక్షాస్మృతి యొక్క 494వ పరిచ్ఛేదము, లేక 495వ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమైన ఏదేని అపరాధము వలన వ్యథితురాలైన వ్యక్తి భార్యయైనచో, ఆమె యొక్క తండ్రి, తల్లి, సోదరుడు, సోదరి, కొడుకు, లేక కూతురు, లేక ఆమె తండ్రి యొక్క గాని తల్లియొక్క గాని సోదరుడు, లేక సోదరి, లేక న్యాయస్థానపు అనుజ్ఞతో రక్తసంబంధమైనను, వివాహరీత్యా సంబంధమైనను, దత్తత సంబంధ మైననుగల ఎవరేని ఇతర వ్యక్తి ఆమె తరఫున ఫిర్యాదు చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) నిమిత్తము, ఆ స్త్రీ యొక్క భర్త తప్ప ఏ ఇతర వ్యక్తియు సదరు స్మృతి యొక్క 497వ లేక 498వ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమైన ఏదేని అపరాధము వలన వ్యథితుడైనట్లు భావింపబడరాదు:

అయితే, భర్త హాజరులో లేనిచో, అట్టి అపరాధము చేయబడినప్పుడు అతని తరఫున ఆ స్త్రీ యొక్క రక్షణబాధ్యత కలిగియుండిన ఎవరేని వ్యక్తి, న్యాయస్థానము యొక్క అనుజ్ఞతో, అతని తరఫున ఫిర్యాదు చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1) యొక్క వినాయింపునకు గల ఖండము (ఏ) క్రింద వచ్చు ఏదేని కేసులో, పదునెనిమిది సంవత్సరములలోపు వయసు గల వ్యక్తియొక్క, లేక ఉన్మత్తుని యొక్క శరీర సంరక్షకుడుగా సమర్థ ప్రాధికారిచే నియమింపబడని,

లేక ప్రఖ్యానింపబడని వ్యక్తిచే ఆ మొనరు లేక ఉన్మత్తుని తరఫున ఫిర్యాదు చేయుటకు తలపెట్టబడియుండి, అట్లు నియమింపబడిన, లేక ప్రఖ్యానింపబడిన సంరక్షకుడొక డున్నాడని న్యాయస్థానము అభిప్రాయపడినప్పుడు, ఆ న్యాయస్థానము అనుజ్ఞ కొరకు పెట్టుకొనబడిన దరఖాస్తును మంజూరు చేయుటకు పూర్వము, అట్టి సంరక్షకునకు నోటీసును ఇప్పించి ఆకర్ణింపబడుటకు అతనికి యుక్తమైన అవకాశమును ఈయవలెను.

(4) ఉపపరిచ్ఛేదము (1) యొక్క వినాయింపునకుగల ఖండము (బీ)లో నిర్దేశింపబడిన ప్రాధికరణము వ్రాతమూలకముగ ఉండి, భర్తచే సంతకము చేయబడి, లేక భర్తచే అన్యథా సాక్ష్యంకనము చేయబడి, ఫిర్యాదు ఏ ఆరోపణలపై చేయబడవలసి యున్నదో ఆ ఆరోపణలు తనకు తెలియజేయబడినవను కథనము పొందుపరచబడి, అతని కమాండింగు ఆఫీసరుచే గుర్తింపు సంతకము చేయబడి; దానితోబాటు, స్వయముగా ఫిర్యాదు చేసికొనుటకు తత్సమయమున గ్రేరుహోదరే సెలవు ఆ భర్తకు మంజూరు చేయబడజాలదని ఆ ఆఫీసరుచే సంతకము చేయబడిన సర్టిఫికేటు పంపబడవలెను.

(5) అట్టి ప్రాధికరణముగ తాత్పర్యమిచ్చుచు, ఉపపరిచ్ఛేదము (4) యొక్క నిబంధనలను పాటించు ఏదేని దస్తావేజు మరియు ఆ ఉపపరిచ్ఛేదము ద్వారా కోరబడిన సర్టిఫికేటుగా తాత్పర్యమిచ్చు ఏదేని దస్తావేజు తద్విరుద్ధముగ రుజువుపరచబడిననే తప్ప,

అసల్లనదిగా భావింపబడవలెను, మరియు సాక్ష్యములో గ్రహింపబడవలెను.

1860 లోని 45వ చట్టము. (6) ఏ న్యాయస్థానమైనను, భారత శిక్షాస్మృతి యొక్క 376వ పరిచ్ఛేదము క్రింది అపరాధమును, అట్టి అపరాధము ఒక పురుషుడు పదున్నెరు సంవత్సరముల లోపు వయసు గల తన భార్యతో చేసిన సంభోగమును గురించినదైయుండి, ఆ అపరాధమును చేసిన తేదీనుండి ఒక సంవత్సరము కంటె ఎక్కువ కాలము గడచి యుండినచో, సంజ్ఞానము చేయరాదు.

(7) ఈ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు, ఏదేని అపరాధమునకు వర్తించు నట్లే, ఆ అపరాధము యొక్క దుష్ప్రేరణకు, లేక ఆ అపరాధమును చేయు ప్రయత్నమునకు కూడ వర్తించును.

భారత శిక్షాస్మృతిలోని 498-ఏ పరిచ్ఛేదము క్రింద అపరాధముల గురించి అభియోగము.

198-ఏ. భారత శిక్షాస్మృతిలోని 498-ఏ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమైన అపరాధము ఏ సంగతుల వలన ఏర్పడినదో ఆ సంగతులను గురించి పోలీసు రిపోర్టుపై గాని, ఆ అపరాధము వలన వ్యథితురాలైన వ్యక్తి, లేక ఆమె యొక్క తండ్రి, తల్లి, సోదరుడు, సోదరి, లేక ఆమె తండ్రి యొక్క గాని తల్లియొక్క గాని సోదరుడు, సోదరి, లేక న్యాయస్థానపు అనుజ్ఞతో, రక్తసంబంధమైనను, వివాహరీత్యా సంబంధ మైనను, దత్తత సంబంధమైనను గల ఎవరేని ఇతర వ్యక్తి చేసిన ఫిర్యాదుపై గాని తప్ప ఏ న్యాయస్థానమైనను అట్టి అపరాధమును సంజ్ఞానము చేయరాదు.

పరువు నష్టమునకై అభియోగము. 1860 లోని 45వ చట్టము.

199. (1) ఏ న్యాయస్థానమైనను, భారత శిక్షాస్మృతి 1860లోని 45వ చట్టము యొక్క 21వ అధ్యాయము క్రింద శిక్షార్హమైన ఏదేని అపరాధము వలన వ్యథితుడైన ఎవరేని వ్యక్తిచేసిన ఫిర్యాదుపై తప్ప, ఆ అపరాధమును సంజ్ఞానము చేయరాదు:

అయితే, అట్టి వ్యక్తి పదునెనిమిది సంవత్సరముల లోపు వయస్సు గల వాడైనయెడల, లేక బడుడైనయెడల లేక ఉన్మత్తుడైనయెడల లేక అనారోగ్యము వలనగాని అంగవైకల్యము వలనగాని ఫిర్యాదు చేయలేని వాడైనయెడల లేక స్థానిక ఆచారములను, పద్ధతులనుబట్టి బహిరంగముగ కనిపించుటకు బలవంతపెట్ట రాని స్త్రీయైనయెడల, న్యాయస్థానము యొక్క అనుజ్ఞతో ఎవరేని ఇతర వ్యక్తి అతని లేక ఆమె తరఫున ఫిర్యాదు చేయవచ్చును.

(2) ఈ సబ్బతిలో ఏమియున్నప్పటికిని, భారత శిక్షాస్మృతి యొక్క 21వ 1860 లోని అధ్యాయము క్రిందికి వచ్చు ఏదేని అపరాధము చేయబడిన సమయమున అట్టి 45వ చట్టము. అపరాధమునకు గురియైన వ్యక్తి భారత రాష్ట్రపతి, భారత ఉపరాష్ట్రపతి, రాజ్యము యొక్క గవర్నరు, సంఘ రాజ్యక్షేత్రపాలకుడుగానైనను, సంఘము యొక్క, లేక రాజ్యము యొక్క లేక సంఘరాజ్యక్షేత్రము యొక్క మంత్రిగానైనను, సంఘము యొక్క, లేక ఏదేని రాజ్యము యొక్క వ్యవహారములకు సంబంధించి నియుక్తుడైన ఎవరేని ఇతర పబ్లికు సేవకుడుగానైనను ఉండి, అతని పబ్లికు కృత్యముల నిర్వహణములో అతని నడవడికి సంబంధించి ఆ అపరాధము చేయబడినదని చెప్పబడినప్పుడు, సెషను న్యాయస్థానము, ఆ కేసు తనకు అప్పగింపబడకుండనే, పబ్లికు ప్రాసిక్యూటరు వ్రాతమూలకముగా చేసిన ఫిర్యాదుపై అట్టి అపరాధమును సంజ్ఞానము చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దేశింపబడిన ప్రతి ఫిర్యాదులో- చేయబడినదని చెప్పబడిన అపరాధము ఏ సంగతుల వలన ఏర్పడినది, ఆ అపరాధము ఎట్టిది అను విషయములను మరియు నిందితుడు చేసినట్లు చెప్పబడిన అపరాధమును గూర్చి అతనికి తెలియజేయుటకు సహేతుకముగ సరిపోవునట్టి ఇతర వివరములను పొందుపరచవలెను.

(4) పబ్లికు ప్రాసిక్యూటరు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఫిర్యాదును చేసినైనను-

(ఏ) ఒక రాజ్యము యొక్క గవర్నరుగా, లేక ఆ రాజ్యప్రభుత్వము యొక్క మంత్రిగా ఉన్న, లేక ఉండినట్టి వ్యక్తి విషయములో ఆ రాజ్యప్రభుత్వము యొక్క,

(బీ) ఒక రాజ్యము యొక్క వ్యవహారములకు సంబంధించి నియుక్తుడైన ఎవరేని ఇతర పబ్లికు సేవకుని విషయములో ఆ రాజ్యప్రభుత్వము యొక్క,

(సీ) ఏదేని ఇతర విషయములో కేంద్ర ప్రభుత్వము యొక్క,

పూర్వ మంజూరీతో తప్ప చేయరాదు.

(5) ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఏదేని అపరాధము ఏ తేదీన చేయబడినదని చెప్పబడినదో ఆ తేదీనుండి ఆరు మాసముల లోపల ఫిర్యాదు చేయబడిననే తప్ప, ఏ సెషను న్యాయస్థానమైనను ఆ అపరాధమును సంజ్ఞానము చేయరాదు.

(6) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఏ వ్యక్తి అపరాధమునకు గురి యయ్యెనని చెప్పబడినదో ఆ వ్యక్తికి, ఆ అపరాధ విషయమున అధికారితగల మేజిస్ట్రేటు సమక్షమున ఫిర్యాదు చేయుటకుగల హక్కుకు గాని, అట్టి ఫిర్యాదుపై ఆ అపరాధమును సంజ్ఞానము చేయుటకు అట్టి మేజిస్ట్రేటుకుగల అధికారమునకుగాని భంగము కలిగించదు.

అధ్యాయము 15.

మేజిస్ట్రేట్లకు ఫిర్యాదులు.

200. ఏదేని అపరాధమును ఫిర్యాదుపై సంజ్ఞానముచేయు మేజిస్ట్రేటు, ఫిర్యాదిని ఫిర్యాదిని మరియు హాజరైన సాక్షులు ఎవరేని ఉన్నచో వారిని ప్రమాణము చేయించి పరీక్షించ పరీక్షించుట. వలెను; అట్టి పరీక్ష సారాంశము వ్రాతబద్ధము చేయబడి ఫిర్యాదిచే, సాక్షులచే మరియు ఆ మేజిస్ట్రేటుచే కూడ సంతకము చేయబడవలెను:

అయితే, ఫిర్యాదు వ్రాతమూలకముగా చేయబడినప్పుడు–

(ఏ) ఆ ఫిర్యాదును తన పదవీ కర్తవ్య నిర్వహణములో వ్యవహరించునపుడు లేక అట్లు తాత్పర్యమగునట్లు వ్యవహరించునపుడు ఒక పబ్లికు సేవకుడుగాని, న్యాయస్థానముగాని చేసినచో, లేక

(బీ) మేజిస్ట్రేటు ఆ కేసును పరిశీలనకై, లేక విచారణకై 192వ పరిచ్ఛేదము క్రింద మరొక మేజిస్ట్రేటుకు అప్పగించినచో,

మేజిస్ట్రేటు ఫిర్యాదిని, సాక్ష్యులను పరీక్షించనక్కరలేదు:

అంతేకాక, మేజిస్ట్రేటు ఫిర్యాదిని, సాక్ష్యులను పరీక్షించిన పిమ్మట ఆ కేసును 192వ పరిచ్ఛేదము క్రింద మరొక మేజిస్ట్రేటుకు అప్పగించినచో, ఆ మరొక మేజిస్ట్రేటు వారిని మరల పరీక్షించనక్కరలేదు.

కేసును సంజ్ఞానము చేయుటకు సమర్థతలేని మేజిస్ట్రేటు అనుసరింపవలసిన ప్రక్రియ.

201. అపరాధమును సంజ్ఞానము చేయుటకు సమర్థతలేని మేజిస్ట్రేటుకు ఫిర్యాదు చేయబడినచో, అతడు–

(ఏ) ఆ ఫిర్యాదు వ్రాతమూలకముగా చేయబడినచో, సముచిత న్యాయ స్థానములో దాఖలుచేయుటకై అట్లు చేయవలసినదను పేటీ వ్రాతతో దానిని వాపసు చేయవలెను.

(బీ) ఆ ఫిర్యాదు వ్రాతమూలకముగా లేనిచో, ఫిర్యాదిని సముచిత న్యాయ స్థానమునకు పోవలసినదని ఆదేశించవలెను.

ఆదేశికను జారీచేయుటను వాయిదావేయుట.

202. (1) ఎవరేని మేజిస్ట్రేటు సంజ్ఞానము చేయుటకు తనకు ప్రాధికారము గల అపరాధమును గురించిన ఫిర్యాదుగాని, తనకు 192వ పరిచ్ఛేదము క్రింద అప్పగించ బడిన ఫిర్యాదుగాని అందిన మీదట, తాను సబబని తలచినచో, నిందితునికి ఆదేశికను జారీచేయుటను వాయిదావేసి, చర్య తీసికొనుటకు చాలినంత ఆధారము ఉన్నదా లేదా అను విషయమును నిర్ణయించుటకై, ఆ కేసును గూర్చి తానే పరిశీలన జరుపవచ్చును, లేక ఒక పోలీసు అధికారిన్నైనను తాను సబబని తలచునట్టి ఇతర వ్యక్తిన్నైనను దర్యాప్తు చేయవలసినదని ఆదేశించవచ్చును:

అయితే,

(ఏ) ఏ అపరాధమును గురించి ఫిర్యాదు చేయబడినదో ఆ అపరాధము కేవలము సెషను న్యాయస్థానముచే మాత్రమే విచారణ చేయబడదగినదని ఆ మేజిస్ట్రేటుకు గోచరించినయెడల, లేక

(బీ) ఆ ఫిర్యాదు ఒక న్యాయస్థానముచే చేయబడనియెడల ఫిర్యాదియు, హాజరై ఉన్న సాక్ష్యులు (ఎవరేని ఉన్నచో) వారును 200వ పరిచ్ఛేదము క్రింద ప్రమాణముపై పరీక్షింపబడిననే తప్ప,

దర్యాప్తు చేయవలెనని అట్టి ఆదేశమును ఈయరాదు.

(2) ఉపరిచ్ఛేదము (1) క్రింది పరిశీలనలో, తాను సబబని తలచినచో, మేజిస్ట్రేటు సాక్ష్యులచే ప్రమాణము చేయించి వారి సాక్ష్యమును తీసికొనవచ్చును:

అయితే, ఏ అపరాధమును గూర్చి ఫిర్యాదు చేయబడినదో ఆ అపరాధము కేవలము సెషను న్యాయస్థానముచే మాత్రమే విచారణ చేయబడదగినదని ఆ మేజిస్ట్రేటుకు గోచరించినచో, అతడు, ఫిర్యాదికిగల సాక్ష్యులనందరిని హాజరుపరచ వలసినదని ఆ ఫిర్యాదిని కోరి వారిని ప్రమాణముపై పరీక్షించవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింది దర్యాప్తు ఒక పోలీసు అధికారికానట్టి వ్యక్తిచే చేయబడినచో అతనికి, ఆ దర్యాప్తు విషయమున వారంటు లేకుండ అరెస్టు చేయు అధికారము మినహా, ఒక పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి ఈ స్మృతి ద్వారా ఒసగబడిన అధికారములన్నియు ఉండును.

203. ఫిర్యాది మరియు సాక్ష్యులు ప్రమాణముపై ఏవేని కథనములు చేసినచో ఆ కథనములు, మరియు 202వ పరిచ్ఛేదము క్రింద పరిశీలన లేక దర్యాప్తు (ఏదేని) జరిపినచో దాని ఫలితమును పర్యాలోచించిన మీదట, చర్యగైకొనుటకు చాలినంత ఆధార మేదియు లేదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, అతడు ఆ ఫిర్యాదును కొట్టి వేయవలెను; అట్టి ప్రతి సందర్భములోను అతడు అట్లు చేయుటకై తనకు గల కారణములను క్లుప్తముగా వ్రాసియుంచవలెను. ఫిర్యాదును కొట్టివేయుట.

అధ్యాయము 16.

మేజిస్ట్రేట్ల సమక్షమున చర్యల ప్రారంభము.

204. (1) ఒక అపరాధమును సంజ్ఞానము చేయు మేజిస్ట్రేటు చర్యను గైకొనుటకు చాలినంత ఆధారము కలదని అభిప్రాయపడి– ఆదేశికను జారీచేయుట.

(ఏ) ఆ కేసు సమన్సు కేసుగా తోచినచో, నిందితుడు హాజరుకావలెనని అతడు సమను జారీచేయవలెను, లేక

(బీ) ఆ కేసు వారంటు కేసుగా తోచినచో, తన సమక్షమునకు లేక (తనకు స్వతః అధికారిత లేనిచో) అధికారిత కలిగియున్న మరొక మేజిస్ట్రేటు సమక్షమునకు ఫలాని సమయమున నిందితుడు తీసుకురాబడవలెనని లేక హాజరుకావలెనని అట్టి మేజిస్ట్రేటు వారంటును జారీచేయవచ్చును లేక అతడు సబబని తలచినచో సమనును జారీచేయవచ్చును.

(2) ప్లీడరుకు సాక్ష్యుల జాబితా ఫైలు చేయబడునంత వరకు ఉప పరిచ్ఛేదము (1) క్రింద నిందితునికి సమనుగాని, వారంటుగాని జారీచేయరాదు.

(3) వ్రాతమూలకముగా ఈయబడిన ఫిర్యాదుపై ప్రారంభింపబడిన చర్యలో ఉపపరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన ప్రతి సమను లేక వారంటుతో పాటు అట్టి ఫిర్యాదు యొక్క నకలును పంపవలెను.

(4) తత్సమయమున అమలునందుండు ఏదేని శాసనము ద్వారా ఏదేని ఆదేశిక ఫీజు లేక ఇతర ఫీజు చెల్లింపవలసియున్నప్పుడు, ఆ ఫీజులు చెల్లింపబడునంత వరకు ఆదేశికను దేనినీ జారీచేయరాదు; అట్టి ఫీజులు యుక్తమైన కాలావధిలో చెల్లింప బడనిచో మేజిస్ట్రేటు ఫిర్యాదును కొట్టివేయవచ్చును.

(5) ఈ పరిచ్ఛేదములోనిదేదియు, 87వ పరిచ్ఛేదపు నిబంధనలకు భంగము కలిగించునదిగ భావింపబడరాదు.

205. (1) సమనును జారీచేయునప్పుడు మేజిస్ట్రేటుకు, నిందితుడు స్వయముగా హాజరుకానక్కర లేదని కారణము కనిపించినచో, అట్లు హాజరు కానవసరము లేకుండ ప్లీడరు ద్వారా హాజరగుటకు నిందితునికి అనుమతి నీయవచ్చును. మేజిస్ట్రేటు నిందితుడు స్వయముగ హాజరు

(2) కాని, కేసును పరిశీలించు లేక విచారణచేయు మేజిస్ట్రేటు నిందితుడు స్వయముగ హాజరు కావలెనని చర్యల యొక్క ఏ దశలోనైనను తన వివేచనానుసారముగ ఆదేశించవచ్చును, అవశ్యకమైనచో ఇందు ఇంతకు పూర్వము నిబంధింపబడిన రీతిలో అతనిని హాజరగునట్లు చేయవచ్చును. కావలసిన అక్కరలేకుండ చేయవచ్చును.

స్వల్ప అపరాధపు కేసులలో ప్రత్యేక మైన సమనులు.

206. (1) మేజిస్ట్రేటు స్వల్ప అపరాధమును సంజ్ఞానము చేసినపుడు, ఆ కేసు 260వ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్తముగ పరిష్కరించబడవచ్చునని అభిప్రాయపడినచో, వ్రాసియుంచవలసిన కారణములనుబట్టి మేజిస్ట్రేటుకు తద్విరుద్ధమైన అభిప్రాయము కలిగిన సందర్భములలో తప్ప, ఆ మేజిస్ట్రేటు ఒక సమనును, తన సమక్షమున ఒక నిర్దిష్ట తేదీన నిందితుడు స్వయముగనైనను ప్లీడరు ద్వారానైనను హాజరుకావలెనని గాని, మేజిస్ట్రేటు సమక్షమున హాజరు కాకుండ ఆరోపిత నేరమును చేసితినని ఒప్పుకొనదలచినచో అట్లు దోషమును ఒప్పుకొనుచు వ్రాసిన దానిని సమనులో నిర్దిష్టపరచిన జుర్మానా మొత్తమును తపాలా ద్వారానైనను, వార్తావహుని ద్వారానైనను నిర్దిష్ట తేదీ లోపల మేజిస్ట్రేటుకు పంపవలెననిగాని, అతడు ప్లీడరు ద్వారా హాజరై అట్టి ప్లీడరు ద్వారా ఆరోపిత నేరమును చేసితినని ఒప్పుకొనదలచినయెడల, ఆరోపిత నేరమును చేసినట్లు తన తరపున ఒప్పుకొనవలసినదిగా ప్లీడరుకు వ్రాతమూలకముగా ప్రాధికారము నొసగి అట్టి ప్లీడరు ద్వారా జుర్మానాను చెల్లించ వలెననిగాని, నిందితునికి జారీచేయవలెను:

అయితే అట్టి సమనులో నిర్దిష్టపరచబడిన జుర్మానా మొత్తము ఒక వంద రూపాయలకు మించరాదు.

1939 లోని 4వ చట్టము.

(2) ఈ పరిచ్ఛేదము నిమిత్తము "స్వల్ప అపరాధము" అనగా, ఒక వేయి రూపాయలకు మించని జుర్మానాతో మాత్రమే శిక్షింపదగిన ఏదేని అపరాధమని అర్థము, కాని ఆ పదబంధ పరిధియందు మోటారు వాహనముల చట్టము, 1939 క్రింద గాని, దోషమును ఒప్పుకొనిన మీదట, నిందితుడు హాజరు కానప్పుడు అతనిపై దోషస్థాపన చేయుటకు నిబంధనలు గల ఏదేని ఇతర శాసనము క్రిందగాని, అట్లు శిక్షింపదగిన ఏదేని అపరాధము చేరదు.

(3) రాజ్యప్రభుత్వము, అధిసూచన ద్వారా ఏ మేజిస్ట్రేటుకైనను - 320వ పరిచ్ఛేదము క్రింద రాజీపడదగు ఏదేని అపరాధమునకు సంబంధించిగాని, మూడు మాసములకు మించని కాలావధిక కారావాసముతో లేక జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపదగు ఏదేని అపరాధమునకు సంబంధించిగాని కేసు సంగతుల మరియు పరిస్థితుల దృష్ట్యా జుర్మానా విధింపు మాత్రముననే న్యాయోద్దేశము చేకూరునని మేజిస్ట్రేటు అభిప్రాయపడిన యెడల ఉపపరిచ్ఛేదము (1) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగించుటకు-ప్రత్యేకముగా అధికారము నొసగవచ్చును.

పోలీసు రిపోర్టు యొక్కయు ఇతర దస్తావేజుల యొక్కయు నకళ్లను నిందితునికి అందజేయుట.

207. పోలీసు రిపోర్టుపై చర్యలు తీసుకొనిన ఏ కేసులోనైనను, మేజిస్ట్రేటు జాప్యము లేకుండ ఈ క్రింది వాటిలో ప్రతియొక దాని నకలును నిందితునికి మూల్య రహితముగ ఈయవలెను:-

(i) పోలీసు రిపోర్టు;

(ii) 154వ పరిచ్ఛేదము క్రింద వ్రాసియుంచవలసిన ప్రథమ సమాచార రిపోర్టు;

(iii) 161వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (3) క్రింద వ్రాసియుంచబడినట్టి ప్రాసిక్యూషను తమ సాక్ష్యులుగ పరీక్షింపగోరు అందరి వ్యక్తుల కథనములు - ఇందుండి 173వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (6) క్రింద పోలీసు అధికారి మినహాయించవలసినదిగా విన్నపముజేసిన ఏదేని భాగమును మినహాయించవలెను;

(iv) 164వ పరిచ్ఛేదము క్రింద వ్రాసియుంచబడిన నేరపు ఒప్పుకోళ్లు, కథనములు ఏవేని ఉన్నచో ఆ నేరపు ఒప్పుకోళ్లు, కథనములు;

(v) 173వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) క్రింద పోలీసు రిపోర్టుతో పాటు-మేజిస్ట్రేటుకు పంపబడిన ఏదేని ఇతర దస్తావేజు, లేక అందుండి గ్రహింపబడిన సంబద్ధ ఉదాహృతులు:

అయితే మేజిస్ట్రేటు, ఖండము (iii)లో నిర్దేశించబడిన కథనములోని ఏదేని భాగమును పరిశీలించిన మీదటను, మినహాయించవలసినదిగా పోలీసు అధికారి చేసిన విన్నపమునకు కారణములను పర్యాలోచించిన మీదటను, కథనములోని ఆ భాగము యొక్క నకలునుగాని, మేజిస్ట్రేటు సముచితమని తలచునట్టి అందలి ఏదేని భాగము యొక్క నకలునుగాని నిందితునికి ఈయవలసినదని ఆదేశించవచ్చును:

అంతేకాక, ఖండము (v)లో నిర్దేశింపబడిన ఏదేని దస్తావేజు విస్తృతమైనదిగా ఉన్నదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, అతడు నిందితునికి దాని నకలును ఇచ్చుటకు బదులు, నిందితుడు స్వయముగ గాని, ప్లీడరు ద్వారాగాని న్యాయస్థానములో దానిని తనిఖీ చేసికొనుటకు మాత్రమే అనుమతింపబడునని ఆదేశించవలెను.

సెషను న్యాయస్థానముచే విచారణ చేయబడదగిన ఇతర కేసులలో కథనముల యొక్కయు దస్తావేజుల యొక్కయు నకళ్లను నిందితునికి అందజేయుట.

208. పోలీసు రిపోర్టుపైకాక అన్యథా తేబడిన కేసులో, 204వ పరిచ్ఛేదము క్రింద ఆదేశికను జారీచేయు మేజిస్ట్రేటుకు, అపరాధము కేవలము సెషను న్యాయస్థానముచే మాత్రమే విచారణ చేయబడదగినదని గోచరించినయెడల మేజిస్ట్రేటు ఈ క్రింది వాటిలో ప్రతియొక దాని నకలును జాప్యము లేకుండ నిందితునికి మూల్య రహితముగా ఈయవలెను:-

(i) 200వ లేక 202వ పరిచ్ఛేదము క్రింద వ్యాసియుంచబడినట్టి, మేజిస్ట్రేటుచే పరీక్ష చేయబడిన అందరు వ్యక్తుల కథనములు;

(ii) 161వ లేక 164వ పరిచ్ఛేదము క్రింద వ్యాసియుంచబడిన కథనములు మరియు నేరపు ఒప్పుకోళ్లు ఏవేని ఉన్నచో ఆ కథనములు మరియు నేరపు ఒప్పుకోళ్లు;

(iii) మేజిస్ట్రేటు సమక్షమున దాఖలు చేయబడి ప్రాసిక్యూషను ఆధారపడదలచిన ఏవేని దస్తావేజులు:

అయితే, ఏదేని అట్టి దస్తావేజు, విస్తృతమైనదిగా ఉన్నదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో అతడు నిందితునికి దాని నకలును ఇచ్చుటకు బదులు, నిందితుడు స్వయముగ గాని, ప్లీడరు ద్వారాగాని న్యాయస్థానములో దానిని తనిఖీ చేసుకొనుటకు మాత్రమే అనుమతింపబడునని ఆదేశించవలెను.

అపరాధము కేవలము సెషను న్యాయస్థానముచే మాత్రమే విచారణ చేయబడదగినదని నప్పుడు ఆ కేసున దానికి అప్పగింపుట

209. పోలీసు రిపోర్టుపైగాని, అన్యథాగాని తేబడిన ఏదేని కేసులో నిందితుడు మేజిస్ట్రేటు సమక్షమున హాజరైయుండి, లేక అతని సమక్షమునకు తేసకొనిరాబడి యుండి, ఆ అపరాధము కేవలము సెషను న్యాయస్థానముచే మాత్రమే విచారణ చేయబడదగినదని మేజిస్ట్రేటుకు గోచరించినప్పుడు, అతడు-

(ఏ) 207వ పరిచ్ఛేదము, లేక సందర్భానుసారముగ 208వ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించిన మీదట, కేసును సెషను న్యాయస్థానమునకు అప్పగించవలెను; అట్లు అప్పగించువరకు జామీనుకు సంబంధించి ఈ స్మృతిలోగల నిబంధనలకు లోబడి నిందితుణ్ణి అభిరక్షకు రిమాండు చేయవలెను.

(బీ) జామీనుకు సంబంధించి ఈ స్మృతిలోగల నిబంధనలకు లోబడి, విచారణ జరుగునప్పుడు మరియు అది ముగియు వరకు నిందితుణ్ణి అభిరక్షకు రిమాండు చేయవలెను.

(సీ) కేసుయొక్క రికార్డును మరియు సాక్ష్యములో దాఖలుచేయవలసినట్టి దస్తావేజులను మరియు ఏవేని ఉన్నచో వస్తువులను ఆ న్యాయస్థానమునకు పంపవలెను.

(డీ) కేసును సెషను న్యాయస్థానమునకు అప్పగించిన విషయమును గూర్చి పబ్లికు ప్రాసిక్యూటరుకు తెలియజేయవలెను.

ఫిర్యాదు ద్వారా కేసు జరుగు మండి అదే అపరాధము విషయములో పోలీసు దర్యాప్తు జరుగు మున్నప్పుడు అనుసరించ వలసిన ప్రక్రియ.

210. (1) పోలీసు రిపోర్టుపైకాక అన్యథా తేబడిన (ఇందులో ఇటు పిమ్మట ఫిర్యాదు కేసుగ నిర్దేశింపబడు) కేసులో మేజిస్ట్రేటు తనచే జరుపబడు పరిశీలనలో, లేక విచారణలో తాను చేయుచున్న పరిశీలన లేక విచారణకు విషయవస్తువైన అపరాధము పోలీసు వారిచే దర్యాప్తు చేయబడుచున్నదని తెలిసినప్పుడు, అట్టి పరిశీలన లేక విచారణ చర్యలను నిలిపివేయవలెను; దర్యాప్తు చేయుచున్న పోలీసు అధికారి నుండి ఆ విషయమును గూర్చిన రిపోర్టును తెప్పించుకొనవలెను.

(2) దర్యాప్తు చేయు పోలీసు అధికారిచే 173వ పరిచ్ఛేదము క్రింద రిపోర్టు చేయబడియుండి, ఫిర్యాదు కేసులో నిందితుడైన ఎవరేని వ్యక్తిపై మేజిస్ట్రేటు ఏదేని అపరాధమును అట్టి రిపోర్టుపై సంజ్ఞానము చేయుచో, మేజిస్ట్రేటు, ఫిర్యాదు కేసును మరియు పోలీసు రిపోర్టుపై ఉత్పన్నమైన కేసును కలిపి ఆ రెండు కేసులు పోలీసు రిపోర్టుపై తేబడియుండిన ఎట్లో అట్లే వాటిని పరిశీలన లేక విచారణ జరుపవలెను.

(3) పోలీసు రిపోర్టు ఫిర్యాదు కేసులోని ఏ నిందితునికిని సంబంధించినది కానిచో, లేక మేజిస్ట్రేటు పోలీసు రిపోర్టుపై ఏ అపరాధమునైనను సంజ్ఞానము చేయనిచో అతడు నిలిపివేసిన పరిశీలనను లేక విచారణను ఈ స్మృతి యొక్క నిబంధనల ననుసరించి కొనసాగించవలెను.

అధ్యాయము 17.

ఆరోపణము.

ఏ - ఆరోపణల ప్రరూపము.

ఆరోపణలోని విషయములు.

211. (1) ఈ స్మృతి క్రింది ప్రతి ఆరోపణలోను, నిందితునిపై ఆరోపింపబడిన అపరాధమును వివరించవలెను.

(2) ఆ అపరాధమును సృష్టించిన శాసనములో దానికి నిర్దిష్టమైన పేరు ఏదేని ఉన్నచో, ఆరోపణలో ఆ అపరాధమును ఆ పేరిటనే వ్యక్తపరచవచ్చును.

(3) ఆ అపరాధమును సృష్టించిన శాసనములో దానికి నిర్దిష్టమైన పేరు ఏదియు లేనిచో, తనపైగల ఆరోపణలోని విషయము నిందితునికి తెలియుటకు అవసరమగునంత మేరకు అపరాధ నిర్వచనమును వివరించవలెను.

(4) చేయబడినదను అపరాధము ఏ శాసనమునకు మరియు ఆ శాసనములో ఏ పరిచ్ఛేదమునకు వ్యతిరేకముగ నున్నదని చెప్పబడుచున్నదో, ఆ శాసనమును మరియు ఆ శాసనములోని పరిచ్ఛేదమును ఆరోపణలో పేర్కొనవలెను.

(5) ఆరోపణ చేయబడినదను సంగతి, ఆరోపింపబడినది అపరాధమగుటకు శాసనరీత్యా నెరవేరవలసిన శాసనబద్ధమైన ప్రతి షరతు ఆ కేసులో నెరవేరినదను కథనమునకు సమానమైనదగును.

(6) ఆరోపణను న్యాయస్థాన భాషలో వ్రాయవలెను.

(7) నిందితుడు పూర్వమే ఏదేని అపరాధమునకు దోషస్థాపితుడైయుండి, అట్టి పూర్వదోషస్థాపన కారణముగ తరువాతి అపరాధమునకు పెచ్చింపు శిక్షకు, లేక మరొక రకపు శిక్షకు పాత్రుడైయుండి, తరువాతి అట్టి అపరాధమునకై న్యాయ స్థానము సబబని తలచి, విధించునట్టి శిక్షపై ప్రభావము కలిగించుటకు ఆ పూర్వ

దోషస్థాపనను రుజువుచేయు ఉద్దేశమున్నచో, పూర్వదోషస్థాపన సంగతిని, తేదీని, ఏ స్థలములో జరిగియున్నదీ ఆరోపణలో వివరింపవలెను; అట్టి కథనము చేర్చబడనిచో, దండనోత్తరువు నిమ్మటకు పూర్వము ఎప్పుడైనను న్యాయస్థానము దానిని చేర్చవచ్చును.

ఉదాహరణములు.

(ఏ) 'బీ'ని హత్య చేసినాడని 'ఏ'పై ఆరోపణ చేయబడినది. ఇది, 'ఏ' యొక్క కార్యము భారత శిక్షాస్మృతిలోని 299 మరియు 300 పరిచ్ఛేదములలో హత్యను గూర్చి ఈయబడిన నిర్వచనము క్రిందికి వచ్చినదనియు, సదరు స్మృతిలోని సాధారణ మినహాయింపులలో దేని క్రిందికిని ఆ కార్యమురాదనియు, 300వ పరిచ్ఛేదమునకుగల ఐదు మినహాయింపులలో ఇది దేని క్రిందికినీ రాదనియు, లేక 1వ మినహాయింపు క్రిందికి ఇది వచ్చినచో దానికి ఆ మినహాయింపునకు గల మూడు పినాయింపులలో ఏదైనా ఒకటి వర్తించుననియు అను కథనమునకు సమానమైనదగును. 1860 లోని 45వ చట్టము.

(బీ) షూట్ చేయుటకొరకైన ఉపకరణముతో స్వచ్ఛందముగా 'బీ'కి దారుణమైన ఘాతను కలిగించినందులకై భారత శిక్షాస్మృతిలోని 326వ పరిచ్ఛేదము క్రింద 'ఏ' పై ఆరోపణ చేయబడినది. సదరు స్మృతిలోని 335వ పరిచ్ఛేదము అట్టి కేసుకు వర్తించదనియు, సాధారణ మినహాయింపులు దానికి వర్తించవనియు అను కథనమునకు ఇది సమానమైనదగును. 1860 లోని 45వ చట్టము.

(సీ) హత్య, దగా, దొంగతనము, బలాద్గ్రహణము, వ్యభిచారము, లేక అపరాధికమగు బడిపింపు చేసినందులకు లేక తప్పుడు స్వామ్య చిహ్నమును ఉపయోగించి నందుకు 'ఏ'పై అపరాధము మోపబడినది. ఆ ఆరోపణలో 'ఏ' హత్య లేక దగా, లేక దొంగతనము, లేక బలాద్గ్రహణము, లేక వ్యభిచారము, లేక అపరాధికమగు బడిపింపు చేసినట్లు లేక అతడు తప్పుడు స్వామ్య చిహ్నమును ఉపయోగించినట్లు భారత శిక్షాస్మృతిలోని ఆ నేరముల నిర్వచనములను నిర్దేశించకుండ వివరించవచ్చును. కాని ఏ పరిచ్ఛేదముల క్రింద ఆ అపరాధము శిక్షార్హమగునో ఆ పరిచ్ఛేదములను, ప్రతి సందర్భములోను ఆరోపణలో నిర్దేశించవలెను. 1860 లోని 45వ చట్టము.

(డీ) పబ్లికు సేవకుని యొక్క శాసనసమ్మత ప్రాధికారము ద్వారా విక్రయింప జూపబడిన ఆస్తి విక్రయమును ఉద్దేశపూర్వకముగ అటంకపరచెనని 'ఏ'పై భారత శిక్షాస్మృతిలోని 184వ పరిచ్ఛేదము క్రింద ఆరోపణ చేయబడినది. ఆరోపణలో ఆ పదములను ఉపయోగించవలెను.

212. (1) చేసినట్లు చెప్పబడిన అపరాధము జరిగిన సమయమును, స్థలమును మరియు అపరాధమునకు గురియైన వ్యక్తి (ఎవరేని ఉన్నచో) ఆ వ్యక్తినీ, లేక వస్తువు (ఏదేని ఉన్నచో) ఆ వస్తువును గూర్చిన ఏ వివరములు నిందితునిపై ఆరోపణ చేయబడినట్టి విషయమును గూర్చి అతనికి తెలియజేయుటకు సహేతుకముగ సరిపోవునో ఆ వివరములు ఆరోపణలో ఉండవలెను. సమయమును, స్థలమును, వ్యక్తిని గూర్చిన వివరములు.

(2) నిందితునిపై ఆపరాధిక న్యాసభంగమునకై, లేక డబ్బును లేక ఇతర చరాస్తిని నిజాయితీ లేకుండ దుర్వినియోగపరచినందుకై ఆరోపణ చేయబడినప్పుడు, ప్రత్యేక అంశములను గాని కచ్చితమైన తేదీలను గాని నిర్దిష్టపరచకుండ అపరాధమునకు గురియైనట్లు చెప్పబడుచున్న వెరశి మొత్తమును నిర్దిష్టపరచిన చాలును, లేక సందర్భానుసారముగ అపరాధమునకు గురియైనట్లు చెప్పబడుచున్న చరాస్తిని, అపరాధము ఏ తేదీల మధ్య జరిగినదని చెప్పబడుచున్నదో ఆ తేదీలను వివరించిన చాలును; అట్లు రూపొందించిన ఆరోపణ 219వ పరిచ్ఛేదభావములో ఒకే అపరాధపు ఆరోపణగ భావింపబడును:

అయితే, అట్టి తేదీలలో మొదటి దానికి, వివరి దానికి మధ్య గల కాలము ఒక సంవత్సరమునకు మించరాదు.

అపరాధమును చేసిన రీతిని ఎప్పుడు తెలుప వలసియుండును.

213. 211 మరియు 212 పరిచ్ఛేదములలో పేర్కొనబడిన వివరములు కేసు స్వభావమునుబట్టి నిందితునికి అతనిపై ఆరోపణ చేయబడిన విషయమును గూర్చి సరిపోవునంతగ తెలుపజాలనివిగా ఉన్నపుడు, చేసినట్లు చెప్పబడిన అపరాధము చేయబడిన రీతిని గూర్చిన ఏ వివరములను తెలిపినచో అందుకు సరిపోవునో ఆ వివరములు కూడ ఆ ఆరోపణలో ఉండవలెను.

ఉదాహరణములు.

(ఏ) ఒక నిశ్చిత సమయమునను, నిశ్చిత స్థలమునందును ఒకానొక వస్తువును దొంగిలించెనని 'ఏ'పై అపరాధము మోపబడినది. దొంగతనము ఏ రీతిగా చేయబడినదో ఆరోపణలో వివరింపనవసరము లేదు.

(బీ) ఒక నిశ్చిత సమయమునను, నిశ్చిత స్థలమునందును 'బీ'ని దగాచేసెనని 'ఏ'పై అపరాధము మోపబడినది. 'బీ'ని ఏరీతిగా 'ఏ' దగాచేసెనో ఆరోపణలో వివరించవలెను.

(సీ) ఒక నిశ్చిత సమయమునను, నిశ్చిత స్థలమునందును తప్పుడు సాక్ష్యము నిచ్చెనని 'ఏ'పై అపరాధము మోపబడినది. 'ఏ' ఇచ్చిన సాక్ష్యములో తప్పుదుదని చెప్పబడునట్టి భాగమును, ఆరోపణలో వివరించవలెను.

(డీ) పబ్లికు సేవకుడైన 'బీ'ని అతని పబ్లికు కృత్యముల నిర్వహణములో, ఒక నిశ్చిత సమయమునను, నిశ్చిత స్థలమునందును ఆటంకపరచెనని 'ఏ'పై అపరాధము మోపబడినది. 'బీ' యొక్క కృత్యముల నిర్వహణములో అతనిని ఏ రీతిగా 'ఏ' ఆటకంపరచెనో ఆరోపణలో వివరించవలెను.

(ఈ) ఒక నిశ్చిత సమయమునను, నిశ్చిత స్థలమునందును 'బీ'ని హత్య చేసెనని 'ఏ'పై అపరాధము మోపబడినది. 'బీ'ని ఏ రీతిగా 'ఏ' హత్య చేసెనో ఆరోపణలో వివరింపనవసరము లేదు.

(ఎఫ్) 'బీ'ని శిక్షనుండి తప్పించు ఉద్దేశముతో శాసనాదేశముపట్ల అవిధేయుడైనట్లు 'ఏ'పై అపరాధము మోపబడినది. ఆరోపితమైన అవిధేయతను ఉల్లంఘింపబడిన శాసనమును ఆరోపణలో వివరించవలెను.

ఆరోపణలోని పదములకు అపరాధమునకై శిక్ష విధించు శాసనములో వాటికి గల అర్థమే ఉండును.

214. ప్రతి ఆరోపణలో అపరాధమును వివరించుచు ఉపయోగించిన పదములను, ఆ అపరాధము ఏ శాసనము క్రింద శిక్షార్హమగునో ఆ శాసనములో ఆయా పదములకు ఈయబడిన అర్థములోనే ఉపయోగించినట్లు భావించవలెను.

తప్పుల ప్రభావము.

215. ఆరోపణలో తెలుపవలసిన అపరాధమునుగాని వివరములనుగాని తెలుపుటలో జరిగిన ఏ తప్పునైనను, ఆ అపరాధమునుగాని ఆ వివరములనుగాని తెలుపుటలో జరిగిన లోపమునైనను, అట్టి తప్పు వలన లేక అట్టి లోపము వలన నిందితుడు వాస్తవముగ పెడదారి పట్టించబడి న్యాయము విఫలమైననే తప్ప, ముఖ్యమైనదిగ కేసుయొక్క ఏ దశలోనైనను తలచరాదు.

ఉదాహరణములు.

1860 లోని 45వ చట్టము.

(ఏ) "నకిలీ నాణెమును తాను స్వాధీనపరచుకొని నపుడే అది నకిలీ నాణెమని ఎరిగియుండి అట్టి నాణెమును స్వాధీనమునందుచుకొనినాడు అని భారత శిక్షాస్మృతి యొక్క 242వ పరిచ్ఛేదము క్రింద 'ఏ' పై ఆరోపణ చేయబడినది. "కపటముతో"

అను పదము ఆ ఆరోపణలో లోపించినది. ఆ లోపము వలన 'ఏ' వాస్తవముగా పెడదారి పట్టించబడినట్లు కాన్పించిననే తప్ప, ఆ తప్పును ముఖ్యమైనదని తలచరాదు.

(బీ) 'బీ'ని దగాచేసినాడని 'ఏ'పై ఆరోపణ చేయబడినది. అతడు 'బీ'ని ఏ రీతిగా దగాచేసెనో ఆ ఆరోపణలో వివరింపబడలేదు; లేక తప్పుగా వివరింపబడినది. 'ఏ' ప్రతివాదనచేసి, సాక్ష్యులను రప్పించి తన దృష్టిలో ఆ వ్యవహారము ఎట్లు జరిగెనో వివరించును. దీనినిబట్టి దగా ఏ రీతిగా జరిగెనో వివరింపకుండుట ముఖ్యమైనది కాదని న్యాయస్థానము ఊహించవచ్చును.

(సీ) 'బీ'ని దగాచేసినాడని 'ఏ'పై ఆరోపణ చేయబడినది అతడు 'బీ'ని ఏ రీతిగా దగాచేసెనో ఆ ఆరోపణలో వివరింపబడలేదు. 'ఏ', 'బీ'ల మధ్య చాల వ్యవహారము లున్నందున ఆరోపణ వాటిలో దేనికి సంబంధించినదో 'ఏ' తెలిసికొనలేక ప్రతివాదన చేయజూపలేదు. అట్టి సంగతులనుబట్టి ఏ రీతిగా దగాజరిగెనో వివరింప కుండుట ఈ కేసులో ముఖ్యమైన తప్పు అని న్యాయస్థానము ఊహించవచ్చును.

(డీ) 1882 జనవరి 21వ తేదీన ఖుదాబక్ష్‌ను హత్య చేసినాడని 'ఏ'పై ఆరోపణ చేయబడినది. అసలు హత్య చేయబడిన వ్యక్తిపేరు ఫ్మాదర్‌బక్ష్; హత్య జరిగినది 1882 జనవరి 20వ తేదీన. 'ఏ'పై హత్యారోపణ ఒకటి మాత్రమే ఉన్నది. కేవలము ఫ్మాదర్‌బక్ష్‌ను గురించి మాత్రమే మేజిస్ట్రేటు సమక్షమున జరిగిన పరిశీలనలో ప్రస్తావించబడగా, 'ఏ' ఆ విషయములను వినుచుండెను. ఈ సంగతులనుబట్టి 'ఏ' పెడదారి పట్టించబడలేదనియు, ఆరోపణలోని తప్పు ముఖ్యమైనది కాదనియు న్యాయస్థానము ఊహించవచ్చును.

(ఈ) 1882 జనవరి 20వ తేదీన ఫ్మాదర్‌బక్ష్‌ను హత్య చేసినాడనియు, (ఆ హత్య చేసినందుకై అతనిని అరెస్టు చేయుటకు ప్రయత్నించిన) ఖుదాబక్ష్‌ను 1882 జనవరి 21వ తేదీన హత్య చేసినాడనియు 'ఏ'పై ఆరోపణ చేయబడినది. ఫ్మాదర్‌బక్ష్‌ను హత్య చేసినట్లు ఆరోపణ చేయబడినప్పుడు, ఖుదాబక్ష్‌ను హత్య చేసినందులకు అతనిపై విచారణ జరుపబడెను. అతని ప్రతివాదనలో హాజరైన సాక్ష్యులు, ఫ్మాదర్‌బక్ష్ కేసులోని సాక్ష్యులే, దీనినిబట్టి 'ఏ' పెడదారి పట్టించబడినాడనియు, ఆ తప్పు ముఖ్యమైన దనియు న్యాయస్థానము ఊహించవచ్చును.

న్యాయస్థానము ఆరోపణను మార్చవచ్చును.

216. (1) ఏ న్యాయస్థానమైనను, తీర్పును చెప్పుటకు పూర్వము ఎప్పుడైనను, ఏదేని ఆరోపణలో మార్పు లేక చేర్పు చేయవచ్చును.

(2) అట్టి ప్రతి మార్పును, లేక చేర్పును నిందితునికి చదివి విశదీకరించ వలెను.

(3) వెంటనే విచారణకు ఉపక్రమించినను, ఆరోపణలో చేసిన మార్పు లేక చేర్పు వలన ప్రతివాదము చేయుటలో నిందితునికి గాని, కేసును నడుపుటలో ప్రాసిక్యూటరుకు గాని ఎట్టి నష్టము జరుగదని న్యాయస్థానము అభిప్రాయపడినచో, న్యాయస్థానము తన వివేచనానుసారము, అట్టి మార్పు లేక చేర్పు చేసిన తరువాత, మార్చబడిన, లేక చేర్చబడిన ఆరోపణ మొట్టమొదట చేయబడిన ఆరోపణలోనే ఉండి యుండిన ఎట్లో అట్లే విచారణకు ఉపక్రమించవచ్చును.

(4) వెంటనే విచారణ కుపక్రమించినను ఆ మార్పు లేక చేర్పు వలన పైన జెప్పబడినట్లు నిందితునికి గాని ప్రాసిక్యూటరుకు గాని నష్టము జరుగునని న్యాయ స్థానము అభిప్రాయపడినచో, న్యాయస్థానము క్రొత్తవిచారణ జరుపవలసినదని ఆదేశించ వచ్చును, లేక ఆవశ్యకమగునంతటి కాలావధిపాటు ఆ విచారణను వాయిదా వేయవచ్చును.

(5) మార్పు, లేక చేర్పుచేయబడిన ఆరోపణలో తెలుపబడిన అపరాధము విషయములో అభియోగముతెమ్మటకు పూర్వమంజూరీఅవసరమైనచో, ఆ మార్పు, లేక చేర్పు చేయబడిన ఆరోపణ ఏ సంగతులపై ఆధారపడియున్నదో అవే సంగతులపై అంతకు ముందే అభియోగమునకు మంజూరీ పొందబడియున్నచో తప్ప, అట్టి మంజూరీ పొందబడువరకు కేసులో చర్యలకు ఉపక్రమించరాదు.

ఆరోపణ మార్చబడినప్పుడు సాక్ష్యులను తిరిగి పిలిపించుట.

217. విచారణ ప్రారంభింపబడిన తరువాత న్యాయస్థానముచే ఆరోపణలో మార్పులు, లేక చేర్పులు చేయబడినపుడెల్లను, ప్రాసిక్యూటరుకు మరియు నిందితునికి–

(ఏ) న్యాయస్థానము, వ్యాసియుంచవలసియుండు కారణములనుబట్టి, ప్రాసిక్యూటరు, లేక సందర్భానుసారముగ నిందితుడు, వేసరించుటకై, లేక జాప్యము చేయుటకై లేక న్యాయోద్దేశములను వమ్ముచేయుటకై ఏ సాక్ష్యినైనను తిరిగి పిలిపించుటకు లేక పున: పరీక్షించుటకు కోరుచున్నాడని తలచిననే తప్ప, పరీక్షింపబడినట్టి ఏ సాక్ష్యినైనను తిరిగి పిలిపించి, లేక తిరిగి సమను చేయించి అట్టి మార్పు, లేక చేర్పు విషయమున పరీక్షించుటకు అనుమతి నీయవలెను;

(బీ) న్యాయస్థానము ముఖ్యమని తలచు ఏ అదనపు సాక్ష్యినైనను పిలుచుటకు కూడ అనుమతినీయవలెను.

బీ – ఆరోపణల సంయోజన.

విభిన్న అపరాధములకు వేర్వేరు ఆరోపణలు.

218. (1) ఏ వ్యక్తిపైనైనను మోపబడిన ఒక్కొక్క విభిన్న అపరాధమునకు వేర్వేరుగా ఒక్కొక్క ఆరోపణ ఉండవలెను; అట్టి ప్రతి ఆరోపణను విడిగా విచారించవలెను:

అయితే, నిందితుడు తనపై రూపొందించబడిన ఆరోపణలన్నింటిని గాని వాటిలో వేటినైననుగాని కలిపి విచారణ జరుపవలెనని వ్రాతమూలకమైన దరఖాస్తు ద్వారా కోరిన మీదట అట్లు కలిపి విచారణ జరుపుట వలన అట్టి నిందితునికి నష్టము జరుగదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినయెడల, మేజిస్ట్రేటు అట్టి ఆరోపణలన్నింటిని గాని, వాటిలో వేటినైననుగాని కలిపి విచారణ జరుపవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) లోనున్నదేదియు 219, 220, 221 మరియు 223 పరిచ్ఛేదములలోని నిబంధనల అమలుకు భంగము కలిగించదు.

ఉదాహరణము.

ఒక సందర్భమున దొంగతనము చేసెననియు మరొక సందర్భమున దారుణమైన ఘాత కలిగించెననియు 'ఏ'పై అపరాధము మోపబడినది. దొంగతనము చేసినందుకు, దారుణమైన ఘాతను కలిగించినందుకు, 'ఏ'పై వేరువేరుగా ఆరోపణచేసి వేరువేరుగా విచారణ జరుపవలెను.

ఒక సంవత్సర కాలములోపల చేసిన ఒకే రకపు మూడు అపరాధములను కలిపి ఆరోపణ చేయవచ్చును.

219. (1) ఒక వ్యక్తి ఒకే వ్యక్తి విషయముననైనను కాకున్నను, అనేకమైన ఒకే రకపు అపరాధములను మొదటిదాని నుండి చివరి దానివరకు పండ్రెండు మాసముల కాలావధిలో చేసినాడని అతనిపై అపరాధము మోపబడినపుడు అట్టి అపరాధములలో మూడింటికి మించని ఎన్ని అపరాధములనైనను కలిపి అతనిపై ఆరోపణ చేసి ఒకే విచారణలో విచారణ జరుపవచ్చును.

1860 లోని 45వ చట్టము.

(2) అపరాధములు భారత శిక్షాస్మృతిలోని ఒకే పరిచ్ఛేదము క్రిందగాని, ఏదేని ప్రత్యేక లేక స్థానిక శాసనములోని ఒకే పరిచ్ఛేదము క్రిందగాని ఒకే ప్రమాణపు శిక్షతో శిక్షార్హమైనపుడు అవి ఒకే రకపు అపరాధములగును:

అయితే, ఈ పరిచ్ఛేదము నిమిత్తము, భారత శిక్షాస్మృతి యొక్క 379వ 1860 లోని పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమగు అపరాధమును సదరు స్మృతి యొక్క 380వ 45వ చట్టము. పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమగు అపరాధమును ఒకే రకపు అపరాధములుగ భావించ వలెను, మరియు సదరు స్మృతిలోని ఏదేని పరిచ్ఛేదము క్రిందగాని, ఏదేని ప్రత్యేక లేక స్థానిక శాసనములోని ఏదేని పరిచ్ఛేదము క్రిందగాని శిక్షార్హమగు అపరాధమును, అట్టి అపరాధ ప్రయత్నమును, అట్టి ప్రయత్నము కూడ అపరాధమైనప్పుడు, ఒకే రకపు అపరాధములుగ భావించవలెను.

220. (1) ఒకే వ్యవహారముగ ఏర్పడునట్లు ఒక దానితో ఒకటి కలిసియున్న అనేక కార్యపరంపరలో ఒకే వ్యక్తి అనేక అపరాధములు చేసినచో, అతనిపై ఒకే విచారణలో అపరాధముల అట్టి ప్రతి అపరాధమునకు ఆరోపణ చేసి విచారణ జరుపవచ్చును. విచారణ.

(2) 212వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో, లేక 219వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిబంధింపబడినట్లు ఒకటిగాని అంతకన్నా ఎక్కువ అపరాధిక న్యాసభంగపు అపరాధములకు, లేక అస్తిని నిజాయితీ లేకుండా దుర్వినియోగము చేసిన అపరాధములకు ఆరోపణ చేయబడిన వ్యక్తిపై, ఆ అపరాధము లేక అపరాధములు జరుగుటను సుకరముచేయు, లేక కప్పిపుచ్చు నిమిత్తమై లెక్కలను తారుమారు చేసిన బాపతున ఒక అపరాధము లేక అంతకన్నా ఎక్కువ అపరాధములు మోపబడినప్పుడు అతనిపై ఒకే విచారణలో అట్టి ప్రతియొక అపరాధమునకు ఆరోపణచేసి విచారణ జరుపవచ్చును.

(3) నిందితుడు చేసినట్లు చెప్పబడు కార్యమువల్ల ఏర్పడు అపరాధము, అపరాధములను నిర్వచించుటకై లేక శిక్షించుటకై తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము యొక్క రెండు, లేక అంతకెక్కువ వేర్వేరు నిర్వచనముల క్రిందికి వచ్చినచో, ఆ అపరాధములు మోపబడిన వ్యక్తిపై ఒకే విచారణలో అట్టి ప్రతి అపరాధమునకు ఆరోపణజేసి విచారణ జరుపవచ్చును.

(4) పెక్కు కార్యములలో ఒకటిగాని అనేకముగాని స్వతః ఒక అపరాధము అగును, అన్నిటి కలయిక వలన వేరే అపరాధము అయినచో, ఆ అపరాధము మోపబడిన వ్యక్తిపై, అట్టి కార్యములను కలుపుటవలన అగు అపరాధమునకును, అట్టి కార్యములలో ఏదేని ఒక దాని వలనగాని, అంతకెక్కువ వాటి వలన గాని అగు ఏదేని అపరాధమునకును ఒకే విచారణలో ఆరోపణచేసి విచారణ జరుపవచ్చును.

(5) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు భారత శిక్షాస్మృతి యొక్క 71వ 1860 లోని పరిచ్ఛేదమునకు భంగము కలిగించదు. 45వ చట్టము.

ఉపపరిచ్ఛేదము (1)కి ఉదాహరణములు.

(ఏ) శాసనసమ్మత అభిరక్షలోనున్న 'బీ' అనువ్యక్తిని 'ఏ' అను నతడు తప్పించును. అట్లు చేయుటలో 'బీ' అభిరక్షగల కానిస్టేబులు అగు 'సీ'కి దారుణమైన ఘాతను కలిగించును. భారత శిక్షాస్మృతి యొక్క 225, మరియు 333 1860 లోని పరిచ్ఛేదముల క్రింది అపరాధములకు 'ఏ'పై ఆరోపణచేసి దోషస్థాపన చేయ 45వ చట్టము. వచ్చును.

(బీ) వ్యభిచరింప ఉద్దేశముతో 'ఏ' పగటిపూట ఇంటికి కన్నమువేసి, ఆ ఇంటిలో ప్రవేశించి 'బీ' యొక్క భార్యతో వ్యభిచరించును. 'ఏ'పై భారత శిక్షాస్మృతి యొక్క 1860 లోని 454 మరియు 497 పరిచ్ఛేదముల క్రింది అపరాధములకు వేరువేరుగా ఆరోపణచేసి 45వ చట్టము. దోషస్థాపన చేయవచ్చును.

(సీ) 'బీ'తో వ్యభిచరించు ఉద్దేశముతో 'సీ' యొక్క భార్యయైన 'బీ'కి ఆశ చూపి ఆమెను 'సీ'నుండి తొలగి తన యొద్దకు వచ్చునట్లు 'ఏ' చేసి ఆమెతో వ్యభిచరించును. 'ఏ'పై భారత శిక్షాస్మృతి యొక్క 498 మరియు 497 పరిచ్ఛేదముల 1860 లోని 45వ చట్టము. క్రింది అపరాధములకు వేరువేరుగా ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును.

(డీ) 'ఏ' భారత శిక్షాస్మృతి యొక్క 466వ పరిచ్ఛేదము క్రింద శిక్షార్హమగు కూటరచనలను అనేకము చేయుటకై ఉపయోగించు ఉద్దేశముతో అనేక మొహర్లను అవి నకిలీవని ఎరిగియుండియు తన స్వాధీనములో ఉంచుకొనును. 'ఏ' స్వాధీనములో ఉంచుకొనిన ప్రతియొక మొహరు విషయమున వేరువేరుగా భారత శిక్షాస్మృతి యొక్క 473వ పరిచ్ఛేదము క్రింద అతనిపై ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును.

(ఈ) 'బీ'కి హాని కలిగించు ఉద్దేశముతో; అతనిపై క్రిమినలు చర్యకు న్యాయమైన లేక శాసనసమ్మతమైన ఆధారమేదియు లేదని ఎరిగియుండియు, అట్టి చర్యను 'ఏ' అతనిపై తెచ్చును. 'బీ'పై ఆరోపణకు న్యాయమైన, శాసనసమ్మత మైన ఆధారమేదియు లేదని ఎరిగియుండియు, 'బీ'పై తప్పుడుగా ఒక అపరాధమును మోపును. 'ఏ'పై భారత శిక్షాస్మృతి యొక్క 211వ పరిచ్ఛేదము క్రింద రెండు 1860 లోని 45వ చట్టము. అపరాధములకు వేరువేరుగా ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును.

(యఫ్) 'బీ'పై ఆరోపణకు న్యాయమైన శాసనసమ్మతమైన ఆధారమేదియు లేదని ఎరిగియుండియు, 'బీ'కి హాని కలిగించు ఉద్దేశముతో అతనిపై 'ఏ' తప్పుడుగా ఒక అపరాధమును మోపును. విచారణలో 'బీ'పై తప్పుడు సాక్ష్యముయిచ్చి, తద్వారా 'బీ'ని మరణదండన విధింపదగిన అపరాధమునకు దోషస్థాపితుని చేయు ఉద్దేశముతో 'ఏ' అట్టి సాక్ష్యము ఇచ్చును. భారత శిక్షాస్మృతి యొక్క 211 మరియు 194 1860 లోని 45వ చట్టము. పరిచ్ఛేదముల క్రింది అపరాధములకు వేరువేరుగా 'ఏ'పై నేరారోపణచేసి దోషస్థాపన చేయవచ్చును.

(జీ) 'ఏ' అనునతడు అరుగురు ఇతరులతో కలిసి దొమ్మి, దారుణమైన ఘాత మరియు ఆ దొమ్మిని అణచవలసిన తన కర్తవ్యమును నిర్వహించుటకు పాటుపడుచున్న ఒక పబ్లికు సేవకునిపై దౌర్జన్యము అను అపరాధములను చేయును. 1860 లోని భారత శిక్షాస్మృతి యొక్క 147, 325 మరియు 152 పరిచ్ఛేదముల క్రింది 45వ చట్టము. అపరాధములకు వేరువేరుగా 'ఏ'పై ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును.

(హెచ్) 'బీ', 'సీ', 'డీ' అను వారిని కలవరపెట్టే ఉద్దేశముతో, వారి శరీరములకు హాని కలిగింతునని 'ఏ' వారిని ఒకే సమయమున బెదరించును. ఆ మూడు అపరాధములలో ప్రతి ఒక దానికి వేరువేరుగా భారత శిక్షాస్మృతి యొక్క 506వ 1860 లోని 45వ చట్టము. పరిచ్ఛేదము క్రింద 'ఏ'పై ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును.

(ఏ) నుండి (హెచ్) వరకు గల ఉదాహరణములలో క్రమముగా నిర్దేశింపబడిన వేరు వేరు ఆరోపణలను ఒకే సమయమున విచారణ జరుపవచ్చును.

<u>ఉపపరిచ్ఛేదము (3)కు ఉదాహరణములు.</u>

(ఐ) 'ఏ' అక్రమముగా 'బీ'ని బెత్తముతో కొట్టును. భారత శిక్షాస్మృతి 1860 లోని యొక్క 352 మరియు 323 పరిచ్ఛేదముల క్రింది అపరాధములకు వేరువేరుగా 'ఏ'పై 45వ చట్టము. ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును.

(జే) దొంగిలింపబడిన అనేక ధాన్యపు బస్తాలు, అవి దొంగిలింపబడిన ఆస్తియని ఎరిగియున్న 'ఏ'కి, 'బీ'కి దాచుటకై అప్పగింపబడినవి. ఆ మీదట 'ఏ', 'బీ'లు

ఆ బస్తాలను ధాన్యపు పాతర అడుగున దాచుటకు ఒకరికొకరు స్వచ్ఛందముగా సహాయముచేసి కొందురు. భారత శిక్షాస్మృతి యొక్క 411 మరియు 414 పరిచ్ఛేదముల క్రింది అపరాధములకు వేరువేరుగా 'ఏ'పైనను, 'బీ'పైనను ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును. 1860 లోని 45వ చట్టము

(కే) 'ఏ' తన బిడ్డను అరక్షితముగా వదలివేయుట ద్వారా ఆ బిడ్డకు మరణము బహుశ: కలుగవచ్చునని ఎరిగియుండియు ఆ బిడ్డను అట్లు అరక్షితముగా వదిలివేయును. తత్పరిణామముగ ఆ బిడ్డ మరణించును. భారత శిక్షాస్మృతి యొక్క 317 మరియు 304 పరిచ్ఛేదముల క్రింది అపరాధములకు వేరువేరుగా 'ఏ'పై ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును. 1860 లోని 45వ చట్టము.

(ఎల్) పబ్లికు సేవకుడైన 'బీ'ని భారత శిక్షాస్మృతి యొక్క 167వ పరిచ్ఛేదము క్రింది అపరాధమునకు దోషస్థాపితుని చేయుటకుగాను 'ఏ' కూటరచిత దస్తావేజును నిజాయితీ లేకుండా యథార్థమైన సాక్ష్యముగ ఉపయోగించును. ఆ స్మృతి యొక్క (466వ పరిచ్ఛేదముతో కలిపి చదువబడు) 471వ పరిచ్ఛేదము క్రింది మరియు 196వ పరిచ్ఛేదము క్రింది అపరాధములకు వేరువేరుగా 'ఏ'పై ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును. 1860 లోని 45వ చట్టము.

ఉపపరిచ్ఛేదము (4)కు ఉదాహరణము.

(ఎమ్) 'బీ'ని దోపిడిచేసి అట్లు చేయుటలో స్వచ్ఛందముగ 'బీ'కి 'ఏ' ఘాతను కలిగించును. భారత శిక్షాస్మృతి యొక్క 323, 392 మరియు 394 పరిచ్ఛేదముల క్రింది అపరాధములకు వేరువేరుగా 'ఏ'పై ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును. 1860 లోని 45వ చట్టము

221. (1) రుజువుపరచగల సంగతుల వలన స్వభావమునుబట్టి ఒక కార్యము లేక కార్యపరంపర అనేక అపరాధములలో ఏ అపరాధమగునను విషయము సందేహాస్పదమైనచో అట్టి అపరాధములన్నిటినిగాని వాటిలో దేనినిగాని చేసినట్లు నిందితునిపై ఆరోపణ చేయవచ్చును; అట్టి ఆరోపణలను ఎన్నిటినైనను ఒకసారియే విచారణ జరుపవచ్చును. లేక అతడు అట్టి అపరాధములలో ఒక దానినో మరొక దానినో చేసినట్లు అనుకల్పికముగా ఆరోపణ చేయవచ్చును. చేయబడిన అపరాధమెట్టిదో సందేహాస్పదమైనయెడల.

(2) అట్టి కేసులో, నిందితునిపై ఒక అపరాధము ఆరోపింపబడియుండి, ఉపపరిచ్ఛేదము (1)లోని నిబంధనల క్రింద అతనిపై ఆరోపణ చేయదగియుండెడి వేరొక అపరాధమును అతడు చేసినట్లు సాక్ష్యమువలన తేలినచో అతనిపై ఆ అపరాధము ఆరోపింపబడనప్పటికిని, అతడు చేసియుండినట్లు నిరూపింపబడిన అపరాధమునకు అతనిపై దోషస్థాపన చేయవచ్చును.

ఉదాహరణములు.

(ఏ) ఒక కార్యము చేసినాడని 'ఏ'పై అపరాధము మోపబడినది. ఆ కార్యము దొంగతనము, లేక దొంగిలింపబడిన ఆస్తిని స్వీకరించుట, లేక ఆపరాధిక న్యాసభంగము, లేక దగా కావచ్చును. దొంగతనము చేసినట్లు, దొంగిలింపబడిన ఆస్తిని స్వీకరించినట్లు, ఆపరాధిక న్యాసభంగమును మరియు దగాను చేసినట్లు అతనిపై ఆరోపణలను చేయవచ్చును, లేక దొంగతనము చేసెనని గాని, దొంగిలింపబడిన ఆస్తిని స్వీకరించెనని గాని, ఆపరాధిక న్యాసభంగము చేసెనని గాని, దగా చేసెనని గాని అతనిపై ఆరోపణ చేయవచ్చును.

(బీ) పైన పేర్కొనిన కేసులో, దొంగతనము చేసినట్లు మాత్రమే 'ఏ'పై ఆరోపణ చేయబడినది. అతడు ఆపరాధిక న్యాసభంగము లేక దొంగిలింపబడిన సరుకులను

స్వీకరించుటను అపరాధమును చేసినట్లు తేలినది. అతడు ఆపరాధిక న్యాసభంగము చేసినట్లు, లేక సందర్భానుసారముగ దొంగిలింపబడిన సరుకులను స్వీకరించినట్లు అతనిపై ఆరోపణ చేయబడనప్పటికినీ, అట్టి అపరాధమునకు అతనిపై దోషస్థాపన చేయవచ్చును.

(సీ) తాను చూచుచుండగా 'సీ'ని భడితతో 'బీ' కొట్టెనని 'ఏ' అను నతడు మేజిస్ట్రేటు సమక్షమున ప్రమాణము చేసి చెప్పును. సెషను న్యాయస్థాన సమక్షమున 'ఏ' ప్రమాణము చేసి 'సీ'ని 'బీ' కొట్టలేదని చెప్పును. ఈ పరస్పర విరుద్ధ కథనములలో ఏది అబద్ధమో రుజువు పరచబడజాలనప్పటికిని 'ఏ' ఉద్దేశపూర్వకముగ తప్పుడు సాక్ష్యమునిచ్చినందుకు అనుకల్పికముగా అతనిపై ఆరోపణచేసి దోషస్థాపన చేయవచ్చును.

రుజువుపరచబడిన అపరాధము ఆరోపిత అపరాధములో ఇమిడియున్నపుడు.

222. (1) ఒక వ్యక్తిపై అనేక అంశములతో కూడియున్న ఒక అపరాధము ఆరోపింపబడియుండి, ఆ అంశములలో కొన్ని మాత్రమే కలిసి ఒక సంపూర్ణమైన చిన్న అపరాధము అగునప్పుడు, అట్టి కలసిన అంశములు రుజువై మిగిలిన అంశములు రుజువు కానప్పుడు, అతనిపై ఆ చిన్న అపరాధము ఆరోపింపబడనప్పటికినీ, అట్టి అపరాధమునకు అతనిపై దోషస్థాపన చేయవచ్చును.

(2) ఒక వ్యక్తిపై ఒక అపరాధము ఆరోపింపబడియుండి రుజువు పరచిన సంగతుల వలన అది ఒక చిన్న అపరాధమని తేలినపుడు, అతనిపై ఆ చిన్న అపరాధము ఆరోపింపబడనప్పటికినీ అట్టి అపరాధమునకు అతనిపై దోషస్థాపన చేయవచ్చును.

(3) ఒక వ్యక్తిపై ఒక అపరాధము ఆరోపింపబడినప్పుడు అతనిపై ఆ అపరాధ ప్రయత్నము వేరుగా ఆరోపింపబడనప్పటికినీ, ఆ అపరాధ ప్రయత్నము చేసినట్లు అతనిపై దోషస్థాపన చేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు, ఏదేని చిన్న అపరాధము విషయమున చర్యలను ప్రారంభించుటకు అవశ్యకమగు షరతులు నెరవేర్చబడనియెడల, ఆ చిన్న అపరాధమునకై దోషస్థాపనకు ప్రాధికారమిచ్చునదిగా భావింపబడరాదు.

ఉదాహరణములు.

1860 లోని 45వ చట్టము.

(ఏ) వాహకుడుగ తనకు అప్పగింపబడిన ఆస్తి విషయమున ఆపరాధిక న్యాసభంగము చేసినట్లు భారత శిక్షాస్మృతి యొక్క 407వ పరిచ్ఛేదము క్రింద 'ఏ'పై ఆరోపణ చేయబడినది. అతడు భారత శిక్షాస్మృతి యొక్క 406వ పరిచ్ఛేదము క్రింద ఆ ఆస్తి విషయమున ఆపరాధిక న్యాసభంగము చేసినాడనియు, కాని ఆ ఆస్తి అతనికి వాహకుడుగ అప్పగింపబడలేదనియు సదరు 406వ పరిచ్ఛేదము క్రింద అతనిపై ఆపరాధిక న్యాసభంగమునకు దోషస్థాపన చేయవచ్చును.

1860 లోని 45వ చట్టము.

(బీ) భారత శిక్షాస్మృతి యొక్క 325వ పరిచ్ఛేదము క్రింద దారుణమైన ఘాతను కలిగించినట్లు 'ఏ'పై ఆరోపణ చేయబడినది. అప్పుడు తాను తీవ్ర ఆకస్మిక ప్రకోపనమునకు గురియై అట్లు చేసితినని అతడు రుజువుపరచును. అతనిపై ఆ స్మృతి యొక్క 335వ పరిచ్ఛేదము క్రింద దోషస్థాపన చేయవచ్చును.

ఏ వ్యక్తులపై సంయుక్తముగ అరోపణ చేయవచ్చును.

223. ఈ క్రింది వ్యక్తులపై సంయుక్తముగా ఆరోపణచేసి విచారణ జరుపవచ్చును; వారెవరనగా—

(ఏ) ఒకే వ్యవహారానుక్రమములో చేయబడిన ఒకే అపరాధము మోపబడిన వ్యక్తులు;

(బీ) ఒక అపరాధము మోపబడిన వ్యక్తులు; మరియు అట్టి అపరాధ దుష్ప్రేరణము లేక అట్టి అపరాధము చేయుటకు ప్రయత్నించినట్లు అపరాధము మోపబడిన వ్యక్తులు;

(సీ) 219వ పరిచ్ఛేద భావములో ఒకే రకపు అనేక అపరాధములను పండ్రెండు మాసముల కాలావధిలో సంయుక్తముగ చేసినట్లు అపరాధములు మోపబడిన వ్యక్తులు;

(డీ) ఒకే వ్యవహారానుక్రమములో చేయబడిన వేరువేరు అపరాధములు మోపబడిన వ్యక్తులు;

(ఈ) దొంగతనము, బలాద్గ్రహణము, దగా, లేక ఆపరాధిక దుర్వినియోగము చేరియున్న అపరాధము మోపబడిన వ్యక్తులు మరియు ఈ వ్యక్తులచే చేయబడినట్టి ఏదేని అపరాధము ద్వారా ఏ ఆస్తియొక్క స్వాధీనము అంతరణ అయినదని చెప్పబడినదో ఆ ఆస్తిని స్వీకరించినట్లు లేక ఉంచుకొనినట్లు, లేక వ్యయనము చేయుటలోగాని దాచుటలోగాని సహాయపడినట్లు, లేక అట్టి అపరాధ దుష్ప్రేరణము చేసినట్లు లేక అట్టి అపరాధముచేయ ప్రయత్నించినట్లు అపరాధము మోపబడిన వ్యక్తులు;

(ఎఫ్) దొంగిలింపబడిన ఏ ఆస్తి ఒకే అపరాధము ద్వారా అంతరణ అయినదో ఆ ఆస్తి విషయమున భారత శిక్షాస్మృతి యొక్క 411 మరియు 414 పరిచ్ఛేదముల క్రింద గాని, వాటిలో ఏదేని ఒక దాని క్రింద గాని అపరాధములు మోపబడిన వ్యక్తులు;

(జీ) నకిలీ నాణెములకు సంబంధించి భారత శిక్షాస్మృతి యొక్క అధ్యాయము 12 క్రింది ఏదేని అపరాధము మోపబడిన వ్యక్తులు మరియు అవే నాణెములకు సంబంధించి ఏదేని ఇతర అపరాధము సదరు అధ్యాయము క్రింద మోపబడిన లేక అట్టి ఏదేని అపరాధ దుష్ప్రేరణ చేసినట్లుగాని, అట్టి అపరాధ ప్రయత్నము చేసినట్లుగాని అపరాధము మోపబడిన వ్యక్తులు; ఈ అధ్యాయపు పూర్వ భాగములోగల నిబంధనలు వీల్లేనంతవరకు అట్టి ఆరోపణలన్నిటికి వర్తించును: 1860 లోని 45వ చట్టము.

అయితే, అనేక మంది వ్యక్తులపై వేరువేరు అపరాధములు ఆరోపింపబడియుండి, అట్టి వ్యక్తులు ఈ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన ఏ వర్గములోనికినిరాని యెడల, అట్టి వ్యక్తులందరు తమందరిని కలిపి విచారణ జరుపవలెనని వ్రాతమూలకమైన దరఖాస్తు ద్వారా కోరినచో మరియు అట్లు కలిపి విచారణ జరుపుట వలన అట్టి వ్యక్తులకు నష్టము జరుగదనియు, అట్లు చేయుట ఉపయుక్తమనియు మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, మేజిస్ట్రేటు అట్టి వ్యక్తులందరిని కలిపి విచారణ జరుపవచ్చును.

అనేక ఆరోపణలలో ఒక దానిపై దోషస్థాపన చేయబడిన మీదట మిగిలిన ఆరోపణల ఉపసంహరణ

224. ఒకే వ్యక్తిపై అనేక శీర్షికలుగల ఆరోపణ రూపొందింపబడియుండి, వాటిలో ఒక దానిపై లేక అంతకంటె ఎక్కువ వాటిపై దోషస్థాపన జరిగినప్పుడు, ఫిర్యాది, లేక అభియోగమును నడుపుచున్న అధికారి, మిగిలిన ఆరోపణను, లేక ఆరోపణలను న్యాయస్థానపు సమ్మతితో ఉపసంహరించుకొనవచ్చును, లేక న్యాయస్థానము తనంతట తానే అట్టి ఆరోపణ, లేక ఆరోపణల పరిశీలనను, లేక విచారణను నిలుపుదల చేయవచ్చును; దోషస్థాపన త్రోసిపుచ్చబడిననే తప్ప, అట్టి ఉపసంహరణకు, ఆ ఆరోపణ లేక ఆరోపణల విషయములో దోషముక్తిగా ప్రభావము ఉండును; దోషస్థాపన త్రోసిపుచ్చబడిన సందర్భములో సదరు న్యాయస్థానము (దోషస్థానను త్రోసిపుచ్చిన న్యాయస్థానపు ఉత్తరువుకు లోబడి) అట్లు ఉపసంహరింపబడిన ఆరోపణ, లేక ఆరోపణల పరిశీలనకు లేక విచారణకు ఉపక్రమించవచ్చును.

అధ్యాయము 18.

సెషనున్యాయస్థాన సమక్షమున విచారణ.

విచారణను పబ్లిక్కు ప్రాసిక్యూటరు నడుప వలసియుండుట.

225. సెషనున్యాయస్థాన సమక్షమున జరుగు ప్రతి విచారణలో, అభియోగమును పబ్లిక్కు ప్రాసిక్యూటరు నడుపవలెను.

ప్రాసిక్యూషను కేసును ప్రారంభించుట.

226. 209వ పరిచ్ఛేదము క్రింద కేసు అప్పగించబడిన మీదట నిందితుడు న్యాయస్థాన సమక్షమున హాజరైనప్పుడు, లేక న్యాయస్థాన సమక్షమునకు తేసికొని రాబడినప్పుడు, ప్రాసిక్యూటరు నిందితునిపై చేయబడిన ఆరోపణను వివరించుచు, నిందితుడు దోషియని ఏ సాక్ష్యము ద్వారా తాను రుజువుచేయదలచినది తెలియజేయుచు తన కేసును ప్రారంభించవలెను.

ఉన్మోచనము.

227. కేసు రికార్డును మరియు దానితో సమర్పించబడిన దస్తావేజులను పర్యాలోచించిన మీదట మరియు ఈ విషయమున నిందితుని యొక్కయు, ప్రాసిక్యూషను యొక్కయు వాదనలను ఆకర్ణించిన పిమ్మట, న్యాయాధీశుడు నిందితునిపై చర్య తీసికొనుటకు చాలినంత ఆధారమేదియు లేదని భావించినచో అతడు నిందితుణ్ణి ఉన్మోచితుని చేసి, అట్లు చేయుటకు తనకుగల కారణములను వ్రాసియుంచవలెను

ఆరోపణను రూపొందించుట.

228. (1) పైన చెప్పబడినట్లు పర్యాలోచన, ఆకర్ణన జరిగిన పిమ్మట, న్యాయాధీశుడు–

(ఏ) కేవలము సెషనున్యాయస్థానముచే మాత్రమే విచారింపబడదగినది కానట్టి అపరాధమును నిందితుడు చేసినాడని పురోభావన చేయుటకు ఆధారము కలదని అభిప్రాయపడినచో, ఆ న్యాయాధీశుడు నిందితునిపై ఆరోపణలను రూపొందించి ఆ కేసును విచారణకై ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు ఉత్తరువు ద్వారా బదిలీ చేయవచ్చును; అటు మీదట పోలీసు రిపోర్టుపైతేబడు వారంటు – కేసుల విచారణకొరకైన ప్రక్రియననుసరించి ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు ఆ అపరాధమును విచారణ చేయవలెను;

(బీ) కేవలము ఆ న్యాయస్థానముచే మాత్రమే విచారింపబడదగినది అయినట్టి అపరాధమును నిందితుడు చేసినాడని పురోభావన చేయుటకు ఆధారము కలదని అభిప్రాయపడినచో, ఆ న్యాయాధీశుడు నిందితునిపై వ్రాతమూలకముగా ఆరోపణను రూపొందించవలెను.

(2) న్యాయాధీశుడు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ) క్రింద ఏదేని ఆరోపణను రూపొందించినయెడల ఆ ఆరోపణను నిందితునికి చదివి వినిపించి వివరించవలెను; ఆరోపిత అపరాధమును చేసితినని దోషమును ఒప్పుకొనునో లేక విచారణ కావలెనని కోరుకొనునో చెప్పవలసినదిగా నిందితుణ్ణి అడుగవలెను.

దోషమును మీదట దోష స్థాపన.

229. నిందితుడు దోషమును ఒప్పుకొనినచో న్యాయాధీశుడు ఆ విషయమును వ్రాసియుంచి, దానిసిబట్టి తన వివేచనానుసారము, అతనిపై దోషస్థాపన చేయవచ్చును.

ప్రాసిక్యూషను సాక్ష్యమునకు నోటీ.

230. నిందితుడు సమాధానము చెప్పుకొనుటకు నిరాకరించినచో, లేక సమాధానము చెప్పనిచో లేక విచారణను కోరినచో, లేక 229వ పరిచ్ఛేదము క్రింద దోషస్థాపితుడుకానిచో, న్యాయాధీశుడు సాక్ష్యుల పరీక్షకు ఒక తేదీని నియతముచేసి, ప్రాసిక్యూషను దరఖాస్తుపై ఎవరేని సాక్షిని తప్పనిసరిగ హాజరు పరిపింపుటకు లేక ఏదేని [illegible] నుగాని, ఇతర వస్తువునుగాని తప్పనిసరిగ [illegible] ఆదేశికన్నెనను జారీచేయవచ్చును.

231. (1) అట్లు నియతము చేయబడిన తేదీన, న్యాయాధీశుడు ప్రాసిక్యూషను పక్షమున ప్రవేశపెట్టబడు సాక్ష్యమునంతటిని తీసికొనుటకు ఉపక్రమించవలెను. ప్రాసిక్యూషను సాక్ష్యము.

(2) న్యాయాధీశుడు, తన వివేచనానుసారము, ఏ సాక్షి యొక్క అడ్డం-పరీక్షనైనను ఎవరేని ఇతర సాక్షి, లేక సాక్ష్యులు పరీక్షింపబడు వరకు వాయిదా వేయవచ్చును, లేక ఏ సాక్షినైనను అదనపు అడ్డం-పరీక్షకై తిరిగి పిలువవచ్చును.

232. ఆ విషయముపై ప్రాసిక్యూషను సాక్ష్యమును తీసికొని నిందితుణ్ణి దోషముక్తి. పరీక్షించి, ప్రాసిక్యూషను వాదమును. నిందితుని ప్రతివాదమును ఆకర్ణించిన పిమ్మట, నిందితుడు అపరాధమును చేసినాడనుటకు సాక్ష్యమేదియు లేదని న్యాయాధీశుడు తలచినచో అతడు దోషముక్తి ఉత్తరువును వ్రాసిఉంచవలెను.

233. (1) నిందితుడు 232వ పరిచ్ఛేదము క్రింద దోషముక్తి పొందనియెడల, అతనిని తన ప్రతివాదమును ప్రారంభించవలసినదిగాను, తన పక్షమునగల ఏదేని సాక్ష్యమును ప్రవేశపెట్టవలసినదిగాను కోరవలెను. ప్రతివాదమును ప్రారంభించుట.

(2) నిందితుడు ఏదేని లిఖిత కథనమును ఇచ్చినచో, న్యాయాధీశుడు దానిని రికార్డుతో పేలు చేయవలెను.

(3) ఎవరేని సాక్షిని తప్పనిసరిగ హాజరుపరిపించుటకు, లేక ఏదేని దస్తావేజునుగాని వస్తువునుగాని తప్పనిసరిగ దాఖలు చేయించుటకు ఏదేని ఆదేశికను జారీచేయించవలసినదని నిందితుడు దరఖాస్తు చేసినచో, న్యాయాధీశుడు వ్రాసియుంచవలసియుండు కారణములనుబట్టి వేసరింపుటకుగాని, జాప్యముచేయుటకుగాని, న్యాయోద్దేశమును వమ్ముచేయుటకుగాని అట్టి దరఖాస్తు చేయబడినదను ఆధారముపై దానిని నిరాకరించవలసియుండునని భావించిననే తప్ప, అతడు అట్టి ఆదేశికను జారీచేయవలెను.

234. ప్రతివాదపు సాక్ష్యులు (ఎవరేని ఉన్నచో) వారి పరీక్ష పూర్తి అయినప్పుడు ప్రాసిక్యూటరు తన కేసును సమీక్షించవలెను, దానికి జవాబు చెప్పుటకు నిందితునికిగాని, అతని ప్లీడరుకుగాని హక్కుండును: వాదములు.

అయితే, ఏదేని శాసనిక ప్రశ్నను నిందితుడుగాని, అతని ప్లీడరుగాని లేవదీసిన యెడల, ప్రాసిక్యూషను, న్యాయాధీశుని అనుజ్ఞతో, అట్టి శాసనిక ప్రశ్నకు సంబంధించి తన వాదనలను తెలియజేయవచ్చును.

235. (1) వాదములను మరియు శాసనిక ప్రశ్నలు ఏవేని ఉన్నచో, వాటిని ఆకర్ణించిన మీదట, న్యాయాధీశుడు కేసులో తీర్పును ఈయవలెను. దోషముక్తి లేక దోషస్థాపన గురించిన తీర్పు.

(2) నిందితునిపై దోషస్థాపన చేయబడినచో, న్యాయాధీశుడు, 360వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి తాను చర్య తీసికొనిననే తప్ప, దండనను గూర్చిన ప్రశ్నపై నిందితుని విన్నపమును ఆకర్ణించి, అతనిపై శాసనానుసారముగ దండనోత్తరువునీయవలెను.

236. ఏదేని కేసులో 211వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (7) లోని నిబంధనల క్రింద పూర్వ దోషస్థాపన ఆరోపింపబడియుండి, ఆరోపణలో చెప్పబడినట్లుగ తనపై పూర్వము దోషస్థాపన జరిగినట్లు నిందితుడు ఒప్పుకొననివో, న్యాయాధీశుడు సదరు నిందితునిపై 229వ పరిచ్ఛేదము, లేక 235వ పరిచ్ఛేదము క్రింద దోషస్థాపన చేసిన పిమ్మట, జరిగినదని చెప్పబడిన పూర్వ దోషస్థాపన విషయమున సాక్ష్యమును తీసికొని దానిపై తన నిశ్చయమును వ్రాసియుంచవలెను: పూర్వ దోషస్థాపన.

అయితే నిందితుడు 229వ పరిచ్ఛేదము క్రింద, లేక 235వ పరిచ్ఛేదము క్రింద దోషస్థాపితుడైననే తప్ప మరియు అంతవరకు, అట్టి ఆరోపణ దేనిని న్యాయాధీశుడు

వదివి వినిపించరాదు, లేక నిందితుఁడు తద్విషయమున అతని వాదన ఏమిటన్ అడుగ రాదు; లేక ఆ పూర్వ దోషస్థాపనను గురించి ప్రాసిక్యూషను తరఫున గాని, ప్రాసిక్యూషను ప్రవేశపెట్టు ఏదేని సాక్ష్యములో గాని ప్రస్తావించరాదు.

199 (2)వ పరిచ్ఛేదము క్రింద తేబడిన కేసులలో ప్రక్రియ.

237. - (1) 199వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఒక అపరాధమును సంజ్ఞానముచేయు సెషనున్యాయస్థానము, ఆ కేసును, మేజిస్ట్రేటు న్యాయస్థాన సమక్షమున పోలీసు రిపోర్టుపై కాక అన్యథా తేబడిన వారంటు - కేసుల విచారణ కొరకైన ప్రక్రియ ననుసరించి విచారణ జరుపవలెను:

అయితే, అపరాధమునకు గురియైనవాడుగా చెప్పబడిన వ్యక్తిని, ప్రాసియుంచవలసిన కారణములనుబట్టి సెషనున్యాయస్థానము అన్యథా ఆదేశించిననే తప్ప, ప్రాసిక్యూషను పక్షపు సాక్షిగ పరీక్షించవలెను.

(2) ఈ పరిచ్ఛేదము క్రింది ప్రతి విచారణను, ఇరు పక్షకారులలో ఎవరైనను అట్లు కోరినచో, లేక అట్లు చేయుట సబబని న్యాయస్థానము తలచినచో, రహస్యముగా జరుపవలెను.

(3) అట్టి ఏదేని కేసులో, న్యాయస్థానము, నిందితులందరిని గాని వారిలో ఎవరినైనను గాని ఉన్మోచితులను లేక దోషముక్తులనుచేసి వారిపై, లేక వారిలో ఎవరిపైనైనను అపరాధము మోపుటకు యుక్తమైన కారణమేదియు లేదని అభిప్రాయ పడినచో, ఉన్మోచన లేక దోషముక్తి ఉత్తరువు ద్వారా అపరాధమునకు గురియైనట్లు చెప్పబడిన వ్యక్తిని (రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రాజ్యగవర్నరు, లేక సంఘ రాజ్య క్షేత్రపాలకుడు మినహా) ఎవరినైనను అట్టి నిందితునకు, లేక ఒకరికన్న ఎక్కువ మంది నిందితులున్నప్పుడు, వారిలో ప్రతి ఒక్కరికి, లేక వారిలో ఎవరికైనను అతడు నష్టపరిహారమును ఎందుకు చెల్లించరాదో సంజాయిషీ నీయవలసినదిగా ఆదేశించ వచ్చును.

(4) న్యాయస్థానము, అట్లు ఆదేశింపబడిన వ్యక్తి యొక్క సంజాయిషీని ప్రాసియుంచి పర్యాలోచించవలెను; అపరాధము మోపుటకు యుక్తమైన కారణమేదియు లేదని అభిప్రాయపడినచో న్యాయస్థానము, ప్రాసియుంచవలసిన కారణములనుబట్టి, అట్టి వ్యక్తిచే నిందితులకు, లేక వారిలో ప్రతి ఒక్కరికి, లేక వారిలో ఎవరికైనను వేయి రూపాయలకు మించకుండ తాను నిర్ధారణ చేయునట్టి మొత్తమును నష్టపరిహారముగ చెల్లించవలసినదిగా ఉత్తరువు చేయవచ్చును.

(5) ఉపపరిచ్ఛేదము (4) క్రింద అధినిర్ణయింపబడిన నష్టపరిహారము, అది మేజిస్ట్రేటుచే విధింపబడిన జుర్మానా అయియుండిన ఎట్లో అట్లే వసూలు చేయబడవలసి యుండును.

(6) ఉపపరిచ్ఛేదము (4) క్రింద నష్టపరిహారమును చెల్లించవలెనని ఆదేశింప బడిన ఏ వ్యక్తియైనను, అట్టి ఉత్తరువు కారణముగ, ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఫిర్యాదు విషయమున అతనికి ఉండు ఏదేని సివిలు, లేక క్రిమినలు దాయిత్వము నుండి తప్పింపబడదు:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద నిందితునకు చెల్లించిన ఏదేని మొత్తమును, అదే విషయమునకు సంబంధించిన తరువాతి ఏదేని సివిలుదావాలో అట్టి వ్యక్తికి నష్టపరిహారమును అధినిర్ణయించుటలో లెక్కలోనికి తీసికొనవలెను.

(7) ఉపపరిచ్ఛేదము (4) క్రింద నష్టపరిహారమును చెల్లించవలసినదని ఉత్తరువు చేయబడిన వ్యక్తి, ఆ నష్టపరిహారపు చెల్లింపునకు సంబంధించియున్నంత మేరకు, ఆ ఉత్తరువుపై ఉన్నతన్యాయస్థానమునకు అపీలు చేసికొనవచ్చును.

(8) నిందితునికి నష్టపరిహారము చెల్లించవలసినదని ఉత్తరువు చేయబడినపుడు, అపీలును సమర్పించుటకుగల గడువు ముగియుటకు పూర్వముగాని, అపీలు సమర్పింప బడినచో అపీలు నిర్ణయింపబడుటకు పూర్వముగాని అతనికి ఆ నష్టపరిహారము చెల్లించరాదు.

అధ్యాయము 19.

మేజిస్ట్రేట్లచే వారంటు కేసుల విచారణ.

ఏ – పోలీసు రిపోర్టుపై తేబడిన కేసులు.

207వ పరిచ్ఛేదమును పాటించుట.

238. పోలీసు రిపోర్టుపై తేబడిన ఏదేని వారంటు-కేసులో, విచారణ ప్రారంభమున నిందితుడు మేజిస్ట్రేటు సమక్షమున హాజరైనప్పుడు, లేక మేజిస్ట్రేటు సమక్షమునకు తేసికొని రాబడినప్పుడు, మేజిస్ట్రేటు తాను 207వ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించినట్లు రూఢిచేసికొనవలెను.

నిందితుణ్ణి ఎప్పుడు ఉన్మోచితుని చేయవలెను.

239. పోలీసు రిపోర్టును, 173వ పరిచ్ఛేదము క్రింద దానితో పంపబడిన దస్తావేజులను పర్యాలోచించిన మీదటను, మేజిస్ట్రేటు ఆవశ్యకమని తలచునట్లు నిందితుణ్ణి పరీక్షించిన మీదటను, ఆకర్షింపబడుటకు ప్రాసిక్యూషనుకును నిందితునికిని అవకాశమునిచ్చిన తరువాత మేజిస్ట్రేటు నిందితునిపైగల ఆరోపణ నిరాధారమైనదని భావించినచో, అతడు నిందితుణ్ణి ఉన్మోచితునిచేసి, అట్లు చేయుటకు తనకుగల కారణములను వ్రాసియుంచవలెను.

ఆరోపణను రూపొందించుట.

240. (1) అట్టి పర్యాలోచనయు, ఏదేని ఉన్నచో పరీక్షయు, ఆకర్షనయు, జరిగినమీదట, విచారణ జరుపుటకు తనకు సమర్థతగలిగియుండినదై తన అభిప్రాయములో తాను తగినంత శిక్ష విధింపగలిగినదై, ఈ అధ్యాయము క్రింద విచారణ చేయదగినదైన అపరాధమును నిందితుడు చేసినాడను పురోభావన చేయుటకు ఆధారమున్నదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, అతడు నిందితునిపై వ్రాతమూలకముగ ఆరోపణను రూపొందించవలెను.

(2) ఆ ఆరోపణను నిందితునికి చదివి వినిపించి విశదీకరించవలెను; ఆరోపిత అపరాధమును చేసితినని దోషమును ఒప్పుకొనునో లేక విచారణ కావలెనని కోరుకొనునో చెప్పవలసినదని నిందితుణ్ణి అడుగవలెను.

దోషమును ఒప్పుకొనిన మీదట దోషస్థాపన.

241. నిందితుడు దోషమును ఒప్పుకొనినచో, మేజిస్ట్రేటు ఆ విషయమును వ్రాసిఉంచి దానినిబట్టి, తన వివేచనానుసారము, అతనిపై దోషస్థాపన చేయవచ్చును.

ప్రాసిక్యూషను సాక్ష్యము.

242. (1) నిందితుడు సమాధానము చెప్పుటకు నిరాకరించినచో, లేక సమాధానము చెప్పనిచో, లేక విచారణను కోరినచో, లేక మేజిస్ట్రేటు 241వ పరిచ్ఛేదము క్రింద నిందితునిపై దోషస్థాపన చేయనిచో, మేజిస్ట్రేటు సాక్ష్యుల పరీక్షకు ఒక తేదీని నియతము చేయవలెను.

(2) మేజిస్ట్రేటు, ప్రాసిక్యూషను దరఖాస్తుపై, ప్రాసిక్యూషను సాక్ష్యులలో ఎవరికైనను, అతనిని హాజరు కావలసినదని, లేక ఏదేని దస్తావేజును గాని ఇతర వస్తువునుగాని దాఖలు చేయవలసినదని ఆదేశింపుము, సమనును జారీచేయవచ్చును.

(3) అట్లు నియతము చేయబడిన తేదీన, మేజిస్ట్రేటు ప్రాసిక్యూషను పక్షమున ప్రవేశపెట్టబడు సాక్ష్యమునంతటిని తీసికొనుటకు ఉపక్రమించవలెను:

అయితే, మేజిస్ట్రేటు ఏ సాక్షి యొక్క అడ్డ-పరీక్షనైనను ఎవరేని ఇతర సాక్షి లేక సాక్ష్యులు పరీక్షింపబడువరకు వాయిదా వేయవచ్చును. లేక ఏ సాక్షినైనను అదనపు అడ్డ-పరీక్షకై తిరిగి పిలువవచ్చును.

ప్రతివాదపు సాక్ష్యము.

243. (1) అటుపై నిందితుడు తన ప్రతివాదమును ప్రారంభించవలసినదిగాను, తనకుగల సాక్ష్యమును ప్రవేశపెట్టవలసినదిగాను కోరవలెను; నిందితుడు ఏదేని లిఖిత కథనమును ఇచ్చినచో మేజిస్ట్రేటు దానిని రికార్డుతో ఫైలు చేయవలెను.

(2) నిందితుడు, తన ప్రతివాదమును ప్రారంభించిన పిమ్మట, పరీక్షకై లేక అడ్డ-పరీక్షకై లేక ఏదేని దస్తావేజునుగాని, ఇతర వస్తువునుగాని దాఖలుచేయుటకై ఎవరేని సాక్షిని తప్పనిసరిగ హాజరగునట్లు చేయుటకు ఏదేని ఆదేశికను జారీచేయించ వలసినదని మేజిస్ట్రేటుకు దరఖాస్తు చేసినచో, ఆ మేజిస్ట్రేటు వేసరింపుటకుగాని, జాప్యము చేయుటకుగాని, న్యాయోద్దేశమును వమ్ముచేయుటకుగాని అట్టి దరఖాస్తు చేయబడినదను అభిప్రాయముపై దానిని నిరాకరించవలసియుండునని భావించిననే తప్ప, అతడు అట్టి ఆదేశికను జారీచేయవలెను, మరియు అతడు అట్టి ఆధారమును వ్రాసియుంచవలెను:

అయితే, నిందితుడు తన ప్రతివాదమును ప్రారంభించుటకు పూర్వము ఏ సాక్షినైనను అడ్డ-పరీక్ష చేసియుండినపుడు, లేక అడ్డ-పరీక్షచేయు అవకాశమును కలిగియుండినపుడు అట్టి సాక్షిని హాజరుపరచుట న్యాయోద్దేశము నెరవేర్చుటకు ఆవశ్యకమైనదని మేజిస్ట్రేటు రూఢిచేసికొనిననే తప్ప, ఈ పరిచ్ఛేదము క్రింద అతనిని తప్పనిసరిగ హాజరగునట్లు చేయరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింది దరఖాస్తుపై ఏ సాక్షికైనను సమను పంపుటకు పూర్వము, విచారణ నిమిత్తము హాజరగుటకై సాక్షికిగు యుక్తమైన ఖర్చులను న్యాయస్థానములో డిపాజిటు చేయవలెనని మేజిస్ట్రేటు కోరవచ్చును.

బీ - పోలీసు రిపోర్టుపై కాక అన్యథా తేబడు కేసులు.

ప్లీనిక్యూషను సాక్ష్యము.

244. (1) పోలీసు రిపోర్టుపై కాక అన్యథా తేబడు ఏదేని వారంటు-కేసులో నిందితుడు మేజిస్ట్రేటు సమక్షమున హాజరైనప్పుడు, లేక మేజిస్ట్రేటు సమక్షమునకు తేసికొనిరాబడినప్పుడు మేజిస్ట్రేటు ప్లీనిక్యూషను వాదమును ఆకర్ణించి ప్లీనిక్యూషను పక్షమున ప్రవేశపెట్టబడిన సాక్ష్యమునంతను తేసికొనుటకు ఉపక్రమించవలెను.

(2) మేజిస్ట్రేటు, ప్లీనిక్యూషను దరఖాస్తుపై, ప్లీనిక్యూషను సాక్ష్యులలో ఎవరికైనను హాజరుకావలసినదని, లేక ఏదేని దస్తావేజునుగాని ఇతర వస్తువునుగాని దాఖలు చేయవలసినదని ఆదేశించుచు సమనును జారీచేయవచ్చును.

నిందితుణ్ణి ఎప్పుడు ఉన్మోచితుని చేయవలెను.

245. (1) 244వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన సాక్ష్యమునంతను తేసికొనిన మీదట, నిందితునిపై ఖండింపబడనిచో నిరూపింపబడియుండెడు కేసు దోషస్థాపన చేయదగిన కేసుకాదని మేజిస్ట్రేటు వ్రాసియుంచవలసియుండు కారణములనుబట్టి, తలచినచో మేజిస్ట్రేటు అతనిని ఉన్మోచితుని చేయవలెను.

(2) మేజిస్ట్రేటు, వ్రాసియుంచవలసియుండు కారణములనుబట్టి, ఆరోపణ నిరాధారమైనదని తలచినచో, ఆ కేసు యొక్క ఏ పూర్వపు దశలోనైనను నిందితుణ్ణి ఉన్మోచితుని చేయుట నుండి అట్టి మేజిస్ట్రేటును ఈ పరిచ్ఛేదములోనిదేదియు నివారించు నదిగ భావింపబడరాదు.

246. (1) అట్టి సాక్ష్యము తీసికొనబడినప్పుడు, లేక కేసుయొక్క ఏ పూర్వపు దశలోనైనను, మేజిస్ట్రేటు, విచారణ జరుపుటకు తాను సమర్థత కలిగియుండి తన అభిప్రాయములో తగినంతగా తనచే శిక్షింపదగినట్టిదై ఈ అధ్యాయము క్రింద విచారణ చేయబడదగినట్టి అపరాధమును నిందితుడు చేసినాడను పురోభావన చేయుటకు ఆధార మున్నదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, అతడు నిందితునిపై వ్రాతమూలకముగ అరోపణను రూపొందించవలెను. నిందితుడిపై ఉన్మోచితుని చేయనియెడల ప్రక్రియ.

(2) ఆరోపణను నిందితునికి చదివి వినిపించి వివరించవలెను; ఆరోపిత అపరాధమును చేసితినని దోషమును ఒప్పుకొనునో లేక ఏదేని ప్రతివాదమును చేయునో చెప్పవలసినదిగా నిందితుడిని అడుగవలెను.

(3) నిందితుడు దోషమును ఒప్పుకొనినచో, మేజిస్ట్రేటు ఆ విషయమును వ్రాసియుంచి దానినిబట్టి, తన వివేచనానుసారము, అతనిపై దోషస్థాపన చేయవచ్చును.

(4) నిందితుడు సమాధానము చెప్పుటకు నిరాకరించినచో, లేక సమాధానము చెప్పనిచో, లేక విచారణను కోరినచో, లేక ఉపపరిచ్ఛేదము (3) క్రింద నిందితునిపై దోషస్థాపన జరగనిచో, కేసుయొక్క ఆ తరువాతి ఆకర్ణన ప్రారంభమునగాని, వ్రాసియుంచవలసియుండు కారణములనుబట్టి మేజిస్ట్రేటు సబబని తలచినచో వెంటనేగాని, ప్రాసిక్యూషను సాక్ష్యులలో ఎవరి సాక్ష్యము తీసికొనబడినదో వారిలో ఎవరినైనను తాను అడ్డ-పరీక్ష చేయదలచినాడా, అయినచో ఏ సాక్ష్యులను అడ్డ-పరీక్ష చేయదలచినాడో చెప్పవలసినదని నిందితుడిని కోరవలెను.

(5) అతడు తానట్లు అడ్డ-పరీక్ష చేయదలచుచున్నట్లు చెప్పినచో, అతనిచే పేర్కొనబడిన సాక్ష్యులను తిరిగి పిలచి అడ్డ-పరీక్షను, (ఏదేని ఉన్నచో) పున: పరీక్షను చేసిన తరువాత వారిని పంపివేయవలెను.

(6) ప్రాసిక్యూషను సాక్ష్యులలో మిగిలిన వారిలో ఎవరి సాక్ష్యమునైనను ఆ తరువాత తీసికొనవలెను మరియు అడ్డ-పరీక్షను, (ఏదేని ఉన్నచో), పున: పరీక్షను చేసిన తరువాత వారిని పంపివేయవలెను.

247. అటుపై నిందితుడిని తన ప్రతివాదమును ప్రారంభించవలసినదిగాను, ప్రతివాదపు తనకుగల సాక్ష్యమును ప్రవేశపెట్టవలసినదిగాను కోరవలెను; ఆ కేసుకు 243వ సాక్ష్యము. పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించును.

నీ - విచారణను ముగించుట.

248. (1) ఈ అధ్యాయము క్రింద ఆరోపణ రూపొందింపబడిన ఏదేని కేసులో, దోషముక్తి నిందితుడు దోషికాడని మేజిస్ట్రేటు నిశ్చయించినచో, అతడు దోషముక్తి ఉత్తరువును వ్రాసియుంచవలెను. లేక దోష స్థాపన.

(2) ఈ అధ్యాయము క్రింది ఏదేని కేసులో నిందితుడు దోషియని మేజిస్ట్రేటు నిశ్చయించినచో, 325వ పరిచ్ఛేదము, లేక 360వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల ననుసరించి చర్య తీసికొననిచో, అతడు దండన విషయక ప్రశ్నపై నిందితుడిని ఆకర్ణించిన పిమ్మట శాసనానుసారముగ అతనిపై దండనోత్తరువు నీయవలెను.

(3) ఈ అధ్యాయము క్రింది ఏదేని కేసులో, 211వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (7) లోని నిబంధనల క్రింద పూర్వ దోషస్థాపన ఆరోపింపబడియుండి ఆరోపణలో చెప్పబడినట్లుగ తనపై పూర్వము దోషస్థాపన జరిగియుండినట్లు నిందితుడు ఒప్పుకొననిచో, మేజిస్ట్రేటు సదరు నిందితునిపై దోషస్థాపన చేసిన పిమ్మట అతడు జరిగినదని చెప్పబడిన పూర్వ దోషస్థాపన విషయమున సాక్ష్యమును తీసికొని దానిపై తన నిశ్చయమును వ్రాసియుంచవలెను:

అయితే, నిందితుడు ఉపపరిచ్ఛేదము (2) క్రింద దోషస్థాపితుడైననే తప్ప మరియు అంతవరకు అట్టి ఆరోపణ దేనిని మేజిస్ట్రేటు చదివి వినిపించరాదు; లేక నిందితుణ్ణి తద్విషయమున అతని వాదన ఏమిటని అడుగరాదు, లేక ఆ పూర్వ దోషస్థాపనను గురించి ప్లీసిక్యూషను తరఫునగాని, ప్లీసిక్యూషను ప్రవేశపెట్టు ఏదేని సాక్ష్యములోగాని ప్రస్తావించరాదు.

ఫిర్యాది గైరు హాజరీ.

249. చర్యలు ఫిర్యాదుపై తేబడియుండి, కేసుయొక్క ఆకర్ణనకై నియతము చేయబడిన ఏదేని దినమున ఫిర్యాది గైరుహాజరై, అపరాధము శాసనసమ్మతముగ రాజీచేసికొనదగినదైనప్పుడు, లేక సంజ్ఞేయ అపరాధము కానిదైనప్పుడు, మేజిస్ట్రేటు, ఇందులో ఇంతకు పూర్వము ఏమియున్నప్పటికిని, ఆరోపణ రూపొందింపబడుటకు పూర్వము ఎప్పుడైనను, తన వివేచనానుసారము, నిందితుణ్ణి ఉన్మోచితుని చేయవచ్చును.

యుక్తమైన కారణము లేకుండ అపరాధము మోపినందుకు నష్టపరిహారము.

250. (1) ఫిర్యాదుపై, లేక పోలీసు అధికారికిగాని, మేజిస్ట్రేటుకు గాని ఈయబడిన సమాచారముపై తేబడిన ఏదేని కేసులో, మేజిస్ట్రేటుచే విచారణ చేయబడదగు ఏదేని అపరాధమునకై మేజిస్ట్రేటు సమక్షమున ఒకరిపై, లేక అంత కెక్కువ మంది వ్యక్తులపై అపరాధము మోపబడియుండి కేసు విచారణ జరిపిన మేజిస్ట్రేటు నిందితులందరినిగాని వారిలో ఎవరినైననుగాని ఉన్మోచితులను లేక దోషముక్తులనుచేసి, వారిపై లేక వారిలో ఎవరిపైనైనను అపరాధము మోపుటకు యుక్తమైన ఆధారమేదియు లేదని అభిప్రాయపడినచో, మేజిస్ట్రేటు ఉన్మోచన లేక దోషముక్తి ఉత్తరువు ద్వారా, ఎవరి ఫిర్యాదు, లేక సమాచారముపై అపరాధము మోపబడినదో ఆ వ్యక్తి హాజరులో ఉన్నచో, అతడు అట్టి నిందితునికి, లేక ఒకరికన్న ఎక్కువమంది నిందితులున్నప్పుడు వారిలో ప్రతి ఒక్కరికి, లేక ఎవరికైనను అతడు నష్టపరిహారమును ఎందుకు చెల్లించరాదో సంజాయిషీ ఈయవలసినదిగా అతనిని వెంటనే అడుగవచ్చును; లేక అట్టి వ్యక్తి హాజరులో లేనిచో, హాజరు కావలెననియు పైన చెప్పబడినట్లు సంజాయిషీ ఈయవలెననియు అతనికి సమనును జారీచేయుటకు ఆదేశించవచ్చును.

(2) మేజిస్ట్రేటు అట్టి ఫిర్యాది యొక్క లేక సమాచారము అందజేసిన వ్యక్తి యొక్క సంజాయిషీని వ్రాసియుంచి పర్యాలోచించవలెను; అపరాధము మోపుటకు యుక్తమైన ఆధారమేదియు లేదని అతడు అభిప్రాయపడినచో, వ్రాసియుంచవలసి యుండు కారణములనుబట్టి, తాను విధింపుటకు అధికారము కలిగియున్నట్టి జుర్మానా మొత్తమునకు మించకుండ తాను నిర్ధారణ చేయునట్టి మొత్తమును అట్టి ఫిర్యాది, లేక సమాచారము అందజేసిన వ్యక్తి నిందితునికి లేక వారిలో ప్రతి ఒక్కరికి లేక వారిలో ఎవరికైనను నష్టపరిహారముగ చెల్లించవలసినదిగా ఉత్తరువు చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద నష్టపరిహారమును చెల్లించవలెనని ఆదేశించుచు చేయు ఉత్తరువు ద్వారా మేజిస్ట్రేటు నష్టపరిహారమును చెల్లించవలెనను ఉత్తరువునకు గురియైన వ్యక్తి అట్లు చెల్లించనిచో, ముప్పది దినములకు మించని కాలావధిపాటు సాధారణ కారావాసము ననుభవించవలెనని అదనపు ఉత్తరువు చేయవచ్చును.

1860 లోని 45వ చట్టము.

(4) ఉపపరిచ్ఛేదము (3) క్రింద ఎవరేని వ్యక్తి కారావాసము నందుంచబడినప్పుడు భారత శిక్షాస్మృతి యొక్క 68 మరియు 69 పరిచ్ఛేదముల నిబంధనలు వీలైనంతమేరకు వర్తించును.

(5) ఈ పరిచ్ఛేదము క్రింద నష్టపరిహారమును చెల్లించవలెనని ఆదేశింపబడిన ఏ వ్యక్తియైనను అట్టి ఉత్తరువు కారణముగ అతనిచే చేయబడిన ఫిర్యాదు, లేక ఈయబడిన సమాచారము విషయమున అతనికి ఉండు ఏదేని సివిలు, లేక క్రిమినలు దాయిత్వము నుండి తప్పింపబడదు:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద నిందితునకు చెల్లించిన ఏదేని మొత్తమును, అదే విషయమునకు సంబంధించిన తరువాతి ఏదేని సివిలు దావాలో అట్టి వ్యక్తికి నష్టపరిహారమును అధినిర్ణయించుటలో లెక్కలోనికి తీసికొనవలెను·

(6) వంద రూపాయలకు మించిన నష్టపరిహారమును చెల్లించవలెనని ఉపపరిచ్ఛేదము (2) క్రింద రెండవ తరగతి మేజిస్ట్రేటుచే ఉత్తరువునకు గురిచేయ బడిన ఫిర్యాది, లేక సమాచారము అందజేసిన వ్యక్తి, అట్టి మేజిస్ట్రేటుచే జరుపబడిన విచారణలో అట్టి ఫిర్యాది, లేక సమాచారమును అందజేసిన వ్యక్తి దోషస్థాపితుడై యుండిన ఎట్లో అట్లు ఆ ఉత్తరువుపై అపీలు చేయవచ్చును·

(7) ఉపపరిచ్ఛేదము (6) క్రింద అపీలుకు లోనైయుండు కేసులో నిందితునికి నష్టపరిహారమును చెల్లించవలసినదిగా ఉత్తరువు చేయబడినప్పుడు అపీలును సమర్పించుటకుగల గడువు ముగియుటకు పూర్వముగాని, అపీలు సమర్పింపబడినచో ఆ అపీలు నిర్ణయింపబడుటకు పూర్వముగాని ఆ నష్టపరిహారము అతనికి చెల్లింపబడరాదు; అట్టి ఉత్తరువు అట్లు అపీలుకు లోనైయుండని కేసులో చేయబడినయెడల, ఆ నష్టపరిహారము ఉత్తరువు తేదీనుండి ఒక మాసము ముగియుటకు పూర్వము చెల్లింపబడరాదు·

(8) ఈ పరిచ్ఛేదపు నిబంధనలు సమన్సు కేసులకును వారంటు-కేసులకును వర్తించును·

అధ్యాయము 20·

మేజిస్ట్రేట్లచే సమన్సు కేసుల విచారణ·

మోపబడిన అపరాధపు సారాంశము తెలియజెప్ప వలసియుండుట·

251· సమన్సు కేసులో నిందితుడు మేజిస్ట్రేటు సమక్షమున హాజరైనప్పుడు, లేక మేజిస్ట్రేటు సమక్షమునకు తీసికొనిరాబడినప్పుడు, అతనిపై మోపబడినట్టి అపరాధపు వివరములు అతనికి తెలియజెప్పవలెను; దోషమును ఒప్పుకొనునో లేక ఏదేని ప్రతివాదమును చేయునో చెప్పవలసినదని అతనిని అడుగవలెను· కాని, లాంఛన యుక్తముగా ఆరోపణను రూపొందించుట ఆవశ్యకముకాదు·

దోషమును ఒప్పుకొనిన మీదట దోషస్థాపన·

252· నిందితుడు దోషమును ఒప్పుకొనినచో, మేజిస్ట్రేటు ఆ ఒప్పుదలను వీలైనంత దరిదాపుగ నిందితుడు ఉపయోగించిన పదములలో వ్రాసియుంచి, తన వివేచనాను సారము, అతనిపై ఆ ఒప్పుదలనుబట్టి దోషస్థాపన చేయవచ్చును·

అల్ప కేసులలో నిందితుడు హాజరుకాకుండ దోషమును ఒప్పుకొనిన మీదట దోష స్థాపన·

253· (1) 206వ పరిచ్ఛేదము క్రింద సమను జారీచేయబడి నిందితుడు మేజిస్ట్రేటు సమక్షమున హాజరుకాకుండ దోషమును ఒప్పుకొనదలచినయెడల, అట్లు దోషమును ఒప్పుకొనుమ వ్రాసిన జాబును, సమనులో నిర్దిష్టపరచిన జుర్మానా మొత్తమును, తపాలా ద్వారానైనను, వార్తావహుని ద్వారానైనను మేజిస్ట్రేటుకు పంపవలెను·

(2) నిందితుడు దోషమును ఒప్పుకొనిన మీదట అతని గైరు హాజరీలో అతనిపై మేజిస్ట్రేటు, తన వివేచనానుసారము దోషస్థాపనచేసి సమనులో నిర్దిష్టపరచిన జుర్మానాను చెల్లించవలెనని అతనిపై దండనోత్తరువును ఈయవచ్చును; నిందితునిచే పంపబడిన మొత్తమును జుర్మానా క్రింద సర్దుబాటు చేయవలెను, లేక నిందితునిచే ఈ విషయమున ప్రాధికృతుడైన ప్లీడరు నిందితుని తరఫున దోషమును ఒప్పుకొనినయెడల, మేజిస్ట్రేటు వీలైనంత దరిదాపుగ ప్లీడరు ఉపయోగించిన పదములలో ఆ ఒప్పుదలను వ్రాసియుంచవలెను, మరియు తన వివేచనానుసారము, ఆ ఒప్పుదలనుబట్టి నిందితునిపై దోషస్థాపనచేసి పైన చెప్పబడినట్లు అతనిపై దండనోత్తరువును ఈయవచ్చును·

దోషస్థాపన చేయబడనప్పుడు ప్రక్రియ.

254. (1) మేజిస్ట్రేటు 252వ పరిచ్ఛేదము, లేక 253వ పరిచ్ఛేదము క్రింద నిందితునిపై దోషస్థాపన చేయనిచో, మేజిస్ట్రేటు ప్రాసిక్యూషను వాదమును ఆకర్ణించి ప్రాసిక్యూషను పక్షమున ప్రవేశపెట్టబడు సాక్ష్యమునంతను తీసికొనుటకు, మరియు నిందితుణ్ణి ఆకర్ణించి ప్రతివాదములో అతనిచే ప్రవేశపెట్టబడిన సాక్ష్యమునంతను తీసికొనుటకు కూడ ఉపక్రమించవలెను.

(2) మేజిస్ట్రేటు, తాను సబబని తలచినచో, ప్రాసిక్యూషను యొక్క లేక నిందితుని యొక్క దరఖాస్తుపై ఏ సాక్షినైనను హాజరుకావలసినదని లేక ఏదేని దస్తావేజునుగాని ఇతర వస్తువునుగాని దాఖలు చేయవలసినదని ఆదేశించుమని అతనికి సమనును జారీచేయవచ్చును.

(3) మేజిస్ట్రేటు, అట్టి దరఖాస్తుపై ఏ సాక్షికైనను సమను పంపుటకు పూర్వము, విచారణ నిమిత్తము హాజరగుటకై సాక్షికి అగు యుక్తమైన ఖర్చులను న్యాయస్థానములో డిపాజిటు చేయవలెనని కోరవచ్చును.

దోషముక్తి లేక దోష స్థాపన.

255. (1) మేజిస్ట్రేటు, 254వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన సాక్ష్యమును, తనంత తానుగా ప్రవేశపెట్టించిన సాక్ష్యమేదేని ఉన్నచో అట్టి అదనపు సాక్ష్యమును, తీసికొనినమీదట, నిందితుడు దోషికాడని నిశ్చయించినచో, అతడు దోషముక్తి ఉత్తరువును వ్రాసిఉంచవలెను.

(2) మేజిస్ట్రేటు 325వ పరిచ్ఛేదము, లేక 360వ పరిచ్ఛేదము ననుసరించి చర్యతీసికొననియెడల, అతడు నిందితుడు దోషియని నిశ్చయించినచో శాసనానుసారముగ అతనిపై దండనోత్తరువును ఈయవలెను.

(3) ఈ అధ్యాయము క్రింద విచారణ చేయదగినదై, ఒప్పుకొనబడిన లేక రుజువుపరచబడిన సంగతులనుబట్టి నిందితుడు చేసినట్లు గోచరించెడు ఏ అపరాధమునకైనను, ఫిర్యాదుయొక్క లేక సమనుయొక్క స్వభావమెట్టిదైనను, నిందితునికి తద్ద్వారా నష్టము జరుగదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో 252వ లేక 255వ పరిచ్ఛేదము క్రింద నిందితునిపై దోషస్థాపన చేయవచ్చును.

ఫిర్యాది హాజరు కాకుండుట లేక మరణించుట.

256. (1) ఫిర్యాదుపై సమను జారీచేయబడియుండి, నిందితుడు హాజరగుటకు నియతము చేయబడిన తేదీన, లేక ఆ తరువాత ఆకర్ణన ఏ దినమునకు వాయిదా వేయబడినదో అట్టి ఏదేని దినమున ఫిర్యాది హాజరుకానిచో, మేజిస్ట్రేటు ఏదేనొక కారణమునుబట్టి కేసుయొక్క ఆకర్ణనను మరొక దినమునకు వాయిదా వేయుట సముచితమని తలచిననే తప్ప, ఇందు ఇంతకు పూర్వము ఏమి ఉన్నప్పటికిని, నిందితుణ్ణి దోషముక్తుని చేయవలెను:

అయితే, ఫిర్యాదికి ప్లీడరుగాని, ప్రాసిక్యూషను నడుపుచున్న అధికారిగాని ప్రాతినిధ్యము వహించుచున్నయెడల, లేక ఫిర్యాది స్వయముగ హాజరగుట ఆవశ్యకము కాదని మేజిస్ట్రేటు అభిప్రాయపడినయెడల, మేజిస్ట్రేటు అతడు హాజరు కావలసిన అక్కరలేదని కేసును కొనసాగించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు వీలైనంతమేరకు ఫిర్యాది మరణించిన కారణముగ హాజరుకాకున్నట్టి కేసులకు కూడ వర్తించును.

ఫిర్యాదు ఉపసంహరణ.

257. ఈ అధ్యాయము క్రింది ఏ కేసులోనైనను అంతిమ ఉత్తరువు ఈయ బడుటకు పూర్వము ఎప్పుడైనను, నిందితునిపై లేక ఒకరికన్న ఎక్కువ మంది నిందితులున్నచో వారందరిపై లేక వారిలో ఎవరిపైనైనను ఫిర్యాది తన ఫిర్యాదును ఉపసంహరించుకొనుటకై అనుమతినొసగుటకు చాలినన్ని ఆధారములున్నవని మేజిస్ట్రేటును తృప్తిపరచినచో ఫిర్యాదును ఉపసంహరించుకొనుటకు అతనికి మేజిస్ట్రేటు

అనుమతిని ఈయవచ్చును; అటుపై, ఎవరిపై ఫిర్యాదు అట్లు ఉపసంహరించుకొనబడినదో ఆ నిందితుణ్ణి దోషముక్తుని చేయవలెను.

258. ఫిర్యాదుపై కాక అన్యథా తేబడిన ఏదేని సమన్సు కేసులో మొదటి తరగతి మేజిస్ట్రేటు, లేక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు యొక్క పూర్వ మంజూరీతో ఎవరేని ఇతర న్యాయిక మేజిస్ట్రేటు, తాను వ్యాసియుంచవలసియుండు కారణములనుబట్టి, తీర్పు ఏదియు చెప్పకుండ చర్యలను ఏ దశలోనైనను ఆపుచేయవచ్చును, మరియు ప్రధాన సాక్ష్యుల యొక్క సాక్ష్యమును వ్యాసియుంచిన తరువాత చర్యలను అట్లు ఆపుచేసినయెడల దోషముక్తి చేసినట్లు తీర్పును చెప్పవచ్చును; ఏదేని ఇతర కేసులో నిందితుణ్ణి విడుదలచేయవచ్చును మరియు అట్లు విడుదల చేయుట ఉన్మోచన ప్రభావము కలిగియుండును. కొన్ని కేసులలో చర్యలను ఆపుచేయు అధికారము.

259. అరుమాసములకు మించిన కాలావధిక కారావాసముతో శిక్షింపదగు అపరాధమునకు సంబంధించిన సమన్సు కేసుయొక్క విచారణానుక్రమములో, న్యాయము చేకూర్చుటకు అపరాధమును వారంటు-కేసుల విచారణ కొరకైన ప్రక్రియననుసరించి విచారణ జరుపవలెనని మేజిస్ట్రేటుకు తోచినప్పుడు, అట్టి మేజిస్ట్రేటు వారంటు-కేసుల విచారణ కొరకు ఈ సంహితిలోగల నిబంధనలననుసరించి కేసును తిరిగి ఆకర్షించవచ్చును మరియు పరీక్షింపబడిన ఏ సాక్షినైనను తిరిగి పిలిపించవచ్చును. సమన్సు-కేసులను వారంటు-కేసులుగ మార్చుటకు న్యాయస్థానపు అధికారము.

అధ్యాయము 21.

సంక్షిప్త విచారణలు.

260. (1) ఈ సంహితిలో ఏమియున్నప్పటికిని- సంక్షిప్తముగ విచారణ జరుపు అధికారము.

(ఏ) ఎవరేని ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు;

(బీ) ఎవరేని మహానగర మేజిస్ట్రేటు;

(సీ) ఉన్నత న్యాయస్థానముచే ఈ విషయమున ప్రత్యేకముగా అధికారము ఈయబడిన ఎవరేని మొదటి తరగతి మేజిస్ట్రేటు;

సబబని తలచినచో, అతడు ఈ క్రింది అపరాధములలో అన్నిటిని, లేక దేనినైనను సంక్షిప్త పద్ధతిలో విచారణ జరుపవచ్చును:-

(i) మరణదండన, యావజ్జీవ కారావాసము, లేక రెండు సంవత్సరముల కాలావధికి మించిన కారావాసముతో శిక్షింపబడదగని అపరాధములు;

(ii) దొంగిలింపబడిన ఆస్తి విలువ రెండువందల రూపాయలకు మించని యెడల, భారత శిక్షాసంహితి యొక్క 379వ పరిచ్ఛేదము, 380వ పరిచ్ఛేదము, లేక 381వ పరిచ్ఛేదము క్రింది దొంగతనము; 1860 లోని 45వ చట్టము.

(iii) ఆస్తి విలువ రెండువందల రూపాయలకు మించనియెడల, దొంగిలింపబడిన ఆస్తిని భారత శిక్షాసంహితి యొక్క 411వ పరిచ్ఛేదము క్రింద స్వీకరించుట, లేక వద్ద ఉంచుకొనుట; 1860 లోని 45వ చట్టము.

(iv) దొంగిలింపబడిన ఆస్తి విలువ రెండువందల రూపాయలకు మించని యెడల, భారత శిక్షాసంహితి యొక్క 414వ పరిచ్ఛేదము క్రింద అట్టి ఆస్తిని దాచుటలో గాని, వ్యయనముచేయుటలోగాని సహాయపడుట; 1860 లోని 45వ చట్టము.

1860 లోని 45వ చట్టము.

(v) భారత శిక్షాస్మృతి యొక్క 454 మరియు 456 పరిచ్ఛేదముల క్రింది అపరాధములు;

1860 లోని 45వ చట్టము.

(vi) భారత శిక్షాస్మృతి యొక్క 504వ పరిచ్ఛేదము క్రింద శాంతి భంగమును కలిగించవలెనను వుద్దేశముతో అవమానించుట మరియు 506వ పరిచ్ఛేదము క్రింద అపరాధికమగు బెదిరించుట;

(vii) పై అపరాధములలో దేనిక్నైనను దుష్ప్రేరణ చేయుట;

(viii) పై అపరాధములలో దేనిన్నైనను చేయుటకు ప్రయత్నముచేయుట అపరాధమగునప్పుడు, అట్టి అపరాధ ప్రయత్నము;

1871 లోని 1వ చట్టము.

(ix) పశువుల అక్రమ ప్రవేశ చట్టము, 1871 యొక్క 20వ పరిచ్ఛేదము క్రింద ఫిర్యాదు చేయదగు కార్యము ద్వారా ఏర్పడిన ఏదేని అపరాధము.

(2) సంక్షిప్త విచారణానుక్రమములో కేసు స్వభావమునుబట్టి దానిని సంక్షిప్తముగ విచారణ జరుపుట అవాంఛనీయమని మేజిస్ట్రేటుకు తోచినప్పుడు, మేజిస్ట్రేటు, పరీక్షింపబడిన ఏ సాక్ష్యులన్నైనను తిరిగి రప్పించి, ఈ స్మృతిలోగల నిబంధనల ననుసరించి ఆ కేసును తిరిగి ఆకర్ణించవలెను.

రెండవ తరగతి మేజిస్ట్రేటుచే సంక్షిప్త విచారణ.

261. ఉన్నత న్యాయస్థానము, రెండవ తరగతి మేజిస్ట్రేటు యొక్క అధికారములు కలిగియున్న ఎవరేని మేజిస్ట్రేటుకు జుర్మానాతో మాత్రమే లేక జుర్మానాతో గాని జుర్మానా లేకుండగాని ఆరుమాసములకు మించని కాలావధిక కారావాసముతో శిక్షింపదగు ఏదేని అపరాధమును మరియు అట్టి ఏదేని అపరాధము యొక్క దుష్ప్రేరణను లేక అట్టి అపరాధమును చేయుటక్నైన ప్రయత్నమును సంక్షిప్తముగ విచారణ జరుపుటక్నై అధికారమును ఒసగవచ్చును.

సంక్షిప్త విచారణల కొరకు ప్రక్రియ.

262. (1) ఈ అధ్యాయము క్రింది విచారణలలో, ఈ స్మృతిలో సమన్సు-కేసుల విచారణకొరకు నిర్దిష్టపరచబడిన ప్రక్రియను, ఇందు ఇటుపిమ్మట పేర్కొనబడినట్లు తప్ప, అనుసరించవలెను.

(2) ఈ అధ్యాయము క్రింద ఏదేని దోషస్థాపన జరిగిన కేసులో మూడు మాసములకు మించిన కాలావధిక కారావాస దండనోత్తరువు ఏదియు ఈయబడరాదు.

సంక్షిప్త విచారణలలో రికార్డు.

263. సంక్షిప్త విచారణ జరుపబడిన ప్రతి కేసులో, మేజిస్ట్రేటు రాజ్య ప్రభుత్వము ఆదేశించునట్టి ప్రరూపములో ఈ క్రింది వివరములను నమోదు చేయవలెను; అవేవనగా-

(ఏ) కేసుయొక్క క్రమసంఖ్య;

(బీ) అపరాధము చేయబడిన తేదీ;

(సీ) రిపోర్టు, లేక ఫిర్యాదు చేయబడిన తేదీ;

(డీ) ఫిర్యాది (ఏవరేని ఉన్నచో) పేరు;

(ఈ) నిందితుని పేరు, అతని తల్లిదండ్రుల పేర్లు, మరియు అతని నివాసము;

(ఎఫ్) ఫిర్యాదుకు గురియైన అపరాధము, మరియు (ఏదేని ఉన్నచో), రుజువుపరచబడిన అపరాధము మరియు 260వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ii), ఖండము (iii) లేక ఖండము (iv) క్రిందికి వచ్చు కేసులలో - అపరాధము ఏ ఆస్తి విషయమున చేయబడినదో ఆ ఆస్తియొక్క విలువ;

(జీ) నిందితుని సమాధానము, మరియు (ఏదేని ఉన్నచో) అతని యొక్క పరీక్ష;

(హెచ్) నిశ్చయము;

(ఐ) దండనోత్తరువు, లేక ఇతర అంతిమ ఉత్తరువు;

(జే) చర్యలు సమాప్తమైన తేదీ;

సంక్షిప్తముగ విచారణ జరుపబడిన కేసులలో తీర్పు

264. నిందితుడు తన దోషమును ఒప్పుకొననిచో, సంక్షిప్త విచారణ జరుపబడిన ప్రతి కేసులోను మేజిస్ట్రేటు సాక్ష్యపు సారాంశమును, మరియు తన నిశ్చయమునకుగల కారణములను క్లుప్తముగ తెలుపుచు తీర్పును వ్రాసిఉంచవలెను.

రికార్డుకు తీర్పుకు భాష.

265. (1) అట్టి ప్రతి రికార్డును మరియు తీర్పును న్యాయస్థాన భాషలో వ్రాయవలెను.

(2) అపరాధములను సంక్షిప్తముగ విచారణ జరుపుటకు అధికారము పొందిన ఏ మేజిస్ట్రేటుకైనను, పైన చెప్పబడిన రికార్డును, లేక తీర్పును, లేక ఈ రెంటిని ఈ విషయమున ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుచే నియమింపబడిన అధికారిచే తయారు చేయించుటకు ఉన్నత న్యాయస్థానము ప్రాధికారము ఈయవచ్చును, అట్లు తయారు చేయబడిన రికార్డుపై లేక తీర్పుపై అట్టి మేజిస్ట్రేటు సంతకము చేయవలెను.

అధ్యాయము 22.

కారాగారములలో పరిరోధింపబడిన లేక నిరోధింపబడిన వ్యక్తుల హాజరీ.

నిర్వచనములు.

266. ఈ అధ్యాయములో,-

(ఏ) "నిరోధింపబడిన" అను పదపరిధిలో నివారక నిరోధము కొరకు నిబంధనలు గల ఏదేని శాసనము క్రింద నిరోధింపబడిన అనునది చేరియుండును.

(బీ) కారాగారము అను పదపరిధిలో ఈ క్రిందివి చేరియుండును,-

(i) రాజ్యప్రభుత్వముచే సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా అనుబంధ జైలుగ ప్రఖ్యానింపబడిన ఏదేని స్థలము;

(ii) ఏదేని సంస్కరణాలయము, బోర్స్టల్ సంస్థ, లేక అదే స్వభావము గల ఇతర సంస్థ,

ఖైదీల హాజరీని కోరుటకు అధికారము.

267. (1) ఈ స్మృతి క్రింది పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యను క్రమములో ఒక క్రిమినలు న్యాయస్థానమునకు,-

(ఏ) కారాగారములో పరిరోధింపబడిన, లేక నిరోధింపబడిన ఎవరేని వ్యక్తి ఒక అపరాధ ఆరోపణకు జవాబు చెప్పుటకుగాని, తనపైగల ఏవేని చర్యల నిమిత్తముగాని న్యాయస్థాన సమక్షమునకు తీసికొనిరాబడవలెనని, లేక

(బీ) అట్టి వ్యక్తిని సాక్షిగ పరీక్షచేయుట న్యాయోద్దేశము నెరవేర్చుటకు ఆవశ్యకమని,

తోచినపుడెల్లను, ఆ న్యాయస్థానము, ఆరోపణకు జవాబు చెప్పుటకుగాని అట్టి చర్యనిమిత్తముగాని, సందర్భానుసారముగ, సాక్ష్యమునిమ్మటకుగాని అట్టి వ్యక్తిని న్యాయస్థాన సమక్షమున హాజరుపరచవలెనని కారాగారపు బాధ్యతగల అధికారిని కోరుచు ఉత్తరువు చేయవచ్చును.

1499-18

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద రెండవ తరగతి మేజిస్ట్రేటుచే ఉత్తరువు చేయబడినయెడల, అట్టి మేజిస్ట్రేటు ఎవరికి అధీనస్థుడో ఆ ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు ఆ ఉత్తరువుపై ధ్రువీకరణ సంతకము చేసిననే తప్ప, కారాగార బాధ్యత గల అధికారికి అది పంపబడరాదు, లేక అతడు దానిపై చర్య తీసికొనరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద ధ్రువీకరణ సంతకమునకై సమర్పింప బడిన ప్రతి ఉత్తరువుతో, మేజిస్ట్రేటు అభిప్రాయములో ఆ ఉత్తరువును అవశ్యకమొనర్చునట్టి సంగతుల కథనమొకటి జతపరచవలెను; అది సమర్పింపబడినట్టి ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు అట్టి కథనమును పర్యాలోచించిన పిమ్మట ఉత్తరువుపై ధ్రువీకరణ సంతకము చేయుటకు నిరాకరించవచ్చును.

కొందరు వ్యక్తులకు 267వ పరిచ్ఛేదము వర్తించకుండ మినహాయించుటకు రాజ్యప్రభుత్వమునకు అధికారము.

268. (1) రాజ్యప్రభుత్వము ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దిష్టపరచబడిన విషయములను దృష్టియందుంచుకొని సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, ఏ వ్యక్తినైనను, లేక వ్యక్తుల వర్గమునైనను అతడు లేక వారు పరిరోధింపబడిన, లేక నిరోధింపబడిన కారాగారము నుండి తొలగించరాదని ఎప్పుడైనను ఆదేశించవచ్చును; అటుపై ఆ ఉత్తరువు అమలునందున్నంత వరకు, 267వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తరువేదియు, అది రాజ్యప్రభుత్వపు ఉత్తరువునకు పూర్వపుదైనను, తరువాతిదైనను, అట్టి వ్యక్తి, లేక వ్యక్తుల వర్గము విషయమున ప్రభావము కలిగియుండదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు చేయుటకు పూర్వము, రాజ్యప్రభుత్వము ఈ క్రింది విషయములను దృష్టియందుంచుకొనవలెను, అవేవనగా:-

(ఏ) ఆ వ్యక్తిని లేక వ్యక్తుల వర్గమును ఏ అపరాధముకై, లేక ఏ ఆధారములపై కారాగారములో పరిరోధింపవలసినదిగా లేక నిరోధింపవలసినదిగా ఉత్తరువు ఈయబడినదో ఆ అపరాధపు లేక ఆధారముల స్వభావము;

(బీ) ఆ వ్యక్తిని లేక వ్యక్తుల వర్గమును కారాగారము నుండి తొలగించుటకు అనుమతించినచో పబ్లికు శాంతిభద్రతలకు భంగము వాటిల్లగల సంభావ్యత;

(సీ) సాధారణముగ ప్రజాహితము:

కారాగార బాధ్యతగల అధికారి కొన్ని పరిస్థితులలో ఉత్తరువును అమలుపరవరాదు.

269. 267వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు ఎవరి విషయమున చేయబడినదో ఆ వ్యక్తి-

(ఏ) అనారోగ్యము, లేక అంగవైకల్యము వలన కారాగారము నుండి తొలగించుటకు వీలులేనివాడుగా ఉన్నయెడల; లేక

(బీ) విచారణ నిమిత్తమై అప్పగింతకు గురియైయున్నయెడల, లేక విచారణ గాని, ప్రారంభిక దర్యాప్తుగాని జరుగుటకై రిమాండులోనున్నయెడల; లేక

(సీ) ఉత్తరువును పాటించుటకును, అతడు ఏ కారాగారములో పరిరోధింప బడినాడో, లేక నిరోధింపబడినాడో ఆ కారాగారమునకు అతనిని తిరిగి తీసికొని పోవుటకును వలసిన కాలావధి గడచుటకు ముందే అభిరక్షలో అతడు ఉండవలసిన కాలావధి ముగియునదిగా ఉన్నయెడల; లేక

(డీ) 268వ పరిచ్ఛేదము క్రింద రాజ్యప్రభుత్వము చేసిన ఉత్తరువు వర్తించు వ్యక్తియైనయెడల,

కారాగారపు బాధ్యతగల అధికారి న్యాయస్థానపు ఉత్తరువును అమలుపరచరాదు. అట్లు అమలుపరచకుండుటకుగల కారణముల వివరణను న్యాయస్థానమునకుపంపవలెను:

అయితే, కారాగారము నుండి ఇరువదియ్యెడు కిలోమీటర్లకు మించని దూరమునందున్న స్థలమున సాక్ష్యమునిచ్చుటకై అట్టి వ్యక్తి హాజరు కావలసియున్న యెడల, కారాగారపు బాధ్యతగల అధికారి ఖండము (బి)లో పేర్కొనబడిన కారణమును బట్టి, అట్లు అమలుజరుపుట మానరాదు.

270. 269వ పరిచ్ఛేదపు నిబంధనలకులోబడి, 267వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడినచో, ఉపపరిచ్ఛేదము (2) క్రింద ధృవీకరణ సంతకము అవశ్యక మగుచో అట్టి సంతకము తగురీతిగా చేయబడిన ఉత్తరువు అందిన మీదట, కారాగారపు బాధ్యతగల అధికారి ఆ ఉత్తరువులో పేర్కొనబడిన వ్యక్తియొక్క హాజరిని కోరినట్టి న్యాయస్థానములో, అతనిని ఆ ఉత్తరువులో పేర్కొనబడిన సమయమున హాజరు పరచుటకుగాను అచటికి తీసికొనిపోవునట్లు చేయవలెను; మరియు అతడు పరీక్షింపబడు వరకు, లేక అతడు ఏ కారాగారమునందు పరిరోధింపబడినాడో, లేక నిరోధింపబడినాడో ఆ కారాగారమునకు తిరిగి తీసికొనిపోబడుటకు న్యాయస్థానము ప్రాధికారమొసగు నంతవరకు న్యాయస్థానములో, లేక న్యాయస్థానపు సమీపమున అతనిని అభిరక్షలో ఉంచునట్లు చేయవలెను. ఖైదీలను న్యాయస్థానమునకు అభిరక్షలో తీసికొని రావలసి యుండుట.

271. ఈ అధ్యాయపు నిబంధనలు, కారాగారములో పరిరోధింపబడిన, లేక నిరోధింపబడిన ఎవరేని వ్యక్తిని సాక్షిగ పరీక్ష చేయుటకై 284వ పరిచ్ఛేదము క్రింద కమీషనును జారీచేయుటకు న్యాయస్థానమునకుగల అధికారమునకు భంగము కలిగించవు; 23వ అధ్యాయపు భాగము 'బి' యొక్క నిబంధనలు, అవి కమీషనుపై పరీక్షించుటకు ఎవరేని ఇతర వ్యక్తి సంబంధమున వర్తించినట్లే కారాగారములోని అట్టి ఎవరేని వ్యక్తిని కమీషనుపై పరీక్షించు సంబంధమున వర్తించును. కారాగారములోని సాక్షిని పరీక్షించుటకై కమీషనును జారీచేయు అధికారము.

అధ్యాయము 23.

పరిశీలనలలోను, విచారణలలోను సాక్ష్యము.

ఏ – సాక్ష్యమును తీసికొని వ్రాసియుంచవలసిన పద్ధతి.

272. రాజ్యప్రభుత్వము, ఈ సంహిత నిమిత్తము రాజ్యమునందలి ఉన్నత న్యాయస్థానము మినహా ఇతర ప్రతియొక న్యాయస్థానములో ఏ భాషయుండవలెనో నిర్ధారణ చేయవచ్చును. న్యాయస్థాన ముల భాష.

273. అభివ్యక్తముగ నిబంధనలు వేరు విధముగ వున్ననే తప్ప, విచారణ, లేక ఇతర చర్యానుక్రమములో తీసికొను సాక్ష్యమంతయు నిందితుని ఎదుట తీసికొన వలెను, లేక అతడు స్వయముగా హాజరుకానక్కర లేకుండ చేయబడినప్పుడు అతని ప్లీడరు ఎదుట తీసికొనవలెను. నిందితుని ఎదుట సాక్ష్యమును తీసికొనవలసి యుండుట.

విశదీకరణము:– ఈ పరిచ్ఛేదములో "నిందితుడు" అను పదపరిధిలో ఏ వ్యక్తికి సంబంధించి ఈ సంహితలోని 8వ అధ్యాయము క్రింద ఏదేని చర్య ప్రారంభింపబడినదో ఆ వ్యక్తి చేరియుండును.

274. (1) మేజిస్ట్రేటు సమక్షమున విచారణ జరుపబడు సమన్సు– కేసు సమన్సు– లన్నింటిలోను, 145 నుండి 148 (రెంటిని కలుపుకొని) వరకుగల పరిచ్ఛేదముల క్రింది పరిశీలనలన్నింటిలోను, 446వ పరిచ్ఛేదము క్రిందివై విచారణానుక్రమములోనిది కానట్టి చర్యలన్నింటిలోను, మేజిస్ట్రేటు, ప్రతియొక సాక్షి యొక్క పరీక్ష జరుగుచుండగా అతని సాక్ష్య సారాంశ జ్ఞాపన న్యాయస్థాన భాషలో తయారుచేయవలెను: కేసులలోను, పరిశీలనల లోను రికార్డు.

అయితే, మేజిస్ట్రేటు అట్టి జ్ఞాపనను తానే తయారు చేయజాలనప్పుడు, అతడు తన అశక్తతకుగల కారణమును వ్రాసియుంచి అట్టి జ్ఞాపనను బహిరంగ న్యాయస్థానములో తాను స్వయముగా చెప్పుచూ వ్రాతమూలకముగ తయారు చేయించవలెను.

(2) అట్టి జ్ఞాపనపై మేజిస్ట్రేటు సంతకము చేయవలెను; అది రికార్డులో భాగమై ఉండును.

వారంటు కేసులలో రికార్డు.

275. (1) మేజిస్ట్రేటు సమక్షమున విచారణ జరుపబడు వారంటు-కేసు లన్నింటిలో, ప్రతియొక సాక్షియొక్క పరీక్ష జరుగుచుండగా అతని సాక్ష్యమును మేజిస్ట్రేటు స్వయముగగాని, బహిరంగ న్యాయస్థానములో తాను స్వయముగ చెప్పుట ద్వారాగాని వ్రాతమూలకముగ తీసికొనవలెను లేదా అతడు, శారీరక, లేక ఇతర అశక్తత వలన అట్లు వ్రాసికొనజాలనియెడల ఈ విషయమున అతడు నియమించిన న్యాయ స్థానపు అధికారి అతని ఆదేశాధీక్షణల క్రింద అట్లు సాక్ష్యమును వ్రాసికొనవలెను.

(2) మేజిస్ట్రేటు సాక్ష్యమును వ్రాయించినయెడల ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడినట్టి కారణములనుబట్టి సాక్ష్యమును తాను స్వయముగ వ్రాసికొన జాలకుండెనని ఒక ధ్రువపత్రమును అతడు వ్రాసిఉంచవలెను.

(3) సాధారణముగ అట్టి సాక్ష్యమును కథన రూపములో వ్రాసికొనవలెను; కాని, మేజిస్ట్రేటు, తన వివేచనానుసారము, అట్టి సాక్ష్యములో ఏ భాగమున్నెనను ప్రశ్నోత్తర రూపములో వ్రాసికొనవచ్చును, లేక వ్రాయించవచ్చును.

(4) అట్లు వ్రాసికొనబడిన సాక్ష్యముపై మేజిస్ట్రేటు సంతకము చేయవలెను; అది రికార్డులో భాగమై ఉండును.

సెషను న్యాయస్థాన సమక్షమున జరుగు విచారణలో రికార్డు.

276. (1) సెషను న్యాయస్థాన సమక్షమున జరుగు విచారణలన్నింటిలో, ప్రతియొక సాక్షియొక్క పరీక్ష జరుగుచుండగా అతని సాక్ష్యమును అధ్యక్షత వహించు న్యాయాధీశుడు స్వయముగగాని, బహిరంగ న్యాయస్థానములో తాను స్వయముగ చెప్పుట ద్వారాగాని, ఈ విషయమున అతడు నియమించిన న్యాయస్థానపు అధికారి అతని ఆదేశాధీక్షణల క్రింద గాని సాక్ష్యమును వ్రాతమూలకముగ తీసికొనవలెను.

(2) సాధారణముగ అట్టి సాక్ష్యమును కథన రూపములో వ్రాసికొనవలెను; కాని అధ్యక్షత వహించు న్యాయాధీశుడు, తన వివేచనానుసారము, అట్టి సాక్ష్యములో ఏ భాగమున్నెనను ప్రశ్నోత్తర రూపములో వ్రాసికొనవచ్చును, లేక వ్రాయించవచ్చును.

(3) అట్లు వ్రాసికొనబడిన సాక్ష్యముపై అధ్యక్షత వహించు న్యాయాధీశుడు సంతకము చేయవలెను; అది రికార్డులో భాగమై ఉండును.

సాక్ష్యమును వ్రాసియుంచ వలసిన భాష.

277. 275వ పరిచ్ఛేదము క్రిందగాని, 276వ పరిచ్ఛేదము క్రిందగాని సాక్ష్యము వ్రాసికొనబడు ప్రతికేసులో-

(ఏ) సాక్షి న్యాయస్థాన భాషలో సాక్ష్యమునిచ్చుచో దానిని ఆ భాషలోనే వ్రాసికొనవలెను;

(బీ) అతడు ఏదేని ఇతర భాషలో సాక్ష్యమునిచ్చుచో, ఆచరణ సాధ్యమగుచో దానిని ఆ భాషలోనే వ్రాసికొనవలెను; అట్లు చేయుట ఆచరణ సాధ్యము కానిచో, సాక్షి యొక్క పరీక్ష జరుగుచుండగా సాక్ష్యముయొక్క యథార్థ అనువాదము న్యాయస్థాన భాషలో తయారుచేయబడి మేజిస్ట్రేటుచే, లేక అధ్యక్షత వహించు న్యాయాధీశునిచే సంతకము చేయబడవలెను; అది రికార్డులో భాగమై ఉండును;

(సీ) ఖండము (బీ) క్రింద సాక్ష్యము న్యాయస్థాన భాషకానట్టి భాషలో వ్రాసుకొనబడినయెడల, దాని యథార్థ అనువాదము ఆచరణసాధ్యమైనంత త్వరితముగ,

న్యాయస్థాన భాషలో తయారుచేయబడి మేజిస్ట్రేటుచే, లేక అధ్యక్షత వహించు న్యాయాధీశునిచే సంతకము చేయబడవలెను; అది రికార్డులో భాగమై ఉండును:

అయితే, ఖండము (బీ) క్రింద సాక్ష్యము ఇంగ్లీషు భాషలో వ్రాయబడి న్యాయస్థాన భాషలో దాని అనువాదము కావలెనని పక్షకారులు ఎవరును కోరనప్పుడు, న్యాయస్థానము అట్టి అనువాదము అక్కరలేదనవచ్చును.

అట్టి సాక్ష్యము పూర్తియైనప్పుడు దాని విషయమున ప్రక్రియ.

278. (1) 275వ పరిచ్ఛేదము, లేక 276వ పరిచ్ఛేదము క్రింద తీసికొనబడిన ప్రతిసాక్షియొక్క సాక్ష్యము పూర్తికాగానే, నిందితుడు హాజరైయున్నచో, అతని ఎదుట గాని, అతడు ప్లీడరు ద్వారా హాజరగుచో అతని ప్లీడరు ఎదుటగాని, ఆ సాక్షికి చదివి వినిపించవలెను; అవసరమగుచో సరిదిద్దవలెను.

(2) సాక్షికి అతని సాక్ష్యమును చదివి వినిపించినప్పుడు దానిలో ఏ భాగమైనా సవ్యముగా లేదనినచో, మేజిస్ట్రేటు, లేక అధ్యక్షత వహించు న్యాయాధీశుడు ఆ సాక్ష్యమును సరిదిద్దుటకు బదులు, సాక్షి ఆక్షేపణను గూర్చి జ్ఞాపనను వ్రాయవచ్చును మరియు ఆ విషయమున తాను ఆవశ్యకమని తలచు వ్యాఖ్యను చేర్చవలెను.

(3) సాక్ష్యము ఏ భాషలో ఈయబడినదో ఆ భాషలో గాక వేరే భాషలో ఆ సాక్ష్యము వ్రాసియుంచబడి, ఆ భాష సాక్షికి అర్థముకానిచో, అట్లు వ్రాసియుంచిన సాక్ష్యమును, అది ఏ భాషలో ఈయబడినదో ఆ భాషలోగాని, అతనికి అర్థమగు భాషలో గాని అతనికి తెలియజెప్పవలెను.

నిందితునికి లేక అతని ప్లీడరుకు సాక్ష్యమును తెలియజెప్పుట.

279. (1) నిందితునికి అర్థముకాని భాషలో ఏదేని సాక్ష్యము ఈయబడి, అతడు న్యాయస్థానమునందు స్వయముగ హాజరై ఉన్నపుడెల్లను, ఆ సాక్ష్యమును అతనికి అర్థమగు భాషలో బహిరంగ న్యాయస్థానములో అతనికి తెలియజెప్పవలెను.

(2) అతడు ప్లీడరు ద్వారా హాజరైయుండి, సాక్ష్యము న్యాయస్థాన భాషకానట్టి భాషలో ఈయబడి అది ఆ ప్లీడరుకు అర్థము కానిచో, ఆ సాక్ష్యమును ప్లీడరుకు న్యాయస్థాన భాషలో తెలియజెప్పవలెను.

(3) దస్తావేజులను యథారీతిగా రుజువుచేయుటకు ఉపయోగించినపుడు అందులో ఆవశ్యకమని తోచునంత భాగమును తెలియజెప్పుట న్యాయస్థాన వివేచనాధీనమై ఉండును.

సాక్షి వైఖరిని గూర్చిన వ్యాఖ్య.

280. అధ్యక్షత వహించు న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు సాక్షియొక్క సాక్ష్యమును వ్రాసియుంచినప్పుడు, అట్టి సాక్షి పరీక్షింపబడుచున్నప్పుడు అతని వైఖరిని గూర్చి తాను ముఖ్యమని తలచునట్టి వ్యాఖ్య (ఏదేని ఉన్నచో) దానిని కూడ వ్రాసియుంచవలెను.

నిందితుని పరీక్షయొక్క రికార్డు.

281. (1) నిందితుడు మహానగర మేజిస్ట్రేటుచే పరీక్షింపబడినప్పుడెల్లను, మేజిస్ట్రేటు నిందితుని పరీక్షయొక్క సారాంశపు జ్ఞాపనను న్యాయస్థాన భాషలో తయారుచేసి, ఆ జ్ఞాపనపై సంతకము చేయవలెను; అది రికార్డులో భాగమై ఉండును.

(2) నిందితుడు మహానగర మేజిస్ట్రేటుగానట్టి ఎవరేని మేజిస్ట్రేటుచేగాని, సెషన్సు న్యాయస్థానముచేగాని పరీక్షింపబడినప్పుడెల్లను అతనికి వేయబడిన ప్రతి ప్రశ్నతో, అతనిచే ఈయబడిన ప్రతి జవాబుతో సహా, అట్టి పరీక్ష అంతయు, అధ్యక్షత వహించు న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు స్వయముగాని, అతడు శారీరక, లేక ఇతర అశక్తత వలన వ్రాయజాలనియెడల ఈ విషయమున అతడు నియమించిన న్యాయస్థానపు అధికారిగాని అతని ఆదేశాధీక్షణల క్రింద పూర్తిగ వ్రాసికొనవలెను.

(3) రికారుడు ఆచరణ సాధ్యముగుచో, నిందితుఁడు పరీక్షించిన భాషలోగాని, అది ఆచరణ సాధ్యముకానిచో, న్యాయస్థాన భాషలోగాని, ఉండవలెను.

(4) రికార్డును నిందితునికి చూపవలెను లేక చదివి వినిపించవలెను, లేక అది వ్రాయబడిన భాష అతనికి అర్థముకానిచో, అతనికి అర్థమగు భాషలో తెలియజెప్ప వలెను; అతడు తాను జవాబుగా చెప్పిన దానిని విశదీకరించుటకుగాని దానికి చేర్పులు చేయుటకుగాని స్వేచ్ఛను కలిగియుండును.

(5) అటు తరువాత ఆ రికార్డుపై నిందితుడును, ఆ మేజిస్ట్రేటు లేక అధ్యక్షత వహించు న్యాయాధీశుడును సంతకము చేయవలెను. ఆ పరీక్ష తన సమక్షమునను తాను వినుచుండగను జరుపబడినదనియు నిందితుడు తెలిపిన కథనము యొక్క సంపూర్ణమైనట్టియు యథార్థమైనట్టియు వృత్తాంతము, ఆ రికార్డులో కలదనియు ఆ మేజిస్ట్రేటు లేక అధ్యక్షత వహించు న్యాయాధీశుడు ధ్రువపరచవలెను.

(6) ఈ పరిచ్ఛేదములోనిదేదియు, సంక్షిప్త విచారణానుక్రమములో నిందితుని పరీక్షకు వర్తించునట్లు భావింపబడరాదు.

దుబాసి సత్యసంధతతో భాషాంతరీకరణము చేయవలసియుండుట.

282. ఏదేని సాక్ష్యము, లేక కథనము యొక్క భాషాంతరీకరణ కొరకు క్రిమినలు న్యాయస్థానముచే దుబాసియొక్క సేవలు కోరబడినప్పుడు, అతడు అట్టి సాక్ష్యమునకు లేక కథనమునకు యథార్థమైన భాషాంతరీకరణ చేయవలసియుండును.

ఉన్నత న్యాయస్థానములో రికార్డు.

283. ప్రతి ఉన్నత న్యాయస్థానము, తమ సమక్షమునకు వచ్చు కేసుల లోని సాక్ష్యుల సాక్ష్యమును, నిందితుని పరీక్షను, వ్రాసికొనవలసిన రీతిని సాధారణ నియమము ద్వారా విహితపరచవచ్చును; అట్టి సాక్ష్యమును, పరీక్షను అట్టి నియమము ననుసరించి వ్రాసికొనవలసియుండును.

బీ – సాక్ష్యుల పరీక్షకొరకు కమీషనులు.

ఎప్పుడు సాక్షి యొక్క హాజరీ అక్కరలేదన వచ్చును, ఎప్పుడులేకుండ అట్టి సాక్షిని హాజరుపెట్టుట వీలుకాదనియు మేజిస్ట్రేటుకు, లేక న్యాయ కమీషను జారీ చేయవచ్చును.

284. (1) ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ లేక ఇతర చర్యాను క్రమములో, సాక్షియొక్క పరీక్ష న్యాయోద్దేశములు నెరవేర్చుటకు ఆవశ్యకమనియు, కేసు పరిస్థితులనుబట్టి అయుక్తమగునంత జాప్యము, వ్యయము లేక అసౌకర్యము స్థానమునకు లోచినపుడెల్లను, ఆ న్యాయస్థానము, లేక మేజిస్ట్రేటు అట్టి సాక్షి హాజరు కానక్కరలేకుండ చేయవచ్చును, మరియు ఈ అధ్యాయపు నిబంధనల ననుసరించి అట్టి సాక్షియొక్క పరీక్షకొరకై కమీషను జారీచేయవచ్చును:

అయితే, ఒక సాక్షిగ భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రాజ్య గవర్నరు లేక సంఘరాజ్యక్షేత్రపాలకుని యొక్క పరీక్ష న్యాయోద్దేశము నెరవేర్చుటకు అవశ్యకమగు నెడల, అట్టి సాక్షియొక్క పరీక్షకై కమీషను జారీచేయవలెను.

(2) ప్రాసిక్యూషను సాక్షిని పరీక్షించుటకై న్యాయస్థానము, కమీషను జారీచేయుచున్నప్పుడు, వీడరు, ఫీజుతోసహా నిందితునికగు వ్యయమును భరించుటకు యుక్తమని అది భావించునట్టి మొత్తమును ప్రాసిక్యూషను చెల్లించవలెనని న్యాయస్థానము ఆదేశించవచ్చును.

ఎవరికి కమీషను జారీ చేయవలసి యుండును.

285. (1) సాక్షి ఈ స్మృతి విస్తరించునట్టి రాజ్యక్షేత్రములలోనున్నచో, ఎవరి స్థానిక అధికారితలో సాక్షి ఉన్నాడో ఆ ముఖ్య మహానగర మేజిస్ట్రేటుకు, లేక సందర్భానుసారముగ, ఆ ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు కమీషనును పంప వలెను

(2) సాక్షి భారతదేశములోనున్నను, ఈ స్మృతి విస్తరించని రాజ్యము లేక ప్రాంతములోనున్నచో, ఈ విషయమున కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్ట పరచునట్టి న్యాయస్థానమునకు లేక అధికారికి కమీషనును పంపవలెను.

(3) సాక్షి భారతదేశపు వెలుపలి దేశము, లేక స్థలములో ఉండియుండి, అట్టి దేశము, లేక స్థలముయొక్క ప్రభుత్వముతో కేంద్రప్రభుత్వముచే అపరాధిక విషయములకు సంబంధించి సాక్ష్యుల సాక్ష్యమును తీసికొనుటకై ఏర్పాటు చేసికొనబడి యున్నచో, కమీషనును, ఈ విషయమున కేంద్రప్రభుత్వము అధిసూచన ద్వారా, ఏ ప్రరూపములో జారీచేసి ఏ న్యాయస్థానమునకు లేక అధికారికి ఏ ప్రాధికారి ద్వారా పంపవలెనని విహితము చేయునో ఆ విధముగా పంపవలెను.

286. కమీషను అందినమీదట, ముఖ్య మహానగర మేజిస్ట్రేటుగాని, ఈ విషయమున అతడు నియమించునట్టి మహానగర మేజిస్ట్రేటు గాని, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు గాని ఈ విషయమున అతడు నియమించునట్టి న్యాయిక మేజిస్ట్రేటుగాని, తన సమక్షమునకు రావలసినదిగా సాక్షికి సమను పంపవలెను, లేక సాక్షి ఉన్న స్థలమునకు వెళ్లవలెను; మరియు ఈ స్మృతి క్రింది వారంటు-కేసుల విచారణలలోని రీతిలోనే అతని సాక్ష్యమును వ్రాసికొనవలెను; మరియు ఇందు నిమిత్తమై ఈ స్మృతి క్రింది వారంటు-కేసుల విచారణలో ఉండునట్టి అధికారములనే వినియోగించవచ్చును. కమీషనులను అమలుపరచుట.

287. (1) ఈ స్మృతి క్రింది ఏ చర్యలో కమీషను జారీచేయబడినదో, అట్టి ఏదేని చర్యకుచెందిన పక్షకారులు, కమీషనును పంపిన న్యాయస్థానము, లేక మేజిస్ట్రేటు వివాదాంశమునకు సంబద్ధమైనవని తలచునట్టి తమతమ పరిప్రశ్నలను వేటినైనను వ్రాసి పంపవచ్చును, మరియు కమీషను ఎవరికి పంపబడినదో, లేక దానిని అమలు పరచు కర్తవ్యము ఎవరికి అప్పగించబడినదో ఆ మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము, లేక అధికారి అట్టి పరిప్రశ్నలపై ఆ సాక్షిని పరీక్షించుట న్యాయసమ్మతమై యుండును. పక్షకారులు సాక్ష్యులను పరీక్షించ వచ్చును.

(2) అట్టి మేజిస్ట్రేటు, న్యాయస్థానము లేక అధికారి సమక్షమున అట్టి ఎవరేని పక్షకారు ప్లీడరు ద్వారాగాని, తాను అభిరక్షలో లేకున్నచో స్వయముగ గాని, హాజరై సదరు సాక్షిని పరీక్ష, అడ్డు-పరీక్ష మరియు (సందర్భానుసారముగ) పున: పరీక్ష చేయవచ్చును.

288. (1) 284వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఏదేని కమీషనును తగు రీతిగా అమలుపరచిన పిమ్మట దానినిబట్టి పరీక్షింపబడిన సాక్షియొక్క వాఙ్మూలముతో సహా దానిని, కమీషను జారీచేసిన న్యాయస్థానమునకు లేక మేజిస్ట్రేటుకు వాపసు చేయవలెను; మరియు ఆ కమీషను, దాని వాపసుకు సంబంధించిన వివరణ మరియు వాఙ్మూలము యుక్తమైన అన్ని వేళలందు పక్షకారులకు తనిఖీ నిమిత్తము అందు బాటులో ఉండవలెను; మరియు, న్యాయసంగతమైన మినహాయింపులన్నింటికి లోబడి, ఇరుపక్షకారులలో ఏ పక్షకారుచేనైనను కేసులో సాక్ష్యముగ ఉపయోగింపబడవచ్చును; అది రికార్డులో భాగమై ఉండును. కమీషనును వాపసు చేయుట.

(2) అట్లు తీసికొనబడిన ఏదేని వాఙ్మూలము భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 33వ పరిచ్ఛేదము ద్వారా విహితపరచబడిన షరతులను నెరవేర్చినచో, దానిని మరొక న్యాయస్థాన సమక్షమున కూడ కేసుయొక్క తరువాతి ఏ దశలోనైనను సాక్ష్యముగ స్వీకరించవచ్చును. 1872 లో 1వ చట్టము.

289. 284వ పరిచ్ఛేదము క్రింద కమీషను జారీచేయబడిన ప్రతి యొక వర్యను కేసులో, పరిశీలన, విచారణ లేక ఇతర వర్యను, కమీషనును అమలుపరచి వాపసు చేయుటకొరకు సహేతుకముగ సరిపోవునంత నిర్దిష్ట కాలముపాటు వాయిదా వేయ వచ్చును. వాయిదా వేయుట.

విదేశీ కమీషనులను అమలుపరచుట.

290. (1) 286వ పరిచ్ఛేదపు నిబంధనలు మరియు కమీషనును అమలుపరచి దానిని వాపసుచేయుటకు సంబంధించినంతమేరకు 287వ మరియు 288వ పరిచ్ఛేదములోని నిబంధనలు, 284వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన కమీషనులకు అవి వర్తించునట్లు ఇందు ఇటు పిమ్మట పేర్కొనబడిన ఏవేని న్యాయస్థానములు, ఎవరేని న్యాయాధీశులు, లేక మేజిస్ట్రేట్లచే జారీచేయబడిన కమీషనులకు సంబంధించి కూడ వర్తించును.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన న్యాయస్థానములు, న్యాయాధీశులు మరియు మేజిస్ట్రేట్లు ఎవరనగా–

(ఏ) ఈ స్మృతి భారత దేశములోని ఏ ప్రాంతమునకు వర్తించదో ఆ ప్రాంతములో అధికారితను వినియోగించునట్టియు, ఈ విషయమున కేంద్రప్రభుత్వము అధిసూచనద్వారా నిర్దిష్టపరచునట్టియు, ఏదేని న్యాయస్థానము, ఎవరేని న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు;

(బీ) ఈ విషయమున కేంద్రప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టిదై భారతదేశమునకు వెలుపల ఉన్నట్టి ఏదేని దేశము, లేక స్థలములో అధికారితను వినియోగించుచు, ఆ దేశములో, లేక స్థలములో అమలునందున్న శాసనము క్రింద ఆపరాధిక విషయములకు సంబంధించి సాక్ష్యులను పరీక్షించుటకై కమీషనులను జారీచేయుటకు ప్రాధికారము కలిగిన ఏదేని న్యాయస్థానము, ఎవరేని న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు.

వ్రేద్యుని వాజ్మూలము.

291. (1) నిందితుని ఎదుట మేజిస్ట్రేటుచే తీసికొనబడి సాక్ష్యాంకితమైన లేక ఈ అధ్యాయము క్రింద కమీషనుపై తీసికొనబడిన, సివిలు సర్జను యొక్క లేక ఇతర వ్రేద్యుని యొక్క వాజ్మూలము ఆ వాజ్మూలదారు సాక్ష్యిగా పిలిపించబడకపోయినప్పటికిని, ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యలో సాక్ష్యముగ ఈయబడవచ్చును.

(2) న్యాయస్థానము, తాను సబబని తలచినచో, ఎవరేని అట్టి వాజ్మూలదారును అతని వాజ్మూల విషయ–వస్తువును గూర్చి సమనుచేసి పరీక్షించవచ్చును; ప్లీసిక్యూటరు యొక్క లేక నిందితుని యొక్క దరఖాస్తుపై అది అట్లు చేయవలెను.

టంకశాల అధికారుల సాక్ష్యము.

292. (1) టంకసాల యొక్క లేక స్టాంపులు, లేఖన సామాగ్రి యొక్క కంట్రోలరు కార్యాలయముతో సహా ఇండియా సెక్యూరిటీ ప్రెస్సునకు చెందినట్టియు ఈ విషయమున కేంద్రప్రభుత్వము అధిసూచనద్వారా నిర్దిష్టపరచునట్టి ఎవరేని గజిటెడు అధికారికి ఈ స్మృతి క్రింది ఏదేని చర్యానుక్రమములో పరీక్షించి రిపోర్టుసిచ్చుటకై తగురీతిని సమర్పింపబడిన ఏదేని విషయము, లేక వస్తువుపై అతని చేవ్రాలు క్రింది రిపోర్టుగ తాత్పర్యమునిచ్చు ఏదేని దస్తావేజును, అట్టి అధికారి సాక్ష్యిగ పిలిపించబడకపోయినప్పటికిని ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యలో సాక్ష్యముగ ఉపయోగింపవచ్చును.

(2) న్యాయస్థానము, తాను సబబని తలచినచో, ఎవరేని అట్టి అధికారిని సమనుచేసి అతని రిపోర్టుయొక్క విషయ–వస్తువును గూర్చి అతనిని పరీక్షించవచ్చును:

అయితే, అట్టి ఏ అధికారిన్నైనను, ఆ రిపోర్టుకు ఆధారమైన రికార్డులను వేటినీ దాఖలు చేయవలెనని సమను చేయరాదు.

(3) భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 123 మరియు 124 పరిచ్ఛేదముల నిబంధనలకు భంగము లేకుండ టంకసాల మాప్పరు లేక ఇండియా సెక్యూరిటీ ప్రెస్ లేక సందర్భానుసారముగ, స్టాంపులు, లేఖన సామగ్రి కంట్రోలరు యొక్క అనుజ్ఞతో తప్ప, అట్టి ఏ అధికారియు–

(ఏ) ఆ రిపోర్టుకు ఆధారమైన, ప్రమరింపబడని అధికారిక రికార్డుల నుండి పొందబడిన ఏదేని సాక్ష్యమును ఇచ్చుటకు; లేక

(బీ) ఆ విషయమును లేక వస్తువును పరీక్షించుటలో తనచే చేయబడిన ఏదేని పరీక్షణ యొక్క స్వభావమును లేక వివరములను వెల్లడిచేయుటకు,

అనుమతింపబడరాదు.

కొంతమంది ప్రభుత్వ వైజ్ఞానిక నిపుణుల రిపోర్టులు.

293. (1) ఈ పరిచ్ఛేదము వర్తించునట్టి ప్రభుత్వవైజ్ఞానిక నికనిపుణునికి ఈ స్మృతి క్రింది ఏదేని చర్యానుక్రమములో పరీక్షించి, లేక విశ్లేషించి రిపోర్టు నిచ్చుటకై తగురీతిని సమర్పింపబడిన ఏదేని విషయము లేక వస్తువుపై అతని చేవ్రాలు క్రింది రిపోర్టుగ తాత్పర్యమునిచ్చు ఏదేని దస్తావేజును, ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యలో సాక్ష్యముగ ఉపయోగింపవచ్చును.

(2) న్యాయస్థానము, తాను సబబని తలచినచో, అట్టి నిపుణుని సమనుచేసి అతని రిపోర్టుయొక్క విషయ-వస్తువును గూర్చి అతనిని పరీక్షించవచ్చును.

(3) ఎవరేని అట్టి నిపుణుడు న్యాయస్థానముచే సమనుచేయబడి, స్వయముగ హాజరు కాజాలనియెడల, అతనిని స్వయముగ హాజరు కావలెనని న్యాయస్థానము అభివ్యక్తముగ ఆదేశించిననే తప్ప, అతడు తనతో పనిచేయుచున్న బాధ్యతగల ఏ అధికారినైనను ఆ కేసుయొక్క సంగతులను ఎరిగియుండి న్యాయస్థానములో తన తరఫున తృప్తికరముగ వాజ్మూలము ఈయగలిగి యున్నచో, అతనిని న్యాయస్థానమున తనకు బదులుగా హాజరగుటకై పంపవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము ఈ క్రింది ప్రభుత్వ వైజ్ఞానిక నిపుణులకు వర్తించును, వారెవరనగా-

(ఏ) ఎవరేని ప్రభుత్వ రసాయనిక పరీక్షకుడు, లేక సహాయక రసాయనిక పరీక్షకుడు;

(బీ) పేలుడు పదార్థముల చీఫ్ ఇన్స్పెక్టరు;

(సీ) వేలి ముద్రల కార్యాలయ డైరెక్టరు;

(డీ) హాఫ్‌కీన్ సంస్థ డైరెక్టరు, బొంబాయి;

(ఈ) కేంద్ర న్యాయసంబంధ వైజ్ఞానిక ప్రయోగశాల, లేక రాజ్య న్యాయ సంబంధ వైజ్ఞానిక ప్రయోగశాల డైరెక్టరు, డెప్యూటీ డైరెక్టరు, లేక సహాయక డైరెక్టరు;

(ఎఫ్) ప్రభుత్వ సెరోలజిస్టు;

కొన్ని దస్తావేజులను యథారీతిగా రుజువు చేయుట ఆవశ్యకము కాకుండుట.

294. (1) ప్రాసిక్యూషనుచేగాని, నిందితునిచేగాని ఏదేని దస్తావేజు న్యాయస్థాన సమక్షమున ఫైలు చేయబడినయెడల, అట్టి ప్రతి దస్తావేజు వివరములను ఒక జాబితాలో చేర్చవలెను; ప్రాసిక్యూటరును, లేక నిందితుణ్ణి, లేక ఎవరేని ఉన్నచో, సందర్భానుసారముగ, ప్రాసిక్యూషను తరఫు లేక నిందితుని తరఫు ప్లీడరును, అట్టి ప్రతి దస్తావేజు యథార్థతను ఒప్పుకొనునా లేక ఒప్పుకొనడాయని అడుగవలెను.

(2) దస్తావేజుల జాబితా రాజ్యప్రభుత్వము విహితపరచునట్టి ప్రరూపములో ఉండవలెను.

(3) ఏదేని దస్తావేజు యొక్క యథార్థతను గురించి వివాదములేనియెడల, అట్టి దస్తావేజు ఎవరిచే సంతకము చేయబడినట్లు తాత్పర్యమిచ్చుచున్నదో ఆ వ్యక్తి

యొక్క సంతకము రుజువుపరచబడకుండనే, అది ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యలో సాక్ష్యముగ ఉపయోగించబడవచ్చును:

అయితే, న్యాయస్థానము, తన వివేచనానుసారము, అట్టి సంతకమును రుజువుపరచవలెనని కోరవచ్చును.

పబ్లికు సేవకుల నడవడిని రుజువుపరచుటకు అఫిడవిట్.

295. ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యను క్రమములో ఏ న్యాయస్థానమునకైనను ఏదేని దరఖాస్తు చేయబడి, అందులో ఎవరేని పబ్లికు సేవకుని గురించి ఏమైనను చెప్పబడినప్పుడు, దరఖాస్తుదారు దరఖాస్తులో చెప్పబడిన సంగతుల సాక్ష్యమును అఫిడవిట్ ద్వారా ఈయవచ్చును; ఆ న్యాయస్థానము, తాను సబబని తలచినచో, అట్టి సంగతులకు సంబంధించిన సాక్ష్యమును అట్లు ఈయవలెనని ఉత్తరువు చేయవచ్చును.

లాంఛనప్రాయ స్వభావపు సాక్ష్యము అఫిడవిట్పై ఈయబడుట.

296. (1) లాంఛనప్రాయ స్వభావముగల సాక్ష్యము ఈయవలసిన ఎవరేని వ్యక్తి యొక్క సాక్ష్యమును అఫిడవిట్ ద్వారా ఈయవచ్చును; న్యాయసంగతమైన మినహాయింపులన్నింటికిలోబడి, ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యలో ఆ అఫిడవిట్ను సాక్ష్యముగ ఉపయోగించవచ్చును.

(2) న్యాయస్థానము తాను సబబని తలచినచో, ఎవరేని అట్టి వ్యక్తిని సమనుచేసి అతని యొక్క అఫిడవిట్లోగల సంగతులను గూర్చి అతనిని పరీక్షించవచ్చును, మరియు ప్రాసిక్యూటరు యొక్క లేక నిందితుని యొక్క దరఖాస్తుపై అది అట్లు చేయవలెను.

ఏ ప్రాధికారుల సమక్షమున ప్రమాణముపై అఫిడవిట్లను ఈయవచ్చును.

297. (1) ఈ స్మృతి క్రింద ఏదేని న్యాయస్థాన సమక్షమున ఉపయోగించవలసిన అఫిడవిట్ను ఈ క్రింది వారి సమక్షమున ప్రమాణము గాని ధ్రువీకరణగాని చేసి ఈయవచ్చును:-

(ఏ) ఎవరేని న్యాయధీశుడు, లేక ఎవరేని న్యాయిక మేజిస్ట్రేటు లేక ఎవరేని కార్యపాలక మేజిస్ట్రేటు, లేక

(బీ) ఉన్నత న్యాయస్థానముచేగాని, సెషను న్యాయస్థానముచేగాని నియమింపబడిన ఎవరేని ప్రమాణముల కమీషనరు;

1952 లోని 53వ చట్టము.

(సీ) నోటరీల చట్టము, 1952 క్రింద నియమింపబడిన ఎవరేని నోటరీ.

(2) అఫిడవిట్లు వాజ్ఞ్మూలదారు తాను ఎరిగియున్న దానినిబట్టి రుజువుపరచగల సంగతులకును, తాను యథార్థమని విశ్వసించుటకు యుక్తమైన ఆధారముగల సంగతులకును పరిమితమైయుండి, అట్టి సంగతులను వేరువేరుగ తెలుపవలెను, మరియు ఆ రెండవ రకపు సంగతుల విషయములో వాజ్ఞ్మూలదారు అట్టి విశ్వాసమునకు గల ఆధారములను స్పష్టముగ తెలుపవలెను.

(3) న్యాయస్థానము అఫిడవిట్లోగల ఏదేని కళంకాపాదకమైన లేక అసంబద్ధమైన విషయములను కొట్టివేయవలెనని, లేక సవరించవలెనని ఉత్తరువు చేయవచ్చును.

పూర్వ దోషస్థాపనను లేక దోషముక్తిని ఎట్లు రుజువు పరచవలెను.

298. ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యలో, పూర్వ దోషస్థాపనను లేక దోషముక్తిని, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసన నిబంధనలలోగల ఏదేని ఇతర పద్ధతికి అదనముగ,-

(ఏ) ఏ న్యాయస్థానములో అట్టి దోషస్థాపన, లేక దోషముక్తి జరిగినదో ఆ న్యాయస్థానపు రికార్డుల అభిరక్షను కలిగియుండు అధికారి యొక్క చేవ్రాలు క్రింద,

అట్టి దండనోత్తరువు, లేక ఉత్తరువు యొక్క నకలు అని ధ్రువపరచబడిన ఉదాహృతి ద్వారా; లేక

(బి) దోషస్థాపన జరిగిన సందర్భములో, శిక్షనంతనుగాని, అందు కొంత భాగముగాని ఏ జైలులో అనుభవింపబడినదో ఆ జైలు బాధ్యతగల అధికారిచే సంతకము చేయబడిన ధ్రువపత్రము ద్వారా లేక, ఏ వారంటు క్రింద శిక్ష అనుభవింపబడినదో ఆ శిక్షా సంబంధమైన వారంటుమ దాఖలు చేయుట ద్వారా,

రుజువుపరచవచ్చును; అట్టి ప్రతి కేసులోను, అట్లు దోషస్థాపితుడైన లేక దోష ముక్తుడైన వ్యక్తి సిందిత వ్యక్తియే అనుదానిని గూర్చిన సాక్ష్యమును కూడ ఈయవలెను.

299. (1) సిందితుడు పరారైనాడనియు, అతనిని వెంటనే అరెస్టు చేయుటకు అవకాశము లేదనియు రుజువుపరచబడినచో, ఫిర్యాదుకు గురియైన అపరాధమునకై అట్టి వ్యక్తిపై విచారణ జరుపుటకు లేక అట్టి వ్యక్తిని విచారణకై పంపుటకు సమర్థమైన న్యాయస్థానము, అతడు హాజరుకాకున్నను ప్రాసిక్యూషను తరఫున ప్రవేశ పెట్టబడిన సాక్ష్యులు (ఎవరేని ఉన్నచో) వారిని పరీక్షించి వారి వాజ్ఞ్మూలములను వ్రాసి యుంచవచ్చును; అట్టి ఏదేని వాజ్ఞ్మూలమును, వాజ్ఞ్మూలదారు మరణించినచో, లేక సాక్ష్యమునిచ్చుటకు అశక్తుడగుచో, లేక అతని జాడతెలియరానిచో, లేక కేసు పరిస్థితు లనుబట్టి అయుక్తమగునంత జాప్యము, వ్యయము, లేక అసౌకర్యము లేకుండ అతనిని హాజరుపెట్టుటకు వీలులేనిచో, సిందితుడు అరెస్టుచేయబడిన మీదట అతనిపై ఆరోపణచేయ బడిన అపరాధపు పరిశీలన, లేక విచారణలో అతనిపై సాక్ష్యముగ ఈయవచ్చును. సిందితుడు హాజరు కాకున్నను సాక్ష్యమును వ్రాసియుంచుట.

(2) మరణదండన, లేక యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగిన అపరాధము, అజ్ఞాత వ్యక్తి, లేక వ్యక్తులచే చేయబడినట్లు గోచరించినచో, ఉన్నత న్యాయస్థానముగాని సెషన్సు న్యాయాధీశుడుగాని, మొదటి తరగతి మేజిస్ట్రేటును ఎవరి నైనను ఆ విషయములో పరిశీలన జరిపి అపరాధ సంబంధమున సాక్ష్యమునీయగల ఏ సాక్ష్యులనైనను పరీక్షించవలెనని ఆదేశించవచ్చును; అట్లు తీసికొనబడిన ఏ వాజ్ఞ్మూలములనైనను వాజ్ఞ్మూలదారు మరణించినచో, లేక సాక్ష్యమునిచ్చుటకు అశక్తుడగుచో, లేక భారత దేశపు సరిహద్దులకావలనున్నచో, ఆ అపరాధము తదుపరి మోపబడిన ఏ వ్యక్తిపైనైనను సాక్ష్యముగ ఈయవచ్చును.

అధ్యాయము 24.

పరిశీలనలను, విచారణలను గూర్చిన సాధారణ నిబంధనలు.

300. (1) ఒక అపరాధమునకై సమర్థ అధికారితగల న్యాయస్థానముచే ఒకసారి విచారణ జరుపబడి అట్టి అపరాధమునకై దోషస్థాపితుడైన లేక దోష ముక్తుడైన వ్యక్తిపై, అట్టి దోషస్థాపన లేక దోషముక్తి అమలులోనుండగా అదే అపరాధమునకైగాని, అవే సంగతులపై, అతనిపై చేయబడిన అరోపణకు భిన్నమైనదై 221వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అతనిపై ఆరోపణ చేసియుండదగి యుండెడి, లేదా ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద అతనిపై దోషస్థాపన చేసియుండదగియుండెడి, ఏదేని ఇతర అపరాధమునకైగాని, తిరిగి విచారణ జరుపరాదు. ఒకసారి దోష స్థాపితుడైన, లేక దోషముక్తుడైన వ్యక్తిపై అదే అపరాధమునకై విచారణ జరుపరాదు.

(2) ఏదేని అపరాధ విషయమున దోషముక్తుడు కాబడిన లేక దోషస్థాపితుడైన వ్యక్తిపై పూర్వ విచారణయందు 220వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అతనిపై వేరొక ఆరోపణ చేసియుండదగియుండెడి ఏదేని విధిన్న అపరాధమునకై, రాజ్య ప్రభుత్వపు సమ్మతితో తరువాత విచారణ జరుపవచ్చును.

(3) ఒక కార్యముతోపాటు ఆ కార్యము కలిగించెడు పరిణామముల వలన ఏర్పడిన అపరాధమునకై ఒక వ్యక్తి దోషస్థాపితుడై, ఆ అపరాధమునకు భిన్నమగు అపరాధము ఆ పరిణామములతో కూడిన ఆ కార్యము వలన ఏర్పడినపుడు, అతడు దోషస్థాపితుడైన సమయమున ఆ పరిణామములు సంభవించియుండనివో, లేక సంభవించియుండినట్లు న్యాయస్థానమునకు తెలియనివో, చివర పేర్కొనబడినట్టి ఆ అపరాధమునకు అతనిపై ఆ తరువాత విచారణ జరుపవచ్చును.

(4) ఏవేని కార్యముల వలన ఏర్పడిన ఏదేని అపరాధము విషయమున దోషముక్తి లేక దోషస్థాపన జరిగియుండినప్పటికిని, ఆ అపరాధమునకై దోషముక్తుడు కాబడిన లేక దోషస్థాపితుడైన వ్యక్తిపై అతడు చేసియుండిన అవే కార్యముల వలన ఏర్పడిన ఏదేని ఇతర అపరాధము విషయములో విచారణ జరుపుటకు మొదట విచారణ జరిపిన న్యాయస్థానము సమర్థవంతము కాకుండినచో ఆ తరువాత ఆ ఇతర అపరాధమును ఆరోపించి విచారణ జరుపవచ్చును.

(5) 258వ పరిచ్ఛేదము క్రింద ఉన్మోచితుడైన వ్యక్తిపై, అతనిని ఉన్మోచితుని చేసిన న్యాయస్థానము యొక్క, లేక ఆ న్యాయస్థానము దేనికి అధీనస్థమై యున్నదో అట్టి ఏదేని ఇతర న్యాయస్థానము యొక్క సమ్మతితో తప్ప, అదే అపరాధమునకై తిరిగి విచారణ జరుపరాదు.

1897 లోని 10వ చట్టము. (6) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 26వ పరిచ్ఛేదములోని, లేక ఈ స్మృతియొక్క 188వ పరిచ్ఛేదములోని నిబంధనలకు భంగము కలిగించదు.

<u>విశదీకరణము</u>:- ఫిర్యాదును కొట్టివేయుట, లేక నిందితుని ఉన్మోచితుని చేయుట, ఈ పరిచ్ఛేదపు ప్రయోజనములకై దోషముక్తికాదు

<u>ఉదాహరణములు</u>.

(ఏ) 'ఏ' అనునతడు ఒక సేవకుడుగ దొంగతనము చేసెనను ఆరోపణపై విచారణ జరుపబడి దోషముక్తుడాయెను. అతనిపై ఆ తరువాత ఆ దోషముక్తి అమలు నందుండగా, సేవకుడుగ దొంగతనము చేసెనని గాని, అవే సంగతులపై కేవలము దొంగతనము చేసెనని గాని, ఆపరాధిక న్యాసభంగము చేసెనని గాని ఆరోపణ చేయరాదు.

(బీ) 'ఏ' అనునతడు దారుణమైన ఘాత కలిగించినందుకు విచారణ జరుపబడి దోషస్థాపితుడాయెను. హానికి గురియైన వ్యక్తి ఆ తరువాత మరణించును. ఆపరాధిక మానవ వధ చేసినందుకు 'ఏ'పై తిరిగి విచారణ జరుపవచ్చును.

(సీ) 'బీ'ని ఆపరాధిక మానవ వధ చేసినందుకై 'ఏ'పై సెషను న్యాయస్థాన సమక్షమున ఆరోపణ చేయబడి దోషస్థాపన జరిగెను. అవే సంగతులపై 'బీ'ని హత్య చేసినందుకు 'ఏ'పై ఆ తరువాత విచారణ జరుపరాదు.

(డీ) 'బీ'కి స్వచ్ఛందముగ ఘాతను కలిగించినందులకై 'ఏ' అనునతనిపై మొదటి తరగతి మేజిస్ట్రేటుచే ఆరోపణ చేయబడి దోషస్థాపితుడాయెను. ఈ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రిందికి వచ్చిననే తప్ప, 'బీ'కి స్వచ్ఛందముగ దారుణమైన ఘాతను కలిగించినందులకై అవే సంగతులనుబట్టి 'ఏ'పై ఆ తరువాత విచారణ జరుపరాదు.

(ఈ) 'బీ' నుండి ఆస్తిని దొంగిలించినందుకై 'ఏ' అనునతడు రెండవ తరగతి మేజిస్ట్రేటుచే ఆరోపణ చేయబడి దోషస్థాపితుడాయెను. 'ఏ' పై ఆ తరువాత అవే సంగతులపై దోపిడీ చేసెనను ఆరోపణచేసి విచారణ జరుపవచ్చును.

(ఎఫ్) 'డి'ని దోపిడీ చేసినందుకై 'ఏ', 'బీ', 'సీ' అను వారు మొదటి తరగతి మేజిస్ట్రేటుచే ఆరోపణ చేయబడి దోషస్థాపితులగుదురు. 'ఏ', 'బీ' మరియు 'సీ'లపై ఆ తరువాత అవే సంగతులపై బందిపోటు చేసిరను ఆరోపణచేసి విచారణ జరుపవచ్చును.

పబ్లికు ప్లీడరు హాజరగుట.

301. (1) ఒక కేసును నడుపుచున్న పబ్లికు ప్లీడరు, లేక సహాయక పబ్లికుప్లీడరు ఆ కేసు ఏ న్యాయస్థానములో పరిశీలన, విచారణ, లేక అపీలులో నున్నదో ఆ న్యాయస్థాన సమక్షమున, వ్రాతమూలక ప్రాధికారమేదియు లేకుండనే, హాజరై వాదించవచ్చును.

(2) అట్టి ఏ కేసులోనైనను ఎవరేని ప్రైవేటు వ్యక్తి ఏదేనిన్యాయస్థానములో ఎవరేని వ్యక్తిపై అభియోగమును నడుపుటకై ప్లీడరును నియోగించినచో కేసును నడుపుచున్న పబ్లికుప్లీడరు, లేక సహాయక పబ్లికుప్లీడరు అభియోగమును నడపవలెను; అట్లు నియోగింపబడిన ప్లీడరు పబ్లికుప్లీడరు యొక్క, లేక సహాయక పబ్లికుప్లీడరు యొక్క ఆదేశములపై ఆ కేసులో వ్యవహరించవలెను; కేసులో సాక్ష్యము ముగిసిన తరువాత న్యాయస్థానపు అనుమతితో వ్రాతమూలక వాదములను సమర్పించవచ్చును.

అభియోగమును నడుపుటకు అనుమతి.

302. (1) కేసులో పరిశీలన, లేక విచారణ జరుపుచున్న ఏ మేజిస్ట్రేటైనను, ఇన్స్పెక్టరు కంటె తక్కువ హోదాగల పోలీసు అధికారి గానట్టి ఏ ఇతర వ్యక్తికైనను అభియోగమును నడిపించుటకు అనుమతినీయవచ్చును; కాని అడ్వకేటు-జనరల్, లేక ప్రభుత్వ అడ్వకేటు, లేక పబ్లికుప్లీడరు, లేక సహాయక పబ్లికుప్లీడరు కానట్టి ఏ ఇతర వ్యక్తికిని అట్టి అనుమతి లేకుండ అట్లు చేయుటకు హక్కు ఉండదు:

అయితే, నిందితునిపై నడుపబడుచున్న అభియోగపు దర్యాప్తులో పాల్గొనిన ఏ పోలీసు అధికారికిని అభియోగమును నడుపుటకు అనుమతినీయరాదు.

(2) అభియోగమును నడుపుచున్న ఏ వ్యక్తియైనను, స్వయముగ గాని, ప్లీడరు ద్వారాగాని అట్లు చేయవచ్చును.

చర్యలుతీసిన వ్యక్తికి ప్రతివాదన హక్కు.

303. క్రిమినలు న్యాయస్థాన సమక్షమున ఒక అపరాధము మోపబడిన లేక ఈ స్మృతి క్రింద తనపై చర్యలు తీసిన ఏ వ్యక్తికైనను తాను కోరుకొనిన ప్లీడరుచే ప్రతివాదము చేయించుకొను హక్కు ఉండును.

కొన్ని కేసులలో నిందితులకు రాజ్య ఖర్చులపై న్యాయవాద సహాయము.

304. (1) సెషను న్యాయస్థాన సమక్షమున జరుగు విచారణలో నిందితుని ప్రతినిధిగ ప్లీడరు లేనియెడల, మరియు ప్లీడరును పెట్టుకొను శక్తిమత నిందితునికి లేదని న్యాయస్థానమునకు తోచినయెడల, న్యాయస్థానము రాజ్య ఖర్చులపై అతని ప్రతివాదమునకు ఒక ప్లీడరును నియోగింపవచ్చును.

(2) ఉన్నత న్యాయస్థానము రాజ్యప్రభుత్వపు పూర్వామోదముతో,-

(ఏ) ఉపపరిచ్ఛేదము (1) క్రింది ప్రతివాదము కొరకు ప్లీడర్లను ఎంపిక చేయు పద్ధతి గురించియు,

(బీ) అట్టి ప్లీడర్లకు న్యాయస్థానములచే అనుమతింపవలసిన సౌకర్యముల గురించియు,

(సీ) అట్టి ప్లీడర్లకు, ప్రభుత్వము చెల్లించవలసిన ఫీజుల గురించియు, మరియు సాధారణముగ ఉపపరిచ్ఛేదము (1)లోని ప్రయోజనములను నెరవేర్చుట కొరకును

నియమములనుచేసి నిబంధనల నేర్పరచవచ్చును.

(3) రాజ్యప్రభుత్వము, అధిసూచన ద్వారా, అందు నిర్దిష్టపరచబడునట్టి తేదీనుండి ఉపపరిచ్ఛేదము (1) మరియు (2)లోని నిబంధనలు సెషను న్యాయ స్థానముల సమక్షమున జరుగు విచారణలకు సంబంధించి వర్తించునట్లు రాజ్యములోని ఇతర న్యాయస్థానముల సమక్షమున జరుగు ఏ వర్గపు విచారణలకైనను సంబంధించి వర్తించవలెనని ఆదేశించవచ్చును.

కార్పొరేషను గాని, రిజిస్టరయిన సంఘము గాని ఒక నిందితుడుగా నున్నప్పుడు ప్రక్రియ.

305. (1) ఈ పరిచ్ఛేదములో, 'కార్పొరేషను' అనగా నిగమముగా ఏర్పడిన కంపెనీ లేక ఇతర నిగమ నికాయము అని అర్థము మరియు ఇందు సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 (1860 లోని 21వ చట్టము) క్రింద రిజిస్టరు చేయబడిన సంఘము చేరియుండును.

(2) ఒక పరిశీలనలో, లేక విచారణలో కార్పొరేషను నిందిత వ్యక్తిగా ఉన్నఎడల, లేక నిందిత వ్యక్తులలో ఒకరైఉన్నఎడల పరిశీలన, లేక విచారణ నిమిత్తమై అది ఒక ప్రతినిధిని నియమించవచ్చును; అట్టి నియామకము కార్పొరేషను మొహరు క్రింద ఉండవలసిన అవసరములేదు.

(3) కార్పొరేషను యొక్క ప్రతినిధి హాజరైనయెడల, ఈ సన్నతిలో ఏదైనను నిందితుని సమక్షమున జరుపవలెను, లేక నిందితునకు చదివి వినిపించవలెను, లేక తెలియచెప్పవలెను లేక విశదీకరించవలెను అను ఏదేని నిబంధనను అది ఆ ప్రతినిధి సమక్షమున జరుపవలెనను, లేక ఆ ప్రతినిధికి చదివి వినిపించవలెనను, లేక తెలియ చెప్పవలెనను, లేక విశదీకరించవలెనను నిబంధనగా అన్వయించవలెను మరియు నిందితుని పరీక్ష చేయవలెనను నిబంధనను ఆ ప్రతినిధిని పరీక్ష చేయవలెనను నిబంధనగా అన్వయించవలెను.

(4) కార్పొరేషను యొక్క ప్రతినిధి హాజరుకానియెడల, ఉపపరిచ్ఛేదము(3)లో నిర్దేశింపబడినట్టి ఏదేని నిబంధన వర్తించదు.

(5) కార్పొరేషను యొక్క మేనేజింగు డైరెక్టరుచేగాని కార్పొరేషను వ్యవహారములను నిర్వహించుచున్న (ఏ పేరుతో పిలువబడుచున్నను) ఎవరేని వ్యక్తిచే లేక అట్టి వ్యక్తులలో ఒకరిచేగాని సంతకము చేయబడినదిగా తాత్పర్యమునిమ్చు వ్రాతమూలకమైన కథనము – అందు పేర్కొనబడిన వ్యక్తిని ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల కొరకు కార్పొరేషను యొక్క ప్రతినిధిగా నియమించడమైనదని చెప్పబడి యున్నట్టిదిగా – దాఖలు చేయబడినయెడల, దద్విరుద్ధముగా రుజువు పరచబడిననే తప్ప, అట్టి వ్యక్తి అట్లు నియమింపబడినాడని న్యాయస్థానము పురోభావన చేయవలెను.

(6) న్యాయస్థాన సమక్షమున జరుగు పరిశీలన, లేక విచారణలో కార్పొరేషను ప్రతినిధిగ హాజరగుచున్న ఏ వ్యక్తియైనను అట్టి ప్రతినిధి అగునా కాదా అను ప్రశ్న ఉత్పన్నమైనచో, ఆ ప్రశ్నను న్యాయస్థానము నిర్ధారణ చేయవలెను.

సహాపరాధికి క్షమాదానము.

306. (1) ఈ పరిచ్ఛేదము వర్తించునట్టి అపరాధముతో, ప్రత్యక్షముగ గాని, పరోక్షముగగాని, సంబంధము, లేక ప్రమేయము కలిగియున్నాడని భావింపబడు ఏ వ్యక్తియొక్క సాక్ష్యమునైనను పొందు దృష్టితో, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు, లేక మహానగర మేజిస్ట్రేటు ఆ అపరాధపు దర్యాప్తు, లేక పరిశీలన, లేక విచారణ యొక్క ఏ దశలోనైనను, మరియు ఆ అపరాధమును పరిశీలించు, లేక విచారించు మొదటి తరగతి మేజిస్ట్రేటు ఆ పరిశీలన, లేక విచారణ యొక్క ఏ దశలోనైనను, అట్టి వ్యక్తికి, ఆ అపరాధమునకును దానిని చేయుటలో కర్తగాని, దుష్ప్రేరకుడుగాని, సంబంధము ఉన్న ప్రతి ఇతర వ్యక్తికిని సంబంధించిన పరిస్థితులనన్నింటిని అతడు ఎరిగియున్నంత మేరకు, సంపూర్ణముగను యథార్థముగను వెల్లడించవలెనను షరతుపై, క్షమా దానమును ఈయజూపవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము-

(ఏ) కేవలము సెషను న్యాయస్థానముచే మాత్రమే గాని, క్రిమినలు శాసన సవరణ చట్టము, 1952 క్రింద నియమింపబడిన ప్రత్యేక న్యాయాధీశుని న్యాయస్థానముచే మాత్రమే గాని విచారణ జరుపబడవలసిన ఏదేని అపరాధమునకు; 1952 లోని 46వ చట్టము.

(బీ) ఏడు సంవత్సరముల వరకు విస్తరించగల కారావాసముతో గాని, అంతకన్న కఠినమైన దండనతోగాని శిక్షింపదగు ఏదేని అపరాధమునకు

వర్తించును.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద క్షమాదానము ఈయజూపిన ప్రతి మేజిస్ట్రేటు-

(ఏ) అట్లు చేయుటకు తనకుగల కారణములను;

(బీ) క్షమాదానము ఎవరికి ఈయజూపబడినదో ఆ వ్యక్తిచే అది అంగీకరింప బడినదా లేదా అను విషయమును

రికార్డులో వ్రాసియుంచవలెను; మరియు సిందితునిచే దరఖాస్తు చేయబడిన మీదటద అట్టి రికార్డు నకలు నొకదానిని అతనికి మూల్యరహితముగ అందజేయవలెను.

(4) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఈయజూపిన క్షమాదానమును అంగీకరించిన ప్రతి వ్యక్తియు-

(ఏ) అపరాధమును సంజ్ఞానముచేయు మేజిస్ట్రేటు న్యాయస్థానములోను, తరువాతి విచారణ (ఏదేని ఉన్నచో) దాని లోను సాక్షిగ పరీక్షించబడవలెను;

(బీ) అతడు అంతకు ముందే జామీనుపై ఉన్ననే తప్ప, విచారణ అంతమొందు వరకు అభిరక్షలో నిరోధింపబడవలెను.

(5) ఎవరేని వ్యక్తి ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఈయజూపబడిన క్షమా దానమును అంగీకరించి ఉపపరిచ్ఛేదము (4) క్రింద పరీక్షింపబడియుండినయెడల, ఆ అపరాధమును సంజ్ఞానము చేయు మేజిస్ట్రేటు, కేసులో అదనముగ ఏ పరిశీలనను జరుపకుండ-

(ఏ) దానిని-

(i) అపరాధము కేవలము సెషను న్యాయస్థానముచే మాత్రమే విచారణ జరుపదగినదైనచో, లేక సంజ్ఞానము చేయుచున్న మేజిస్ట్రేటు ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటైనచో, సెషను న్యాయస్థానమునకు;

(ii) అపరాధము క్రిమినలు శాసన సవరణ చట్టము, 1952 క్రింద నియమింపబడిన ప్రత్యేక న్యాయాధీశ న్యాయస్థానముచే మాత్రమే విచారణ జరుపదగిన దైనచో, ఆ న్యాయస్థానమునకు

విచారణకై పంపవలెను.

(బీ) ఏ ఇతర కేసులోనయినను, ఆ కేసును ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు బదిలీచేయవలెను. అతడు విచారణను స్వయముగా జరుపవలెను.

307. కేసు పంపబడిన తరువాత ఎప్పుడైనను, అయితే తీర్పు చెప్పక పూర్వము, కేసు ఏ న్యాయస్థానమునకు పంపబడినదో ఆ న్యాయస్థానము, అట్టి అపరాధముతోనైనను, ప్రత్యక్షముగగాని, పరోక్షముగగాని సంబంధము, లేక ప్రమేయముకలిగియున్నాడని భావింపబడు ఏ వ్యక్తియొక్క సాక్ష్యమునైనను విచారణలో పొందవలెనను దృష్టితో అట్టివ్యక్తికి అదే షరతుపై క్షమాదానమును ఈయజూపవచ్చును. క్షమాదానమును ఈయజూపుమని ఆదేశించు అధికారము.

క్షమాదానపు షరతులను పాటించని వ్యక్తిపై విచారణ.

308. (1) 306వ పరిచ్ఛేదము, లేక 307వ పరిచ్ఛేదము క్రింద ఈయబూప బడిన క్షమాదానమును అంగీకరించిన వ్యక్తి విషయమున, పబ్లిక్‌ప్రాసిక్యూటరు తన అభిప్రాయములో అట్టి వ్యక్తి ఆవశ్యకమగు ఏదేని విషయమును బుద్ధిపూర్వకముగ కప్పిపుచ్చుట ద్వారాగాని, తప్పుడు సాక్ష్యమునిచ్చుట ద్వారాగాని క్షమాదానపు షరతును పాటించలేదని ధ్రువపరచినయెడల, అట్టి వ్యక్తికి దేని విషయమున ఆ క్షమాదానము ఈయబడినదో ఆ అపరాధమునకు, లేక అదే విషయమునకు సంబంధించి అతడు దోషి యైనట్లు తోచు ఏదేని ఇతర అపరాధమునకు, మరియు తప్పుడు సాక్ష్యము నిచ్చిన అపరాధమునకు కూడ ఆ వ్యక్తిని విచారణ చేయవచ్చును:

అయితే, అట్టి వ్యక్తిని ఇతర నిందితులలో ఎవరితోనైనను కలిపి అతనిపై విచారణ జరుపరాదు:

అంతేకాక, తప్పుడు సాక్ష్యమునిచ్చిన అపరాధమునకు అట్టి వ్యక్తిపై విచారణ ఉన్నత న్యాయస్థానపు మంజూరీతో తప్ప, జరుపరాదు; 195వ పరిచ్ఛేదములోగాని, 340వ పరిచ్ఛేదములో గాని ఉన్నదేదియు ఆ అపరాధమునకు వర్తించదు.

(2) క్షమాదానమును అంగీకరించుచు అట్టి వ్యక్తిచే చేయబడి, 164వ పరిచ్ఛేదము క్రింద మేజిస్ట్రేటుచేగాని, 306వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద న్యాయస్థానముచేగాని రికార్డులో వ్రాసియుంచబడిన ఏదేని కథనమును అట్టి విచారణ యందు అతనికి వ్యతిరేక సాక్ష్యముగ ఈయవచ్చును.

(3) అట్టి విచారణయందు, అట్టి క్షమాదానము ఏ షరతుపై ఈయబూప బడినదో ఆ షరతును తాను పాటించినట్లు వాదించుటకు నిందితుడు హక్కు కలిగి యుండును; అట్టి సందర్భములో షరతు పాటింపబడలేదని రుజువుపరచుట ప్రాసిక్యూటరు బాధ్యతయై యుండును.

(4) అట్టి విచారణయందు న్యాయస్థానము–

(ఏ) అది సెషను న్యాయస్థానమైనచో, నిందితునికి ఆరోపణను చదివి వినిపించి విశదీకరించుటకు పూర్వము;

(బీ) అది మేజిస్ట్రేటు న్యాయస్థానమైనచో, ప్రాసిక్యూషను సాక్ష్యల సాక్ష్యము తీసికొనుటకు పూర్వము

క్షమాదానపు షరతులను పాటించితినని వాదింతువా అని నిందితుణ్ణి అడుగవలెను.

(5) నిందితుడు అట్లు వాదింతుననుచో, న్యాయస్థానము ఆ విషయమును వ్రాసియుంచి విచారణకు ఉపక్రమించవలెను; ఆ న్యాయస్థానము కేసులో తీర్పును ఇచ్చుటకు పూర్వము, నిందితుడు క్షమాదానపు షరతులను పాటించినాడా లేదా అనుదానిని నిశ్చయించవలెను; అతడు అట్లు పాటించినాడని న్యాయస్థానము నిశ్చయించినచో, అది ఈ సమ్మతిలో ఏమియున్నప్పటికిని, దోషముక్తుని చేసినట్లు తీర్పును ఈయవలెను.

వర్యలను మొదలు పెట్టకపోవుటకు లేక వాయిదా వేయుటకు అధికారము.

309. (1) ప్రతి పరిశీలనలో లేక విచారణలో వర్యలను సాధ్యమైనంత త్వరితముగ జరుపవలెను; మరియు ప్రత్యేకించి, ఒకసారి సాక్ష్యల పరీక్ష మొదలై నప్పుడు హాజరైన సాక్ష్యలందరు పరీక్షింపబడువరకు న్యాయస్థానము వ్రాసియుంచ వలసియుండు కారణములనుబట్టి ఆ పరీక్షను మరుసటి దినము దాటి వాయిదావేయుట అవశ్యకమని నిశ్చయించిననే తప్ప, ఆ పరీక్షను అనుదినము కొనసాగించవలెను.

(2) ఒక అపరాధమును సంజ్ఞానము చేసిన తరువాత, లేక విచారణను ప్రారంభించిన తరువాత, ఏదేని పరిశీలన, లేక విచారణను మొదలు పెట్టకపోవుట లేక వాయిదావేయుట ఆవశ్యకమని లేక సముచితమని న్యాయస్థానము నిశ్చయించినచో, అది ఆయా సమయములందు వ్రాసియుంచవలసియుండు కారణములనుబట్టి, తాను సబబని తలచునట్టి నిబంధనలపైనను యుక్తమని భావించు గడువు వరకును దానిని మొదలు

పెట్టకుండ ఉండవచ్చును, లేక వాయిదా వేయవచ్చును; నిందితుడు అభిరక్షలోనున్నచో అతనిని వారంబుద్వారా రిమాండు చేయవచ్చును:

అయితే, ఏ మేజిస్ట్రేటైనను, ఈ పరిచ్ఛేదము క్రింద నిందితుణ్ణి ఒక్కొక్కసారి పదిహేను దినములకు మించి అభిరక్షకు రిమాండు చేయరాదు:

అంతేకాక, సాక్ష్యులు హాజరై ఉన్నప్పుడు, వ్యాసియుంచవలసియుండు ప్రత్యేక కారణములు ఉన్ననే తప్ప, వారిని పరీక్షించకుండ అట్లు వాయిదా వేయుటకు లేక మొదలు పెట్టకుండుటకు మంజూరు చేయరాదు.

అంతేకాక ఇంకను, నిందితునిపై విధించుటకు ప్రతిపాదింపబడిన దండన విషయమున సంజాయిషీ ఇచ్చుకొను అవకాశము అతనికి కల్పించు నిమిత్తము మాత్రమే వాయిదాను మంజూరుచేయరాదు.

వివరీకరణము 1:- నిందితుడు అపరాధమును చేసియుండవచ్చునను అనుమానమును కలిగించుటకు సరిపోవునంత సాక్ష్యము లభించి, రిమాండు చేయుట ద్వారా మరికొంత సాక్ష్యము బహుశ: లభ్యమగునని తోచినచో, అది రిమాండుకు యుక్తమైన కారణమగును.

వివరీకరణము 2:- ఏ నిబంధనలపై వాయిదా వేయుటకు లేక మొదలుపెట్ట కుండుటకు మంజూరు చేయవచ్చునో ఆ నిబంధనలలో, సముచితమైన కేసులందు, ప్లీసిక్యూటరుచే లేక నిందితునిచే ఖర్చులు చెల్లింపబడుట చేరియుండును.

310. (1) ఏ న్యాయాధీశుడైనను, లేక మేజిస్ట్రేటు అయినను, పక్షకారులకు స్థానిక తనిఖీ తగురీతిని నోటీసునిచ్చిన తరువాత, ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యల యొక్క ఏ దశలోనైనను అపరాధము ఎచట చేయబడినట్లు చెప్పబడినదో అట్టి ఏ స్థలమును గాని, అట్టి పరిశీలన, లేక విచారణలో ఈయబడిన సాక్ష్యమును సవ్యముగా ఆకళింపుకొను నిమిత్తమై చూచుట ఆవశ్యకమని తాను అభిప్రాయపడు ఏ ఇతర స్థలమునుగాని దర్శించి తనిఖీ చేయవచ్చును; అట్టి తనిఖీయందు గమనింపబడిన ఏవేని సంబద్ధ సంగతుల జ్ఞాపనను అనావశ్యకమైన జాప్యము లేకుండ వ్యాసియుంచ వలెను.

(2) అట్టి జ్ఞాపన కేసు రికార్డులో భాగమై ఉండును, మరియు ప్లీసిక్యూటరు, ఫిర్యాది, లేక నిందితుడు, లేక కేసు తాలూకు ఎవరేని ఇతర పక్షకారు అట్టి జ్ఞాపన నకలు కావలెనని కోరుచో అట్టి నకలును అతనికి మూల్యరహితముగ ఈయవలెను.

311. ఏ న్యాయస్థానమైనను, ఈ స్మృతి క్రింది ఏదేని పరిశీలన, విచారణ, లేక ఇతర చర్యయొక్క ఏ దశయందైనను ఏ వ్యక్తినైనను సాక్షిగ సమను చేయవచ్చును, లేక హాజరులోనున్న ఏ వ్యక్తినైనను, అతడు సాక్షిగ సమనుచేయబడకపోయినప్పటికిని, పరీక్షించవచ్చును, లేక అదివరకే పరీక్షింపబడిన ఏ వ్యక్తినైనను తిరిగి పిలిపించి పున:పరీక్ష చేయవచ్చును; న్యాయస్థానము, అట్టి ఏ వ్యక్తియొక్క సాక్ష్యమైనను కేసులో న్యాయసంగతమైన నిర్ణయమునకు అత్యావశ్యకమని తనకు తోచినచో అతనిని సమనుచేసి పరీక్షించవలెను, లేక తిరిగి పిలిపించి పున:పరీక్ష చేయవలెను. ముఖ్య సాక్ష్యులను సమను చేయుటకు లేక హాజరైన వ్యక్తిని పరీక్షించుటకు అధికారము.

312. రాజ్యప్రభుత్వముచే చేయబడిన ఏవేని నియమములకు లోబడి, ఏ క్రిమినల్ న్యాయస్థానమైనను, సబబని తలచినచో, అట్టి న్యాయస్థాన సమక్షమున ఈ స్మృతి క్రింద జరుగు ఏదేని పరిశీలన విచారణ, లేక ఇతర చర్య ప్రయోజనములకై హాజరగు ఎవరేని ఫిర్యాది, లేక సాక్షియొక్క యుక్తమైన ఖర్చులను ప్రభుత్వము చెల్లించవలెనని ఉత్తరువు చేయవచ్చును. ఫిర్యాదీల మరియు సాక్ష్యుల యొక్క ఖర్చులు.

1499-20

నిందితుణ్ణి పరీక్షించుటకు అధికారము.

313. (1) ప్రతి పరిశీలనలో, లేక విచారణలో, సాక్ష్యమునందు నిందితునికి వ్యతిరేకముగ కనిపించు ఏవేని పరిస్థితులను స్వయముగ వివరించుటకు అతనికి వీలు కలిగించు నిమిత్తము, న్యాయస్థానము–

(ఏ) ఏ దశలోనైనను, నిందితునికి ముందు హెచ్చరిక చేయకుండగనే, న్యాయస్థానము ఆవశ్యకమని తలచు ప్రశ్నలను అతనిని అడుగవచ్చును.

(బీ) ప్రాసిక్యూషను సాక్ష్యములను పరీక్షించిన తరువాత మరియు ప్రతివాదము ప్రారంభించుమని నిందితుణ్ణి కోరుటకు పూర్వము కేసును గురించి అతనిని స్థూలముగ ప్రశ్నించవలెను:

అయితే, సమన్సు-కేసులో, న్యాయస్థానము నిందితుడు స్వయముగ హాజరు కానక్కరలేదనినయెడల, ఖండము (బీ) క్రింద అతనిని పరీక్షించనక్కరలేదనికూడ అనవచ్చును.

(2) నిందితుడు ఉపపరిచ్ఛేదము (1) క్రింద పరీక్షింపబడునప్పుడు అతనిచే ప్రమాణము చేయించరాదు.

(3) నిందితుడు అట్టి ప్రశ్నలకు జవాబునిచ్చుటకు నిరాకరించుట వలన గాని, వాటికి తప్పుడు జవాబులనిచ్చుట వలనగాని శిక్షకు పాత్రుడు కారాదు.

(4) నిందితుని జవాబులు అట్టి పరిశీలన, లేక విచారణలో పర్యాలోచించబడవచ్చును, అట్టి జవాబుల వెనుకరి వలన అతడు చేసినట్లు నిరూపించబడగల ఏదేని ఇతర అపరాధ విషయమున జరుగు ఏదేని ఇతర పరిశీలనలో లేక విచారణలో అతనికి అనుకూలముగ గాని, ప్రతికూలముగగాని సాక్ష్యముగ ఆ జవాబులను ఉపయోగించవచ్చును.

వాగ్రూప వాదములు మరియు వాదముల జ్ఞాపన.

314. (1) చర్యా పక్షకారెవరైనను, తన పక్షపు సాక్ష్యము ముగిసిన తరువాత, సాధ్యమైనంత శీఘ్రముగ క్లుప్తమైన వాగ్రూప వాదములను చేయవచ్చును; వాగ్రూపవాదములు ఏవేని ఉన్నచో వాటిని ముగించుటకు పూర్వము, తన కేసును బలపరచు వాదములను క్లుప్తముగ, విభిన్న శీర్షికల క్రింద, పొందుపరచుచు న్యాయస్థానమునకు జ్ఞాపనను సమర్పించవచ్చును; అట్టి ప్రతియొక జ్ఞాపన రికార్డులో భాగమై ఉండును.

(2) అట్టి ప్రతి జ్ఞాపనయొక్క నకలును ఎదిరి పక్షకారుకు అదే సమయమున ఈయవలెను.

(3) వ్రాతమూలక వాదములను ఫైలుచేయు నిమిత్తమై చర్యల వాయిదాను మంజూరుచేయుట ఆవశ్యకమనే న్యాయస్థానము, వ్రాసియుంచవలసియుండు కారణములనుబట్టి భావించిననే తప్ప, అందుకై ఆ చర్యల వాయిదాను మంజూరు చేయరాదు.

(4) న్యాయస్థానము వాగ్రూప వాదములు క్లుప్తమైనవి కావని, లేక సంబద్ధమైనవి కావని అభిప్రాయపడినచో, అట్టి వాదములను క్రమబద్ధము చేయవచ్చును.

సాక్ష్యమిచ్చుటకు నిందిత వ్యక్తికి అర్హతకలిపి ఉండుట

315. (1) క్రిమినలు న్యాయస్థాన సమక్షమున ఒక అపరాధము మోపబడిన వ్యక్తి, ప్రతివాద సాక్షిగా ఉండుటకు అర్హుడు; తనపై గాని, అదే విచారణలో తనతో అరోపణ చేయబడిన ఎవరేని వ్యక్తిపైగాని చేయబడిన ఆరోపణలు నిజము కావని రుజువు చేయు సాక్ష్యమును అతడు ప్రమాణముచేసి ఈయవచ్చును:

అయితే–

(ఏ) అతడు తనకై తాను వ్రాతమూలకముగ కోరిననే తప్ప, అతనిని సాక్షిగ పిలువరాదు;

(బీ) అతడు సాక్ష్యము ఈయకుండుట పక్షకారులలో ఎవరిచేగాని, న్యాయ స్థానముచేగాని ఏదేని విమర్శకు గురికారాదు, లేక దానివలన అతనిని గురించి గాని, అదే విచారణలో అతనితో కలిపి ఆరోపణ చేయబడిన ఎవరేని వ్యక్తిని గురించిగాని ప్రతికూల పురోభావన చేయరాదు.

(2) 98వ పరిచ్ఛేదము, లేక 107వ పరిచ్ఛేదము, లేక 108వ పరిచ్ఛేదము, లేక 109వ పరిచ్ఛేదము లేక 110వ పరిచ్ఛేదము క్రింద గాని, 9వ అధ్యాయము క్రింద గాని, 10వ అధ్యాయపు భాగము–బీ, భాగము–సీ, లేక భాగము–డీ క్రింద గాని ఏదేని క్రిమినలు న్యాయస్థానములో తనపై చర్యలు తేబడినట్టి ఎవరేని వ్యక్తి, అట్టి చర్యలలో తాను సాక్షిగ ఉందునని ముందుకు రావచ్చును:

అయితే, 108వ పరిచ్ఛేదము, 109వ పరిచ్ఛేదము, లేక 110వ పరిచ్ఛేదము క్రింది చర్యలలో అట్టి వ్యక్తి సాక్ష్యము ఈయకుండుట పక్షకారులలో ఎవరిచేగాని న్యాయస్థానముచేగాని ఏదేని విమర్శకు గురికారాదు, లేక దానివలన అతనిని గురించి గాని, అదే పరిశీలనయందు అతనితో కలిపి చర్య తీసికొనబడిన ఎవరేని ఇతర వ్యక్తిని గురించిగాని ప్రతికూల పురోభావన చేయరాదు.

వెల్లడింపుమని ప్రేరేపించుటకై ఎట్టి ఒత్తిడికి గురిచేయరాదు.

316. 306వ మరియు 307వ పరిచ్ఛేదములలోని నిబంధనల ప్రకారము తప్ప, నిందితునికి తెలిసియున్న ఏదేని విషయమును వెల్లడించుటకై లేక వెల్లడించకుండుటకై అతనిని ప్రేరేపించుటకు, ఏదేని వాగ్దానము ద్వారాగాని, బెదిరింపు ద్వారాగాని, అన్యథా గాని ఎట్టి ఒత్తిడికి అతనిని గురిచేయరాదు.

కొన్ని కేసులలో నిందితుడు హాజరుకాకున్నను పరిశీలనలను, విచారణను జరుపుటకు నిబంధన.

317. (1) ఈ స్మృతి క్రింది పరిశీలన లేక విచారణయొక్క ఏ దశలోనైనను, న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు వ్యాసియుంచవలసియుండు కారణములనుబట్టి నిందితుడు న్యాయస్థాన సమక్షమున స్వయముగ హాజరై ఉండుట న్యాయము చేకూర్చుటకు అవశ్యకము కాదనిగాని, నిందితుడు న్యాయస్థాన చర్యలకు మాటిమాటికి అంతరాయము కలిగించుచున్నాడని గాని అభిప్రాయపడినచో ఆ న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు, నిందితునికి ప్రతినిధిగా ప్లీడరు ఉన్నచో, నిందితుడు హాజరుకానక్కర లేదని, అతడు హాజరులో లేకున్నను అట్టి పరిశీలనకు లేక విచారణకు ఉపక్రమించ వచ్చును మరియు చర్యల యొక్క ఏ తరువాతి దశలోనైనను అట్టి నిందితుడు స్వయముగా హాజరుకావలెనని ఆదేశించవచ్చును.

(2) అట్టి ఏదేని కేసులో నిందితునికి ప్రతినిధిగా ప్లీడరులేనిచో లేక నిందితుడు స్వయముగ హాజరగుట ఆవశ్యకమని న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు భావించినచో, అతడు వ్యాసియుంచవలసియుండు కారణములనుబట్టి సబబని తలచినచో అట్టి పరిశీలన లేక విచారణను వాయిదా వేయవచ్చును, లేక అట్టి నిందితుని కేసును విడిగా తీసికొన వలెనని, లేక విడిగా విచారణ చేయవలెనని ఉత్తరువు చేయవచ్చును.

చర్యలు నిందితునికి అర్థముకాని యెడల ప్రక్రియ

318. నిందితుడు మతిస్థిమితములేనివాడు కాకపోయినప్పటికిని, చర్యలను అర్థము చేసికొనజాలనిచో, న్యాయస్థానము పరిశీలనకు లేక విచారణకు ఉపక్రమించ వచ్చును; ఉన్నత న్యాయస్థానము కానట్టి న్యాయస్థానము విషయములో అట్టి చర్యలలో దోషస్థాపన జరుగుచో, కేసు పరిస్థితులను గూర్చిన నివేదికతో ఆ చర్యలను ఉన్నత న్యాయస్థానమునకు పంపవలెను మరియు ఉన్నత న్యాయస్థానము దానిని గురించి తాను సబబని తలచు ఉత్తరువును చేయవలెను.

అపరాధము చేసినవారిని తోము ఇతర వ్యక్తులపై చర్య తీసికొనుటకు అధికారము.

319. (1) అపరాధమును గురించిన ఏదేనిపరిశీలన లేక విచారణానుక్రమములో నిందితుడుకానట్టి ఏ వ్యక్తియైనను నిందితునితో కలిపి విచారణ చేయదగిన ఏదేని అపరాధమును చేసియుండినట్లు సాక్ష్యమునుబట్టి గోచరించినయెడల, న్యాయస్థానము అట్టి వ్యక్తి చేసియుండినట్లు గోచరించిన అపరాధమునకు అతనిపై చర్యలు తీసికొనవచ్చును.

(2) అట్టి వ్యక్తి న్యాయస్థానమునకు హాజరుకాకుండినయెడల, పైన చెప్పిన ప్రయోజనమునకై కేసు పరిస్థితులనుబట్టి అతనిని అరెస్టు చేయవచ్చును, లేక సమను చేయవచ్చును.

(3) అరెస్టు చేయబడిగాని సమను చేయబడిగాని కాకపోయినను, న్యాయస్థానములో హాజరైయున్న ఏ వ్యక్తినైనను, అతడు చేసియుండినట్లు గోచరించిన అపరాధమును గురించి పరిశీలన, లేక విచారణ జరుపు నిమిత్తము అట్టి న్యాయస్థానము అతనిని నిరోధించి ఉంచవచ్చును.

(4) న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏ వ్యక్తిపైనైనను చర్య తీసికొనునెడల, అప్పుడు–

(ఏ) అట్టి వ్యక్తి విషయమున చర్యలను క్రొత్తగా తిరిగి ప్రారంభించి, సాక్ష్యములను తిరిగి ఆకర్షించవలెను;

(బీ) ఖండము (ఏ) యొక్క నిబంధనలకు లోబడి, పరిశీలన, లేక విచారణ ఏ అపరాధ విషయమున ప్రారంభింపబడెనో ఆ అపరాధమును న్యాయస్థానము సంజ్ఞానము చేసినప్పుడు అట్టి వ్యక్తి ఒక నిందితుడైయుండిన ఎట్లో అట్లే ఆ కేసు ముందుకు సాగవచ్చును.

అపరాధములను రాజీచేసికొనుట. 1860 లోని 45వ చట్టము.

320. (1) భారత శిక్షాస్మృతి యొక్క పరిచ్ఛేదముల క్రింద శిక్షింపదగిన అపరాధమునై ఈ క్రింది పట్టికయొక్క మొదటి రెండు గడులలో నిర్దిష్టపరచబడిన వాటిని ఆ పట్టికయొక్క మూడవ గడిలో పేర్కొనబడిన వ్యక్తులు రాజీ చేసికొనవచ్చును:–

పట్టిక

అపరాధము	భారతశిక్షాస్మృతిలోని వర్తించదగిన పరిచ్ఛేదము	అపరాధమును రాజీ చేసికొనదగు వ్యక్తి
(1)	(2)	(3)
మత విషయకముగ ఎవరేని వ్యక్తి మనస్సును నొప్పించవలెనను బుద్ధిపూర్వక ఉద్దేశముతో మాటలనుట, మొదలగునవి.	298	మత విషయకముగ ఎవరి మనస్సును నొప్పించుటకు ఉద్దేశింపబడినదో ఆ వ్యక్తి
ఘాతను కలిగించుట	323, 334	ఘాత ఎవరికి కలిగింపబడినదో ఆ వ్యక్తి.
ఏ వ్యక్తినైనను అక్రమముగ అవరోధించుట లేక పరిరోధించుట	341, 342	అవరోధింపబడిన, లేక పరిరోధింపబడిన వ్యక్తి.

అపరాధము	భారతశిక్షా స్మృతిలోని వర్ణించదగిన పరిచ్ఛేదము	అపరాధమును రాజీ చేసికొనదగు వ్యక్తి
(1)	(2)	(3)
దౌర్జన్యము, లేక ఆపరాధిక బలప్రయోగము	352, 355 358	దౌర్జన్యమునకు లేక ఆపరాధిక బలప్రయోగమునకు గురియైన వ్యక్తి
దుశ్చేష్ట–కలిగించబడిన నష్టము, లేక చెరుపు కేవలము ప్రైవేటు వ్యక్తికి కలిగిన నష్టము, లేక చెరుపుఐనప్పుడు.	426, 427	నష్టము, లేక చెరుపు ఎవరికి కలిగింపబడినదో ఆ వ్యక్తి
ఆపరాధిక అక్రమ ప్రవేశము.	447	అక్రమ ప్రవేశము చేయ బడిన ఆస్తి ఎవరి స్వాధీనములో నున్నదో ఆ వ్యక్తి
ఇంట అక్రమ ప్రవేశము.	448	డిట్టో
సేవా కాంట్రాక్టు యొక్క ఆపరాధిక భంగము.	491	అపరాధిఎవరితో కాంట్రాక్టు చేసికొనినాడో ఆ వ్యక్తి
వ్యభిచారము.	497	ఆ స్త్రీ యొక్క భర్త.
వివాహిత స్త్రీని ఆపరాధిక ఉద్దేశముతో ఆశ చూపి రప్పించుకొనుట లేక తీసికొనివెళ్లుట లేక నిరోధములో ఉంచుట.	498	డిట్టో
పరువునష్టము – ఉపపరిచ్ఛేదము (2) క్రింది పట్టిక యొక్క మొదటి గడిలో భారత శిక్షా స్మృతి యొక్క 500వ పరిచ్ఛేదమునకు ఎదురుగ నిర్దిష్టపరచబడినటి్ట కేసులు తప్ప.	500	పరువునష్టము కలిగింప బడిన వ్యక్తి
పరువునష్టము కలిగించునదని ఎరిగియున్న విషయమును ముద్రించుట, లేక నగిషీచెక్కుట.	501	డిట్టో
పరువునష్టమును కలిగించు విషయమును కలిగి నట్టిదని ముద్రింపబడిన లేక నగిషీ చెక్కబడిన వస్తువును, దానియందు అట్టి విషయము ఉన్నదని ఎరిగియుండి విక్రయించుట.	502	డిట్టో
శాంతి భంగము కలిగించుటకు ఉద్దేశింపబడిన అవమానము.	504	అవమానింపబడిన వ్యక్తి.
ఆపరాధికమగు జడిపించడము – ఆ అపరాధము ఏడు సంవత్సరముల వరకు కారావాసముతో శిక్షింపబడదగినదైనప్పుడు తప్ప.	506	జడిపింపబడిన వ్యక్తి
ఒక వ్యక్తి దైవాగ్రహమునకు గురిచేయబడునని అతనిని నమ్మించుట ద్వారా చేయబడినకార్యము.	508	అపరాధమునకుగురియైన వ్యక్తి.

(2) భారత శిక్షాస్మృతి యొక్క పరిచ్ఛేదముల క్రింద శిక్షింపదగిన అపరాధములై ఈ క్రింది పట్టిక యొక్క మొదటి రెండు గదులలో నిర్దిష్టపరచబడిన వాటిని, ఏ న్యాయస్థాన సమక్షమున అట్టి అపరాధమును గురించిన అభియోగము జరుగుచున్నదో ఆ న్యాయస్థానపు అనుమతితో, ఆ పట్టిక యొక్క మూడవ గడిలో పేర్కొనబడిన వ్యక్తులు రాజీచేసికొనవచ్చును:-

పట్టిక

అపరాధము	భారతశిక్షాస్మృతిలోని వర్ణింపదగిన పరిచ్ఛేదము	అపరాధమును రాజీ చేసుకొనదగు వ్యక్తి
(1)	(2)	(3)
అపాయకర ఆయుధముల, లేక సాధనముల ద్వారా స్వచ్ఛందముగ ఘాతను కలిగించుట.	324	ఘాత ఎవరికి కలిగింప బడినదో ఆ వ్యక్తి
స్వచ్ఛందముగ దారుణమైన ఘాతనుకలిగించుట.	325	డిటో
తీవ్ర ఆకస్మిక ప్రకోపనమునకు గురియై స్వచ్ఛందముగ దారుణమైన ఘాతనుకలిగించుట.	335	డిటో
మనుష్యుల ప్రాణమునకుగాని, ఇతరుల శరీరమునకుగాని అపాయము కలుగునంతటి తొందరపాటుతోను నిర్లక్ష్యముతోను ఏదేని కార్యమును చేయుట ద్వారా ఘాతను కలిగించుట.	337	డిటో
మనుష్యుల ప్రాణమునకుగాని, ఇతరులశరీరమునకుగాని అపాయము కలుగునంతటి తొందరపాటుతోను నిర్లక్ష్యముతోను ఏదేని కార్యమును చేయుట ద్వారా దారుణమైన ఘాతనుకలిగించుట.	338	డిటో
మూడు లేక అంతకంటె ఎక్కువ దినములపాటు ఏ వ్యక్తినైనను అక్రమముగ పరిరోధించుట.	343	పరిరోధింపబడిన వ్యక్తి
పది లేక అంతకంటె ఎక్కువ దినములపాటు అక్రమముగ పరిరోధించుట.	344	డిటో
అక్రమముగ ఏ వ్యక్తినైనను రహస్య ప్రదేశమున పరిరోధించుట.	346	డిటో
స్త్రీకి లజ్జాభంగము కలిగించు ఉద్దేశముతో ఆమెపై దౌర్జన్యము లేక ఆపరాధిక బలప్రయోగము చేయుట.	354	దౌర్జన్యమునకు లేక ఆపరాధిక బలప్రయోగమునకు గురియైన స్త్రీ.
ఒక వ్యక్తిని అక్రమముగ పరిరోధించు ప్రయత్నములో దౌర్జనము లేక ఆపరాధిక బలప్రయోగము చేయుట.	357	దౌర్జన్యమునకు లేక బలప్రయోగమునకుగురియైన వ్యక్తి.

అపరాధము	భారతశిక్షాస్మృతిలోని వర్ణింపదగిన పరిచ్ఛేదము	అపరాధమును రాజీ చేసుకొనదగు వ్యక్తి
(1)	(2)	(3)
దొంగతనము – దొంగిలింపబడిన ఆస్తి విలువ రెండు వందలయేబది రూపాయలకు మించని యెడల.	379	దొంగిలింపబడిన ఆస్తి యొక్క సొంతదారు.
యజమాని యొక్క స్వాధీనములోని ఆస్తిని గుమాస్తా, లేక సేవకుడు దొంగతనముచేయుట– దొంగిలింపబడిన ఆస్తి విలువ రెండువందలయేబది రూపాయలకు మించనియెడల.	381	డిటో
ఆస్తిని నిజాయితీ లేకుండ దుర్వినియోగము చేయుట.	403	దుర్వినియోగపరచబడిన ఆస్తియొక్క సొంతదారు.
ఆపరాధిక న్యాసభంగము – ఆస్తి విలువ రెండు వందలయేబది రూపాయలకు మించనియెడల.	406	ఏ ఆస్తి విషయమున న్యాసభంగము కావింపబడినదో ఆ ఆస్తియొక్క సొంతదారు.
వాహకుడు, రేవు గిడ్డంగి పాలకుడు మొదలగువారు చేయు ఆపరాధిక న్యాసభంగము – ఆస్తి విలువ రెండు వందలయేబది రూపాయలకు మించనియెడల.	407	డిటో
గుమాస్తా లేక, సేవకుడు చేయు ఆపరాధిక న్యాసభంగము – ఆస్తివిలువ రెండు వందల యేబది రూపాయలకు మించనియెడల.	408	డిటో
దొంగిలింపబడిన ఆస్తియని ఎరిగియుండియు దానిని నిజాయితీ లేకుండ స్వీకరించుట – దొంగిలింపబడిన ఆస్తి విలువ రెండు వందలయేబది రూపాయలకు మించనియెడల.	411	దొంగిలింపబడిన ఆస్తి యొక్క సొంతదారు.
దొంగిలింపబడిన ఆస్తియని ఎరిగియుండియు దానిని దాచుటలో లేక వ్యయనము చేయుటలో సహాయపడుట – దొంగిలింపబడిన ఆస్తివిలువ రెండు వందలయేబది రూపాయలకు మించనియెడల.	414	డిటో
దగాచేయుట.	417	దగాచేయబడిన వ్యక్తి
శాసనరీత్యాగాని, శాసనబద్ధమైన కాంట్రాక్టు రీత్యాగాని అపరాధి ఎవరి హితమునుకాపాడుటకు బాధ్యుడైయున్నాడో ఆ వ్యక్తిని దగాచేయుట.	418	డిటో

అపరాధము	భారతశిక్షాస్మృతిలోని వర్ణింపదగిన పరిచ్ఛేదము	అపరాధమును రాజీ చేసుకొనదగు వ్యక్తి
(1)	(2)	(3)
ప్రతిరూపణము ద్వారా దగాచేయుట.	419	దగాచేయబడిన వ్యక్తి.
దగాచేసి నిజాయితీ లేకుండ ఆస్తిని అందజేయించుట లేక విలువగల సెక్యూరిటీని రూపొందించుట, మార్పించుట లేక నాశనము చేయుట.	420	డిట్టో
ఋణదాతలకు పంచి పెట్టబడకుండా చేయుటకై ఆస్తి మొదలగు వాటిని కపటముతో తొలగించుట, లేక దాచుట.	421	తద్వారా నష్టపడెడు ఋణదాతలు.
అపరాధికి రావలసిన ఋణమును లేక క్లయిమును కపటముతో అతని ఋణదాతలకు లభ్యము కాకుండునట్లు చేయుట.	422	డిట్టో
ప్రతిఫలమును గురించి తప్పుడు కథనముగల బదిలీ పత్రమును కపటముతో నిష్పాదించుట.	423	తద్వారా నష్టపడెడు వ్యక్తి.
ఆస్తిని కపటముతో తొలగించుట లేక దాచుట.	424	డిట్టో
పదిరూపాయలు లేక అంతకుమించిన విలువగల జంతువును చంపుట, లేక వికలాంగపరచుట ద్వారా చేసిన దుశ్చేష్ట.	428	జంతువుయొక్క సొంతదారు
ఎంత విలువగలవైనను పశువులు మొదలగు వాటిని, లేక యేబది రూపాయలు లేక అంతకు మించిన విలువగల ఏదేని ఇతర జంతువును చంపుట, లేక వికలాంగపరచుట ద్వారా చేసిన దుశ్చేష్ట.	429	పశువు, లేక జంతువు యొక్క సొంతదారు.
నీటిపారుదల నిర్మాణమునకు హానికలిగించుట ద్వారాగాని, నీటిని అక్రమముగ మళ్ళించుట ద్వారాగాని చేసిన దుశ్చేష్ట – కలిగించబడిన నష్టము, లేక చెరుపు కేవలము ప్రైవేటువ్యక్తికి కలిగిన నష్టము, లేక చెరుపుఐనప్పుడు.	430	నష్టము, లేక చెరుపు ఎవరికి కలిగింపబడినదో ఆ వ్యక్తి.
కారావాసముతో శిక్షింపదగు (దొంగతనము కానట్టి) అపరాధమును చేయుటకుగాను ఇంట–అక్రమ ప్రవేశము.	451	అక్రమ ప్రవేశము చేయబడిన ఇల్లు ఎవరి స్వాధీనమునందున్నదో ఆ వ్యక్తి
తప్పుడు వ్యాపార లేక స్వామ్య చిహ్నమును ఉపయోగించుట.	482.	అట్లు ఉపయోగించుట ద్వారానష్టము, లేక హాని ఎవరికి కలిగింపబడినదో ఆ వ్యక్తి.

అపరాధము	భారతశిక్షా స్మృతిలోని వర్ణింపదగిన పరిచ్ఛేదము	అపరాధమును రాజీ చేసుకొనదగు వ్యక్తి
(1)	(2)	(3)
వేరొకరు ఉపయోగించు వ్యాపార లేక స్వామ్య చిహ్నమును నకిలీగా చేయుట.	483	ఎవరి వ్యాపార, లేక స్వామ్య చిహ్నము నకిలీగా చేయబడినదో ఆ వ్యక్తి.
నకిలీ స్వామ్య చిహ్నముగల సరుకులను ఎరిగి యుండియు విక్రయించుట, లేక విక్రయమునకై పెట్టుట, లేక విక్రయము కొరకు, లేక వినిర్మాణము నిమిత్తము స్వాధీనము నందుంచు కొనుట.	486	డిట్టో
భర్త జీవించియుండగా భార్యగాని భార్య జీవించి యుండగా భర్తగాని మరల వివాహమాడుట.	494	అట్లు వివాహముచేసికొను వ్యక్తి యొక్క భర్త లేక భార్య.
రాష్ట్రపతి, లేక ఉపరాష్ట్రపతి, లేక రాజ్య గవర్నరు, లేక సంఘ రాజ్యక్షేత్ర పాలకుడు లేక మంత్రికి అతని పట్లకు కృత్యముల నిర్వహణలో అతని నడవడిని గూర్చి కలుగజేయ బడిన పరువు నష్టము – పట్లకు ప్రాసి క్యూటరుచే చేయబడిన ఫిర్యాదుపై తేబడిన దైనప్పుడు.	500	పరువు నష్టమునకు గురి యైన వ్యక్తి.
స్త్రీకి సిగ్గుచేటుకావలెనని ఉద్దేశింపబడిన మాటలనుట, లేక ధ్వనులను చేయుట, లేక అట్టి సైగలనుచేయుట, లేక ఏదేని వస్తువును ప్రదర్శించుట, లేక స్త్రీ ఏకాంతముగ నున్నప్పుడు అచటికి చొరబడుట.	509	ఎవరిని అవమానించుటకు ఉద్దేశింపబడినదో, లేక ఎవరు ఏకాంతముగ నున్నప్పుడు అచ్చోటికి చొర బడుట జరిగినదో ఆ స్త్రీ

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధము రాజీచేసికొనదగినదైనప్పుడు, అట్టి అపరాధ దుష్ప్రేరణను లేక అట్టి అపరాధ ప్రయత్నమును (అట్టి ప్రయత్నమే అపరాధమగునప్పుడు) అదే రీతిగా రాజీ చేసికొనవచ్చును.

(4) (ఏ). ఈ పరిచ్ఛేదము క్రింద ఒక అపరాధమును రాజీచేసికొనుటకు అన్యథా సమర్థత కలిగియుండెడి వ్యక్తి పదునెనిమిది సంవత్సరములలోపు వయస్సు వాడైనలేక జడుడైన లేక, ఉన్మత్తుడైన ఉన్నప్పుడు అతని తరఫున కాంట్రాక్టు చేయుటకు సమర్థతగల ఏ వ్యక్తియైనను, న్యాయస్థానపు అనుమతితో, అట్టి అపరాధమును రాజీ చేసికొనవచ్చును.

(బీ) ఈ పరిచ్ఛేదము క్రింద ఒక అపరాధమును రాజీచేసికొనుటకు అన్యథా 1908 లోని సమర్థతకలిగియుండెడి వ్యక్తి మరణించినప్పుడు అట్టి వ్యక్తికి, సివిలు ప్రక్రియా 5వ చట్టము. స్మృతి, 1908 లోని నిర్వచనము ప్రకారము శాసనిక ప్రతినిధియగు నతడు న్యాయ స్థానపు సమ్మతితో, అట్టి అపరాధమును రాజీచేసికొనవచ్చును.

1499-21

(5) నిందితుడు విచారణకు పంపబడినప్పుడు, లేక అతనిపై దోషస్థాపన చేయబడి అపీలు నడుచుచున్నప్పుడు, అతడు ఏ న్యాయస్థానమునకు విచారణకు పంపబడినాడో ఆ న్యాయస్థానము యొక్క, లేక, సందర్భానుసారముగ, అపీలు ఆకర్ణన చేయవలసిన న్యాయస్థానము యొక్క, అనుజ్ఞ లేకుండ, ఆ అపరాధ విషయమున రాజీ ఏర్పాటును దేనినైనను అనుమతించరాదు.

(6) 401వ పరిచ్ఛేదము క్రింద తన పునరీక్షణాధికారములను వినియోగించుచు వ్యవహరించుచున్నట్టి ఉన్నతన్యాయస్థానముగాని, సెషన్సు న్యాయస్థానముగాని ఏదేని అపరాధము విషయమున ఈ పరిచ్ఛేదము క్రింద రాజీచేసికొనుటకు సమర్థతగల ఏ వ్యక్తికైనను అట్లు రాజీచేసుకొనుటకు అనుమతి ఈయవచ్చును.

(7) నిందితుడు పూర్వ దోషస్థాపన కారణముగ అపరాధ విషయమున హెచ్చింపు శిక్షకుగాని, వేరే రకపు శిక్షకుగాని పాత్రుడైయుండినచో ఆ అపరాధ విషయమున రాజీచేసికొనరాదు.

(8) ఈ పరిచ్ఛేదము క్రింద జరుగు రాజీ ఏర్పాటు, ఆ అపరాధ విషయమున ఎవరితో రాజీ జరిగినదో ఆ నిందితునిం దోషముక్తుని చేయు ప్రభావమును కలిగి యుండును.

(9) ఈ పరిచ్ఛేదపు నిబంధనల ప్రకారము తప్ప ఏ అపరాధ విషయమునను రాజీ చేసికొనరాదు.

అభియోగమును ఉపసంహరించు కొనుట.

321. కేసు నడుపు పబ్లికుప్రాసిక్యూటరు లేక సహాయక పబ్లికుప్రాసిక్యూటరు తీర్పు చెప్పబడుటకు పూర్వము ఎప్పుడైనను, న్యాయస్థానపు సమ్మతితో ఏ వ్యక్తిపై నైనను ఉన్న అభియోగమును సాధారణముగగాని అతనిపై విచారణ జరుగుచున్న అపరాధములలో ఏదైన ఒక దాని విషయములో లేక అంతకెక్కువ అపరాధముల విషయములోగాని ఉపసంహరించవచ్చును; మరియు అట్టి ఉపసంహరణ జరిగిన మీదట,-

(ఏ) అది ఆరోపణను రూపొందించుటకు పూర్వము చేయబడినచో, అట్టి అపరాధము, లేక అపరాధముల విషయమున నిందితునిం ఉన్మోచితుని చేయవలెను;

(బీ) అది ఆరోపణ రూపొందించిన తరువాత చేయబడినచో లేక ఈ సంహితి క్రింద ఆరోపణ ఏదియు ఆవశ్యకము కానప్పుడు, అట్టి అపరాధము, లేక అపరాధముల విషయమున అతనినీ దోషముక్తుని చేయవలెను:

అయితే, అట్టి అపరాధము-

(i) సంఘ కార్యపాలకాధికారము విస్తరించు విషయమునకు సంబంధించిన ఏదేని శాసన ఉల్లంఘన అగునెడల, లేక

1946 లోని 25వ చట్టము. (ii) ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బంది చట్టము, 1946 క్రింద ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బంది దర్యాప్తు జరిపియుండినయెడల; లేక

(iii) కేంద్ర ప్రభుత్వమునకు చెందిన ఏదేని ఆస్తియొక్క దుర్వినియోగము, నాశము, లేక చెరుపుతో కూడియున్నదైనయెడల, లేక

(iv) కేంద్రప్రభుత్వ సేవలోనున్న వ్యక్తి తన అధికారిక కర్తవ్య నిర్వహణములో వ్యవహరించునప్పుడు లేక అట్లు తాత్పర్యమగునట్లు వ్యవహరించు నపుడు చేసియుండినయెడల,

మరియు కేసును నడుపు ప్రాసిక్యూటరు కేంద్ర ప్రభుత్వముచే నియమింప బడియుండనియెడల, అతడు, అట్లు చేయుటకు కేంద్రప్రభుత్వముచే అనుమతింప బడిననే తప్ప, అభియోగమును ఉపసంహరించుటకై సమ్మతిని ఈయవలసినదిగా న్యాయ స్థానమును కోరరాదు; న్యాయస్థానము సమ్మతినిచ్చుటకు పూర్వము, అభియోగమును ఉపసంహరించుటకు కేంద్ర ప్రభుత్వముచే మంజూరు చేయబడిన అనుమతి పత్రమును తన సమక్షమున దాఖలు చేయవలసినదిగా ప్రాసిక్యూటరును ఆదేశించవలెను.

మేజిస్ట్రేటు పరిష్కారము చేయజాలని కేసులలో ప్రక్రియ.

322. (1) అపరాధ విషయమున ఏదేని జిల్లాలో మేజిస్ట్రేటు సమక్షమున జరుగుచున్న ఏదేని పరిశీలన లేక విచారణానుక్రమములో అతనికి–

(ఏ) కేసును విచారణ జరుపుటకుగాని, దానిని విచారణకు పంపుటకుగాని తనకు అధికారిత లేదని, లేక

(బీ) ఆ కేసు జిల్లాలోని మరొక మేజిస్ట్రేటుచే విచారణ జరుపబడవలసినట్టిదని లేక విచారణకు పంపబడవలసినట్టిదని, లేక

(సీ) ఆ కేసు ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుచే విచారణ జరుపబడవలసి యుండునని,

పురోభావన చేయుటకు ఆధారమునిచ్చు సాక్ష్యము కాన్పించినచో,

అతడు చర్యలను నిలుపుదలచేసి, ఆ కేసు స్వభావమును విశదపరచు కున్నప్రమాణ రిపోర్టుతో, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకుగాని, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు ఆదేశించునట్టి అధికారితగల ఇతర మేజిస్ట్రేటుకుగాని ఆ కేసును సమర్పించవలెను.

(2) ఆ కేసు ఎవరికి సమర్పింపబడినదో ఆ మేజిస్ట్రేటు, అట్లు అధికారము పొంది యుండినచో, ఆ కేసును తానే విచారణ చేయవచ్చును, లేక అధికారితను కలిగియుండి తనకు అధీనస్థుడైన ఏ మేజిస్ట్రేటుకైనను నిర్దేశించవచ్చును, లేక సందితుణ్ణి విచారణకు పంపవచ్చును.

పరిశీలన లేక విచారణ ప్రారంభమైన తరువాత కేసు విచారణకు అప్పగించబడవలసినట్టిదని మేజిస్ట్రేటు నిశ్చయించినప్పుడు ప్రక్రియ.

323. ఒక అపరాధమును గూర్చి మేజిస్ట్రేటు సమక్షమున జరుగు ఏదేని పరిశీలనలో లేక విచారణలో, తీర్పుపై సంతకము చేయుటకు పూర్వము చర్యల యొక్క ఏ దశలోనైనను ఆ కేసు సెషను న్యాయస్థానముచే విచారణ జరుపబడవలసినట్టిదని ఆ మేజిస్ట్రేటుకు తోచినచో, అతడు ఇందలి పూర్వ నిబంధనల క్రింద ఆ కేసును ఆ న్యాయస్థానమునకు అప్పగించవలెను: అటుపై 18వ అధ్యాయము యొక్క నిబంధనలు అట్లు అప్పగించబడిన కేసుకు వర్తించును.

నానెములకు, స్థంపు శాసనమునకు లేక ఆస్తికి సంబంధించిన అపరాధములకై పూర్వము దోషస్థాపితులైన వ్యక్తుల విచారణ.

324. (1) భారత శిక్షాస్మృతి యొక్క 12వ అధ్యాయము, లేక 17వ అధ్యాయము క్రింద మూడు సంవత్సరములు లేక అంతకెక్కువ కాలావధిక కారావాసముతో శిక్షార్హమైన అపరాధమునకు దోషస్థాపితుడైన వ్యక్తిపై ఆ అధ్యాయములలో దేని క్రిందనైనను మూడు సంవత్సరములు లేక అంతకెక్కువ కాలావధిక కారావాసముతో శిక్షార్హమైన ఏ అపరాధమైనను మరల మోపబడియుండి, ఎవరి సమక్షమున కేసు నడుచుచున్నదో ఆ మేజిస్ట్రేటు అట్టి వ్యక్తి ఆ అపరాధమును చేసియుండెనని పురోభావన చేయుటకు ఆధారము కలదని అభిప్రాయపడినయెడల, ఆ కేసును విచారణ చేయుటకు ఆ మేజిస్ట్రేటు సమర్థతకలిగియుండి సందితుడు దోషస్థాపితుడైనచో తానే సరిపోవునంత దండనోత్తరువును ఈయగలనని అభిప్రాయ పడిననే తప్ప, అతడు విచారణకై సందితుణ్ణి ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు వద్దకు పంపవలెను లేక సెషను న్యాయస్థానమునకు అప్పగించవలెను.

(2) ఏ వ్యక్తినైనను ఉపపరిచ్ఛేదము (1) క్రింద విచారణకై ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు వద్దకు పంపినప్పుడు, లేక సెషను న్యాయస్థానమునకు అప్పగించినప్పుడు, అదే పరిశీలనలో, లేక విచారణలో అతనితో కలిపి అపరాధము మోపబడిన ఏ ఇతరవ్యక్తినైనను మేజిస్ట్రేటు 239వ పరిచ్ఛేదము క్రిందగాని, సందర్భాను సారముగ, 245వ పరిచ్ఛేదము క్రిందగాని ఉన్మోచితుని చేసిననే తప్ప, అదే విధముగ ఆ ఇతర వ్యక్తిని కూడ పంపవలెను లేక అప్పగించవలెను.

మేజిస్ట్రేటు సరిపోవునంత కఠిన దండనోత్తరువును ఈయజాలనప్పుడు ప్రక్రియ.

325. (1) ప్రాసిక్యూషను సాక్ష్యమును, నిందితుని సాక్ష్యమును ఆకర్ణించిన తరువాత, నిందితుడు దోషియనియు విధింపబడకు తనకు అధికారముగల దానికన్న వేరు రకపు, లేక అంతకెక్కువ కఠిన శిక్షను అతడు అనుభవించవలసియుండుననియు, మేజిస్ట్రేటు అభిప్రాయపడినప్పుడెల్లను, లేక తాను రెండవతరగతి మేజిస్ట్రేట్నయుండి 106వ పరిచ్ఛేదము క్రింద బాండును నిష్పాదించవలసినదిగా నిందితుని కోరవలసి యుండుననియు అభిప్రాయపడినపుడెల్లను, అతడు ఆ అభిప్రాయమును వ్రాసియుంచి తాను ఎవరికి అధీనస్థుడ్నైయున్నాడో ఆ ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు ఆ చర్యలను సమర్పించి నిందితుణ్ణి దానితోపాటు పంపవచ్చును.

(2) ఒకరికన్న ఎక్కువ మంది నిందితులు కలిపి విచారణ చేయబడుచుండి అట్టి నిందితులలో ఎవరి విషయమునన్నైనను ఉపపరిచ్ఛేదము (1) క్రింద చర్యకు ఉపక్రమించుట అవశ్యకమని మేజిస్ట్రేటు తలచినప్పుడు, తన అభిప్రాయములో దోషులైన నిందితులందరిని అతడు ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు వద్దకు పంపవలెను.

(3) చర్యలు సమర్పించబడిన ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు తాను సబబని తలచినచో, పక్షకారులను పరీక్షించవచ్చును; ఆ కేసులో అదివరకే సాక్ష్యమునిచ్చిన ఏ సాక్షినైనను తిరిగి పిలిపించి పరీక్షించవచ్చును, మరియు ఏదేని అదనపు సాక్ష్యమును కోరవచ్చును, తీసికొనవచ్చును; అతడు ఆ కేసులో తాను సబబని తలచునట్టియు, శాసనము ననుసరించియుండునట్టియు తీర్పును, దండనోత్తరువును, లేక ఉత్తరువును ఈయవలెను.

ఒక మేజిస్ట్రేటుచే కొంత వరకు మరొక మేజిస్ట్రేటుచే కొంత వరకు వ్రాసియుంచబడిన సాక్ష్యమునై దోషస్థాపన లేక విచారణకై అప్పగించుట.

326. (1) ఏదేని పరిశీలనలో, లేక విచారణలో సాక్ష్యమునంతనుగాని, అందలి ఏదేని భాగమునుగాని ఆకర్ణించి వ్రాసియుంచిన తరువాత ఎవరేని న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు తద్విషయమున అధికారితను వినియోగించుట అంతమ్మై, అట్టి అధికారితను కలిగియుండి దానిని వినియోగించు మరొక న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు తన ఉత్తరాధికారిగా వచ్చినపుడెల్లను, అట్టు ఉత్తరాధికారియైన న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు అట్టు తన పూర్వాధికారిచే, వ్రాసియుంచబడిన, లేక కొంత వరకు తన పూర్వాధికారిచే వ్రాసియుంచబడి కొంత వరకు తనచే వ్రాసియుంచబడిన సాక్ష్యమునై వ్యవహరించవచ్చును:

అయితే, ఉత్తరాధికారియైన న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు ఎవరి సాక్ష్యము అదివరకే వ్రాసియుంచబడియుండెనో ఆ సాక్ష్యులలో ఎవరినైనను అదనముగా పరీక్షించుట న్యాయముచేకూర్చుటకు ఆవశ్యకమని అభిప్రాయపడినచో, అతడు అట్టి ఏ సాక్షినైనను తిరిగి సమనుచేయవచ్చును, మరియు తాను అనుమతించునట్టి అదనపు పరీక్ష, అడ్డు పరీక్ష మరియు పున:పరీక్ష ఏదేని ఉన్నచో, అది అయిన తరువాత, ఆ సాక్షిని పంపివేయవలెను.

(2) ఏదేని కేసు ఈ సంహితి యొక్క నిబంధనల క్రింద ఒక న్యాయాధీశుని నుండి మరియొక న్యాయాధీశునకు లేక ఒక మేజిస్ట్రేటు నుండి మరొక మేజిస్ట్రేటుకు బదిలి చేయబడినప్పుడు, ఉపపరిచ్ఛేదము (1) భావములో, ఎవరినుండి బదిలీ అయినదో వారు తద్విషయమున అధికారితను వినియోగించుట అంతమ్మైనట్లును ఎవరికి బదిలీ అయినదో వారు ఉత్తరాధికారిగా వచ్చినట్లును భావించవలెను.

(3) ఈ పరిచ్ఛేదములోనిదేదియు, సంక్షిప్త విచారణలకుగాని, 322వ పరిచ్ఛేదము క్రింద చర్యలు నిలుపుదల చేయబడినట్టి, లేక 325వ పరిచ్ఛేదము క్రింద పై మేజిస్ట్రేటుకు చర్యలు సమర్పింపబడిన కేసులకుగాని, వర్తించదు.

న్యాయస్థానము బహిరంగముగా ఉండుట.

327. (1) ఏ స్థలములో ఏదేని అపరాధమును గూర్చిన పరిశీలన, లేక విచారణ జరుపు నిమిత్తమై ఏదేని క్రిమినలు న్యాయస్థానము సమావేశమగునో ఆ స్థలమును బహిరంగ న్యాయస్థానముగా భావించవలెను, అందులో పట్టుటకు వీలున్నంత మంది ప్రజలకు సామాన్యముగా ప్రవేశము ఉండును:

అయితే, అధ్యక్షత వహించు న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు, తాను సబబని తలచినచో, ఏదేని ప్రత్యేకమైన కేసుయొక్క పరిశీలన లేక విచారణలో ఏ దశయందైనను ప్రజలందరిని గాని, ఎవరేని ప్రత్యేక వ్యక్తినిగాని న్యాయస్థానముచే ఉపయోగింపబడు గదిలో లేక భవనములో ప్రవేశించరాదనిగాని, అందు ఉండరాదని గాని, నిలచిపోరాదనిగాని ఉత్తరువు చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని, మానభంగమును గూర్చి లేక భారత శిక్షాస్మృతిలోని 376వ పరిచ్ఛేదము, 376ఏ పరిచ్ఛేదము, 376బీ పరిచ్ఛేదము, 376సీ పరిచ్ఛేదము, లేక 376డీ పరిచ్ఛేదము క్రింది అపరాధమును గూర్చిన పరిశీలన మరియు విచారణను గుట్టుగా జరుపవలెను:

అయితే, అధ్యక్షత వహించు న్యాయాధీశుడు, తాను సబబని తలచినచో లేక పక్షకారులలో ఎవరైనను దరఖాస్తు పెట్టుకొనినమీదట, న్యాయస్థానము ఉపయోగించుచున్న గది లేక భవనములో ప్రవేశించుటకు, లేక ఉండుటకు, లేక నిలిచి పోవుటకు ఎవరేని ప్రత్యేక వ్యక్తికి అనుమతినీయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఏవేని చర్యలు జరుపబడినయెడల, ఏవేని అట్టి చర్యలకు సంబంధించిన ఏ విషయమును గాని ఏ వ్యక్తియైనను, న్యాయస్థానము యొక్క పూర్వానుమతితో తప్ప ముద్రించుట, లేక ప్రచురించుట శాసనసమ్మతముకాదు.

అధ్యాయము 25.

మతిస్థిమితములేని నిందిత వ్యక్తులను గూర్చిన నిబంధనలు.

నిందితుడు ఉన్మత్తుడైన సందర్భములో ప్రక్రియ.

328. (1) పరిశీలనను జరుపు మేజిస్ట్రేటుకు, ఎవరిపై పరిశీలన జరుపబడుచున్నదో ఆ వ్యక్తి మతిస్థిమితములేని వాడనియు; అందువలన ప్రతివాదమును చేసికొనజాలడనియు విశ్వసించుటకు కారణము ఉన్నప్పుడు, అట్టి వ్యక్తి మతిస్థిమితము లేనివాడా అను సంగతిని గూర్చి ఆ మేజిస్ట్రేటు పరిశీలన జరుపవలెను; అట్టి ప్రశ్నని జిల్లా సివిలు సర్జనుచేగాని, రాజ్యప్రభుత్వము ఆదేశానుసారము మరొక వైద్యాధికారిచే గాని పరీక్ష చేయించవలెను; అటు మీదట అట్టి సర్జనును లేక ఇతర అధికారిని సాక్ష్యగ పరీక్షించవలెను; ఆ పరీక్షను వ్రాతబద్ధము చేయవలెను.

(2) అట్టి పరీక్ష మరియు పరిశీలన జరుగులోగా మేజిస్ట్రేటు అట్టి వ్యక్తి పట్ల 330వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి వ్యవహరించవచ్చును.

(3) అట్టి మేజిస్ట్రేటు, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన వ్యక్తి మతిస్థిమితము లేనందున తన ప్రతివాదమును చేసికొనజాలడని అభిప్రాయపడినచో, అతడు అట్లని తన నిశ్చయమును వ్రాసియుంచి కేసులో తదుపరి చర్యలను మొదలు పెట్టకుండ ఉండవలెను.

మతిస్థిమితము లేని వ్యక్తి న్యాయస్థాన సమక్షమున విచారణ చేయబడు సందర్భములో ప్రక్రియ.

329. (1) మేజిస్ట్రేటుయొక్క, లేక సెషను న్యాయస్థానము యొక్క సమక్షమున ఎవరేని వ్యక్తియొక్క విచారణ జరుగునప్పుడు అట్టి వ్యక్తి మతిస్థిమితము లేనివాడనియు, అందువలన తన ప్రతివాదమును చేసికొనజాలడనియు, మేజిస్ట్రేటుకు, లేక న్యాయస్థానమునకు తోచినచో, ఆ మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము మొట్ట మొదట అట్టి వ్యక్తి మతిస్థిమితము లేనివాడా, అశక్తుడా అను సంగతిని గూర్చి విచారణ జరుపవలెను; ఆ మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము తన సమక్షమున దాఖలు చేయబడిన వైద్య సంబంధమైన, తదితరమైన సాక్ష్యమును పర్యాలోచించిన తరువాత ఆ సంగతి నిజమని తృప్తిచెందినచో, ఆ మేజిస్ట్రేటు లేక న్యాయస్థానము అట్లని తన నిశ్చయమును వ్రాసియుంచి కేసులో తదుపరి చర్యలను మొదలుపెట్టకుండ ఉండవలెను.

(2) నిందితుడు మతిస్థిమితము లేనివాడు, అశక్తుడు అను సంగతిని గూర్చిన విచారణను, మేజిస్ట్రేటు లేక న్యాయస్థాన సమక్షమున జరిగిన అతని విచారణలో భాగముగా భావించవలెను.

దర్యాప్తు లేక విచారణ జరుగుచుండగా ఉన్మత్తుని విడుదల చేయుట.

330. (1) ఒక వ్యక్తి మతిస్థిమితము లేనివాడనియు ప్రతివాదమును చేసికొనజాలడనియు 328వ పరిచ్ఛేదము క్రిందగాని, 329వ పరిచ్ఛేదము క్రిందగాని నిశ్చయింపబడినపుడెల్లను, కేసు జామీను తీసికొనదగినదైనను కాకున్నను, అతడు జాగ్రత్తతోను తనకు హాని చేసికొనకుండునట్లును, ఎవరేని ఇతర వ్యక్తికి హాని చేయకుండునట్లును చూడబడుననియు, మరియు కోరబడినప్పుడు మేజిస్ట్రేటు, లేక న్యాయస్థాన సమక్షముననైనను ఈ విషయమున మేజిస్ట్రేటు లేక న్యాయస్థానము నియమించు నట్టి అధికారి సమక్షముననైనను అతడు హాజరు పరచబడుననియు చాలినంత హామీ ఈయబడినమీదట మేజిస్ట్రేటు, లేక సందర్భానుసారముగ, ఆ న్యాయస్థానము అతనిని విడుదల చేయవచ్చును.

(2) మేజిస్ట్రేటు యొక్క, లేక న్యాయస్థానము యొక్క అభిప్రాయములో కేసు జామీను తీసికొనదగినదికానిచో, లేక చాలినంత హామీ ఈయబడనిచో, మేజిస్ట్రేటు, లేక, సందర్భానుసారముగ, న్యాయస్థానము, తాను సబబని తలచునట్టి స్థలములో మరియు అట్టి రీతిలో నిందితుణ్ణి సురక్షితమైన అభిరక్షలో నిరోధించవలెనని ఉత్తరువుచేసి, తీసికొనబడిన చర్యను గూర్చి రాజ్యప్రభుత్వమునకు రిపోర్టు చేయవలెను:

1912 లోని, 4వ చట్టము.

అయితే, రాజ్యప్రభుత్వము, భారత ఉన్మత్తతా చట్టము, 1912 క్రింద చేసియుండెడి నియమములననుసరించి తప్ప, అన్యథా నిందితుణ్ణి ఉన్మాద చికిత్సాలయములో నిరోధించుటకై ఉత్తరువు చేయరాదు.

పరిశీలన లేక విచారణను తిరిగి మొదలు పెట్టుట.

331. (1) 328వ పరిచ్ఛేదము క్రిందగాని, 329వ పరిచ్ఛేదము క్రిందగాని పరిశీలన, లేక విచారణ మొదలుపెట్టబడకుండినప్పుడెల్లను, మేజిస్ట్రేటు, లేక, సందర్భానుసారముగ, న్యాయస్థానము, సంబంధిత వ్యక్తి మతిస్థిమితము కలవాడైన తరువాత ఎప్పుడైనను, పరిశీలనను లేక విచారణను తిరిగి మొదలుపెట్టి నిందితుణ్ణి అట్టి మేజిస్ట్రేటు, లేక న్యాయస్థాన సమక్షమున హాజరు కావలెనని, లేక సమక్షమునకు తీసికొని రాబడవలెనని కోరవచ్చును.

(2) నిందితుడు 330వ పరిచ్ఛేదము క్రింద విడుదలచేయబడి, అతనిని హాజరు పరచు బాధ్యతగల జామీనుదారులు అతనిని మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము ఈ విషయమున నియమించు అధికారివద్ద హాజరుపెట్టినపుడు, నిందితుడు తనప్రతివాదమును చేసికొనగలుగునని అట్టి అధికారియిచ్చు ధృవపత్రము సాక్ష్యములో స్వీకరింపవలసినదై యుండును.

నిందితుడు మేజిస్ట్రేటు లేక న్యాయస్థాన సమక్షమున హాజరైనపుడు మీదట ప్రక్రియ.

332. (1) నిందితుడు మేజిస్ట్రేటు, లేక, సందర్భానుసారముగ, న్యాయస్థాన సమక్షమున హాజరైనపుడు, లేక సమక్షమునకు మరల తీసికొనిరాబడినపుడు ఆ మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము అతడు తన ప్రతివాదమును చేసికొనగలడని భావించినచో పరిశీలనను లేక విచారణను ముందుకు సాగించవలెను.

(2) నిందితుడు ఇంకను తన ప్రతివాదమును చేసికొనజాలడని మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము భావించినచో, ఆ మేజిస్ట్రేటు లేక న్యాయస్థానము 328వ పరిచ్ఛేదము, లేక, సందర్భానుసారముగ, 329వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల ప్రకారము వ్యవహరించవలెను; మరియు నిందితుడు మతిస్థిమితము లేనందున తన ప్రతివాదమును చేసికొనజాలడని నిశ్చయింపబడినచో, 330వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి అట్టి నిందితునిపట్ల వ్యవహరించవలెను.

నిందితుడు మతిస్థిమితము గలవాడుగ కాన్పించినప్పుడు.

333. పరిశీలన లేక విచారణ జరుగునపుడు నిందితుడు మతిస్థిమితము గలవాడుగ కాన్పించి, మేజిస్ట్రేటు తన సమక్షమున ఈయబడిన సాక్ష్యమునుబట్టి నిందితుడు తాను మతిస్థిమితము గలవాడ్నెయుండినచో ఒక అపరాధమ్నెయుండునట్టి కార్యమును చేసియుండెనని విశ్వసించుటకు కారణమున్నదనియు అతడు మతిస్థిమితము లేని కారణమున ఆ కార్యము చేసినప్పుడు ఆ కార్యపు స్వభావమునుగానీ, అది దోషమని గాని శాసనవిరుద్ధమ్నెనదనిగాని తెలిసికొనజాలకుండెననియు అభిప్రాయపడినప్పుడు, మేజిస్ట్రేటు కేసును ముందుకు సాగించవలెను; నిందితుడు సెషను న్యాయస్థానముచే విచారణ చేయబడవలసినవాడ్నెయున్నచో అతనిని సెషను న్యాయస్థాన సమక్షమునకు విచారణక్నె పంపవలెను.

మతిస్థిమితము లేదను ఆధారముపై దోషముక్త తీర్పు.

334. ఏ వ్యక్తియ్నెనను, ఒక అపరాధమును చేసినట్ల్ల చెప్పబడిన సమయమున, మతిస్థిమతములేని కారణమున, అపరాధమని చెప్పబడిన కార్యపు స్వభావమునుగాని, అది దోషమని లేక శాసనవిరుద్ధమ్నెనదనిగాని తెలిసికొనజాలడను ఆధారముపై దోషవిముక్తుడు చేయబడినపుడెల్లను అతడు ఆ కార్యమునుచేసియుండెనో లేదో అసందిగ్ధముగ నిశ్చయములో తేల్చి చెప్పవలెను.

అట్టి ఆధారముపై దోషముక్తుడ్నెన వ్యక్తిని సురక్షిత అభిరక్షలో నిరోధించవలసియుండుట.

335. (1) నిందిత వ్యక్తిచేసెనని చెప్పబడిన కార్యమును అతడు చేసియుండెనని నిశ్చయింపబడినపుడెల్లను, విచారణ జరిపిన ఆ మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము, నిశ్చయింపబడిన అశక్తత లేకుండినట్లయితే, అట్టి కార్యము ఒక అపరాధమ్నె యుండెడిదెనచో,–

(ఏ) మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము సబబని తలచునట్టి స్థలములో లేక రీతిలో అట్టి వ్యక్తిని సురక్షిత అభిరక్షలో నిరోధించవలెనని ఉత్తరువు చేయవలెను; లేక

(బీ) అట్టి వ్యక్తిని అతని బంధువునకు లేక స్నేహితునకు ఎవరిక్నెనను అప్పగించవలెనని ఉత్తరువు చేయవలెను.

1912 లోని 4వ చట్టము.

(2) రాజ్యప్రభుత్వము, భారత ఉన్మత్తతా చట్టము, 1912 క్రింద చేసియుండెడి నియమములననుసరించి తప్ప, అన్యథా నిందితుణ్ణి ఉన్మాద చికిత్సాలయములో నిరోధించుటక్నె ఉత్తరువేదియు, ఉపపరిచ్ఛేదము (1) లోని ఖండము (ఏ) క్రింద చేయరాదు.

(3) నిందితుణ్ణి అతని బంధువుకు లేక స్నేహితునికి అప్పగించుటక్నె ఉత్తరువేదియు అందుక్నె అట్టి బంధువు, లేక స్నేహితుడు దరఖాస్తు పెట్టినమీదట తప్ప, మరియు అతడు అప్పగింపబడు వ్యక్తిని–

(ఏ) తగు జాగ్రతతోను, తనకు హానిచేసికొనకుండునట్ల్లను, ఎవరేని ఇతర వ్యక్తికి హానిని చేయకుండునట్ల్లను చూచెదననియు,

(బీ) అధికారివద్ద తనిఖీక్నె రాజ్యప్రభుత్వము ఆదేశించునట్టి అట్టి వేళలో మరియు అట్టి స్థలములందు హాజరుపరచెదననియు,

మేజిస్ట్రేటు తృప్తిచెందునట్ల్ల హామీఇచ్చినమీదట తప్ప, ఉపపరిచ్ఛేదము (1) లోని ఖండము (బీ) క్రింద చేయరాదు.

(4) మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (1) క్రింద తీసికొనిన చర్యను గూర్చి రాజ్యప్రభుత్వమునకు రిపోర్టుచేయవలెను.

బాధ్యతగల అధికారిని కృత్యములఒక వ్యక్తి ఏ జైలులో పరిరోధింపబడినాడో ఆ జైలు నిర్వహణకై అధికృతునిచేయుటకు రాజ్యప్రభుత్వ అధికారము.

336. 330వ పరిచ్ఛేదము, లేక 335వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల క్రింద బాధ్యతగల అధికారికి, 337వ పరిచ్ఛేదము లేక 338వ పరిచ్ఛేదము క్రింద కారాగారముల ఇన్స్పెక్టరు జనరలుకుగల కృత్యములనన్నింటిని, లేక వాటిలో వేటినైనను నిర్వహించుటకై రాజ్యప్రభుత్వము అధికారము నొసగవచ్చును.

ఉన్మత్తుడైన ఖైదీ తన ప్రతివాదమును చేసికొనగలుగునని రిపోర్టు చేయబడినయెడల ప్రక్రియ.

337. అట్టి వ్యక్తి 330వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనల క్రింద నిరోధింపబడినచో మరియు జైలులో నిరోధింపబడిన వ్యక్తి విషయములో కారాగారముల ఇన్స్పెక్టరు జనరలైనను, ఉన్మాదచికిత్సాలయములో నిరోధింపబడిన వ్యక్తి విషయములో ఆ చికిత్సాలయపు సందర్శకులు లేక వారిలో ఏ ఇరువురైనను తనయొక్క లేక తమ యొక్క అభిప్రాయములో అట్టి వ్యక్తి తన ప్రతివాదమును చేసికొనగలుగునని ధ్రువపత్రమునిచ్చినచో, అట్టి వ్యక్తి మేజిస్ట్రేటు యొక్క, లేక, సందర్భానుసారముగ, న్యాయస్థానము యొక్క సమక్షమునకు, ఆ మేజిస్ట్రేటు లేక న్యాయస్థానము నియతము చేయునట్టి వేళకు తీసికొనిరాబడవలెను; ఆ మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము 332వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద అతనిపట్ల వ్యవహరించవలెను; పైన చెప్పబడినట్టి ఇన్స్పెక్టరు-జనరలు యొక్క లేక సందర్శకుల యొక్క ధ్రువపత్రము సాక్ష్యముగ స్వీకరించదగియుండును.

నిరోధింపబడిన ఉన్మత్తుడు విడుదల చేయబడదగియున్నాడని ప్రఖ్యానింపబడిన యెడల ప్రక్రియ.

338. (1) అట్టి వ్యక్తి 330వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క, లేక 335వ పరిచ్ఛేదముయొక్క నిబంధనల క్రింద నిరోధింపబడియుండి, అట్టి ఇన్స్పెక్టరు-జనరలు తన యొక్క, లేక సందర్శకులు తమ యొక్క అభిప్రాయములో అతనిని విడుదల చేసినను అతడు తనకు హాని కలుగజేసికొను, లేక ఎవరేని ఇతర వ్యక్తికి హాని కలుగజేయు అపాయము లేదని ధ్రువపత్రము నిచ్చినచో, రాజ్యప్రభుత్వము ఆ మీదట అతనిని విడుదల చేయవలెనని, లేక అభిరక్షలో నిరోధించవలెనని, లేక అతడు అదివరకె పట్ల్కు ఉన్మాదచికిత్సాలయమునకు పంపబడియుండినచో ఆ చికిత్సాలయమునకు బదిలీ చేయబడవలెనని ఉత్తరువు చేయవచ్చును; మరియు అది అతనిని ఉన్మాదచికిత్సాలయమునకు బదిలీ చేయవలెనని ఉత్తరువు చేసినయెడల, ఒక న్యాయిక అధికారితోను, ఇరువును వైద్యాధికారులతోను కూడిన ఒక కమీషనును నియమించవచ్చును.

(2) అట్టి కమీషను ఆ వ్యక్తియొక్క మానసిక స్థితిని గూర్చి లాంఛనయుక్తమైన పరిశీలనచేసి అవశ్యకమగునట్టి సాక్ష్యమును తీసికొని రాజ్యప్రభుత్వమునకు రిపోర్టు చేయవలెను. రాజ్యప్రభుత్వము, అతనిని విడుదల చేయవలెననిగాని నిరోధించి యుంచవలెననిగాని తాను సబబని తలచునట్టి ఉత్తరువును ఈయవచ్చును.

ఉన్మత్తుని సంరక్షణను అతని బంధువుకు లేక స్నేహితునికి అప్పగించుట.

339. (1) 330వ పరిచ్ఛేదము, లేక 335వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల క్రింద నిరోధింపబడిన ఎవరేని వ్యక్తియొక్క బంధువు, లేక స్నేహితుడు అట్టి వ్యక్తిని తన సంరక్షణ, అభిరక్షలయందు వుంచుకొనుటకై తనకు అప్పగించవలసినదని కోరుచు దరఖాస్తు పెట్టిన మీదటను, అప్పగింపబడు వ్యక్తి-

(ఏ) తగు జాగ్రతతోను, తనకుహాని కలిగించుకొనకుండను, ఎవరేని ఇతర వ్యక్తికి హానిని కలిగించకుండను చూడబడుననియు;

(బీ) తనికోరిక రాజ్యప్రభుత్వము ఆదేశించునట్టి అధికారివద్ద, మరియు అట్టి వేళలలో, అట్టి స్థలములందు హాజరుపరచబడుననియు;

(సీ) 330వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద నిరోధింపబడిన వ్యక్తి విషయములో, అట్టి మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము సమక్షమున కోరబడినప్పుడు హాజరుపరచబడుననియు,

అట్టి రాజ్యప్రభుత్వము తృప్తిచెందునట్లు అతడు హామీ ఇచ్చిన మీదటను, అట్టి వ్యక్తిని అట్టి బంధువుకు, లేక స్నేహితునకు అప్పగించవలసినదని రాజ్యప్రభుత్వము ఉత్తరువు చేయవచ్చును.

(2) అట్లు అప్పగింపబడిన వ్యక్తిపై అపరాధము మోపబడియుండి, మతి స్థిమితములేనందున తన ప్రతివాదమును చేసికొనజాలడను కారణమునుబట్టి ఆ అపరాధ విచారణ మొదలుపెట్టబడకుండయుండి, మరియు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ)లో నిర్దేశింపబడిన తనిఖీ అధికారి అట్టి వ్యక్తి తన ప్రతివాదమును చేసికొనగలుగునని ఎప్పుడైనను మేజిస్ట్రేటుకు, లేక న్యాయస్థానమునకు ధ్రువ పత్రమునిచ్చినచో, అట్టి మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము, నిందితుడు అప్పగింపబడిన బంధువును లేక స్నేహితుని ఆ మేజిస్ట్రేటు, లేక న్యాయస్థాన సమక్షమున నిందితుణ్ణి హాజరుపరచమని కోరవలెను; అట్లు హాజరుపరచబడిన మీదట ఆ మేజిస్ట్రేటు లేక న్యాయస్థానము 332వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి చర్యతీసుకొనుటకు ఉపక్రమించవలెను; తనిఖీ అధికారయొక్క ధ్రువపత్రము సాక్ష్యముగ స్వీకరింపవలసినదైయుండును.

అధ్యాయము 26.

న్యాయపాలనకు భంగము కలిగించు అపరాధములను గూర్చిన నిబంధనలు.

340. (1) ఏ న్యాయస్థానమైనను ఈ విషయమున తనకు చేయబడిన దరఖాస్తుపైగాని, అన్యథాగాని, ఆ న్యాయస్థానములోని చర్యలో, లేక చర్యకు సంబంధించియైనను, సందర్భానుసారముగ, ఆ న్యాయస్థానములోని చర్యలో దాఖలు చేయబడిన లేక సాక్ష్యముగ ఈయబడిన దస్తావేజు విషయముననైనను, చేయబడినట్లు కాన్పించునట్టి, 195వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ)లో నిర్దేశింపబడిన ఏదేని అపరాధమును గూర్చి న్యాయము చేకూరుటకు పరిశీలన జరుపుట ఉపయుక్తమని అభిప్రాయపడినప్పుడు, అట్టి న్యాయస్థానము, ఏదేని ప్రారంభిక పరిశీలన అవశ్యకమని తలచుచో; అట్టి ప్రారంభిక పరిశీలనను జరిపిన తరువాత,– 195వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన కేసులలో ప్రక్రియ.

(ఏ) తాను అట్లు చేయవలెనని నిశ్చయించితినని వ్రాసియుంచవచ్చును;

(బీ) దానిని గూర్చి వ్రాతమూలకముగ ఫిర్యాదు చేయవచ్చును;

(సీ) ఫిర్యాదును అధికారిత కలిగిన మొదటి తరగతి మేజిస్ట్రేటుకు పంపవచ్చును;

(డీ) అట్టి మేజిస్ట్రేటు సమక్షమున నిందితుడు హాజరగుటకై చాలినంత హామీ తీసుకొనవచ్చును, లేక చేసినట్లు చెప్పబడిన అపరాధము జామీనుకు అయోగ్యమైనదైయుండి, నిందితుణ్ణి అభిరక్షలో అట్టి మేజిస్ట్రేటు వద్దకు పంపుట అవశ్యకమని న్యాయస్థానము తలచినచో, అది అట్లు పంపవచ్చును; మరియు

(ఈ) అట్టి మేజిస్ట్రేటు సమక్షమున హాజరై సాక్ష్యమునిచ్చుటకు ఏ వ్యక్తినుండియైనను బాండు తీసికొనవచ్చును.

(2) ఒక అపరాధవిషయమున ఉపపరిచ్ఛేదము (1) ద్వారా న్యాయస్థానమునకు ఒసగబడిన అధికారమును, ఆ న్యాయస్థానము ఆ అపరాధ విషయమున ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఫిర్యాదు చేసియుండక, మరియు అట్టి ఫిర్యాదును చేయవలసినదనికోరు దరఖాస్తును నిరాకరించియుండని ఏ సందర్భములోనైనను, 195వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క భావములో అట్టి న్యాయస్థానము దేనికి అధీనస్థమైయున్నదో ఆ న్యాయస్థానము వినియోగించవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఫిర్యాదుఫై-

(ఏ) ఫిర్యాదును చేయుచున్న న్యాయస్థానము ఉన్నత న్యాయస్థానమైన యెడల, ఆ న్యాయస్థానము నియమించునట్టి అధికారి సంతకము చేయవలెను;

(బీ) ఏ ఇతర కేసులోనైనను ఆ న్యాయస్థానములో అధ్యక్షత వహించు అధికారి సంతకము చేయవలెను.

(4) ఈ పరిచ్ఛేదములో "న్యాయస్థానము" 195వ పరిచ్ఛేదములో దానికి ఏ అర్థముకలదో ఆ అర్థమునే కలిగియుండును.

అపీలు. 341. (1) ఎవరి దరఖాస్తుపై ఉన్నతన్యాయస్థానముకానట్టి ఏ న్యాయస్థానమైనను 340వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఫిర్యాదును చేయుటకు నిరాకరించినదో, లేక ఎవరిపై అట్టి న్యాయస్థానముచే అట్టి ఫిర్యాదు చేయబడినదో, అట్టి ఎవరేని వ్యక్తి, అట్టి న్యాయస్థానము 195వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క భావములో అధీనస్థమైయున్న న్యాయస్థానమునకు అపీలు చేయవచ్చును; ఆమీదట ఆపై న్యాయస్థానము, సంబంధిత పక్షకారులకు నోటీసునిచ్చిన తరువాత, ఫిర్యాదును ఉపసంహరించవలసినదని, లేక సందర్భానుసారముగ, మొదట చెప్పబడినట్టి న్యాయస్థానము 340వ పరిచ్ఛేదము క్రింద చేసియుండగలిగెడు ఫిర్యాదును చేయవలసినదని ఆదేశించవచ్చును, మరియు అది అట్టి ఫిర్యాదును చేసినచో ఆ పరిచ్ఛేదపు నిబంధనలు తదనుసారముగ వర్తించును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు మరియు అట్టి ఏదేని ఉత్తరువుకు లోబడి 340వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువు, అంతిమమైనవైయుండును మరియు పునరీక్షణకు లోబడియుండవు.

ఖర్చులను ఇప్పించుటకు అధికారము. 342. 340వ పరిచ్ఛేదము క్రింద ఫిర్యాదును ఫైలు చేయవలసినదని తనకు చేయబడిన దరఖాస్తు విషయమునగాని, 341వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన అపీలు విషయమునగాని చర్యతీసికొనుచున్న ఏ న్యాయస్థానమునకైనను, ఖర్చులను గూర్చి న్యాయసంగతమగునట్టి ఉత్తరువును చేయుటకు అధికారము ఉండును.

సంజ్ఞానము చేయు మేజి స్ట్రేటుయొక్క ప్రక్రియ. 343. (1) 340వ పరిచ్ఛేదము క్రిందగాని, 341వ పరిచ్ఛేదము క్రిందగాని ఎవరికి ఫిర్యాదు చేయబడినదో ఆ మేజిస్ట్రేటు, 15వ అధ్యాయములో నేమియున్నప్పటికిని ఆ ఫిర్యాదు పోలీసు రిపోర్టుపై దాఖలుచేయబడియుండిన ఎట్లో వీలైనంతవరకు అట్లే ఆ కేసు విషయమున చర్యతీసికొనుటకు ఉపక్రమించవలెను.

(2) కేసులోని విషయము ఉత్పన్నమగుటకు కారణభూతమగు న్యాయిక చర్యలోని నిర్ణయముపై అపీలు నడుమున్నదని అట్టి మేజిస్ట్రేటు యొక్క లేక కేసు ఎవరికి బదిలీ చేయబడినదో అట్టి ఎవరేని ఇతర మేజిస్ట్రేటు యొక్క దృష్టికి తేబడిన యెడల, అతడు సబబని తలచినచో, ఏ దశయందైనను, అట్టి అపీలులో తీర్పు ఈయబడు వరకు కేసు ఆకర్షనను వాయిదా వేయవచ్చును.

తప్పుడు సాక్ష్యము నిచ్చినందుకు విచారణకొరకై సంక్షిప్త ప్రక్రియ. 344.(1) ఏదేని న్యాయిక చర్యను పరిష్కరించుమ ఏదేని తీర్పు, లేక అంతిమ ఉత్తరువునిచ్చు సమయమున, సెషను న్యాయస్థానముగాని, మొదటి తరగతి మేజిస్ట్రేటుగాని, అట్టి చర్యలో హాజరైన ఎవరేని సాక్షి తన తప్పుడు సాక్ష్యము ఆ చర్యలో ఉపయోగింపబడవలెనను ఉద్దేశముతో, అట్టి సాక్ష్యమును యెరిగియుండిగాని, బుద్ధిపూర్వకముగగాని ఇచ్చినాడను, లేక తప్పుడు సాక్ష్యమును కల్పించినాడను అభిప్రాయమును వ్యక్తపరచినచో లేక ఆ సాక్షి తప్పుడు సాక్ష్యము ఇచ్చినందుకుగాని, సందర్భానుసారముగ, కల్పించినందుకుగాని ఆ సాక్షిపై సంక్షిప్తముగ విచారణ జరుపుట న్యాయము చేకూరుటకు ఆవశ్యకమనియు ఉపయుక్తమనియు ఆ

న్యాయస్థానము లేక మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, ఆ అపరాధమును సంజ్ఞానము చేయవచ్చును; అట్టి అపరాధమునకై అతనిని ఎందుకు శిక్షింపరాదో సంజాయిషీ ఇచ్చుటకు అట్టి అపరాధికి యుక్తమైన అవకాశమునిచ్చిన తరువాత అట్టి అపరాధమై సంక్షిప్తముగ విచారణ జరిపి, మూడు మాసముల దాకా ఉండగల కాలావధిక కారావాసమునకుగాని, ఐదువందల రూపాయల దాక ఉండగల జుర్మానాకుగాని, ఈ రెండింటికిగాని అతనిని గురిచేయు దండనోత్తరువు నీయవచ్చును.

(2) అట్టి ప్రతికేసులోను, సంక్షిప్త విచారణలకొరకు విహితపరచబడిన ప్రక్రియను న్యాయస్థానము ఆచరణసాధ్యమైనంత దరిదాపుగ అనుసరించవలెను.

(3) ఈ పరిచ్ఛేదములోనిదేదియు, ఈ పరిచ్ఛేదము క్రింద చర్యలు సాగించుటకు న్యాయస్థానము ఇచ్చగించనియెడల, ఆ అపరాధమునకై 340వ పరిచ్ఛేదము క్రింద ఫిర్యాదు చేయుటకు దానికిగల అధికారమునకు భంగము కలిగించదు.

(4) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని చర్య ఆరంభింపబడియుండి, ఆ ఉపపరిచ్ఛేదములో నిర్దేశింపబడిన అభిప్రాయమును వ్యక్తముచేసిన తీర్పు లేక ఉత్తరువుపై అపీలు వేయబడినదని లేక పునరీక్షణ కొరకైన దరఖాస్తు ఫైలు చేయబడినదని సెషను న్యాయస్థానము, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటుకు తెలుపబడిన యెడల, అపీలు లేక, సందర్భానుసారముగ పునరీక్షణకొరకైన దరఖాస్తు పరిష్కరింప బడువరకు అది, లేక అతడు విచారణ యొక్క తదుపరి చర్యలను నిలుపుదల చేయవలెను; ఆ మీదట విచారణయొక్క తదుపరి చర్యలు అపీలు, లేక పునరీక్షణ కొరకైన దరఖాస్తుయొక్క ఫలితములకు కట్టుబడియుండును.

ధిక్కారమును గూర్చిన కొన్ని కేసులలో ప్రక్రియ.

345. (1) భారత శిక్షా స్మృతి యొక్క 175వ పరిచ్ఛేదము, 178వ పరిచ్ఛేదము, 179వ పరిచ్ఛేదము, 180వ పరిచ్ఛేదము, లేక 228వ పరిచ్ఛేదములో వివరింపబడినట్టి ఏదేని అపరాధము ఏదేని సివిలు, క్రిమినలు, లేక రెవిన్యూ న్యాయస్థానము యొక్క ఎదుట లేక సమక్షమున చేయబడినప్పుడు, న్యాయ స్థానము సిందితుడు అభిరక్షలో నిరోధింపబడునట్లు చేయవచ్చును; అదే దినమున న్యాయస్థానము పని ముగించుటకు ముందు ఎప్పుడైనను అపరాధమును సంజ్ఞానము చేయవచ్చును; ఈ పరిచ్ఛేదము క్రింద అపరాధిని ఎందుకు శిక్షింపరాదో సంజాయిషీ ఇచ్చుటకు యుక్తమైన అవకాశమును అపరాధికి ఇచ్చిన తరువాత, రెండు వందల రూపాయలకు మించని జుర్మానాకును, ఆ జుర్మానాను చెల్లించనిచో ఒక మాసము దాక ఉండగల కాలావధికి, అట్టి జుర్మానా అంతకుముందే చెల్లింపబడిననే తప్ప, సాదారణ కారావాసమునకును, అపరాధిని గురిచేయు దండనోత్తరువు నీయవచ్చును.

1860 లోని 45వ చట్టము.

(2) అట్టి ప్రతికేసులో, న్యాయస్థానము, అపరాధమగు సంగతులను, అపరాధి కథనము ఏదేనియున్నచో ఆ కథనమును, నిశ్చయమును, మరియు దండ నోత్తరువును వ్రాసియుంచవలెను.

1860 లోని 45వ చట్టము.

(3) అపరాధము భారత శిక్షాస్మృతి యొక్క 228వ పరిచ్ఛేదము క్రిందిదైనచో, అంతరాయమునకు, లేక అవమానమునకు గురిచేయబడినపుడు న్యాయస్థానము, ఏ విధమైన న్యాయిక చర్యను, ఏ దశలో జరుపుమండెనో మరియు ఆ అంతరాయము లేక అవమానము యొక్క స్వభావమెట్టిదో రికార్డులో వ్రాసియుంచవలెను.

కేసు విషయ మున 345వ పరిచ్ఛేదము క్రింద చర్య తీసికొనరాదని న్యాయస్థానము భావించునెడల ప్రక్రియ.

346. (1) న్యాయస్థానము, 345వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడినట్టియు, తన ఎదుటగాని, తన సమక్షమునగాని చేయబడినట్టియు ఏవేని అపరాధములు మోపబడిన వ్యక్తి జుర్మానా చెల్లింపనందుకు గాక అన్యథా కారావాసమునందుంచబడ వలెనని గాని అతనిపై రెండు వందల రూపాయలకు మించిన జుర్మానా విధించవలెననిగాని,

భావించునో, లేక అట్టి న్యాయస్థానము ఆ కేసు 345వ పరిచ్ఛేదము క్రింద పరిష్కరింపబడరాదని ఏ ఇతర కారణమువల్లనైనను అభిప్రాయపడునో, అట్టి న్యాయస్థానము, అపరాధమగు సంగతులను మరియు ఇందు ఇంతకుపూర్వము నిబంధింపబడినట్లు నిందితుని కథనమును వ్రాసియుంచిన తరువాత, ఆ కేసును విచారించుటకు అధికారితగల మేజిస్ట్రేటుకు దానిని పంపవచ్చును; అట్టి మేజిస్ట్రేటు సమక్షమున అట్టి వ్యక్తి హాజరగుటకై హామీ ఈయవలెనని ఆ న్యాయస్థానము కోరవచ్చును, లేక చాలినంత హామీ ఈయనిచో అతనిని అభిరక్షలో అట్టి మేజిస్ట్రేటు వద్దకు పంపవలెను.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని కేసు ఎవరికి పంపబడినదో ఆ మేజిస్ట్రేటు, అది పోలీసు రిపోర్టుపై తేబడియుండిన ఎటోల్ల అట్లే వేలైనంతవరకు ఆ కేసు విషయమున చర్యతీసుకొనుటకు ఉపక్రమించవలెను.

రిజిస్ట్రారును లేక సబ్‌రిజిస్ట్రారును ఎప్పుడు సివిలు న్యాయస్థానముగ భావించవలెను. 1908 లోని 16వ చట్టము.

347. రాజ్యప్రభుత్వము అట్లు ఆదేశించినప్పుడు, భారత రిజిస్ట్రీకరణ చట్టము, 1908 క్రింద నియమింపబడిన ఎవరేని రిజిస్ట్రారును, లేక సబ్-రిజిస్ట్రారును, 345 మరియు 346 పరిచ్ఛేదముల భావములో సివిలు న్యాయస్థానముగ భావించవలెను.

క్షమాపణ కోరిన మీదట ఆపరాధిని ఉన్మోచితుని చేయుట.

348. దేనిన్నైనను చేయుమని అపరాధిని శాసనసమ్మతముగా కోరినపుడు అతడు దానిని చేయుటకు నిరాకరించినందుకు లేక చేయనందుకుగాని, ఉద్దేశపూర్వకముగ అవమానించినందుకు, లేక అంతరాయము కలిగించినందుకుగాని, ఏదేని న్యాయస్థానము 345వ పరిచ్ఛేదము క్రింద ఆ అపరాధికి శిక్షను అధినిర్ణయించినప్పుడు, లేక అతనిని 346వ పరిచ్ఛేదము క్రింద విచారణకై మేజిస్ట్రేటు వద్దకు పంపినప్పుడు, అతడు అట్టి న్యాయస్థానపు ఉత్తరువును, లేక కోరికను పాటించినమీదట, లేక న్యాయస్థానపు తృప్తిమేరకు క్షమాపణ కోరిన మీదట న్యాయస్థానము తన వివేచనానుసారముగ అపరాధిని ఉన్మోచితుని చేయవచ్చును, లేక శిక్షను తగ్గించవచ్చును.

జవాబు నిమ్ముటకు గాని, దస్తావేజును దాఖలు చేయుటకుగాని నిరాకరించిన వ్యక్తిని కారావాసమునందుంచుట లేక విచారణకై పంపుట.

349. క్రిమినలు న్యాయస్థాన సమక్షమున దస్తావేజును లేక వస్తువును దాఖలు చేయవలసినదిగా కోరబడిన ఎవరేని సాక్షి, లేక వ్యక్తి తనకు వేయబడినట్టి ప్రశ్నలకు జవాబునిమ్ముటకుగాని, దాఖలు చేయుమని న్యాయస్థానము తనను కోరినట్టియు, తన స్వాధీనము, లేక అధికారాధీనమునందున్న ఏదేని దస్తావేజును లేక వస్తువును దాఖలు చేయుటకుగాని నిరాకరించియుండి అట్లు నిరాకరించుటకు యుక్తమైన కారణమును చూపుటకై తనకు యుక్తమైన అవకాశము ఈయబడిన తరువాత అతడు అట్లు కారణమును చూపనిచో, అట్టి న్యాయస్థానము వ్రాసియుంచవలసిన కారణములనుబట్టి ఏడు దినములకు మించని ఏదేని కాలావధి వరకు, ఆలోగా అట్టి వ్యక్తి పరీక్షింపబడుటకు మరియు జవాబునిమ్ముటకు, లేక దస్తావేజునుగాని వస్తువునుగాని దాఖలుచేయుటకు సమ్మతించిననే తప్ప, అతనిని సాధారణ కారావాసమునకుగురిచేయు దండనోత్తరువు నీయవచ్చును, లేక అధ్యక్షతవహించు మేజిస్ట్రేటు లేదా న్యాయాధీశుని యొక్క చేవ్రాలు క్రింది వారంటు ద్వారా న్యాయస్థానపు అధికారి అభిరక్షకు అతనిని పంపవచ్చును; అతడు ఇంకనూ నిరాకరించుచున్న సందర్భములో 345వ పరిచ్ఛేదము, లేక 346వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల ననుసరించి అతనిపై చర్యతీసికొనవచ్చును.

సమనును పాటించి హాజరుకావలసిన సాక్షి హాజరు కానందుకు శిక్షించుటకై సంక్షిప్త ప్రక్రియ.

350. (1) క్రిమినలు న్యాయస్థాన సమక్షమున హాజరగుటకు సమను చేయబడిన ఎవరేని సాక్షి, ఆ సమనును పాటించి ఒక నిశ్చితమైన స్థలములో లేక వేళయందు శాసనరీత్యా హాజరుకావలసియుండి, న్యాయసంగతమైన కారణము లేకుండ ఆ స్థలములో లేక వేళయందు హాజరుకానిచో, లేక హాజరగుటకు నిరాకరించినచో, లేక అతడు హాజరుకావలసినట్టి స్థలమునుండి వెళ్లిపోదగిన శాసనసమ్మతమైన వేళకు ముందే వెళ్లిపోయినచో, మరియు సాక్షి ఏ న్యాయస్థాన సమక్షమున హాజరుకావలసి

యున్నాడో ఆ న్యాయస్థానము అట్టి సాక్ష్యమై సంక్షిప్తముగ విచారణ జరుపుట న్యాయము మేకూరుటకు ఉపయుక్తమని అభిప్రాయపడినచో, న్యాయస్థానము ఆ అపరాధమును సంజ్ఞానము చేయవచ్చును; ఈ పరిచ్ఛేదము క్రింద అపరాధిని ఎందుకు శిక్షించరాదో సంజాయిషీ యిచ్చుటకు అపరాధికి అవకాశమునిచ్చిన తరువాత వంద రూపాయలకు మించని జుర్మానాకు అతనిని గురిచేయు దండనోత్తరువు నీయవచ్చును;

(2) అట్టి ప్రతి కేసులోను, సంక్షిప్త విచారణలకొరకు విహితపరచబడిన ప్రక్రియను న్యాయస్థానము ఆచరణ సాధ్యమైనంత దరిదాపుగ అనుసరించవలెను.

351. (1) ఉన్నతన్యాయస్థానముకానట్టి ఏదేని ఇతర న్యాయస్థానముచే 344వ పరిచ్ఛేదము, 345వ పరిచ్ఛేదము, 349వ పరిచ్ఛేదము, లేక 350వ పరిచ్ఛేదము క్రింద దండనోత్తరువుకు గురియైన ఏ వ్యక్తియైనను, ఈ స్మృతిలో ఏమియున్నప్పటికిని, అట్టి న్యాయస్థానములో చేయబడిన డిక్రీల, లేక ఉత్తరువులపై సాధారణముగ ఏ న్యాయస్థానమునకు అపీలు చేసికొననగునో ఆ న్యాయస్థానమునకు అపీలు చేసికొనవచ్చును. 344, 345 349 మరియు 350 పరిచ్ఛేదముల క్రింద దోషస్థాపనలపై అపీళ్ళు.

(2) 29వ అధ్యాయపు నిబంధనలు, అవి వర్తించదగునంతమేరకు, ఈ పరిచ్ఛేదము క్రింది అపీళ్లకు వర్తించును; అపీలు న్యాయస్థానము అపీలుకు గురియైన నిశ్చయమును మార్చవచ్చును లేక విపర్యస్తము చేయవచ్చును, లేక దండనను తగ్గించవచ్చును, లేక విసర్యస్తము చేయవచ్చును.

(3) లఘువ్యాజ్యముల న్యాయస్థానముచే చేయబడినట్టి దోషస్థాపనలపై చేయబడు అపీలు, ఆ న్యాయస్థానము ఏ సెషన్సు డివిజన్‌లో ఉన్నదో ఆ సెషన్సు న్యాయస్థానమునకు చేసికొననగును.

(4) 347వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఆదేశమునుబట్టి సివిలు న్యాయస్థానముగ భావింపబడు ఎవరేని రిజిస్ట్రారుచే, లేక సబ్-రిజిస్ట్రారుచే చేయబడినట్టి దోషస్థాపనకై చేయబడు అపీలు, అట్టి రిజిస్ట్రారు, లేక సబ్-రిజిస్ట్రారు కార్యాలయము ఏ సెషన్సు డివిజన్‌లో ఉన్నదో ఆ సెషను న్యాయస్థానమునకు చేసికొననగును.

352. 344, 345, 349 మరియు 350 పరిచ్ఛేదములలో నిబంధింపబడినట్లు తప్ప, (ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశుడు కానట్టి) క్రిమినలు న్యాయస్థానపు న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు ఎవరైనను, 195వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన ఏదేని అపరాధము న్యాయిక చర్యానుక్రమములో తన సమక్షమునగాని, తన ప్రాధికారమును ధిక్కరించుచూగాని చేయబడినప్పుడు, లేక అట్టి న్యాయాధీశుడుగ, లేక మేజిస్ట్రేటుగ తన దృష్టికి తేబడినపుడు అట్టి అపరాధమునకై ఏ వ్యక్తిపైనైనను విచారణ జరుపరాదు. కొంతమంది న్యాయాధీశులు మరియు మేజిస్ట్రేటులు వారి సమక్షమున చేయబడిన కొన్ని అపరాధములను గురించి విచారణ జరుపరాదు.

అధ్యాయము 27.

తీర్పు.

353. (1) ఆరంభిక అధికారితగల ఏ క్రిమినలు న్యాయస్థానమునందైనను జరుగు ప్రతి విచారణలోను, విచారణ ముగిసిన తరువాత వెనువెంటనేగాని, పక్షకారులకు లేక వారి ప్లీడర్లకు నోటీసునిచ్చిన తరువాత ఏదో ఒక సమయమునగాని బహిరంగ న్యాయస్థానములో అధ్యక్షతవహించు అధికారి ఈ క్రింది విధముగ, అనగా- తీర్పు.

(ఏ) మొత్తము తీర్పును ఇచ్చుట ద్వారా, లేక

(బీ) మొత్తము తీర్పును చదివి వినిపించుట ద్వారా, లేక

(సీ) తీర్పులోని ఫలితాంశమును చదివి వినిపించి నిందితుడుగాని, అతని ప్లీడరు గాని అర్థము చేసికొను భాషలో తీర్పు సారాంశమును విశదీకరించుట ద్వారా

తీర్పు చెప్పవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ) క్రింద తీర్పు ఈయబడిన యెడల, అధ్యక్షతవహించు అధికారి దానిని సంక్షిప్త-లేఖనము ద్వారా వ్రాయించి, లిపిబద్ధప్రతి తయారుచేయబడిన వెంటనే దానిప్రతియొక పుటమీదను సంతకముచేసి, బహిరంగ న్యాయస్థానములో తీర్పు ఇచ్చిన తేదీని దానిపై వ్రాయవలెను.

(3) తీర్పు, లేక దానియొక ఫలితాంశము ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ) క్రింద లేక, సందర్భానుసారముగ, ఖండము (సీ) క్రింద చదివి వినిపించబడినయెడల, అధ్యక్షతవహించు అధికారి బహిరంగ న్యాయస్థానములో దానిపై తేదీవేసి సంతకము చేయవలెను; దానిని తన స్వహస్తముతో వ్రాయనిచో తీర్పు యొక్క ప్రతియొక పుటమీదను అతడు సంతకము చేయవలెను.

(4) తీర్పు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సీ)లో నిర్దిష్టమైన రీతిలో చెప్పబడినయెడల, మొత్తము తీర్పునుగాని, దానియొక్క నకలునుగాని పక్షకారుల, లేక వారి ప్లీడర్ల అవలోకనమునకై వెంటనే మూల్యరహితముగ లభించునట్లు చేయవలెను.

(5) నిందితుడు అభిరక్షలోనున్నచో, చెప్పబడు తీర్పును వినుటకై అతనిని రప్పించవలెను.

(6) నిందితుడు అభిరక్షలోలేనిచో, విచారణ కాలములో స్వయముగ హాజరు కాకుండుటను అనుమతించియుండి, దండనోత్తరువు జుర్మానాను విధించునది మాత్రమే అయిననే తప్ప, లేక అతడు దోషముక్తుడౌచున్ననే తప్ప, చెప్పబడు తీర్పును వినుటకై నిందితుడు హాజరుకావలెనని న్యాయస్థానము అతనిని కోరవలెను:

అయితే, ఒకరికన్న ఎక్కువ మంది నిందితులుండి, వారిలో ఒకరు గాని అంతకెక్కువమందిగాని తీర్పు చెప్పబడు తేదీన న్యాయస్థానములో హాజరుకానియెడల, అధ్యక్షతవహించు అధికారి కేసు పరిష్కారములో అనుచిత జాప్యము లేకుండుటకై వారు హాజరుకాకున్నను, తీర్పును చెప్పవచ్చును.

(7) ఏదేని క్రిమినలు న్యాయస్థానముచే ఈయబడిన ఎట్టి తీర్పు అయినను, ఆ తీర్పు ఈయబడునని అధిసూచింపబడిన దినమున, లేక స్థలమున ఎవరేని పక్షకారుడు లేక అతని ప్లీడరు హాజరుకాలేదను కారణ మాత్రముననేగాని, అట్టి దినము మరియు స్థలమును గూర్చి పక్షకారులకు, లేక వారియొక్క ప్లీడర్లకు, లేక వారిలో ఎవరికైనను నోటీసు తామీలు చేయలేదను, లేక తామీలు చేయుటలో లోపమున్నదను కారణమాత్రముననే గాని శాసనమాన్యత లేనిదిగా భావింపబడరాదు.

(8) ఈ పరిచ్ఛేదములోనిదేదియు, 465వ పరిచ్ఛేదపు నిబంధనల విస్తృతిని ఏ విధముగన్నైనను పరిమితపరమనదిగా అన్వయించబడరాదు.

తీర్పులోని భాష మరియు విషయములు.

354. (1) ఈ స్మృతిలో నిబంధనలు వేరు విధముగ అభివ్యక్తము చేయబడిననే తప్ప, 353వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన ప్రతి తీర్పు-

(ఏ) న్యాయస్థానపు భాషలో వ్రాయబడవలెను;

(బీ) నిర్ధారణ చేయవలసిన అంశము, లేక అంశములను, వాటిపై నిర్ణయమును, ఆ నిర్ణయమునకు గల కారణములను పొందుపరచునదిగయుండ వలెను;

(సీ) నిందితుడు దోషస్థాపితుడైనట్టి అపరాధము (ఏదేని ఉన్నచో) ఆ అపరాధమును మరియు భారతశిక్షాస్మృతి, లేక ఇతర శాసనము యొక్క ఏ పరిచ్ఛేదము క్రింద నిందితుడు దోషస్థాపితుడైనాడో ఆ పరిచ్ఛేదమును, మరియు ఏ శిక్షకు గురిచేయుచు అతనిపై దండనోత్తరువీయబడినదో ఆ శిక్షను నిర్దిష్టపరచవలెను; 1860 లోని 45వ చట్టము.

(డీ) అది దోషముక్తిచేయు తీర్పైనచో, ఏ అపరాధమును గూర్చి నిందితుడు దోషముక్తుడైనాడో ఆ అపరాధమును తెల్పి అతనిని స్వేచ్ఛగా వదిలివేయవలసినదని ఆదేశించవలెను.

(2) భారత శిక్షాస్మృతి క్రింద దోషస్థాపన జరిగి, ఆ స్మృతియొక్క పరిచ్ఛేదములు రెండింటిలో దేని క్రిందకు, లేక ఒకే పరిచ్ఛేదపు రెండు భాగములలో ఏ భాగము క్రిందకు అపరాధము వచ్చునో సందేహాస్పదముగ నున్నప్పుడు, న్యాయస్థానము ఆ సంగతిని స్పష్టముగ వ్యక్తపరచి తీర్పు వైకల్పికముగా వర్గించు నట్లు ఈయవలెను.

(3) మరణదండనతో, లేక అందుకు ప్రత్యామ్నాయముగ, యావజ్జీవ కారావాసము లేక కొన్ని సంవత్సరముల కాలావధిక కారావాసముతో శిక్షింపదగిన అపరాధవిషయమున దోషస్థాపన జరిగినప్పుడు, తీర్పునందు ఈయబడిన దండనోత్తరువు నకుగల కారణములేవో తెల్పవలెను; మరణదండనోత్తరువు విషయమున అట్టి దండ నోత్తరువునకుగల ప్రత్యేక కారణములేవో తెల్పవలెను.

(4) ఒక సంవత్సరము లేక అంతకు మించిన కాలావధిక కారావాసముతో శిక్షింపదగిన అపరాధ విషయమున దోషస్థాపన జరిగియుండి, న్యాయస్థానము మూడు మాసములకు తక్కువ కాలావధిక కారావాస దండనను విధించినప్పుడు, ఆ దండన న్యాయస్థానము లేమవరకు కారావాసమైననే తప్ప, లేక కేసు ఈ స్మృతియొక్క నిబంధనల క్రింద సంక్షిప్తముగ విచారణ జరుపబడియుండిననే తప్ప, న్యాయస్థానము అట్టి దండనోత్తరువునిచ్చుటకు తనకు గల కారణములను వ్రాసియుంచవలెను.

(5) ఏ వ్యక్తికైనను మరణ దండనోత్తరువీయబడినప్పుడు, ఆ దండ నోత్తరువులో అతని మెడకు ఉరివేసి మరణించువరకు వ్రేలాడదీయవలెనని ఆదేశించ వలెను.

(6) 117వ పరిచ్ఛేదము క్రింది లేక 138వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (2) క్రింది ప్రతి ఉత్తరువు మరియు 125వ పరిచ్ఛేదము, 145వ పరిచ్ఛేదము, లేక 147వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి అంతిమ ఉత్తరువులో నిర్ధారణ చేయవలసిన అంశము లేక అంశములను, అందుపై నిర్ణయమును మరియు ఆ నిర్ణయమునకుగల కారణములను పొందుపరచవలెను.

మహానగర మేజిస్ట్రేటు యొక్క తీర్పు.

355. ఇందు ఇంతకు పూర్వము నిబంధింపబడిన రీతిలో తీర్పును వ్రాసి యుంచుటకు బదులు మహానగర మేజిస్ట్రేటు ఈ క్రింది వివరములను వ్రాసియుంచ వలెను, అవేవనగా–

(ఏ) కేసుయొక్క క్రమ సంఖ్య;

(బీ) అపరాధము చేయబడిన తేదీ;

(సీ) ఫిర్యాది (ఎవరేని ఉన్నచో) అతని పేరు;

(డీ) నిందితుని పేరు, అతని తల్లిదండ్రుల పేరు మరియు అతని నివాసము;

(ఈ) ఏ అపరాధమును గురించి ఫిర్యాదు చేయబడినది, లేక అపరాధము రుజువైనది;

(ఎఫ్) నిందితుని సమాధానము (ఏదేని ఉన్నచో), మరియు అతని యొక్క పరీక్ష, (ఏదేని ఉన్నచో);

(జీ) అంతిమ ఉత్తరువు;

(హెచ్) అట్టి ఉత్తరువు యొక్క తేదీ;

(ఐ) అంతిమ ఉత్తరువుపై 373వ పరిచ్ఛేదము క్రిందగాని 374వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (3) క్రిందగాని అపీలు ఉండు కేసులన్నింటిలో నిర్ణయమునకుగల కారణములను గూర్చిన క్లుప్తమైన వివరణ.

పూర్వమే దోష స్థాపితుడైన అపరాధి తన చిరునామాను తెలియజేయుచూ ఉండవలసినదని ఉత్తరువు.

356. (1) మూడు సంవత్సరములు, లేక అంతకు మించిన కాలావధిక కారావాసముతో భారత శిక్షాస్మృతి యొక్క 215వ పరిచ్ఛేదము, 489-ఏ పరిచ్ఛేదము, 489-బీ పరిచ్ఛేదము, 489-సీ పరిచ్ఛేదము, లేక 489-డీ పరిచ్ఛేదము క్రింద శిక్షింప దగిన అపరాధమునకుగాని, ఆ స్మృతియొక్క 12వ అధ్యాయము లేక 17వ అధ్యాయము క్రింద శిక్షింపదగిన ఏదేని అపరాధమునకుగాని భారతదేశములోని న్యాయస్థానముచే దోషస్థాపితుడైన ఏ వ్యక్తియైనను రెండవ తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానము కానట్టి న్యాయస్థానముచే ఆ పరిచ్ఛేదములలో, లేక అధ్యాయములలో దేని క్రిందనైనను మూడు సంవత్సరములు లేక అంతకు మించిన కాలావధిక కారావాసముతో శిక్షింపదగిన ఏదేని అపరాధమునకై మరల దోషస్థాపితుడైనప్పుడు, అట్టి న్యాయస్థానము, సబబని తలచినచో, అట్టి వ్యక్తిపై కారావాస దండనోత్తరువునిచ్చు సమయమున, విడుదల చేయబడిన తదుపరి అతడు తన నివాసమును మరియు అట్టి నివాస విషయమున కలుగు ఏదేని మార్పును లేక అట్టి నివాసములో లేకుండుటను అట్టి దండనోత్తరువు ముగిసిన తేదీనుండి ఐదు సంవత్సరములకు మించని కాలావధిపాటు ఇందు ఇటు తరువాత నిబంధింపబడినట్లు తెలియజేయుచూ ఉండవలసినదని ఉత్తరువు కూడ చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన అపరాధములను గూర్చిన ఆ ఉపపరిచ్ఛేదమునందలి నిబంధనలు, అట్టి అపరాధములను చేయుటకైన ఆపరాధికమైన కుట్రలకు, అట్టి అపరాధముల దుష్ప్రేరణకు, మరియు వాటిని చేయుటకైన ప్రయత్నములకు కూడ వర్తించును.

(3) అపీలుపైగాని, అన్యథాగాని అట్టి దోషస్థాపన త్రోసిపుచ్చబడినచో అట్టి ఉత్తరువు ప్రభావశూన్యమైనదగును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువు, అపీలున్యాయస్థానముచే లేక ఉన్నత న్యాయస్థానముచే, లేక సెషను న్యాయస్థానముచే కూడ తన పునరీక్షణాధికారములను వినియోగించుటలో చేయబడవచ్చును.

(5) రాజ్యప్రభుత్వము, విడుదల చేయబడిన ఖైదీల నివాసమును, లేక నివాసములో మార్పును, లేక అందు లేకుండుట తెలియజేయుచుండుటకు సంబంధించిన ఈ పరిచ్ఛేదములోని నిబంధనలను అమలుపరచుటకై అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(6) అట్టి నియమములు వాటి ఉల్లంఘనను శిక్షించుటకు నిబంధనలు చేయవచ్చును; అట్టి ఏదేని నియమ ఉల్లంఘనచేసెనను ఆరోపణకుగురియైన ఏ వ్యక్తియైనను, కడపటిసారి తన నివాసముగా అతనిచే తెలియజేయబడిన స్థలము ఏ జిల్లాలో నున్నదో ఆ జిల్లాలోని, సమర్థ అధికారితగల మేజిస్ట్రేటుచే విచారణ జరుపబడవచ్చును.

357. (1) న్యాయస్థానము జుర్మానా దండనోత్తరువునుగాని, జుర్మానా, ఒక నష్టపరిహారమును భాగమ్మెయుండు మరణదండనోత్తరువుతో సహా దండనోత్తరువునుగాని విధించిన చెల్లింపుటకు పక్షమున, తీర్పునిచ్చునపుడు వసూలయిన మొత్తము జుర్మానా, లేక అందలి ఏదేని ఉత్తరువు భాగము–

(ఏ) అభియోగమును నడుపుటలో సక్రమముగా చేయబడిన ఖర్చులను భరించుటకును,

(బీ) ఏ వ్యక్తికైనను ఆ అపరాధము వలన ఏదేని నష్టము లేక హాని వాటిల్లి సివిలు న్యాయస్థానములో అందుకై నష్టపరిహారము అట్టి వ్యక్తి రాబట్టుకొనవచ్చునని న్యాయస్థానము అభిప్రాయపడినప్పుడు అట్టి వ్యక్తికి నష్టపరిహారమును చెల్లించుటకును,

(సీ) ఏ వ్యక్తియైనను మరొక వ్యక్తికి మరణమును కలిగించిన ఏదేని అపరాధమునకుగాని, అట్టి అపరాధ దుష్ప్రేరణకుగాని దోషస్థాపితుడైనప్పుడు, అట్టి మరణమువలన తమకు కలిగిన నష్టమునకై దండనోత్తరువునకు గురియైన వ్యక్తి నుండి నష్టపరిహారమును రాబట్టుకొనుటకు ప్రాణాంతక దుర్ఘటనల చట్టము, 1855 1855 లోని
కింద, హక్కుగల వ్యక్తులకు నష్టపరిహారమును చెల్లించుటకును, 13వ చట్టము

(డీ) దొంగతనము, అపరాధిక దుర్వినియోగము, అపరాధిక న్యాసభంగము, లేక దగా చేరియుండునట్టి ఏదేని అపరాధమునకైగాని, దొంగిలింపబడిన ఆస్తిని దొంగిలింపబడిన ఆస్తియని ఎరిగియుండియు, లేక అట్లని విశ్వసించుటకు కారణ ముండియు నిజాయితీ లేకుండా స్వీకరించిన, లేక ఉంచుకొనిన, లేక వ్యయనము చేయుటలో స్వచ్ఛందముగ సహాయపడిన ఏదేని అపరాధమునకైగాని ఏ వ్యక్తియైనను దోషస్థాపితుడైనప్పుడు అట్టి ఆస్తి యొక్క స్వాధీనమునకు హక్కుగల వ్యక్తికి దానిని తిరిగి ఇచ్చివేసినచో అట్టి ఆస్తియొక్క సద్భావపూర్వక కొనుగోలుదారుకెవరికైనను దానిని కోల్పోయినందుకై నష్టపరిహారమును చెల్లించుటకును,

వినియోగింపవలెనని న్యాయస్థానము ఉత్తరువు చేయవచ్చును.

(2) అపీలుకు లోనైయుండు కేసులో జుర్మానా విధింపబడినచో అపీలు సమర్పించుకొనుటకుగల గడువు ముగియుటకు పూర్వము, లేక, అపీలు సమర్పింప బడినచో, అపీలులో తీర్పు ఈయబడుటకు పూర్వము, అట్టి చెల్లింపు ఏదియు చేయబడరాదు.

(3) న్యాయస్థానము జుర్మానా ఒక భాగమ్మెయుండని దండనోత్తరువును విధించిన పక్షమున తీర్పునిచ్చునపుడు, ఏ కార్యమునకై నిందితుడు అట్టి దండనోత్తరువునకు గురియైనాడో, ఆ కార్యము ద్వారా ఏదేని నష్టమును, లేక హానిని అనుభవించిన వ్యక్తికి నష్టపరిహార రూపమున ఒక నిర్దిష్ట మొత్తమును చెల్లించుమని నిందితునికి ఉత్తరువు చేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువును, అపీలు న్యాయస్థానము లేక, ఉన్నత న్యాయస్థానము లేక, సెషను న్యాయస్థానము కూడ తన పునరీక్షణాధికారము లను వినియోగించుటలో చేయవచ్చును.

(5) అదే విషయమునకు సంబంధించిన ఏదేని తరువాతి సివిలు దావాలో నష్టపరిహారమును అధినిర్ణయించు సమయమున, న్యాయస్థానము ఈ పరిచ్ఛేదము క్రింద నష్టపరిహారముగ చెల్లింపబడిన, లేక రాబట్టుకొనబడిన ఏదేని మొత్తమును లెక్కలోనికి తీసికొనవలెను.

నిరాధారముగ అరెస్టు చేయబడిన వ్యక్తులకు నష్టపరిహారము.

358. (1) ఏ వ్యక్తియైనను పోలీసు అధికారిచే మరొక వ్యక్తిని అరెస్టు చేయించినప్పుడెల్లను, అట్టి అరెస్టును చేయించుటకు చాలినంత ఆధారమేదియు లేదని కేసును ఆకర్ణించు మేజిస్ట్రేటుకు తోచినచో, అట్లు అరెస్టు చేయబడిన వ్యక్తికి ఆ విషయములో అయిన కాలహరణమునకు వ్యయములకు అతనికి వంద రూపాయలకు మించకుండ ఆ మేజిస్ట్రేటు తాను సబబని తలచునట్టి నష్టపరిహారమును, అట్లు అరెస్టు చేయించిన వ్యక్తి చెల్లించవలెనని అధినిర్ణయించవచ్చును.

(2) అట్టి కేసులలో, ఒకరికంటె ఎక్కువ మంది వ్యక్తులు అరెస్టు చేయబడినచో, అట్టి మేజిస్ట్రేటు, వారిలో ప్రతి ఒక్కరికి అదే రీతిలో వంద రూపాయలకు మించకుండ తాను సబబని తలచునట్టి నష్టపరిహారము చెల్లించబడవలెనని అధినిర్ణయించవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద అధినిర్ణయింపబడు నష్టపరిహారమంతయు అది జుర్మానా అయిన ఎట్లో అట్లే వసూలు చేయబడవచ్చును, మరియు అది అట్లు వసూలు కానిచో, దానిని చెల్లించవలసిన వ్యక్తికి ముప్పది దినములకు మించని కాలావధికి, అట్టి మొత్తము అంతకుముందే చెల్లించబడిననే తప్ప, మేజిస్ట్రేటు సాధారణ కారావాస దండనోత్తరువును ఈయవలెను.

అసంజ్ఞేయ కేసులలో ఖర్చుల చెల్లింపుకు ఉత్తరువు.

359. న్యాయస్థానమునకు ఏదేని అసంజ్ఞేయ అపరాధమును గూర్చిన ఏదేని ఫిర్యాదు చేయబడినప్పుడెల్లను, న్యాయస్థానము నిందితునిపై దోషస్థాపన చేసినచో, అతనిపై విధించు శాస్తికి అదనముగ అభియోగములో ఫిర్యాదిచే భరింపబడిన ఖర్చు నంతయుగాని, అందలి ఏదేని భాగమునుగాని అతడు ఫిర్యాదికి చెల్లించవలెనని ఉత్తరువు చేయవచ్చును; అట్లు చెల్లించనిచో నిందితుడు ముప్పది దినములకు మించని కాలావధిక సాధారణ కారావాసము ననుభవించవలెనని కూడ ఉత్తరువు చేయవచ్చును; ఆదేశిక-ఫీజుల క్రింద, సాక్ష్యుల ఖర్చుల క్రింద, పీడరు ఫీజు క్రింద భరించబడిన వ్యయము న్యాయస్థానము యుక్తమని తలచునంతమేరకు అట్టి ఖర్చులలో చేరియుండవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువును, అపీలు న్యాయస్థానము లేక ఉన్నత న్యాయస్థానము, లేక సెషను న్యాయస్థానము కూడ తన పునరీక్షణాధికారము లను వినియోగించుటలో చేయవచ్చును.

పరివీక్షణ క్రింద మంచి నడవడితో మెలగునను భరోసాపై లేక మందలించి విడుదల చేయుటకు ఉత్తరువు.

360. (1) ఇరువది ఒక్క సంవత్సరములకు తక్కువ కాని వయసుగల ఎవరేని వ్యక్తి జుర్మానాతో మాత్రమే యైనను ఏడు సంవత్సరముల లేక అంతకు తక్కువ కాలావధిక కారావాసముతోనైనను శిక్షింపదగు అపరాధమునకు దోషస్థాపితుడైనప్పుడు గాని, ఇరువది ఒక్క సంవత్సరముల లోపు వయసుగల ఎవరేని వ్యక్తిపై లేక ఎవరేని స్త్రీపై మరణదండనతో లేక, యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగని అపరాధమునకు దోషస్థాపన జరిగినప్పుడుగాని, అపరాధిపై పూర్వదోషస్థాపన ఏదియు రుజువు పరచబడనియెడల, ఏ న్యాయస్థాన సమక్షమున అతనిపై దోషస్థాపన జరిగినదో ఆ న్యాయస్థానమునకు, అపరాధి యొక్క వయస్సు, శీలము లేక పూర్వపు నడతను, మరియు అపరాధము చేసినప్పటి పరిస్థితుల దృష్ట్యా పరివీక్షణ క్రింద మంచి నడవడితో మెలగునను భరోసాపై అపరాధిని విడుదల చేయుట ఉపయుక్తమని తోచినచో, ఆ న్యాయస్థానము అప్పటికప్పుడే అతనికి ఏదేని శిక్ష విధించుము దండనోత్తరువు నిచ్చుటకు బదులుగ, న్యాయస్థానము ఆదేశించునట్లు (మూడు సంవత్సరములకు మించని) కాలావధిలోపల పిలువబడినప్పుడు హాజరై దండనోత్తరువును స్వీకరించుటకును, మరియు ఆ లోపల శాంతియుతముగ నుండి సత్ప్రవర్తనతో మెలగుటకును, జామీను దార్లతోగాని, జామీనుదార్లు లేకుండగాని, బాండును వ్రాసియిచ్చిన మీదట అతనిని విడుదల చేయవలెనని ఆదేశించవచ్చును:

అయితే, ఎవరేని ప్రథమాపరాధి, ఉన్నత న్యాయస్థానము నుండి ప్రత్యేక అధికారము పొందని రెండవతరగతి మేజిస్ట్రేటుచే దోషస్థాపితుడైయుండి ఆ మేజిస్ట్రేటు

ఈ పరిచ్ఛేదము ద్వారా ఇవ్వబడిన అధికారములు వినియోగించవలసియున్నదని అభిప్రాయ పడినయెడల, అట్లని తన అభిప్రాయమును వ్రాసియుంచి నిందితుని మొదటి తరగతి మేజిస్ట్రేటు వద్దకు పంపుము, లేక అతని సమక్షమున హాజరగుటకై జామీను తీసికొని, అట్టి మేజిస్ట్రేటుకు ఆ ప్రొసీడింగులను సమర్పింపవలెను, అట్టి మేజిస్ట్రేటు ఉప పరిచ్ఛేము (2) లోని నిబంధనల ప్రకారము ఆ కేసును పరిష్కరించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లోని నిబంధనల ప్రకారము ప్రొసీడింగులు మొదటి తరగతి మేజిస్ట్రేటుకు సమర్పింపబడినయెడల, అట్టి మేజిస్ట్రేటు ఆ మీదట, కేసు ఆదిలో తనచే ఆకర్ణింబడియుండినచో తాను ఇచ్చియుండెడి దండనోత్తరువును ఈయ వచ్చును, లేక తాను చేసియుండెడి ఉత్తరువును చేయవచ్చును; ఏదేని అంశముపై అదనపు పరిశీలన లేక అదనపు సాక్ష్యము అవశ్యకమని అతడు తలచుచో తానే స్వయముగ అట్టి పరిశీలనను జరుపవచ్చును, లేక అట్టి సాక్ష్యమును తీసికొనవచ్చును, లేక అట్టి పరిశీలన జరుపవలసినదనిగాని లేక అట్టి సాక్ష్యము తీసికొనవలసినదని గాని ఆదేశించవచ్చును.

(3) దొంగతనము చేసినందుకు, భవనములో దొంగతనము చేసినందుకు, నిజాయితీ లేకుండా దుర్వినియోగము చేసినందుకు లేక దగాచేసినందుకు రెండు సంవత్సరములకు మించని కారావాసముతో భారత శిక్షాస్మృతి క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధము చేసినందుకు, లేక జుర్మానాతో మాత్రమే శిక్షింపదగు ఏదేని అపరాధమును చేసినందుకు, ఒక వ్యక్తి దోషస్థాపితుడైయుండి, అతనిపై పూర్వ దోషస్థాపనమేదియు రుజువుపరచబడని ఏ కేసులోనైనను, ఏ న్యాయస్థాన సమక్షమున అతడు దోషస్థాపితుడైనాడో ఆ న్యాయస్థానము అపరాధియొక్క వయస్సును, శీలమును, పూర్వపు నడతను గాని, శారీరక లేక మానసికస్థితినిగాని మరియు అపరాధము అల్పమైయుండుటను లేక అపరాధమును మన్నింపదగినదిగాజేయు పరిస్థితులను దృష్టియందుంచుకొని, తాను సబబని తలచినచో అతనిపై ఏదేని శిక్షను విధించుటకు బదులుగ, తగినట్లు మందలించిన మీదట అతనిని విడుదల చేయవచ్చును. 1860 లోని 45వ చట్టము.

(4) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువును, ఏదేని అపీలు న్యాయస్థానము లేక ఉన్నత న్యాయస్థానము లేక, సెషను న్యాయస్థానము కూడ తన పునరీక్షణాధికారము లను వినియోగించుటలో చేయవచ్చును.

(5) ఏ అపరాధి విషయముననైనను ఈ పరిచ్ఛేదము క్రింద ఒక ఉత్తరువు చేయబడినప్పుడు, ఉన్నత న్యాయస్థానము లేక సెషను న్యాయస్థానము, అట్టి న్యాయస్థానమునకు అపీలు చేసికొనుటకు హక్కు ఉన్నప్పుడు అపీలు చేయబడిన మీదట గాని, తన పునరీక్షణాధికారములను వినియోగించునప్పుడుగాని, అట్టి ఉత్తరువును త్రోసిపుచ్చి దానికి బదులు అట్టి అపరాధిపై శాసన ప్రకారము దండనోత్తరువు నీయవచ్చును:

అయితే, ఉన్నత న్యాయస్థానముగాని, సెషను న్యాయస్థానముగాని, అపరాధిని దోషస్థాపితుని చేసిన న్యాయస్థానము విధించగలిగియుండెడి దానికంటె అధిక మైన శిక్షను ఈ ఉపపరిచ్ఛేదము క్రింద విధించరాదు.

(6) 121, 124 మరియు 373 పరిచ్ఛేదముల నిబంధనలు, ఈ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి జామీనుదారులుగా నిలచినవారికి, వీల్లైనంతమేరకు వర్తించును.

(7) న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (1) క్రింద అపరాధిని విడుదల చేయ వలసినదిగా ఆదేశించుటకు పూర్వము ఆ అపరాధిగాని, అతని జామీనుదారు (ఎవరేని ఉన్నచో) అతను గాని, న్యాయస్థానము ఏ స్థలమున వ్యవహరించుచున్నదో ఆ స్థలములో, లేక షరతుల పాటింపుకై పేర్కొనబడిన కాలావధిలో అపరాధి బహుశ:

నివసించెడు స్థలములో స్థిర నివాసమునుగాని, క్రమబద్ధమైన జీవనోపాధినిగాని కలిగి యున్నాడని రూఢిచేసికొనవలెను.

(8) అపరాధిపై దోషస్థాపనచేసిన న్యాయస్థానముగాని, అపరాధి ఆదిలో అతడు చేసిన అపరాధము విషయములో అతనిపై చర్య తీసికొనగలిగియుండెడి న్యాయస్థానము గాని, అపరాధి తాను ఇచ్చిన ముచిలిక షరతులలో దేనినైనను పాటించలేదని అభిప్రాయ పడినచో అతనిని పట్టుకొనుటకై వారంటును జారీచేయవచ్చును.

(9) అట్టి ఏదేని వారంటుపై పట్టుకొనినప్పుడు, అపరాధిని వారంటును జారీచేసిన న్యాయస్థాన సమక్షమునకు వెంటనే తీసికొనిరావలెను; అట్టి న్యాయస్థానము, కేసు ఆకర్ణింపబడువరకు అతనిని అభిరక్షలోనుంచుటకు రిమాండు చేయవచ్చును లేక దండనోత్తరువు సమయమున హాజరు కావలెనను షరతుపై చాలినంత హామీతో అతని నుండి జామీను తీసికొని విడుదలచేయవచ్చును; అట్టి న్యాయస్థానము కేసును ఆకర్ణించిన మీదట దండనోత్తరువు నీయవచ్చును;

1958 లోని 20వ చట్టము. 1960 లోని 60వ చట్టము.

(10) ఈ పరిచ్ఛేదములోనిదేదియు అపరాధుల పరివీక్షణ చట్టము, 1958 లేక బాలల చట్టము, 1960 లేక బాలాకాపరాధుల చికిత్స, శిక్షణ లేక పునరావాసముల కొరకై తత్సమయమున అమలునందుడు ఏదేని ఇతర శాసనముయొక్క నిబంధనలకు భంగము కలిగించదు.

కొన్ని కేసులలో ప్రత్యేక కారణములను వ్రాసియుంచ వలసియుండుట.

361. ఏ కేసులోనైనను, న్యాయస్థానము–

(ఏ) 360వ పరిచ్ఛేదము క్రిందగాని, అపరాధుల పరివీక్షణ చట్టము, 1958 యొక్క నిబంధనల క్రిందగాని నిందితునిపట్ల చర్యతీసికొనగలిగియుండి; లేక

(బీ) బాలల చట్టము, 1960 క్రిందగాని, బాలకాపరాధుల చికిత్స, శిక్షణ, లేక పునరావాసముల కొరకై తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రిందగాని బాలకాపరాధిపట్ల చర్యతీసికొనగలిగియుండి,

అట్లు చేయనియెడల, ఆ న్యాయస్థానము అట్లు చేయనందుకుగల ప్రత్యేక కారణములను తన తీర్పులో వ్రాసియుంచవలెను.

న్యాయస్థానము తీర్పును మార్పు చేయరాదు.

362. ఈ స్మృతిలోగాని, తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనములోగాని నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, న్యాయస్థానమేదియు, కేసును పరిష్కరించుచు చేసిన తన తీర్పుపై, లేక అంతిమ ఉత్తరువుపై సంతకము చేసిన తరువాత దానిని, వ్రాయుటలోగాని, లెక్కకట్టుటలోగాని వచ్చిన అందలి పొర పాట్లను సరిదిద్దుటకు తప్ప, మార్చరాదు, లేక పునర్విలోకనము చేయరాదు.

నిందితునికి, ఇతర వ్యక్తులకు తీర్పు నకలును ఈయవలసి యుండుట.

363. (1) నిందితునకు కారావాస దండనోత్తరువు ఇచ్చినపుడు తీర్పు చెప్పిన వెనువెంటనే తీర్పు యొక్క నకలును అతనికి మూల్యరహితముగ ఈయవలెను.

(2) నిందితుడు దరఖాస్తుచేసిన మీదట తీర్పుయొక్క ధ్రువీకృతమైన నకలును లేక అతడు అట్లు కోరినప్పుడు, ఆచరణ సాధ్యమగుచో, అతని స్వభాషలోను, లేక న్యాయస్థాన భాషలోను దాని అనువాదమును జాప్యము లేకుండ అతనికి ఈయవలెను; అట్టి నకలు, నిందితుడు తీర్పుపై అపీలు చేసికొనదగు ప్రతికేసులోను, మూల్యరహితముగ ఈయబడవలెను:

అయితే, మరణదండనోత్తరువు ఈయబడినయెడల లేక ఉన్నతన్యాయస్థానముచే భాయపరచబడినయెడల తీర్పుయొక్క ధ్రువీకృత నకలును నిందితుడు దానికై దరఖాస్తు చేసినను చేయకున్నను, వెంటనే అతనికి మూల్యరహితముగ ఈయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలు, నిందితుడు అపీలుచేసికొనదగు తీర్పుకు సంబంధించి వర్తించునట్లే 117వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువుకు సంబంధించి వర్తించును.

(4) ఏదేని న్యాయస్థానముచే నిందితునకు మరణదండనోత్తరువు ఈయబడియుండి, అట్టి తీర్పుపై అపీలు చేసికొనుటకు అతనికి హక్కు ఉన్నప్పుడు అతడు అపీలు చేయగోరుచో, ఏ కాలావధి లోపల అపీలు చేయవలసియుండునో న్యాయస్థానము అతనికి తెలియజేయవలెను.

(5) ఉపపరిచ్ఛేదము (2)లో నిబంధనలు వేరు విధముగా ఉన్నచో తప్ప, క్రిమినలు న్యాయస్థానముచే ఈయబడిన తీర్పు, లేక ఉత్తరువు ప్రభావమునకు గురియైన ఏ వ్యక్తికైనను, ఈ విషయమున అతడు దరఖాస్తుచేసి విహితపరచబడిన చార్జీలను చెల్లించిన మీదట అట్టి తీర్పు లేక ఉత్తరువుయొక్క లేక ఏదేని వాజ్మూలము లేక రికార్డులోని ఇతర భాగముయొక్క నకలును ఈయవలెను:

అయితే, న్యాయస్థానము, ఏదేని ప్రత్యేక కారణమునుబట్టి తాను సబబని తలచినచో, ఆ నకలును అతనికి మూల్యరహితముగ ఈయవచ్చును.

(6) ఉన్నత న్యాయస్థానము, నియమములనుచేసి, తద్వారా ఏర్పాటుచేసిన ఫీజును చెల్లించిన మీదట మరియు అట్టి షరతులకు లోబరచి, క్రిమినలు న్యాయ స్థానపు ఏదేని తీర్పుయొక్క లేక ఉత్తరువుయొక్క నకళ్లను, ఆ తీర్పు, లేక ఉత్తరువు ప్రభావమునకు గురికాని ఏ వ్యక్తికైనను ఇచ్చుటకై అట్టి నియమముల ద్వారా నిబంధనలను చేయవచ్చును.

364. తీర్పుయొక్క మాతృకను పోలీసింగుల రికార్డుతో పొలు చేయవలెను; మాతృక న్యాయస్థాన భాషకానట్టి భాషలో వ్రాసియుంచబడియుండి, నిందితుడు అట్లు కోరునెడల, న్యాయస్థాన బాషలో తీర్పుయొక్క అనువాదమును రికార్డులో చేర్చవలెను. తీర్పును ఎప్పుడు అనువదించ వలెను.

365 సెషను న్యాయస్థానముచే లేక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుచే విచారణ జరుపబడిన కేసులలో, న్యాయస్థానము, లేక సందర్భానుసారముగ, అట్టి మేజిస్ట్రేటు తన నిశ్చయము యొక్క మరియు దండనోత్తరువు (ఏదేని ఉండుచో) దానియొక్క నకలును ఎవరి స్థానిక అధికారితలో ఆ విచారణ జరుపబడినదో ఆ జిల్లా మేజిస్ట్రేటుకు పంపవలెను. సెషను న్యాయ స్థానము నిశ్చ యము యొక్క, దండనోత్తరువు యొక్క నకలును జిల్లా మేజిస్ట్రే టుకు పంపవలసి యుండుట.

అధ్యాయము 28.

మరణదండనోత్తరువులను ఖాయపరచుటకై సమర్పించుట.

366. (1) సెషను న్యాయస్థానము మరణదండనోత్తరువు ఇచ్చినపుడు, పోలీసు డింగులను ఉన్నత న్యాయస్థానమునకు సమర్పించవలెను; ఉన్నత న్యాయస్థానము ఖాయపరచిననే తప్ప, ఆ దండనోత్తరువును అమలుపరచరాదు. సెషను న్యాయ స్థానము మరణ దండనోత్తరువును ఖాయపరచుటకై సమర్పించవలసి యుండుట.

(2) దండనోత్తరువునిచ్చు న్యాయస్థానము దోషస్థాపితుడైన వ్యక్తిని వారంటు క్రింద జైలులో అభిరక్షకై పంపవలెను.

367. (1) అట్టి పోలీసింగులు సమర్పింపబడినప్పుడు దోషస్థాపితుడైన వ్యక్తి కృతాపరాధుడా కాదా అను అంశముపై ఇంకను పరిశీలన జరుగవలెనని, లేక అదనపు సాక్ష్యము తీసికొనబడవలెనని ఉన్నత న్యాయస్థానము తలచుచో అది స్వయముగా అట్టి పరిశీలనను జరుపవచ్చును, లేక అదనపు సాక్ష్యమును తీసికొనవచ్చును, లేక సెషను న్యాయస్థానమును అట్లు జరుపుమని, లేక తీసికొనుమని ఆదేశించవచ్చును పరిశీలన ఇంకను జరుపవలెనని లేక అదనపు సాక్ష్యమును తీసికొనవలెనని ఆదేశించుటకు అధికారము.

(2) ఉన్నతన్యాయస్థానము అన్యథా ఆదేశించిననే తప్ప, అట్టి పరిశీలన జరుగుచున్నప్పుడు లేక- అట్టి సాక్ష్యము తీసికొనబడుచున్నప్పుడు దోషస్థాపితుడైన వ్యక్తికి హాజరుకావలసిన అక్కరలేకుండజేయవచ్చును.

(3) పరిశీలనగాని, సాక్ష్యముగాని ఏదేని ఉండుచో ఉన్నతన్యాయస్థానముచే జరుపబడనప్పుడు, లేక తీసికొనబడనప్పుడు, అట్టి పరిశీలన లేక సాక్ష్యపు పర్యవసానము ఏమైనది అట్టి న్యాయస్థానమునకు ధ్రువపరచి పంపవలెను.

దండనోత్తరువును ఖాయపరచుటకు లేక దోషస్థాపనను రద్దుచేయుటకు ఉన్నత న్యాయస్థానమునకు అధికారము.

368. 366వ పరిచ్ఛేదము క్రింద సమర్పింపబడిన ఏ కేసులోనైనను ఉన్నత న్యాయస్థానము-

(ఏ) దండనోత్తరువును ఖాయపరచవచ్చును, లేక శాసనప్రకారముగా ఏదేని ఇతర దండనోత్తరువును ఈయవచ్చును;

(బీ) దోషస్థాపనను రద్దుచేసి, సెషను న్యాయస్థానము ఏ అపరాధమునకై నిందితునిపై దోషస్థాపన చేసియుండవచ్చునో అతనిపై ఆ అపరాధమునకు దోషస్థాపన చేయవచ్చును, లేక అదే ఆరోపణపైగాని సవరింపబడిన ఆరోపణపైగాని క్రొత్తగా విచారణ జరుపుటకై ఉత్తరువు చేయవచ్చును, లేక

(సీ) నిందిత వ్యక్తిని దోషముక్తుని చేయవచ్చును:

అయితే, అపీలు చేయుటకై అనుమతింపబడు గడువు ముగియునంతవరకు, లేక అట్టి గడువు లోపల అపీలు సమర్పింపబడినచో అట్టి అపీలు పరిష్కరింపబడువరకు ఖాయపరచు ఉత్తరువేదియు ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడరాదు.

ఖాయపరచు ఉత్తరువుపై లేక నూతన దండనోత్తరువుపై ఇరువురు న్యాయాధీశులు సంతకము చేయవలసియుండుట.

369. అట్లు సమర్పింపబడిన ప్రతియొక కేసులో ఉన్నత న్యాయస్థానము దండనోత్తరువును ఖాయపరచుటగాని నూతన దండనోత్తరువు లేక ఇతర ఉత్తరువును ఇచ్చుటగాని, అట్టి న్యాయస్థానము ఇరువురు లేక అంతకెక్కువ మంది న్యాయాధీశులతో కూడియున్నచోనప్పుడు, వారిలో కనీసము ఇరువురి సంతకము క్రింద జరుగవలెను.

భిన్నాభిప్రాయములున్న సందర్భములో ప్రక్రియ.

370. అట్టి ఏదేని కేసును న్యాయపీఠము ఆకర్ణించియుండి, అందలి న్యాయాధీశులు భిన్నాభిప్రాయులైన సమాన పక్షములుగ చీలినయెడల, కేసును 392వ పరిచ్ఛేద నిబంధనల ప్రకారము నిర్ణయించవలెను.

ఖాయపరచబడుటకై ఉన్నత న్యాయస్థానమునకు సమర్పించిన కేసులలో ప్రక్రియ.

371. మరణదండనోత్తరువును ఖాయపరచుటకై సెషను న్యాయస్థానము ఉన్నత న్యాయస్థానమునకు సమర్పించిన కేసులలో, ఉన్నతన్యాయస్థానము ఖాయపరచు ఉత్తరువును లేక ఇతర ఉత్తరువును చేసిన తరువాత, ఉన్నత న్యాయస్థానపు సమువితాధికారి జాప్యములేకుండ ఆ ఉత్తరువు నకలును ఉన్నత న్యాయస్థానపు ముద్రవేసి తన అధికారిక సంతకముతో సాక్ష్యాంకనమొనర్చి సెషను న్యాయస్థానమునకు పంపవలెను.

అధ్యాయము 29.

అపీళ్లు.

నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, అపీలు లేకుండుట.

372. ఈ సంహితయొక్క లేక తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనల ప్రకారము తప్ప, క్రిమినలు న్యాయస్థానపు తీర్పు, లేక ఉత్తరువుపై అపీలు ఏదియు ఉండదు.

శాంతియుతముగ లేక సత్ప్రవర్తనతో మెలగుటకై హామీకోరు ఉత్తరువులపై లేక జామీనుదారును నిరాకరించు లేక త్రోసివేయు ఉత్తరువులపై అపీలు.

373. ఏ వ్యక్తియైనను-

(i) శాంతియుతముగ లేక, సత్ప్రవర్తనతో మెలగుటకు హామీ ఈయవలెనని 117వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేయబడినయెడల, లేక

(ii) 121వ పరిచ్ఛేదము క్రింద జామీనుదారును నిరాకరించు, లేక త్రోసివేయు ఏదేని ఉత్తరువు వలన వ్యథితుడైనయెడల,

అట్టి ఉత్తరువుపై సెషను న్యాయస్థానమునకు అపీలు చేసికొనవచ్చును:

అయితే, ఈ పరిచ్ఛేదములోనిదేదియు 122వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లేక ఉపపరిచ్ఛేదము (4) యొక్క నిబంధనల ననుసరించి సెషన్సు న్యాయాధీశుని సమక్షమున చర్యలకు గురియైన వ్యక్తులకు వర్తించదు.

ప్రత్యేక దోషస్థాపనలపై అపీలు.

374. (1) ఉన్నత న్యాయస్థానముచే దానియొక్క అసాధారణ అరంధిక క్రిమినలు అధికారితలో జరుపబడిన విచారణలో దోషస్థాపితుడైన ఏ వ్యక్తియైనను సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు చేసికొనవచ్చును:

(2) సెషన్సు న్యాయాధీశునిచే, లేక అదనపు సెషన్సు న్యాయాధీశునిచే జరుపబడిన విచారణలోగాని, ఏదేని ఇతర న్యాయస్థానముచే జరుపబడిన ఏ విచారణలో తనపై లేక అదే విచారణలో దోషస్థాపితుడైన ఎవరేని ఇతర వ్యక్తిపై ఏడు సంవత్సరములకు మించిన కారావాసమునకు దండనోత్తరువీయబడినదో ఆ విచారణలోగాని, దోషస్థాపితుడైన ఏ వ్యక్తియైనను, ఉన్నత న్యాయస్థానమునకు అపీలు చేసికొనవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) లోని నిబంధనలు వేరు విధముగా ఉన్నచో తప్ప, ఏ వ్యక్తియైనను-

(ఏ) మహానగర మేజిస్ట్రేటుచే లేక సహాయక సెషన్సు న్యాయాధీశునిచే, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటుచే, లేక రెండవ తరగతి మేజిస్ట్రేటుచే జరుపబడిన విచారణలో దోషస్థాపితుడైనయెడల, లేక

(బీ) 325వ పరిచ్ఛేదము క్రింద దండనోత్తరువునకు గురియైనయెడల, లేక

(సీ) ఎవరేని మేజిస్ట్రేటుచే 360వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేయబడినయెడల, లేక దండనోత్తరువీయబడినయెడల,

అతడు సెషను న్యాయస్థానమునకు అపీలు చేసికొనవచ్చును.

నిందితుడు దోషమును ఒప్పుకొని నపుడు కొన్ని కేసులలో అపీలు లేకుండుట.

375. 374వ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, నిందితుడు దోషమును ఒప్పుకొనియుండి, అట్టి ఒప్పుదలపై దోషస్థాపితుడైనయెడల,

(ఏ) దోషస్థాపన ఉన్నత న్యాయస్థానముచే చేయబడినదైనచో, లేక

(బీ) దోషస్థాపన సెషను న్యాయస్థానముచే, మహానగర మేజిస్ట్రేటుచే, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటుచే, లేక రెండవ తరగతి మేజిస్ట్రేటుచే చేయబడినదైనచో, దండనోత్తరువు యొక్క విస్తృతిని, లేక శాసనబద్ధతను గురించి తప్ప,

అపీలు ఉండదు.

స్వల్ప కేసులలో అపీలు లేకుండుట.

376. 374వ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, ఈ క్రింది కేసులలో దేనిలోనైనను, అనగా-

(ఏ) ఉన్నత న్యాయస్థానము ఆరు మాసములకు మించని కాలావధిక కారావాసమునకు, లేక వెయ్యి రూపాయలకు మించని జుర్మానాకు లేక అట్టి కారావాసము, జుర్మానాలకు రెండింటికిని మాత్రమే దండనోత్తరువునిచ్చినయెడల

(బీ) సెషను న్యాయస్థానము, లేక మహానగర మేజిస్ట్రేటు మూడు మాసములకు మించని కాలావధిక కారావాసమునకు, లేక రెండువందల రూపాయలకు మించని జుర్మానాకు, లేక అట్టి కారావాసము, జుర్మానాలకు రెండింటికిని మాత్రమే దండనోత్తరువు నిచ్చినయెడల;

(సీ) మొదటి తరగతి మేజిస్ట్రేటు వందరూపాయలకు మించని జుర్మానాకు మాత్రమే దండనోత్తరువు నిచ్చినయెడల; లేక

(డీ) సంక్షిప్త విచారణ జరుపబడిన కేసులో, 260వ పరిచ్ఛేదము క్రింద వ్యవహరించుటకు అధికారము పొందిన మేజిస్ట్రేటు రెండువందల రూపాయలకు మించని జుర్మానాకు మాత్రమే దండనోత్తరువు ఇచ్చినయెడల,

దోషస్థాపితుడైన వ్యక్తికి అపీలు ఉండదు:

అయితే, ఆ దండనోత్తరువుతో ఏదేని ఇతర శిక్షను కలిపినచో, అట్టి ఏదేని దండనోత్తరువుపై అపీలు చేయవచ్చును, కాని అట్టి దండనోత్తరువుపై–

(i) దోషస్థాపితుడైన వ్యక్తి శాంతియుతముగ మెలగుటకై హామీ ఈయవలెనని అతనికి ఉత్తరువు చేయబడినదను ఆధారముపై మాత్రమే, లేక

(ii) జుర్మానా చెల్లింపకపోయినయెడల కారావాసము ననుభవించవలెనను ఆదేశము ఆ దండనోత్తరువులో చేర్చబడియున్నదను ఆధారముపై మాత్రమే, లేక

(iii) విధింపబడిన మొత్తపు జుర్మానా ఆ కేసు విషయములో ఇందు ఇంతకు పూర్వము నిర్దిష్టమైన మొత్తమునకు మించనిచో, ఆ కేసులో ఒకటి కంటె ఎక్కువ జుర్మానాలు దండనోత్తరువులో విధింపబడినవను ఆధారముపై మాత్రమే

అపీలు చేయరాదు.

దండనోత్తరువుపై రాజ్యప్రభుత్వము అపీలుచేయుట.

377. (1) ఉపపరిచ్ఛేదము (2)లో నిబంధనలు వేరువిధముగా ఉన్ననే తప్ప, రాజ్యప్రభుత్వము ఉన్నత న్యాయస్థానము కానట్టి ఏదేని న్యాయస్థానముచే జరుపబడిన విచారణలో దోషస్థాపన చేయబడిన ఏ కేసులోనైనను, దండనోత్తరువులోని దండన చాలదను ఆధారముపై ఆ దండనోత్తరువుపై ఉన్నత న్యాయస్థానములో అపీలు వేయవలసినదని పబ్లిక్ ప్రాసిక్యూటరును ఆదేశించవచ్చును.

1946 లోని 25వ చట్టము.

(2) అట్టి దోషస్థాపన, ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బంది చట్టము, 1946 క్రింద ఏర్పాటు చేయబడిన ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బందిచేగాని, ఈ స్మృతి కానట్టి ఏదేని ఇతర కేంద్ర చట్టము క్రింద అపరాధమును దర్యాప్తు చేయుటకై అధికారము పొందిన ఏదేని ఇతర ఏజెన్సీచేగాని, అపరాధము దర్యాప్తు చేయబడిన కేసులోనిదైనచో, దండనోత్తరువులోని దండన చాలదను ఆధారముపై ఆ దండనోత్తరువుపై ఉన్నత న్యాయస్థానములో అపీలు చేయవలెనని కేంద్ర ప్రభుత్వము కూడ పబ్లిక్ ప్రాసిక్యూటరును ఆదేశించవచ్చును.

(3) దండనోత్తరువులోని దండన చాలదను ఆధారముపై ఆ దండనోత్తరువుపై అపీలు పైలు చేయబడినప్పుడు, ఉన్నత న్యాయస్థానము దండనను ఎందుకు పెంచరాదో సంజాయిషీ యిచ్చుకొనుటకు నిందితునకు యుక్తమగు అవకాశమునిచ్చిన తరువాత తప్ప, ఆ దండనను పెంచరాదు, మరియు సంజాయిషీ యిచ్చినపుడు, నిందితుడు తన దోషముక్తి కొరకుగాని దండనను తగ్గించవలెననిగాని వాదించవచ్చును.

దోషముక్తిచేసిన సందర్భములో అపీలు.

378. (1) ఉపపరిచ్ఛేదము (2) లోని నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, మరియు ఉపపరిచ్ఛేదములు (3), (5)ల లోని నిబంధనలకు లోబడి, రాజ్యప్రభుత్వము, ఉన్నత న్యాయస్థానము కానట్టి ఏదేని ఇతర న్యాయస్థానముచే

దోషముక్తి చేయుము ఈయబడిన అరంభ లేక అపీలు ఉత్తరువుపై లేక సెషను న్యాయస్థానముచే పునరీక్షణలో దోషముక్తి చేయుము ఈయబడిన ఉత్తరువుపై ఉన్నత న్యాయస్థానములో అపీలు చేయవలసినదని పబ్లిక్‌ప్రాసిక్యూటరును ఆదేశించవచ్చును.

(2) అట్టి దోషముక్తి ఉత్తరువు, ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బంది చట్టము, 1946 క్రింద ఏర్పాటు చేయబడిన ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బందిచేగాని, ఈ స్మృతి కానట్టి ఏదేని ఇతర కేంద్ర చట్టము క్రింద అపరాధమును దర్యాప్తు చేయుటకై అధికారము పొందిన ఏదేని ఇతర ఏజెన్సీచేగాని అపరాధము దర్యాప్తు చేయబడిన ఏదేని కేసులో ఈయబడినచో, ఆ దోషముక్తి ఉత్తరువపై ఉన్నత న్యాయస్థానములో అపీలు వేయవలసినదని ఉపపరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలకు లోబడి, కేంద్ర ప్రభుత్వము కూడ పబ్లిక్‌ప్రాసిక్యూటరును ఆదేశించవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1), లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింద అపీలేదియు ఉన్నత న్యాయస్థానపు అనుజ్ఞతో తప్ప, స్వీకరింపబడరాదు.

(4) అట్టి దోషముక్తి ఉత్తరువు, ఫిర్యాదుపై తేబడిన ఏదేని కేసులో ఈయబడినచ్చోయుండి, ఈ విషయమున ఫిర్యాదిచే ఉన్నత న్యాయస్థానమునకు దరఖాస్తు చేయబడిన మీదట, ఆ దోషముక్తి ఉత్తరువుపై అపీలు చేసికొనుటకై అది ప్రత్యేక అనుజ్ఞను మంజూరు చేసినచో, ఫిర్యాద ఉన్నత న్యాయస్థానములో అట్టి అపీలును చేయవచ్చును.

(5) దోషముక్తి ఉత్తరువుపై అపీలు చేయుటకై ప్రత్యేక అనుజ్ఞ మంజూరు కొరకు ఉపపరిచ్ఛేదము (4) క్రింద దరఖాస్తు ఏదియు ఫిర్యాది పబ్లిక్‌కు సేవకుడగు నెడల దోషముక్తి ఉత్తరువు తేదీనుండి లెక్కింపబడు ఆరు మాసములు గడచిన తరువాతను, ప్రతి ఇతర కేసులో అట్లు లెక్కింపబడు ఆరువది దినములు గడచిన తరువాతను ఉన్నత న్యాయస్థానముచే స్వీకరింపబడరాదు.

(6) ఏ కేసులోనయినను దోషముక్తి ఉత్తరువుపై అపీలుచేయుటకై ప్రత్యేక అనుజ్ఞ మంజూరు కొరకు ఉపపరిచ్ఛేదము (4) క్రింద చేసిన దరఖాస్తు నిరాకరింప బడినచో, ఆ దోషముక్తి ఉత్తరువుపై ఉపపరిచ్ఛేదము (1) క్రిందగాని ఉపపరిచ్ఛేదము (2) క్రిందగాని అపీలేదియు ఉండదు.

ఉన్నత న్యాయ స్థానముచే దోషస్థాపన జరిగిన కొన్ని కేసులలో అపీలు.

379. నిందితుణ్ణి దోషముక్తిసిచేయు ఉత్తరువును అపీలులో ఉన్నత న్యాయ స్థానము విపర్యస్తముచేసి అతనిపై దోషస్థాపనచేసి అతనికి మరణదండన, లేక యావజ్జీవ కారావాసము, లేక పది సంవత్సరములు లేక్ అంతకు మించిన కాలావధి కైనను కారావాస దండనోత్తరువునిచ్చునెడల, అతడు సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు చేసికొనవచ్చును.

కొన్ని కేసులలో అపీలుచేయుటకు ప్రత్యేకమైన హక్కు.

380. ఈ అధ్యాయములో ఏమియున్నప్పటికిని, ఒకే విచారణలో ఒకరికన్న ఎక్కువ మంది వ్యక్తులు దోషస్థాపితులైయుండి, అట్టి వ్యక్తులలో ఎవరి విషయముననైన అపీలు చేసికొనదగు తీర్పు, లేక ఉత్తరువు ఈయనప్పుడు, అట్టి విచారణలో దోషస్థాపితుడైన వ్యక్తులలో అందరికిగాని, వారిలో ఎవరికైనగాని అపీలు చేసికొను హక్కుఉండును.

సెషను న్యాయ స్థానమునకు చేయబడిన అపీలు ఎట్లు ఆకర్షింపబడును.

381. (1) ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలకు లోబడి, సెషను న్యాయస్థానమునకు లేక సెషన్సు న్యాయాధీశునకు చేయబడిన అపీలును సెషన్సు న్యాయాధీశుడుగాని, అదనపు సెషన్సు న్యాయాధీశుడుగాని ఆకర్షించవలెను:

అయితే, రెండవ తరగతి మేజిస్ట్రేటుచే జరుపబడిన విచారణలోని దోషస్థాపనపై చేయబడిన అపీలును సహాయక సెషన్సు న్యాయాధీశుడుగాని, ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుగాని ఆకర్షించి పరిష్కరించవచ్చును.

(2) అదనపు సెషన్సు న్యాయాధీశుడు, సహాయక సెషన్సు న్యాయాధీశుడు లేక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు తనకు ఆ డివిజన్ సెషన్సు న్యాయాధీశుడు సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా అప్పగించునట్టి లేక ఉన్నత న్యాయస్థానము ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఆకర్షించవలసినదని తనను ఆదేశించునట్టి అపీళ్లను మాత్రమే ఆకర్షించవలెను.

అపీలు అర్జీ. 382. ప్రతి అపీలును, అపీలుదారుగాని, అతని ప్లీడరుగాని వ్రాతమూలకమైన అర్జీ రూపములో చేయవలెను; అట్టి ప్రతియొక అర్జీతో, (అది ఏ న్యాయస్థానములో చేయబడినదో ఆ న్యాయస్థానము అన్యథా ఆదేశించిననే తప్ప) అపీలు చేయబడిన తీర్పు యొక్క లేక ఉత్తరువు యొక్క నకలును జతపరచవలెను.

అపీలుదారు జైలులో ఉన్నప్పుడు ప్రక్రియ. 383. అపీలుదారు జైలులో ఉన్నచో, అతడు తన అపీలు అర్జీని దానితో జతపరచబడు నకళ్లను జైలుయొక్క బాధ్యతగల అధికారికి సమర్పించవచ్చును, ఆ అధికారి ఆ మీదట అట్టి అర్జీని, నకళ్లను సముచిత అపీలు న్యాయస్థానమునకు పంపవలెను.

అపీలును సంక్షిప్తముగ కొట్టివేయుట. 384. (1) 382వ పరిచ్ఛేదము, లేక 383వ పరిచ్ఛేదము క్రింద అందిన అపీలు అర్జీని మరియు తీర్పుయొక్క నకలును పరీక్షించిన మీదట, ఔక్యము కలిగించు కొనుటకు చాలినంత ఆధారమేదియు లేదని అపీలు న్యాయస్థానము తలచినచో అది అపీలును సంక్షిప్తముగ కొట్టివేయవచ్చును:

అయితే–

(ఏ) 382వ పరిచ్ఛేదము క్రింద వేయబడిన అపీలేదియు, దానిని సమర్థించుచు వాదించుటకు అపీలుదారుకు లేక అతని ప్లీడరుకు యుక్తమైన అవకాశము ఈయనిదే, కొట్టివేయబడరాదు;

(బీ) 383వ పరిచ్ఛేదము క్రింద వేయబడిన అపీలేదియు, ఆ అపీలు నిస్సారమైనదనిగాని, నిందితుణ్ణి న్యాయస్థాన సమక్షమున అధిరక్షలో హాజరుపెట్టుటకగు అసౌకర్యము కేసు పరిస్థితుల దృష్ట్యా అసమంజసమనిగాని అపీలు న్యాయస్థానము తలచిననే తప్ప, అపీలును సమర్థించుచు వాదించుటకు అపీలుదారుకు యుక్తమైన అవకాశము ఈయనిదే కొట్టివేయబడరాదు;

(సీ) 383వ పరిచ్ఛేదము క్రింద వేయబడిన అపీలేదియు, అట్టి అపీలు వేయుటకు అనుమతింపబడు గడువు ముగియునంతవరకు, సంక్షిప్తముగ కొట్టివేయ బడరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద అపీలును కొట్టివేయుటకు పూర్వము, న్యాయ స్థానము కేసుయొక్క రికార్డులను తెప్పించవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద అపీలును కొట్టివేయునది సెషను న్యాయ స్థానము, లేక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము అయినయెడల, ఆ న్యాయస్థానము అట్లు చేయుటకై తనకుగల కారణములను వ్రాసియుంచవలెను.

(4) 383వ పరిచ్ఛేదము క్రింద వేయబడిన అపీలు ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్తముగ కొట్టివేయబడియుండి, అపీలు న్యాయస్థానము, అదే అపీలుదారు తరపున 382వ పరిచ్ఛేదము క్రింద యథోచితముగా వేయబడిన మరియొక అపీలు అర్జీ తనచే పర్యాలోచింపబడలేదని నిశ్చయించినయెడల, 393వ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, ఆ న్యాయస్థానము, న్యాయము చేకూర్చుటకు ఆవశ్యకమని అభిప్రాయపడినచో, అట్టి అపీలును ఆకర్షించి శాసనానుసారముగ పరిష్కరించవచ్చును.

సంక్షిప్తముగ కొట్టివేయబడని అపీళ్లను అకరించుటకైన ప్రక్రియ.

385. (1) అపీలు న్యాయస్థానము అపీలును సంక్షిప్తముగ కొట్టివేయనిచో, అది అట్టి అపీలును అకరించునట్టి వేళను, స్థలమును గూర్చి–

(i) అపీలుదారుకు లేక అతని ప్లీడరుకు;

(ii) ఈ విషయమున రాజ్యప్రభుత్వము నియమించునట్టి అధికారికి;

(iii) ఫిర్యాదుపై తేబడిన కేసులోని దోషస్థాపన తీర్పుపై అపీలు చేయబడినచో, ఫిర్యాదికి;

(iv) అపీలు 377వ పరిచ్ఛేదము, లేక 378వ పరిచ్ఛేదము క్రిందిదైనచో, నిందితునకు

నోటీసును ఇప్పించవలెను; అట్టి అధికారికి, ఫిర్యాదికి, నిందితునకు అపీలు ఆధారపత్రపు నకలును కూడ అందజేయవలెను.

(2) అపీలు న్యాయస్థానము అప్పుడు, కేసు రికార్డు అదివరకే ఆ న్యాయస్థానములో లేనిచో అట్టి రికార్డును తెప్పించి పక్షకారుల వాదములను అకరించవలెను:

అయితే, అపీలు దండనోత్తరువు యొక్క విస్తృతిని లేక శాసనబద్ధతను గురించినది మాత్రమే అయినచో, న్యాయస్థానము రికార్డును తెప్పించకుండనే అపీలును పరిష్కరించవచ్చును.

(3) దోషస్థాపనపై అపీలుకుగల ఆధారము దండనోత్తరువు అతి కాఠిన్యమైనదని మాత్రమే అయినయెడల, అపీలుదారు న్యాయస్థాన అనుజ్ఞతో తప్ప, ఏదేని ఇతర ఆధారము ఆసరాగా వాదించరాదు, లేక అట్టి అతని వాదనను న్యాయస్థానము ఆకరించరాదు.

న్యాయస్థానపు అధికారములు.

386. అట్టి రికార్డును పరిశీలించి, హాజరులోనున్నచో అపీలుదారును, లేక అపీలు అతని ప్లీడరును, మరియు, హాజరులోనున్నచో, పబ్లికు ప్రాసిక్యూటరును, మరియు 377వ పరిచ్ఛేదము, లేక 378వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన అపీలు అయిన సందర్భములో, హాజరులోనున్నచో నిందితుణ్ణి ఆకరించిన తరువాత, అపీలు న్యాయస్థానము, దోక్యము కలిగించుకొనుటకు చాలినంత ఆధారమేదియులేదని తలచుచో, అపీలును కొట్టివేయవచ్చును; లేక–

(ఏ) దోషముక్తి ఉత్తరువుపై చేయబడిన అపీలులో అట్టి ఉత్తరువును విపర్యస్తముచేసి ఇంకను పరిశీలన జరుపబడవలెననిగాని, సందర్భానుసారముగ నిందితునిపై పునర్విచారణ జరుపవలెనని లేక నిందితుణ్ణి విచారణకు పంపవలెననిగాని ఆదేశించవచ్చును, లేక అతడు దోషియని నిశ్చయముచేసి శాసనానుసారము అతనికి దండనోత్తరువు నీయవచ్చును;

(బీ) దోషస్థాపనపై చేయబడిన అపీలులో–

(i) నిశ్చయమును దండనోత్తరువును విపర్యస్తముచేసి నిందితుణ్ణి దోషముక్తుని చేయవచ్చును లేక ఉన్మోచితుని చేయవచ్చును, లేక అట్టి అపీలు న్యాయస్థానమునకు అధీనస్థమైయుండి సమర్థ అధికారిత గల న్యాయస్థానము అతనిపై పునర్విచారణ జరుపవలెనని లేక అతనిని విచారణకై పంపవలెనని ఉత్తరువు చేయవచ్చును, లేక

(ii) దండనోత్తరువును భాయపరుచు నిశ్చయమును మార్చవచ్చును లేక

(iii) నిశ్చయమును మార్చుచుగాని మార్చకుండగాని, దండనను పెంచకుండ దానియొక్క తరహాను, లేక విస్తృతిని, లేక తరహాను మరియు విస్తృతిని మార్చవచ్చును.

(బీ) దండనను పెంచుటకొరకైన అపీలులో–

(i) నిశ్చయమును, దండనోత్తరువును విపర్యస్తముచేసి నిందితుణ్ణి దోషముక్తుని చేయవచ్చును లేక ఉన్మోచితుని చేయవచ్చును, లేక ఆ అపరాధమును విచారణ జరుపుటకు సమర్థతకలిగిన న్యాయస్థానము అతనిపై పునర్విచారణ జరుపవలెనని ఉత్తరువు చేయవచ్చును; లేక

(ii) దండనోత్తరువును భాయపరచుచు నిశ్చయమును మార్చవచ్చును, లేక

(iii) నిశ్చయమును మార్చుచుగాని మార్చకుండగాని దండనను పెంచుటకు లేక తగ్గించుటకు దానియొక్క తరహాను లేక విస్తృతిని, లేక తరహాను మరియు విస్తృతిని మార్చవచ్చును;

(సీ) ఏదేని ఇతర ఉత్తరువుపై చేయబడిన అపీలులో అట్టి ఉత్తరువును మార్చవచ్చును, లేక విపర్యస్తము చేయవచ్చును;

(డీ) ఏదేని సవరణనుగాని, న్యాయమైన, లేక సముచితమైన ఏదేని పారిణామిక, లేక ఆనుషంగిక ఉత్తరువునుగాని చేయవచ్చును:

అయితే, అట్టి దండనను పెంచు విషయములో సంజాయిషీ యిచ్చుకొనుటకు నిందితునికి అవకాశమీయనిదే ఆ దండనను పెంచరాదు:

అంతేకాక, అపీలు న్యాయస్థానము ఏ అపరాధమును నిందితుడుచేసి యుండినట్లు అభిప్రాయపడునో ఆ అపరాధ విషయమున, అపీలుకు గురియైన ఉత్తరువును లేక దండనోత్తరువును ఇచ్చిన న్యాయస్థానము ఆ అపరాధ విషయమున ఈయగలిగియుండెడి శిక్షను మించిన శిక్షను విధించరాదు.

అధీనస్థ అపీలు న్యాయస్థానము యొక్క తీర్పులు.

387. ఆరంభిక అధికారితగల క్రిమినలు న్యాయస్థానపు తీర్పును గూర్చి 27వ అధ్యాయములో గల నియమములు, ఆచరణ సాధ్యమైనంత వరకు, అపీలులో సెషను న్యాయస్థానముచే, లేక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుచే ఈయబడిన తీర్పునకు వర్తించును:

అయితే, అపీలు న్యాయస్థానము అన్యథా ఆదేశించిననే తప్ప, ఈయబడు తీర్పును వినుటకై నిందితుణ్ణి తీసికొనిరారాదు, లేక హాజరుకావలెనని కోరరాదు.

అపీలులో ఉన్నత న్యాయస్థానపు ఉత్తరువును క్రింది న్యాయస్థానమునకు ధ్రువీకరించి పంపవలసి యుండుట.

388. (1) ఈ అధ్యాయము క్రింద ఉన్నత న్యాయస్థానము అపీలులో ఒక కేసును తీర్పుచేసినపుడెల్లను, తన తీర్పును, లేక ఉత్తరువును, ఆ అపీలుకు గురియైనట్టి నిశ్చయమును రికార్డుచేసిన, లేక అట్టి దండనోత్తరువునుగాని ఉత్తరువునుగాని ఇచ్చిన న్యాయస్థానమునకు ధ్రువీకరించి పంపవలెను; అట్టి న్యాయస్థానము ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు కానట్టి న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానమైనచో ఉన్నత న్యాయస్థానపు తీర్పును, లేక ఉత్తరువును ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు ద్వారా పంపవలెను; అట్టి న్యాయస్థానము కార్యపాలక మేజిస్ట్రేటు న్యాయస్థానమైనచో, ఉన్నత న్యాయస్థానపు తీర్పును, లేక ఉత్తరువును జిల్లా మేజిస్ట్రేటు ద్వారా పంపవలెను.

(2) ఉన్నత న్యాయస్థానము తన తీర్పును, లేక ఉత్తరువును ఏ న్యాయస్థానమునకు ధ్రువీకరించి పంపినదో ఆ న్యాయస్థానము ఆ మీదట ఉన్నత

న్యాయస్థానపు తీర్పు లేక ఉత్తరువుకు అనుగుణమగునట్టి ఉత్తరువులను చేయవలెను; అవశ్యకమగుచో రికార్డును తదనుగుణముగ సవరించవలెను.

అపీలు నడమ మండగా దండ నోత్తరువు నిలుపుదల, జామీనుపై అపీలుదారును విడుదలచేయుట.

389. (1) దోషస్థాపితుడైన వ్యక్తిచే చేయబడిన ఏదేని అపీలు నడుమండగా, అపీలు న్యాయస్థానము, దానిచే వ్రాసియుంచవలసియుండు కారణములనుబట్టి, అపీలుకు గురియైన దండనోత్తరువు, లేక ఉత్తరువుయొక్క అమలును నిలుపుదల చేయవలెననియు, అతడు పరిరోధనమునందున్నచో జామీనుపైగాని, తన బాండుపైననేగాని అతనిని విడుదల చేయవలెననియు కూడ ఉత్తరువు చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము ద్వారా అపీలు న్యాయస్థానమునకు ఒసగబడిన అధికారమును, ఉన్నత న్యాయస్థానమునకు అధీనస్థమైన న్యాయస్థానమునకు దోషస్థాపితుడైన వ్యక్తిచే చేయబడిన అపీలు సందర్భములో, ఉన్నత న్యాయస్థానము కూడ వినియోగించవచ్చును.

(3) దోషస్థాపితుడైన వ్యక్తి తాను అపీలుచేయుటకు ఉద్దేశించుచున్నట్లు తనపై దోషస్థాపన జరిపిన న్యాయస్థానమును తృప్తిపరచినయెడల, ఆ న్యాయస్థానము–

(i) అట్టి వ్యక్తి జామీనుపై ఉండగ మూడు సంవత్సరములకు మించని కాలావధిక కారావాసమునకు దండనోత్తరువీయబడినయెడల, లేక

(ii) అట్టి వ్యక్తి ఏ అపరాధమునకై దోషస్థాపితుడైనాడో ఆ అపరాధము జామీను యోగ్యమైనదైయుండి అతడు జామీనుపైనున్నయెడల,

దోషస్థాపితుడైన వ్యక్తిని జామీనును నిరాకరించుటకు ప్రత్యేక కారణములుండియున్ననే తప్ప, అపీలునుచేసి ఉపపరిచ్ఛేదము (1) క్రింద అపీలు న్యాయస్థానపు ఉత్తరువులను పొందుటకు సరిపోవునంత కాలావధిపాటు జామీనుపై విడుదల చేయవలెనని ఉత్తరువు చేయవచ్చును; మరియు కారావాస దండనోత్తరువు అతడు అట్లు జామీను మీద విడుదలై ఉన్నంతవరకు నిలుపుదల చేయబడియున్నట్లు భావింపబడవలెను.

(4) అపీలుదారుకు తుదకు కొంత కాలావధిక కారావాసమునకు లేక యావజ్జీవ కారావాసమునకు దండనోత్తరువీయబడినప్పుడు, అతనిక దండనోత్తరువీయబడిన కాలావధిని లెక్కకట్టుటలో అట్లు అతడు విడుదలై ఉన్నకాలమును మినహాయించవలెను.

దోషముక్తులు అపీలు చేయబడినప్పుడు నిందితుని అరెస్టు.

390. 378వ పరిచ్ఛేదము క్రింద అపీలు చేయబడినప్పుడు, ఉన్నత న్యాయస్థానము నిందితుణ్ణి అరెస్టుచేసి తన సమక్షమునకుగాని ఏదేని అధీనస్థ న్యాయస్థాన సమక్షమునకుగాని తీసికొనిరాబడవలెనని ఆదేశించుచు వారంటును జారీచేయవచ్చును; అతడు ఏ న్యాయస్థాన సమక్షమునకు తీసికొనిరాబడినాడో ఆ న్యాయస్థానము అపీలు పరిష్కరింపబడు లోపున అతనిని కారాగారమునకు పంపవచ్చును, లేక జామీనుపై విడుదల చేయవచ్చును.

అపీలు న్యాయస్థానము అదనపు సాక్ష్యము తీసికొనవచ్చును, లేక తీసికొనబడవలెనని ఆదేశించవచ్చును.

391. (1) ఈ అధ్యాయము క్రింది ఏదేని అపీలును పరిష్కరించుటలో అదనపు సాక్ష్యము అవశ్యకమని అపీలు న్యాయస్థానము తలచుచో, అందుకుగల కారణములను వ్రాసియుంచవలెను. అట్టి సాక్ష్యము తానే స్వయముగ తీసికొనవచ్చును, లేక మేజిస్ట్రేటుచేగాని, అపీలు న్యాయస్థానము ఉన్నత న్యాయస్థానమైనప్పుడు, సెషను న్యాయస్థానముచే లేక మేజిస్ట్రేటుచే గాని తీసికొనబడవలెనని ఆదేశించవచ్చును.

(2) అదనపు సాక్ష్యము సెషను న్యాయస్థానముచేగాని, మేజిస్ట్రేటుచేగాని తీసికొనబడినప్పుడు, అది లేక అతడు అట్టి సాక్ష్యమును అపీలు న్యాయస్థానమునకు

ధ్రువీకరించి పంపవలెను: అట్టి న్యాయస్థానము ఆ మీదట అపీలును పరిష్కరించుటకు ఉపక్రమించవలెను.

(3) అదనపు సాక్ష్యమును తీసికొనునప్పుడు నిందితుడు లేక అతని ప్లీడరు హాజరగుటకు హక్కు ఉండును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద సాక్ష్యము తీసికొనబడుట, అది పరిశీలన అయి యుండిన ఎట్లో అట్లే 23వ అధ్యాయపు నిబంధనలకు లోబడియుండును.

అపీలు న్యాయస్థానపు న్యాయాధీశులు సమానే పక్షములుగ చీలినయెడల ప్రక్రియ.

392. ఈ అధ్యాయము క్రింది అపీలు ఉన్నత న్యాయస్థాన న్యాయపీఠముచే ఆకర్షింపబడియుండి అందలి న్యాయాధీశులు భిన్నాభిప్రాయుల్నె సమాన పక్షములుగ చీలినయెడల, ఆ అపీలును వారి అభిప్రాయములతోపాటు ఆ న్యాయస్థానమునందలి మరొక న్యాయాధీశుని సమక్షమున ఉంచవలెను, మరియు ఆ న్యాయాధీశుడు, తాను సబబని తలచునట్టి ఆకర్షణను జరిపిన తరువాత, తన అభిప్రాయము నొసగవలెను, మరియు ఆ తీర్పు లేక ఉత్తరువు ఆ అభిప్రాయము ననుసరించి ఉండవలెను:

అయితే, న్యాయపీఠములోని ఒక న్యాయాధీశుడుగాని, అపీలు ఈ పరిచ్ఛేదము క్రింద మరొక న్యాయాధీశుని సమక్షమున ఉంచబడినయెడల ఆ న్యాయాధీశుడుగాని, ఆ అపీలును అంతకన్న ఎక్కువమంది న్యాయాధీశులుగల న్యాయపీఠము పునరాకర్షించి తీర్పు చేయవలెనని కోరుచో, అట్లు చేయవలెను.

అపీలుపై తీర్పులు మరియు ఉత్తరువులు అంతిమమైనవై యుండుట.

393. అపీలులో అపీలు న్యాయస్థానముచే ఈయబడిన తీర్పులును, ఉత్తరువులును, 377వ పరిచ్ఛేదము, 378వ పరిచ్ఛేదము, 384వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) లేక 30వ అధ్యాయములో నిబంధింపబడిన కేసులలో తప్ప, అంతిమమైనవై యుండును:

అయితే, ఏ కేసులోనైనను దోషస్థాపనపై చేయబడిన అపీలు అంతిమముగ పరిష్కరింపబడియుండినప్పటికిని, అపీలు న్యాయస్థానము–

(ఏ) 378వ పరిచ్ఛేదము క్రింద దోషముక్తిపై అదే కేసులో ఉత్పన్నమైన అపీలును, లేక

(బీ) 377వ పరిచ్ఛేదము క్రింద దండనోత్తరువును పెంచుటకై అదే కేసులో ఉత్పన్నమైన అపీలును

గుణాగుణములనుబట్టి ఆకర్షించి పరిష్కరించవచ్చును.

అపీళ్లు సమసిపోవుట.

394. (1) 377వ పరిచ్ఛేదము, లేక 378వ పరిచ్ఛేదము క్రింది ప్రతియొక అపీలు నిందితుడు మరణించగనే అంతిమముగ సమసిపోవును.

(2) ఈ అధ్యాయము క్రింది ప్రతియొక ఇతర అపీలు (జుర్మానా దండనోత్తరువుపై అపీలు తప్ప) అపీలుదారు మరణించగనే అంతిమముగా సమసిపోవును:

అయితే, దోషస్థాపనపై మరియు మరణదండనోత్తరువు లేక కారావాసపు దండనోత్తరువుపై అపీలు చేయబడియుండి, ఆ అపీలు పరిష్కరింపబడులోగా అపీలుదారు మరణించినయెడల అతని సమీప బంధువులలో ఎవరైనను అపీలుదారు మరణించిన ముప్పది దినముల లోపల, అపీలును కొనసాగించుటకై అనుజ్ఞకొరకు అపీలు న్యాయస్థానమునకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును; అనుజ్ఞ మంజూరు చేయబడినచో అపీలు సమసిపోదు.

విశదీకరణము:- ఈ పరిచ్ఛేదములో, "సమీప బంధువు" అనగా తల్లి, లేక తండ్రి, భార్య లేక భర్త, పారంపరిక వంశజుడు, సహోదరుడు లేక సహోదరి అని అర్థము.

అధ్యాయము 30.

నిర్దేశము మరియు పునరీక్షణ.

ఉన్నత న్యాయస్థానమునకు నిర్దేశము.

395. (1) ఏ న్యాయస్థానమైనను తన సమక్షమున నడచుచున్న ఏదేని కేసులో, ఏదేని చట్టముయొక్క, అధ్యాదేశము యొక్క, లేక వినియమము యొక్క లేక ఆ చట్టములో, అధ్యాదేశములో లేక వినియమములోగల ఏదేని నిబంధనయొక్క శాసనమాన్యతను గూర్చిన ప్రశ్న ఇమిడియున్నదనియు, ఆ కేసును పరిష్కరించుటకై ఆ ప్రశ్నను నిర్ధారణచేయుట ఆవశ్యకమనియు తలచి, అట్టి చట్టము, అధ్యాదేశము, వినియమము లేక నిబంధన శాసనమాన్యము కానిదైనను అమలుపరచదగనిదైనను, ఆ న్యాయస్థానము అధీనస్థమైయున్న ఉన్నత న్యాయస్థానముచేగాని, సర్వోన్నత న్యాయస్థానముచేగాని అట్లని ప్రఖ్యానింపబడలేదనియు అభిప్రాయపడినచో, ఆ న్యాయస్థానము తన అభిప్రాయమును మరియు అందుకుగల కారణములను పొందుపరచుచు, కేసును వివరించి దానిని ఉన్నత న్యాయస్థానముయొక్క నిర్ణయమునకు నిర్దేశించవలెను.

1897 లోని 10వ చట్టము.

విశదీకరణము:-ఈ పరిచ్ఛేదములో, "వినియమము" అనగా సాధారణ ఖండముల చట్టము, 1897లో గాని, రాజ్య సాధారణ ఖండముల చట్టములోగాని ఆ పదము యొక్క నిర్వచన పరిధిలోని ఏదేని వినియమము అని అర్థము.

(2) సెషను న్యాయస్థానము, లేక మహానగర మేజిస్ట్రేటు, తన సమక్షమున నడుచుచున్నట్టియు, ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు వర్తించునట్టియు ఏదేని కేసులో సబబని తలచునో, అట్టి కేసుయొక్క ఆకర్ణనలో ఉత్పన్నమైనదై, శాసనమును గురించినదైన ఏ ప్రశ్ననైనను ఉన్నత న్యాయస్థానమునకు నిర్దేశించవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఉన్నత న్యాయస్థానమునకు ఒక నిర్దేశమును పంపిన ఏ న్యాయస్థానమైనను, దానిపై ఉన్నత న్యాయస్థానము నిర్ణయమునిచ్చులోగా, నిందితుణ్ణి జైలుకు పంపవచ్చును, లేక పీలువబడినప్పుడు హాజరుకమ్మని జామీనుపై అతనిని విడుదల చేయవచ్చును.

ఉన్నత న్యాయస్థాన నిర్ణయము ప్రకారము కేసును పరిష్కరించుట.

396. (1) ఒక ప్రశ్న అట్లు నిర్దేశింపబడినప్పుడు, దానిపై ఉన్నత న్యాయస్థానము తాను సబబని తలచునట్టి ఉత్తరువును ఈయవలెను; అట్టి ఉత్తరువు యొక్క నకలును, నిర్దేశముచేసిన న్యాయస్థానమునకు పంపుటకు ఏర్పాటు చేయవలెను. ఆ న్యాయస్థానము సదరు ఉత్తరువునకనుగుణముగ కేసును పరిష్కరించవలెను.

(2) ఉన్నత న్యాయస్థానము అట్టి నిర్దేశపు ఖర్చులు ఎవరిచే చెల్లింపబడవలెనో ఆదేశించవచ్చును.

పునరీక్షణాధికారములను వినియోగించుటకై రికార్డులను తెప్పించుట.

397. (1) ఉన్నత న్యాయస్థానము, లేక ఎవరేని సెషన్సు న్యాయాధీశుడు, తన స్థానిక అధికారితా పరిధిలో ఉన్న ఏదేని క్రింది క్రిమినలు న్యాయస్థానముచే విచారణయించబడిన లేక ఈయబడిన ఏదేని నిశ్చయము, దండనోత్తరువు లేక ఉత్తరువు సరియైనదేనా శాసనబద్ధమైనదేనా లేక సముచితమైనదేనా అనునది, మరియు అట్టి క్రింది న్యాయస్థానము యొక్క ఏవేని చర్యలు సక్రమమైనవేనా అనునది రూఢిచేసికొను నిమిత్తము ఆ న్యాయస్థాన సమక్షమునగల ఏదేని చర్యయొక్క రికార్డును

తెప్పించి పరీక్షించవచ్చును; అట్టి రికార్డును తెప్పించునప్పుడు ఏదేని దండనోత్తరువు, లేక ఉత్తరువు యొక్క అమలును నిలుపుదల చేయవలెననియు, నిందితుడు పరిరోధము నందున్నచో, రికార్డును పరీక్షించులోగా జామీనుపై గాని అతని యొక్క సొంతబాండుపై గాని అతనిని విడుదల చేయవలెననియు ఆదేశించవచ్చును.

వివరీకరణము:- కార్యపాలక మేజిస్ట్రేట్ను, న్యాయిక మేజిస్ట్రేట్ను మరియు ఆరంభిక అధికారితను వినియోగించుచున్న వారెవ్వరును అపీలు అధికారితను వినియోగించుచున్న వారెవ్వరును, మేజిస్ట్రేట్లు అందరు ఈ ఉపపరిచ్ఛేదపు మరియు 398వ పరిచ్ఛేదపు నిమిత్తము సెషన్సు న్యాయాధీశునకు క్రింది వారని భావించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) ద్వారా ఒసగబడిన పునరీక్షణాధికారములను ఏదేని అపీలులో, పరిశీలనలో, విచారణలో లేక ఇతర చర్యలో ఈయబడిన ఏదేని వ్యాజ్యకాలీన ఉత్తరువుకు సంబంధించి వినియోగించరాదు.

(3) ఏ వ్యక్తియైనను ఈ పరిచ్ఛేదము క్రింద ఉన్నత న్యాయస్థానము, సెషన్సు న్యాయాధీశుడు – వీరిలో ఒకరికి దరఖాస్తు చేసినచో, వీరిలో మరొకరు అదే వ్యక్తిచే చేయబడు వేరొక దరఖాస్తును దేనిని స్వీకరించరాదు.

పరిశీలన చేయుటకై ఉత్తరువు చేయు అధికారము.

398. 397వ పరిచ్ఛేదము క్రిందగాని, అన్యథాగాని ఏదేని రికార్డును పరీక్షించిన మీదట, ఉన్నత న్యాయస్థానముగాని, సెషన్సు న్యాయాధీశుడుగాని, 203వ పరిచ్ఛేదము లేక 204వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (4) క్రింద కొట్టి వేయబడిన ఏదేని ఫిర్యాదును గూర్చి లేక ఒక అపరాధము మోపబడి ఉన్మోచితుడైన ఎవరేని వ్యక్తియొక్క కేసును గూర్చి ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటును అతడే స్వయముగ అదనపు పరిశీలనను జరుపవలెనని, లేక అతనికి అధీనస్థుడైన ఎవరేని మేజిస్ట్రేటుచే జరిపించవలెనని ఆదేశించవచ్చును; ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు తానే స్వయముగ అట్టి పరిశీలన జరుపవచ్చును, లేక జరుపవలెనని తనకు అధీనస్థుడైన మేజిస్ట్రేటు నెవరినైనను ఆదేశించవచ్చును:

అయితే, ఏ న్యాయస్థానముగాని ఉన్మోచన చేయబడిన ఎవరేని వ్యక్తియొక్క కేసును గూర్చి పరిశీలన జరుపుటకై ఈ పరిచ్ఛేదము క్రింద ఆదేశమేదియు, అట్టి ఆదేశము ఎందుకు చేయరాదో సంజాయిషీ యిచ్చుటకు అట్టి వ్యక్తికి అవకాశమిచ్చి యుండిననే తప్ప, చేయరాదు.

సెషన్సు న్యాయాధీశుని పునరీక్షణాధికారములు.

399. (1) రికార్డును తాను స్వయముగా తెప్పించిన ఏదేని చర్య విషయములో సెషన్సు న్యాయాధీశుడు 401వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉన్నత న్యాయస్థానముచే వినియోగింపదగు అధికారములను అన్నింటినైనను, లేక వాటిలో దేనినైనను వినియోగించవచ్చును.

(2) ఏదేని చర్య ఉపపరిచ్ఛేదము (1) క్రింద సెషన్సు న్యాయాధీశుని సమక్షమున పునరీక్షణ రూపమున ప్రారంభింపబడినయెడల, 401వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదములు (2), (3), (4) మరియు (5)ల లోని నిబంధనలు వీలైనంతమేరకు అట్టి చర్యకు వర్తించును; సదరు ఉపపరిచ్ఛేదములలో ఉన్నత న్యాయ స్థానమును గూర్చిన నిర్దేశములను సెషన్సు న్యాయాధీశుని గూర్చిన నిర్దేశములుగ అన్వయించవలెను.

(3) ఎవరేని వ్యక్తిచేనైనను లేక అతని తరపుననైనను పునరీక్షణకై సెషన్సు న్యాయాధీశునికి సమక్షమున ఏదేని దరఖాస్తు చేయబడినయెడల, దానిపై అట్టి వ్యక్తికి సంబంధించి సెషన్సు న్యాయాధీశుని నిర్ణయము అంతిమమైనదైయుండును; అట్టి వ్యక్తి మూలముగా పునరీక్షణ రూపమున తేబడు అదనపు చర్య ఏదియు ఉన్నత న్యాయ స్థానముచేగాని, ఏదేని ఇతర న్యాయస్థానముచేగాని స్వీకరింపబడరాదు.

అదనపు సెషన్సు న్యాయాధీశుని అధికారము.

400. అదనపు సెషన్సు న్యాయాధీశుడు, సెషన్సు న్యాయాధీశుని యొక్క ఏదేని సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, లేక ఆ ఉత్తరువు క్రింద తనకు బదిలీ చేయబడిన ఏదేని కేసు విషయమున సెషన్సు న్యాయాధీశునకు ఈ అధ్యాయము క్రింద గల అధికారములన్నింటిని కలిగియుండును; అతడు వాటిని వినియోగించవచ్చును.

ఉన్నత న్యాయస్థానపు పునరీక్షణాధికారములు.

401. (1) రికార్డును తాను స్వయముగా తెప్పించిన లేక అన్యథా తన దృష్టికి వచ్చిన ఏదేని చర్య విషయములో ఉన్నత న్యాయస్థానము, తన వివేచనానుసారముగ 386, 389, 390, మరియు 391వ పరిచ్ఛేదముల ద్వారా అపీలు న్యాయస్థానమునకు గాని 307వ పరిచ్ఛేదము ద్వారా సెషను న్యాయస్థానమునకుగాని ఒసగబడిన అధికారములలో దేనినైనను వినియోగించవచ్చును; పునరీక్షణ న్యాయస్థానముగ ఏర్పడిన న్యాయాధీశులు భిన్నాభిప్రాయులై సమాన పక్షములుగ చీలినప్పుడు కేసును 392వ పరిచ్ఛేదపు నిబంధల ప్రకారము పరిష్కరించవలెను.

(2) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువేదియు, నిందితునికి, లేక ఇతర వ్యక్తికి తన ప్రతివాదమును స్వయముగగాని, ప్లీడరుద్వారా గాని చేయుటకు అవకాశమిచ్చిననే తప్ప, అతనికి ప్రతికూలముగ చేయబడరాదు.

(3) ఈ పరిచ్ఛేదములోనిదేదియు, దోషముక్తి రూపక నిశ్చయమును దోషస్థాపన రూపక నిశ్చయముగా మార్చుటకై ఉన్నత న్యాయస్థానమునకు ప్రాధికార మిచ్చునదిగ భావించరాదు.

(4) ఈ స్మృతి క్రింద అపీలు ఉండి, అపీలేదియు తేబడనియెడల, అపీలు చేసియుండగలిగిన పక్షకారుని మూలముగా పునరీక్షణ రూపమున తేబడు చర్య ఏదియు స్వీకరింపబడరాదు.

(5) ఈ స్మృతి క్రింద అపీలు ఉండగా, ఏ వ్యక్తియైనను పునరీక్షణకై ఉన్నత న్యాయస్థానమునకు దరఖాస్తు చేసినయెడల, అట్టి దరఖాస్తు వొరపాటున అపీలు లేదనుకొని చేయబడినదనియు న్యాయము చేకూర్చుటకు ఆ పునరీక్షణ దరఖాస్తును అపీలు అర్జీగా పరిగణించుట ఆవశ్యకమనియు ఉన్నత న్యాయస్థానము అభిప్రాయపడినయెడల, అది అట్లు పరిగణించి, తదనుసారముగ ఆ దరఖాస్తుపై చర్య తీసికొనవచ్చును.

పునరీక్షణ కేసులను ఉపసంహరించుటకు, లేక బదిలీ చేయుటకు ఉన్నత న్యాయస్థానమునకు గల అధికారము.

402. (1) ఒకే విచారణలో దోషస్థాపితులైన ఒకరు, లేక అంతకెక్కువ మంది వ్యక్తులు పునరీక్షణకై ఉన్నత న్యాయస్థానమునకు దరఖాస్తుచేసియుండి, అదే విచారణలో దోషస్థాపితుడైన ఎవరేని ఇతర వ్యక్తి పునరీక్షణకై సెషన్సు న్యాయాధీశునకు దరఖాస్తు చేసినపుడెల్లను, ఉన్నత న్యాయస్థానము పక్షకారులయొక్క సాధారణ సౌకర్యమును, ఆ దరఖాస్తునందు ఇమిడియున్న ప్రశ్నల ప్రాముఖ్యమును దృష్టియందుంచుకొని ఆ పునరీక్షణకొరకైన దరఖాస్తులను ఆ రెండు న్యాయస్థానములలో ఏది అంతిమముగ పరిష్కరించవలెనో నిర్ణయించవలెను; ఉన్నత న్యాయస్థానము పునరీక్షణకొరకైన దరఖాస్తులన్నిటిని తానే పరిష్కరించవలెనని నిర్ణయించినప్పుడు, ఉన్నత న్యాయస్థానము సెషన్సు న్యాయాధీశుని సమక్షమున గల పునరీక్షణ దరఖాస్తులను తనకు బదిలీ చేయవలసినదని ఆదేశించవలెను; ఉన్నత న్యాయస్థానము పునరీక్షణ దరఖాస్తులను తాను పరిష్కరించవలసిన అవశ్యకత లేదని నిర్ణయించునెడల, అది తనకు చేయబడిన పునరీక్షణ దరఖాస్తులను సెషన్సు న్యాయాధీశునకు బదిలీ చేయవలసినదని ఆదేశించవలెను.

(2) పునరీక్షణకొరకైన ఏదేని దరఖాస్తు ఉన్నత న్యాయస్థానమునకు బదిలీ చేయబడినపుడెల్లను, ఆ న్యాయస్థానము అది తన సమక్షమున తగురీతిలో చేయబడిన దరఖాస్తయి యుండిన ఎట్లో అట్లే ఆ దరఖాస్తుపై చర్యతీసికొనవలెను.

(3) పునరీక్షణకొరకైన ఏదేని దరఖాస్తు సెషన్సు న్యాయాధీశునకు బదిలీ చేయబడినపుడెల్లను, ఆ న్యాయాధీశుడు అది తన సమక్షమున తగురీతిలో చేయబడిన దరఖాస్తయియుండిన ఎట్లో అట్లే ఆ దరఖాస్తుపై చర్యతీసికొనవలెను.

(4) పునరీక్షణకొరకైన దరఖాస్తు ఉన్నత న్యాయస్థానముచే సెషన్సు న్యాయాధీశునకు బదిలీ చేయబడినయెడల, ఎవరి దరఖాస్తులు సెషన్సు న్యాయాధీశునిచే పరిష్కరింపబడినవో ఆ వ్యక్తి లేక వ్యక్తుల మూలముగా పునరీక్షణ కొరకైన వేరొక దరఖాస్తు ఏదియు ఉన్నత న్యాయస్థానమునకుగాని, ఏదేని ఇతర న్యాయస్థానమునకు గాని చేయబడరాదు.

పక్షకారులను ఆకర్షించుటలో న్యాయస్థానపు ఐచ్ఛికత.

403. ఈ సంహితలో అభివ్యక్త నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, పునరీక్షణాధికారములను వినియోగించుచున్న ఏ న్యాయస్థానసమక్షముననైనను స్వయముగాని, ప్లీడరుద్వారాగాని వాదించుటకు హక్కు ఏ పక్షకారునకు ఉండదు, కాని ఆ న్యాయస్థానము సబబని తలచినచో, అట్టి అధికారములను వినియోగించునపుడు ఏ పక్షకారుడైనను స్వయముగాని, ప్లీడరు ద్వారాగాని చేయువాదనను ఆకర్షించవచ్చును.

మహానగర మేజిస్ట్రేటు తన నిర్ణయమునకుగల ఆధారములను గురించి చేయు కథనమును ఉన్నత న్యాయస్థానము పర్యాలోచించవలసియుండుట.

404. మహానగర మేజిస్ట్రేటు జరిపిన ఏదేని విచారణయొక్క రికార్డు 397వ పరిచ్ఛేదము క్రింద ఉన్నత న్యాయస్థానముచేగాని, సెషను న్యాయస్థానముచేగాని తెప్పింపబడినప్పుడు, మేజిస్ట్రేటు తన నిర్ణయమునకు, లేక ఉత్తరువునకుగల ఆధారములను మరియు వివాదాంశమునకు ముఖ్యమైనవని తాను తలచునట్టి ఏవేని సంగతులను పొందుపరచుచు ఒక కథనమును రికార్డుతోపాటు పంపవచ్చును; ఆ న్యాయస్థానము సదరు నిర్ణయమును, లేక ఉత్తరువును తిరస్కరించుటకు లేక త్రోసిపుచ్చుటకు పూర్వము, అట్టి కథనమును పర్యాలోచించవలెను.

ఉన్నత న్యాయస్థానపు ఉత్తరువును, క్రింది న్యాయస్థానమునకు ధ్రువీకరించి పంపవలసియుండుట.

405. ఈ అధ్యాయము క్రింద ఉన్నత న్యాయస్థానముగాని, సెషన్సు న్యాయాధీశుడుగాని ఒక కేసును పునరీక్షించినపుడు, తన నిర్ణయమును లేక ఉత్తరువును పునరీక్షణకు గురియైన నిశ్చయమును రికార్డుచేసిన, లేక అట్టి దండనోత్తరువును గాని, ఉత్తరువునుగాని ఇచ్చిన న్యాయస్థానమునకు 388వ పరిచ్ఛేదము క్రింద నిబంధింపబడిన రీతిలో ధ్రువీకరించి పంపవలెను; ఆ నిర్ణయము, లేక ఉత్తరువు ఏ న్యాయస్థానమునకు అట్లు ధ్రువీకరించి పంపబడినదో ఆ న్యాయస్థానము ఆ మీదట అట్లు ధ్రువీకరింపబడిన నిర్ణయమున కనుగుణమగునట్టి ఉత్తరువులను చేయవలెను; ఆవశ్యకమగుచో, రికార్డును తదనుగుణముగ సవరించవలెను.

అధ్యాయము 31.

క్రిమినలు కేసుల బదిలీ.

కేసులను అపీళ్లను బదిలీచేయుటకు సర్వోన్నత న్యాయస్థానమునకు గల అధికారము.

406. (1) ఈ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేయుట న్యాయలక్ష్యసిద్ధికై ఉపయుక్తమని సర్వోన్నత న్యాయస్థానమునకు తోచునట్లు చేయబడినపుడెల్లను, అది ఏదేని ప్రత్యేక కేసును, లేక అపీలును ఒక ఉన్నత న్యాయస్థానము నుండి మరొక ఉన్నత న్యాయస్థానమునకు, లేక ఒక ఉన్నత న్యాయస్థానమునకు అధీనస్థమైన ఒక క్రిమినలు న్యాయస్థానము నుండి మరొక ఉన్నత న్యాయస్థానమునకు అధీనస్థమైనదై సమానమైన లేదా అధికతరమైన అధికారితను కలిగియున్న మరొక క్రిమినలు న్యాయస్థానమునకు బదిలీ చేయవలెనని ఆదేశించవచ్చును.

(2) భారతదేశ అటార్నీ జనరలు యొక్క, లేక పాతబడ్డైన పక్షకారుని యొక్క దరఖాస్తుపై మాత్రమే సర్వోన్నత న్యాయస్థానము ఈ పరిచ్ఛేదము క్రింద

వ్యవహరించవచ్చును మరియు దరఖాస్తుదారు భారతదేశ అటార్నీ జనరలు, లేక రాజ్య తిడ్వకేటు జనరలు అయియుండినప్పుడు తప్ప, అట్టి ప్రతి దరఖాస్తు అఫిడవిట్టు ద్వారా గాని ప్రతిజ్ఞ ద్వారాగాని బలపరచబడిన ప్రతిపాదన రూపములో ఉండవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ఒసగబడిన అధికారములను వినియోగించవలసినదని చేయబడిన ఏదేని దరఖాస్తు కొట్టివేయబడినయెడల, ఆ దరఖాస్తు నిస్సారమైనదనిగాని వేసరించుటకై చేయబడినదనిగాని సర్వోన్నత న్యాయస్థానము అభిప్రాయపడుచో, అది ఆ దరఖాస్తును ప్రతిఘటించిన ఏ వ్యక్తికైనను వేయి రూపాయలకు మించకుండా కేసు పరిస్థితులనుబట్టి సముచితమని తలచునట్టి మొత్తమును నష్టపరిహార రూపమున దరఖాస్తుదారు చెల్లించవలెనని ఉత్తరువు చేయవచ్చును.

కేసులను, అపీళ్లను బదిలీ చేయుటకు ఉన్నత న్యాయస్థానమునకుగల అధికారము.

407. (1) ఉన్నత న్యాయస్థానమునకు–

(ఏ) తనకు అధీనస్థమైయున్న ఏదేని క్రిమినలు న్యాయస్థానములో, న్యాయమైన, పక్షపాతరహితమైన పరిశీలన, లేక విచారణ జరుగదని, లేక

(బీ) శాసనమును గురించి అసాధారణమైన గడ్డు ప్రశ్న బహుశ: ఉత్పన్న మగునని, లేక

(సీ) ఈ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేయుట ఈ స్మృతి యొక్క ఏదేని నిబంధననుబట్టి అవశ్యకమని, లేక పక్షకారులకైనను సాక్ష్యులకైనను సాధారణముగా సౌకర్యము కలిగించునని, లేక న్యాయ లక్ష్యసిద్ధికి ఉపయుక్తమగునని,

తోచునట్లు చేయబడినప్పుడెల్లను, ఉన్నత న్యాయస్థానము–

(i) 177 నుండి 185 వరకును (రెంటిని కలుపుకొని) గల పరిచ్ఛేదముల క్రింద ఏదేని అపరాధ పరిశీలన లేక విచారణ జరుపుటకు అర్హతలేకున్నను, ఇతర విషయములలో అట్టి అపరాధ పరిశీలన, లేక విచారణ జరుపుటకు సమర్థతగల ఏదేని న్యాయస్థానము ఆ అపరాధ పరిశీలన, లేక విచారణ జరుపవలెనని;

(ii) ఏదేని ప్రత్యేక కేసు, లేక అపీలుగాని ప్రత్యేక తరగతి కేసుల లేక అపీళ్ల వర్గము గాని తన ప్రాధికారమునకధీనస్థమైయున్న ఒక క్రిమినలు న్యాయ స్థానమునుండి దానితో సమానమైన లేక అధికతరమైన అధికారితను కలిగియున్నట్టి ఏదేని ఇతర క్రిమినలు న్యాయస్థానమునకు బదిలీ చేయవలెనని;

(iii) ఏదేని ప్రత్యేక కేసును విచారణకై సెషను న్యాయస్థానమునకు పంపవలెనని;

(iv) ఏదేని ప్రత్యేక కేసును లేక అపీలును తనకే బదిలీ చేయవలెనని, తన సమక్షమున విచారణ జరుగవలెనని;

ఉత్తరువు చేయవచ్చును.

(2) ఉన్నత న్యాయస్థానము, క్రింది న్యాయస్థానపు రివోర్టుపైనగాని, పీతబద్ధుడైన పక్షకారుని దరఖాస్తుపైనగాని, తనంతట తానేగాని వ్యవహరించవచ్చును:

అయితే, ఒకే సెషన్సు డివిజన్‌లోని ఒక క్రిమినలు న్యాయస్థానము నుండి మరొక క్రిమినలు న్యాయస్థానమునకు కేసు బదిలీకై ఆ సెషన్సు న్యాయాధీశునకు దరఖాస్తు పెట్టుకొనగా అతడు దానిని త్రోసివేసిననే తప్ప, ఉన్నత న్యాయస్థానమునకు అందుకై దరఖాస్తు పెట్టుకొనరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింది ఉత్తరువు కొరకైన ప్రతి దరఖాస్తు, దరఖాస్తుదారు రాజ్య అడ్వకేటు జనరలు అయియుండినప్పుడు తప్ప, అఫిడవిట్టు ద్వారా గాని, ప్రతిజ్ఞ ద్వారా గానీ బలపరచబడిన ప్రతిపాదన రూపములో ఉండవలెను.

(4) అట్టి దరఖాస్తు నిందితునిచే చేయబడినప్పుడు, ఉన్నత న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (7) క్రింద ఇప్పించగల ఏదేని నష్టపరిహారమును చెల్లించుటకై జామీనుదారులతోగాని జామీనుదారులు లేకుండగాని బాండును నిష్పాదించవలెనని నిందితుని ఆదేశించవచ్చును.

(5) అట్టి దరఖాస్తును పెట్టుకొను ప్రతి నిందితుడు, దరఖాస్తును గురించి వ్రాతమూలకముగా నోటీసును, అది ఏ అపరాధములపై చేయబడినవో ఆ ఆధారపత్రపు నకలుతో సహా, పబ్లిక్ ప్రాసిక్యూటరుకు ఈయవలెను, మరియు అట్టి నోటీసు నిచ్చుటకును దరఖాస్తు ఆకర్ణనమునకును మధ్య కనీసము ఇరువది నాలుగు గంటలు గడచిననే తప్ప, దరఖాస్తుయొక్క గుణాగుణములపై ఉత్తరువేదియు చేయబడరాదు.

(6) దరఖాస్తు, ఏదేని అధీనస్థ న్యాయస్థానము నుండి కేసును లేక అపీలును బదిలీచేయుటకై పెట్టుకొనబడినదైనయెడల, న్యాయము చేకూరుటకు, దరఖాస్తు పరిష్కరింపబడులోగా, ఉన్నత న్యాయస్థానము తాను సబబని తలచి, విధించునట్టి నిబంధనలపై అధీనస్థ న్యాయస్థానములోని చర్యలు నిలుపుదల చేయవలెనని ఉత్తరువు చేయుట ఆవశ్యకమని ఉన్నత న్యాయస్థానమునకు రూఢియైనచో, అది అట్లు చేయవచ్చును:

అయితే, అట్టి నిలుపుదల, 309వ పరిచ్ఛేదము క్రింద రిమాండు చేయుటకై అధీనస్థ న్యాయస్థానమునకుగల అధికారమునకు భంగము కలిగించదు.

(7) ఉపపరిచ్ఛేదము (1) క్రింది ఉత్తరువు కొరకైన దరఖాస్తు కొట్టివేయ బడినయెడల ఆ దరఖాస్తు నిస్సారమైనదనిగాని, వేసరించుటకై చేయబడినదనిగాని ఉన్నత న్యాయస్థానము అభిప్రాయపడుచో, అది ఆ దరఖాస్తును ప్రతిఘటించిన ఏ వ్యక్తికైనను వేయి రూపాయలకు మించకుండ కేసు పరిస్థితులనుబట్టి సముచితమని తలచునట్టి మొత్తమును నష్టపరిహార రూపమున దరఖాస్తుదారు చెల్లించవలెనని ఉత్తరువు చేయవచ్చును.

(8) ఉన్నత న్యాయస్థానము ఏదేని న్యాయస్థానము నుండి విచారణకై కేసును తన సమక్షమునకు బదిలీ చేయవలెనని ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు చేసినప్పుడు, అట్టి విచారణలో అది ఆ కేసు అట్లు బదిలీ చేయబడియుండినచో, అట్టి న్యాయస్థానము పాటించియుండెడి ప్రక్రియనే పాటించవలెను.

(9) ఈ పరిచ్ఛేదమ్ములోనిదేదియు, 197వ పరిచ్ఛేదము క్రింద ప్రభుత్వము చేసిన ఏదేని ఉత్తరువుకు భంగము కలిగించునదిగ భావింపబడరాదు.

కేసులను, అపీళ్లను బదిలీ చేయుటకు సెషన్సు న్యాయాధీశుని అధికారము.

408. (1) ఈ ఉపపరిచ్ఛేదము క్రింద ఉత్తరువుచేయుట న్యాయలక్ష్యసిద్ధికై ఉపయుక్తమని సెషన్సు న్యాయాధీశునకు తోచునట్లు చేయబడినప్పుడెల్లను, అతడు ఏ కేసునైనను తన సెషన్సు డివిజన్‌లోని ఒక క్రిమినలు న్యాయస్థానము నుండి మరొక క్రిమినలు న్యాయస్థానమునకు బదిలీ చేయవలెనని ఉత్తరువు చేయవచ్చును.

(2) సెషన్సు న్యాయాధీశుడు క్రింది న్యాయస్థానపు రిపోర్టుపైగాని హితబద్ధమైన పక్షకారుని దరఖాస్తుపైగాని, తనంత తాను గాని వ్యవహరించవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు కొరకు సెషన్సు న్యాయాధీశునకు చేయు దరఖాస్తు విషయమున 407వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదములు (3), (4),

(5), (6), (7), (9) యొక్క నిబంధనలు 407వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు కొరకు ఉన్నత న్యాయస్థానమునకు చేయబడిన దరఖాస్తు విషయమున వర్తించునట్లే వర్తించును, కాని ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (7)ను, అందలి "వేయి రూపాయలు" అను పదములకు బదులు "రెండు వందల యేబది రూపాయలు" అను పదములు ఉంచబడిన ఎట్లో అట్లే వర్తింపజేయవలెను.

సెషన్సు న్యాయాధీశులు కేసులను, అపీళ్లను ఉపసంహరించుట.

409. (1) సెషన్సు న్యాయాధీశుడు తనకు అధీనస్థుడైన ఎవరేని సహాయక సెషన్సు న్యాయాధీశుని నుండి, లేక ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు నుండి ఏదేని కేసును లేక అపీలును ఉపసంహరించవచ్చును లేక అతడు వారికి పంపిన ఏదేని కేసును లేక అపీలును తిరిగి తెప్పించుకొనవచ్చును.

(2) ఎవరేని అదనపు సెషన్సు న్యాయాధీశునకు తాను పంపిన ఏదేని కేసును లేక అపీలును, అదనపు సెషన్సు న్యాయాధీశుని సమక్షమున ఆ కేసు విచారణ లేక ఆ అపీలు ఆకర్ణన ప్రారంభమగుటకు పూర్వము ఎప్పుడైనను సెషన్సు న్యాయాధీశుడు తిరిగి తెప్పించుకొనవచ్చును.

(3) సెషన్సు న్యాయాధీశుడు ఉపపరిచ్ఛేదము (1), లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఒక కేసును లేక అపీలును ఉపసంహరించినయెడల, లేక తిరిగి తెప్పించినయెడల, అతడు తన న్యాయస్థానములోనే ఆ కేసును విచారణ జరుపవచ్చును, లేక తానే స్వయముగ ఆ అపీలును ఆకర్ణించవచ్చును, లేక, సందర్భానుసారముగ, విచారణ కైనను, ఆకర్ణనకైనను దానిని ఈ సంహితి యొక్క నిబంధనల ననుసరించి మరొక న్యాయస్థానమునకు పంపవచ్చును.

కేసులను న్యాయిక మేజిస్ట్రేటులు ఉపసంహరించుట.

410. (1) ఎవరేని ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు తనకు అధీనస్థుడైన ఎవరేని మేజిస్ట్రేటు నుండి ఏ కేసునైనను ఉపసంహరించవచ్చును, లేక తాను పంపిన ఏ కేసునైనను తిరిగి తెప్పించుకొనవచ్చును, మరియు అట్టి కేసు పరిశీలన, లేక విచారణ తానే స్వయముగ జరుపవచ్చును, లేక దాని పరిశీలన లేక విచారణ జరుపుటకు సమర్థత గల ఎవరేని ఇతర మేజిస్ట్రేటుకు దాని పరిశీలనకై లేక విచారణకై నిర్దేశించవచ్చును.

(2) ఎవరేని న్యాయిక మేజిస్ట్రేటు తనచే 192వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఎవరేని ఇతర మేజిస్ట్రేటుకు పంపబడిన ఏదేని కేసును తిరిగి తెప్పించుకొనవచ్చును; అట్టి కేసు పరిశీలన, లేక విచారణ తానే జరుపవచ్చును.

కార్యపాలక మేజిస్ట్రేటులు కేసులను పంపుట లేక ఉపసంహరించుట.

411. ఎవరేని జిల్లా మేజిస్ట్రేటు, లేక సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు–

(ఏ) తన సమక్షమున ప్రారంభమైన ఏదేని ప్రొసీడింగును పరిష్కారమునకై తనకు అధీనస్థుడైన ఏ మేజిస్ట్రేటుకైనను పంపవచ్చును.

(బీ) తనకు అధీనస్థుడైన ఎవరేని మేజిస్ట్రేటు నుండి ఏ కేసునైనను ఉపసంహరించవచ్చును, లేక తాను పంపిన ఏ కేసునైనను తిరిగి తెప్పించుకొనవచ్చును; అట్టి ప్రొసీడింగును తానే పరిష్కరించవచ్చును, లేక దానిని పరిష్కారమునకై ఎవరేని ఇతర మేజిస్ట్రేటుకు నిర్దేశించవచ్చును.

కారణములను వ్రాయవలెను.

412. 408వ పరిచ్ఛేదము, 409వ పరిచ్ఛేదము, 410వ పరిచ్ఛేదము, లేక 411వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేయు ప్రతి సెషన్సు న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు, దానిని చేయుటకు తనకుగల కారణములను వ్రాసియుంచవలెను.

అధ్యాయము 32.

దండనోత్తరువును అమలుపరచుట, నిలుపుదలచేయుట, పరిహరించుట మరియు లఘూకరించుట.

ఏ. మరణ దండనోత్తరువులు.

368వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తరువును అమలుపరచుట.

413. మరణదండనోత్తరువును ఖాయపరచుటకై ఉన్నత న్యాయస్థానమునకు సమర్పించిన కేసులో, దానిపై ఉన్నత న్యాయస్థానము ఖాయపరచిన ఉత్తరువు లేక ఇతర ఉత్తరువు సెషన్సు న్యాయస్థానమునకు అందినప్పుడు, అది వారంటును జారీ చేయుటద్వారాగాని, అవశ్యకమగునట్టి ఇతర చర్యలను తీసికొనుటద్వారాగాని అట్టి ఉత్తరువును అమలు జరిపించవలెను.

ఉన్నత న్యాయస్థానముచే ఈయబడిన మరణ దండనోత్తరువును అమలుపరచుట.

414. అపీలులోగాని, పునరీక్షణలోగాని ఉన్నత న్యాయస్థానముచే మరణ దండనోత్తరువీయబడినప్పుడు, ఉన్నత న్యాయస్థానపు ఉత్తరువు అందిన మీదట సెషను న్యాయస్థానము వారంటును జారీచేయుట ద్వారా ఆ దండనోత్తరువును అమలు జరిపించవలెను.

సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు చేసికొనిన సందర్భములో మరణదండ నోత్తరువును అమలుపరచుటను వాయిదావేయుట.

415. (1) ఒక వ్యక్తికి ఉన్నత న్యాయస్థానముచే మరణదండనోత్తరువీయబడి, దాని యొక్క తీర్పుపై, సంవిధానపు 134వ అనుచ్ఛేదపు ఖండము (1) యొక్క ఉపఖండము (ఏ) లేక ఉపఖండము (బీ) క్రింద సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు ఉండునెడల, అట్టి అపీలును చేసికొనుటకుగల గడువు ముగియువరకు, లేక ఆ గడువు లోపల అపీలుచేయబడినచో అట్టి అపీలు పరిష్కరింపబడువరకు, దండనోత్తరువును, అమలుపరచుటను వాయిదా వేయవలసినదని ఉన్నత న్యాయస్థానము ఉత్తరువు చేయవలెను.

(2) మరణదండన ఉన్నత న్యాయస్థానముచే విధింపబడి, లేక ఖాయపరచబడి, దండనోత్తరువుకు గురియైన వ్యక్తి సంవిధానపు 132వ అనుచ్ఛేదము క్రిందగాని, 134వ అనుచ్ఛేదపు ఖండము (1) యొక్క ఉపఖండము (సీ) క్రిందగాని ధ్రువపత్రమును మంజూరు చేయవలసినదని ఉన్నత న్యాయస్థానమునకు దరఖాస్తు చేయునెడల, అట్టి దరఖాస్తును ఉన్నత న్యాయస్థానము పరిష్కరించువరకు, లేక అట్టి దరఖాస్తుపై ధ్రువపత్రమును మంజూరుచేసినచో అట్టి ధ్రువపత్రముపై సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలుచేసికొనుటకుగల గడువు ముగియువరకు, దండనోత్తరువును అమలుపరచుటను వాయిదా వేయవలసినదని ఆ ఉన్నత న్యాయస్థానము ఉత్తరువు చేయవలెను.

(3) ఉన్నత న్యాయస్థానముచే మరణదండన విధింపబడి, లేక ఖాయపరచబడి, దండనోత్తరువునకు గురియైన వ్యక్తి సంవిధానపు 136వ అనుచ్ఛేదము క్రింద అపీలు చేసికొనుటకై ప్రత్యేక అనుజ్ఞ కొరకై సర్వోన్నత న్యాయస్థానమునకు అర్జీని సమర్పించుటకు ఉద్దేశించుచున్నాడని ఉన్నత న్యాయస్థానమునకు రూఢియైనయెడల, అట్టి అర్జీని సమర్పించుటకై అతనికి వీలుకలిగించుటకు సరిపోవునని ఉన్నత న్యాయస్థానము తలచునట్టి కాలావధివరకు దండనోత్తరువును అమలుపరచుటను వాయిదా వేయవలసినదని అది ఉత్తరువు చేయవలెను.

గర్భిణి స్త్రీపై గల మరణ దండనోత్తరువును వాయిదా వేయుట.

416. మరణదండనోత్తరువునకు గురియైన స్త్రీ గర్భముదాల్చి ఉన్నచో, ఉన్నత న్యాయస్థానము దండనోత్తరువును అమలుపరచుటను వాయిదా వేయవలసినదని ఉత్తరువు చేయవలెను, మరియు తాను సబబని తలచినచో, ఆ దండనోత్తరువును యావజ్జీవ కారావాసమునకు లఘూకరించవచ్చును.

బీ. కారావాసము.

417. (1) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో నిబంధనలు వేరు విధముగా ఉన్నప్పుడు తప్ప, రాజ్యప్రభుత్వము, ఈ స్మృతి క్రింద కారావాసము నందుంచవలసిన, లేక అభిరక్షకు అప్పగించవలసిన ఏ వ్యక్తినైనను ఫలాని స్థలము నందు పరిరోధమునందుచవలెనని ఆదేశించవచ్చును. కారావాస స్థలమును నిర్దిష్టము చేయు అధికారము.

(2) ఈ స్మృతి క్రింద కారావాసమునందుంచవలసిన, లేక అభిరక్షకు అప్పగింపబడవలసిన ఏ వ్యక్తియైనను సివిలు జైలులో పరిరోధమునందున్నచో, కారావాసమునకు లేక అభిరక్షకు అప్పగింపుటకు ఉత్తరువు చేసిన న్యాయస్థానము, లేక మేజిస్ట్రేటు ఆ వ్యక్తిని క్రిమినలు జైలుకు తరలించవలెనని ఆదేశించవచ్చును.

(3) ఒక వ్యక్తిని ఉపపరిచ్ఛేదము (2) క్రింద క్రిమినలు జైలుకు తరలించినపుడు, అచటినుండి అతడు విడుదల చేయబడినపుడు–

(ఏ) అతనిని క్రిమినలు జైలుకు తరలించినప్పటి నుండి మూడు సంవత్సరములు గడచిన సందర్భములో అతడు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 58వ పరిచ్ఛేదము క్రిందగాని, సందర్భానుసారముగ, ప్రొవిన్షల్ దివాలా చట్టము, 1920, యొక్క 23వ పరిచ్ఛేదము క్రిందగాని సివిలు జైలు నుండి విడుదల చేయబడినట్లు భావించవలెను,– 1908 లోని 5వ చట్టము 1920 లోని 5వ చట్టము.

అట్లు మూడు సంవత్సరములు గడచిననే తప్ప, లేక

(బీ) అతనిని సివిలు జైలులో కారావాసమునందు ఉంచవలసినదని ఉత్తరువు చేసిన న్యాయస్థానము సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 58వ పరిచ్ఛేదము క్రిందగాని, సందర్భానుసారముగ ప్రొవిన్షల్ దివాలా చట్టము, 1920 యొక్క 23వ పరిచ్ఛేదము క్రిందగాని విడుదల అగుటకు అతనికి హక్కుగలదని క్రిమినలు జైలు బాధ్యతగల అధికారికి ధ్రువీకరించిననే తప్ప, 1908 లోని 5వ చట్టము. 1920 లోని 5వ చట్టము

అతనిని సివిలు జైలుకు తిరిగి పంపవలెను.

418. 413వ పరిచ్ఛేదము ద్వారా నిబంధింపబడినవి కానట్టి ఇతర కేసులలో నిందితునికి యావజ్జీవ కారావాసమునకుగాని, నిర్దిష్ట కాలావధిక కారావాసమునకుగాని దండనోత్తరువేయబడినయెడల, ఆ దండనోత్తరువునిచ్చు న్యాయస్థానము, అతడు పరిరోధమునందుంచబడియున్న, లేక పరిరోధమునందుంచబడవలసియున్న జైలు, లేక ఇతర స్థలమునకు వెంటనే వారంటును పంపవలెను; నిందితుడు అదివరకే అట్టి జైలులో, లేక ఇతర స్థలములో పరిరోధమునందుండియున్ననే తప్ప, వారంటుతో అతనిని అట్టి జైలుకు లేక ఇతర స్థలమునకు పంపవలెను: కారావాస దండనోత్తరువును అమల పరచుట.

అయితే, నిందితునికి న్యాయస్థానము లేమువరకు ఉండెడు కారావాస దండనోత్తరువేయబడినయెడల వారంటును తయారుచేయుటగాని దానిని జైలుకు పంపుట గాని ఆవశ్యకముకాదు; నిందితుణ్ణి న్యాయస్థానము ఆదేశించునట్టి స్థలములో పరిరోధము నందుంచవచ్చును.

(2) నిందితునికి ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనబడినట్టి కారావాస దండనోత్తరువేయబడినప్పుడు అతడు న్యాయస్థానమునందు హాజరైలేనియెడల, న్యాయస్థానము అతనిని జైలుకుగాని అతడు పరిరోధమునందుంచబడనున్న ఇతర స్థలమునకుగాని పంపు నిమిత్తమై అతనిని అరెస్టు చేయుటకు వారంటును జారీచేయవలెను; అట్టి సందర్భములో దండనోత్తరువు అమలు అతడు అరెస్టుచేయబడిన తేదీనప్రారంభమగును.

అమలుపరమటకై వారంటును ఎవరికి పంపవలెను.

419. కారావాస దండనోత్తరువును అమలుపరమటకైన ప్రతివారంటును ఏ జైలు లేక ఇతర స్థలములో ఖైదీ పరిరోధమునందున్నాడో లేక ఉంచబడవలెనో ఆ జైలు లేక ఇతర స్థలము యొక్క బాధ్యతగల అధికారికి పంపవలెను.

వారంటును ఎవరివద్ద ఉంచవలెను.

420. ఖైదీని జైలులో పరిరోధము నందుంచవలసియున్నప్పుడు వారంటును జైలరువద్ద ఉంచవలెను.

సీ. - జుర్మానా వసూలు.

జుర్మానా వసూలు కొరకు వారంటు.

421. (1) జుర్మానా చెల్లించవలెనని అపరాధికి దండనోత్తరువీయబడినప్పుడు, దండనోత్తరువునిచ్చు న్యాయస్థానము ఈ క్రింది రెండు పద్ధతుల ద్వారాగాని అందు ఏ ఒక్క పద్ధతి ద్వారాగాని జుర్మానా వసూలుకై చర్య తీసికొనవచ్చును. అవేవనగా-

(ఏ) అపరాధికి చెందిన ఏ చరాస్తినైనను జప్తుచేసి వికియించుట ద్వారా ఆ మొత్తపు వసూలుకై వారంటును జారీచేయవచ్చును,

(బీ) ఆ మొత్తమును బకాయిదారు యొక్క చరాస్తి నుండిగాని, స్థిరాస్తి నుండిగాని, రెంటినుండిగాని భూమిశిస్తు బకాయవలె రాబట్టుకొనుటకై జిల్లా కలెక్టరుకు ప్రాధికారమునిచ్చును అతనికి వారంటును జారీచేయవచ్చును:

అయితే, జుర్మానా చెల్లించని పక్షమున అపరాధిని కారావాసమునందుంచవలెనని దండనోత్తరువు ఆదేశించుచో, మరియు అపరాధి జుర్మానా చెల్లించనందుకు అట్టి కారావాసమునంతయు అనుభవించియున్నచో ఏ న్యాయస్థానముగాని, వ్రాసి యుంచవలసియుండు ప్రత్యేక కారణములనుబట్టి ఆవశ్యకమని తలంచిననే తప్ప, లేక జుర్మానా నుండి ఖర్చులను లేక నష్టపరిహారమును చెల్లించవలెనని 357వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేసియుండిననే తప్ప, అట్టి వారంటును జారీచేయరాదు.

(2) రాజ్యప్రభుత్వము, ఉపపరిచ్ఛేదముద (1) యొక్క ఖండము (ఏ) క్రింద వారంటులను అమలుపరచవలసిన రీతిని క్రమబద్ధపరచుటకును, అట్టి వారంటును అమలుపరచుటలో జప్తుచేసిన ఏదేని ఆస్తి విషయమున అపరాధి కానట్టి ఎవరేని వ్యక్తిచే చేయబడిన ఏవేని క్లెయిములను సంక్షిప్తముగ నిర్ధారణ చేయుటకును నియమములను చేయవచ్చును.

(3) న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ) క్రింద కలెక్టరుకు వారంటును జారీచేయునెడల, కలెక్టరు అట్టి వారంటు భూమి శిస్తు బకాయిలను వసూలు చేయుటకు సంబంధించిన శాసనము క్రింద, జారీచేయబడియుండిన ధ్రువపత్రమయియుండిన ఎట్లో అట్లే ఆ మొత్తమును ఆ శాసనమునుసరించి రాబట్టవలెను:

అయితే, అట్టి వారంటు ఏదియు అపరాధిని అరెస్టుచేయుట ద్వారాగాని; కారాగారములో నిరోధించుట ద్వారాగాని అమలుపరచరాదు.

అట్టి వారంటు ప్రభావము.

422. ఏదేని న్యాయస్థానముచే 421వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ) క్రింద జారీచేయబడిన వారంటును అట్టి న్యాయస్థానపు స్థానిక అధికారితాపరిధిలో అమలుపరచవచ్చును. అట్టి అధికారితాపరిధి వెలుపల ఆస్తి ఉండి, ఏ జిల్లా మేజిస్ట్రేటు స్థానిక అధికారితాపరిధిలో ఆ ఆస్తి ఉన్నదో ఆ జిల్లా మేజిస్ట్రేటుచే పీటీ వ్రాయబడిన పక్షమున, ఆ వారంటు అట్టి ఏదేని ఆస్తిని జప్తుచేసి వికియించుటకు ప్రాధికారము నొసగనలెను.

ఈ స్మృతి విస్తరించునట్టి రాజ్యక్షేత్రములోని న్యాయస్థానముచే జుర్మానా వసూలుకై జారీచేయబడిన వారంటు.

423. ఈ స్మృతిలోగాని తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములోగాని, ఏమియున్నప్పటికిని, ఈ స్మృతి విస్తరించినట్టి ఏదేని రాజ్యక్షేత్రములోని క్రిమినలు న్యాయస్థానముచే జుర్మానా చెల్లించవలెనని అపరాధికి దండనోత్తరు వీయబడియుండి, దండనోత్తరువునిచ్చు న్యాయస్థానము ఆ మొత్తమును భూమి శిస్తు బకాయి వలెనే రాబట్టవచ్చునుటకై ఈ స్మృతి విస్తరించునట్టి రాజ్యక్షేత్రములలోని జిల్లా కలెక్టరుకు ప్రాధికార మొసగుచు అతనికి వారంటును జారీచేసినప్పుడు, అట్టి వారంటును ఈ స్మృతి విస్తరించునట్టి రాజ్యక్షేత్రములలోని న్యాయస్థానముచే 421వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద జారీచేయబడిన వారంటుగ భావించవలెను; అట్టి వారంటు అమలు విషయమున సదరు పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (3)లోని నిబంధనలను తదనుసారముగ వర్తింపజేయవలెను.

కారావాస దండనోత్తరువు అమలును నిలిపి ఉంచుట.

424. (1) కేవలము జుర్మానా చెల్లింపునకును, జుర్మానా చెల్లించనిచో కారావాసమునకును, అపరాధికి దండనోత్తరువీయబడినపుడు, ఆ జుర్మానా వెంటనే చెల్లింపబడనప్పుడు, న్యాయస్థానము–

(ఏ) జుర్మానా, ఉత్తరువు తేదీనుండి ముప్పది దినములకు మించని తేదీన గాని అంతకు పూర్వముగాని పూర్తిగా చెల్లించవలెనని, లేక ఉత్తరువు తేదీనుండి ముప్పది దినములకు మించని తేదీనగాని అంతకు పూర్వముగాని మొదటి కిస్తీ చెల్లించి, ఇతర కిస్తున్నెనను కిస్తులన్నెనను ముప్పది దినములకు మించని అంతరావధిలో లేదా, సందర్భానుసారముగ, అంతరావధులలో రెండు, లేక మూడు కిస్తులలో చెల్లించ వలసినదని ఉత్తరువు చేయవచ్చును;

(బి) జుర్మానానుగాని, సందర్భానుసారముగ, జుర్మానా కిస్తులను గాని చెల్లించవలసిన తేదీన, లేక తేదీలలో లేక అంతకు పూర్వము న్యాయస్థాన సమక్షమున అపరాధి హాజరు కావలెనను షరతుపై, న్యాయస్థానము సబబని తలచునట్లు జామీను దారులతోగాని జామీనుదార్లు లేకుండగాని, ఆ అపరాధ బాండును నిష్పాదించిన మీదట, కారావాస దండనోత్తరువు అమలును నిలిపి ఉంచి, అతనిని విడుదల చేయవచ్చును; జుర్మానా మొత్తముగాని, సందర్భానుసారముగ, ఏదేని కిస్తు మొత్తముగాని, ఉత్తరువు క్రింద అది చెల్లించబడవలసియున్న కడపటి తేదీన, లేక అంతకు పూర్వము రాబట్టబడియుండనిచో, న్యాయస్థానము కారావాసపు దండనోత్తరువును వెంటనే అమలుపరచవలెనని ఆదేశించవచ్చును.

(2) డబ్బు వసూలు కాకపోయిన పక్షమున కారావాస శిక్ష విధింపబడునను డబ్బు చెల్లించుటకు ఉత్తరువు చేయబడియుండి, ఆ డబ్బు వెంటనే చెల్లింపబడని ఏదేని కేసులో కూడ ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు వర్తించదగి యుండును; ఆ ఉత్తరువునకు గురియైన వ్యక్తిని ఆ ఉపపరిచ్ఛేదములో నిర్దేశింప బడినట్టి బాండును ఈయవలసినదిగా కోరిన మీదట అతడట్లు ఈయనిచో, న్యాయ స్థానము వెంటనే కారావాస దండనోత్తరువు నీయవచ్చును.

డి. అమలుపరచుటను గూర్చిన సాధారణ నిబంధనలు.

వారంటును ఎవరు జారీ చేయవచ్చును

425. దండనోత్తరువును అమలుపరచుటకైన ప్రతి వారంటును దండనోత్తరువు నిచ్చినట్టి న్యాయాధీశుడుగాని, మేజిస్ట్రేటుగాని అతని ఉత్తరాధికారిగాని జారీచేయ వచ్చును.

తప్పించుకొని పోయిన ఖైదీపై దండనోత్తరువు ఎప్పుడు అమలులోనికి వచ్చును

426. (1) తప్పించుకొనిపోయిన ఖైదీపై ఈ స్మృతి క్రింద మరణదండన, యావజ్జీవ కారావాసము, లేక జుర్మానా దండనోత్తరువీయబడినప్పుడు, అట్టి దండనోత్తరువు, ఇందు ఇంతకు పూర్వముగల నిబంధనలకు లోబడి, వెంటనే అమలులోనికి వచ్చును.

(2) తప్పించుకొనిపోయిన ఖైదీపై ఈ స్మృతి క్రింద కొంత కాలావధిక కారావాస దండనోత్తరువీయబడినప్పుడు,-

(ఏ) అట్టి దండనోత్తరువు, అట్టి ఖైదీ తప్పించుకొనిపోయినప్పుడు అతడు అనుభవించుచున్న దండనోత్తరువు కంటె తీవ్రతరమైన రకపుదైనచో, ఆ నూతన దండనోత్తరువు వెంటనే అమలులోనికి వచ్చును.

(బీ) అట్టి దండనోత్తరువు, అట్టి ఖైదీ తప్పించుకుపోయినప్పుడు అతడు అనుభవించుచున్న దండనోత్తరువు కంటె తీవ్రతరమైన రకపుది కానిచో, అతడు తప్పించుకొనిపోయిన సమయమున అతని యొక్క మొదటి దండనోత్తరువులో మిగిలి యుండు కాలావధికి సమానమగు అదనపు కాలావధిపాటు అతడు కారావాసమునను భవించిన తరువాత నూతన దండనోత్తరువు అమలులోనికివచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) నిమిత్తమై, కఠిన కారావాస దండనోత్తరువున్ను సాధారణ కారావాస దండనోత్తరువు కంటె తీవ్రతరమైన రకపుదని భావించవలెను.

మరొక అపరాధమునకై అదివరకే దండనోత్తరువీయబడిన అపరాధికి దండనోత్తరువు.

427. (1) కారావాస దండనోత్తరువును అదివరకే అనుభవించుచున్న వ్యక్తికి తరువాతిదైన ఒక దోషస్థాపనపై కారావాసమునకు లేక యావజ్జీవ కారావాసమునకు దండనోత్తరువీయబడినప్పుడు, అట్టి కారావాసము, లేక యావజ్జీవ కారావాసము, అట్టి తరువాతి దండనోత్తరువును అట్టి పూర్వ దండనోత్తరువును ఏకకాలములో అనుభవించ వలెనని న్యాయస్థానము ఆదేశించిననే తప్ప, అతని కీయబడిన పూర్వ దండనోత్తరువు విధించిన కారావాసము ముగియగనే ప్రారంభమగును:

అయితే, హామీ ఈయనందుకై 122వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువు ద్వారా కారావాస దండనోత్తరు వీయబడిన వ్యక్తి అట్టి దండనోత్తరువు ననుభవించుచుండగా, అట్టి ఉత్తరువీయబడుటకు పూర్వము చేయబడిన అపరాధమునకై కారావాస దండనోత్తరువీయబడినయెడల, ఈ రెండవ దండనోత్తరువు వెంటనే ప్రారంభమగును.

(2) యావజ్జీవ కారావాస దండనోత్తరువు అదివరకే అనుభవించుచున్న వ్యక్తి తరువాతిదైన ఒక దోషస్థాపనపై కొంత కాలావధిక కారావాసమునకు లేక యావజ్జీవ కారావాసమునకు దండనోత్తరువీయబడినప్పుడు, అట్టి తరువాతిదైన దండనోత్తరువును అట్టి పూర్వపు దండనోత్తరువుతోపాటు ఏక కాలములో అనుభవించవలెను.

నిందితుడు నిరోధములో గడిపిన కాలావధిని కారావాస దండనోత్తరువునకు ముజరాగా లెక్కకట్టవలసి యుండుట.

428. నిందితుడు దోషస్థాపితుడైన మీదట జుర్మానా చెల్లించనందుకనుభవించవలసిన కారావాసము కానిదగు కొంత కాలావధిక కారావాసమునకు దండనోత్తరువు అతనికి ఈయబడినయెడల, అదే కేసు యొక్క దర్యాప్తు, పరిశీలన, లేక విచారణ జరుగుచుండగా మరియు అట్టి దోషస్థాపన తేదీకి పూర్వము అతడు నిరోధములో గడిపిన కాలావధి ఏదైనను ఉన్నచో దానిని అట్టి దోషస్థాపనపై అతనికి విధింపబడిన కారావాస కాలావధికి ముజరాగా లెక్క కట్టవలెను; అట్టి దోషస్థాపనపై అట్టి వ్యక్తి కారావాసమనుభవించవలసిన దాయిత్వము, అతనిపై విధింపబడిన కారావాసపు కాలావధిలో మిగిలియున్న ఏదేని కాలావధికి పరిమితమగును.

వ్యావృత్తి.

429. (1) 426వ పరిచ్ఛేదము, లేక 427వ పరిచ్ఛేదములోనిదేదియు, పూర్వ పరదోషస్థాపనలలో దేనిపైనైనను ఎవరేని వ్యక్తికి విధింపబడిన శిక్షలో ఏ భాగమునైనను తగ్గించునదిగా భావింపబడరాదు.

(2) జుర్మానా చెల్లించనందుకు అనుభవించవలసిన కారావాసము ప్రధాన కారావాస దండనోత్తరువుతో కోడింపబడియుండి, ఆ దండనోత్తరువుననుభవించుచున్న వ్యక్తి ఆ

దండనోత్తరువు అమలు జరిగిన తరువాత, అదనపు ప్రధాన కారావాస దండనోత్తరువును లేక అదనపు ప్రధాన కారావాస దండనోత్తరువులను అనుభవించవలసియున్నప్పుడు, ఆ వ్యక్తి ఆ అదనపు దండనోత్తరువు లేక దండనోత్తరువులను అనుభవించువరకు, జుర్మానా చెల్లించనందుకనుభవించవలసిన కారావాసమును అమలు చేయరాదు.

దండనోత్తరువు అమలుజరుపబడిన మీదట వారంటును వాపసుచేయుట.

430. దండనోత్తరువు పూర్తిగా అమలు జరుపబడినపుడు, దానిని అమలు జరిపిన అధికారి, ఆ దండనోత్తరువు అమలు జరుపబడిన రీతిని ధ్రువీకరించుచు తన చేవ్రాలుగల పీటీ వ్రాతతో ఆ వారంటును, దానిని జారీచేసిన న్యాయస్థానమునకు వాపసు చేయవలెను.

చెల్లించవలసిన దని ఉత్తరువు చేయబడిన డబ్బు జుర్మానావలె వసూలు చేయ బడవలసి యుండుట.

431. ఈ స్మృతి క్రింద చేయబడిన ఏదేని ఉత్తరువునుబట్టి చెల్లింపబడవలసినట్టియు, చాని వసూలు పద్ధతిని గురించి అభివ్యక్త నిబంధనలు వేరు విధముగా లేనట్టియు (జుర్మానా కానట్టి) ఏదేని డబ్బును, అది జుర్మానా అయియుండిన ఎట్లో అట్లే వసూలు చేయవలసియుండును:

అయితే, ఈ పరిచ్ఛేదమునుబట్టి 359వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువుకు 421వ పరిచ్ఛేదమును వర్తింపజేయుటలో, 421వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)కి గల వినాయింపులోని "357వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేసియుండిననే తప్ప" అను పదములు మరియు అంకెల తరువాత "లేక, 359వ పరిచ్ఛేదము క్రింద ఖర్చుల చెల్లింపుకొరకైన ఉత్తరువు చేసియుండిననే తప్ప" అను పదములు మరియు అంకెలు చేర్చబడినట్లు అన్వయించవలెను.

ఈ. దండనోత్తరువులను నిలుపుదలచేయుట, పరిహరించుట మరియు లఘూకరించుట.

దండనోత్తరువులను నిలుపుదల చేయు లేక పరిహరించు అధికారము.

432. (1) ఎవరేని వ్యక్తి ఒక అపరాధమునకై దండనోత్తరువుకు గురియైనపుడు, సముచిత ప్రభుత్వము, ఎప్పుడైనను, షరతులు లేకుండగాని, దండనోత్తరువుకు గురియైన వ్యక్తి అంగీకరించునట్టి ఏవేని షరతులపైనగాని, అతనిపైగల దండనోత్తరువు అమలును నిలుపుదల చేయవచ్చును, లేక దండనోత్తరువు క్రింద అతని శిక్షను అంతటినిగాని అందలి ఏదేని భాగమునుగాని పరిహరించవచ్చును.

(2) దండనోత్తరువు నిలుపుదలకై, లేక పరిహరింపుకై సముచిత ప్రభుత్వమునకు దరఖాస్తు చేయబడినప్పుడెల్లను, ఆ సముచిత ప్రభుత్వము ఏ న్యాయస్థాన సమక్షమున, లేక ఏ న్యాయస్థానముచే దోషస్థాపన చేయబడినదో, లేక ఖాయపరచబడినదో, ఆ న్యాయస్థానములో అధ్యక్షత వహించు న్యాయాధీశుణ్ణి ఆ దరఖాస్తును మంజూరు చేయవలెనా లేక నిరాకరింపవలెనా అను విషయమును గూర్చి అతని అభిప్రాయమును, అట్టి అభిప్రాయమునకు గల కారణములతో తెలియజేయవలసినదనియు, అట్టి అభిప్రాయమును తెలుపు కథనముతో విచారణయొక్క రికార్డునకుగాని అప్పుడు మిగిలియున్నంత రికార్డులోని భాగమునకుగాని ధ్రువీకృతమైన నకలును కూడా పంపవలసినదనియు, కోరవచ్చును.

(3) దండనోత్తరువు నిలుపుదలకై, లేక పరిహరింపుకై విధింపబడిన షరతును దేనినైనను నెరవేర్చలేదని సముచిత ప్రభుత్వము అభిప్రాయపడినచో, సముచిత ప్రభుత్వము ఆ నిలుపుదలను, లేక పరిహరింపును రద్దుచేయవచ్చును; ఆ మీదట దండనోత్తరువు ఎవరి పక్షముగ నిలుపుదల చేయబడినదో, లేక పరిహరించబడినదో ఆ వ్యక్తిని అతడు బందీగా లేనిచో, ఏ పోలీసు అధికారియైనను వారంటు లేకుండనే అరెస్టు చేసి, దండనోత్తరువులో మిగిలియుండు భాగము అనుభవించుటకు రిమాండుకు పంపవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద దండనోత్తరువు నిలుపుదలకై, లేక పరిహరింపుకై విధింపబడిన షరతు, దండనోత్తరువు ఎవరి పక్షముగ నిలుపుదల చేయబడినదో, లేక

పరిహరించబడినదో ఆ వ్యక్తి నెరవేర్చవలసినదెయుండవచ్చును, లేక అతని ఇష్టా యిష్టములతో నిమిత్తము లేనిదెయుండవచ్చును.

(5) దండనోత్తరువుల నిలుపుదలను గురించియు, అర్జీలను సమర్పించుటకు, వాటిపై చర్యతీసికొనుటకు షరతులను గురించియు సముచిత ప్రభుత్వము సాధారణ నియమముల ద్వారాగాని, ప్రత్యేకమైన ఉత్తరువుల ద్వారాగాని ఆదేశముల నీయ వచ్చును:

అయితే, పదునెనిమిది సంవత్సరములకు మించిన వయస్సుగల పురుషునిపై ఈయబడిన (జుర్మానా దండనోత్తరువు కానట్టి) ఏ దండనోత్తరువు విషయములో నైనను, దండనోత్తరువుకు గురియైన వ్యక్తిచేగాని, అతని తరఫున ఎవరేని ఇతర వ్యక్తిచేగాని పెట్టుకొనబడిన అర్జీ ఏదియు, దండనోత్తరువుకు గురియైన వ్యక్తి జైలులో ఉండిననే తప్ప, మరియు

(ఏ) అట్టి అర్జీని దండనోత్తరువుకు గురియైన వ్యక్తి పెట్టుకొనినయెడల దానిని జైలు బాధ్యతగల అధికారి ద్వారా పంపిననే తప్ప, లేక

(బీ) అట్టి అర్జీని ఎవరేని ఇతర వ్యక్తి పెట్టినయెడల, దండనోత్తరువుకు గురియైన వ్యక్తి జైలులో ఉన్నాడను ప్రఖ్యానము అందు ఉన్ననే తప్ప,

స్వీకరింపబడరాదు.

(6) పై ఉపపరిచ్ఛేదముల నిబంధనలు, ఈ స్మృతియొక్క లేక ఏ వ్యక్తి స్వేచ్ఛ నైనను పరిమితపరుచునట్టి లేదా అతనిని గాని అతని ఆస్తినిగాని ఏదేని దాయిత్వమునకు గురిచేయునట్టి ఏదేని ఇతర శాసనము యొక్క ఏదేని పరిచ్ఛేదము క్రింద క్రిమినలు న్యాయస్థానముచే చేయబడిన ఏదేని ఉత్తరువునకు కూడ వర్తించును.

(7) ఈ పరిచ్ఛేదములోను, 433వ పరిచ్ఛేదములోను "సముచిత ప్రభుత్వము" అనగా–

(ఏ) దండనోత్తరువు సంఘ కార్యపాలకాధికారము విస్తరించునట్టి విషయము నకు సంబంధించిన ఏదేని శాసనోల్లంఘన అపరాధమునకై ఈయబడినట్టి, లేక ఉపపరిచ్ఛేదము (6)లో నిర్దేశింపబడిన ఉత్తరువు అట్టి శాసనము క్రింద చేయబడి నట్టి సందర్భములలో కేంద్ర ప్రభుత్వము,

(బీ) ఇతర సందర్భములలో ఏ రాజ్యములో అపరాధి, దండనోత్తరువుకు గురియైనాడో లేక సదరు ఉత్తరువు చేయబడినదో ఆ రాజ్యప్రభుత్వము,

అని అర్థము.

దండనోత్తరువును లఘూకరించు అధికారము.

433. సముచిత ప్రభుత్వము, దండనోత్తరువుకు గురియైన వ్యక్తి సమ్మతి లేకనే–

1860 లోని 45వ చట్టము.

(ఏ) మరణదండనను, భారత శిక్షాస్మృతి క్రింద ఏదేని ఇతర శిక్షకు;

(బీ) యావజ్జీవ కారావాస దండనను, పదునాలుగు సంవత్సరములకు మించని కాలావధిక కారావాసమునకు, లేక జుర్మానాకు;

(సీ) కఠిన కారావాస దండనను, ఆ వ్యక్తికి దండనోత్తరువీయదగియుండెడి ఏదేని కాలావధిక సాధారణ కారావాసమునకు, లేక జుర్మానాకు;

(డీ) సాధారణ కారావాస దండనను, జుర్మానాకు;

లఘూకరించవచ్చును.

కొన్ని కేసులలో పరిహరింపు చేయు లేక లఘూకరించు అధికారములపై నిర్బంధన.

433-ఏ. 432వ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, శాసనము ద్వారా నిబంధింపబడిన శిక్షలలో మరణదండన ఒకటి న్యాయుండు అపరాధ విషయమున దోష స్థాపితుడైన వ్యక్తిపై యావజ్జీవ కారావాస దండన విధింపబడినయెడల, లేక ఒక వ్యక్తిపై విధింపబడిన మరణదండన 433వ పరిచ్ఛేదము క్రింద యావజ్జీవ కారావాసము నకు లఘూకరింపబడినయెడల, అట్టి వ్యక్తి కనీసము పదునాలుగు సంవత్సరముల పాటు కారావాసము ననుభవించిననే తప్ప అతనిని ఖైదు నుండి విడుదల చేయరాదు.

మరణ దండనోత్తరువుల విషయములో కేంద్ర ప్రభుత్వమునకు ఉభయ సామాన్య అధికారములు.

434. రాజ్యప్రభుత్వమునకు 432వ మరియు 433వ పరిచ్ఛేదముల ద్వారా ఒసగబడిన అధికారములను, మరణదండనోత్తరువుల విషయములో కేంద్ర ప్రభుత్వము కూడ వినియోగించవచ్చును.

కొన్ని కేసులలో రాజ్యప్రభుత్వము కేంద్రప్రభుత్వముతో సంప్రదించిన తరువాత వ్యవహరించవలసియుండుట. 1946 లోని 25వ చట్టము.

435. (1) దండనోత్తరువును పరిహరించుటకు, లేక లఘూకరించుటకు 432వ మరియు 433వ పరిచ్ఛేదముల ద్వారా రాజ్యప్రభుత్వమునకు ఒసగబడిన అధికారము లను, ఆ దండనోత్తరువు-

(ఏ) ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బంది చట్టము, 1946 క్రింద ఏర్పాటు చేయబడిన ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బందిచేగాని, ఈ స్మృతికానట్టి ఏదేని కేంద్ర చట్టము క్రింద ఒక అపరాధమును దర్యాప్తుచేయుటకు అధికారము పొందిన ఏదేని ఇతర ఏజెన్సీచేగాని దర్యాప్తు చేయబడినట్టి, లేక

(బీ) కేంద్ర ప్రభుత్వమునకు చెందిన ఏదేని ఆస్తిని దుర్వినియోగము చేయుట, లేక నాశముచేయుట, లేక అట్టి ఆస్తికి చెరుపుగలిగించుట ఇమిడియున్నట్టి, లేక

(సీ) కేంద్ర ప్రభుత్వపు సేవలోనున్న వ్యక్తి తన పదవీకర్తవ్య నిర్వహణములో వ్యవహరించునపుడు, లేక అట్లు తాత్పార్యమగునట్లు వ్యవహరించునపుడు చేసినట్టి,

అపరాధమునకై ఈయబడినదైన ఏ సందర్భములోనైనను, కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించిన తరువాత తప్ప, రాజ్యప్రభుత్వము వినియోగింపరాదు.

(2) ఒక వ్యక్తి కొన్ని అపరాధముల విషయమున దోషస్థాపితుడైయుండి అందుకొన్ని సంఘకార్యపాలకాధికారము విస్తరించునట్టి విషయములకు సంబంధించినవై యుండి, ఏకకాలమున అనుభవించవలసియుండు వేరువేరు కారావాస కాలావధులకు దండనోత్తరువీయబడినచో ఆ వ్యక్తికి సంబంధించి దండనలను నిలుపుదల చేయుము, పరిహరించుము, లేక లఘూకరించుము రాజ్యప్రభుత్వము చేయు ఉత్తరువేదియు, సంఘ కార్యపాలకాధికారము విస్తరించునట్టి విషయములకు సంబంధించి అట్టి వ్యక్తిచేసిన అపరాధముల విషయమున అట్టి దండనలను నిలుపుదలచేయుము, పరిహరించుము, లేక సందర్భానుసారముగ, లఘూకరించుము కేంద్ర ప్రభుత్వము కూడ ఉత్తరువు చేసిననే తప్ప, అమలుకారాదు.

అధ్యాయము 33.

జామీను మరియు బాండులను గురించిన నిబంధనలు.

ఏ కేసులలో జామీను తీసికొనవలెను.

436. (1) జామీనుకు అయోగ్యమైన అపరాధము మోపబడిన వాడుకానట్టి ఎవరేని ఇతర వ్యక్తి పోలీసు స్టేషను బాధ్యతగల అధికారిచే వారంటు లేకుండ అరెస్టు

చేయబడి, లేక నిరోధమములో ఉంచబడి లేక న్యాయస్థాన సమక్షమున హాజరై, లేక దాని సమక్షమునకు తేసికొనరాబడి అట్టి అధికారియొక్క అభిరక్షలోనుండగా ఎప్పుడైనను, లేక అట్టి న్యాయస్థాన సమక్షమున జరుగుచున్న చర్యయొక్క ఏ దశలో నైనను జామీను ఇచ్చుటకు సిద్ధముగ ఉన్నప్పుడు, అట్టి వ్యక్తిని జామీనుపై విడుదల చేయవలెను:

అయితే, అట్టి అధికారి, లేక న్యాయస్థానము, సబబని తలచినచో, అట్టి వ్యక్తినుండి జామీను తీసికొనుటకు బదులు, ఇందు ఇటు పిమ్మట నిబంధింపబడినట్లు, అతని హాజరీకై జామీనుదారు లేకుండ అతడు బాండును నిష్పాదించిన మీదట అతనిని విడిచిపెట్టవచ్చును:

అంతేకాక, ఈ పరిచ్ఛేదములోనిదేదియు, 116వ పరిచ్ఛేదములోని ఉప పరిచ్ఛేదము (3) యొక్క లేక 446-ఏ పరిచ్ఛేదము యొక్క నిబంధనలకు భంగము కలిగించునదిగా భావింపబడరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, ఒక వ్యక్తి హాజరు కావలసిన సమయము మరియు స్థలము విషయమున జామీను బాండు షరతులను పాటించనియెడల, అదే కేసులో ఆ తరువాత న్యాయస్థాన సమక్షమున అతడు హాజరైనప్పుడు, లేక అభిరక్షలో తీసుకురాబడినప్పుడు, న్యాయస్థానము అతనిని జామీనుపై విడుదల చేయుటకు నిరాకరించవచ్చును; అట్టి ఏదేని నిరాకరణము వలన, అట్టి బాండు ద్వారా బద్ధుడైన ఏ వ్యక్తినైనను దానిని గూర్చి 446వ పరిచ్ఛేదము క్రింద శాస్తిని చెల్లించవలెనని కోరుటకు న్యాయస్థానమునకు గల అధికారములకు భంగము కలుగదు.

జామీనుకు అయోగ్యమైన అపరాధము విషయములో జామీను ఎప్పుడు తీసికొనవచ్చును.

437. (1) జామీనుకు అయోగ్యమైన ఏదేని అపరాధము మోపబడిన, లేక చేసినట్లు అనుమానింపబడిన ఎవరేని వ్యక్తి పోలీసు స్టేషను బాధ్యతగల అధికారిచే వారంటు లేకుండ అరెస్టు చేయబడి, లేక నిరోధములో ఉంచబడినప్పుడుగాని, ఉన్నత న్యాయస్థానమైనను, సెషను న్యాయస్థానమైనను కానట్టి న్యాయస్థానము సమక్షమున అతడు హాజరైనప్పుడు లేక దాని సమక్షమునకు తేసుకురాబడినపుడు గాని, అతనిని జామీనుపై విడుదల చేయవచ్చును, కాని-

(i) అట్టి వ్యక్తి మరణదండన, లేక యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగు అపరాధము చేసెనని విశ్వసించుటకు యుక్తమైన ఆధారములు కాన్పించినచో, అతనిని అట్లు విడుదల చేయరాదు;

(ii) అట్టి అపరాధము సంజ్ఞేయ అపరాధమైయుండి మరియు అట్టి వ్యక్తి మరణదండనతోనైనను యావజ్జీవ కారావాసముతోనైనను ఏడు సంవత్సరముల లేక అంతకెక్కువ కాలమునకు కారావాసముతోనైనను శిక్షింపదగిన అపరాధ విషయమున ఇదివరకే దోషస్థాపితుడైనయెడలగాని, అతడు రెండు లేదా అంతకన్న ఎక్కువ సందర్భములలో జామీనుకు అయోగ్యమైనట్టియు సంజ్ఞేయమైనట్టియు అపరాధమునకు ఇదివరకే దోషస్థాపితుడైనయెడలగాని, అతనిని అట్లు విడుదల చేయరాదు:

అయితే, ఖండము (i) లేక ఖండమము (ii)లో నిర్దేశింపబడిన వ్యక్తి పదునారు సంవత్సరములలోపు వయస్సుగలవాడయినచో లేక స్త్రీయైనచో, లేక అనారోగ్యముగ ఉన్నవాడైనచో, లేక దుర్బలుడైనచో అతనిని విడుదల చేయవలెనని న్యాయస్థానము ఆదేశించవచ్చును:

అంతేకాక, ఏదేని ఇతర ప్రత్యేకమైన కారణమునుబట్టి ఖండము (ii)లో నిర్దేశింపబడిన వ్యక్తిని జామీనుపై విడుదలచేయుట న్యాయమనియు సముచితమనియు

న్యాయస్థానమునకు రూఢియైనచో, అది అట్లు విడుదల చేయవలెనని కూడ ఆదేశించ వచ్చును:

అంతేకాక ఇంకను, దర్యాప్తులో సాక్ష్యులచే గుర్తింపబడుటకై నిందితుడు హాజరగుట అవశ్యకమను సంగతి, అతనికి జామీనుపై విడుదల అగుటకు అన్యథా హక్కు ఉండి న్యాయస్థానము ఇచ్చినట్టి ఆదేశములను పాటించెదనని అతడు మాట ఇచ్చినచో జామీను మంజూరును నిరాకరించుటకు సరిపోవునంతటి ఆధారము కాదు.

(2) నిందితుడు జామీనుకు అయోగ్యమైన అపరాధమును చేసినట్లు విశ్వసించుటకు యుక్తమైన ఆధారములు లేవనియు, కాని అతని అపరాధిత్వమును గూర్చి ఇంకను దర్యాప్తు జరపుటకు సరిపోవునన్ని ఆధారములున్నవనియు ఆ దర్యాప్తు, పరిశీలన, లేక సందర్భానుసారముగ విచారణయొక్క ఏ దశలోనైనను అట్టి అధికారికి లేక న్యాయస్థానమునకు తోచినచో, నిందితుణ్ణి 446-ఏ పరిచ్ఛేదము యొక్క నిబంధనలకు లోబడి, అట్టి పరిశీలన జరుగుచుండగా జామీనుపైగాని, అట్టి అధికారి, లేక న్యాయస్థాన వివేచనానుసారముగ, ఇందు ఇటు పిమ్మట నిబంధింపబడినట్లు, అతని యొక్క హాజరీకై జామీనుదారులు లేకుండ అతడు బాండు నిష్పాదించిన మీదటగాని, విడుదల చేయవలెను.

(3) ఏడు సంవత్సరములు లేక అంత కంటె ఎక్కువ కాలము ఉండగల కారావాసముతో శిక్షింపదగు అపరాధమును, లేక భారతశిక్షాస్మృతియొక్క 6వ అధ్యాయము, 16వ అధ్యాయము, లేక 17వ అధ్యాయము క్రింద ఏదేని అపరాధముచేసినట్లుగాని అట్టి ఏదేని అపరాధమునకు దుష్ప్రేరణ చేసినట్లు, లేక చేయుటకు కుట్రపన్నినట్లు లేక చేయుటకు ప్రయత్నించినట్లు గాని అపరాధము మోపబడిన లేక అనుమానింపబడిన వ్యక్తి ఉపపరిచ్ఛేదము (1) క్రింద జామీనుపై విడుదల చేయబడినప్పుడు, న్యాయస్థానము- 1860 లోని 45వ చట్టము

(ఏ) అట్టి వ్యక్తి ఈ అధ్యాయము క్రింద నిష్పాదించిన బాండు షరతులనుసరించి హాజరగునట్లు కట్టుదిట్టము చేయుటకుగాను, లేక

(బీ) అట్టి వ్యక్తిపై మోపబడిన అపరాధమును లేక అతడు చేసినట్లు అనుమానింపబడుచున్న అపరాధమును వోలిన అపరాధమును చేయకుండునట్లు కట్టుదిట్టముచేయుటకుగాను, లేక

(సీ) న్యాయము చేకూర్చుటకుగాను,

ఆవశ్యకమని తలంచునట్టి ఏ షరతునైనను విధించవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఏ వ్యక్తినైనను జామీనుపై విడుదలచేయు అధికారి, లేక న్యాయస్థానము అట్లు చేయుటకై తనకుగల కారణములను లేక ప్రత్యేక కారణములను వ్రాసియుంచవలెను.

(5) ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఒక వ్యక్తిని జామీనుపై విడుదలచేసిన ఏ న్యాయస్థానమైనను, తాను ఆవశ్యకమని తలచినచో, అట్టి వ్యక్తిని అరెస్టు చేయవలెనని ఆదేశించవచ్చును మరియు అతనిని అభిరక్షకు అప్పగించ వచ్చును.

(6) మేజిస్ట్రేటుచే విచారణచేయబడదగు ఏ కేసులోనైనను, జామీనుకు అయోగ్యమైన ఏదేని అపరాధము మోపబడిన వ్యక్తిపై జరుగు విచారణ ఆ కేసులో సాక్ష్యమును తీసికొనుటకై నియతము చేయబడిన మొదటితేదీ నుండి అరువది దినముల కాలావధిలోపల ముగింపబడనిచో, అట్టి వ్యక్తి సదరు మొత్తము కాలావధిపాటు అభిరక్షలో ఉన్నచో, వ్రాసియుంచవలసియుండు కారణములనుబట్టి మేజిస్ట్రేటు అన్యథా ఆదేశించిననే తప్ప, మేజిస్ట్రేటుకు తృప్తికరముగా అతడు జామీను ఇచ్చిన మీదట

(7) జామీనుకు అయోగ్యమైన అపరాధము మోపబడిన వ్యక్తియొక్క విచారణ ముగిసిన తరువాతను, తీర్పు ఈయబడుటకు పూర్వమును ఎప్పుడైనను, నిందితుడు ఏదేని అట్టి అపరాధము చేయలేదని విశ్వసించుటకు యుక్తమైన ఆధారములున్నవని న్యాయస్థానము అభిప్రాయపడుచో, అది, ఆ నిందితుడు అభిరక్షలో ఉన్నచో, ఈయబోవు తీర్పును వినుటకై హాజరగుటనకి జామీనుదార్లు లేకుండ అతడు బాండును నిష్పాదించిన మీదట, అతనిని విడుదల చేయవలెను.

అరెస్టు చేయబడుదునని అశంకించు వ్యక్తికి జామీను మంజూరు చేయుటకు ఆదేశము.

438. (1) ఏ వ్యక్తికైనను, జామీనుకు అయోగ్యమైన అపరాధమును తనపై మోపి, తనను అరెస్టు చేయుదురని విశ్వసించుటకు కారణమున్నప్పుడు అతడు ఈ పరిచ్ఛేదము క్రింది ఆదేశముకొరకై ఉన్నత న్యాయస్థానమునకు గాని, సెషను న్యాయస్థానమునకుగాని దరఖాస్తు చేయవచ్చును; ఆ న్యాయస్థానము తాను సబబని తలచినచో, అట్టి అరెస్టు జరుగు సందర్భములో అతనిని జామీనుపై విడుదల చేయవలెనని ఆదేశించవచ్చును.

(2) ఉన్నత న్యాయస్థానముగాని, సెషను న్యాయస్థానముగాని ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఆదేశము నిచ్చినపుడు, అది, అట్టి ఆదేశములో ఆ ప్రత్యేక కేసు యొక్క సంగతుల దృష్ట్యా తాను సబబని తలచునట్టి షరతులను చేర్చవచ్చును. అందు ఈ క్రింది షరతులు కూడ చేరియుండవచ్చును;

(i) పోలీసు అధికారి పరిప్రశ్నలకు జవాబునిచ్చుటకు అతడు కోరినపుడు ఆ వ్యక్తి అందుబాటులో నుండవలెనను షరతు;

(ii) ఆ కేసు సంగతులు తెలిసియున్న ఎవరినైనను అట్టి సంగతులను న్యాయస్థానమునకుగాని ఎవరేని పోలీసు అధికారికిగాని వెల్లడించకుండజేయుటకై, ప్రత్యక్షముగనైనను, పరోక్షముగనైనను, అతనిని ఆ వ్యక్తి ప్రేరేపించరాదు, భయ పెట్టరాదు, లేక అతనికి ఏ వాగ్దానము చేయరాదు అను షరతు;

(iii) న్యాయస్థానము నుండి ముందుగ అనుమతి పొందకుండ ఆ వ్యక్తి భారతదేశమును వదలి వెళ్లరాదను షరతు;

(iv) 437వ పరిచ్ఛేదము క్రింద జామీను మంజూరు చేయబడియుండిన ఎట్లో అట్లే ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద విధించదగునట్టి ఏదేని ఇతర షరతు.

(3) అట్టి అపరాధము మోపబడిన అట్టి వ్యక్తి, పోలీసు స్టేషను బాధ్యతగల అధికారిచే ఆ తరువాత వారంటు లేకుండ అరెస్టు చేయబడియుండి, అరెస్టు చేయబడిన సమయమునగాని, అట్టి అధికారియొక్క అభిరక్షలోనుండగా ఎప్పుడైననుగాని జామీను నిచ్చుటకు సిద్ధముగనున్నచో, అతనిని జామీనుపై విడుదల చేయవలెను; అట్టి అపరాధమును సంజ్ఞానముచేయు మేజిస్ట్రేటు ఆ వ్యక్తిపై మొదట్లో వారంటు జారీ చేయవలెనని నిర్ణయించుచో, ఉపపరిచ్ఛేదము (1) క్రింద న్యాయస్థానపు ఆదేశమున కనుగుణముగ అతడు జామీనుయోగ్య వారంటును జారీచేయవలెను.

జామీను గురించి ఉన్నత న్యాయస్థానము లేక సెషను న్యాయస్థానముయొక్క ప్రత్యేక అధికారములు.

439. (1) ఉన్నత న్యాయస్థానము, లేక సెషను న్యాయస్థానము–

(ఏ) ఒక అపరాధము మోపబడియుండి అభిరక్షలోనున్న ఏ వ్యక్తినైనను జామీనుపై విడుదల చేయవలెనని ఆదేశించవచ్చును; ఆ అపరాధము 437వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3)లో నిర్దిష్టమైన స్వభావపుదైనచో, ఆ ఉపపరిచ్ఛేదములో పేర్కొనబడిన ప్రయోజనములకై ఆవశ్యకమని తాను తలంచునట్టి ఏ షరతునైనను విధించవచ్చును;

(బీ) ఏ వ్యక్తినైనను జామీనుపై విడుదలచేయునప్పుడు మేజిస్ట్రేటుచే విధింపబడిన ఏదేని షరతును తొలిసిపుచ్చవలెనని, లేక మార్పుచేయువలెనని ఆదేశించవచ్చును:

అయితే, ఉన్నత న్యాయస్థానముగాని సెషను న్యాయస్థానముగాని కేవలము సెషను న్యాయస్థానము మాత్రమే విచారణ చేయదగినట్టి, లేక అట్లుగా విచారణ చేయదగినది కాకున్నను, యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగినట్టి, అపరాధము మోపబడిన వ్యక్తికి జామీనును మంజూరు చేయుటకు పూర్వము, వ్రాసియుంచవలసి యుండు కారణములనుబట్టి జామీనుకొరకైన దరఖాస్తును గూర్చి పబ్లికు ప్రాసిక్యూటరుకు నోటీసు ఇచ్చుట ఆచరణసాధ్యముకాదని తాను అభిప్రాయపడిననే తప్ప, అది పబ్లికు ప్రాసిక్యూటరుకు అట్టి నోటీసును ఈయవలెను.

(2) ఉన్నత న్యాయస్థానము, లేక సెషను న్యాయస్థానము ఈ అధ్యాయము క్రింద జామీనుపై క్రింద విడుదల చేయబడిన ఏ వ్యక్తినైనను అరెస్టు చేయవలెనని ఆదేశించి, అతనిని అభిరక్షకు అప్పగించవచ్చును.

బాండు మొత్తము, దాని తగ్గింపు.

440. (1) ఈ అధ్యాయము క్రింద నిష్పాదించబడు ప్రతి బాండు విషయములోను, కేసు పరిస్థితులను దృష్టియందుంచుకొని ఎంతమొత్తమునకు ఆ బాండు తీసికొనవలెనో నియతము చేయవలెను; ఆ మొత్తము అత్యధికముగ నుండరాదు.

(2) ఉన్నత న్యాయస్థానము, లేక సెషను న్యాయస్థానము పోలీసు అధికారిచేగాని, మేజిస్ట్రేటుచేగాని కోరబడిన జామీను మొత్తమును తగ్గించవలసినదిగా ఆదేశించవచ్చును.

నిందితుని మరియు జామీనుదారుల బాండు.

441. (1) ఏ వ్యక్తియైనను జామీనుపై విడుదల చేయబడుటకు, లేక సొంత బాండు పైననే విడుదల చేయబడుటకు పూర్వము, పోలీసు అధికారి, లేక సందర్భానుసారముగ, న్యాయస్థానము సరిపోవునని తలచునంత డబ్బు మొత్తమునకు అట్టి వ్యక్తి బాండును నిష్పాదించవలెను; అతడు జామీనుపై విడుదల చేయబడినప్పుడు, అట్టి వ్యక్తి బాండులో పేర్కొనబడిన సమయమునను, అట్టి స్థలమునందును హాజరగుమ మరియు పోలీసు అధికారిచే లేక, సందర్భానుసారముగ, న్యాయస్థానముచే అన్యథా ఆదేశింపబడు వరకు అట్లు హాజరగుట కొనసాగించుమండునను షరతుపై ఒకరు లేక అంతకెక్కువ మంది సరిపోయెడు జామీనుదారుల ఆ బాండును నిష్పాదించవలెను.

(2) ఏ వ్యక్తినైనను జామీనుపై విడుదల చేయుటకు ఏదేని షరతును విధించిన యెడల, బాండులో ఆ షరతును కూడ పొందుపరచవలెను.

(3) కేసునుబట్టి ఆవశ్యకమగుచో జామీనుపై విడుదల చేయబడిన వ్యక్తి అరోపణకు జవాబునిచ్చుటకై ఉన్నత న్యాయస్థానము, సెషను న్యాయస్థానము లేక ఇతర న్యాయస్థానములో పిలువబడినప్పుడు హాజరగుదునని కూడ బాండులో వ్రాసి ఈయవలెను.

(4) జామీనుదారుల యోగ్యులా, లేక సరిపోవుదురా అను విషయమును నిర్ధారణచేయు నిమిత్తమై న్యాయస్థానము జామీనుదారుల సరిపోవుటకు లేక వారి యోగ్యతకు సంబంధించి అఫిడవిట్లను అందుగల సంగతులకు రుజువుగా స్వీకరించ వచ్చును; లేక, అది ఆవశ్యకమని తలచుచో, అట్టి సరిపోవుటను లేక యోగ్యతను గూర్చి అదే స్వయముగ పరిశీలనను జరుపవచ్చును, లేక ఆ న్యాయస్థానమునకు అధీనస్థుడైన మేజిస్ట్రేటుచే పరిశీలనను జరిపించవచ్చును.

అధికారి నుండి విడిపించుట.

442. (1) బాండును సిష్పాదించిన వెనువెంటనే, ఎవరిని హాజరుపరచుటకై అది సిష్పాదించబడినదో ఆ వ్యక్తిని విడుదల చేయవలెను; అతడు జైలులో ఉన్నప్పుడు అతని విషయమున జామీను తీసికొను న్యాయస్థానము అతనిని విడుదల చేయుమని ఉత్తరువును జైలు బాధ్యతగల అధికారికి జారీచేయవలెను; అట్టి అధికారి ఆ ఉత్తరువులనందుకొనినపుడు అతనిని విడుదల చేయవలెను.

(2) ఈ పరిచ్ఛేదము, 436వ పరిచ్ఛేదము, లేక 437వ పరిచ్ఛేదములోని దేదియు, బాండు సిష్పాదించబడినట్టిది కానట్టి ఏదేని విషయమునకై నిరోధము నందుంచవలసిన ఏ వ్యక్తినైనను విడుదల చేయవలసినదిగ చేయునదని భావింపబడరాదు.

మొదట తీసికొనిన జామీను సరిపోనపుడు, సరిపోవునట్టి జామీనును తీసికొనుటకు ఉత్తరువుచేయు అధికారము.

443. పొరపాటువలనగాని, కపటమునకు గురియైనగాని, అన్యథాగాని, సరిపోని జామీనుదార్లను అంగీకరించినచో, లేక వారు ఆ తదుపరి సరిపోకపోయినచో, న్యాయస్థానము, జామీనుపై విడుదల చేయబడిన వ్యక్తి తన సమక్షమునకు తీసుకొనిరాబడవలెనని ఆదేశించుచు అరెస్టు వారంటును జారీచేయవచ్చును; సరిపోయెడు జామీనుదార్లను తీసుకురావలెనని అతనికి ఉత్తరువు చేయవచ్చును; అతడు అట్లు తీసుకురానియెడల అతనిని జైలుకు పంపవచ్చును.

జామీనుదార్ల ఉన్మోచన.

444. (1) జామీనుపై విడుదల చేయబడిన వ్యక్తిని హాజరుపరచుటకై జామీనుదార్లుగా నిలచిన వారందరును, లేక వారిలో ఎవరైనను బాండును పూర్తిగ గాని, దరఖాస్తుదార్లకు సంబంధించినంత మేరకుగాని ఉన్మోచన చేయవలెనని ఎప్పుడైనను మేజిస్ట్రేటుకు దరఖాస్తు చేయవచ్చును.

(2) అట్టి దరఖాస్తు చేయబడినపుడు మేజిస్ట్రేటు, విడుదల చేయబడిన వ్యక్తి తన సమక్షమునకు తీసుకురాబడవలెనని ఆదేశించుచు అరెస్టు వారంటును జారీచేయవలెను.

(3) వారంటుననుసరించి అట్టి వ్యక్తి హాజరైనపుడు, లేక అతడు స్వచ్ఛందముగ లొంగిపోయినపుడు, మేజిస్ట్రేటు బాండు పూర్తిగగాని దరఖాస్తుదార్లకు సంబంధించినంతమేరకుగాని ఉన్మోచనమయినట్లు ఆదేశించవలెను; అట్టి వ్యక్తిని, ఇతర జామీనుదార్లను సరిపోవునంతమందిని తీసుకురావలసినదని ఆదేశించవలెను; అతడు అట్లు తీసుకురానిచో అతనిని జైలుకు పంపవచ్చును.

ముచ్చిలకకు బదులు డిపాజిటు చేయుట.

445. ఏదేని న్యాయస్థానము లేక అధికారి ఏ వ్యక్తినైనను జామీనుదార్లతోగాని, జామీనుదార్లు లేకుండగాని, బాండును సిష్పాదించవలెనని కోరినప్పుడు సత్ప్రవర్తనకొరకై బాండు విషయములో తప్ప, బాండును సిష్పాందించుటకు బదులుగ, ఆ న్యాయస్థానము, లేక అధికారి నియతము చేయునట్టి మొత్తమునకు డబ్బునైనను, లేక ప్రభుత్వ ప్రామిసరీ నోట్లనైనను అతడు డిపాజిటు చేయవచ్చునని అట్టి న్యాయస్థానము లేక అధికారి అనుమతించవచ్చును.

బాండు సమపహరణమునకు గురియైనపుడు పర్యవసానములు.

446. (1) న్యాయస్థాన సమక్షమున హాజరగుటకు, లేక ఆస్తిని దాఖలు చేయుటకు ఈ స్మృతి క్రింద తీసికొనిన బాండు సమపహరణకు గురియైనదని ఆ న్యాయస్థానమునకు, లేక కేసు అతదుపరి బదిలీ చేయబడిన న్యాయస్థానమునకు తృప్తికరముగ రుజువుపరచబడినయెడల,

లేక ఈ స్మృతి క్రింది ఏదేని ఇతర బాండు విషయమున, ఆ బాండు సమపహరణకు గురియైనదని ఆ బాండును తీసికొనిన న్యాయస్థానమునకు, లేక కేసు అతదుపరి బదిలీచేయబడిన న్యాయస్థానమునకు, లేక ఎవరేని మొదటి తరగతి మేజిస్ట్రేటు యొక్క న్యాయస్థానమునకు తృప్తికరముగ రుజువుపరచబడినయెడల,

న్యాయస్థానము అట్టి రుజువునకుగల ఆధారములను వ్రాసియుంచి, అట్టి బాండును వ్రాసియిచ్చిన ఏ వ్యక్తిన్నైనను అందుకై శాస్తిని చెల్లించవలెనని, లేక అది ఎందుకు చెల్లించనక్కరలేదో సంజాయిషీ ఈయవలెనని కోరవచ్చును.

విశదీకరణము:- ఒకే న్యాయస్థాన సమక్షమున హాజరు కావలెనని, లేక ఆస్తిని దాఖలు చేయవలెనని బాండులోగల షరతును, ఆ కేసు తదుపరి ఏ న్యాయస్థానమునకు బదిలీ చేయబడునో ఆ న్యాయస్థాన సమక్షమున హాజరుకావలెనను, లేక సందర్భాను సారముగ ఆస్తిని దాఖలు చేయవలెనను షరతు ఇమిడియున్నదిగా అన్వయించవలెను.

(2) సరిపోవు కారణము చూపక, శాస్తిని చెల్లించనిచో, న్యాయస్థానము అట్టి శాస్తి ఈ స్మృతి క్రింద తనచే విధింపబడిన జుర్మానా అయియుండిన ఎట్లో అట్లే దానిని వసూలు చేయుటకు ఉపక్రమించవచ్చును:

అయితే, అట్టి శాస్తి చెల్లింపబడనియెడల, మరియు న్నైన చెప్పబడిన రీతిలో రాబట్టబడజాలనియెడల, జామీనుదారుగా అందుకు బద్ధుడ్నైన వ్యక్తి, ఆ శాస్తిని వసూలు చేయటకై ఉత్తరువు చేసిన న్యాయస్థానము యొక్క ఉత్తరువుపై, సివిల్ జైలులో ఆరు మాసముల దాక ఉండగల కాలావధిక కారావాస శిక్షకు పాత్రుడగును.

(3) న్యాయస్థానము, పేర్కొనబడిన శాస్తిని తన వివేచనానుసారము కొంత వరకు పరిహరింపుచేసి కొంతవరకే వసూలును అమలుపరచవచ్చును.

(4) బాండు సమపహరణకు గురియగుటకు పూర్వము ఆ బాండు తాలూకు జామీనుదారొకరు మరణించినయెడల, అతని సంపద ఆ బాండు విషయమున వాయిత్వము నుండి పూర్తిగా ఉన్మోచనమగును.

(5) 106వ పరిచ్ఛేదము, లేక 117వ పరిచ్ఛేదము, లేక 360వ పరిచ్ఛేదము క్రింద హామీనిచ్చిన ఏ వ్యక్తియ్నైనను, ఒక అపరాధ విషయమున దోషస్థాపితుడ్నై, తద్వారా అతని బాండు యొక్క లేక అతని బాండుకు బదులుగ 448వ పరిచ్ఛేదము క్రింద నిష్పాదించబడిన బాండుయొక్క షరతులను ఉల్లంఘించినచో, అట్టి అపరాధ విషయమున అతనిపై దోషస్థాపన జరిపిన న్యాయస్థానపు తీర్పుయొక్క ధృవీకృత నకలును అతని జామీనుదారు, లేక జామీనుదార్లపై ఈ పరిచ్ఛేదము క్రింది చర్యలలో సాక్ష్యముగ ఉపయోగించవచ్చును; అట్టి ధృవీకృత నకలు అట్లు ఉపయోగింపబడినచో, తద్విరుద్ధముగ రుజువుపరచబడిననే తప్ప, న్యాయస్థానము అట్టి అపరాధమును అతడు చేసెనని పురోభావన చేయవలెను.

బాండును, జామీను బాండును రద్దుచేయుట.

446-ఏ. 446వ పరిచ్ఛేదపు నిబంధనలకు భంగము లేకుండ, ఈ స్మృతి క్రింద ఒక కేసులో ఏ వ్యక్తి యొక్క హాజరీకై నను బాండు తీసికొనబడి, ఏదేని షరతును ఉల్లంఘించినందువల్ల అది సమపహరణకు గురియ్యెనయెడల-

(ఏ) అట్టి వ్యక్తిచే నిష్పాదించబడిన బాండు, మరియు ఆ కేసులో అతని జామీనుదారుచే, లేక జామీనుదార్లచే నిష్పాదించబడిన బాండు ఏదేని ఉన్నచో ఆ బాండు తొడ రద్దు అగును, మరియు

(బీ) అటు పిమ్మట ఏ పోలీసు అధికారి లేక న్యాయస్థాన సమక్షమున హాజరీకై ఆ బాండు నిష్పాదించబడినదో ఆ పోలీసు అధికారిగాని, సందర్భానుసారముగ, న్యాయస్థానముగాని, ఆ బాండును వ్రాసియిచ్చిన వ్యక్తి దాని షరతును పాటించ వుండుటకు సరిపోవు కారణమేదియులేదని అభిప్రాయపడినచో, ఆ కేసులో అట్టి ఎవరేని వ్యక్తిని అతడు మాత్రమే వ్రాసి ఇచ్చు బాండుపై విడుదల చేయరాదు:

అయితే, ఈ స్మృతియొక్క ఏదేని ఇతర నిబంధనకు లోబడి, అట్టి కేసులో పోలీసు అధికారిగాని, సందర్భానుసారముగ, న్యాయస్థానముగాని, సరిపోవునని తలచునంత మొత్తమునకు క్రొత్తగా అతడు వ్యక్తిగతమైన బాండును; మరియు సరిపోవుదురని తలచునంతమంది ఒకరైనను అంతకన్న ఎక్కువమంది అయినను, జామీనుదారు బాండును నిష్పాదించినపుడు, అతనిని విడుదల చేయవచ్చును.

జామీనుదారు దివాలాతీసిన లేక మరణించిన సందర్భములో లేక బాండు సమపహరణకు గురియైనపుడు ప్రక్రియ.

447. ఈ స్మృతి క్రింది బాండులోని ఏ జామీనుదారైనను దివాలా తీసినప్పుడు, లేక మరణించినప్పుడు, లేక ఏదేని బాండు 446వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద సమపహరణకు గురియైనప్పుడు, అట్టి బాండును తీసికొనవలసినదని ఉత్తరువు చేసిన న్యాయస్థానము, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటు, ఎవరి నుండి అట్టి హామీ అడుగబడినదో ఆ వ్యక్తిని మూల ఉత్తరువులోని ఆదేశముల కనుగుణముగ క్రొత్తగా హామీ నీయవలెనని ఉత్తరువు చేయవచ్చును; అట్లు హామీ ఈయబడనిచో అట్టి న్యాయస్థానము, లేక మేజిస్ట్రేటు అట్టి మూల ఉత్తరువును పాటించకపోయిన ఎట్లో అట్లే చర్య తీసికొనవచ్చును.

మైనరు నుండి బాండు కోరబడుట.

448. ఏదేని న్యాయస్థానముచే, లేక అధికారిచే బాండును నిష్పాదించవలసినదని కోరబడిన వ్యక్తి మైనరుగా ఉన్నప్పుడు, అట్టి న్యాయస్థానము, లేక అధికారి, ఆ బాండుకు బదులుగ జామీనుదారు లేక జామీనుదార్లచే మాత్రమే నిష్పాదించబడిన బాండును అంగీకరించవచ్చును.

446వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువులపై అపీలు.

449. 446వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తరువులన్నిటిపై ఈ క్రింది విధముగా అనగా–

(i) ఉత్తరువు మేజిస్ట్రేటుచే చేయబడిన సందర్భములో సెషన్సు న్యాయాధీశునకు;

(ii) ఉత్తరువు సెషను న్యాయస్థానముచే చేయబడిన సందర్భములో, అట్టి న్యాయస్థానముచే చేయబడిన ఉత్తరువుపై ఏ న్యాయస్థానమునకు అపీలు చేయదగియుండునో ఆ న్యాయస్థానమునకు;

అపీలు చేయదగియుండును.

కొన్ని ముచ్చిలకలపై రావలసిన మొత్తమును వసూలు చేయవలెనని ఆదేశించు అధికారము.

450. ఉన్నత న్యాయస్థానములో, లేక సెషను న్యాయస్థానములో హాజరగుటకు ఈయబడిన బాండుపై రావలసిన మొత్తమును వసూలు చేయవలెనని అట్టి ఉన్నత న్యాయస్థానము, లేక సెషను న్యాయస్థానము ఏ మేజిస్ట్రేటునైనను ఆదేశించవచ్చును.

అధ్యాయము 34.

ఆస్తి వ్యయనము.

కొన్ని కేసులలో విచారణ జరుగుచుండగా ఆస్తి యొక్క అభిరక్షణ మరియు వ్యయనమునకై ఉత్తరువు.

451. ఏదేని పరిశీలన, లేక విచారణ జరుగుచుండగా ఏదేని క్రిమినలు న్యాయస్థానము సమక్షమున ఏదేని ఆస్తి దాఖలు చేయబడినప్పుడు, ఆ న్యాయస్థానము పరిశీలన, లేక విచారణ ముగియులోగా, అట్టి ఆస్తియొక్క సముచిత అభిరక్షణకై తానసబబని తలచునట్టి ఉత్తరువును చేయవచ్చును; ఆ ఆస్తి శీఘ్రముగను సహజముగను చెడిపోవునదైనచో, లేక అన్యథా దానిని విక్రయించుట లేక అన్యథా వ్యయనము చేయుట ఉపయుక్తమగుచో, న్యాయస్థానము, అది ఆవశ్యకమని తలచునట్టి సాక్ష్యమును నమోదుచేసిన పిమ్మట దానిని విక్రయించవలెననిగాని అన్యథా వ్యయనము చేయవలెననిగాని ఉత్తరువు చేయవచ్చును.

వివరీకరణము:- ఈ పరిచ్ఛేదము నిమిత్తమై "ఆస్తి" అను పదపరిధిలో-

(ఏ) న్యాయస్థాన సమక్షమున దాఖలు చేయబడిన, లేక దాని అధిరక్ష యందున్న ఏదేని రకపు ఆస్తి, లేక దస్తావేజు,

(బీ) అపరాధమునకు గురియైనట్లు కాన్పించుచున్నట్టి లేక ఏదేని అపరాధమును చేయుటకై ఉపయోగింపబడినట్లు కాన్పించుచున్నట్టి ఏదేని ఆస్తి,

చేరియుండును.

విచారణ ముగియగనే ఆస్తి వ్యయ నమునకై ఉత్తరువు.

452. (1) ఏదేని క్రిమినలు న్యాయస్థానములో పరిశీలన, లేక విచారణ ముగిసినప్పుడు, న్యాయస్థానము, దాని సమక్షమున దాఖలు చేయబడిన, లేక దాని అధిరక్షలోనున్న, లేక ఏదేని అపరాధమునకు గురియైనట్లుగాని, ఏదేని అపరాధమును చేయుటకై ఉపయోగింపబడినట్లు గాని కాన్పించుచున్న ఏదేని ఆస్తిని, లేక దస్తావేజును నాశముచేయుట, అధిహరణ చేయుట లేక ఆ ఆస్తి స్వాధీనమునకు హక్కు కలదని కైయిముచేయు ఎవరేని వ్యక్తికి దానిని అందజేయుట ద్వారాగాని, అన్యథాగాని వ్యయనము చేయుటకై తాను సబబని తలచునట్టి ఉత్తరువును చేయవచ్చును.

(2) ఏదేని ఆస్తిని దాని స్వాధీనమునకు హక్కు కలదని కైయిముచేయు ఎవరేని వ్యక్తికి బేషరతుగా అందజేయుటకైగాని, ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఉత్తరువు, అపీలులో, లేక పునరీక్షణలో మార్పు చేయబడినచో, లేక త్రోసిపుచ్చబడినచో, అట్టి ఆస్తిని న్యాయస్థానమునకు తిరిగి అప్పగించెదనను ఒప్పందముతో న్యాయస్థానమునకు తృప్తికరముగ జామీనుదార్లతోనైనను, జామీను దార్లు లేకుండనైనను అతడు బాండును నిష్పాదించవలెనను షరతుపై అందజేయుటకై గాని, ఉపపరిచ్ఛేదము (1) క్రింది ఉత్తరువును చేయవచ్చును.

(3) సెషను న్యాయస్థానము, ఉపపరిచ్ఛేదము (1) క్రింద తాను ఉత్తరువును చేయుటకు బదులుగ, ఆస్తిని ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటుకు అందజేయ వలెనని ఆదేశించవచ్చును, ఆయన 457, 458 మరియు 459వ పరిచ్ఛేదములలో నిబంధింపబడిన రీతిలో దాని పట్ల చర్యతీసికొనవలెను.

(4) ఆస్తి జీవధనము అయిననే తప్ప, లేక శీఘ్రముగను సహజముగను చెడిపోవునదైననే తప్ప, లేక ఉపపరిచ్ఛేదము (2)ను అనుసరించి బాండు నిష్పాదించ బడిననే తప్ప, ఉపపరిచ్ఛేదము (1) క్రింది ఉత్తరువును రెండు మాసముల వరకు గాని, అపీలు సమర్పింపబడినప్పుడు ఆ అపీలు పరిష్కరింపబడువరకు గాని అమలు పరచరాదు.

(5) ఈ పరిచ్ఛేదములో, "ఆస్తి" అను పదపరిధియందు, అపరాధమునకు గురియైనట్లు కాన్పించుచున్న ఆస్తి విషయములో ప్రథమమున ఎవరేని పక్షకారుని స్వాధీనము లేక నియంత్రణ క్రింద ఉన్న ఆస్తియేగాక దానిని పరివర్తన చేయుట వలననో మార్పిడిచేయుట వలననో కలిగిన ఆస్తి మరియు అట్టి పరివర్తన లేక మార్పిడి వలన వెంటనే అయినను కాకపోయినను ఆర్జింపబడిన ఏదైనను కూడ చేరియుండును.

నిందితునివద్ద దొరికిన డబ్బును నిరోధియైన కొనుగోలుదారుకు చెల్లింపట.

453. ఏ వ్యక్తియైనను దొంగతనము, లేక దొంగిలింపబడిన ఆస్తిని స్వీకరింపట చేరియుండు లేక అగు అపరాధమునకు దోషస్థాపితుడైయుండి, దొంగిలింపబడిన ఆస్తిని అతని నుండి ఏ ఇతర వ్యక్తియైనను అది దొంగిలింపబడిన ఆస్తియని ఎరుగక, లేక అట్లని విశ్వసించుటకు కారణము లేక కొనుగోలు చేసినాడనియు, దోషస్థాపితుడైన వ్యక్తిని అరెస్టు చేసినపుడు అతని స్వాధీనము నుండి ఏదేని డబ్బు తీసికొనబడినదనియు, రుజువు చేయబడినప్పుడు, న్యాయస్థానము, అట్టి కొనుగోలుదారు దరఖాస్తు చేసిన మీదటను, దొంగిలింపబడిన ఆస్తియొక్క స్వాధీనమునకు హక్కు కలిగిన వ్యక్తికి దానిని తిరిగి ఇప్పివేసినమీదటను, కొనుగోలుదారుచే చెల్లింపబడిన

మూల్యమునకు మించని మొత్తమును అట్టి డబ్బు నుండి అతనికి అందజేయవలెనని ఉత్తరువు చేయవచ్చును.

452వ పరిచ్ఛేదము లేక 453వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువులపై అపీలు.

454. (1) 452వ పరిచ్ఛేదము, లేక 453వ పరిచ్ఛేదము క్రింద న్యాయస్థానముచే చేయబడిన ఉత్తరువు ద్వారా వ్యథితుడైన ఏ వ్యక్తియైనను, ఆ ఉత్తరువుపై, ఆ న్యాయస్థానపు దోషస్థాపనల నుండి ఏ న్యాయస్థానమునకు సాధారణముగ అపీలు ఉండునో ఆ న్యాయస్థానమునకు, అపీలు చేసికొనవచ్చును.

(2) అట్టి అపీలు చేయబడిన మీదట, అపీలు న్యాయస్థానము ఆ అపీలు పరిష్కరింపబడులోగా ఆ ఉత్తరువును ఆపియుంచవలెనని ఆదేశించవచ్చును, లేక ఆ ఉత్తరువును సవరించవచ్చును, మార్చవచ్చును, లేక రద్దుచేయవచ్చును మరియు న్యాయ సంగతమగునట్టి ఏవేని అదనపు ఉత్తరువులను ఈయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దేశించిన అధికారములను, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఉత్తరువు చేయబడిన కేసును పరిష్కరించుటలో అపీలు, ఖాయపరము, లేక పునరీక్షణ న్యాయస్థానము కూడ వినియోగించవచ్చును.

నిందాత్మకమైన వాటిని, ఇతర వాటిని నాశము చేయుట. 1860 లోని 45వ చట్టము.

455. (1) భారత శిక్షాస్మృతియొక్క 292వ పరిచ్ఛేదము, 293వ పరిచ్ఛేదము, 501వ పరిచ్ఛేదము, లేక 502వ పరిచ్ఛేదము క్రింద దోషస్థాపన జరిగిన మీదట, న్యాయస్థానము, దోషస్థాపన జరిగిన విషయమును గూర్చి నట్టియు, న్యాయస్థానపు అభిరక్షలోగాని, దోషస్థాపితుడైన వ్యక్తియొక్క స్వాధీనము లేక అధికారాధీనములో గాని ఉన్నట్టియు పుస్తులను అన్నిటిని నాశము చేయవలెనని ఉత్తరువు చేయవచ్చును.

1860 లోని 45వ చట్టము.

(2) న్యాయస్థానము భారత శిక్షాస్మృతి యొక్క 272వ పరిచ్ఛేదము, 273వ పరిచ్ఛేదము, 274వ పరిచ్ఛేదము, లేక 275వ పరిచ్ఛేదము క్రింద దోషస్థాపన జరిగిన మీదట, దేని విషయమున దోషస్థాపన జరిగినదో ఆ ఆహారమును, పానీయమును, ఓషధిని, లేక ఔషధమును అదే రీతిగా నాశము చేయవలెనని తఉత్తరువు చేయవచ్చును.

స్థిరాస్తియొక్క స్వాధీనమును తిరిగి ఇప్పించు అధికారము.

456. (1) ఒక వ్యక్తి ఆపరాధిక బలప్రయోగము, బలప్రదర్శనము లేక అపరాధికమగు జడిపించడముతో కూడిన అపరాధమునకు దోషస్థాపితుడైయుండి, అట్టి బలము, బలప్రదర్శనము, లేక జడిపింపు ద్వారా ఏ వ్యక్తియైనను ఏదేని స్థిరాస్తి యొక్క స్వాధీనము నుండి తొలగింపబడినట్లు న్యాయస్థానమునకు కాన్పించి నప్పుడు, సబబని తలచినచో, అది ఆ వ్యక్తికి ఆ ఆస్తిని తిరిగి ఇప్పించవలెననియు, అందుకై ఆ ఆస్తి స్వాధీనము కలిగియున్న ఏ ఇతర వ్యక్తినైనను, ఆవశ్యకమగుచో, బల ప్రయోగము ద్వారా తొలగించవలెననియు ఉత్తరువు చేయవచ్చును:

అయితే, న్యాయస్థానము అట్టి ఉత్తరువేదియు, దోషస్థాపన జరిగిన తేదీ నుండి ఒక మాసము తరువాత చేయరాదు.

(2) అపరాధమును విచారణచేయుచున్న న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు చేయనియెడల, అపీలు, ఖాయపరము, లేక పునరీక్షణ న్యాయస్థానము, తాను సబబని తలచినచో ఆ అపీలును, నిర్దేశమును, లేక సందర్భాను సారముగ, పునరీక్షణను పరిష్కరించునప్పుడు అట్టి ఉత్తరువును చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు చేయబడినయెడల, 454వ పరిచ్ఛేదపు నిబంధనలు, అవి 453వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువుకు సంబంధించి వర్తించినట్లే ఆ ఉత్తరువుకు సంబంధించి వర్తించును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువేదియు, సివిలు దావాలో అట్టి స్థిరాస్తికి లేక ఆ స్థిరాస్తిలో ఏ వ్యక్తియైనను నిరూపించు కొనగలుగు ఏదేని హక్కునకు, లేక హితమునకు భంగము కలిగించదు.

457. (1) ఏ పోలీసు అధికారియైనను ఆస్తిని అభిగ్రహించినట్లు, ఈ స్మృతి నిబంధనల క్రింద మేజిస్ట్రేటుకు రిపోర్టు చేయబడియుండి, పరిశీలన, లేక విచారణ జరుగుచుండగా క్రిమినలు న్యాయస్థాన సమక్షమున అట్టి ఆస్తి దాఖలు చేయబడినపు డెల్లను, అట్టి ఆస్తియొక్క వ్యయనము గురించిగాని దానిని ఆ ఆస్తి స్వాధీనమునకు హక్కుగల వ్యక్తికి అందజేయవలెననిగాని అట్టి వ్యక్తి ఎవరని తెలియనిచో అట్టి ఆస్తి అభిరక్షను మరియు దానిని దాఖలు చేయుటను గురించిగాని మేజిస్ట్రేటు తాను సబబని తలచునట్టి ఉత్తరువు చేయవచ్చును. ఆస్తిని అభిగ్రహించిన మీదట పోలీసు వారి ప్రక్రియ.

(2) అట్లు హక్కుకలిగిన వ్యక్తి ఎవరో తెలిసినచో, మేజిస్ట్రేటు తాను సబబని తలచునట్టి షరతులు (ఏవేని ఉండుచో) ఆ షరతులపై ఆ ఆస్తి అతనికి అందజేయ వలెనని ఉత్తరువు చేయవచ్చును; అట్టి వ్యక్తి ఎవరో తెలియనిచో, మేజిస్ట్రేటు ఆ ఆస్తిని నిలిపి ఉంచవచ్చును, అట్టి సందర్భములో ఒక అధిప్రఖ్యానమును, ఆ ఆస్తి ఏ వస్తువులతో కూడియున్నదో అందు నిర్దిష్టపరచుచును, వాటిని క్లెయిముచేయు ఏ వ్యక్తియైనను తన సమక్షమున హాజరై ఆ అధిప్రఖ్యానపు తేదీ నుండి ఆరు మాసముల లోగా తన క్లెయిమును నిరూపించుకొనవలెనని అతనిని కోరుచును, జారీచేయవలెను.

458. (1) అట్టి కాలావధిలోగా ఏ వ్యక్తియు అట్టి ఆస్తికై తనకుగల క్లెయిమును నిరూపించుకొననిచో, మరియు అట్టి ఆస్తి ఎవరి స్వాధీనములో దొరికినదో ఆ వ్యక్తి అది తనచే శాసనబద్ధముగ ఆర్జింపబడినదని మాపజాలకపోయినచో మేజిస్ట్రేటు అట్టి ఆస్తిని రాజ్యప్రభుత్వ వశమునందుంచవలెననియు ఆ ప్రభుత్వము దానిని విక్రయించవచ్చుననియు, విక్రయపు రాబడిని గూర్చి విహితపరచబడినట్టి రీతిలో వర్యతీసికొనవలెననియు ఉత్తరువు ద్వారా ఆదేశించవచ్చును. ఆరు మాసముల లోగా క్లెయిము దారు ఎవరును హాజరుకాని యెడల ప్రక్రియ

(2) ఆ మేజిస్ట్రేటుచే చేయబడిన దోషస్థాపనలపై సాధారణముగ ఏ న్యాయ స్థానమునకు అపీలు ఉండునో ఆ న్యాయస్థానమునకు అట్టి ఏదేని ఉత్తరువుపై అపీలు ఉండును.

459. అట్టి ఆస్తియొక్క స్వాధీనమునకు హక్కు కలిగిన వ్యక్తి ఎవరో తెలియనిచో, లేక అతడు హాజరులో లేనిచో మరియు ఆ ఆస్తి శీఘ్రముగను సహజముగను చెడిపోవునదైనచో, లేక అది అభిగ్రహించబడినదని రిపోర్టు అందిన మేజిస్ట్రేటు, దానిని విక్రయించుట సొంతదారుకు లాభకరమని లేక అట్టి ఆస్తి విలువ పది రూపాయలకు తక్కువదని అభిప్రాయపడినచో, ఆ మేజిస్ట్రేటు ఆ ఆస్తిని విక్రయించవలెనని ఎప్పుడైనను ఆదేశించవచ్చును; 457వ మరియు 458వ పరిచ్ఛేదముల నిబంధనలు ఆచరణ సాధ్యమగునంత దరిదాపుగ అట్టి విక్రయము వలన వచ్చిన నికర రాబడికి వర్తించును. చెడిపోవు ఆస్తిని విక్రయించు అధికారము.

అధ్యాయము 35.

క్రమరహిత చర్యలు.

460. ఈ క్రింది వాటిలో దేనినైనను చేయుటకు, అనగా చర్యలకు దోషము ఆపాదింపని క్రమరాహిత్యములు.

(ఏ) 94వ పరిచ్ఛేదము క్రింద నోదా-వారంటును జారీచేయుటకు;

(బీ) అపరాధమును గూర్చి దర్యాప్తు జరుపవలెనని 155వ పరిచ్ఛేదము క్రింద పోలీసులకు ఉత్తరువు ఇచ్చుటకు;

(సీ) 176వ పరిచ్ఛేదము క్రింద మరణ విచారణ జరుపుటకు;

(డీ) తన స్థానిక అధికారితా పరిధి హద్దులకు వెలుపల అపరాధమును చేసిన వ్యక్తిని అట్టి హద్దుల లోపల పట్టుకొనుటకై 187వ పరిచ్ఛేదము క్రింద ఆదేశికను జారీచేయుటకు;

(ఈ) 190వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ) లేక ఖండము (బీ) క్రింద అపరాధమును సంజ్ఞానము చేయుటకు;

(ఎఫ్) 192వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద కేసును మరొకరికి పంపుటకు;

(జీ) 306వ పరిచ్ఛేదము క్రింద క్షమాదానము ఈయజూపుటకు;

(హెచ్) ఒక కేసును తిరిగి తెప్పించుకొని దానిని 410వ పరిచ్ఛేదము క్రింద విచారణ తానే స్వయముగ జరుపుటకు; లేక

(ఐ) 458వ పరిచ్ఛేదము, లేక 459వ పరిచ్ఛేదము క్రింద ఆస్తిని విక్రయించుటకు,

శాసనరీత్యా అధికారములేని మేజిస్ట్రేటు ఎవరైనను సద్భావముతో హొరపాటున ఆ పనిని చేసినచో అతని యొక్క చర్యలను అతనికి అందుకై అధికారము లేదను ఆధారముపై మాత్రము తోసిపుచ్చరాదు.

చర్యలకు దోషము ఆపాదించు క్రమరాహిత్యములు.

461. ఈ క్రింది వాటిలో దేనినైనను ఆ విషయమున శాసనరీత్యా అధికారము లేని ఎవరేని మేజిస్ట్రేటు చేసినచో, అనగా-

(ఏ) 83వ పరిచ్ఛేదము క్రింద ఆస్తిని జప్తుచేసి విక్రయించినచో;

(బీ) తపాలా, లేక తంతి ప్రాధికారి అధిరక్షలోనున్న ఒక దస్తావేజు, పార్శెలు, లేక ఇతర వస్తువుకొరకై సోదా-వారంటును జారీచేసినచో;

(సీ) శాంతియుతముగ మెలగుటకు హామీ కోరినచో;

(డీ) సత్ప్రవర్తనతో మెలగుటకు హామీ కోరినచో;

(ఈ) సత్ప్రవర్తనతో మెలగుటకై శాసనరీత్యా బద్ధునిచేసిన వ్యక్తిని విడిచి పెట్టినచో;

(ఎఫ్) శాంతియుతముగ మెలగుటకై ఈయబడిన బాండును రద్దుచేసినచో;

(జీ) భరణపోషణ ఉత్తరువుచేసినచో;

(హెచ్) స్థానిక న్యూసెన్సు విషయమున 133వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేసినచో;

(ఐ) పబ్లికు న్యూసెన్సును తిరిగి చేయుటను, లేక కొనసాగించుటను 143వ పరిచ్ఛేదము క్రింద నిషేధించినచో;

(జే) 10వ అధ్యాయము యొక్క భాగము-సీ, లేక భాగము-డీ క్రింద ఉత్తరువు చేసినచో;

(కే) 190వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సీ) క్రింద అపరాధమును సంజ్ఞానము చేసినచో;

(ఎల్) అపరాధిపై విచారణ జరిపినచో;

(ఎం) అపరాధిపై సంక్షిప్త విచారణ జరిపినచో;

(ఎన్) మరొక మేజిస్ట్రేటుచే వ్రాసియుంచబడిన చర్యలలో 325వ పరిచ్ఛేదము క్రింద దండనోత్తరువునిచ్చినచో;

(ఓ) అపీలులో తీర్పు ఇచ్చినచో;

(పీ) 397వ పరిచ్ఛేదము క్రింద చర్యల రికార్డును తెప్పించినచో;

(క్యూ) 446వ పరిచ్ఛేదము క్రింద ఈయబడిన ఉత్తరువును పునరీక్షణ చేసినచో;

అతని చర్యలు ప్రభావశూన్యమైనవగును.

సరియైనదికాని స్థానములో జరిపిన చర్యలు.

462. ఏదేని క్రిమినలు న్యాయస్థానపు నిశ్చయము, దండనోత్తరువు, లేక ఉత్తరువును, అది ఏ పరిశీలన, విచారణ లేక ఇతర చర్యల అనుక్రమములో చేయబడినదో లేక ఈయబడినదో ఆ పరిశీలన విచారణ లేక ఇతర చర్యసరియైనదికాని సెషన్సు డివిజను, జిల్లా, సబ్-డివిజను, లేక ఇతర స్థానిక ప్రాంతములో జరిగినదను ఆధారముపై మాత్రమే, అట్టి పొరపాటు వలన వాస్తవముగా న్యాయము చేకూరలేదని కాన్పించిననే తప్ప, తోసిపుచ్చరాదు.

164వ పరిచ్ఛేదము లేక 281వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలను పాటించకుండుట.

463. (1) 164వ పరిచ్ఛేదము, లేక 281వ పరిచ్ఛేదము క్రింద వ్రాసియుంచబడిన, లేక వ్రాసియుంచబడినట్లు తాత్పర్యమునిచ్చు నిందితుని నేరపు ఒప్పుకోలు లేక ఇతర కథనము ఏ న్యాయస్థాన సమక్షమున సాక్ష్యములో ఈయజూపబడినదో, లేక స్వీకరింపబడినదో అట్టి ఏదేని న్యాయస్థానము, ఆ కథనమును వ్రాసియుంచు మేజిస్ట్రేటుచే అట్టి రెండు పరిచ్ఛేదములలో ఏ ఒక్క దానిలోని నిబంధనయేదైనను పాటించబడలేదని కనుగొనినచో, అది భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 91వ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, అట్లు పాటించక పోవుటను గూర్చి సాక్ష్యమును తీసికొనవచ్చును, అట్లు పాటించనందువలన, నిందితుని ప్రతివాదపటిమకు గుణాగుణముల విషయమున హాని కలుగలేదనియు, వ్రాసియుంచబడిన కథనమును అతడు తగు రీతిగా చేసినాడనియు అభిప్రాయపడినచో, అది అట్టి కథనమును సాక్ష్యముగా గ్రహించవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదపు నిబంధనలు అపీలు, నిర్దేశము మరియు పునరీక్షణ న్యాయస్థానములకు వర్తించును.

ఆరోపణను రూపొందించకుండుట లేక ఆరోపణ లోపించుట లేక ఆరోపణలో పొరపాటు జరుగుటవలని ప్రభావము.

464. (1) సమర్థ అధికారితగల న్యాయస్థానముచే ఈయబడిన నిశ్చయము, దండనోత్తరువు, లేక ఉత్తరువు ఏదియు, ఆరోపణ రూపొందించబడలేదను ఆధారముపై మాత్రమే గాని, ఆరోపణల అసంయోజనలో సహా, ఆరోపణలో ఏదేని పొరపాటు, లోపము, లేక క్రమరాహిత్యము జరిగినదను ఆధారముపై మాత్రమేగాని, తద్వారా వాస్తవముగా న్యాయము చేకూరలేదని అపీలు, ఖాయపరచు, లేక పునరీక్షణ న్యాయస్థానము అభిప్రాయపడిననే తప్ప, శాసనమాన్యత లేనిదని భావింపబడరాదు.

(2) అపీలు, ఖాయపరచు లేక పునరీక్షణ న్యాయస్థానము వాస్తవముగ న్యాయము చేకూరలేదని అభిప్రాయపడుచో, అది తాను-

(ఏ) ఆరోపణను రూపొందించని సందర్భములో ఆరోపణను రూపొందించవలెననియు, ఆరోపణ రూపొందింపబడిన తరువాత తక్షణమే విచారణ పునరారంభింపబడవలెననియు ఉత్తరువు చేయవచ్చును;

(బీ) ఆరోపణలో పొరపాటు, లోపము, లేక క్రమరాహిత్యము జరిగిన సందర్భములో, ఆరోపణను అది సబబని తలచు ఏ రీతిలోనైనను రూపొందించి

అయితే, రుజువుపరచబడిన సంగతులనుబట్టి నిందితునిపై శాసనమాన్యమైన ఆరోపణ ఏదియు చేయబడజాలనట్లు కేసు సంగతులున్నవని న్యాయస్థానము అభిప్రాయ పడుచో, అది దోషస్థాపనను రద్దు చేయవచ్చును.

పొరపాటు, లోపము క్రమరాహిత్య కారణముగ నిశ్చయము లేక దండనోత్తరువు ఎప్పుడు విపర్యస్తము చేయబడవచ్చును.

465. (1) ఇందు ఇంతకు ముందుగల నిబంధనలకు లోబడి, సమర్థ అధికారితగల న్యాయస్థానము చేసిన నిశ్చయము, దండనోత్తరువు, లేక ఉత్తరువు ఏదియు, ఫిర్యాదులో, సమనులో, వారంటులో, అభిప్రఖ్యానములో, ఉత్తరువులో, తీర్పులో లేక విచారణకు పూర్వము గాని విచారణ జరుగుచున్నపుడు గాని ఇతర చర్యలో లేక ఈ సంహితి క్రింది ఏదేని పరిశీలన లేక ఏవేని ఇతర చర్యలలో ఏదేని పొరపాటు, లోపము, లేక క్రమరాహిత్యము ఉన్నదను కారణముపై లేక అభియోగము తెచ్చుటకు మంజూరీ ఇచ్చుటలో ఏదేని పొరపాటు, లేక క్రమరాహిత్యము ఉన్నదను కారణముపై-తద్వారా వాస్తవముగ న్యాయము చేకూరలేదని అపీలు, ఖాయపరము లేక పునరీక్షణ న్యాయస్థానము అభిప్రాయపడిననే తప్ప, ఆ న్యాయస్థానముచే, విపర్యస్తము లేక మార్పు చేయబడరాదు.

(2) ఈ సంహితి క్రింది ఏదేని చర్యలో ఏదేని పొరపాటు, లోపము లేక క్రమ రాహిత్యము వలన గాని, అభియోగము తెచ్చుటకు మంజూరీ ఇచ్చుటలో ఏదేని పొరపాటు లేక క్రమరాహిత్యము వలనగాని న్యాయము చేకూరలేదా-అనుదానిని నిర్ధారణ చేయుటలో, ఆ ఆక్షేపణను చర్యలలోని మొదటి దశలోనే చేయవలెండెనా, చేయబడవలసి యుండెనా అను సంగతిని న్యాయస్థానము దృష్టియందుంచుకొనవలెను.

లోపము, లేక పొరపాటువలన జప్తు శాసన విరుద్ధమైనది కాకుండుట.

466. సమను, దోషస్థాపన, జప్తు, రిట్, లేక జప్తుకు సంబంధించిన ఇతర చర్యలలో ఏదేని లోపము ఉన్నందున, లేక సరియైన తీరులో లేనందున, ఈ సంహితి క్రింద చేయబడిన ఏదేని జప్తును శాసనవిరుద్ధమైనదిగ భావించరాదు. లేక ఆ జప్తును చేయు ఏ వ్యక్తినైనను అక్రమముగా ప్రవేశించు వ్యక్తిగా భావించరాదు.

*అధ్యాయము 36.

కొన్ని అపరాధములను సంజ్ఞానము చేయుటకు కాలపరిమితి

నిర్వచనములు.

467. ఈ అధ్యాయము నిమిత్తమై, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప, "కాలపరిమితి అవధి" అనగా అపరాధమును సంజ్ఞానము చేయుట కొరకు 468వ పరిచ్ఛేదములో నిర్దిష్టమైన కాలావధి అని అర్థము.

కాలపరిమితి అవధి గడచిన పిమ్మట సంజ్ఞానము చేయుటకు అడ్డంకి.

468. (1) ఈ సంహితిలో మరెచ్చటనైనను నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, ఏ న్యాయస్థానమైనను కాలపరిమితి అవధి గడిచిన పిమ్మట ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దిష్టమైన వర్గమునకు చెందిన అపరాధమును సంజ్ఞానము చేయరాదు.

(2) కాలపరిమితి అవధి ఈ క్రింది విధముగా ఉండును.

(ఏ) అపరాధము జుర్మానాతో మాత్రమే శిక్షింపదగినదైనచో ఆరు మాసములు;

(బీ) అపరాధము ఒక సంవత్సరమునకు మించని కాలావధిక కారావాసముతో శిక్షింపదగినదైనచో, ఒక సంవత్సరము;

---

*గమనిక:- ఈ అధ్యాయము కొన్ని ఆర్థిక అపరాధములకు వర్తించదు. ఆర్థిక అపరాధముల (కాలపరిమితి వర్తింపుకాని) చట్టము, 1974 (1974 లోని 12వ చట్టము) చూడుడు.

(సీ) అపరాధము ఒక సంవత్సరమునకు మించియు, మూడు సంవత్సరములకు మించని కాలావధిక కారావాసముతో శిక్షింపదగినదైనచో, మూడు సంవత్సరములు.

(3) ఈ పరిచ్ఛేదము నిమిత్తమై, కలిపి విచారణ జరుపదగు అపరాధముల విషయములో, కాలపరిమితి అవధిని కఠినతరమైన శిక్షతో, లేక, సందర్భానుసారముగ, కఠినతమమైన శిక్షతో శిక్షింపదగిన అపరాధమునుబట్టి నిర్ధారణ చేయవలెను.

కాలపరిమితి అవధి ఎప్పటి నుండి ప్రారంభమగును.

469. (1) ఒక అపరాధికి సంబంధించి, కాలపరిమితి అవధి-

(ఏ) అపరాధము జరిగిన తేదీన; లేక

(బీ) అపరాధము వలన వ్యథితుడైన వ్యక్తికిగాని, ఎవరేని పోలీసు అధికారికి గాని అపరాధము చేయబడినట్లు తెలియనియెడల, ఆ అపరాధము అట్టి వ్యక్తికి లేక ఎవరేని పోలీసు అధికారికి మొదట తెలియవచ్చిన దినమున-ఇందులో ఎవరికి ముందు తెలియవచ్చునో ఆ దినమున; లేక

(సీ) అపరాధము ఎవరిచే చేయబడినదో తెలియనియెడల, అపరాధి ఎవరో అపరాధమువలన వ్యథితుడైన వ్యక్తికి లేక అపరాధమును దర్యాప్తు చేయుచున్న పోలీసు అధికారికి మొదట తెలియవచ్చిన దినమున- ఇందులో ఎవరికి ముందు తెలియవచ్చునో ఆ దినమున

ప్రారంభమగును.

(2) సదరు కాలావధిని లెక్కకట్టుటలో అట్టి కాలావధిని ఏ దినము నుండి లెక్కకట్టవలెనో ఆ దినమును మినహాయించవలెను.

కొన్ని కేసులలో కాలమును మినహాయించుట.

470. (1) కాలపరిమితిని లెక్కకట్టుటలో, ఏ వ్యక్తియైనను ప్రథమ న్యాయస్థానములోగాని, అపీలు లేక పునరీక్షణ న్యాయస్థానములో గాని అపరాధిపై తగు శ్రద్ధతో మరొక అభియోగమును నడుపుచుండిన కాలమును మినహాయించవలెను:

అయితే, అభియోగము అవే సంగతులకు సంబంధించినదైయుండి, అధికారిత లేనందువలనగాని, అటువంటి ఇతర కారణమువలనగాని దానిని స్వీకరింపజాలని న్యాయస్థానములో సద్భావపూర్వకముగ నడపబడుచున్నదైననే తప్ప, అట్టి మినహాయింపు ఏదియు చేయరాదు.

(2) ఒక అపరాధ విషయమున అభియోగమును తెమ్మని వ్యాదేశము, లేక ఉత్తరువు ద్వారా నిలుపుదల చేయబడినయెడల, అపుడు, కాలపరిమితి అవధిని లెక్కకట్టుటలో ఆ వ్యాదేశము లేక ఉత్తరువు కొనసాగిన కాలావధిని, అది జారీచేయబడిన, లేక చేయబడిన దినమును మరియు అది ఉపసంహరింపబడిన దినమును మినహాయించవలెను.

(3) అపరాధమును గూర్చి అభియోగపు నోటీసు ఈయబడినయెడల, లేక తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద, అపరాధమునకై ఏదేని అభియోగమును తెమ్మనుటకు ప్రభుత్వము యొక్క లేక ఎవరేని ఇతర ప్రాధికారి యొక్క పూర్వ సమ్మతి, లేక మంజూరీ కావలసియున్నయెడల, అప్పుడు, కాలపరిమితి అవధిని లెక్కకట్టుటలో అట్టి నోటీసులోని గడువును, లేక సందర్భానుసారముగ, అట్టి సమ్మతిని లేక మంజూరీని పొందుటకు కావలసిన కాలమును మినహాయించవలెను.

విశదీకరణము:- ప్రభుత్వము యొక్క లేక ఎవరేని ఇతర ప్రాధికారియొక్క సమ్మతిని లేక మంజూరీని పొందుటకు కావలసిన కాలమును లెక్కకట్టుటలో ఆ సమ్మతిని, లేక మంజూరీని పొందుటకై దరఖాస్తుచేసిన తేదీని, ప్రభుత్వముయొక్క లేక ఇతర ప్రాధికారియొక్క ఉత్తరువు అందిన తేదీని-ఈ రెంటిని మినహాయించవలెను.

(4) కాలపరిమితి అవధిని లెక్కకట్టుటలో, అపరాధి-

(ఎ) భారతదేశములోను, భారతదేశము వెలుపలిచ్చిన కేంద్ర ప్రభుత్వ పాలన క్రిందగల ఏదేని రాజక్షేత్రములోను లేకుండిన కాలమును, లేక

(బి) పరారు అయి, లేక దాగియుండి అరెస్టును తప్పించుకొనిన కాలమును

మినహాయించవలెను.

న్యాయస్థానము మూసివేయబడిన లేదీని మినహాయించుట.

471. న్యాయస్థానము మూసివేయబడిన దినమున కాలపరిమితి అవధి ముగియు నెడల, న్యాయస్థానము తిరిగి తెరువబడిన దినమున న్యాయస్థానము సంజ్ఞానము చేయవచ్చును.

వివరణము:- న్యాయస్థానము ఏ దినముననైనను దాని మామూలు పని వేళలలో మూయబడియుండునెడల, ఈ పరిచ్ఛేదపు భావములో ఆ దినమున అది మూసివేయబడినట్లు భావించవలెను.

కొనసాగుచుండు అపరాధము.

472. అపరాధము కొనసాగుచుండినచ్చెన సందర్భములో, ఆ అపరాధము కొనసాగుచున్న కాలములోని ప్రతిక్షణమున నూతన కాలపరిమితి అవధి మొదలగును.

కొన్ని కేసులలో కాలపరిమితి అవధి పొడిగింపు.

473. ఈ అధ్యాయమునందలి పై నిబంధనలలో ఏమియున్నప్పటికిని, ఏ న్యాయస్థానమైనను జాప్యమును గూర్చి ఉచిత రీతిని సంజాయిషీ ఈయబడినదనిగాని, న్యాయము చేకూర్చుటకు అవశ్యకమనిగాని, కేసుయొక్క సంగతులను, పరిస్థితులను బట్టి అభిప్రాయపడినచో, న్యాయస్థానము కాలపరిమితి అవధి గడిచిన పిమ్మట అపరాధమును సంజ్ఞానము చేయవచ్చును.

అధ్యాయము 37.

వివిధములు.

ఉన్నత న్యాయ స్థానముల సమక్షమున విచారణలు.

474. ఒక అపరాధమును ఉన్నత న్యాయస్థానము, 407వ పరిచ్ఛేదము క్రింద కాక అన్యథా విచారణ జరిపినప్పుడు, అది ఆ అపరాధపు విచారణలో, సెషను న్యాయ స్థానము ఆ కేసున విచారించియుండినచో, అది పాటించియుండెడి ప్రక్రియనే పాటించవలెను.

సైనిక న్యాయ స్థానముచే విచారింపబడ వలసియున్న వ్యక్తులను కమాండింగు అధికారులకు అప్పగింపుట. 1950 లోని 46వ చట్టము. 1957 లోని 62వ చట్టము. 1950 లోని 45వ చట్టము.

475. (1) కేంద్ర ప్రభుత్వము, సైనిక, నౌకా లేక వైమానిక బలములకు సంబంధించిన శాసనము, లేక అట్టి ఇతర శాసనమునకు లోబడిన వ్యక్తులపై ఏ ఏ కేసులలో ఈ స్మృతి వర్తించునట్టి న్యాయస్థానముగాని సైనిక న్యాయస్థానముగాని విచారణ జరుపవలెను అను దానిని గూర్చి ఈ స్మృతికి, సైనిక చట్టము, 1950నకును నౌకా చట్టము, 1957నకును మరియు వైమానిక బలచట్టము, 1950నకును, సంఘ సాయుధ బలములకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునకును అనుగుణమగు నియమములను చేయవచ్చును; ఏ వ్యక్తియైనను మేజిస్ట్రేటు సమక్షమునకు తీసికొనిరాబడి ఏ అపరాధమునకై అతనిపై, ఈ స్మృతి వర్తించునట్టి న్యాయస్థానముగాని, సైనిక న్యాయస్థానముగాని విచారణ జరుపవలసి యుండునో ఆ అపరాధము అతనిపై ఆరోపించబడినప్పుడు, అట్టి మేజిస్ట్రేటు అట్టి నియమములను దృష్టియందుంచుకొనవలెను, మరియు సముచితమైన కేసులలో అతనిపై మోపబడిన అపరాధపు కథనముతో సహా, అతని యూనిట్‌యొక్క కమాన్డింగ్ అధికారికిగాని, సందర్భానుసారముగ, అత్యంత సమీపమునగల సైనికబల, నౌకాబల లేక వైమానికబల సేవనుయొక్క కమాన్డింగు అధికారికిగాని సైనిక న్యాయస్థానముచే విచారణ చేయబడుటకై అప్పగింపవలెను.

వివరీకరణము:- ఈ పరిచ్ఛేదములో-

(ఏ) "యూనిటు" అను పదపరిధిలో రెజిమెంటు, కోర్, ఓడ, డిటాచ్మెంటు, గ్రూపు, బెటాలియను, లేక కంపెనీ చేరియుండును.

(బీ) 'సైనిక న్యాయస్థానము అను పదపరిధిలో సంఘ సాయుధ బలములకు వర్తించునట్టి తత్సంబద్ధ శాసనము క్రింద ఏర్పాటు చేయబడిన సైనిక న్యాయస్థానపు అధికారమువంటి అధికారములను కలిగిన ఏదేని ట్రిబ్యునలు చేరియుండును.

(2) ప్రతి మేజిస్ట్రేటు, అట్టి ఏదేని స్థలమున మకాము చేయుచున్న, లేక నియోగింపబడిన సైనికులు, నావికులు, లేక వైమానికుల యొక్క ఏదేని యూనిటు, లేక నికాయము యొక్క కమాన్డింగ్ అధికారిచే అందు నిమిత్తమై చేయబడు వ్రాత మూలకమైన దరఖాస్తు అందినపుడు, అట్టి అపరాధము మోపబడిన ఏ వ్యక్తినైనను పట్టుకొని భద్రముగ ఉంచుటకు అతడు తన యావచ్ఛక్తిని వినియోగించవలెను.

(3) ఉన్నత న్యాయస్థానము, తాను సబబని తలచినచో, రాజ్యములో ఉన్న ఏదేని జైలులో నిరోధింపబడిన ఏ ఖైదీయైనను సైనిక న్యాయస్థాన సమక్షమున విచారణకై, లేక సైనిక న్యాయస్థాన సమక్షమున జరుగుచున్న ఏదేని విషయమునకు సంబంధించి పరీక్షింపబడుటకై తీసుకురాబడవలెనని ఆదేశించవచ్చును.

476. సంవిధానపు 227వ అనుచ్ఛేదము ద్వారా ఒసగబడిన అధికారమునకు లోబడి, రెండవ అనుసూచిలో పొందుపరచిన ప్రరూపములను, ఆయా కేసులయొక్క పరిస్థితులనుబట్టి అవసరమగు మార్పులతో అందులో పేర్కొనబడిన ఆయా ప్రయోజనముల కొరకు ఉపయోగించవచ్చును మరియు ఉపయోగింపబడినచో అందుకై అవి సరిపోవును. ప్రరూపములు.

477. (1) రాజ్యప్రభుత్వపు పూర్వామోదముతో, ప్రతి ఉన్నత న్యాయస్థానము- నియమములను చేయుటకు ఉన్నత న్యాయస్థానపు అధికారము.

(ఏ) తనకు అధీనస్థమైన క్రిమినలు న్యాయస్థానములలో అర్జీ లేఖకులుగ పనిచేయుటకై అనుమతింపబడదగిన వ్యక్తులను గురించి;

(బీ) అట్టి వ్యక్తులకు జైసెన్సులను జారీచేయుటకు, వారి పని విధానమును, వారు ఎంతెంత ఫీజు తీసికొనదగినది క్రమబద్ధపరచుటకు;

(సీ) అట్లు చేయబడిన ఏవేని నియమముల ఉల్లంఘనకు శాస్తిని గురించి నిబంధనలను చేయుటకు, అట్టి ఉల్లంఘన ఏ ప్రాధికారి దర్యాప్తుచేసి శాస్తులు విధించవచ్చునో నిర్ధారణ చేయుటకు;

(డీ) విహితపరచబడవలసిన లేక విహితపరచబడదగిన ఏదేని ఇతర విషయమును గురించి,

నియమములను చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన అన్ని నియమములు రాజపత్రములో ప్రచురించవలెను.

478. రాజ్య శాసనసభ తీర్మానము ద్వారా అనుమతించుచో రాజ్యప్రభుత్వము ఉన్నత న్యాయస్థానముతో సంప్రదించిన తరువాత అధిసూచన ద్వారా 108, 109, 110, 145 మరియు 147వ పరిచ్ఛేదములలో కార్యపాలక మేజిస్ట్రేటును గూర్చి చేయబడిన నిర్దేశములను మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటును గూర్చిన నిర్దేశములుగ అన్వయించవలెనని ఆదేశించవచ్చును. కొన్ని కేసులలో న్యాయిక మరియు కార్యపాలక మేజిస్ట్రేటులకు కేటాయించబడిన కృత్యములను మార్చు అధికారము.

న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు వ్యక్తిగతముగా హితము కలిగియున్న కేసు.

479. న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు ఎవరైనను తన న్యాయస్థానము నుండి ఏ న్యాయస్థానమునకు అపీలు ఉండునో ఆ న్యాయస్థానపు అనుమతితో తప్ప, తానొక పక్షకారియైయున్న, లేక తాను వ్యక్తిగతముగ హితము కలిగియున్న ఏ కేసు విచారణనైనను జరుపరాదు, లేక అట్టి ఏ కేసునైనను విచారణకై పంపరాదు, మరియు న్యాయాధీశుడు లేక మేజిస్ట్రేటు ఎవరైనను తానే ఇచ్చిన, లేక చేసిన ఏదేని తీర్పు, లేక ఉత్తరువుపై చేయబడిన అపీలును ఆకర్షించరాదు.

వివరీకరణము:- న్యాయాధీశుడు, లేక మేజిస్ట్రేటు, ఏదేని కేసులో పబ్లికు ప్రాసిక్యూటరుగా తనకు సంబంధమున్నదను కారణమాత్రమునగాని అపరాధము చేయబడినట్లు చెప్పబడిన స్థలమునైనను, కేసుకు ముఖ్యమైన ఏదేని ఇతర వ్యవహారము జరిగినట్లు చెప్పబడిన ఏదేని ఇతర స్థలమునైనను దర్శించి ఆ కేసుకు సంబంధించి పరిశీలన జరిపినాడను కారణ మాత్రమునగాని, ఆ కేసుకు పక్షకారని, లేక దానిలో వ్యక్తిగత హితము కలిగియున్నాడని భావించరాదు.

న్యాయవాద వృత్తి చేయుచున్న ప్లీడరు కొన్ని న్యాయస్థానములలో మేజిస్ట్రేటుగ వ్యవహరించరాదు.

480. ఏ మేజిస్ట్రేటు న్యాయస్థానములోనైనను న్యాయవాద వృత్తిచేయుచున్న ఏ ప్లీడరు గాని ఆ న్యాయస్థానములోగాని, ఆ న్యాయస్థాన స్థానిక అధికారితా పరిధిలో గల ఏదేని న్యాయస్థానములోగాని, మేజిస్ట్రేటుగ వ్యవహరించరాదు.

వికయముతో ప్రమేయముగల పబ్లికు సేవకుడు ఆ ఆస్తిని కొనరాదు లేక వేలం పాడరాదు.

481. ఈ స్మృతి క్రింద ఏదేని ఆస్తివిక్రయ సంబంధమైన ఏదేని కర్తవ్యమును నిర్వర్తించవలసిన పబ్లికు సేవకుడు, ఆ ఆస్తిని కొనరాదు, లేక ఆ ఆస్తికై వేలము పాడరాదు.

ఉన్నత న్యాయస్థానపు స్వత స్సిద్ధాధికారముల వ్యావృత్తి.

482. ఈ స్మృతిలోనున్నదేదియు, ఈ స్మృతి క్రింది ఏదేని ఉత్తరువును అమలు పరచుటకై, లేక ఏదేని న్యాయస్థానపు ఆదేశిక దుర్వినియోగమును నివారించుటకై, లేక అన్యథా న్యాయ లక్ష్య సిద్ధికై ఆవశ్యకమగు ఉత్తరువులను చేయుటకు ఉన్నత న్యాయస్థానమునకుగల స్వతస్సిద్ధాధికారములను పరిమిత పరచునదిగగాని, వాటికి భంగము కలిగించునదిగగాని , భావింపబడరాదు.

న్యాయిక మేజిస్ట్రేట్ల న్యాయస్థానములపై నిరంతర అధీక్షణను నెరపుటకై ఉన్నత న్యాయస్థాన కర్తవ్యము.

483 ప్రతి ఉన్నత న్యాయస్థానము తనకు అధీనస్థమైయున్న న్యాయిక మేజిస్ట్రేట్ల న్యాయస్థానములపై, అట్టి మేజిస్ట్రేట్లచే కేసులు త్వరితముగను, సముచితముగను పరిష్కరింపబడుటకు కట్టుదిట్టమొనరుచునట్లు తన అధీక్షణను నెరపవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు. 1898 లోని 5వ చట్టము.

484. (1) క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1898 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్లు రద్దు చేయబడినప్పటికిని,-

1898 లోని 5వ చట్టము.

(ఏ) ఈ స్మృతి అమలులోనికి వచ్చు తేదీకి అవ్యవహిత పూర్వము జరుగుచున్న అపీలు, దరఖాస్తు, విచారణ, పరిశీలన, లేక దర్యాప్తు ఏదేని ఉన్నచో, అట్టిది, ఈ స్మృతి అమలులోనికి రాకయుండిన ఎట్లో అట్లే అట్టి అపీలు, దరఖాస్తు, విచారణ, పరిశీలన, లేక దర్యాప్తు అట్టి ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము అమలునందున్న (ఇందు ఇటు తరువాత పాత స్మృతిగ నిర్దేశింపబడు) క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1898 యొక్క నిబంధనల ననుసరించి, సందర్భానుసారముగ, పరిష్కరించబడవలెను, కొనసాగింపబడవలెను, జరుపబడవలెను, లేక చేయబడవలెను:

అయితే, ఈ స్మృతి యొక్క ప్రారంభమున పాత స్మృతి యొక్క 18వ అధ్యాయము క్రింద జరుగుచున్న ప్రతి పరిశీలనను, ఈ స్మృతి యొక్క నిబంధనల ననుసరించి చర్య తీసికొని పరిష్కరించవలెను.

(బీ) పాత స్మృతి క్రింద చేయబడి, ఈ స్మృతి యొక్క ప్రారంభమునకు అవ్యవహితపూర్వము అమలునందుండి, ప్రమరింపబడిన అధిసూచనలను, జారీచేయబడిన అధిప్రఖ్యానములను, ఒసగబడిన అధికారములను, విహితపరచబడిన ప్రరూపములను, నిశ్చయించబడిన స్థానిక అధికారితలను, ఈయబడిన దండనోత్తరువులను, మరియు చేయబడిన ఉత్తరువులను, నియమములను మరియు ప్రత్యేక మేజిస్ట్రేట్ల నియామకములు కానట్టి నియామకములను అన్నిటిని, ఈ స్మృతిలోని సమరూప నిబంధనల క్రింద వరుసగా ప్రమరింపబడినట్లు, జారీచేయబడినట్లు, ఒసగబడినట్లు, విహితపరచబడినట్లు, నిశ్చయించబడినట్లు, ఈయబడినట్లు లేక చేయబడినట్లు భావించవలెను.

(సీ) పాత స్మృతి క్రింద ఈయబడిన ఏదేని మంజూరీని లేక సమ్మతిని పురస్కరించుకొని చర్య ఏదియు ఆ స్మృతి క్రింద ప్రారంభింపబడినయెడల, ఈయబడిన ఏదేని అట్టి మంజూరీని, లేక సమ్మతిని ఈ స్మృతిలోని సమరూప నిబంధనల క్రింద ఇచ్చినట్లు భావించవలెను, మరియు అట్టి మంజూరీ, లేక సమ్మతిని పురస్కరించుకొని ఈ స్మృతి క్రింద చర్యలను ప్రారంభించవచ్చును.

(డీ) సంవిధానపు 363వ అనుచ్ఛేదపు భావములో రాజ్యాధీశునిపై తేబడు ప్రతియొక అభియోగమునకు సంబంధించి పాత స్మృతియొక్క నిబంధనల వర్తింపు కొనసాగుచుండును.

(3) పాత స్మృతి క్రింది దరఖాస్తు లేక ఇతర చర్యకొరకై విహితపరచబడిన కాలావధి ఈ స్మృతి ప్రారంభమున, లేక అంతకు పూర్వము ముగిసినయెడల, అందు కొరకై ఈ స్మృతి ద్వారా ఎక్కువ కాలావధి విహితపరచబడినదను, లేక కాలమును పొడిగించుటకై ఈ స్మృతిలో నిబంధనలు చేయబడినవను కారణ మాత్రమున ఈ స్మృతి క్రింద అట్టి ఏదేని దరఖాస్తు చేయబడుటకు, లేక చర్య ప్రారంభింపబడుటకు వీలు కల్పించునదిగ ఈ స్మృతిలోనిదేనిన్నైనను అన్వయించరాదు.

మొదటి అనుసూచి

అపరాధముల వర్గీకరణము

విశదీకరింప గమనిక:- (1) భారత శిక్షా స్మృతి క్రింద అపరాధముల విషయములో, మొదటి గడిలో సంఖ్య ఈయబడినట్టి పరిచ్ఛేదమునకు ఎదురుగా రండవ గడిలోను, మూడవ గడిలోను గల నామాదులు, భారత శిక్షా స్మృతిలోని అపరాధముల నిర్వచనముగా గాని వాటికి వీపాతపరచిన శిక్షగా గాని ఉద్దేశించి నట్టివికావు. అవి ఆ పరిచ్ఛేదము యొక్క సారాంశమును మాత్రమే సూచింపను.

(2) ఈ అనుసూచిలో-

(i) "మొదటి తరగతి మేజిస్ట్రేటు" మరియు " ఏ మేజిస్ట్రేటు అయినను" అను పదబంధముల పరిధియందు మహానగర మేజిస్ట్రేటులు చేరి యుందురు. కాని కార్యపాలక మేజిస్ట్రేటులు చేరియుండరు.

(ii) "సంజ్ఞేయమైనది" అనగా "పోలీసు అధికారి వారంటు లేకుండా అరెస్టు చేయవచ్చును" అని భావము. మరియు

(iii) "అసంజ్ఞేయమైనది" అనగా "పోలీసు అధికారి వారంటు లేకుండా అరెస్టు చేయరాదు" అని భావము.

1. భారత శిక్షాస్మృతి క్రింది అపరాధములు.

పరిచ్ఛేదము	అపరాధము	శిక్ష	సంజ్ఞేయమైనదా లేక అసంజ్ఞేయమైనదా	జామీనుకు యోగ్యమైనదా లేక జామీనుకు అయోగ్యమైనదా	ఏ న్యాయస్థానము విచారణ జరుపవచ్చును.
(1)	(2)	(3)	(4)	(5)	(6)
		అధ్యాయము 5 - దుష్ప్రేరణ.			
109	ఏదేని అపరాధపు దుష్ప్రేరణ-తత్ పరిణామముగ దుష్ప్రేరిత అపరాధమునకు వలెనే దుష్ప్రేరిత కార్యము చేయబడి, ఆ దుష్ప్రేరణ శిక్షకై అభివ్యక్తనిబంధన ఏదియులేనప్పుడు;	దుష్ప్రేరిత అపరాధము సంజ్ఞేయమైనదా లేక అసంజ్ఞేయమైనదా అను దాని ననుసరించి.	దుష్ప్రేరిత అపరాధము జామీనుకుయోగ్యమైనదా లేక జామీనుకు అయోగ్యమైనదా అను దాని ననుసరించి.	దుష్ప్రేరిత అపరాధమును విచారణ జరుపదగిన న్యాయస్థానము.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
110	ఏదేని అపరాధపు దుష్ప్రేరణ–దుష్ప్రేరిత వ్యక్తి దుష్ప్రేరకుని ఉద్దేశమునకు భిన్నమైన ఉద్దేశముతో కార్యమును చేసినచో.	దుష్ప్రేరిత అపరాధమునకు వలెనే.	దుష్ప్రేరిత అపరాధము సంజ్ఞేయమైనదా లేక అసంజ్ఞేయమైనదా అను దాని ననుసరించి.	దుష్ప్రేరిత అపరాధము జామీనుకుయోగ్యమైనదా లేక జామీనుకు అయోగ్యమైనదా అను దాని ననుసరించి.	దుష్ప్రేరిత అపరాధమును విచారణ జరుపదగిన న్యాయస్థానము
111	ఏదేని అపరాధపు దుష్ప్రేరణ–ఒక కార్యము దుష్ప్రేరితమై దానికి భిన్నమైనకార్యము చేయబడినప్పుడు; పినాయింపుకు లోబడి.	దుష్ప్రేరణ చేయుటకుద్దేశింపబడిన అపరాధమునకు వలెనే.	డిట్టో	డిట్టో	డిట్టో
113	ఏదేని అపరాధపు దుష్ప్రేరణ–దుష్ప్రేరకుడు ఉద్దేశించిన దానికి భిన్నమగు పరిణామము దుష్ప్రేరిత కార్యము వలన కలిగినచో.	చేయబడిన అపరాధమునకు వలెనే.	డిట్టో	డిట్టో	డిట్టో
114	ఏదేని అపరాధపు దుష్ప్రేరణ–దుష్ప్రేరకుని సమక్షములో అపరాధము చేసినప్పుడు.	డిట్టో	డిట్టో	డిట్టో	డిట్టో
115	మరణదండనతో లేక యావజ్జీవకారావాసముతో శిక్షింపదగు అపరాధమునకు దుష్ప్రేరణ–దుష్ప్రేరణ పరిణామముగా అపరాధము చేయబడినిచో.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	జామీనుకు అయోగ్యమైనది.	డిట్టో
	దుష్ప్రేరణ పరిణామముగ, కీడు కలిగించు కార్యము చేయబడినచో	14 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
116	కారావాసముతో శిక్షింపదగు అపరాధమునకు దుష్ప్రేరణ–దుష్ప్రేరణపరిణామముగ అపరాధము చేయబడినిచో.	అపరాధమునకై నిబంధనానుసారము గల దీర్ఘతమ కారావాస కాలావధిలో నాల్గవ భాగమువరకు వుండగల కారావాసము లేక జుర్మానా లేక రెండును.	డిట్టో	దుష్ప్రేరిత అపరాధము జామీనుకు యోగ్యమైనదా లేక జామీనుకుఅయోగ్యమైనదాఅను దాని ననుసరించి.	డిట్టో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
	దుష్ప్రేరకుడు లేక దుష్ప్రేరిత వ్యక్తి అపరాధ నివారణ తన కర్తవ్యమ్మెయున్నట్టి పబ్లికు సేవకుడుగా ఉన్నచో.	అపరాధమునకై సిబంధనానుసారము గల దీర్ఘతమ కారావాస కాలావధిలో సగము వరకు వుండగల కారావాసము లేక జుర్మానా లేక రెండును.	దుష్ప్రేరిత అపరాధము సంజ్ఞేయమ్మెనదా లేక అసంజ్ఞేయమ్మెనదా అను దాని ననుసరించి.	దుష్ప్రేరిత అపరాధము జామీనుకు యోగ్యమ్మెనదా లేక జామీనుకు అయోగ్యమ్మెనదా అను దాని ననుసరించి.	దుష్ప్రేరిత అపరాధమును విచారణ జరుపదగిన న్యాయస్థానము.
117	అపరాధము చేయబడుటకు జనసామాన్యముగాని పదుగురి కంటే ఎక్కువ మంది వ్యక్తులు గాని దుష్ప్రేరణ చేయుట.	3 సంవత్సరముల కారావాసము లేక జుర్మానా, లేక రెండును.	డిట్టో	డిట్టో	డిట్టో
118	మరణదండనతో లేక యావజ్జీవకారావాసముతో శిక్షింపదగు అపరాధమును చేయుటకు గల పన్నుగడను కప్పిపుచ్చుట,- అపరాధము చేయబడినచో:	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	జామీనుకు అయోగ్యమ్మెనది.	డిట్టో
	అపరాధము చేయబడనిచో.	3 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	జామీనుకుయోగ్యమ్మెనది.	డిట్టో
119	అపరాధమును చేయుటకుగల ఒక పన్నుగడను అపరాధమును నివారించవలసిన కర్తవ్యముగల ఒక పబ్లికు సేవకుడు కప్పిపుచ్చుట-అపరాధము చేయబడినచో	అపరాధమునకై సిబంధనానుసారము గల దీర్ఘతమ కారావాస కాలావధిలో సగము వరకు వుండగల కారావాసము లేక జుర్మానా లేక రెండును.	డిట్టో	దుష్ప్రేరిత అపరాధము జామీనుకు యోగ్యమ్మెనదా, లేక జామీనుకు అయోగ్యమ్మెనదా అను దాని ననుసరించి.	డిట్టో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
	అపరాధము, మరణదండనతో, లేక యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగినదైనచో.	10 సంవత్సరముల కారావాసము.	దుష్ప్రేరిత అపరాధము సంజ్ఞేయమైనదా లేక అసంజ్ఞేయమైనదా అను దాని ననుసరించి.	జామీనుకు అయోగ్యమైనది.	దుష్ప్రేరిత అపరాధమును విచారణ జరుపదగిన న్యాయస్థానము.
	అపరాధము చేయబడినిచో.	అపరాధమునకై నిబంధనానుసారము గల దీర్ఘతమ కారావాస కాలావధిలో నాల్గవ భాగము వరకు వుండగల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	డిటో	జామీనుకు యోగ్యమైనది	డిటో
120	కారావాసముతో శిక్షింపదగు అపరాధమును చేయు పన్నుగడను కప్పిపుచ్చుట-అపరాధము చేయబడినచో.	డిటో	డిటో	దుష్ప్రేరిత అపరాధము జామీనుకుయోగ్యమైనదా లేక జామీనుకు అయోగ్యమైనదా అను దానినను సరించి.	డిటో
	అపరాధము చేయబడినిచో.	అపరాధమునకై నిబంధనానుసారము గల దీర్ఘతమ కారావాస కాలావధిలో ఎనిమిదవ భాగము వరకు వుండగల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	జామీనుకు యోగ్యమైనది.	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
		అధ్యాయము 5వ – ఆపరాధికమైన కుట్ర.			
120బీ.	మరణదండనతోగాని, యావజ్జీవకారావాసముతోగాని, రెండు సంవత్సరములు, లేక అంతకంటే ఎక్కువ కాలావధికి కఠిన కారావాసముతోగాని శిక్షింపబడదగు అపరాధమును చేయుటకైన ఆపరాధిక కుట్ర.	కుట్రయొక్క లక్ష్యమైనట్టి అపరాధ దుష్ప్రేరణ వలెనే.	కుట్ర యొక్క లక్ష్యమైనట్టి అపరాధము సంజ్ఞేయమైనదా లేక అసంజ్ఞేయమైనదా అను దాని ననుసరించి.	కుట్ర యొక్క లక్ష్యమైనట్టి అపరాధము జామీనుకు యోగ్యమైనదా, లేక జామీనుకు అయోగ్యమైనదా అను దాని ననుసరించి.	కుట్రయొక్క లక్ష్యమైనట్టి అపరాధ దుష్ప్రేరణను విచారణ జరుపదగిన న్యాయస్థానము.
	ఏదేని ఇతర ఆపరాధిక కుట్ర.	6 మాసముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
		అధ్యాయము 6 – రాజ్య వ్యతిరేక అపరాధములు.			
121	భారత ప్రభుత్వముతో యుద్ధముచేయుట లేక యుద్ధము చేయుటకు ప్రయత్నించుట, లేక యుద్ధము చేయుటకై దుష్ప్రేరణ చేయుట.	మరణదండన, లేక యావజ్జీవ కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	సెషను న్యాయస్థానము.
121ఏ.	రాజ్య వ్యతిరేకమగు కొన్ని అపరాధములను చేయుటకు కుట్రపన్నుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
122	భారత ప్రభుత్వముతో యుద్ధముచేయు ఉద్దేశముతో ఆయుధములు మొదల్నైన వాటిని సేకరించుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	సెషను న్యాయస్థానము.
123	యుద్ధముచేయు పన్నుగడకు వీలుకలిగించు ఉద్దేశముతో దానిని కప్పిపుచ్చుట.	10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
124	ఏదేని శాసనసమ్మతమ్మైన అధికారపు వినియోగమును బలవంతముగ చేయుటకు లేక అవరోధించు ఉద్దేశముతో రాష్ట్రపతి, గవర్నరు మొదల్నైన వారిపై దౌర్జన్యము చేయుట.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
124ఏ	రాజద్రోహము.	యావజ్జీవ కారావాసము మరియు జుర్మానా, లేక 3 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా లేక జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
125	భారత ప్రభుత్వముతో మైత్రీబంధము, లేక శాంతియుత సంబంధము కలిగియున్న ఏదేని ఆసియాలోనిదగు ఏదేని రాజ్యముతో యుద్ధమును చేయుట లేక అట్టి యుద్ధము చేయుటకు దుష్ప్రేరణ చేయుట.	యావజ్జీవ కారావాసము మరియు జుర్మానా లేక 7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా లేక జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
126	భారత ప్రభుత్వముతో మైత్రీబంధము, లేక శాంతియుత సంబంధము కలిగియున్న ఏదేని రాజ్యము యొక్క రాజ్యక్షేత్రములను కొల్ల గొట్టుట.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా మరియు ఆ ప్రత్యేక ఆస్తి సమపహరణ.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్య మైనది.	సెషను న్యాయస్థానము.
127	125వ మరియు 126వ పరిచ్ఛేదములలో పేర్కొనబడిన యుద్ధము, లేక కొల్లగొట్టుట ద్వారా పొందిన ఆస్తిని పుచ్చుకొనుట.	డిటో	డిటో	డిటో	డిటో
128	స్వచ్ఛందముగ పట్టికు సేవకుడు తన అభిరక్షలోనున్న రాజ్య ఖైదీని, లేక యుద్ధఖైదీని తప్పించుకొని పోనిచ్చుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
129	పట్టికు సేవకుడు నిర్లక్ష్యముతో, తన అభిరక్షలోనున్న రాజ్యఖైదీని, లేక యుద్ధఖైదీని తప్పించుకొని పోనిచ్చుట.	3 సంవత్సరముల సాధారణ కారావాసము మరియు జుర్మానా.	డిటో	జామీనుకు యోగ్య మైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
130	అట్టి ఖైదీ తప్పించుకొనిపోవుటకు తోడ్పడుట, అతనిని తప్పించుట లేక అతనికి ఆశ్రయమిచ్చుట, లేక అట్టి ఖైదీని తిరిగి పట్టుకొనుటను ప్రతిఘటించుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	జామీనుకు అయోగ్య మైనది.	సెషను న్యాయస్థానము.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
	అధ్యాయము 7 – సైన్యమునకు, నౌకాబలమునకు, వైమానికబలమునకు సంబంధించిన అపరాధములు.				
131	తిరుగుబాటుకు దుష్ప్రేరణచేయుట, లేక అధికారిగాని, సైనికునిగాని, నావికునిగాని లేక వైమానికునిగాని అతని రాజ్య నిష్ఠ లేక కర్తవ్యము నుండి విముఖుని చేయుటకు ప్రయత్నించుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	సెషను న్యాయస్థానము.
132	తిరుగుబాటుకు దుష్ప్రేరణచేయుట, తత్ఫలితముగ తిరుగుబాటు చేయబడినచో.	మరణదండన, లేక యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
133	పదవిని నిర్వహించుచున్నట్టి వై అధికారిపట్ల ఒక అధికారి, సైనికుడు, నావికుడు, లేక వైమానికుడు, దౌర్జన్యముచేయుటకు దుష్ప్రేరణ.	3 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
134	అట్టి దౌర్జన్యమునకు దుష్ప్రేరణ–దౌర్జన్యము చేయబడినచో.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
135	అధికారి, సైనికుడు, నావికుడు, లేక వైమానికుడు సేవనువిడిచి పారిపోవుటకు దుష్ప్రేరణ.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిట్టో	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
136	సేవను విడిచి పారిపోయినట్టి అధికారికి, సైనికునికి, నావికునికి, లేక వైమానికునికి ఆశ్రయమిచ్చుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను
137	సేవను విడిచి పారిపోయిన వ్యక్తి, వాణిజ్య జలయానమునై దాని మాస్టరు లేక దాని బాధ్యతగల వ్యక్తి నిర్లక్ష్యము వలన దాచబడి యుండుట.	500 రూపాయల జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	డిటో	డిటో
138	అధికారిచే, సైనికునిచే, నావికునిచే, లేక వైమానికునిచే అవిధేయతతో కూడిన కార్యము చేయబడుటకై దుష్ప్రేరణ–తత్పరిణామముగా అపరాధము చేయబడినచో	6 మాసముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమైనది.	డిటో	డిటో
140	సైనికుడు, నావికుడు, లేక వైమానికుడు ఉపయోగించెడు దుస్తులను, లేక ఏదేని టోకెనును తాను అట్టి సైనికుడు, నావికుడు, లేక వైమానికుడని విశ్వసింపజేయవలెనను ఉద్దేశ్యముతో ధరించుట, లేక పెట్టుకొనుట.	3 మాసముల కారావాసము, లేక 500 రూపాయల జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	డిటో
	అధ్యాయము 8 – ప్రజా ప్రశాంతికి భంగకరమగు అపరాధములు.				
143	శాసనవిరుద్ధ సమావేశమునకు చెందిన వ్యక్తియైయుండుట.	6 మాసముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
144	ఏదేని మారణాయుధమును ధరించి శాసన విరుద్ధ సమావేశములో చేరుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
145	చెదరిపోవలసినదని ఆజ్ఞాపింపబడినట్లు ఎరిగియుండియు శాసన విరుద్ధ సమావేశములో చేరుట లేక దానిని వీడకుండుట.	డిట్టో	డిట్టో	డిట్టో	డిట్టో
147	దొమ్మి.	డిట్టో	డిట్టో	డిట్టో	డిట్టో
148	మారణాయుధమును ధరించి దొమ్మిచేయుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిట్టో	డిట్టో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
149	శాసనవిరుద్ధ సమావేశమునకు చెందిన ఏ వ్యక్తిచేనైనను ఒక అపరాధము చేయబడినచో, అట్టి సమావేశమునకుచెందిన ప్రతి వ్యక్తియు ఆ అపరాధమును చేసినవాడు అగును.	ఆ అపరాధమునకు వలెనే	అపరాధము సంజ్ఞేయమైనదా లేక అసంజ్ఞేయమైనదా అను దాని ననుసరించి.	అపరాధము జామీనుకు యోగ్యమైనదా. లేక జామీనుకు అయోగ్యమైనదా అను దాని ననుసరించి.	అపరాధమును విచారణ జరుపదగిన న్యాయస్థానము.
150	శాసనవిరుద్ధ సమావేశములో పాల్గొనుటకు వ్యక్తులను కిరాయికి తెచ్చుట, కుదుర్చుట లేక నియోగించుట.	అట్టి సమావేశమునకుచెందిన వ్యక్తి వలెనే మరియు అట్టి సమావేశమునకు చెందినఎవరేని వ్యక్తిచే చేయబడిన ఏదేని అపరాధమునకువలెనే.	సంజ్ఞేయమైనది.	డిట్టో	డిట్టో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
151	ఐదుగురు లేక అంతకెక్కువ మంది వ్యక్తులు గల ఏదేని సమావేశము చెదరిపోవల్సినదని ఆజ్ఞాపింపబడిన పిమ్మట ఎరిగియుండియు అందులో చేరుట, లేక దానిని వీడకుండుట.	6 మాసముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
152	దొమ్మీ మొదలైన వాటిని ఆపుచి వేయునప్పుడు పట్టికు సేవకునిపై దౌర్జన్యముచేయుట, లేక అతనిని ఆటంకపరచుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
153	దొమ్మీ జరిగించు ఉద్దేశముతో బుద్ధిపూర్వముగా ప్రకోపింపజేయుట–దొమ్మీ జరిగినచో.	1 సంవత్సరము కారావాసము లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	ఏ మేజిస్ట్రేటైనను.
	దొమ్మీ జరగనిచో.	6 మాసముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
153ఏ.	వర్గముల మధ్య వైరభావమును పెంపొందించుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	జామీనుకు అయోగ్యమైనది.	డిటో
	ఆరాధన స్థలము మొదలగు చోట్ల వర్గముల మధ్య వైరభావమును పెంపొందించుట.	5 సంవత్సరముల కారావాసము, మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
153బీ	జాతీయసమైక్యతకు భంగకరమగు ఆరోపణలు, వక్కాణింపులు.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
	పబ్లికు ఆరాధన స్థలము మొదలగు చోట్ల చేయబడినచో.	5 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
154	భూమియొక్క సొంతదారు, లేక ఆక్రమణదారు దొమ్మీని గూర్చిన సమాచారము నివ్వక పోవుట మొదలగునవి.	1000 రూపాయల జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
155	ఎవరి మేలుకొరకు లేక ఎవరి తరఫున దొమ్మీ చేయబడినదో ఆ వ్యక్తి దానిని నివారించుటకు శాసనసమ్మత పద్ధతులన్నింటిని ఉపయోగించకుండుట.	జుర్మానా	డిటో	డిటో	డిటో
156	ఎవరి మేలుకొరకు దొమ్మీ చేయబడినదో ఆ సొంతదారు, లేక ఆక్రమణదారు యొక్క ఏజెంటు దానిని నివారించుటకు శాసనసమ్మత పద్ధతులన్నింటిని ఉపయోగించకుండుట.	డిటో	డిటో	డిటో	డిటో
157	శాసనవిరుద్ధ సమావేశము కొరకై కిరాయికి తేబడిన వ్యక్తులకు ఆశ్రయమిచ్చుట.	6 మాసముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	సంజ్ఞేయమైనది.	డిటో	డిటో
158	శాసనవిరుద్ధ సమావేశములో, లేక దొమ్మీలో పాల్గొనుటకు కిరాయికి తేబడుట.	డిటో	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
	లేక సాయుధుల్నెవోవుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమ్మెనది.	జామీనుకు యోగ్యమ్మెనది.	ఏ మేజిస్ట్రేట్చిన్నను.
160	జగడమాడుట.	1 మాసము కారావాసము, లేక 100 రూపాయల జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	డిటో
		అధ్యాయము 9 – పబ్లికు సేవకులుచేయు, లేక వారికి సంబంధించిన అపరాధములు.			
161	పబ్లికు సేవకుడ్నెయుండి లేక అగుదుననుకొనుచుండి ఒక అధికారిక కార్యము విషయమున శాసన విహిత ప్రతిమూల్యముగాక ఇతరమ్మెన పారితోషికమును తీసికొనుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమ్మెనది.	జామీనుకు అయోగ్యమ్మెనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
162	అవినీతికరమ్మెన లేక శాసనవిరుద్ధమ్మెన పద్ధతుల ద్వారా పబ్లికు సేవకునిపై పలుకుబడినుపయోగించుటకు పారితోషికమును తీసికొనుట.	డిటో	డిటో	డిటో	డిటో
163	పబ్లికు సేవకునిపై వ్యక్తికమ్మెన పలుకుబడిని వినియోగించుటకు పారితోషికమును తీసికొనుట.	1 సంవత్సరము సాధారణ కారావాసము లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
164	పబ్లికు సేవకుడు, తనను గూర్చి పై కడపటి రెండు పరిచ్ఛేదములలో నిర్వచింపబడిన అపరాధములకు దుష్ప్రేరణ చేయుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
165	పబ్లికు సేవకుడు తాను జరుపు చర్య, లేక కార్యకలాపముతో ప్రమేయము గల వ్యక్తినుండి, ప్రతిఫలము లేకుండ విలువగల వస్తువును పొందుట.	డిటో	డిటో	డిటో	డిటో
165ఏ	161వ పరిచ్ఛేదము, లేక 165వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపబడదగిన అపరాధముల దుష్ప్రేరణకు శిక్ష.	డిటో	డిటో	డిటో	డిటో
166	ఏ వ్యక్తికైనను హాని కలిగించు ఉద్దేశముతో పబ్లికు సేవకుడు శాసనాదేశమును పాటించకుండుట.	1 సంవత్సరము సాధారణ కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	డిటో
397	మరణము లేక దారుణ ఘాతకలిగించుటకైన ప్రయత్నముతో కూడిన దోపిడీ లేక బందిపోటు.	7 సంవత్సరముల కంటె తక్కువ కాని కఠిన కారావాసము.	డిటో	డిటో	డిటో
398	మారణాయుధమును ధరించియుండి దోపిడీలేక బందిపోటు చేయుటకు ప్రయత్నించుట.	డిటో	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
399	బందివోటు చేయుటక్కై సన్నాహము చేయుట.	10 సంవత్సరముల కఠిన కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమ్మైనది.	జామీనుకు అయోగ్యమ్మైనది.	సెషను న్యాయస్థానము.
400	పరిపాటిగా బందివోటుచేయుటక్కై జతగా కూడినట్టి వ్యక్తుల ముఠాకు చెందియుండుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కఠిన కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
401	పరిపాటిగా దొంగతనములు చేయుటక్కై జతగా కూడిన సంచార వ్యక్తుల ముఠాకు చెందియుండుట.	7 సంవత్సరముల కఠిన కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
402	బందివోటుచేయుటక్కై గుమిగూడిన ఐదుగురు లేక అంతకెక్కువమంది వ్యక్తులలో తానొకడ్కై యుండుట.	డిట్టో	డిట్టో	డిట్టో	సెషను న్యాయస్థానము.
403	చరాస్తిని నిజాయితీ లేకుండ దుర్వినియోగము చేయుట లేక నొంతమునకు ఉపయోగించుకొనుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమ్మైనది.	జామీనుకు యోగ్యమ్మైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
404	మరణ సమయమున ఆస్తి మృతవ్యక్తి స్వాధీనములో నున్నదనియు, అప్పటి నుండి దానికి శాసనరీత్యా హక్కుదార్నైన ఏ వ్యక్తి స్వాధీనము లోనికి రాలేదనియు ఎరిగియుండియు దానిని నిజాయితీ లేకుండ దుర్వినియోగము చేయుట.	3 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
405	మృతుడు నియోగించిన గుమాస్తా, లేక వ్యక్తిచే చేయబడినచో.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
406	అపరాధిక న్యాసభంగము.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	డిటో
407	వాహకుడు, రేవు గిడ్డంగిపాలకుడు మొదలగు వారిచే అపరాధిక న్యాసభంగము.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
408	గుమాస్తా, లేక సేవకునిచే అపరాధిక న్యాసభంగము.	డిటో	డిటో	డిటో	డిటో
409	పబ్లికు సేవకుడు లేక బ్యాంకరు, వ్యాపారస్థుడు లేక ఏజెంటు మొదలగు వారు చేయు అపరాధిక న్యాసభంగము.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
411	దొంగిలింపబడిన ఆస్తి అని ఎరిగియుండియు దానిని నిజాయితీ లేకుండ స్వీకరించుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	ఏ మేజిస్ట్రేటైనను.
412	దొంగిలింపబడిన ఆస్తిని అది బందిపోటుద్వారా పొందబడినదని ఎరిగియుండియు నిజాయితీ లేకుండ స్వీకరించుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కఠిన కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	సెషను న్యాయస్థానము.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
413	దొంగిలింపబడిన ఆస్తితోపరిపాటిగ వ్యాపారము చేయుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది	సెషను న్యాయస్థానము.
414	దొంగిలింపబడిన ఆస్తియని ఎరిగియుండియు దానిని దాచుటలో లేక వ్యయనము చేయుటలో సహాయపడుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	ఏ మేజిస్ట్రేటైనను.
417	దగాచేయుట.	1 సంవత్సరము కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	డిటో
418	శాసనరీత్యాగాని, శాసనబద్ధ కాంట్రాక్టు రీత్యాగాని అపరాధి ఎవరి హితమును కాపాడుటకు బాధ్యుడైయున్నాడో ఆ వ్యక్తిని దగా చేయుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	డిటో	డిటో	డిటో
419	ప్రతిరూపణము ద్వారా దగాచేయుట.	డిటో	సంజ్ఞేయమైనది.	డిటో	డిటో
420	దగాచేసి తద్వారా నిజాయితీ లేకుండా ఆస్తిని అందజేయించుట లేక విలువగల సెక్యూరిటీని రూపొందింపజేయించుట, మార్పించుట లేక నాశనము చేయించుట.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	జామీనుకు అయోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
421	ఋణదాతలకు పంచిపెట్టబడకుండ చేయుటకై ఆస్తి మొదలగు వాటిని కపటముతో తొలగించుట, లేక దాచుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
422	అపరాధికి రావలసిన ఋణము, లేక అభ్యర్థనను కపటముతో తన ఋణదాతలకు లభ్యము కాకుండునట్లు చేయుట.	డిటో	డిటో	డిటో	డిటో
423	ప్రతిఫలమును గురించి తప్పుడు కథనముగల బదిలీపత్రమును కపటముతో నిష్పాదించుట.	డిటో	డిటో	డిటో	డిటో
424	తనయొక్క, లేక ఎవరేని ఇతర వ్యక్తియొక్క ఆస్తిని కపటముతో తొలగించుట, లేక దాచుట లేక అట్లు చేయుటలో సహాయపడుట, లేక తాను వాక్కుదార్నెయున్న ఏదేని అభ్యర్థనన్నెనను లేక, క్లెయిమున్నెనను నిజాయితీ లేకుండ వదలుకొనుట.	డిటో	డిటో	డిటో	డిటో
426	దుశ్చేష్ట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	డిటో
427	దుశ్చేష్టచేసి, తద్వారా 50 రూపాయలు లేక అంతకు మించిన మొత్తము మేరకు చెరుపు కలిగించుట.	2 సంవత్సరముల కారవాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
428	10 రూపాయలు లేక అంతకు మించిన విలువ గల ఏదేని జంతువునుచంపుట, దానికి విషము పెట్టుట, దానిని వికలాంగపరచుట, లేక నిరుపయోగమైన దానిగా చేయుట ద్వారా చేసిన దుశ్చేష్ట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
429	ఎంతవిలువగలదైనను-ఏదేని ఏనుగును, ఒంటెను, గుర్రమును మొదలగు వాటినిగాని 50 రూపాయలు లేక అంతకు మించిన విలువగల ఏదేని ఇతర జంతువునుగాని చంపుట, దానికి విషము పెట్టుట, దానిని వికలాంగపరచుట లేక నిరుపయోగమైన దానిగా చేయుట ద్వారా చేసిన దుశ్చేష్ట.	5 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
430	వ్యవసాయ ప్రయోజనములు మొదలగు వాటికొరకగు నీటి సరఫరా తగ్గిపోవునట్లుచేయుట ద్వారా చేసిన దుశ్చేష్ట.	డిటో	డిటో	డిటో	డిటో
431	పబ్లికు రోడ్డుకు, వంతెనకు, నౌకాయానానుకూలమైన నదికి, లేక నౌకాయానానుకూలమైన జలమార్గమునకు హానికలిగించి దానిని ప్రయాణమునకుగాని ఆస్తి రవాణాకుగాని పనికిరానిదిగ లేకతక్కువ సురక్షితమైనదిగచేయుట ద్వారా చేసిన దుశ్చేష్ట.	డిటో	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
432	పబ్లికు మురుగు కాలువకు చెరువు కలుగు నట్లు దానిని జలమయము చేయుట ద్వారా గాని, అది పారకుండ అటంకపరచుట ద్వారా గాని చేసిన దుశ్చేష్ట.	5 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
433	దీపస్తంభమును లేక సముద్ర చిహ్నమును నాశనముచేయుట లేక కదిలించుట లేక తక్కువ ఉపయోగకరమైనదిగ చేయుట ద్వారా, లేక తప్పుడు దీపములను ప్రదర్శించుట ద్వారా చేసిన దుశ్చేష్ట.	7 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిట్టో	డిట్టో	డిట్టో
434	పబ్లికు ప్రాధికారిచే ఏర్పరచబడిన భూమి హద్దు-గుర్తును నాశనముచేయుట లేకకదిలించుట మొదలగునవి చేయుట ద్వారా చేసిన దుశ్చేష్ట.	1 సంవత్సరము కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	డిట్టో	ఏ మేజిస్ట్రేటైనను.
435	100 రూపాయలు, లేక అంతకు మించిన మొత్తముమేరకు లేక వ్యవసాయఫలసాయము విషయములో 10 రూపాయలు లేక అంతకు మించిన మొత్తము మేరకు చెరుపుకలుగజేయవలెనను ఉద్దేశముతో నిప్పు, లేక పేలుడు పదార్థము ద్వారా చేసిన దుశ్చేష్ట.	7 సంవత్సరముల కారావాసము, మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	డిట్టో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
436	ఇల్లు మొదలగువాటిని నాశనముచేయు ఉద్దేశముతో నిప్పు లేక పేలుడు పదార్థము ద్వారా చేసిన దుశ్చేష్ట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	సెషను న్యాయస్థానము.
437	డెక్కు ఉన్న జలయానమును, లేక ఇరువది టన్నుల భారపు జలయానమును నాశనము చేయు, లేక భద్రత లేనిదిగా చేయు ఉద్దేశముతో చేసిన దుశ్చేష్ట.	10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
438	పై పరిచ్ఛేదములో వివరింపబడినదుశ్చేష్టను నిప్పు లేక పేలుడు పదార్థము ద్వారా చేసినప్పుడు.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
439	దొంగతనము మొదలగునవిచేయు ఉద్దేశముతో జలయానమును దరితట్టినట్లు చేయుట	10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
440	మరణము, లేక ఘాత మొదలగు వాటిని కలిగింపుటకు సన్నాహము చేసిన పిమ్మట చేయబడిన దుశ్చేష్ట.	5 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
447	అపరాధిక అక్రమ ప్రవేశము.	3 మాసముల కారావాసము, లేక 500 రూపాయల జుర్మానా, లేక రెండును.	డిట్టో	డిట్టో	ఏ మేజిస్ట్రేటైనను.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
448	ఇంట అక్రమ ప్రవేశము చేయుట.	ఒక సంవత్సరము కారావాసము, లేక 1000 రూపాయల జుర్మానా లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
449	మరణదండనతో శిక్షింపదగు అపరాధమును చేయుటకుగాను ఇంట అక్రమ ప్రవేశము చేయుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కఠిన కారావాసము మరియు జుర్మానా.	డిటో	జామీనుకు అయోగ్యమైనది.	సెషను న్యాయస్థానము.
450	యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగు అపరాధమును చేయుటకు గాను ఇంట-అక్రమ ప్రవేశము చేయుట.	10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
451	కారావాసముతో శిక్షింపదగు అపరాధమును చేయుటకుగాను ఇంట-అక్రమ ప్రవేశము చేయుట.	2 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
	అపరాధము దొంగతనమగుచో.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	జామీనుకు అయోగ్యమైనది.	డిటో
452	ఘాత కలిగించుటకు, దౌర్జన్యము మొదలగు నవిచేయుటకు సన్నాహము చేసికొన్న పిమ్మట ఇంట-అక్రమ ప్రవేశము చేయుట.	డిటో	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
453	ఇంట-అక్రమ ప్రవేశము ప్రచ్ఛన్నముగ చేయుట, లేక ఇంటికి కన్నము వేయుట.	2 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేట్చేతనైనను.
454	కారావాసముతో శిక్షింపదగు అపరాధమును చేయుటకుగాను ఇంట-అక్రమ ప్రవేశము ప్రచ్ఛన్నముగ చేయుట లేక ఇంటికి కన్నము వేయుట.	3 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
	అపరాధము దొంగతనము అగుచో.	10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
455	ఘాత కలిగించుటకు, దౌర్జన్యము మొదలగు నవిచేయుటకు సన్నాహము చేసికొన్న పిమ్మట ఇంట-అక్రమ ప్రవేశము ప్రచ్ఛన్నముగ చేయుట, లేక ఇంటికి కన్నము వేయుట.	డిటో	డిటో	డిటో	డిటో
456	రాత్రిపూట ఇంట-అక్రమ ప్రవేశము ప్రచ్ఛన్నముగ చేయుట లేక ఇంటికి కన్నము వేయుట.	3 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	ఏ మేజిస్ట్రేటైనను.
457	కారావాసముతో శిక్షింపదగు అపరాధమును చేయుటకు గాను రాత్రిపూట ఇంట-అక్రమ ప్రవేశము ప్రచ్ఛన్నముగచేయుట లేక ఇంటికి కన్నము వేయుట.	5 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
	అపరాధము దొంగతనమగుచో.	14 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
458	ఘాతమొదలగు వాటిని కలుగజేయుటకు సన్నాహము చేసికొన్న పిమ్మట రాత్రిపూట ఇంట అక్రమ ప్రవేశము ప్రచ్ఛన్నముగచేయుట లేక ఇంటికి కన్నము వేయుట.	డిటో	డిటో	డిటో	డిటో
459	ఇంట-అక్రమప్రవేశము ప్రచ్ఛన్నముగ చేయుటలో గాని ఇంటికి కన్నము వేయుటలో గాని దారుణఘాత కలుగజేయుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	సెషను న్యాయస్థానము.
460	రాత్రిపూట ఇంటికి కన్నమువేయుటలో సంయుక్తముగా ప్రమేయముగల అనేకమంది వ్యక్తులలో ఒకరు మరణము, లేక దారుణ ఘాత కలుగజేయుట.	డిటో	డిటో	డిటో	డిటో
461	లోన ఆస్తిఉన్నదో్దె, లేక ఉన్నదని అనుకొనబడినదో్దె మూసియున్న ఏదేని పేటికను సిజాయితీలేకుండ పగుటగొట్టి తెరచుట లేక బంధనమును విప్పుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	ఏ మేజిస్ట్రేటైనను.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
462	లోన ఆస్తి ఉన్నదిన్నదని లేక ఉన్నదని అనుకొన బడినట్టిదని లేక ఉన్నదని అనుకొన బడినట్టిదని మూసియున్న ఏదేని పేటిక అప్పగింపబడియుండి దానిని కపటముతో తెరచుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
	అధ్యాయము 18 – దస్తావేజులకు, స్వామ్య చిహ్నములకు సంబంధించిన అపరాధములు.				
465	కూట రచన.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
466	పబ్లికుసేవకునిచే ఉంచబడు, న్యాయస్థానము యొక్క లేక జనన మరణముల రిజిస్ట్రారు మొదలగు వారి యొక్క రికార్డును కూటరచన చేయుట.	7 సంవత్సరముల కారావాసము, మరియు జుర్మానా.	డిటో	జామీనుకు అయోగ్యమైనది.	డిటో
467	విలువగల సెక్యూరిటీని గాని వీలునామాను గాని లేక ఏదేని విలువగల సెక్యూరిటీని రూపొందించుట, బదిలీచేయుట, లేక ఏదేని డబ్బు పుచ్చుకొనుట, మొదలగు వాటికొరకు ప్రాధికారమును గాని కూటరచనచేయుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
	ఆ విలువగల సెక్యూరిటీ కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రామిసరీ నోటు అగునో.	డిటో	సంజ్ఞేయమైనది.	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
468	దగాచేయు నిమిత్తము కూటరచన చేయుట.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్య మైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
469	ఎవరేని వ్యక్తికి అపఖ్యాతి కలిగించవలెనను ఉద్దేశముతో గాని అందు నిమిత్తమై ఉపయోగింపబడగలదని ఎరిగియుండి గాని కూటరచన చేయుట.	3 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	జామీనుకు యోగ్య మైనది.	డిటో
471	కూటరచితమైనదని తానుఎరిగియున్నట్టి దస్తావేజును అసలైనదానిగ ఉపయోగించుట.	అట్టి దస్తావేజును కూటరచన చేసినంత కగు శిక్ష.	డిటో	డిటో	డిటో
	కూటరచిత దస్తావేజు కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రామిసరీ నోటు అగుచో.	డిటో	డిటో	డిటో	డిటో
472	భారత శిక్షాస్మృతియొక్క 467వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు కూటరచనచేయు ఉద్దేశముతో మొహరు, ప్లేటు మొదలగు వాటిని తయారుచేయుట లేక నకిలీగా చేయుట, లేక అట్టి మొహరు, ప్లేటు మొదలగు వాటిని, అవి నకిలీవని ఎరిగియుండియు అట్టి ఉద్దేశముతో తన స్వాధీనములో ఉంచుకొనుట.	యావజ్జీవ కారావాసము, లేక 7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
473	భారత శిక్షాస్మృతియొక్క 467వ పరిచ్ఛేదము క్రింద కాక అన్యథా శిక్షింపదగు కూటరచన చేయు ఉద్దేశముతో మొహరు, ప్లేటు మొదలగు వాటిని తయారుచేయుట, లేక నకిలీగా చేయుట లేక అట్టి మొహరు ప్లేటు మొదలగు వాటిని అవి నకిలీవని ఎరిగియుండియు అట్టి ఉద్దేశముతో తన స్వాధీనములో ఉంచుకొనుట.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
474	దస్తావేజు కూటరచన చేయబడినదని ఎరిగియుండియు దానిని అసలైనదిగ ఉపయోగించు ఉద్దేశముతో దానిని స్వాధీనమునందుంచుకొనుట – ఆ దస్తావేజు భారత శిక్షాస్మృతియొక్క 466వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన రకపుదైనచో.	డిటో	డిటో	డిటో	డిటో
	ఆ దస్తావేజు భారత శిక్షాస్మృతియొక్క 467వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన రకపుదైనచో.	యావజ్జీవ కారావాసము, లేక 7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	డిటో	డిటో
475	భారత శిక్షాస్మృతి యొక్క 467వ పరిచ్ఛేదములో వివరింపబడినదస్తావేజులను అధిప్రమాణీకరించుటకొరకు ఉపయోగింపబడు ఆకృతిని లేక గుర్తును నకిలీగా చేయుట, లేక నకిలీ గుర్తు వేయబడిన సామగ్రిని స్వాధీనమునందుంచుకొనుట.	డిటో	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
475	భారత శిక్షాస్మృతి యొక్క 407వ పరిచ్ఛేదములో వివరింపబడినవి కాక ఇతరమైన దస్తావేజులను అధిప్రమాణీకరించుటకొరకు ఉపయోగింపబడు అకృతిని లేక గుర్తును నకిలీగా చేయుట లేక నకిలీ గుర్తువేయబడిన సామగ్రిని స్వాధీనమునందుంచుకొనుట.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
477	వీలునామా మొదలగువాటిని కపటముతో నాశనముచేయుట, లేక విరూపముచేయుట లేక నాశనము చేయుటకు, లేక విరూపము చేయుటకు ప్రయత్నించుట, లేక దాచుట.	యావజ్జీవ కారావాసము, లేక 7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిట్టో	డిట్టో	డిట్టో
477ఏ	లెక్కలను తారుమారు చేయుట.	7 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	డిట్టో	జామీనుకు యోగ్యమైనది.	డిట్టో
482	ఏ వ్యక్తినైనను మోసగించు, లేక అతనికి హానికలిగించు ఉద్దేశముతో తప్పుడు స్వామ్య చిహ్నమును ఉపయోగించుట.	1 సంవత్సరము కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిట్టో	డిట్టో	ఏ మేజిస్ట్రేటైనను.
483	దెబ్బ, లేక హాని కలిగించు ఉద్దేశముతో వేరొకరు ఉపయోగించు స్వామ్య చిహ్నమును నకిలీగా చేయుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిట్టో	డిట్టో	డిట్టో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
484	పబ్లికుసేవకుడు ఉపయోగించు స్వామ్య చిహ్నమును, లేక ఏదేని అన్యయొక్క నిర్మాణము, నాణ్యత మొదలగువాటిని సూచించుటకై అతడు ఉపయోగించు ఏదేని చిహ్నమును నకిలీగా చేయుట.	3 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
485	ఏదేని పబ్లికు, లేక ప్రైవేటు స్వామ్య చిహ్నమును నకిలీగా చేయుటకై ఏదేని అచ్చుదిమ్మె, ప్లేటు లేక ఇతర ఉపకరణమును కపటముతో తయారుచేయుట, లేక స్వాధీనమునందుంచుకొనుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	డిట్టో	డిట్టో	డిట్టో
486	నకిలీ స్వామ్య చిహ్నముగల సరుకులను ఎరిగియుండియు విక్రయించుట.	1 సంవత్సరము కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	డిట్టో	డిట్టో	ఏ మేజిస్ట్రేటైనను.
487	సరుకులతో నింపియున్న ఏదేని బంగీ, లేక పేటికపై అందులోలేని సరుకులు ఉన్నట్లు మొదలగు వాటిని విశ్వసింపజేయు ఉద్దేశముతో కపటముతో తప్పుడు చిహ్నమును వేయుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిట్టో	డిట్టో	డిట్టో
488	అట్టి తప్పుడుచిహ్నమును దేనినైనను ఉపయోగించుట.	డిట్టో	డిట్టో	డిట్టో	డిట్టో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
489	హానికలుగజేయు ఉద్దేశముతో స్వామ్య చిహ్నమును తొలగించుట, నాశనము చేయుట లేక వికృపము చేయుట.	1 సంవత్సరము కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
489ఏ.	కరెన్సీ నోట్లను, లేక బ్యాంకు నోట్లను నకిలీగాచేయుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	సెషను న్యాయస్థానము.
489బీ.	కూటరచితమైన లేక నకిలీవైన కరెన్సీనోట్లను లేక బ్యాంకు నోట్లను అసలైనవిగా ఉపయోగించుట.	డిటో	డిటో	డిటో	డిటో
489సీ.	కూటరచితమైన లేక నకిలీవైన కరెన్సీనోట్లను లేక బ్యాంకునోట్లను స్వాధీనమునందుంచుకొనుట.	7 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	జామీనుకు యోగ్యమైనది.	డిటో
489డీ.	కరెన్సీ నోట్లను, లేక బ్యాంకునోట్లను కూటరచన చేయుటకై, లేక నకిలీగా చేయుటకై యంత్ర పరికరమును, ఉపకరణమును లేక సామగ్రిని తయారుచేయుట, లేక స్వాధీనమునందుంచుకొనుట.	యావజ్జీవ కారావాసము, లేక 10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	జామీనుకు అయోగ్యమైనది.	డిటో
489ఈ.	కరెన్సీ నోట్లను, లేక బ్యాంకునోట్లను పోలియుండు దస్తావేజులను రూపొందించుట లేక ఉపయోగించుట.	100 రూపాయల జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
490	ముద్రాపకుని పేరు మరియు చిరునామా వెల్లడించుటకు నిరాకరించిన మీదట.	200 రూపాయల జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్య మైనది.	ఏ మేజిస్ట్రేట్చేనను.
	అధ్యాయము 19 – సేవా కాంట్రాక్టుల ఆపరాధిక భంగము.				
491	లేఖ్యాయము వలన, మతిస్థిమితము లేనందు వలన లేక రోగము వలన నిస్సహాయుడైన వ్యక్తికి పరిచర్యచేయుటకు, లేక అవసరము లను సమకూర్చుటకు బర్తుడైయుండిస్వచ్ఛంద ముగ అట్లు చేయకుండుట.	3 మాసముల కారావాసము, లేక 200 రూపాయల జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్య మైనది.	ఏ మేజిస్ట్రేట్చేనను.
	అధ్యాయము 20 – వివాహమునకు సంబంధించిన అపరాధములు.				
493	ఒక పురుషుడు తాను శాసనసమ్మతముగా వివాహమాడని స్త్రీని, తనతో ఆమెకు శాసన సమ్మతముగ వివాహమైనట్లు మోసముతో విశ్వసింపజేసి ఆ విశ్వాసముతో తనతో కాపు రము చేయునట్లు చేయుట.	10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్య మైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
494	భర్త జీవించియుండగా భార్యగాని భార్య జీవించియుండగా భర్తగాని మరల వివాహమాడుట.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
495	ఏ వ్యక్తితో తరువాతి వివాహము జరిగినదో ఆ వ్యక్తికి పూర్వ వివాహ విషయమును తెలియకుండ కప్పిపుచ్చి పెళ్ళి అపరాధము చేయుట.	10 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
496	ఒక వ్యక్తి కపట ఉద్దేశముతో వివాహ సంస్కారమును-తద్వారా తనకు శాసనసమ్మత మగు వివాహము జరుగుటలేదని ఎరిగియుండియు-జరిపించుకొనుట.	7 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో
497	వ్యభిచారము.	5 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	డిటో
498	వివాహిత స్త్రీని అపరాధిక ఉద్దేశముతో అశ చూపి రప్పించుకొనుట, లేక తీసికొనివెళ్లుట లేక నిరోధములో ఉంచుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	ఏ మేజిస్ట్రేటైనను.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
		అధ్యాయము 20వ – భర్తయొక్క లేక అతని బంధువులయొక్క క్రూర ప్రవర్తన.			
498వ. వివాహిత స్త్రీపట్ల నందుకు శిక్ష.	క్రూరముగా ప్రవర్తించి	3 సంవత్సరముల కారావాసము లేక జుర్మానా.	ఆ అపరాధమువలన వ్యథితు రాలైన వ్యక్తి, లేక రక్త సంబంధము వలన గాని వివాహము వలనగాని దత్తతవలన గాని ఆమెకు బంధువైన ఎవరేని వ్యక్తిగాని లేక అట్టి బంధువు ఎవరునూ లేనివో రాజ్యప్రభుత్వము ఈ విషయమున అధిసూచించునట్టి తరగతికి లేక వర్గమునకుచెందిన ఎవరేని పబ్లికు సేవకుడు అపరాధము చేయబడుటకు సంబంధించిన సమాచారమును పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికిఇచ్చినచో సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
		అధ్యాయము 21 – పరువు నష్టము.			
500	పబ్లికు కృత్యముల నిర్వహణలో రాష్ట్రపతి, లేక ఉపరాష్ట్రపతి, లేక రాజ్య గవర్నరు లేక సంఘ రాజ్యక్షేత్ర పాలకుని, లేక మంత్రి యొక్క నడవడి విషయమున అతనికి పరువు నష్టము కలిగించుట–పబ్లికు ప్లీడర్యాటరుచే చేయబడిన ఫిర్యాదుపై తేబడినదైనప్పుడు.	2 సంవత్సరముల సాధారణ కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	సెషను న్యాయస్థానము.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
	ఏదేని ఇతర సందర్భములో పరువు నష్టము.	2 సంవత్సరముల సాధారణ కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
501(ఏ)	పబ్లికు కృత్యముల నిర్వహణలో రాష్ట్రపతి, లేక ఉపరాష్ట్రపతి లేక రాజ్య గవర్నరు లేక సంఘ రాజ్యక్షేత్ర పాలకుని లేక మంత్రియొక్క నడవడి విషయమున అతనికి పరువు నష్టమును కలిగించునదని ఎరిగియున్న విషయమును ముద్రించుట, లేక నగిషీచెక్కుట – పబ్లికు ప్రాసిక్యూటరుచే చేయబడినఫిర్యాదుపై తేబడినదైనప్పుడు.	2 సంవత్సరముల సాధారణ కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిట్టో	డిట్టో	సెషను న్యాయస్థానము.
(బీ)	ఏదేని ఇతర సందర్భములో పరువునష్టమును కలిగించునదని ఎరిగియున్న విషయమును ముద్రించుట, లేక నగిషీచెక్కుట.	డిట్టో	డిట్టో	డిట్టో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
502(ఏ)	ముద్రింపబడిన, లేక నగిషీ చెక్కబడిన వస్తువును అందు, పబ్లికుకృత్యముల నిర్వహణలో రాష్ట్రపతి లేక ఉపరాష్ట్రపతి లేక రాజ్య గవర్నరు, లేక సంఘ రాజ్యక్షేత్ర పాలకుని లేక మంత్రియొక్క నడవడి విషయమున అతనికి పరువు నష్టమునుకలిగించు విషయమున్నదని ఎరిగియుండియు, విక్రయించుట – పబ్లికు ప్రాసిక్యూటరుచే చేయబడినఫిర్యాదుపై తేబడినదైనప్పుడు.	డిట్టో	డిట్టో	డిట్టో	సెషను న్యాయస్థానము.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
(బీ)	ఏదేని ఇతర సందర్భములో ముద్రించబడిన, లేక నగిషీ చెక్కబడిన వస్తువును అందు. పరువునష్టమును కలిగించు విషయమున్నదని ఎరిగియుండియు విక్రయించుట.	2 సంవత్సరముల సాధారణ కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	మొదటి తరగతి మేజిస్ట్రేటు.

అధ్యాయము 22 – ఆపరాధికమైన బెదిరింపు, అవమానము మరియు చీకాకు.

504	శాంతిభంగమును కలిగించవలెనను ఉద్దేశముతో అవమానించుట.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.
505	తిరుగుబాటును, లేక ప్రజాప్రశాంతికి భంగకరమగు అపరాధమును చేయించు ఉద్దేశములో తప్పుడు ప్రకటన, వదంతి మొదలగు వాటిని ప్రచారములో పెట్టుట.	3 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	జామీనుకు అయోగ్యమైనది.	డిటో
	భిన్న వర్గముల మధ్య వైరభావమును, ద్వేషభావమును లేక వైమనస్యభావమును సృష్టించు ఉద్దేశముతో తప్పుడు ప్రకటనచేయుట, వదంతి కల్పించుట మొదలగునవి.	డిటో	సంజ్ఞేయమైనది.	డిటో	డిటో
	వైరభావమును, ద్వేషభావమును లేక వైమనస్యభావమును సృష్టించు ఉద్దేశముతో ఆరాధనా స్థలము మొదలగు వాటిలో తప్పుడు ప్రకటన చేయుట, వదంతి కల్పించుట మొదలగునవి.	5 సంవత్సరముల కారావాసము మరియు జుర్మానా.	డిటో	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)
506	అపరాధికమ్మెన జడిపింపు.	2 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమ్మెనది.	బామీనుకు యోగ్యమ్మెనది.	ఏ మేజిస్ట్రేట్టినను.
	మరణము లేక దారుణమ్మెన ఘాత మొదలగు వాటిని కలిగింతునని బెదిరింపుట.	7 సంవత్సరముల కారావాసము, లేక జుర్మానా లేక రెండును.	డిటో	డిటో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
507	పేరుదాచి చేసిన సంసూచన ద్వారాగాని, బెదిరింపు ఎవ్వటి నుండి వచ్చినదో తెలియనీయకుండ ముందు జాగ్రత్త తీసికొనిగాని అపరాధికముగ జడిపింపుట.	మ్రె పరిచ్ఛేదము క్రింది శిక్షకు అదనముగ 2 సంవత్సరముల కారావాసము.	డిటో	డిటో	డిటో
508	ద్వేషాగ్రహమునకు గురిచేయబడుదువని ఒక వ్యక్తిని విశ్వసింపనట్లు చేసి జరిపించు కార్యము.	1 సంవత్సరము కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	డిటో	డిటో	ఏ మేజిస్ట్రేట్టినను.
509	స్త్రీకినిగ్రహము కలిగించు ఉద్దేశముతో ఏదేని మాటను పలుకుట, లేక ఏదేని స్మగచేయుట మొదలగునవి.	1 సంవత్సరము సాధారణ కారావాసము, లేక జుర్మానా, లేక రెండును.	సంజ్ఞేయమ్మెనది.	డిటో	డిటో
510	త్యాగుడు మత్తులో పబ్లికు స్థలము మొదలగు వాటిలో ప్రవేశించి ఏ వ్యక్తిక్కెనను దీకాకు కలిగింపుట.	24 గంటల సాధారణ కారావాసము, లేక 10 రూపాయల జుర్మానా, లేక రెండును.	అసంజ్ఞేయమ్మెనది.	డిటో	డిటో

(1)	(2)	(3)	(4)	(5)	(6)

అధ్యాయము 23 – అపరాధములను చేయుటకై ప్రయత్నములు.

511	యావజ్జీవ కారావాసముతో గాని, కారావాసముతోగాని శిక్షింపదగు అపరాధములను చేయుటకు ప్రయత్నించి, అట్టి ప్రయత్నములో ఆ అపరాధమునకు చేరువగు ఏదేని కార్యమును చేయుట.	యావజ్జీవ కారావాసము, లేక అపరాధమునకు నిబంధనాను సారముగల దీర్ఘతమ కాలావధి కారావాసములో సగమునకుమించని కారావాసము లేక జుర్మానా లేక రెండును.	అపరాధము సంజ్ఞేయమైనదా లేక అసంజ్ఞేయమైనదా అను దాని ననుసరించి.	అపరాధి ప్రయత్నించిన అపరాధము జామీనుకు యోగ్యమైనదా కాదా అను దాని ననుసరించి.	చేయుటకై ప్రయత్నింపబడిన అపరాధము ఏ న్యాయస్థానముచే విచారణ చేయబడవచ్చునో ఆ న్యాయస్థానము.

II– ఇతర శాసనములకు విరుద్ధమగు అపరాధముల వర్గీకరణ.

అపరాధము	సంజ్ఞేయమైనదా లేక అసంజ్ఞేయమైనదా	జామీనుకు యోగ్యమైనదా లేక జామీనుకు అయోగ్యమైనదా	ఏ న్యాయస్థానముచే విచారణ చేయబడవచ్చును.
మరణదండన, యావజ్జీవ కారావాసము లేక 7 సంవత్సరములకు మించిన కారావాసముతో శిక్షింపదగిన దైనచో.	సంజ్ఞేయమైనది.	జామీనుకు అయోగ్యమైనది.	సెషను న్యాయస్థానము.
3 సంవత్సరములు మరియు అంతకు మించిన, కాని 7 సంవత్సరములకుమించని కారావాసముతో శిక్షింపదగినదైనచో.	డిట్టో	డిట్టో	మొదటి తరగతి మేజిస్ట్రేటు.
3 సంవత్సరముల కంటె తక్కువ కారావాసముతో లేక జుర్మానాతో మాత్రమే శిక్షింపదగినదైనచో.	అసంజ్ఞేయమైనది.	జామీనుకు యోగ్యమైనది.	ఏ మేజిస్ట్రేటైనను.

రెండవ అనుసూచి

(476వ పరిచ్ఛేదమును చూడండి)

ప్రరూపము సంఖ్య 1.

నిందితునికి సమను.

(61వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు (నిందితుని పేరు)

..... కు (చిరునామా)

నోట్సన ..... (ఆరోపించిన అపరాధమును కుప్తముగా వివరించవలెను) అపరాధము ఆరోపించబడినదిగావున, ఆ ఆరోపణకు జవాబు చెప్పుటకై నీవు హాజరు కావలసియున్నందున, స్వయముగ (లేక సందర్భానుసారముగ ప్లీడరు ద్వారా), ... (మేజిస్ట్రేటు) సమక్షమున ..... తేదీన హాజరుకావలెనని నిన్ను ఇందు మూలముగ కోరడమైనది. దీనిని తప్పక పాటించవలెను.

తేదీ: .....

(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 2.

అరెస్టు వారంటు.

(70వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు

(వారంటును అమలుపరచవలసిన వ్యక్తి పేరు/వ్యక్తుల పేర్లు, మరియు అతని పదవీ నామము/వారి పదవీనామములు)

.....(నిందితుని పేరు, చిరునామా) అనునతనిపై ..... (అపరాధమును వివరించవలెను) అపరాధము ఆరోపించబడియున్నది కావున, సదరు ..... అనునతనిని అరెస్టుచేసి నా సమక్షమున హాజరుపరచవలసినదని ఇందుమూలముగ నిన్ను ఆదేశించడమైనది, దీనిని తప్పక పాటించవలెను.

తేదీ: .....

(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

(71వ పరిచ్ఛేదము చూడండి)

ఈ వారంటుపై ఈ క్రింది విధముగ పీటీ వ్రాయవచ్చును:-

సదరు ..... అనునతడు, ... తేదీన నా సమక్షమున హాజరగుటకును, నాచే అన్యథా ఆదేశించబడువరకు అట్లు హాజరగుచూ ఉండుటకును ..... రూపాయల మొత్తమునకు ఒక జామీనుదారుతో (లేక ఒక్కొక్కరు ..... రూపాయల మొత్తమునకు ఇరువురు జామీనుదారులతో,) ..... రూపాయల మొత్తమునకు స్వయముగ జామీనునిచ్చినచో అతనిని విడుదల చేయవచ్చును.

తేదీ: .....

(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 3.

వారంటు క్రింద అరెస్టుచేయబడిన తరువాత బాండు మరియు జామీను బాండు.

(81వ పరిచ్ఛేదమును చూడండి)

..... (పేరు, చిరునామా) అను నేను ..... ఆరోపణకు జవాబు చెప్పుటక్కై నన్ను తప్పనిసరిగా హాజరగునట్లు చేయుటక్కై జారీ చేయబడిన వారంటు క్రింద ..... యొక్క తీర్పు మేరకేస్తోటు (లేక సందర్భానుసారముగ) ..... సమక్షమునకు తీసుకొని రాబడినవాడన్నై సదరు ఆరోపణకు జవాబు చెప్పుటకై ..... యొక్క న్యాయస్థానములో ..... తేదీన హాజరగుటకును, ఆ న్యాయస్థానము అన్యథా ఆదేశించునంతవరకు, అట్లు హాజరగుచు ఉండుటకును ఇందుమూలముగ నేను బద్ధుడ నగుచున్నాను; ఇందుకు నేను తప్పినచో, ... రూపాయల మొత్తమును ప్రభుత్వమునకు ఇచ్చుకొనుటకు బద్ధుడనగుచున్నాను.

తేదీ: .....

(సంతకము)

పైన పేర్కొనబడిన ..... (పేరు, చిరునామా) అనునతడు ఏ ఆరోపణపై అరెస్టు అయినాడో ఆ ఆరోపణకు జవాబు చెప్పుటక్కై ..... యొక్క న్యాయస్థాన సమక్షమున రాతోవు ..... తేదీన హాజరగుననియు, న్యాయస్థానము అన్యథా ఆదేశించునంత వరకు, అట్లు హాజరగును ఉండుననియు, అందుక్కై అతనికి నేను జామీనుదారుడననియు ఇందు మూలముగ తెలియజేయుచున్నాను. అతడు అందుకు తప్పినచో, నేను ..... రూపాయల మొత్తమును ప్రభుత్వమునకు ఇచ్చుకొనుటకు బద్ధుడనగుచున్నాను.

తేదీ: .....

(సంతకము)

ప్రరూపము సంఖ్య 4.

నిందితుడు హాజరుకావలెనని అధిపత్యానము.

(82వ పరిచ్ఛేదమును చూడండి)

..... (పేరు, వివరము మరియు చిరునామా) అనునతడు భారత శిక్షాస్మృతి యొక్క ..... వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగిన ..... అపరాధమును చేసినాడని, (లేక చేసినట్లు అనుమానింపబడుచున్నాడని) నా సమక్షమున ఫిర్యాదు చేయబడినందునను, అందు మీదట జారీచేయబడిన అరెస్టు వారంటు సదరు ..... (పేరు) అను వాని జాడతెలియకపోవుటని వాపసు అయినందునను, మరియు సదరు (పేరు) ..... అనునతడు పరారు అయినాడని, (లేక సదరు వారంటు తామీలు కాకుండ తప్పించుకొనుటకు దాగియున్నాడని) నాకు రూఢిగా నిరూపింపబడి నందునను;

సదరు ..... (పేరు, చిరునామా) అనునతడు సదరు ఫిర్యాదుకు జవాబుచెప్పుటక్కై ..... (స్థలము) నందు ..... తేదీన ఈ న్యాయస్థాన సమక్షమున, (లేక, నా సమక్షమున) హాజరుకావలెనని ఇందు మూలముగా అధిపత్యానించుచున్నాను.

తేదీ: .....

(న్యాయస్థానపు ముద్ర)

(సంతకము)

ప్రరూపము సంఖ్య 5.

సాక్షి హాజరుకావలెనని అధిప్రఖ్యానము.

(82, 87 మరియు 90వ పరిచ్ఛేదములను చూడండి)

..... (పేరు, వివరము మరియు విరునామా) అనునతడు ..... (అపరాధమును కుస్పష్టముగా పేర్కొనునది) చేసినాడని, (లేక చేసినట్లు అనుమానింపబడుచున్నాడని) నా సమక్షమున ఫిర్యాదు చేయబడినందునను, సదరు ఫిర్యాదును గూర్చిన విషయమునకు సంబంధించి సాక్ష్యమునిమ్మనుటకై ఈ న్యాయస్థాన సమక్షమున (సాక్షి యొక్క పేరు, వివరము మరియు విరునామా) అనునతనిని కపునిసరిగా హాజరగునట్లు చేయుటకై వారంటు జారీచేయబడియుండినందునను; మరియు సదరు ..... (సాక్షిపేరు) పై తామీలు చేయుటకు సాధ్యముకాదేనని సదరు వారంటు వాపసు అయినందునను, మరియు అతడు పరారు అయినాడని, (లేక సదరు వారంటు తామీలు కాకుండ తప్పించుకొనుటకు దాగియున్నాడని) నాకు రూఢిగా నిరూపింపబడినందునను;

సదరు ..... (పేరు) అనునతడు ఫిర్యాదు చేయబడిన అపరాధమునకు సంబంధించి సాక్ష్యమునిమ్మనుటకై ..... (స్థలము) నందు ..... యొక్క న్యాయస్థానము సమక్షమున రాదోవు ..... తేదీన ..... గంటలకు హాజరు కావలెనని ఇందుమూలముగ అధిప్రఖ్యానించడ మైనది.

తేదీ: .....

(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 6.

సాక్షి తప్పని సరిగా హాజరగునట్లు చేయుటకై ఒక ఉత్తరువు.

(81వ పరిచ్ఛేదము చూడండి)

..... కో ఉన్న పోలీసు స్టేషను బాధ్యతగల అధికారికి.

ఈ న్యాయస్థాన సమక్షమున సదరమున్న ఒక ఫిర్యాదు కేసుకు సంబంధించి సాక్ష్యమునిమ్మనుటకై (పేరు, వివరము మరియు విరునామా) అనునతనిని తప్పని సరిగా హాజరగునట్లు చేయుటకై సముచితముగ వారంటు జారీచేయబడియుండి, అతనిపై తామీలు-చేయుటకు సాధ్యముకాలేదని సదరు వారంటు వాపసు అయినందునను; మరియు అతడు పరారు అయినాడని, (లేక సదరు వారంటు తామీలు కాకుండ తప్పించుకొనుటకై దాగియున్నాడని) నాకు రూఢిగా నిరూపింపబడినందునను; మరియు ఆ మీదట ఒక అధిప్రఖ్యానము, అందులో పేర్కొనబడిన సమయమున మరియు స్థలమున హాజరై సాక్ష్యము నీయవలసినదని సదరు ..... అనునతనిని కోరుము సముచితముగ జారీచేయబడి ప్రమరింపబడియుండినందునను, లేక జారీచేయ బడుము ప్రమరింపబడుచున్నందునను;

..... చెందినదై ..... జిల్లాలోగం వరాస్తిని ..... రూపాయల విలువమేరకు, అభిగ్రహణము ద్వారా జప్తు చేయుటకును ఈ న్యాయస్థానము నుండి తదుపరి ఉత్తరువు వచ్చువరకు ఆ ఆస్తిని జప్తు క్రింద

వశమునెందుంచుకొనుటకును. ఈ వారంటును అమలుపరిచిన రీతిని ధ్రువీకరించు పిటీ వ్రాతతో వాపసుచేయుటకును ఇందుమూలముగ నీకు ప్రాధికారమునిచ్చి, అట్లు చేయ వలసినదిగా నిన్ను కోరడమ్మినది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర)

(సంతకము)

ప్రరూపము సంఖ్య 7.

నిందితుణ్ణి తప్పనిసరిగా హాజరగునట్లు చేయుటకై జప్తు ఉత్తరువు.

(83వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు

(వారంటును అమలుపరిచవలసిన వ్యక్తి పేరు/వ్యక్తుల పేరులు, మరియు అతని పదవీ నామము/వారి పదవీనామములు)

..... (పేరు, వివరము మరియు వీరునామా) అనునతడు భారత శిక్షాస్మృతి యొక్క ..... వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగిన ..... అపరాధమును చేసినాడని, (లేక చేసినట్లు అనుమానింపబడుచున్నాడని) నా సమక్షమున ఫిర్యాదు చేయబడినందునను, అట్టి మీదట జారీచేయబడిన అరెస్టు వారంటు సదరు ..... (పేరు) అనునతని జాడ తెలియరాలేదని హాపసు అయినందునను; మరియు సదరు ..... (పేరు) అనునతడు పరారు అయినాడని (లేక సదరు వారంటు తామీలు కాకుండ తప్పించుకొనుటకు దాగియున్నాడని) నాకు రూఢిగా నిరూపింపబడినందునను, మరియు ఆ మీదట సదరు ..... అనునతనిని సదరు ఆరోపణకు జవాబు నిచ్చుటకై ..... దినముల లోపల హాజరు కావలసినదని అధిప్రఖ్యానము సముచితముగ జారీచేయబడి ప్రకటింపబడినందునను, లేక జారీచేయబడుము ప్రకటింపబడు మున్నందునను; మరియు సదరు ..... (పేరు) అనునతని స్వాధీనములో ప్రభుత్వమునకు శిస్తు వెల్లించెడి భూమికానట్టి ఈ క్రింది ఆస్తి అనగా ..... (ఫలాని ఆస్తి) ..... జిల్లాలోని ..... గ్రామము (లేక పట్టణము) నందున్నందున దానిని జప్తుచేయుటకై ఉత్తరువు చేయబడియుండినందునను;

83వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (2)లోని, ఖండము (ఏ)లోగాని, ఖండము (సీ)లోగాని ఆ *రెండింటిలోగాని నిర్దిష్టమైన రీతిలో సదరు ఆస్తిని జప్తు చేయుటకును, ఈ న్యాయస్థానము నుండి తదుపరి ఉత్తరువు వచ్చువరకు దానిని జప్తు క్రింద వశము నందుంచుకొనుటకును, ఈ వారంటును అమలుపరచిన రీతిని ధ్రువీకరించు పిటీ వ్రాతతో వాపసు చేయుటకును ఇందుమూలముగా నిన్ను కోరడమ్మినది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర)

(సంతకము)

---

*జప్తు చేయవలసిన ఆస్తి స్వభావమునుబట్టి వర్తించని దానిని కొట్టివేయండి.

ప్రరూపము సంఖ్య 8.

జప్తుచేయుటకై జిల్లా మేజిస్ట్రేటుకు లేక కలెక్టరుకు ప్రాధికారమునిమ్ము ఉత్తరువు.

(83వ పరిచ్ఛేదమును చూడండి)

..... జిల్లా మేజిస్ట్రేటు/జిల్లా కలెక్టరు గారికి,

..... (పేరు, వివరము మరియు చిరునామా) అనునతడు భారత శిక్షాస్మృతి యొక్క ..... వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగిన ..... అపరాధమును చేసినాడని, (లేక చేసినట్లు అనుమానింపబడుచున్నాడని) నా సమక్షమున ఫిర్యాదు చేయబడినందునను, అట్టి మీదట జారీచేయబడిన అరెస్టు వారంటు సదరు ..... (పేరు) అనునతని జాడ తెలియరాలేదని వాపసు అయినందునను, మరియు సదరు ..... (పేరు) అనునతడు పరారు అయినాడని (లేక సదరు వారంటు తామీలు కాకుండ తప్పించుకొనుటకు దాగియున్నాడని) నాకు రూఢిగా నిరూపింపబడినందునను; మరియు ఆ మీదట సదరు ..... అనునతనిని సదరు ఆరోపణకు జవాబు నిచ్చుటకై ..... దినముల లోపల హాజరు కావలసినదని అధిప్రఖ్యానము సముచితముగ జారీచేయబడి ప్రచురింపబడినందునను, లేక జారీచేయబడుచు ప్రచురింపబడుచున్నందునను; మరియు సదరు ..... (పేరు) అనునతని స్వాధీనములో ప్రభుత్వమునకు శిస్తు చెల్లించెడి భూమి ..... జిల్లా లోని ..... గ్రామము (లేక పట్టణము) నందు ఉన్నందునను;

83వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (4)లోగాని ఖండము (ఏ)లోగాని, ఖండము (సీ)లోగాని ఆ *రెండింటిలోగాని నిర్దిష్టమైన రీతిలో సదరు భూమిని జప్తు చేయించుటకును, ఈ న్యాయస్థానము నుండి తదుపరి ఉత్తరువు వచ్చువరకు దానిని జప్తు క్రింద వశమునందుంచుకొనుటకును, ఈ ఉత్తరువు ననుసరించి మీరు చేసిన దానిని జాప్యము లేకుండ ధ్రువీకరించుటకును ఇందుమూలముగ మీకు ప్రాధికారము నిచ్చి, అట్లు చేయవలసినదిగా మిమ్ము కోరడమైనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

---

*అక్కరలేని దానిని కొట్టివేయండి.

ప్రరూపము సంఖ్య 9.

సాక్షిని తీసికొనివచ్చుటకు మొదటిసారి వారంటు.

(87వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు

(వారంటును అమలుపరచవలసిన పోలీసు అధికారి, లేక ఇతర వ్యక్తి పేరు/వ్యక్తుల పేర్లు మరియు అతని పదవీనామము/వారి పదవీనామములు)

..... (చిరునామా)లోని .....

(నిందితుని పేరు, వివరము) అనునతడు ..... (అపరాధమును కుప్తముగా వివరించవలెను) అపరాధమునుచేసినాడని (లేక చేసినట్లు అనుమానింపబడుచున్నాడని) నా సమక్షమున ఫిర్యాదు చేయబడినందునను, ...
(సాక్షియొక్క పేరు మరియు వివరము) అనునతడు, సదరు ఫిర్యాదుకు సంబంధించిన

సాక్ష్యమును ఈయగలడని తోచుచున్నందునను; మరియు తప్పనిసరిగా హాజరగునట్లు చేసిననే తప్ప అతడు సదరు ఫిర్యాదు ఆకర్షన సమయమున సాక్షిగ హాజరుకాడని విశ్వసించుటకు నాకు పరియ్నాయము, వాస్తవమైయు కారణమున్నందునను.

సదరు ..... (సాక్షియొక్క పేరు) అనునతనిని అరెస్టుచేసి, ఫిర్యాదు చేయబడిన అపరాధమును గూర్చి సాక్ష్యమునిచ్చుటకై అతనిని .....: ..... తేదీన ఈ న్యాయస్థాన సమక్షమునకు తీసికొనివచ్చుటకు ఇందుమూలముగ నీకు ప్రాధికారమునిచ్చి అట్లు చేయవలసినదిగా నిన్ను కోరడమైనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 10.

ప్రత్యేక అపరాధమును గూర్చిన సమాచారమందిన పిదప నోదాచేయుటకై వారంటు.

(93వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు
(వారంటును అమలుపరచవలసిన పోలీసు అధికారి లేక ఇతర వ్యక్తి పేరు/వ్యక్తుల పేర్లు మరియు అతని పదవీనామము/వారి పదవీనామములు)

..... (అపరాధమును క్లుప్తముగా వివరించవలెను) అపరాధము చేయబడినట్లు (లేక చేయబడినదని అనుమానింపబడినట్లు) నా సమక్షమున సమాచారము ఉంచబడి, (లేక ఫిర్యాదు చేయబడి) నందునను, మరియు సదరు అపరాధము, (లేక అనుమానింపబడిన అపరాధము) గురించి ప్రస్తుతము జరుపబడుచున్న (లేక జరుపబడబోవుచున్న) పరిశీలనకు ..... వస్తువును (స్పష్టముగా వస్తువును నిర్దిష్టపరచవలెను) దాఖలుపరచుట అవశ్యకమని నాకు తోచునట్లు చేయబడియున్నందునను:

సదరు ..... (నిర్దిష్టపరచబడిన వస్తువు) కొరకు సోదా చేయవలసిన ..... (ఇల్లు, లేక ఇంటిలో సోదా చేయవలసిన స్థలము, లేదా భాగమును వివరించవలెను)లో సోదా చేయుటకును మరియు దొరికినచో దానిని వెంటనే ఈ న్యాయస్థాన సమక్షమున దాఖలు చేయుటకును, ఈ వారంటును అమలుపరచిన వెంటనే దాని క్రింద నీవు ఏమిచేసితివో ధృవీకరించు పీటీ వ్రాతతో దానిని వాపసు చేయుటకును ఇందుమూలముగా నీకు ప్రాధికారమునిచ్చి అట్లు చేయవలసినదిగా నిన్ను కోరడమైనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 11.

నిక్షిప్తము చేయుటకు ఉపయోగింపబడినట్లు అనుమానించబడిన స్థలమును సోదాచేయుటకై వారంటు.

(94వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు (కానిస్టేబుల్ పోదా కంటె పై హోదాగల పోలీసు అధికారియొక్క పేరు మరియు పదవీనామము)

నా సమక్షమున ఉంచబడిన సమాచారమునుబట్టి దానిపై తగు పరిశీలన జరిపిన మీదట ..... (ఇల్లు, లేక ఇతర స్థలమును వివరించవలెను) దొంగిలించబడిన ఆస్తిని నిక్షిప్తము చేయుటకు (లేక విక్రయించుటకు) (లేక పరిచ్ఛేదములో పేర్కొనబడిన రెండు ఇతర ప్రయోజనములలో దేనికొరకు ఉపయోగింపబడుచున్నదో ఆ ప్రయోజనమును పరిచ్ఛేదములోని పదములలోనే తెలుపవలెను) ఉపయోగింపబడుచున్నదని నేను విశ్వసించుచున్నందున,

సదరు ఇంటి (లేక ఇతర స్థలము)లో ఆవశ్యకమైన సహాయముతో ప్రవేశించుటకును, అవసరమగువో అందుకొరకు యుక్తమగు బలప్రయోగము చేయుటకును, సదరు ఇంటియొక్క ప్రతి భాగమును (లేక ఇతర స్థలమును లేక ఒక భాగమును మాత్రమే సోదాచేయవలసినచో, ఆ భాగమును స్పష్టముగ నిర్దిష్టపరచవలెను) సోదా చేయుటకును, మరియు ఏ ఆస్తినైనను (లేక, సందర్భానుసారముగ, దస్తావేజులను, లేక స్టాంపులను, లేక మొహరులను, లేక నాణెములను, లేక ఆశ్లీలకర వస్తువులను) (కేసునుబట్టి అవసరమైన దానిని చేర్చవలెను) (సందర్భానుసారముగ) కూటరచిత దస్తావేజులనుగాని, నకిలీ స్టాంపులనుగాని, తప్పుడు మొహరులనుగాని, నకిలీ నాణెములనుగాని, నకిలీ కరెన్సీ నోట్లనుగాని తయారుచేయుటకొరకై ఉంచబడినవని నీవు యుక్తముగ విశ్వసించునట్టి ఏవేని ఇతర ఉపకరణములను, సామగ్రిని కూడ అభిగ్రహించి స్వాధీనపరచుకొనుటకును, స్వాధీనపరచుకొనబడినట్టి ఆ వస్తువులను వెంటనే, ఈ న్యాయస్థాన సమక్షమున దాఖలు చేయుటకును, ఈ వారంటును అమలు పరచిన వెంటనే దాని క్రింద నీవు ఏమిచేసితివో ధ్రువీకరించు వీటి వ్రాతతో దానిని వాపసు చేయుటకును ఇందుమూలముగ నీకు ప్రాధికారమునిచ్చి అట్లు చేయవలసినదిగా నిన్ను కోరడమైనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 12.

శాంతియుతముగ మెలగుటకై బాండు.

(106 మరియు 107 పరిచ్ఛేదములను చూడండి)

..... (స్థలము)లో నివసించుచున్న .....
(పేరు) అను నేను ..... కాలావధి వరకు, లేక ..... న్యాయస్థానములో నడుచుచున్న ..... విషయములో పరిశీలన పూర్తియగు వరకు శాంతియుతముగ మెలగుటకై బాండును వ్రాసి ఈయవలసినదిగా కోరబడినందున, నేను సదరు కాలావధిలో, లేక సదరు పరిశీలన పూర్తియగు వరకు శాంతి భంగము కలిగించకుండుటకు, లేక బహుశ: శాంతిభంగము కలిగించగల ఏ కార్యమునైనను చేయకుండుటకు ఇందుమూలముగా బద్ధుడనగుచున్నాను; ఇందుకు నేను తప్పినచో ..... రూపాయల మొత్తమును ప్రభుత్వమునకు ఇచ్చుకొనుటకు బద్ధుడనగుచున్నాను.

తేదీ: .....

(సంతకము)

ప్రరూపము సంఖ్య 13.

సత్ప్రవర్తనతో మెలగుటకై బాండు.

(108, 109 మరియు 110 పరిచ్ఛేదములను చూడండి)

..... (స్థలము)లో నివసించుచున్న .....
(పేరు) అను నేను ..... కాలావధి వరకు (కాలావధిని తెలుపునది) లేక
..... న్యాయస్థానములో నడుచుచున్న .....
విషయములో పరిశీలన పూర్తియగువరకు ప్రభుత్వముపట్ల, భారత ప్రజలందరిపట్ల సత్ప్రవర్తనతో మెలగుటకై బాండును వ్రాసి ఈయవలసినదిగా కోరబడినందున, నేను సదరు కాలావధిలో, లేక సదరు పరిశీలన పూర్తియగువరకు ప్రభుత్వముపట్ల, భారత ప్రజలందరిపట్ల సత్ప్రవర్తనతో మెలగుటకు, ఇందుమూలముగ బద్ధుడనగుచున్నాను; ఇందుకు నేను తప్పినచో, ... రూపాయల మొత్తమును ప్రభుత్వమునకు ఇచ్చుకొనుటకు బద్ధుడనగుచున్నాను.

తేదీ: .....

(సంతకము)

(జామీనుదారులతో బాండును నిష్పాదించవలసినయెడల ఈ క్రిందిది చేర్చండి)

మేము, పైన పేర్కొనబడిన ..... అనునతడు సదరు కాలావధిలో, లేక సదరు పరిశీలన పూర్తియగు వరకు ప్రభుత్వముపట్లను, భారత ప్రజలందరిపట్లను, సత్ప్రవర్తనతో మెలగుననియు అందుకై అతనికి మేము జామీను దారులమనియు ఇందుమూలముగ తెలియజేయుచున్నాము, మరియు అందుకు అతడు తప్పినచో, **మేము సంయుక్తముగాను, విడివిడిగాను** ..... రూపాయల మొత్తమును **ప్రభుత్వమునకు ఇచ్చుకొనుటకు బద్ధులమగుచున్నాము.**

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 14.

బహుశ: శాంతికి భంగము కలుగవచ్చునని అందిన సమాచారమునై నమను.

(113వ పరిచ్ఛేదమును చూడండి)

..... పేరు ..... చిరునామాకు

నమ్మదగిన సమాచారము ..... (సమాచారపు సారాంశమును తెలుపవలెను) ద్వారా నీవు శాంతిభంగమును కలిగించగలవని (లేక నీవు చేయు కార్యము వలన బహుశ: శాంతిభంగము కలుగగలదని) నాకు తోచునట్లు చేయబడియున్నందు నను, నీవు ..... కాలావధి వరకు శాంతియుతముగ మెలగుటకై ..... రూపాయలకు బాండును వ్రాసి ఈయవలెననియు (జామీనుదారు అవసరమైనపుడు చేర్చవలెను) ఒక జామీనుదారు (లేక, సందర్భానుసారముగ, ఇద్దరు జామీనుదార్లు) యొక్క బాండు ద్వారా (ఒకరికన్న ఎక్కువమంది ఉన్నచో ఒక్కొక్కరు) ..... రూపాయలకు వారి కూడా ఈయవలెననియు ఎందుకు నిన్ను కోర రాదో సంజాయిషీ యిచ్చుకొనుటకు ..... మేజిస్ట్రేటు కార్యాలయమువద్ద

19 ..... తేదీన ఉదయము 10 గంటకు స్వయముగా (లేక తగు రీతిగ ప్రాధికారము పొందిన ఏజెంటు ద్వారా) హాజరుకావలెనని నిన్ను ఇందుమూలముగ కోరడమ్మెనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 15.

శాంతియుతముగ మెలగుటక్కె హామీ ఈయనప్పుడు జ్లెలుకు పంపు వారంటు.

(122వ పరిచ్ఛేదమును చూడండి)

..... లో ఉన్న జ్లెలు బాధ్యతగల అధికారికి,

..... (పేరు, పిరునామా) అనునతడు ..... మాసముల కాలావధి వరకు శాంతియుతముగ మెలగుటక్కె ..... రూపాయలకు ఒక బాండును ఒక జామీనుదారుతో (లేక ఇద్దరు జామీనుదారులతో ఒక్కొక్కరు ..... రూపాయలకు ఒక బాండును) ఎందుకు వ్రాసి ఈయరాదో సంజాయిషీ ఈయవలసినదని అతనిని కోరు సమనును పాటించి స్వయముగ (లేక, అతని ప్రాధికారము పొందిన ఏజెంటు ద్వారా) ..... తేదీన నా సమక్షమున హాజర్మెనందున; మరియు అప్పుడు బాండును వ్రాసియిచ్చి అట్టి హామీని సమకూర్చవలసినదని సదరు ..... (పేరు)ను కోరుచు ఉత్తరువు చేయబడియుండి (ఉత్తరువు చేయబడిన సమనులో పేర్కొనబడిన దాని నుండి భిన్నమ్మెన హామీ ఉత్తరువు ద్వారా కోరబడినపుడు, కోరబడిన దానిని తెల్పుము) అతడు సదరు ఉత్తరువును పాటించనందున;

సదరు ..... (పేరు) అనునతనిని ఈ వారంటుతో సహా అభిరక్షలోకి తీసికొనుటకును, అతనిని విడుదల చేయవలసినదని శాసనరీత్యా ఆ లోపలనే ఉత్తరువు చేయబడిననే తప్ప, అతనిని సదరు జ్లెలులో సదరు ..... కాలావధి (కారావాస కాలావధి) వరకు సురక్షితముగ ఉంచుటకును, ఈ వారంటును అమలు పరచిన రీతిని ధృవీకరించు పీటీ వ్రాతతో దానిని వాపసు చేయుటకును ఇందుమూలముగ నీకు ప్రాధికారము నిచ్చి అట్లు చేయవలసినదిగా నిన్ను కోరడమ్మెనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 16.

సత్ప్రవర్తనతో మెలగుటక్కె హామీ ఈయనపుడు జ్లెలుకు పంపు వారంటు.

(122వ పరిచ్ఛేదమును చూడండి)

..... లో ఉన్న జ్లెలు బాధ్యతగల అధికారికి,

..... (పేరు మరియు వివరము) అనునతడు ..... జిల్లాలోపల తన ఉనికి తెలియరాకుండదాగియున్నాడనియు, అతడు ఒక సంజ్ఞేయ అపరాధమును చేయుటక్కె

అట్లు చేయుచున్నాడని విశ్వసించుటకు కారణమున్నదనియు నాకు తోచునట్లు జేయబడి యున్నందున;

లేక

..... (పేరు ..... మరియు వివరము) అనునతని సాధారణ శీలమునుగూర్చిన సాక్ష్యము నా సమక్షమున ఈయబడి, వ్రాసియుంచబడిన దానిసిబట్టి అతడు పరిపాటిగా దోపిడి ద్రొంగతనము చేయు వాడని (లేక సందర్భానుసారముగ ఇందికి కన్నము వేయుట మొదలగునవి చేయువాడని) తోచుచున్నందున;

మరియు ఈ విషయమును వివరించి, ఒక జామీనుదారుతో (లేక సందర్భాను సారముగ, ఇద్దరు లేక అంతకెక్కువ మంది జామీనుదార్లతో) అతడు స్వయముగ ..... రూపాయలకును, సదరు జామీనుదారు (లేక సదరు జామీనుదార్లలో ఒక్కొక్కరు) ..... రూపాయలకును బ్రాండు వ్రాసి ఇచ్చుట ద్వారా ..... కాలావధి వరకు (కాలావధిని తెలుపవలెను) తన సత్ప్రవర్తనకై హామీ సమకూర్చ వలెనని సదరు (పేరు)ను కోరుచు ఉత్తరువు వ్రాసియుంచబడియుండి సదరు (పేరు) సదరు ఉత్తరువు పాటించనందున, సదరు హామీ అంతకుముందే సమకూర్చబడిననే తప్ప, అట్లు పాటించనందుకు ..... కాలావధిక కారావాసమునకు (కాలావధిని తెలుపవలెను) పాత్రుడని న్యాయనిర్ణయము చేయబడినందున;

సదరు ..... (పేరు) అనునతనిని ఈ వారంటుతో సహా అభిరక్షలోకి తీసికొనుటకును, అతనిని, విడుదల చేయవలసినదని శాసనరీత్యా ఆలోపునే ఉత్తరువు చేయబడిననే తప్ప, అతనిని సదరు ..... కాలావధి (కారావాస కాలావధి) వరకు జైలులో సురక్షితముగ ఉంచుటకును, లేక అతడు అదివరకే కారాగారమునందున్నచో అందులో నిరోధించి ఉంచుటకును, ఈ వారంటును అమలు పరచిన రీతిని ధృవీకరించు పీటీ వ్రాతతో దానిని వాపసు చేయుటకును ఇందుమూలముగ నీకు ప్రాధికారమునిచ్చి అట్లు చేయవలసినదిగా కోరడమైనది.

తేదీ:.....

(న్యాయస్థానపు ముద్ర)

(సంతకము)

ప్రరూపము సంఖ్య 17.

హామీ ఈయనందుకై కారావాసమునందుంచిన వ్యక్తిని విడిపించుటకు వారంటు.

(122 మరియు 123వ పరిచ్ఛేదములను చూడండి)

..... లో ఉన్న జైలు బాధ్యతగల అధికారికి, (లేక ఆ వ్యక్తి ఎవరి అభిరక్షలోనున్నాడో ఆ అధికారికి).

..... (ఖైదీ యొక్క పేరు, వివరములు) అనునతడు 19 ..... తేదీగల న్యాయస్థానపు వారంటు క్రింద నీ అభిరక్షకు పంపబడియుండి, ఆ తదుపరి అతడు క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 యొక్క .....వ పరిచ్ఛేదము క్రింద తగురీతిగ హామీనిచ్చియున్నందున;

లేక

..... (ఖైదీ యొక్క పేరు, వివరములు) అనునతడు 19 ..... తేదీగల న్యాయస్థానపు వారంటుక్రింద నీ అభిరక్షకు పంపబడియుండి, అతనిని విడుదల చేయుటవలన సమాజమునకు సంకటము కలుగదని అభిప్రాయపడుటకు తగిన ఆధారములు నాకు కాన్పించినందున;

సదరు ..... (పేరు) అనునతనిని ఏదేని ఇతర కారణమునుబట్టి నిరోధింపవలసియున్ననే తప్ప, నీ అధిరక్ష నుండి వెంటనే అతనిని విడిచిపెట్టుటకు ఇందుమూలముగ నీకు ప్రాధికారమునిచ్చి అట్లు చేయవలసినదిగా నిన్ను కోరడమ్మెనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 18.

భరణపోషణమును చెల్లించనప్పుడు కారావాసపు వారంటు.

(125వ పరిచ్ఛేదమును చూడండి)

..... లో ఉన్న జైలు బాధ్యతగల అధికారికి,

..... (పేరు, వివరము, చిరునామా) అనునతడు, (కారణములను తెలుపవలెను) ..... కారణముల వలన స్వయంపోషణ చేసికొనజాలనట్టి తన భార్యను ..... (పేరు), లేక తన బిడ్డను ..... (పేరు) లేక తన తండ్రిని ..... (పేరు), లేక తన తల్లిని ..... (పేరు) పోషించుటకు తనకు సొమ్మత ఉన్నను, అట్లు చేయుటకు ఉపేక్షచేసినాడని (లేక నిరాకరించినాడని) నా సమక్షమున రుజువు చేయబడినందున, సదరు తన భార్య (లేక బిడ్డ, లేక తండ్రి, లేక తల్లికి) భరణపోషణము కొరకై ..... రూపాయల నెలసరి మొత్తము నివ్వ వలసినదిగా సదరు ..... (పేరు)ను కోరుచు తగురీతిగ ఉత్తరువు చేయబడియుండినందునను; మరియు సదరు ..... (పేరు) సదరు ఉత్తరువును బుద్ధిపూర్వకముగ నిర్లక్ష్యము చేయుచు ..... మాసపు (లేక మాసముల) బత్తపు మొత్తమగు ..... రూపాయలను అతడు చెల్లించలేదని ఇంకను రుజువు చేయబడినందునను;

మరియు అందు మీదట ..... కాలావధి వరకు సదరు జైలులో అతడు కారావాసమునను భవించవలెనని న్యాయనిర్ణయము చేయుచు ఉత్తరువుచేయబడినందునను;

సదరు ..... (పేరు) అనునతనిని, ఈ వారంటుతో సహా, సదరు జైలులో నీ అధిరక్షలోకి తీసికొని అచట సదరు ఉత్తరువును శాసనానుసారముగ అమలుపరచుటకును ఈ వారంటును అమలుపరచిన రీతిని ధృవీకరించు పీటీవ్రాతతో వాపసు చేయుటకును ఇందుమూలముగ నీకు ప్రాధికారమునిచ్చి అట్లు చేయవలసినదిగా నిన్ను కోరడమ్మెనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 19.

జప్తుచేసి విక్రయించుట ద్వారా భరణపోషణపు చెల్లింపును అమలుపరచుటకై వారంటు.

(125వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు

(వారంటును అమలుపరచవలసియున్న పోలీసు అధికారి, లేక ఇతర వ్యక్తియొక్క పేరు మరియు పదవీనామము).

..... (పేరు) అనునతనిని తన భార్యకు (లేక బిడ్డకు, లేక తండ్రి, లేక తల్లికి) భరణపోషణము కొరకై ..... రూపాయల నెలసరి మొత్తము నీయవలసినదని కోరుము తగురీతిగ ఉత్తరువు చేయబడియుండినందునను, సదరు ..... (పేరు) సదరు ఉత్తరువును బుద్ధిపూర్వకముగ నిర్లక్ష్యముచేయుచు ..... మాసపు (లేక మాసముల) బత్తెపు మొత్తమగు ..... రూపాయలను చెల్లించనందునను;

సదరు ..... (పేరు)కు చెందినదై ..... జిల్లాలో ఉన్న ఏదేని చరాస్తిని జప్తుచేయుటకును, అటుపై జప్తు తరువాత రాబోవు ..... (అనుమతింపబడిన దినముల లేక గంటల సంఖ్యను తెలుపవలెను) లోపల సదరు మొత్తము చెల్లింపబడనిచో (లేక వెంటనే) జప్తుచేయబడిన చరాస్తినిగాని, సదరు మొత్తమును తీర్చుటకై సరిపోవునంత అందలి భాగమునుగాని విక్రయించుటకు ఈ వారంటును అమలుపరచిన వెంటనే దీనిక్రింద నీవు ఏమిచేసినదీ ధృవీకరించు పిటీషాతో దీనిని వాపసు చేయుటకును ఇందుమూలముగ నీకు ప్రాధికారమునిచ్చి అట్లు చేయ వలసినదిగా నిన్ను కోరడమైనది.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర)

(సంతకము)

ప్రరూపము సంఖ్య 20.

న్యూసెన్సులను తొలగించుటకై ఉత్తరువు.

(133వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు

(పేరు, వివరము మరియు చిరునామా)

నీవు ..... పబ్లికు రోడ్డును (లేక ఇతర పబ్లికు స్థలమును) (రోడ్డు లేక పబ్లికు స్థలమును వివరించవలెను) ఉపయోగించు వ్యక్తులకు, ... (కలిగించిన ఆటంకమును లేక న్యూసెన్సును తెలుపవలెను) మొదలగునవి చేయుట ద్వారా ఆటంకమును (లేక న్యూసెన్సును) కలిగించినావనియు మరియు అటుపై ఆటంకము (లేక న్యూసెన్సు) ఇంకను జరుగుచున్నదనియు నాకు తోచు నట్లు చేయబడియున్నందున;

లేక

నీవు నొంతదారుగా గాని, మేనేజరుగ గాని ..... (ఆ ప్రత్యేక వ్యాపారము, లేక ఉపజీవిక ఎట్టిదో, అది ఏ స్థలములో సాగించబడు చున్నదో తెలుపవలెను) వ్యాపారము, లేక ఉపజీవిక సాగించుచున్నావనియు, అది కారణమునుబట్టి (ఎటుల హానికలుగుచున్నదో కుప్పముగా తెలుపవలెను) ప్రజల ఆరోగ్యము లేక సౌఖ్యమునకు హానికరముగా ఉన్నదనియు, మరియు అది నిలిపివేయ వలసినట్టిదని లేక మరొక స్థలమునకు తరలించవలసినట్టిదనీ నాకు తోచునట్లు చేయబడియున్నందున;

లేక

నీవు ..... (రహదారిని వివరించవలెను) పబ్లికు మార్గమునకు సమీపమునగల చెరువు (లేక బావి, లేక త్రవ్వకము)నకు నొంతదారువనియు, (లేక దాని స్వాధీనమును, లేక దానిపై నియంత్రణను కలిగియున్నావనియు) ఆ చెరువు

(లేక బావి, లేక త్రివ్వకము) కంచెలేని (లేక కంచె సురక్షితముగ లేని) కారణమున ప్రజల భద్రతకు అపాయకరముగనున్నదనియు నాకు తోచినట్లు చేయబడియున్నందున.

లేక

..... (సందర్భానుసారముగ) మొదలగునవి, మొదలగునవి అయినందున;

..... (అనుమతింపబడిన గడువును తెలుపవలెను) లోపల ..... (న్యాసెన్సును అంతమొందించుటకు చేయవలసినదేదో తెలుపవలెను) చేయవలసినదని లేక ..... వద్దగల ..... న్యాయస్థానములో రాబోవు ..... తేదీన హాజరయి ఈ ఉత్తరువు ఎందుకు అమలుపరచబడరాదో సంజాయిషీ ఈయవలసినదని నేను ఇందుమూలముగ నిన్ను ఆదేశించుచున్నాను.

లేక

..... (అనుమతింపబడిన గడువును తెలుపవలెను) లోపల సదరు స్థలములో సదరు వ్యాపారమును, లేక ఉపజీవికను మానుకొని దానిని మరల సాగించ రాదని, లేక సదరు వ్యాపారమును ఇప్పుడు సాగించబడు స్థలము నుండి తరలించ వలెనని, లేక ..... హాజరగుట మొదలగునవి చేయవలెనని నేను ఇందు మూలముగ నిన్ను ఆదేశించుచున్నాను.

లేక

..... (అనుమతింపబడిన గడువును తెలుపవలెను) లోపల తగిన కంచెను వేయవలెనని (ఏ విధమైన కంచెను, ఏ భాగములో వేయవలెనో తెలుపవలెను) లేక ..... హాజరగుట మొదలగునవి చేయవలెనని నేను ఇందుమూలముగ నిన్ను ఆదేశించుచున్నాను.

లేక

..... (సందర్భానుసారముగ) మొదలగునవి, మొదలగునవి చేయవలెనని నేను ఇందుమూలముగా నిన్ను ఆదేశించుచున్నాను.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 21.

మేజిస్ట్రేటు యొక్క నోటీసు మరియు అవశ్యపాలనీయ ఉత్తరువు.

(141వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు
(పేరు, వివరము మరియు చిరునామా).

..... (ఉత్తరువులో కోరబడినదేదో దాని సారాంశమును తెలుప వలెను) చేయవలెనని నిన్ను కోరుచు ..... తేదీన జారీ చేయబడిన ఉత్తరువు సహేతుకమైనదిగను, సముచితమైనదిగను ఉన్నదని, నేను ఇందు మూలముగ నీకు నోటీసు నిచ్చుచున్నాను, అట్టి ఉత్తరువు బరారు చేయబడినది; సదరు ఉత్తరువును ..... (అనుమతింపబడిన గడువును తెలుపవలెను) లోపల పాటించవలసినదని నేను ఇందుమూలముగ నిన్ను ఆదేశించుచున్నాను. దానిని పాటించకపోయినచో భారత శిక్షాస్మృతి ద్వారా నిబంధింపబడిన శాస్తికి పాత్రుడవగుదువు.

తేదీ: .....
(న్యాయస్థానపు ముద్ర) (సంతకము)

ప్రరూపము సంఖ్య 22.

పరిశీలన జరుపబడులోపు ఆసన్న అపాయమును నివారించుటకై ఏర్పాటు చేయుటకు వ్యాదేశము.

(142వ పరిచ్ఛేదమును చూడండి)

..... కు

(పేరు, వివరము మరియు చిరునామా).

